# సమాజశాస్త్ర ఆలోచన మరియు సమాజశాస్త్ర దృక్పథాలు

## ఎం. ఏ. - సమాజశాస్త్రము, మొదటి సంవత్సరం - రెండవ పేపరు


*రచయితలు :*

**డా॥ ఆర్. అమర్‌నాథ్‌దాస్**
అసోసియేట్ ప్రొఫెసర్, సమాజశాస్త్ర విభాగం
శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం
అనంతపూరు - 515003, ఏ.పి.

**ఆచార్య పి. నటరాజన్ (రిటైర్డు)**
ఎమ్.ఎస్. విశ్వవిద్యాలయం
తిరునైవేలి
తమిళనాడు

**ఆచార్య డి. సెల్వరాజ్**
సమాజశాస్త్ర విభాగం
అన్నామలై విశ్వవిద్యాలయం
అన్నామలై నగర్,
తమిళనాడు

*అనువాదకులు :*

**శ్రీ కె. శింగయ్య**
రిటైర్డ్ ప్రిన్సిపాల్
ఎస్.ఆర్.ఆర్. అండ్ సి.వి.ఆర్. డిగ్రీ కళాశాల
విజయవాడ

*సంపాదకులు :*

**డా॥ ఆర్. అమర్‌నాథ్ దాస్**
అసోసియేట్ ప్రొఫెసర్
సమాజశాస్త్ర విభాగం
శ్రీకృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం
అనంతపూరు - 515003, ఏ.పి.

*ప్రధాన సంపాదకులు :*

**ఆచార్య సి.హెచ్. ఉమామోహన్**
చైర్మన్, బోర్డ్ ఆఫ్ స్టడీస్
సమాజశాస్త్ర విభాగం
శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపూరు - 515003, ఏ.పి.

*సమన్వయకర్త :*

**ఆచార్య ఎం. లక్ష్మీపతిరాజు**
సోషియాలజీ, సోషల్‌వర్క్ మరియు ఐ.ఆర్.పి.ఎమ్. విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

*డైరెక్టర్ :*

**ఆచార్య వి. చంద్రశేఖరరావు**



**దూరవిద్యా కేంద్రము**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ - 522 510

**Ph : 0863 - 2293299, (08645) 211023, 211024, Cell : 98482 85518**
**E-mail : anucde@yahoo.com**
**Website : www.nagarjunauniversity.ac.in**

# సామాజిక పరిశోధన మరియు గణాంక శాస్త్రము

## ఎం. ఏ. - సమాజశాస్త్రము, మొదటి సంవత్సరం - మూడవ పేపరు


రచయిత :

**డా॥ జి.వి. రమణ**
అసోసియేట్ ప్రొఫెసర్
సమాజశాస్త్ర విభాగం
శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం
అనంతపూర్ - 515003, ఏ.పి.

అనువాదకులు :

**ఆచార్య ఎం. లక్ష్మీపతిరాజు**
విజిటింగ్ ప్రొఫెసర్
సోషియాలజి, సోషల్‌వర్క్ అండ్ ఐ.ఆర్.పి.ఎమ్. విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
గుంటూరు

సంపాదకులు :

**డా॥ ఆర్. విజయ కృష్ణనాయుడు**
అసోసియేట్ ప్రొఫెసర్, సమాజశాస్త్ర విభాగం
శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం
అనంతపూర్ - 515003, ఏ.పి.

ప్రధాన సంపాదకులు :

**ఆచార్య సి.హెచ్. ఉమామోహన్**
చైర్మన్, బోర్డాఫ్ స్టడీస్, సమాజశాస్త్ర విభాగం
శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం
అనంతపూర్ - 515003, ఏ.పి.

సమన్వయకర్త :

**ఆచార్య ఎం. లక్ష్మీపతిరాజు**
విజిటింగ్ ప్రొఫెసర్
సోషియాలజి, సోషల్‌వర్క్ అండ్ ఐ.ఆర్.పి.ఎమ్. విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

డైరెక్టర్ :

**ఆచార్య వి. చంద్రశేఖర రావు**
**దూర విద్యా కేంద్రము**
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
నాగార్జున నగర్ - 522 510

Ph : 0863 - 2293299, (08645) 261023, 261024,
Cell : 98482 85518
E-mail : anucde@yahoo.com
Website : www.nagarjunauniversity.ac.in

# భారతీయ సమాజము : నిర్మితి మరియు మార్పు

## ఎం. ఏ. - సమాజశాస్త్రము, మొదటి సంవత్సరం - నాల్గవ పేపరు


రచయిత :

**డా. పి.ఎన్. నటరాజన్**
ప్రొఫెసర్ (రిటైర్డు)
సమాజశాస్త్ర విభాగం
భారతీదాసన్ విశ్వవిద్యాలయం, తమిళనాడు

**డా. పి, గణేష్**
అసోసియేట్ ప్రొఫెసర్
సమాజశాస్త్ర విభాగం
ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్

అనువాదకులు :

**డా. ఎమ్.ఎస్. పార్థసారధి**
విజిటింగ్ ప్రొఫెసర్, ఛైర్మన్, బోర్డాఫ్ స్టడీస్ సోషియాలజి
సోషియాలజి, సోషల్ వర్క్ & ఐ.ఆర్.పి.ఎమ్. విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు

ప్రధాన సంపాదకులు :

**ప్రొఫెసర్ పి.హెచ్. ఉమామోహన్**
ఛైర్మన్, బోర్డాఫ్ స్టడీస్, సమాజశాస్త్ర విభాగం
శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం - 515003, ఏ.పి

సమన్వయకర్త :

**ఆచార్య ఎం. లక్ష్మీపతిరాజా**, ఎం.ఏ., ఎం.యస్.డబ్ల్యు., పిహెచ్.డి.
విజిటింగ్ ప్రొఫెసర్
సోషియాలజి, సోషల్‌వర్క్ అండ్ ఐ.ఆర్.పి.ఎమ్. విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

డైరెక్టర్ :

**ఆచార్య వి. చంద్రశేఖర రావు**

**దూర విద్యా కేంద్రము**
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ - 522 510

**Ph : 0863 - 2293299, (08645) 261023, 261024,**
**Cell : 98482 85518**
**E-mail : anucde@yahoo.com**
**Website : www.nagarjunauniversity.ac.in**

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయనిస్తూ వివిధ కోర్సులు, పరిశోధనలు అందిస్తూ, 2003 వ సంవత్సరంలో NAAC చే B++ (80-85) గ్రేడును సంపాదించుకొని దేశంలోనే ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయటానికి ఎంతో సంతోషిస్తున్నాను. ప్రస్తుతం గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలలోని సుమారు 300 అనుబంధ కళాశాలల విద్యార్థులకు డిగ్రీ, పి.జి. స్థాయి విద్యాబోధనతో పాటు పరిశోధన డిగ్రీలను కూడా ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం అందిస్తోంది.

ఉన్నత విద్యను అందరికీ అందించాలన్న లక్ష్యంతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, దూర విద్యా కేంద్రాన్ని స్థాపించింది. దీని ద్వారా పూర్తి స్థాయిలో కళాశాలకు వెళ్ళి విద్య నభ్యసించలేనివారికి, ఎంతో వ్యయ భరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరికవున్న గృహిణులకు ఈ దూర విద్యావకాశం ఎంతో దోహదపడుతుంది. ఇట్టి వారందరికి తమ ముంగిట్లో విద్యను అందించే ఉద్దేశ్యంతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, 2003-04 విద్యా సంవత్సరంలో డిగ్రీస్థాయిలో బి.ఏ., బి.కాం.; పి.జి. స్థాయిలో ఎం.ఏ., ఎం.కాం., ఎం.ఎస్.సి., ఎం.బి.ఏ, ఎల్ఎల్.యమ్ కోర్సులను ప్రారంభించడం జరిగింది.

ఈ దూర విద్యా పద్ధతి ద్వారా విద్యనభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు, సులభంగాను, సరళంగాను, విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసికొనేటట్లు ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి, రచనా వ్యాసంగంలో విశేష అనుభవంగల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించటం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో, నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారుచేశారు. ఈ పాఠ్యాంశాలపై విద్యార్థినీ విద్యార్థులు, ఈ పాఠ్యాంశాల బోధనలో నిష్ణాతులైన వారు ఇచ్చే సలహాలు, సూచనలు సహృదయంతో స్వీకరించబడుతాయి. నిర్మాణాత్మకమైన సూచనలను గ్రహించి మున్ముందు చేసే ప్రచురణలలో మరింత నిర్దిష్టంగా, మరింత సులువుగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, సంశయాల నివృత్తి కోసం డిగ్రీ స్థాయిలో వారాంతపు తరగతులు, పి.జి. స్థాయిలో కాంటాక్టు క్లాసులు ఏర్పాటు చేయటం జరిగింది.

దూర విద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేసి, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవనయాత్ర సుగమం చేసుకోవడమేగాక, చక్కటి ఉద్యోగావకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని వాటి ద్వారా దేశ పురోగతికి దోహదపడాలని నా ఆశయం. రాబోయే సంవత్సరాలలో దూర విద్యా కేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దినదినాభివృద్ధి చెంది ప్రజలందరికి అందుబాటులోకి రావాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ మా ప్రయత్నానికి సహకరించిన దూర విద్యా కేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు నా అభినందనలు.

**ఆచార్య వి. బాలమోహన్‌దాస్**
కులపతి
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

# PAPER - II

## SOCIAL THOUGHT AND SOCIOLOGICAL PERSPECTIVES (Distance Mode)

**Unit I : Sociological Thought and Theory**

1. Sociological Thought. Nature Development and the Social Context
2. Sociological Theory : The Origin, Types of Sociology Theory
3. Founding father of Sociological Thought Auguste Comte : Law of Human Progress, Hierachy of Sciences
4. Social Statistics and Dynamics and Positivism

**Unit II. Early thinkers and Pioneers**

5. Herbert Spencer : Evolutionary Theory, Organic Analogy
6. Durkheim, E. : Division of Labour, Suicide
7. Durkheim, E : Social Facts, Elementary forms of Religious life
8. Ferdinand Tonnies : Gemeinschaft, Gescllschaft

**Unit III. Pioneer Thinkers**

9. Karl Marx : Theory of Class and Dialetic Materialism
10. Karl Marx : Theory of social Change
11. Karl Marx : Surplus Value and Alienation
12. Vilfredo Pareto : Logical and Non-Logical Action Residues, Circulation of elites

**Unit IV. Pioneer Thinkers**

13. Max Weber : Ideal types : Methodology of Social sciences, typology of Social action
14. Max Weber : Class, Status and Power
15. Max Weber : Protestant Ethnic and the spirit of Capitalism
16. Contributions of Cooley, Mead and Fraud

**Unit V. Contemporary Thinkers**

17. Pitrim Sorokin : Socio-Cultural Dynamics & Social Mobility
18. Talcott Parsons : Action Frame of Reference, Pattern Variables
19. R.K. Merton : Functional Paradigm, Manifest and Latent Functions, Reference Group Theory
20. R.K. Mukherjee : Theory of Values, Theory of Society
21. Mahatma Gandhi : Sarvodaya and Non-Violence

**Unit VI : Paradigms of Socialogical Thought**

21. Organic - structural - Functional Paradigm
22. Conflict - radical Paradigm
23. Social - Behaviourist Paradigm and the theory of Social Exchange
24. The Perspectives of Ethnomethodology and Phenomenology

**References Books :**


1. Bogardus : The Development of Social Thought
2. Cohen, Percy : Modern Social Theory
3. Raymond Aaron : Main Currents in Sociological Thought
4. Margaret Vine : Sociological Theory
5. Timasheff, N.S. : Sociological Theory, Nature and Growth.

**M.A. (Previous) DEGREE EXAMINATION, JULY 2005**

**First Year**

# SOCIOLOGY

## Paper II - SOCIAL THOUGHT AND SOCIOLOGICAL PERSPECTIVES

Time : Three hours | Maximum : 100 marks

***Answer any FIVE questions.***
***Each question carries equal marks.***

1. Discuss the nature and development of sociological thought.

   సమాజశాస్త్ర ఆలోచన యొక్క స్వభావము మరియు అభివృద్ధిని చర్చించుము.

2. Examine Comte's contribution to sociological theory.

   సమాజశాస్త్ర సిద్ధాంతానికి కోమ్ట్ చేసిన సేవను పరిశీలించుము.

3. Analyze Spencer's theory of evolution.

   స్పెన్సర్ యొక్క పరిణామ సిద్ధాంతాన్ని విశ్లేషించుము.

4. Explain Durkheim's theory of religion.

   మతముపై దుర్క్‌హైమ్ యొక్క సిద్ధాంతాన్ని వివరించుము.

5. Describe Weber's Typology of social action.

   వెబర్ సామాజిక చర్యలను ఎలా వర్గీకరించాడో వర్ణించుము.

6. Examine the contribution of Cooley to symbolic interactionism.

   ప్రతీకాత్మక పరస్పర చర్యావాదానికి కూలే చేసిన సేవను పరిశీలించుము.

7. Explain Sorokin's views on socio-cultural dynamics.

   సామాజిక – సాంస్కృతిక గతిశీలతపై సొరొకిన్ అభిప్రాయాలను వివరించుము.

8. Discuss Parsons' theory of social action.

   పార్సన్స్ యొక్క సామాజిక చర్యా సిద్ధాంతాన్ని చర్చించుము.

9. Analyze R.K. Mukherjee's theory of society.

   సమాజముపై ఆర్.కె. ముఖర్జీ యొక్క సిద్ధాంతాన్ని విశ్లేషించుము.

10. Examine Mahatma Gandhi's social thought.

    మహాత్మా గాంధీ యొక్క సామాజిక ఆలోచనను పరిశీలించుము.

**M.A. (Previous) DEGREE EXAMINATION, DECEMBER 2005**

First Year

**SOCIOLOGY**

## Paper II - SOCIAL THOUGHT AND SOCIOLOGICAL PERSPECTIVES

Time : Three hours

Maximum : 100 marks

***Answer any FIVE questions.***
***Each question carries equal marks.***

1. Explain the nature of sociological Theory.

   సమాజశాస్త్ర సిద్ధాంత స్వభావాన్ని వివరించుము.

2. Analyse Comte's law of Human Progress.

   కోమ్ట్ యొక్క మానవ పురోగతి నియమాన్ని విశ్లేషించుము.

3. Examine the similarities and differences that Spencer finds between society and organism.

   సమాజము మరియు జీవుల మధ్య స్పెన్సర్ కనుగొన్న పోలికలను తేడాలను పరిశీలించుము.

4. Discuss Durkheim's theory of suicide.

   దుర్క్‌హైమ్ యొక్క ఆత్మహత్యా సిద్ధాంతాన్ని చర్చించుము.

5. Explain Marx's theory of social change.

   మార్క్స్ యొక్క సామాజిక పరివర్తనా సిద్ధాంతాన్ని వివరించుము.

6. Describe Weber's views on the relation between religion and economy.

   మతము మరియు ఆర్థిక వ్యవస్థల మధ్యగల సంబంధంపై వెబర్ యొక్క అభిప్రాయాలను వర్ణించుము.

7. Examine Mead's ideas on symbolic interactionism.

   ప్రతీకాత్మక పరస్పర చర్యావాదముపై మీడ్ యొక్క అభిప్రాయాలను పరిశీలించుము.

8. Discuss R.K. Mukherjee's theory of values.

   ఆర్.కె. ముఖర్జీ యొక్క విలువల సిద్ధాంతాన్ని చర్చించుము.

9. Analyse R.K. Merton's contribution to functionalism.

   ప్రకార్య వాదానికి ఆర్.కె. మెర్టన్ చేసిన సేవను విశ్లేషించుము.

10. Explain the salient features of ethnomethodology.

    ఎత్నోమెథడాలజీ యొక్క ముఖ్య లక్షణాలను వివరించుము.

M.A. (Previous) Degree Examination May 2006

# Sociology

## Paper - II : SOCIAL THOUGHT AND SOCIOLOGICAL PERSPECTIVES

Time : Three Hours Max. : 100 marks

Answer any Five questions.
All questions carry equal marks. (5 x 20 = 100)

1. Trace the development of Social Thought during the Middle ages and Modern ages.

   మధ్య కాలంలో మరియు ఆధునిక కాలంలో సామాజిక ఆలోచన యొక్క అభివృద్ధిని గుర్తించండి.

2. Discuss Auguste Comte's theory of Law of Human Progress.

   ఆగస్ట్ కోమ్టేట్ యొక్క మానవ అభివృద్ధి సిద్ధాంతమును చర్చించండి.

3. Explain Durkheim's Classification of Suicides.

   ఆత్మ హత్య యొక్క వర్గీకరణను దుర్క్‌హైమ్ ఏ విధంగా ఇచ్చాడో తెలియచేయండి.

4. Compare Tonnies's Concepts of Gemeinschaft and Gesellschaft.

   టోనిస్ యొక్క గెమిన్‌షాఫ్ట్ అన్న భావలను వివరించండి.

5. How does Karl Marx explain Social Change?

   సామాజిక మార్పును కార్ల్ మార్క్స్ ఏ విధంగా వివరించాడు.

6. "History is the graveyard of Elites - Pareto" - Elaborate.

   చరిత్ర శిష్టజనుల శ్మశానం అని పెరెటో అన్నాడు. వివరించండి.

7. Comment on Max Weber's conception of Class, Status and Power.

   మాక్స్ వెబర్ యొక్క వర్గం, అంతస్తు మరియు అధికారం అన్న భావనలను తెలియజేయండి.

8. Describe Pitrim Sorokin's theory of Socio-Cultural Dynamics.

   సారోకిన్ యొక్క సాంఘిక సాంస్కృతిక చరాల సిద్ధాంతం గురించి తెలియచేయండి.

9. Highlight the Social thought of Mahatma Gandhi.

   మహాత్మాగాంధి యొక్క సామాజిక ఆలోచనను వివరించండి.

10. Describe R.K. Merton's contribution to functionalism.

    ప్రకార్యవాదంపై మెర్టన్ యొక్క ఆలోచనలను తెలియజేయండి.

# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| పాఠం | 1. | సామాజిక శాస్త్ర ఆలోచన, అభివృద్ధి, స్వభావం మరియు సామాజిక సందర్భం | 1.1 - 1.8 |
| పాఠం | 2. | సమాజశాస్త్ర సిద్ధాంతం - సిద్ధాంత పుట్టుక, రకాలు | 2.1 - 2.9 |
| పాఠం | 3. | సమాజ శాస్త్ర ఆలోచనకు ఆద్యుడు, ఆరాధ్యుడు - కామ్టే | 3.1 - 3.4 |
| పాఠం | 4. | సోషల్ స్టాటిక్స్, డైనమిక్స్ | 4.1 - 4.7 |
| పాఠం | 5. | హెర్బర్ట్ స్పెన్సర్ పరిణామ సిద్ధాంతం | 5.1 - 5.10 |
| పాఠం | 6. | ఎమైల్ దుర్క్‌హైమ్ సామాజిక వాస్తవాలు | 6.1 - 6.8 |
| పాఠం | 7. | ఎమైల్ దుర్క్‌హైమ్ - శ్రమ విభజన | 7.1 - 7.6 |
| పాఠం | 8. | ఫెర్డినాండ్ టాన్నిస్ - గెమైన్ షాఫ్ట్ మరియు గెస్సెల్‌షాఫ్ట్ | 8.1 - 8.3 |
| పాఠం | 9. | కారల్ మార్క్స్ | 9.1 - 9.8 |
| పాఠం | 10. | వర్గ పోరాటం - విప్లవం - సామాజిక పరివర్తన | 10.1 - 10.7 |
| పాఠం | 11. | దోపిడీ భావన - మిగులు విలువ | 11.1 - 11.4 |
| పాఠం | 12. | విల్‌ఫ్రెడో పేరిటో | 12.1 - 12.7 |
| పాఠం | 13 | మాక్స్‌వెబర్ : ఆదర్శ నమూనాలు, సామాజిక శాస్త్రాల మెథడాలజీ | 13.1 - 13.8 |
| పాఠం | 14 | మాక్స్ వెబర్ భావనలో వర్గం, పవర్, హోదా | 14.1 - 14.9 |
| పాఠం | 15 | పెట్టుబడిదారీ వ్యవస్థ స్పిరిట్ మరియు ప్రొటెస్టెంట్ నీతి | 15.1 - 15.5 |
| పాఠం | 16 | సి.హెచ్.కూలే, జి.హెచ్. మీడ్, ఫ్రాయిడ్ విశేష రచనలు | 16.1 - 16.8 |
| పాఠం | 17 | పిట్రిమ్ సోరోకిన్.... | 17.1 - 17.9 |
| పాఠం | 18 | టాల్‌కాట్ పార్సన్స్ : చర్య, వ్యక్తి సమూహాల వ్యవస్థ, విశ్లేషణ..... | 18.1 - 18.9 |
| పాఠం | 19 | రాబర్ట్ కింగ్ మర్టన్ | 19.1 - 19.5 |
| పాఠం | 20 | రాధాకమల్ ముఖర్జీ (1889-1968) | 20.1 -20.5 |
| పాఠం | 21 | మహాత్మా గాంధీ (1869-1948) | 21.1 - 21.5 |
| పాఠం | 22 | జైవిక - వ్యవస్థాపర - ప్రకార్య అవలోకనం/మోడల్/స్కీమ్ | 22.1 - 22.8 |
| పాఠం | 23 | సంఘర్షణ - అభ్యుదయ లేక పురోభివృద్ధి లేక సమూల.. | 23.1 - 23.7 |
| పాఠం | 24 | సామాజిక ప్రవర్తనా భావన మరియు సామాజిక ఎక్స్ఛేంజ్ థియరీ | 24.1 - 24.8 |
| పాఠం | 25 | ఎత్నోమెథడాలజీ మరియు గోచర విషయ విజ్ఞాన వాదం లేక... | 25.1 - 25.7 |

# యూనిట్ - 1

# సమాజ-శాస్త్ర ఆలోచన మరియు సిద్ధాంతం

## పాఠం - 1

## సామాజిక శాస్త్ర ఆలోచన అభివృద్ధి, స్వభావం మరియు సామాజిక సందర్భం

విషయ క్రమం

1.0. ఆశయాలు

1.1 పరిచయం

1.2 సామాజిక శాస్త్ర ఆలోచన - స్వభావం

1.3 తూర్పు దేశాలలో పూర్వం సామాజిక ఆలోచ

1.4 గ్రీకుల సామాజిక తత్వం, దృక్పధం

1.5 రోమన్ ఆలోచనలు

1.6 తొలినాటి క్రిస్టియానిటీ సామాజిక తాత్వికత

1.7 మధ్యయుగాలనుండి ఆధునిక కాలం వరకు

1.8 అభివృద్ధి సిద్ధాంతం

1.9 సామాజిక తత్వ క్రమంగా

1.10 సారాంశం

1.11 ముఖ్య పదాలు

1.12 చదవదగిన గ్రంథాలు

1.13 ప్రశ్నలు

### 1.0 ఆశయాలు :

నేర్చుకోబోయే ప్రస్తుత పాఠం ఆశయాలు

1. సామాజిక శాస్త్ర ఆలోచన స్వభావాన్ని పరిచయం చేయడం

2. వివిధ యుగాలలో దశలలో సామాజిక ఆలోచన అభివృద్ధిగాంచిన, పెంపు వహించిన తీరుమ పరిశీలించడం.

### 1.1 పరిచయం :

పుట్టుకతో మొదలయి, తుదిశ్వాస దాకా, మన చుట్టూ ఉండే వారితో నెలకొని ఉండే మన అనుభవాలే సమాజం. ఆ అనుభవాలు ప్రధానమైనవి, వివిధ లక్షణాలు కలవి, వివిధ రకాలు. ఎందుకంటే ఇతరులతో మన అనుభవాలు కొన్ని ఆశ్చర్యకరమైనవి మరికొన్ని

సాధారణమైనవి, మామూలైనవి. మనకు ముఖాముఖి సంబంధాలతో బాటు, పరిస్థితితోబాటు ప్రత్యేకమైన సమీపంలో లేని సమూహాల సంబంధాలు మరియు స్థితి తారసపడతాయి. మనం ఇతరులు చేసే పనులను గుర్తెరిగి, గమనంలోకి తీసుకొన్నట్లే, మన నుంచి ఇతరులు ఎలాంటి ప్రతిస్పందనను ఆశిస్తూ ఉన్నారో అనే అంచనా కూడా పొంది ఉంటాం. మనకు తారసపడే సమయ సందర్భాలు, సంబంధాలు క్రొత్తవి, విశేషమైనవి, ప్రత్యేకమైనవి అయితే, వీటి గుణాత్మకత అవి మరలా మళ్ళా వాటిల్లుతున్న సందర్భంలోనూ వ్యక్తులకు వృద్ధాప్యం వస్తున్నపుడు తగ్గుతుంది.

సమాజంలో సాధారణ అనుభవాలే ఎక్కువగా, తరచుగా వ్యక్తులకుంటాయి. జీవితంలో మామూలుగా వాటిల్లే స్థితిగతులు, సంధర్భాలు కాక, ప్రత్యేకమైన పరిస్థితి ఏర్పడినపుడే ఆ స్థితిని సంధర్భాన్ని సమస్యాత్మకంగా వ్యక్తులు పరిగణిస్తారు. ఒక విధంగా, ఆలోచనా ప్రవంతులన్నీ దాదాపు సమస్య పరిష్కారాలే. నిత్యం వాటిల్లే అనుభవాలకు భిన్నంగా సంభవించినపుడే ఆ అనుభవాల గూర్చేకాకుండా, సమాజం గూర్చి కూడా ఆలోచిస్తారు వ్యక్తులు. సాధారణ సామాజిక అనుభవాలనుసర్వ సామాన్యంగా సహజంగా జీవన అంశాలుగా భావిస్తారు. మానవ ఆలోచనల్లో ఎల్లప్పుడూ 'మతం' సమాజ నిర్వహణకు తగిన న్యాయబద్ధతను, ధర్మబద్ధతను కల్గిస్తూ కల్పిస్తూ వస్తున్నది. సమాజ వ్యవస్థలు, సంస్థలు, విశాల ప్రపంచ క్రమంలో భాగాలుగా భావించబడ్డాయి.

మత పర ఆమోద అంశాలు నైతిక పరమైనవి. పైగా వ్యక్తికి (చరాచర) సృష్టికి మధ్య ఎడతెగని సంబంధాన్ని గూర్చి తెలియజేస్తాయి. క్రిష్టియానిటీ సిద్ధాంతాలను నమ్మే దేశాలలో సమైక్యతలేనపుడు విపరీత స్థితి సమాజంలో ఏర్పడి, రాజకీయ, సమాజిక రంగాలలో, సంస్థలలో ఉండే నిబద్ధత, ప్రయోజనాంశాలు ప్రశ్నించబడ్డాయి, ఛాలెంజ్ చేయబడ్డాయి.

సమాజ గుణాత్మకత బలహీనమైనపుడు సమాజం గాని అందులోని భాగాలుగాని సమస్యాత్మకంగా తయారవుతాయి. విదేశీ దాడులు, యుద్ధాలు, విదేశ సంస్కృతితో విస్తృత సంబంధాలు ఏర్పడ్డ సందర్భాలలో సామాజిక సంస్థలలో వ్యవస్థలో క్వాలిటీ తగ్గుతుంది. అలాంటి పరిస్థితులలో పాత విధానాలు, ఆలోచనలు, పద్ధతుల బాగోగులు మొదలైన వాటి గూర్చి ప్రజలు ప్రశ్నించుకొని విచక్షణా జ్ఞానముతో ఆలోచిస్తారు. సరిగ్గా, ఇలాంటి పరిస్థితే సామాజిక శాస్త్ర ఆలోచనకు బలమైన పునాది. అలాగే ఏదైనా ఒక సమూహం సామాజిక జీవన ప్రవంతిలో తగిన పాత్ర వహించకుండా చేయబడినపుడు, తొలగించబడినపుడు లేక ఒక సమూహం దోపిడికి గురవుతూ వేరే విధమైన అలవాట్లు, నమ్మకాలతో ఉన్నపుడూ నెలకొన్న సమాజ స్థితిలో కూడా సమాజాన్ని గూర్చిన ఆలోచనలు పెంపొందడానికి తగిన సమయ సందర్భం ఏర్పడుతుంది.

క్రిష్టియానిటీ సిద్ధాంతాలను నమ్మే దేశాలలోని ఆర్థిక రాజకీయ, సామాజిక సంస్థల పటుత్వం, గుణాత్మకత తగ్గిన స్థితికి తోడు ఫ్రెంచి విప్లవం తోడవడంతో పరిస్థితి ఆనాడు పరాకాష్టకు చేరింది. ఫ్రెంచి విప్లవం నూత్న దృక్పధాల ఆవిష్కరణకు దోహదం చేసింది. తాత్వికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఫ్రెంచి విప్లవం క్రైసిస్‌కి ఆరంభసూచన. ఫ్రెంచి విప్లవ పరిస్థితి మేధోపరంగా సామాజిక శాస్త్ర ఆలోచనలకు దోవతీసాయి. మరొక విధంగా చెప్పాలంటే సామాజిక శాస్త్ర ఆలోచనా ప్రవంతికి నాంది పలకబడింది. ప్రస్తావించబడింది కూడా అపుడే.

బొగార్డస్ ప్రకారం సామాజిక శాస్త్ర ఆలోచన సామూహిక లేక సహవాసులు కలిసి చేసిన భావనల ఫలితమే. చాలా వరకు సామాజిక శాస్త్ర ఆలోచనలు ఆకస్మికంగా కనెక్షన్, కంటిన్యూటీ, సీక్వెన్స్ లేకుండా వచ్చినవే. సామాజిక శాస్త్రఆలోచనల అంశంలో సామూహిక ఆలోచనలు సామాజిక ప్రశ్నల సందేహాల సంబంధంలో విజ్ఞానాభివృద్ధికి తోడ్పడలేదు. మానవజాతి చరిత్రలో ముఖ్యంగా వ్యక్తుల పరంగానే సామాజికశాస్త్ర ఆలోచనలు, సామాజిక ప్రశ్నల పరంపర నెలకొన్నాయి, సాగాయి. సామాజిక జీవితాన్ని గూర్చిన ఆలోచనా పరంపరను ఈ క్రింది విధంగా విభజింపవచ్చు.

1. మానవ సమూహాల పురాభివృద్ధి సంబంధమైనవి.

2. ప్రత్యేక సమూహాల ప్రయోజాలకు మానవుల కృషి, ప్రయత్నాల సంబంధమైనవి

3. సామాజిక పద్ధతుల, మార్గాలు, సూత్రాల వివరణ సంబంధమైనవి (వాటి ఫలితాలు, ఉపయోగాలు ఎలా ఉన్నా)

## 1.2 సామాజిక శాస్త్ర ఆలోచన - స్వభావం

మానవుడు అనేకనేక క్లిష్టమైన సామాజిక సమస్యలను ఎదుర్కొంటాడు. ఆయా ఆలోచనలకు పరిష్కారాలు కనుక్కోలేనపుడు తరచు కన్‌ఫ్యూజ్ అయే అవకాశం ఉంది. సామాజిక ఆలోచనలలోని చిక్కులను విడదీయగలిగినపుడు, నాగరికతాభివృద్ధి ఆధారపడిఉంది. సమిష్టికృషిలో వ్యక్తులుంటున్నపుడు, వారిలో ఎవరో ఒకరు ఆ సమిష్టి ప్రయత్నం, కృషి, చర్యలు ఎందుకు ? ఏమిటి ? అనే అంశాలు వివరించే ప్రయత్నం చేసేవారుంటారు. చర్యలను నిరంతరం వ్యక్తులు ఎందుకు నిర్వర్తిస్తున్నది తెలుసుకొని, వివరించడం అనే పద్ధతి చర్య నెరపడంలోనే ఇమిడి ఉంది. అనాది నుంచి చర్యల గూర్చి ఎందుకు, ఏమిటి, ఎలా అనే జిజ్ఞాస మానవజాతికి ఉంటూ వచ్చింది. సామాజిక సమస్యల పరిష్కార ఆలోచనలు విస్తృతంగా జరపబడాలి. పూర్వం సామాజిక ప్రశ్నలు, సమస్యలు కేవలం ఎకడమిక్ గానే ఎనలైజ్ చేయడం జరుగుతుండేది మెజారిటీ ప్రజలు సామాజిక శాస్త్ర ఆలోచనలను అవగాహన చేసుకోలేదు. పైగా ఆయా ఆలోచనల నుంచి ప్రయోజనం పొందలేదు. సామాజిక శాస్త్ర ఆలోచనా స్రవంతి వివరాలు సామాన్య జనులందరికీ అందుబాటులో అవగాహన అయేలాగా ఉండాలి.

ఏసమస్యకైనా, ఒకే ఒక కారకం ఉండదు. కాని, పూర్వం సామాజిక సమస్యలకు కారణం ఒకటే అని భావించి, ఆ సమస్య పరిష్కారానికి కూడా ఒకే సమాధానం, పద్ధతి అని నమ్మడం జరిగింది. గతంలో సామాజిక సమస్యల కారణాలు, పరిష్కారాలు ఎనలైజ్ చేయడంలో సామాజికపర ఆలోచనలు గాని తీర్మానాలుగాని సైంటిఫిక్‌గా పెంపొందించినవి గాదు. ఫలితంగా, సామాజిక సమస్యలు ఎక్కువైనాయి.

సామాజిక శాస్త్రం ఆలోచనల అభివృద్ధికి తగిన మేధోసరమైన ప్రాతి పాదిక ఉండాలి. ఉన్న అవ్యవస్థా స్థితిగతులు గూర్చి సరయిన అవగాహన కోసం సామాజిక వ్యవస్థ పనిచేసే తీరుతెన్నులు గూర్చి సంపూర్తి అవగాహన ఉండాలి. సామాజిక అంశాల వివరణలో సామాజిక వ్యవస్థ పనిచేసే పద్ధతి గూర్చిన భావాలు ప్రధానమైనవి. పద గుంభనం వాడుక ఎలాగున్నా. కూడా, సామాజిక ఆలోచనల చరిత్ర భావాల విలువల శాశ్వతత్వాన్ని తెలియజేస్తుంది. కాకతాళీయంగా, సంపూర్ణత లేని ఆలోచనకు కూడా గతంలోనే వేళ్ళు కల్గి ఉంటుంది. పూర్వం సామాజిక చర్యల గూర్చి అస్సిరియన్లు, ఈజిప్టు దేశస్థులు, చైనావారు, గ్రీకువాసులు సరయిన అవగాహన కోసం ఎంతో కృషి చేసినట్లు ఆయా దేశాల వారి పురాతన రికార్డులు తెలియజేస్తున్నాయి. పూర్వ కాలంలో సమాజ పర ఆలోచనలున్నా కూడా సిస్టమాటిక్, సైంటిఫిక్ ఆలోచనా విధానం ఆధునిక కాలంలో, నాగరికతలోనే పెంపొందింది. జెర్ఓజెకీ ప్రకారం ఈ క్రింది మూడు అంశాలు సమాజ శాస్త్ర ఆలోచనల చరిత్రలో ప్రధానమైనది.

1. తొలిగా గ్రీక్ దేశంలో ఆనాడు సామాజిక వ్యవస్థ గూర్చి, సమస్యల గూర్చి చర్చించబడ్డాయి.
2. కార్ల్. ఆర్. పాప్పర్ ప్రకారం తొలి సోఫిస్టుల కాలంలోనే సామాజిక వాతావరణం, సహజ ప్రకృతి సంబంధమైన వాతావరణం గుర్తెరగడం, జరిగింది. అదిగో అప్పటినుంచే ఏకకారణ సిద్ధాంత పద్ధతి నుంచి ద్వితీయ కారణ సిద్ధాంత పద్ధతికి మారడం జరిగింది.
3. తొలిగా గ్రీకు దేశస్థులు వ్యక్తి సమాజం వ్యక్తి స్వయ నిర్ణయాలు వ్యక్తి పాత్ర మెదలగు అంశాల గూర్చి అవగాహనకొచ్చారు. వారి నాగరికతలో వ్యక్తి తనను తాను గుర్తెరగడడం భావన పెంపొందాక పురాతన ప్రపంచపు ఆలోచనా స్రవంతిలో విశేషమార్పు వాటిల్లింది.

## 1.3 తూర్పు దేశాలలో పూర్వం సామాజిక ఆలోచన :

పూర్వపు మధ్యయుగాల రచయితలు తత్వశాస్త్ర ధియాలాజికల్, ఆర్థిక, రాజకీయ, లీగల్ సిద్ధాంతాలను గూర్చి వ్రాశారు. అయితే, ఆయా సిద్ధాంతాలమధ్య విభజన రేఖ ఇదమిద్ధంగాలేదు. ఒక నిర్దిష్టమైన సామాజిక ధర్మనము, తత్వం పెంపొందలేదు ఆనాడు.

ప్రొఫెసర్ గిడ్డింగ్స్, ప్రొఫెసర్ స్మాల్ భావించినట్లు ఏ రచయిత సిద్ధాంతమైనా నేడున్న సామాజిక వాతావరణంతో నున్న సంబంధాన్ని వివరించకపోయినా, వ్రాసిన గ్రంధం యొక్క ఉద్దేశం, ప్రయోజనం చెప్పకపోయినా ప్రాముఖ్యత కోల్పోవడం జరుగుతుంది.

ఏది ఏమైనా సామాజిక దర్శనం, తత్వం, చింతన గూర్చి సిస్టమాటిక్ చర్చలు గ్రీక్‌లోనే మొదలయాయి. తూర్పు దేశాలలో వాతావరణ పరిస్థితులు, సామాజిక సంస్థల పుట్టుక, స్వభావం వివరాలు జనరలైజ్ చేయడానికి అడ్డంకిగా రూపొందాయి. ఉన్న సామాజిక సంస్థలు, మతసంస్థల మొదలగు వాటిల్లో ఉన్న పద్ధతులు, కట్టుబాట్లు నిషేధాలు మొదలగు వాటిని సమర్థించడం జరిగిందే కాని, సామాజిక సమస్యల గూర్చి సరయిన ఆలోచన చేయబడలేదు. నీతి సూత్రాలు, న్యాయ సూత్రాలు ఈజిప్టుదేశ రచయితలు తొలుత రూపొందించారు. హమ్మురబికోడ్‌లో అనుప్రయుక్త సమాజశాస్త్ర వివరణలు చెప్పబడ్డాయి. సమాజఅంశాలమీద అధిక ఆసక్తితో భారత పురాతన పుస్తకాల్లో, కావ్యాల్లో చర్చలు, బోధనలు జరిగాయి, పొందుపరచబడ్డాయి. హెబ్రూలీగల్‌కోడ్‌లో సామాజిక అంశాలు చెప్పబడ్డాయి. గ్రీకుల కన్నా ముందే చైనీయులు మత పరనైతిక, అంశాల బోధనలు గావించారు. అయితే, నిర్దిష్టమైన, పద్ధతైన సామాజిక ద్విగ్ విషయాలు సోక్రటీస్, అనంతర దశలో గ్రీక్ తత్వవేత్తలు చెప్పారు. పూర్వపు సామాజిక ఆలోచనలు క్రమపద్ధతిలో ఆర్గనైజ్డ్‌గా, సిస్టమాటిక్‌గా రూపొందినవిగావు. సమాజాన్ని పరిశీలిస్తున్నామనే దృష్టితోగాక, వ్యక్తిగతంగా, ఏదైనా ఒక నిర్దిష్ట ఆలోచనా విధానం లేకుండా ఆయా ఆలోచనలు ఆనాడు సాగాయి. సమూహం కాకుండా వ్యక్తే ఆలోచనలకు కేంద్రంగా ఉన్నది. సమాజిక ఆలోచనలు సమూహానికి సంబంధించినంతవరకు క్లాన్, గ్రామంలోని ఇరుగుపొరుగు వారి లాంటి ప్రాధమిక సమూహాల గూర్చి మాత్రమే చెప్పబడ్డాయి. ప్రభుత్వం, శాసనం మొదలగు వాటి గూర్చి కొద్దిపాటి చర్చలు లేకపోలేదు. కాని, ఆనాటి సమాజపర ఆలోచనలు ఎక్కువగా సనాతనత్వాన్ని, సంప్రదాయ లక్షణాన్ని పొంది ఉండేవి. సామాజిక మార్పు, అభివృద్ధి అతీత శక్తులవల్ల వాటిల్లుతుందనే భావన ఉండేది.

## 1.4 గ్రీకుల సామాజిక తత్వం, దృక్పథం

గ్రీకుల సామాజిక వాతావరణం, కేంద్ర పరిపాలనా వ్యవస్థ లేకపోవడం, స్థానికత్వం, ఆదర్శ భావాలు ఆయా ఆదర్శ సిద్ధాంతాలకు, ప్రాతిపాదికగా ఉంది. ఫలితంగా ప్లేటో 'రిపబ్లిక్,' అరిస్టాటిల్ 'పాలిటిక్స్' మేధోపరమైన కృషి అనూహ్యంగా గ్రీకులో జరిగినా, నాచురల్ సైన్స్ అంశాలు అశ్రద్ధ చేయబడి, సాధారణాలకే ప్రాముఖ్యత ఇవ్వబడింది.

ప్లేటోకి ముందు దశలలోని గ్రీక్ దేశపు ఆలోచనలన్న ఏపుస్తక రూపంలో లేవు. కాని, కొన్ని లభ్యమైన ఆధారాలను బట్టి కొన్ని ఆసక్తికర సలహాలు, సూచనలు గ్రహించవచ్చును. హోసియాడ్ ఆనాటి ఆర్థిక, సామాజిక పరిస్థితి ఎడల నిరసన తెలియజేసాడు. అనాక్సిమన్‌డర్ మానవ సమాజం ముందు వ్యక్తి అల్పత్వాన్ని ఎత్తిచూపాడు. థియాజినిస్ మానవ జాతి క్షేమం కోసం సుజనన శాస్త్రాన్ని అమలుచేయాలని భావిస్తాడు. అస్‌కాలస్ నాగరికత పరిణామం గూర్చి చర్చిస్తాడు. హెరోడోటస్ ఇతర దేశస్థుల ఆచార వ్యవహారాలను, మర్యాదలను వాతావరణాలను గ్రీకు దేశ వాతావరణానికి, ఆచార వ్యవహారాలకు, మర్యాద పద్ధతులకు పోలుస్తాడు. సోఫిస్టులు సోషల్ లేక గవర్నమెంట్ కాంట్రాక్టు గూర్చి చర్చించారు. హిప్పొక్రిటస్ స్థల వివరాలు, వర్ణనలు చర్చించి భౌతిక వాతావరణం సమాజాన్ని ఎలా ప్రభావితం చేస్తుందీ వివరిస్తాడు. సోక్రటీస్ జ్ఞానాన్ని ఎథిక్స్ మొదలగు వాటిగూర్చి, ప్లేటో సమాజంలో పనివిభజన, ఆర్థిక, నైతిక అంశాల పాత్ర గూర్చి, రాజ్యాన్ని, సమాజాన్ని గూర్చి చర్చిస్తారు. ప్లేటో ఆదర్శ సమాజాన్ని గూర్చి వివరిస్తాడు. అరిస్టాటిల్ రాజకీయ సామాజిక సంబంధాలగూర్చి, సామాజిక దిగ్విషయాల అధ్యయనాన్ని గూర్చి చర్చించాడు. అరిస్టాటిల్ ప్రఖ్యాత వాక్యం మానవుడు సామాజిక జీవి అనేది విశేషమైంది.

ప్లేటో కమ్యూనిస్టుస్కీమ్‌గాని, అరిస్టాటిల్ కామన్ వెల్త్ భావనగాని (గ్రీకు ప్రత్యేక స్థితిగతుల వల్ల) సంపూర్ణ సిద్ధాంతాలుగా పూర్తి వివరణ ఇవ్వలేదు.

(జినో ఆద్యుడైన) స్టాయిక్స్ ప్రకారం వ్యక్తులందరు వాళ్ల బాధ్యతలు నిర్వర్తించడానికి, వాళ్ల మూర్తిమత్వాలభివృద్ధికి తప్పకుండా సామాజిక జీవులుగా ఉండాలి. ఇదే భావనను అరిస్టాటిల్ కూడా వెలిబుచ్చారు. ప్రపంచ పౌరసత్వం అనే వారి భావన సహోదరత్వం లాంటి ప్రశస్తమైన భావనకు దోవతీసింది. ఎ.పి.,క్యూరియస్ మరియు వారి అనుచరులు వ్యక్తి శ్రేయోవాదాన్ని ప్రతిపాదించారు. పోలీబియస్

ప్రకారం బలాత్కారంగా ఫోర్స్ ద్వారా ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. పోలీబియస్ నీతి, న్యాయ అంశాల పుట్టుక, పాత్ర గూర్చి చర్చించాడు. చక్రీయ చరిత్ర పద్ధతిని సమర్థించాడు.

## 1.5 రోమన్ ఆలోచనలు :

రోమన్ల మనస్తత్వాలు లీగల్‌గా, ప్రాక్టికల్‌గా ఉంటాయి. గ్రీకు సామాజిక తత్వాన్ని రోమన్ దేశ కాల పరిస్థితులకు అన్వయించారు కాని, రాజ్యం సమాజాల గూర్చి నూత్న సిద్ధాంతాలు రూపొందించలేదు. రోమన్లు రోమన్ సామ్రాజ్య నిర్మాణ సందర్భంలో వారికి వివిధ నాగరికతలతో లీగల్ అంశాలతో పరిచయం ఏర్పడటం వల్ల రోమన్లు 'లా' పుట్టక, స్వభావం మొదలగు అంశాలలో సిద్ధాంతాలు రూపొందించారు. లూక్రిటస్ అనే రచయిత ఆదిమ ప్రజల జీవిత విధానాలు, భాష, నిప్పు, మతం, పుట్టుక ఆయా నాగరికతలో విశేషాలు, మొదలైన వాటినే గాక, కాలక్రమేణా పెరిగిన వ్యాపార సంబంధాలగూర్చి కూడా తన పాటల పద్యాలతో పేర్కొన్నాడు. సిసరో ఆదర్శ కామన్‌వెల్త్‌ను గూర్చి వివరించాడు. స్నేహ విలువ, స్వాభావికంగా వ్యక్తిలో ఉండే కలిసిమెలిసి ఉండే లక్షణం గొప్పతనాన్ని, కలిసి మెలసి జీవించే విధానం ప్రయోజనాల గూర్చి పేర్కొన్నాడు.

సెనేకా స్వర్ణయుగాన్ని గూర్చి, దాని పతనాన్ని గూర్చి, ప్రవేట్ ఆస్థి ఉద్భవాన్ని గూర్చి వివరించాడు. సెనేకా స్వర్ణయుగాన్ని గూర్చిన భావన ఆ తర్వాత క్రిస్టియన్ పాదర్లు తీసుకొన్నారు. ఇపిక్టస్, మార్కస్ ఎరిలియస్ అనేవారి రచనల్లో సామాజిక అంశాల వివరణలు పేర్కొన్నారు. నియో ప్లేటోనిజమ్ ద్వారా వెల్లడయిన భావనలు కూడా విశేషమైనవి.

రాజ్యం చర్చికన్నా అధికమైందనే సెక్యులర్ భావన రోమ్‌లో పెంపొందింది. వ్యక్తుల హక్కులు శాసనాల ద్వారా రాజ్యాంగం ద్వారా రక్షింపబడాలనే గొప్ప లీగల్ థియరీ రోమ్‌లోనే ఉద్భవించింది.

## 1.6 తొలినాటి క్రిష్టియానిటీ సామాజిక తాత్వికత :

క్రిష్టియానిటీ సోదరత్వానికి చాలా ప్రాముఖ్యతిచ్చింది. ప్రజాస్వామ్య తత్వంతో, విశాల దృక్పధంతో క్రిష్టియానిటీ "రీజన్" కన్నా నమ్మకాన్ని నొక్కి వక్కాణించింది. క్రీస్తు బోధనలలో ప్రధానమైనవి ప్రేమ, సహోదరత్వం. పాల్ ప్రేమతత్వాన్ని చెప్పడమే గాక, ప్రభుత్వం చెడును అణగద్రొక్కాలని చెప్పారు. మధ్యయుగాలలో క్రిష్టియానిటీ పెడసరమైన, మొండి భావనగా రూపొందింది.

## 1.7 మధ్యయుగాల నుండి ఆధునిక కాలం వరకు :

1300 - 1600 మధ్య యూరపులో అనేక రాజకీయ పరిణామాలు వాటిల్లాయి. క్రిష్టియానిటీలో అతీతశక్తుల మీద నమ్మకాలు, ఫ్యూడలిజమ్, చర్చి, రాజ్య వ్యవస్థ మధ్య ఘర్షణ అనేవి ఉదాహరణలు. పియర్ దుబాయిస్ మొదలయిన వారు రాజ్యం పవర్‌ను ప్రాముఖ్యతను, సామాజిక సంస్కరణ ప్రాముఖ్యతను నొక్కి వక్కాణించారు. మెకైవిల్లె మానవ స్వభావాన్ని ఎనలైజ్ చేస్తూ, రాజకీయాలు, నైతికతను విడదీసాడు. అతడు వ్రాసిన 'ప్రిన్స్' పుస్తకం నాయకత్వ లక్షణాలను గూర్చి, ప్రాక్టికల్ రాజకీయ శక్తుల గూర్చి వివరించింది. జాన్ బోడిన్ **(1530-96)** కుటుంబ సంస్థ పుట్టుక, భౌతిక వాతావరణ ప్రభావం, సమాజ పుట్టుక మొదలైన అంశాల గూర్చి వివరించాడు. హ్యూమ్, ఫెర్గూసన్ ఆ భావనలను సమర్ధించారు.

ఇబ్ని ఖలాడున్ అనే ముస్లిమ్ చరిత్రకారుడు పురోభివృద్ధి గూర్చి మొదట ప్రస్తావించాడు. వ్యక్తి సామాజిక జీవనీ అతని కోర్కెలు సహకార కృషితో తీరతాయని, కోర్కెల ఫలితంగా తగాయిదాలు, ఘర్షణలు వచ్చినపుడు ప్రభుత్వం పరిస్థితిని సరిచేస్తుందని భావించాడు. భౌతిక వాతావరణ ప్రభావాన్ని మార్పును గూర్చి నాగరిత అభివృద్ధిలో దశల గూర్చి కూడా చర్చించాడు.

### ఆధునిక కాలం తొలిదశలో సామాజిక భావాలు :

ఆనాటి సామాజిక ఆర్థిక పరిస్థితులే (సోషల్ కాంట్రాక్టు) సామాజిక ఒడంబడిక సిద్ధాంతాభివృద్ధికి కారణం. నాటి నూత్న మధ్యతరగతి వ్యాపార విప్లవాన్నించి ప్రయోజనంపొందింది. రాజులతో ఘర్షణపడింది హక్కుల కోసం నాటి బూర్జువాజీ. రిచర్ హుకార్, సుయారిజ్,

మెరియానా, ఆల్ థూసియస్, హుగో గ్రోషియస్ జాన్ మిల్టన్ మొదలగు వారు వారి రచనల్లో సామాజిక ఒడంబడిక (సోషల్ కాంట్రాక్ట్) భావనను సమర్ధించారు.

17 వ శతాబ్దపు "లెవలెర్స్" అనేగ్రూపు పార్లమెంటు ప్రజలకు సేవకుడులాగా ఉండాలని వాదించారు. థామస్ హాబ్స్ స్టేట్‌మెంట్ విశేషమైంది. తొలిదశలో మనుషులు యుద్ధ వాతావరణంలో ఉన్నారని, వారి జీవితంలో ఒంటరితనం, దారిద్ర్యం, పాశవికత అల్పకాలిత తాండవిస్తు ఉండేవి. ఆనాటి దురవస్థ నుంచి తప్పుకోవడానికి, రక్షణ కోసం వ్యక్తుల హక్కులు సార్వభౌమత్వానికి బదలాయించారు. ఆ విధంగా సామాజిక ఒడంబడిక (సోషల్ కాంట్రాక్టు) ను గూర్చి, హాబ్స్ ప్రవచించాడు. సామ్యూల్ వాన్ పూఫెన్ డోర్ఫ్, బారూచ్ స్పినోజా మొదలగువారు హాబ్స్‌ను సమర్థించారు. జాన్‌లాక్ నాటి జీవితాన్ని దుర్భర జీవితంగా భావించలేదు. ఆనాడు మానవులు కలసిమెలసి జీవించారు. అయితే న్యాయ సూత్రాలు లేవు. ముందు ముందు ఏ విధమైన ఘర్షణలు తలెత్తకుండా వారంతా సామాజిక ఒడంబడికకు వచ్చారు. విగ్ అనే రాజకీయ పార్టీని స్థాపించిన లార్డ్‌షాఫ్ట్ బర్ అంతరంగిక కార్యదర్శిగా ఉంటూ 'లాక్' విగ్ సిద్ధాంతాలను కూడా తన వ్రాతల ద్వారా సమర్థించాడు. రూసో తన సిద్ధాంతాన్ని ప్రతిపాదించినపుడు ఫ్రాన్సులో పెద్ద సంచలనం బయలు దేరింది. రూసో ప్రకారం మొదట్లో వ్యక్తులు సుఖంగా ఉండే వారు. క్రమంగా జనాభా, వ్యక్తిగత ఆస్థి పెరిగాయి. ఫలితంగా వ్యక్తుల మధ్య కొన్ని తేడాలు, కష్టాలు సంభవించాయి. ఈ తేడాలను, కష్టాలను అధిగమించటానికి వ్యక్తులందరూ సామాజిక ఒడంబడికకు వచ్చారని రూసో భావించాడు. రూసో స్వేచ్ఛా జీవిగా మానవుడు సర్వత్రా సంకెళ్ళలో బంధించబడ్డాడని భావించాడు. (Man is born free But every where he is in chains)

సార్వభౌమాధిత్యం, సావిరినిటీ అందరీ సాధారణ ఆకాంక్ష, నిర్ణయం చేసే శక్తివల్ల ఏర్పడుతుందని రూసో భావించాడు.

## 1.8 అభివృద్ధి సిద్ధాంతం :

సైన్సు, వివేకత్వంతో గూడిన ఆలోచనలు పెరిగే కొద్దీ, సమాజాభివృద్ధికి సంబంధమైన ఆలోచనలు 1500-1800 మధ్య పెంపొందాయి. చిత్రమేమంటే అభివృద్ధి, నాగరికత మొదలగు వాటి గూర్చిన అభిప్రాయం లేశమైనా లేకుండా గతంలో ఈ భూగోళం మీద మానవుని జీవన యాత్ర కొనసాగింది. పదిహేడవ శతాబ్దం దాకా అభివృద్ధి ప్రత్యేక కృషి లేకుండానే సహజంగా వాటిల్లింది. మనిషి పతనం చెందాడనే సిద్ధాంతాన్ని నమ్మే యూదులు గతం లోనికిచూస్తారు కాని భవిష్యత్‌లోకి చూడరు. గ్రీకులు, రోమన్లు చక్రీయంగా మానవుల అభివృద్ధి, తగ్గుదల ఉంటుందని భావించారు. క్రిస్టియన్లు భూమి మీద ఆదర్శ జీవితం అసాధ్యం, మరో పరలోకంలోనే అది సాధ్యమని, లాస్ట్ జడ్జిమెంటు ఉంటుందని నమ్మారు.

కాలక్రమేణా, నిదానంగా ఈలోకంలో మానవులు మంచి జీవితం పొందవచ్చనే అభిప్రాయం పెంపొందింది. 13 వ శతాబ్దంలో రోగర్ బేకన్ సైన్సు యొక్క మంచి ప్రయోజనాల గూర్చి వివరించాడు. మాన్ టైయిన్ మరో జన్మలో గాక, ఈ జన్మలోనే సుఖజీవనం పొందడం గూర్చి మానవుడు విజ్ఞానం, చదువు గూర్చి ఆలోచించవలెనని వాదించాడు. బెర్నార్డ్‌డి. ఫాంటినెల్లీ అభివృద్ధి సిద్ధాంతాలను ప్రస్తావించాడు. పరిశ్రమలు, సైన్సు మొదలగు వాటి పాత్రను అభివర్ణించి, రాబోయే రోజులలో గొప్ప మార్పులను ఆనాడే ఊహించాడు.

చార్లిస్ పెర్రాల్ట్ నాగరికత అభివృద్ధిని పెంపుదలను తలంచి ముచ్చటపడ్డాడు. సెయింట్ పియర్రె అభ్యుదయం మీద ఎంతో ఆసక్తి కనపరచాడు. మార్గదర్శకంగా ఎకాడమీ అవసరాన్ని కూడా గుర్తించాడు. క్లాడ్ అడ్రెయిన్ హెల్విటస్ ప్రకారం మంచి చదువు తగిన విజ్ఞానం అందించడం ద్వారా మానవులలో పరిణతి సాధించవచ్చు. సమాజంలోని అసమానతలు కూడా సరయిన విద్యద్వారా రూపమాపవచ్చని భావించాడు. గివాని బాటిస్టావికో అనే ఇటాలియన్ తత్వవేత్త పురోభివృద్ధి చక్రీయంగా ఉన్నా, స్టార్టింగ్ పాయింట్ కెపుడూ అభివృద్ధి దశ క్రిందకు పోదు. ముందుకే వెళ్ళుంది ఆ అభివృద్ధి సూచిక. అనె రాబర్ట్ జాక్వెస్ టర్‌గట్ అనే ఫ్రెంచి తత్వవేత్త ఎడతెగని చరిత్ర ప్రాముఖ్యతను, అభివృద్ధి స్వభావాన్ని విశ్లేషించాడు. నాగరికత క్లిష్టమైన కొద్ది మానవ పురోభివృద్ధి విశేషంగా వాటిల్లుతుందని, ఆదిమ సమాజాలలో నాగరికతాభివృద్ధి ఆధునిక యుగాలలో కన్నా నిదానంగా వాటిల్లేదని భావించాడు. కండోర్సెట్ ఫ్రెంచి విప్లవకాలంలోని రచయిత అభివృద్ధి గొప్పతనం మీద నమ్మకం వెలిబుచ్చాడు. నాగరిత చరిత్రను పది దశలుగా విభజించి, ఫ్రెంచి విప్లవం సైన్సు దశ పదో దశ అని,

మరియు ఈ దశలో సుఖ సౌఖ్యానుభూతులు వ్యక్తులకు కల్గుతాయని భావించాడు. జర్మన్ తత్వవేత్త హెర్డర్ అభివృద్ధి సూత్రాలను పేర్కొన్నాడు. ఇమ్మాన్యుల్ నైతికాభివృద్ధి ప్రాముఖ్యతను నిజాయితీని వివరించాడు. విలియమ్ గోడ్విన్ రాజ్య వ్యవస్థ, ఆస్థి నిర్మూలించడం ద్వారా పూర్తి పరిణితి సాధించ వచ్చని, విద్యా, బోధనలు ద్వారా వివేకత్వాన్ని పెంపొందించవచ్చని భావించాడు.

సెయింట్ సైమన్ మానవపురోభివృద్ధికి మార్గదర్శకత సోషల్ సైన్సు అందించాలన్నాడు. సరిగ్గా ఇదే భావన ఆగస్ట్ కామ్టే సామాజిక శాస్త్ర, చారిత్రకతత్వ దర్శనం రచనల్లో, భావాల్లో ఉచ్ఛస్థితికి చేరింది. కామ్టే మేధోపరపురోభివృద్ధిని గూర్చిన సూత్రాలను వివరిస్తూ, చరిత్రక తత్వాన్ని కొన్ని నిర్ధిష్ట దశలుగా విభజించి, ఆ దశలలో నాగరికాభివృద్ధిని గూర్చి పేర్కొంటాడు సమాజశాస్త్ర ఆధ్యుడై ఆగస్ట్కామ్టే.

## 1.9 సామాజికతత్వం క్రమంగా సహజ శాస్త్రంగా రూపొందుట :

18 వ శతాబ్దం తొలినాళ్లలో సామాజిక తత్వం అంశంలో నూతనాధ్యయం మొదలయింది. పాత పద్ధతిలో, సమాజాన్ని గురించి వివరణలు ఇవ్వడం మానివేయడం జరిగింది. సైన్సు ప్రభావం సమాజ అవగాహనకు తోడ్పడటం మొదలయింది. అనేక మంది రచయితలువారి నూత్న అభిప్రాయాలు వెల్లడించారు. బర్కిలీ సామాజిక సంస్కరణలు, మాంటిక్యూ సమాజ శాస్త్ర విశ్లేషణ, పార్టినెల్లీ, టర్గట్, కాంట్, కాండి రక్ష నిరంతరం పురోభివృద్ధిని గూర్చి వెల్లడించిన భావాలు. హ్యూమ్ సమాజవిశ్లేషణ, పర్గూసన్ హెర్డర్ సామాజిక ప్రక్రియ ఎనాలసిస్, ఆడమ్ స్మిత్ మొదలగువారి ఆర్థిక శాస్త్ర భావనలు వెలుగులోకి వచ్చాయి. ఫ్రెంచి విప్లవం సమాజ ప్రక్రియలలో వివేకంతో, ప్రయత్నపూర్వకంగా మార్పుతేవచ్చని తేటతెల్లం చేసింది. ఎకిహోరన్, శావినీ, నైబర్, రాంకీ, గుజట్ మొదలగువారు సామాజిక సంస్థలను చారిత్రక, సైంటిఫిక్ పద్ధతిలో అధ్యయనం చేసారు. సామాజిక వ్యవస్థను పునర్మించడానికి సైన్సు ఆఫ్ సొసైటీ అవసరం ఉందని సెయిక్ట్ సైమన్ భావించాడు. సామాజిక, రాజకీయ దిగ్విషయాల వివరణ విధానాలపైన, 18 వ శతాబ్దంలో సైన్సు విశేష ప్రభావాన్ని చూపి, సామాజిక తత్వవేత్తలనుకూడా బాగా ప్రభావం చేసింది. ఆడమ్ స్మిత్, ఫిజియో క్రాట్స్ ప్రవచించిన లాస్ ఫెయిర్ విధానాలకు పునాది సైన్సు ఆనాడు కల్పించింది. అంతేగాకుండా, వాల్టేర్, హ్యూమ్, పెయిన్ గతం గొప్పదని, గతం మీద ఆధారపడటం సవ్యంకాదని బోధించారు. సైన్సు ఆ శతాబ్దంలో మంచి ఉత్సాహ భరిత ఆసక్తి స్పిరిట్, ఉత్సాహం కలుగడానికి బహుదా తోడ్పడింది. అదిగో ఆకాలంలోనే వాటిల్లిన మరో ప్రభావం నూత్న భౌగోళిక ప్రాంతాలు కనిపెట్టిన పరిస్థితిది. ఈ నూత్న ప్రదేశాల పరిశోధన నూత్న సంస్కృతితో సంభంధం ఏర్పరచి, సామాజిక సంస్థలను విమర్శనాత్మకంగా విశ్లేషించడానికి తోడ్పడింది. డైయిస్ట్‌లు మతాన్ని వివేకత్వంతో అర్థంచేసుకోవాలని వాదించారు. ఈ నేపధ్యం క్రొత్త ఆలోచనలు, పాతభావాలమీద విమర్శ పద్ధతి ద్వారా సిస్టమాటిక్‌గా సమాజ అధ్యయనం చేయడానికి మార్గం సుగమం చేచింది. మంటైన్, శాఫ్టస్ బరీ, పోప్, డయిస్ట్‌లు మానవీయ శాస్త్రాల అధ్యయనాన్ని సమర్థించారు. పారిశ్రామిక విప్లవంపాత సామాజిక వ్యవస్థ పునాదులను పెకలించి వేయగా, మధ్యయుగ లక్షణాలన్నీటినీ వ్యాపార విప్లవంతో మటుమాయం అయాయి. సరిగ్గా, ఈ ప్రత్యేక, చిక్కు సమయం ప్రత్యేక, విశేష నూత్న మానవీయ శాస్త్రం పెంపొందడానికి దోహదం చేసింది. సమాజ అవగాహనకు, పునర్ నిర్మాణానికి, మంచి సామాజిక వ్యవస్థ నెలకొనడానికి "సమాజశాస్త్రం" అవతరించింది, రూపొందింది.

జెర్జీ సాకీ ప్రకారం సమాజశాస్త్రం అనేక యుగాలలోని సమాజ జీవనాన్ని, సమాజ విజ్ఞానాన్ని పెంపొందించిన విప్లవాలను గమనంలోకి తీసుకొని విస్తృతమైన "డెఫినిషన్"ను నిర్వచనాన్ని కలుగజేస్తుంది. తొలి విప్లవం గ్రీకు శాస్త్రవేత్తల ఆలోచనల ప్రభావం వల్ల వాటిల్లింది. రెండో విప్లవం 17, 18 శతాబ్దాలలో ఏర్పడింది. రాజ్య వ్యవస్థకు, సమాజానికి తేడా ఆనాడే గమనించబడింది. పరిణితి చెందిన పెట్టుబడిదారీ వ్యవస్థలో మూడో విప్లవం వాటిల్లి సైంటిఫిక్ సమాజ శాస్త్రం, సూత్రాలు పెంపొందడం జరిగింది. నాల్గో విప్లవం సమాజ పరిశోధన కోసం, రిసెర్చిలో సేకరించిన సమాచారం సైంటిఫిక్‌గా ఉండాలనే భావన పెరిగి ఊహజనితమైన అంచనాలు, ఆలోచనలు మత పరభావనలు పద్దతైన విషయ సేకరణ నుంచి వేరు చేయడం అనే పద్ధతితో వచ్చింది. క్లుప్తంగా యుగయుగాలలోని దేశాల అధ్యయనం ఆయా యుగాలలో సాంస్కృతిక సమాజ, రాజకీయ, మతపర పద్ధతులున్నాయని, సమాజం వ్యక్తికి మధ్య అవినాభావ సంబంధముందని సమాజశాస్త్ర ఆలోచనల, భావనల చరిత్ర తెలుపుతుంది.

## 1.10 సారాంశం :

యుద్ధం ఘోర అన్యాయాలు సమాజంలో ప్రభవిల్లుతున్నపుడు, నెలకొన్నపుడు సామాజిక్ష పరంగా విపత్కర పరిస్థితి పెంపొందుతుంది. అలాంటి సందర్భం సమాజాలలో ఉన్నపుడే యుగాయుగాలుగా సమాజిక ఆలోచవలు, భావవలు ఉద్భవించాయి. ఫలితంగా విజ్ఞులు సామాజిక జీవనం గూర్చి అధ్యయనం చేసి, క్రొంగ్రొత్త భావనలను వివిధ చారిత్రక సందర్భాలలో ప్రవచించారు ఈ భావాలన్నీ మానవ అవసరాలను అనుభవాలను వెల్లడిస్తాయి. వివిధ యుగాలలో జీవితవిధాన సూత్రాలు పద్ధతులు, అభిప్రాయాలు మరియు జీవితాన్ని, జీవిత విధానాన్ని గూర్చిన విజ్ఞానం పెంపొందింది.

## 1.11 ముఖ్య పదాలు

సామాజిక ఒడంబడిక వివేకత్వం పురోభివృద్ధి, కమ్యూన్

## 1.12 ప్రశ్నలు

1. ఆధునిక కాలంలోని సామాజిక భావవల ఆలోచనల చరిత్రను వివరించండి.

2. వివిధ దశలలో సామాజిక ఆలోచనల స్వభావాన్ని తెలుపుము.

3. యూరోపియన్ సమాజం మీద అభివృద్ధి సిద్ధాంతం ప్రభావం, ఆసిద్ధాంత పెంపుదల సమాజ సందర్భం వివరింపుము.

4. ప్రఖ్యాత సామాజిక దృక్పదాల సిద్ధాంతాలను , ఆలోచనలను పురాతన, మధ్యయుగాలచ ఆధునిక కాలంలోని వాటిని వివరింపుము.?

## 1.13 చదవదగిన పుస్తకాలు.

1. జర్జీ సాకీ : సమాజశాస్త్ర ఆలోచనలు భావవలు

2. హెచ్. ఇ. బార్నెస్ : సోషియాలజీ చరిత్రకు పరిచయం

3. ఇ. బొగార్డస్ : సమాజశాస్త్ర భావవల ఆలోచవల అభివృద్ధి

4. టర్నర్ : సమాజశాస్త్ర థియరీ వ్యవస్థ

5. జి.సికిన్ లోక్ : సమాజశాస్త్ర థియరీ

పాఠం - 2

# సమాజ శాస్త్ర సిద్ధాంతం - సిద్ధాంత పుట్టుక, రకాలు

విషయ క్రమం

2.0. ఆశయాలు
2.1 పరిచయం
2.2 నిర్వచనాలు
2.3 సిద్ధాంత లక్షణాలు
2.4 ప్రముఖమైన సామాజిక శాస్త్ర సిద్ధాంతాలు
2.5 సామాజిక ప్రవర్తనా - సామాజిక మనో వైజ్ఞానిక నమూనా
2.6 సామాజిక శాస్త్ర సిద్ధాంతాభివృద్ధి
2.7 ఆర్గానిక్
2.8 ముఖ్య పదాలు
2.9 చదవదగిన గ్రంథాలు
2.10 ప్రశ్నలు

## 2.0 ఆశయాలు :

మనం పఠించబోయే పాఠ్యాంశం యొక్క ఆశయాలు మూడు. అవి 1. సిద్ధాంత లక్షణాలు వివరించుట 2. సిద్ధాంతీకరించుటలో సామాజిక మేధోపర సంధర్భం, మరియు నేపధ్యం. 3. విశేష, ప్రముఖ, మేజర్ సామాజిక శాస్త్ర నమూనాలను అవగాహన చేసుకొవడం.

## 2.1 పరిచయం :

సమాజశాస్త్ర ముఖ్య ఆశయం సమాజాన్ని గూర్చిన సమస్త జ్ఞానాన్ని అంశాలను సేకరించడం, ప్రాదిచేయడం, పొందడం. అప్పుడే సామాజిక ఘటనలు ఎలా, ఎందుకు, ఎప్పుడు, వాటిల్లుతున్నాయో వివరించడానికి, అవగాహన చేసుకోవడానికి సుగమం అవుతుంది. ఒక దిగ్విషయాన్ని, అది పనిచేసే తీరు తెన్నులను, విధానాలను, సంభంధాలను వివరించేదే సిద్ధాంతం. ఇలాంటి వివరణలు సైంటిఫిక్‌గాను, రోజా సామాన్యంగా గమనించి చేసే కాకతాళీయ వాఖ్యానాలుగా కూడా ఉంటాయి. మామూలుగా రోజా అనుభవించే విషయాలను హేతుబద్ధంగా చెప్పడం, లేక ఏదైనా అంశం గూర్చి పరికల్పన (Hypothesis) లేక ఊహాజనిత అభిప్రాయం చెప్పడం పద్ధతిని సిద్ధాంతం అంటారు. వ్యక్తులు వారి భౌతిక, సామాజిక పరిసరాల ప్రక్రియలను వివరించినప్పుడు సిద్ధాంతీకరణ అవుతుంది. ఒక నమూనాతో పోల్చి ఒక నిర్దిష్టమైన నమూనాను వివరణాత్మకంగా చెప్పడం సిద్ధాంత ముఖ్య ఉద్దేశం.

## 2.3 నిర్వచనాలు :

1. సిద్ధాంతం అంటే జె.గిబ్స్ ప్రకారం నిరంతర వర్గాల లేక పరిస్థితుల గూర్చి లాజికల్‌గా కొన్ని స్టేట్‌మెంట్‌లు వివరణగా చెప్పడం. (భవిష్యత్ చెప్పగలగడం సిద్ధాంతం ప్రధానా లక్షణం)

2. ఆమోదయోగ్యమైన సిద్ధాంతీకరణైన స్టేట్‌మెంటుగా సిద్ధాంతాన్ని భావించాడు. జె.హేజ్.

3. మర్టన్ భావన ప్రకారం తార్కికంగా పరస్పర సంబంధం కలిగిన ప్రతిపాదనలనుండి అనుభవైక ఏకరూపతలను రాబట్టు విధానమే సిద్ధాంతం.

4. తార్కికంగా పరస్పర ఆశ్రయం కలిగిన సాధారణీకృత భావాల సముదాయమే సిద్ధాంతమని పార్సన్స్ భావన.

సిద్ధాంతం అనే పదానికి అనేక నిర్వచనాలున్నప్పటికీ, కొన్ని నిర్దుష్టమైన లక్షణాలు ఏ సిద్ధాంతానికయినా ఉంటాయి. ఆ లక్షణాలను ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు. 1. సాధారణత్వం 2. తర్కబద్ధమైనది 3. ప్రతిపాదితమైనది. 4. వివరణాత్మకమైనది. 5. విజ్ఞానవేత్తల ఆమోదమైనది

క్లుప్తంగా సిద్ధాంతమంటే సాధారణమైన, ఫలాన అని కాకుండా, తర్కబద్ధంగా ఉండే ప్రతిపాదనల మొత్తం. ఆ సిద్ధాంతం దిగ్విషయాల, నమూనాల మధ్య అవినాభావ సంబంధాన్ని వివరించడానికి ప్రయత్నిస్తుంది. సిద్ధాంతం యొక్క వ్యవస్థాపరమైన లక్షణాలను ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు.

1. ఒక సిద్ధాంతానికి పునాది నమూనా దిగ్విషయం సదరు నమూనా దిగ్విషయంలో కూడి ఉన్న భావనను, పనితీరును, సంబంధాన్ని వివరించేది సిద్ధాంతం. ఆ నమూనా బాగా పెంపొందిన భావన కల్గినదైనచో, నిగూఢమైన అర్థవిశేషాన్ని పొంది ఉన్నచో, సాధారణ పరికల్ప స్థాయిని మించి ఉన్నచో అప్పుడు అదొక సిద్ధాంత వ్యవస్థగా రూపొందుతుంది. క్లుప్తంగా చెప్పవలెనంటే, సమాజ శాస్త్ర పునాది నిర్మాతల, జన్మదాతలైన మహానుబావుల రచనలు, ఆలోచనలు సామాజిక సిద్ధాంతంగా పరిగణించబడుతున్నాయి. ఉదా : నిర్మితి - ప్రకార్య వాదము, ఘర్షణ సిద్ధాంతం మొదలగునవి.

2. నమూనా దిగ్విషయం పొంది ఉన్న భావనకు విశేషమైన పేరు లేక లేబిల్ ఉంటుంది. ఉదాహరణకు వర్గం, సామాజిక వ్యవస్థ సామాజిక మార్పు, ఆయా భావనల నిర్వచనాలు, కడుజాగరూకతో చెప్పవలె.

3. శాస్త్రీయంగా సిద్ధాంతపరంగా ఆయాభావనల మధ్య తార్కిక సంభందాన్ని వివరించబడాలి. ఆ సంభంధం, లెవల్ స్థాయి మారుతూ ఉంటుంది. ఆ సంభంధం పాజిటివ్, లేక నెగెటివ్ కావచ్చు. ఆ సంభంధం స్వతంత్రమైనది కావచ్చు.

సామాజిక వాస్తవికతకు, సామాజిక సిద్ధాంతానికి సంభంధం ఉంది. సిద్ధాంతం అంగీకరించబడిన భావనా వ్యవస్థ కావచ్చు లేక నిగమన సిద్ధాంతాలైనా, అనుగమన సిద్ధాంతాలైనా ఆమోదించబడిన అంశాలనుంచి పెంపొందినవై ఉంటాయి. కేవలం పరికల్పన సిద్ధాంతం కాలేదు; కాకూడదు గూడా.

4. మూర్తి మత్వం, వర్గస్కేళ్ళు, జనాభా; వలస మొదలగు వాటిని చలరాశులుగా ఆలంబనం చేసుకొని భావనలను నిర్వచించాలి. పరిశోధన అంశాలు అత్యుత్తమంగా ఉండి ఉన్న చలరాశుల వివరాలే పొంది ఉంటాయి.

5. మెథడాలజీ సరిగ్గా ఉంటేనే పరికల్పన తీర్మానం సరిగా ఉంటుంది. శాంప్లింగ్‌లో లోపాలు లేకుండా డేటా ఎనాలసిస్ బాగా ఉండాలి.

6. సేకరించిన డేటా పరికల్పన దృష్టిలో ఎనలైజ్ చేయాలి. అలాంటప్పుడు శాంపిల్ డేటాగాని, స్టాటిస్టిక్స్‌గాని సరిగ్గా ఉంటేనే సిద్ధాంతం ఆమోధం పొందుతుంది.

7. డేటా ఎనలైజ్ చేయబడ్డాక, సిద్ధాంత నమూనా దిగ్విషయాన్ని వివరించాలి. పరిశోధకుడు సిద్ధాంత తీర్మానాలు చేసేటప్పుడు కడు జాగ్రత్తగా ఉండాలి.

8. ఎల్లప్పుడూ సిద్ధాంత కర్త రెండు విషయాలు గమనంలోకి ఉంచుకోవాలి అవి. 1. సిద్ధాంత పరిధి, తార్కికత్వం, మొదలగునవి లోపబూయిష్టంగా ఉండరాదు. 2. అంచనాలకు పరీక్షకు ప్రాక్టికల్‌గా అప్లై చేయడానికి అనువుగా ఉండాలి ఆ సిద్ధాంతం. సిద్ధాంతీకరించడం అనేది ఎల్లప్పుడూ జరుగుతూ ఉంటుంది. నూత్నసిద్ధాంతాలు రూపొందుతూ, పాతవి సర్దుబాట్లకు లోనవుతూ ఉంటాయి. పరికల్పనలు, మెథడాలజీలు మారుతూ ఉంటాయి, సిద్ధాంతపరిశోధనా క్రమంలో ఆయా సిద్ధాంతాల లక్షణాలు అనేక రకాలు. అవి

**1. ఇన్ ఫార్మల్ - ఫార్మల్** : సిద్ధాంతం పద్ధతిగా, సైంటిఫిక్ గానూ లేక ఇన్‌ఫార్మల్‌గా, పద్ధతిగా కాకుండా, నిత్యజీవన విషయాలలో ఉండవచ్చు. మాథమాటిక్స్‌లో సిద్ధాంతాలు, రసాయన; భౌతిక శాస్త్రాల సిద్ధాంతాలు మొదటి తరహాకు చెందితే ఏక పక్ష పరికల్పన, పరిశోధన, ఏక పక్ష సిద్ధాంతం మొదలగునవి రెండో తరహాకు చెందినవై ఉంటాయి.

**2. వివరణాత్మకం :** సిద్ధాంతాలు కొన్ని వివరణాత్మకంగా, నమూనా లేకుండా ఉండవచ్చు.

**3. సైంటిఫిక్‌గా :** కొన్ని విలువలు కల్గి సైంటిఫిక్ పద్ధతిలో సిద్ధాంతం రూపొందుతుంది. అయితే సిద్ధాంతంలో ఉండే సామాజిక యదార్థత నూటికి నూరుపాళ్ళు వాస్తవికత అంశాలే ఉండవు. అది సిద్ధాంతి దృక్పథాన్ని బట్టి మారుతూ అతని భావాలు, జీవితానుభవాలు కూడా కల్గి ఉండవచ్చు. ఉదాహరణకు, మార్క్స్, మాక్స్ వెబర్ భావాలు.

**4.** జ్ఞానం ఆత్మపరంగా, వ్యక్తిపరంగా ఉంటుంది అనే అభిప్రాయం మీద ఆధారపడేవి సిద్ధాంతాలు. తద్వ్యతిరేక అభిప్రాయం మీద ఆధారపడే సిద్ధాంతాలుంటాయి కూడా .

**5. నిగమన, అనుగమన :** సాధారణత్వం నుంచి విశేషత్వం స్థాయిలో ఉండే సిద్ధాంతాలు లేక విశేషత్వం నుండి సాధారణత్వ స్థాయిలో ఉండే సిద్ధాంతాలుంటాయి. సమాజ శాస్త్రంలో ఎక్కువ సిద్ధాంతాలు నిగమన సిద్ధాంతాలే. మానసిక శాస్త్ర సిద్ధాంతాలు అనుగమన సిద్ధాంతాలు.

**6. మైక్రో, మాక్రో స్కోపిక్ :** సిద్ధాంతాల ఎనాలిసిస్ కూడా భిన్న; భిన్నంగా ఉంటుంది. కొన్ని సిద్ధాంతాలు వ్యక్తిగత స్థాయిలో, మరికొన్ని సాధారణ స్థాయి, సమాజ స్థాయి ఎనాలిసిస్ పొంది ఉంటాయి. సమాజ శాస్త్రంలో సమాజస్థాయి, సాధారణ స్థాయి వివరణలు ఎక్కువ ఉంటే, మానసిక శాస్త్ర వివరణలు వ్యక్తుల, సూక్ష్మ స్థాయిలో ఉంటాయి.

**7. నిర్మితి - ప్రకార్యం-:** కొన్ని సిద్ధాంతాలు నిర్మితిని వివరిస్తే, మరికొన్ని దిగ్విషయాన్ని వివరిస్తాయి.

**8. చలరాశులు :** వివిధ సిద్ధాంతాలు వివిధ చలరాశులను వివరణలకు ఉపయోగించవచ్చు. పని విభజన, పారిశ్రామికీకరణ మొదలగు వాటిని మానవీయ శాస్త్రాల సైంటిస్టులు వాడతారు.

**సిద్ధాంతీకరణలో సామాజిక సంధర్భం :** చారిత్రక, మేధోపర, సిద్ధాంత లక్షణాలు గల సామాజిక పరిస్థితిలో సిద్ధాంతీకరించబడుతుంది. సిద్ధాంత కర్త అనుభవాలు, మేథో పర, సిద్ధాంతానేపద్యం, సిద్ధాంత రూపాన్ని, అర్థాన్ని, భావాన్ని ప్రభావితం చేస్తుంది.

**1. సామాజిక పరిస్థితులు :** సిద్ధాంతాలు సమాజంలోని మారుతున్న స్థితిగతులు, అవసరాల ప్రతిస్పందనగా రూపొందుతాయి; నిజానికి సోషియాలజీ సామాజిక అశాంతి, అవ్యవస్థ, విప్లవస్థితిలో పెంపొందింది. సమాజశాస్త్రం పారిశ్రామీకీకరణ జనభా పెరుగుదల

బ్యూరోక్రసీ తత్వం వల్ల ప్రభావితం అయాయి. మేధావులు, విద్యా వేత్తలు, భౌతిక, సామాజిక సమస్యలను గమనించి ప్రతిస్పందించినప్పుడు, సిద్ధాంత కర్తలచే సిద్ధాంతాలు ప్రవచించబడతాయి. నిర్మితి, ప్రకార్య సిద్ధాంతం సామాజిక, ఆర్థిక అల్లకల్లోల స్థితి గతులలో, అభ్యుదయ భావాల సిద్ధాంతాలు పారిశ్రామికీకరణ యుద్ధాల సమయాలలో పెంపొందాయి.

**2. మేధోపర పరిస్థితులు :** తత్వ శాస్త్ర విభాగాల నుంచి సమాజ శాస్త్రం ప్రభావం అయింది. మేధోపర ఆలోచనా పరంపరలు సమాజాభివృద్ధి ననుసరించి పెంపొందుతాయి. పారిశ్రామికీకరణ సమాజం చెందే కొద్దీ, తాత్విక, ఆదర్శవంతమైన ఆలోచనా ప్రవంతి కాకుండా ప్రాక్టికల్, సైంటిఫిక్ ఆలోచనలు అభివృద్ధి గాంచుతాయి.

**3. భౌతిక పరిసరాలు :** సిద్ధాంతవేత్త తన సామాజిక, ఆర్థిక స్థాయిని బట్టి, విద్యావిషయ నేపథ్యంలో మేధో పర స్నేహితులు, వ్యక్తిగత జీవితం మొదలగు వాటిచే ప్రభావితం అవుతాడు. పై వర్గాల వారు మితమైన, మధ్య, క్రింద స్థాయి వర్గాలవారు అభ్యుదయ సిద్ధాంతాలు ప్రవచిస్తారు. సమాజాన్ని సమాజ దృగ్విషయాన్ని తత్వశాస్త్రం దృష్టితో, వేదాంత దృష్టితో అవగాహన చేసుకోబడే ప్రయత్నం జరిగింది. పూర్వం అయితే, ఆనాటి అధ్యయానలలో, ఆలోచనలలో కూడా వ్యక్తి, సమాజం మధ్య సంభంధం, సమాజం మొదలగు సామాజిక ఆలోచనలు ఉండేవి. పందొమ్మిదవ శతాబ్దం అనంతరమే "సమాజం" గూర్చిన ఎనాలసిస్ పూర్తి స్థాయిలో జరుపబడింది. ఆ తర్వాత సామాజిక సిద్ధాంతాభివృద్ధి వాటిల్లినది.

గతంలో కన్నా భిన్నంగా అంటే తత్వశాస్త్ర దృష్టి, భౌతిక, నేచురలిస్టిక్ దృష్టితో కాకుండా సమాజాన్ని సమాజ దృగ్విషయాన్ని సరయిన దృక్పథంతో విశ్లేషించడం పందొమ్మిదవ శతాబ్దాంతరాలలో జరిగింది.

సామాజిక శాస్త్ర నమూనాలలో సమాజ వ్యవస్థను సమాజ ప్రక్రియను సమాజ మార్పును మొదలగు వాటిని గూర్చిన నిర్దిష్ట భావాలేర్పరచు కోవడం జరిగింది. ఆమోదించబడ్డ లాజికల్‌గా ఉండే ఆలోచనలే సిద్ధాంతం. ఆ సిద్ధాంతం సామాజిక దృగ్విషయాల మధ్య సంభంధాన్ని వివరిస్తుంది. సమాజం, సమాజ దృగ్విషయం స్వతంత్రత పొంది ఉంటుందనే అంశాన్ని సమాజ శాస్త్ర సిద్ధాంతం ప్రధానంగా గమనంలో ఉంచుకొని సంభంధాలను వివరిస్తుంది. సామాజిక దృగ్విషయాలను హేతుబద్ధంగా, విశదీకరణ చేసేదే సామాజిక సిద్ధాంతం. రెండు దృగ్విషయాల మధ్య రెండూ లేదా రెంటికంటె ఎక్కువ చరాల మధ్య ఉండే సంభంధాలను తార్కికంగా, క్రమబద్ధంగా తెల్పుతోంది సిద్ధాంతం. సిద్ధాంత నిర్మాణం సృజనాత్మక ప్రక్రియ, కళాత్మక క్రియ. సామాజిక శాస్త్రజ్ఞులు సామాజిక సిద్ధాంతానికి ఉండే లక్షణాలను భిన్న, భిన్నంగా దర్శించారు. సి.రైట్ మిల్స్ ప్రకారం సిద్ధాంత కర్త యొక్క సామాజిక ఊహలు విస్తృతంగా, వివరంగానూ ఉండి మొత్తం సామాజిక వ్యవస్థనూ, చారిత్రక అభివృద్ధిని, అందులో నివశించే ప్రజలను గూర్చి ఉంటాయి. మిల్స్ ప్రకారం సమాజ శాస్త్రవేత్త సాధారణ సిద్ధాంతాన్ని, ఎంతో కృషితో అధ్యయనం చేయబడ్డ విశేషమైన వాటిని ఫ్లెక్సిబిల్, ప్రామాణికమైన పద్ధతిలో పరిశీలిస్తాడు.

జార్జి హోమన్స్ ప్రకారం వర్ణనాత్మక, ఆచరణాత్మక భావనలు సిద్ధాంతంలో ఉంటాయి. సిద్ధాంతంలో ఉండే ప్రతిపాదన మరియు ప్రతిపాదనతో ఉన్న సంభంధాన్ని సూచిస్తుంది. రెండు ప్రతిపాదనల మధ్య సంబంధాన్ని సూచించినప్పుడే అది నిగమన విధానమవుతుంది. పద్ధతిగల సిద్ధాంతాలు కొన్ని మాత్రమే ఉంటాయని సామాజిక సిద్ధాంతాలను సైంటిఫిక్ సిద్ధాంతాలుగా పరిగణించడానికి వాటిని స్పష్టంగా, పద్ధతిగా, నిర్మాణాత్మకంగా రూపొందించాలి. రాబర్ట్‌కింగ్ మర్టన్ ప్రకారం తార్కికంగా పరస్పర సంబంధం కల్గిన ప్రతిపాదనల నుండి అనుభవైక ఏకరూపతను రాబట్టు విధానమే సామాజిక సిద్ధాంతము. మధ్యతరహా సిద్ధాంతం వ్యక్తి, సామాజిక వ్యవస్థ మధ్య అనుభందాన్ని సామాజిక సంభందం ద్వారా లింక్ చేస్తుంది. సామాజిక సిద్ధాంతం సమూహం ఎడల దృష్టి కేంద్రీకరిస్తుంది.

జటర్‌బర్గ్ ప్రకారం మానవతా సాంప్రదాయంలో సమాజ శాస్త్రసిద్ధాంత అర్థం, శాస్త్రీయ సాంప్రదాయంలో సమాజ శాస్త్ర సిద్ధాంతం అర్థం మధ్య తేడా ఉంది. జటర్ బర్గ్ వివిధ చరాల మధ్య సంభంధాన్ని పద్ధతిగా సిస్టమాటిక్‌గా నిగమన విధానంలో వివరించాలి. నిగమన విధానాన్ని ఆ తర్వాత రచయితలు ఇంకా బాగా వివరించారు. పై అంశాలు ఒకే విషయాన్ని బోధపరుస్తున్నాయి. అదేమంటే,

సామాజిక శాస్త్ర సిద్ధాంతాన్ని అనేక కోణాలలో దృక్పధాలలో అధ్యయనం చేయవచ్చని, ఆ అధ్యయనం సిద్ధాంతకర్త యొక్క నిర్వచనం మీద ఆధారపడి ఉంది. సమాజ శాస్త్ర సిద్ధాంతం అనేక మేధో పర సాంప్రదాయాలకు, ఆచారాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

క్లుప్తంగా సమాజ శాస్త్ర సిద్ధాంతం సమాజాన్ని, సమాజ దిగ్విషయాన్ని వివరించే నమూనాల వర్గం; సెట్ ఆ సిద్ధాంత నమూనాలు సమాజ వ్యవస్థను అందులోని సమాజ ప్రక్రియలను సృజిస్తూ సమాజ వాస్తవాలను వెల్లడిస్తుంది.

## 2.3 సిద్ధాంత లక్షణాలు

1. తార్కికంగా కొన్ని ప్రతిపాదనలు, భావనలు ఉంటాయి.

2. కేవలం సిద్ధాంతం యాదార్ధాలకే పరిమితంగాదు. అదొక సృజనాత్మక దిగ్విషయంగా, గుణాత్మక పరివర్తనగా రూపొందుతుంది.

3. సిద్ధాంతం తాత్కాలికమే

4. దృవీకరణ, సిద్ధాంతానికొక ముఖ్యలక్షణం.

5. శాస్త్రీయ సాంప్రదాయాన్ని, మానవీయ సాంప్రదాయాన్ని సిద్ధాంతం దృష్టిలో ఉంచుకోవాలి. అనుగమన నిగమన విధానాలు, కల్పనాత్మక, యధార్ధిక పద్ధతులు మొదలైనవన్నీ సిద్ధాంత నిర్మితిలో భాగాలుగా ఉంటాయి.

సిద్ధాంతాలు అనుసరించిన పద్ధతిలో, చేసిన వివరణలో, ఆశయాలలో, పక్షపాత రహిత ధోరణిలో, సూక్ష్మ విస్తృత విధానాల వివరణ, వ్యవస్థ, ప్రక్రియ అంశాల వివరణ మొదలగు అంశాలలో సామాజిక సిద్ధాంతాల మధ్య తేడాలుంటాయి.

సామాన్యంగా ఆత్మజ్ఞాన పరంగా, నిగమన పద్ధతిలో, వివరంగా, ఆశయంతో పద్ధతిగా సమాజ శాస్త్ర సిద్ధాంతాలుంటాయి. హోమన్స్ ప్రకారం సామాజిక సిద్ధాంతాలు రెండు రకాలు. అవి 1. ప్రమాణాత్మక సిద్ధాంతాలు 2. ప్రమాణేతర సిద్ధాంతాలు

బాసోఫ్ రెండు రకాల సిద్ధాంతాలను చర్చించాడు. అవి 1. సామాజికేతర సిద్ధాంతాలు 2. పురా - సమాజ శాస్త్రీయ సిద్ధాంతాలు.

హెల్మెట్ వాగ్నర్ సామాజిక సిద్ధాంతాలను మూడు రకాలుగా విభజించాడు. అవి 1. పాజిటివ్ సామాజిక సిద్ధాంతాలు 2. వ్యాఖ్యానాత్మక సామాజిక సిద్ధాంతాలు 3. క్రొత్త పాజిటివ్ సిద్ధాంతాలు

## 2.4 ప్రముఖమైన సామాజిక శాస్త్ర సిద్ధాంతాలు.

1. నిర్మితి ప్రకార్యవాదం 2. ఘర్షణ - అభ్యుదయ వాదం 3. మనో - వైజ్ఞానిక వాదం 4. ఆవరణ శాస్త్ర దృక్పధం 5. వినిమయ దృక్పధం 6. ప్రతీకాత్మక పరస్పర చర్యావాదం 7. ద్విగ్విషయవాదం 8. ఎద్నో మెధడాలజీ వాదం అయితే; బహుళ ప్రాచుర్యం వహించిన మొదటి మూడు వాదాల గూర్చి తెలుసుకొందాం.

సమాజశాస్త్ర సిద్ధాంతాలలోని ముఖ్య సిద్ధాంతాలలోని ప్రకార్య వాదం విశేషమైన సిద్ధాంతం. ఈ సిద్ధాంతం మీద కొన్ని విమర్శలున్నప్పటికీ, ఈ సిద్ధాంతం బహుళ ప్రాచుర్యం పొందింది. ఈ నమూనా సిద్ధాంతం సమాజాన్ని కొన్ని భాగాలు కలసి సమగ్రతగా, సమైక్యతగా రూపొందిన వ్యవస్థగా భావిస్తుంది.

అంగిక నమూనా ప్రకారం సమాజంలో కొన్ని సహజ సూత్రాలు మెకానికల్, అంగికంగా పనిచేస్తున్నప్పుడు సామాజిక వ్యవస్థ రూపొందుతుంది. ఎమైల్ డూర్కే హైమ్ ఫర్డినాడ్ టానీస్ రచనల ప్రకారం సమాజం జీవిగా పరిగణించబడింది. వీళ్ళిద్దరూ సిస్టమేటిక్ భావానా విధానాన్ని ప్రవచించారు. అంటే సమాజం సమగ్రత కల్గినదిగా అంగికారంగా పని విభజన విధానంతో రూపొందుతుంది.

డుర్కెహైం సామాజిక అంశాల కంటే సామాజిక విధానం చాలా బలియమైందని, సామాజిక విధానం ఆధారంగా సమాజంలోని అంశాలను, సమాజాన్ని అధ్యయనం చేయాలని చెప్పాడు. సామాజిక యధార్థాలు వ్యక్తి సంకల్పానికి అతీతంగా ఉంటూ అతనిపై వత్తిడి తెస్తూంటాయి. ఆ సామాజిక యదార్థుల అవగాహన ముఖ్యం అంటాడు డుర్కిహైం.

ప్రకార్య వాదం తొలి అంగిక నమూనా వాదన యొక్క ఆధునిక రూపమే. సామాజిక వ్యవస్థ ప్రకార్యాలను ప్రాతినిధ్యం వహిస్తుందని భావిస్తారు. ఈ వాదనలో మౌలిక సమస్యల సంభందంతో సాధారణ సిద్ధాంతాలు రూపొందించవచ్చు, మరియు ఆ సమస్యలను ఉపవ్యవస్థల పరిణామాన్ని అనుసరించి పరిష్కరించవచ్చు. ప్రకార్య వాద సమాజ విశ్లేషణ కనిష్ట గరిష్ట స్థాయిలో జరిగింది, ప్రకార్యమంటే ఒక కార్యం వల్ల కలిగే ఫలితం లేక ప్రభావం. వ్యక్తి పాత్ర ప్రభావం ఇతరుల మీద ఏ విధంగా ఉందో పరిశీలిస్తారు మరియు ఈ ప్రకార్యవాదంలో సమన్వయ భావనకు విశేష స్థానముంది.

## సంఘర్షణ - అభ్యుదయ నమూనా.

సంఘర్షణే సామాజిక వ్యవస్థకు కేంద్రం, సామరస్యం, సమన్వయం భావన కాదని ఈ వాదం పేర్కొంటున్నది. సామాజిక వ్యవస్థలో వ్యక్తులు ప్రకృతితో కనీస అవసరాలకు పోరాడినప్పుడు ఘర్షణ, ఆధిపత్యం ఏర్పడతుంది. ఆ నేపధ్యంలో సమాజంలో నిరంతర ఘర్షణ, విప్లవాలు వాటిల్లుతాయి. ఈ నమూనా సిద్ధాంతాన్ని ప్రధానంగా ప్రవచించింది, కార్ల్‌మార్క్స్. డైలక్టికల్ మెటీరియలిజమ్ తో గతి తార్కిక భౌతిక శాస్త్ర విధానంతో ప్రకృతితో మానవుల పోరాటాన్ని చారిత్రకంగా విశ్లేషించాడు. రాబర్ట్‌పార్క్ (లాజికల్ ఫ్రేమ్ వర్క్) సమాజ సహజ పరిణామాన్ని లాజికల్ ఫ్రేమ్ వర్క్ పద్ధతితో వివరించాడు. పెరోటో, వెబ్లన్ మానవ లక్షణాలను, రెసిడ్యూస్‌ని పరిగణనలోకి తీసుకొని సామాజిక సమతుల్యాన్ని, ఘర్షణను వివరించారు. రాల్ఫ్ డాహెరెన్ డెర్ఫ్ సమూహ ఘర్షణను వివరించాడు. లూయిస్ కోసర్ కూడా సమాజ ఘర్షణ ప్రకార్యాన్ని గూర్చి నుడివాడు. సి. రైట్ మిల్స్ మార్క్సియన్ విధానాన్ని సమాజ శాస్త్రానికి అప్లై చేసాడు. డెవిడ్ రైయిస్‌మెన్ జైవిక పునాదిని, మరియు మూడు రకాల సమాజా అనుగుణాలలో మార్పును సామాజిక ఘర్షణకు రూపకల్పన చేశాడు.

క్లుప్తంగా ఘర్షణ - అభ్యుదయ సిద్ధాంతం సమాజాన్ని వ్యక్తులు కనీస అవసరాలు తీర్చుకొనే సంధర్భంలో ఆ వ్యవస్థలో రూపొందే పోటీబడే శక్తుల వ్యవస్థగా పరిగణిస్తుంది. సామాజిక ప్రక్రియలో సంఘర్షణకీ ఈ సిద్ధాంతం ప్రాముఖ్యాన్నిస్తుంది. కాని, సామరస్యానికి కాదు.

## 2.5 సామాజిక ప్రవర్తనా - సామాజిక మనోవైజ్ఞానిక నమూనా :

ఈ నమూనా సిద్ధాంతం వ్యక్తిగత, సూక్ష్మస్థాయిలో సమాజాన్ని విశ్లేషిస్తుంది. ఈ సిద్ధాంత వివరణ అనుగమన పద్ధతిలో ఉంటుంది. మాక్స్‌వెబర్, జి.హెచ్. మీడ్ అధ్యయనాలు వ్యక్తిని వ్యక్తి ప్రవర్తనను సామాజిక చర్య ప్రక్రియ ప్రభావంగా, జార్జిసిమ్మల్, విలియమ్ సమ్నర్ వ్యక్తుల కోర్కెలు, సహజాతులు, సామాజిక వ్యవస్థ పరిణామ ప్రభావ ఫలితంగా భావిస్తారు.

నేటి సామాజిక మనో వైజ్ఞానిక సిద్ధాంతం సామాజిక పరిసరాలు, వ్యక్తి - సామాజికీకరణ పాత్రలు, పాత్ర నిర్వహణ మరియు వ్యక్తి గత స్థాయి ఆలోచనలను (definition) విశదీకరిస్తుంది, చర్చిస్తుంది.

సామాజిక ప్రవర్తనా - సామాజిక వైజ్ఞానిక నమూనా మిగతా రెండు నమూనాల కన్నా వేరే తరహాకు చెందినది. ఈ నమూనా సూక్ష్మ స్థాయిలో సమాజ దిగ్విషయాలను ఎనలైజ్ చేస్తుంది.

కినిలోక్ ప్రకారం మూడు నమూనాల పోలికలు ఈ క్రింది డయాగ్రమ్‌గా అర్థం చేసుకోవచ్చు.

| నమూనా ఉద్దేశాలు | అంగిక ప్రకార్యవాదం | సంఘర్షణ అభ్యుదయ వాదం | సామాజిక మనో వైజ్ఞానిక వాదం |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1. ఆశయాలు | 1. సమాజం గూర్చి సాధారణ సిద్ధాంత పెంపుదల | 1. సమాజం గూర్చి సాధారణ సిద్ధాంతం రూపొందించడం | 1. సమాజంలోని వ్యక్తిని సమాజం రూపొందించిన వ్యక్తిగా అవగాహన చేసుకొనుట |
| 2. ఉహాగానాలు | 1. వివిధ భాగాల ప్రకార్య సమన్వయ వ్యవస్థ సమాజం | 1. సమాజం ఘర్షణ, పోటీ భాగాల వ్యవస్థ | 1. సమాజ పర వ్యక్తుల మయమే సమాజం |
| | 2. సాధారణ స్వాభావిక | 2. సాధారణ స్వాభావిక సూత్రాలు | 2. కోర్కెలు, సహజాతాలు పాత్ర |
| | 3. పని సూత్రాలు విభజన పాత్ర | 3. పారిశ్రామికీకరణ, బ్యూరోక్రసీ పాత్ర | 3. సమాజ పర వ్యక్తి |
| | 4. సమాజ సమస్యల పాత్ర ప్రాధాన్యత | 4. కనీస అవసరాలు ప్రాధాన్యత | 4. సామాజికీకరణ బహు ముఖ పాత్ర |
| 3. మెథడాలజీ | 1. నాచురల్ సూత్రాలు అప్లై చేయడం (సమాజానికి) | 1. సంఘర్షణను అప్లై చేయడం (సమాజానికి) | 1. (సమాజానికి) కోర్కెలు, సమాజాతాలు అన్వయించడం |
| | 2. పని విభజనను అన్వయించడం | 2. పారిశ్రామికరణ బ్యూరోక్రసీ అప్లై చేయడం | 2. మానవ స్వాభివికతను అన్వయించుట |
| | 3. సామాజిక సమస్యలను అప్లై చేయటం | 3. కనీస అవసరాలు అప్లై చేయడం | 3. సామాజికీకరణ ప్రక్రియ అప్లై చేయుట |
| | 4. నిగమన విధానంలో పద్ధతి గల వాదనలు వినియోగించుట | 4. నిగమనల విధానంలో పద్ధతి గల వాదనలు వినియోగించుట | 4. నిగమన విధానంలో పద్ధతిగల వాదనలు వినియోగించుట |

తేడాలతో బాటు, ఈ సిద్ధాంత నమూనాల మధ్య రెండు అంశాలలో ఏకాభిప్రాయం ఉంది. మూడు నమూనాలు సామాజిక వ్యవస్థ, సామాజిక మార్పు భావనల ఎడల దృష్టి కేంద్రీకరించడంతోబాటు, నాచురలిస్టి మరియు పద్ధతియైన విశ్లేషణ విధానాన్ని కల్గి ఉన్నాయి.

సామాజిక వ్యవస్థ, మార్పు ఎడల భావనలతో, నాచురలిస్ట్ మరియు పద్ధతి గల వివరణలతో గూడినదే సామాజిక శాస్త్ర సిద్ధాంతం.

## 2.6 సామాజిక శాస్త్ర సిద్ధాంతాభివృద్ధి :-

మానవజాతి ఆలోచనా ప్రవంతి అనేక దశలగుండా, జానపదజ్ఞానం, నీతిసూత్రాలు, తత్వం, ప్రకృతి పరమైన సూత్రాలు, ఆచరణాత్మక ఆలోచనలు మొదలగు దశల గుండా అభివృద్ధిగాంచినది. పందొమ్మిదవ శతాబ్దం చివరి పాదంలో ఇరయ్యవ శతాబ్దం తొలిపాదంలోనూ

యూరోప్‌లో, ఫ్రెంచి విప్లవం జరిగాక పారిశ్రామికీకరణ జరుగుతున్నప్పుడు సమాజ శాస్త్రం, సమాజ శాస్త్ర సిద్ధాంతం పెంపొందిందిది. ఫ్రెంచి విప్లవం, కార్మికుల స్థితిగతుల అంశం, ఆస్థి, నగరం, టెక్నాలజీ ఫ్యాక్టరీ సిస్టమ్ మొదలగు సమస్యలను ఫోకస్ చేసాక అవి చర్చా విషయాలు రూపొందాయి. ప్రజాసామ్యం, కేంద్రీకరణ, జాతీయ భావన, సెక్యులరిజమ్, బ్యూరోక్రసీ రాజకీయ, ఆర్థిక విధానాలు మొదలగునవన్నీ సమాజాన్ని గూర్చి ప్రత్యేకంగా ఆలోచించేటట్లు చేసాయి. రినైజాన్స్, వివేచనత్వం సామాజిక శాస్త్ర సిద్ధాంతాలను పెంపొందించాయి. ఆ సిద్ధాంతాలు వ్యక్తి, సమాజం మొదలగునవి అధ్యయనం చేసాయి. చేస్తున్నాయి కూడా ! క్రమంగా సామాజిక శాస్త్ర సిద్ధాంతాల మీద తత్వశాస్త్ర ప్రభావం తగ్గి సమగ్ర విషయాలు కల్గి, సామాజిక సమస్యల పరిష్కారాలు చూపిస్తూ నూత్న మేధోపరశాస్త్రంగా రూపొందింది. సమాజంలో వచ్చిన మార్పులు సమాజ శాస్త్ర సిద్ధాంత తీరు తెన్నులను ప్రభావితం చేసాయి. విలియమ్ కాటన్ ప్రకారం సమాజ శాస్త్ర ఆశయాలు, సైంటిఫిక్ దృష్టి పెంపొందక ముందు దశనుంచి సైంటిఫిక్ దృష్టి బాగా పెంపొందిన దాకా, ప్రభావం చెంది మార్పు చెందాయి. అలాగే మెథడాలజీలో కూడా విశేష మార్పులు, చేర్పులు జరిగాయి.

కిన్‌లో ప్రకారం నాల్గు ప్రధాన దశలు సమాజ శాస్త్రసిద్ధాంత అభివృద్ధి ప్రక్రియలో ఉన్నాయి. అవి 1. సూక్ష్మ అంశాలతో గూడిన సామాజిక ఆశయాలు 2. సామాజిక వాస్తవికతకు ప్రాధాన్యత 3. ప్రాక్టికల్‌గా ఎంపిరికల్‌గా గమనించడం. 4. (టైపోలజీ) భౌతిక కృతుల అభివృద్ధి సామాజిక శాస్త్ర సిద్ధాంతం ఏకముఖంగా అభివృద్ధి గాంచలేవు. సామాజికత్వ భావనలకు, ప్రాధాన్యత పొందుతూ సామాజిక శాస్త్ర సిద్ధాంతం కొంతమేరకు సైక్లికల్ పద్ధతిగా, సైంటిఫిక్‌గా పెంపొందింది.

**సామాజిక శాస్త్ర సిద్ధాంత సామాజిక సంధర్భం :**

సామాజిక శాస్త్ర సిద్ధాంత, మూడు నమూనాలు యూరోపియన్ దేశాలలోని సామాజిక పరిస్థితులు, రాజకీయ విప్లవం ఆర్థిక మార్పులు, పారిశ్రామికీకరణ ఫలితాలు సైన్సు అభివృద్ధి మొదలగు వాటి ప్రతిస్పందనగా పెంపొందింది.

## 2.7 ఆర్గానిక్

సిద్ధాంత విప్లవానికి రియాక్షన్‌గా, వచ్చిన స్థూల సామాజిక శాస్త్ర సిద్ధాంతం ఆర్థిక, టెక్నాలజీ అవసరాల ననుసరించి పెంపొందింది. సైబర్ నాటిక్స్‌కి, సిస్టమ్ థియరీకి నేడు ప్రాముఖ్యత వచ్చింది. సామాజిక శాస్త్ర సిద్ధాంతంలో సంఘర్షణ అభ్యుదయ నమూనా, రాజకీయ నిరంకుశ వత్తిడి, ఘర్షణ, ప్రభావాలు గమనించి, అధ్యయనం చేసినవారిచే ప్రతిపాదించి పెంపొందించబడింది, వ్యవస్థ ప్రకార్య నమూనా సమాజ మార్పుకోసం అభివృద్ధి గాంచింది. సామాజిక - మనోవైజ్ఞానిక నమూనా సైన్సుకు, వ్యక్తికి ప్రాధాన్యత కల్పించింది.

సామాజిక అవసరాల దృష్ట్యా, పరిస్థితుల దృష్ట్యా, (రాజకీయ, ఆర్థిక) సైన్సు ప్రభావంతో సైక్లికల్‌గా అవృతాలుగా సామాజిక శాస్త్ర సిద్ధాంతం అభివృద్ధి గాంచినది. మేధోపర ప్రభావం వివేచనత్వం, సెక్యులరిజమ్, సైన్సు, తత్వశాస్త్రం - మెదలగునవన్నీ సామాజిక శాస్త్ర సిద్ధాంత పెంపుదలకు, అందులోని మార్పు దశలకు దోహదం చేసాయి. యూనివర్సిటీలు ప్రోత్సాహం, ఎకడమిక్ వాతావరణం అనేక సమాజశాస్త్ర నెల సంవత్సర పత్రికలు మొదలగునవి ఎంపిరికల్‌గా సమాజశాస్త్రం అభివృద్ధి గాంచడానికి వేనోళ్ళ దోహదం చేసాయి.

ఆర్గానిక్ వ్యవస్థ - ప్రకార్య సిద్ధాంతం మధ్యతరగతి నేపథ్యంలో, ఘర్షణ సిద్ధాంతం నియంతల వత్తిడి పెరిగినప్పుడు, పెంపొందాయి. మనో వైజ్ఞానిక సిద్ధాంతాలు కూడా మధ్యతరగతి వారి ఆలోచనా ప్రవంతి నుంచే వచ్చింది. సామాజిక అనుభవాలు, మేధోపర విలువల సామాజిక అవసరాల నేపథ్యంలో సామాజిక శాస్త్ర సిద్ధాంతాలు పెంపొందాయి. అదొక మేధోపర ప్రతిస్పందనాభివృద్ధి.

ఈ నమూనాలన్నీ సమాజాన్ని ప్రకార్య వ్యవస్థగా, ఎలైట్ ప్రభావంతో, మానవ అవసరాల సంస్థీకరణ ప్రక్రియతో, దైనందిన జీవితంలో నైతికత్వంతో, కొన్ని ఆచార వ్యవహారాలతో కూడి ఉంటుందని భావించాయి. తేడాలు వివిధ సిద్ధాంత నమూనాలలో ఉన్నప్పటికీ, వాటి మధ్య సమానాంతర భావాలు సామాజిక వ్యవస్థ, ప్రక్రియ గూర్చి నెలకొన్నాయి.

## 2.8 ముఖ్య పదాలు :

పెరాడిజిమ్ : కార్య కారణా సంభందాన్ని వివరించే నమూనా

సిద్ధాంతం : ఒక వాస్తవాన్ని పూర్వపరాలతో చర్చించి తీర్మానం చేయబడ్డది.

ఆర్గానిక్ స్ట్రక్చర్ ఫంక్షనల్ - ఈ నమూనా సమాజంలో వివిధ భాగాల పరస్పర ప్రకార్యాన్ని గూర్చి విశదీకరిస్తుంది.

కాన్ఫ్లిక్ట్, రాడికల్ పెరాడిజిమ్ : ఈ నమూనా సంఘర్షణ సమాజ ప్రకియలో కేంద్రం అని భావిస్తుంది.

## 2.9 చదవదగిన గ్రంథాలు

1. History of Social Thought - Jerry Szavki
2. An Introduction to the History of Sociology by Barnes
3. Develpment of Sociological thought by Bogardus
4. Structure of Sociological Theory by Bogardus
5. Sociological Theory by KinLoch

## 2.10 ప్రశ్నలు :

1. సామాజిక సిద్ధాంతాన్ని పరిశీలించుము
2. సమాజ శాస్త్ర నమూనాలను పోల్చుము.

పాఠం - 3

# సామాజిక శాస్త్ర ఆలోచనకు ఆధ్యుడు, ఆరాధ్యుడు - ఆగస్ట్ కొమ్టే

# మానవాభివృద్ధి సూత్రాలు

విషయ క్రమం


3.0. ఆశయాలు

3.1 పరిచయం

3.2 పురోగతి సూత్రం

3.3 ముఖ్యపదాలు

3.4 శాస్త్రాల వరుస క్రమాన్ని సూచించే ఆశయం

3.5 పరిచయం

3.6 ముఖ్య పదం

3.7 ప్రశ్నలు

3.8 చదవదగిన గ్రంథాలు


## 3.0 ఆశయాలు

నేర్చుకోబోయే ఈ పాఠం ఆశయం కాంమ్టే యొక్క మానవాభివృద్ధి సూత్రాలు లేక మూడు దశల సూత్రాలు గూర్చి అవగాహన చేసుకొనుట.

## 3.1 పరిచయం

గతం నుంచి వాటిల్లిన అభివృద్ధిని గూర్చి, మరియు భవిష్యత్ గూర్చి చెప్పగలిగే సమాజశాస్త్రాన్ని కొంమ్టే రూపొందించదలచాడు. ఆయన అన్ని చారిత్రక దశలలో సమాజం నిలకడగా ఉండే స్థితి గతులను వివరించడానికి కృషి చేసాడు. ఆయన ఆలోచనల్లో ప్రధానమైనవి సోషల్ సాటిక్స్ (స్థిరత); సోషల్ డైనమిక్స్ (గతిశీలత).

సైన్సు సబ్జక్టుల మాదిరిగానే, సమాజ శాస్త్రం కూడా సమాజాన్ని క్షుణ్ణంగా, పట్టుదలతో అధ్యయనం చేయాలని భావించాడు. మిగతా సృష్టిలాగా కాస్మాస్ యూనివర్స్ లాగానే సమాజం కూడా మౌలిక సూత్రాలతో నడుస్తున్నది.

## 3.2 పురోగతి సూత్రం :

ఈ నూత్న శాస్త్రాన్ని మొదట కామ్టే సోషల్ ఫిజిక్స్ అని నామకరించాడు. ఆ తర్వాత సమాజ శాస్త్ర పదాన్ని వాడాడు. లాటిన్ భాషలోని సొసైటస్, గ్రీక్ భాషలోని లాగోస్, అనే పదాలను కలిపి సమాజ శాస్త్ర పదాన్ని రూపొందించాడు. ఈ నూత్న శాస్త్రాన్ని దాని ప్రకార్యాలను, పరిశోధనలను నాచురల్ సైన్సు మాదిరే నిర్వహించి వ్యక్తుల స్థితి గతులు మెరుగు పరచడానికి తోడ్పాడాలని భావించాడు. 1822 సైయింట్ సైమన్ అనుచరినిగా ఉంటున్నప్పటి నుంచి వరుసగా, వెంట వెంటగా వాటిల్లిన మూడు అభివృద్ధి దశలగూర్చి కనిపెట్టాలని ఉవ్విళ్ళూరుతూ, ఉత్సాహపడుతూ ఉండేవాడు కామ్టే. ఈ చారిత్రక దశల పోలికతో మానవ పురోగతిని గూర్చిన కేంద్ర సూత్రాన్ని కామ్టే

ప్రతిపాదించాడు, వెల్లడించాడు. మానవ ఆలోచనాపరంపర పరిణామం మానవ మెదస్సు పరిణామంతో సమానాంతరంగా పెంపొందింది. మానవజాతి ఆలోచనా స్రవంతి అంతా మూడు దశలలలో, పెంపొందింది.

1. Theological or fictitious
2. Metaphysical or Abstract and Scientific or positive.

కామ్టే ప్రకారం

అవి 1. మత పరమైన లేక ఊహాజనిత దశ

2. ఆదిభౌతిక దశ లేదా ఆమూర్త దశ

3. వాస్తవిక లేదా శాస్త్రీయదశ

మతపర లేక ఊహాజనిత దశలో కార్య కారణ సంబంధాలన్ని అతీతశక్తుల వల్ల ఏర్పడ్డవనీ మానసిక భావన ఏర్పడింది. ఆది భౌతిక దశలో మానసిక భావనల వల్ల సామాజిక దిగ్విషయాలుంటాయి.

వాస్తవిక లేదా శాస్త్రీయ దశలో చరాచర సృష్టి సామాజిక దిగ్విషయాలకు వెనువెంటనే వాటిల్లే దశల అధ్యయనానికి మనస్సును అప్తై చేయడం జరుగుతుంటుంది.

కామ్టే ప్రకారం ప్రతి పరిణామ, అభివృద్ధి దశలో క్రితం దశకన్నా తేజస్సుగా మానవ మేదస్సు పెంపొందుతూ వచ్చింది. పాత వ్యవస్థ లక్షణాలు దిగజారినప్పుడే నూత్న వ్యవస్థ వస్తుంది. పాత వ్యవస్థలో నున్న మానసిక స్థితి యొక్క శక్తులు మారినప్పుడే, పాత వ్యవస్థ పోయి క్రొత్త వ్యవస్థ ఉద్భవిస్తుందని, ఎంతటి మేధావి అయినా కూడా రాబోయే దశ లక్షణాలను మున్ముందుగా గాక, ఆ లక్షణాలు బయట పడ్డాక, వెల్లడయ్యాక తెల్సుకొంటాడు. సామాజిక వ్యవస్థ యొక్క ప్రతి అభివృద్ధి దశ, పరిణామం దశ మానసిక పెంపుదలతో సమానాంతరంగా వాటిల్లాయి. ప్రగతి పరంగా మానసిక అభివృద్ధితో బాటు సమాజ అభివృద్ధి జరిగింది. మానవ జాతి చరిత్ర సమస్తం నిండా క్లిష్టదశ, సాధారణ స్థితి దశలతో నిండి ఉంది. సాధారణ దశలో సమాజంలో నిలకడ, సమతుల్యం ఉంటుంది. క్లిష్ట దశలో సమాజంలో సమతుల్యం పోయి అ వ్యవస్థ ఏర్పడుతుంది. కామ్టే కాలంలో సమాజం అస్తవ్యస్తంగా ఉంది. ప్రతి సమాజ పరిణితి దశలో మానసిక స్థితి మార్పు దశలో ఏదో విధమైన ఆధిపత్యం ఉంటుందని కామ్టే భావించాడు. మత పరదశలో పురోహితుల ఆధిపత్యం, ఆది భౌతికదశలో చర్చి పెద్ద లాయర్ల ఆదిపత్యం, శాస్త్రీయ దశలో సైంటిష్టుల, పారిశ్రామిక వేత్తల ఆదిపత్యం ఉంటుంది. మానవ పురోభివృద్దిలో మేధో పరక్రమాభివృద్ధి యొక్క పాత్ర గణనీయం. జనభా పెరుగుదల, పని విభజన అనేవి కూడా సామాజిక అభివృద్ధికి తోడ్పడ్డాయి. ప్రేరేపణ శక్తి మానసిక అభివృద్దిదశే అని కామ్టే భావించాడు.

## 3.3 ముఖ్య పదాలు

1. Inedogical stage మత పరదశ సామాజిక దిగ్విషయాలు అతీత శక్తుల వల్ల ఏర్పడింది.
2. Metaphysical stage ఆది భౌతికదశ :- ఈ దశలో మానసిక భావనలు సామాజిక దిగ్విషయాలకు కారణం అనే భావనుంటుంది.
3. Positive stage :- ఈ దశలో చరాచరసృష్టి, సామాజిక దిగ్విషల, దశల అధ్యయనానికి మనస్సును అప్తై చేయడం జరుగుతుంటుంది.

# వివిధ శాస్త్రాల క్రమం

## 3.4 ఆశయం

పైటైటిల్ సూచిస్తున్నట్లు శాస్త్రాల వరుస క్రమాన్ని వివరించడమే ఈ పాఠ్యాంశం ఉద్దేశం.

## 3.5 పరిచయం

ఆగష్టు కాంమ్టే యొక్క మరొక గొప్ప విశేష ఆలోచన శాస్త్రాల వరుసక్రమం. ఈ క్రమం కాంమ్టే మానవాభివృద్ధి దశల సూత్రానికి పెనవేసుకొని ఉంది. ఎలాగంటే, కాంమ్టే సమాజశాస్త్ర సిద్ధాంతంలో రెండు అంశాలున్నాయి. అవి 1. మానవ పురోభివృద్ధి గూర్చి మూడు దశలు. 2. శాస్త్రాల వరుస క్రమం. ఈ వరుసలో సమాజ శాస్త్రం ప్రథమస్థానాన్ని పొందుతుంది.

వివిధ దశల గుండా మానవాభివృద్ధి వాటిల్లినట్లే, సైంటిఫిక్ జ్ఞానం కూడా అనేక దశలలో పెంపొందింది. వివిధ దశలలో వివిధ శాస్త్రాలు అభివృద్ధి గాంచాయి.

కాంమ్టే ప్రకారం శాస్త్రాలు కొన్ని సిద్ధాంతపరంగాను, మరికొన్ని ఆచరణాత్మకంగా ఉంటాయి. సిద్ధాంతపరంగా ఉండే వాటిని వర్ణనాత్మమైనవిగా మరియు జనరల్‌గా ఉండేవిగా పేర్కొనవచ్చు. ఆయాశాస్త్రాలు వివరించే దిగ్విషయాలననుసరించి వరసక్రమస్థానాన్ని ఆక్రమించుకొంటాయి. అడుగున మథమాటిక్స్, అడుగునుంచే అస్ట్రానమీ; ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, ఆ శాస్త్రాల లిష్టులో ఉంటాయి. కామ్టే ప్రకారం ఆ లిష్టులో ప్రథమస్థానాన్ని పొందే శాస్త్రం సమాజశాస్త్రం. సమాజ శాస్త్రాన్ని శాస్త్రాలన్నిటికి రాణిలాంటిదని కామ్టే భావిస్తాడు.

జ్ఞాన సంపద యొక్క మూడు దశలు కూడా మూడు పీరియడ్‌లలో పెరిగాయి. అన్ని శాస్త్రాలు ఆయా దశలలో ఒకేసారి, ఏకకాలమందు వృద్ధిగాంచవు కాని, పై స్థానాన్ని (వరుసలో) పొందిన శాస్త్రం దశలననుసరించి పెంపొందుతుంది. క్లుప్తీకరణలో, స్వతంత్రతతో, జనరాలటాలో ప్రతి శాస్త్రం పాజిటివ్ దశకు అభివృద్ధి చెందుతుంది. కాంమ్టే ప్రకారం వివిధ శాస్త్రజ్ఞానవిభాగాలు పాజిటివ్ దశకు చేరాయి. సోషియాలజి అవతరణతో ఆ లిష్టు సంపూర్తయింది.

సమాజశాస్త్రం - (సాధారణత్వం తక్కువ, క్లుప్తీకరణ తక్కువ, ఎక్కువ సంక్లిష్టత)
బయాలజీ
కెమిస్ట్రీ
ఫిజిక్స్
అస్ట్రానమీ
మేథమాటిక్స్ (సాధరణత్వం ఎక్కువ, క్లుప్తీకరణ ఎక్కువ, అతి తక్కువ సంక్లిష్టత)

మానవ మేధస్సుకొక ఆయుధం మేథమేటిక్స్ ఆ శాస్త్రం అన్నిటికి బేస్ లాంటిది. అంతేగాదు పురాతనమైందికూడా. పైగా అదిపర్‌ఫెక్ట్ శాస్త్రం. మాథమాటిక్స్‌లో అత్యుత్తమైనది కాలుకలస్. శాస్త్రపరంగా, కాలుకలస్ ప్రయోజనం ఎంతో ఉంది.

అంతరిక్షాన్ని అధ్యయనం చేసేది అస్ట్రానమీ, మేథమేటిక్స్ తర్వాత క్లుప్తీకరత్వం, సాధారణత్వంగల శాస్త్రం అస్ట్రానమీ, మాథమాటిక్స్‌ని బేస్ చేసుకొని అస్ట్రానమి పెంపొందుతుంది. ఫిజిక్స్, కెమిస్ట్రికన్నా సాధారణత్వం ఎక్కువ పొంది ఉంది. ఫిజిక్స్ మొత్తాన్ని, మాస్‌ని అధ్యయనం చేస్తుంది. కాని మూలాంశలను - పంచభూతాలను అధ్యయనం చేయదు. కెమికల్ దిగ్విషయం ఫిజిక్స్ సూత్రాల మీద

ఆధారపడుతుంది. ఇన్, ఆర్గానిక్ అంశాలు అస్ట్రానమీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, అధ్యయానాంశాలుగా ఉంటాయి. ఆర్గానిక్ దిగ్విషయం వ్యక్తి, సమూహం అంశాలను అధ్యయనం చేస్తుది. బయాలజీ కెమిస్ట్రీ, ఫిజిక్స్, మాథమాటిక్స్ మీద ఆధారపడతాయి.

సోషియాలజీ మిగతా సబ్జక్టుకన్నా ఆలస్యంగా వెలుగుచూసింది. ప్రతి సబ్జక్టు గతంలో చెప్పబడిన మూడుదశల గుండా అభివృద్ధి చెందాయి. మాథమేటిక్స్ పాజిటివ్ దశకు చేరింది. సోషియాలజీకూడ పాజిటివ్ దశకు చేరుతుంది. కామ్టే రాజకీయ శాస్త్రం సమాజ శాస్త్రం మధ్య తేడాలను గుర్తించలేదు. ఆయనకు సమాజశాస్త్రం పరిణితి చెందిన రాజకీయశాస్త్రం. అతని రాజకీయ శాస్త్ర పర ఆలోచనలు కూడా సైకాలజీ, థియాలజీ, ఎథిక్స్, ఎకనామిక్స్ లాంటి వాటితో సంభందం కల్గి ఉంటాయి. మానవాభివృద్ధి పరంపరలో కామ్టే ప్రకారం ప్రతి మానవీయశాస్త్రంం ఒక మౌలిక విశేషదశ.

సోషియాలజీ మెథడాలజీ లక్షణాలు వేరేగా ఉంటాయి. బయాలజీలో సోషియాలజీలో మెథడాలజీ సంపూర్ణ రీతిలో ఉంటుంది. సైన్సు సబ్జక్టుల అధ్యయన అంశాలకు, బయాలజీ, సోషియాలజీ అధ్యయన అంశాలకు తేడా ఉంది ఇన్ - ఆర్గానిక్ సైన్సులలో సామాన్యంగా తెలిసిన అంశాలే ఉంటాయి గనుక సూక్ష్మంసించి కాంపౌండ్ దాకా అద్యయనం జరపాలి. ఈ పద్ధతికి వ్యతిరేకంగా, వ్యక్తి - సమాజం అధ్యయనం సాగుతోంది. ఎందుకంటే వ్యక్తి - సమాజం మొత్తంగా సామాజిక వ్యవస్థగానే, వివిధ భాగాల గురించి తెలుసుగన్క.

ఒకానొక విశిష్ట సంఘటన చారిత్రక పరిణామంలో అర్దవంతమవుతుంది. ఉదాహరణకు 19 వ శతాబ్దంలో ఫ్రెంచి సమాజాన్ని అర్థం చేసుకోవడానికి ఫ్రాన్స్ చరిత్రలో చారిత్రక సంఘటనను ఫ్రెంచి చరిత్ర అధ్యయన సందర్భంలో విశ్లేషించాల్సిన అవసరం ఉంది. కాంమ్టే చారిత్రక దిగ్విషయాల పోలికల మెథడ్‌కు ప్రాముఖ్యతిచ్చాడు.

కామ్టే తన క్రమానుగత శాస్త్రాల వర్గీకరణలో సామాజిక శాస్త్రానికి అత్యున్నత స్థానాన్ని ఇచ్చాడు. సమాజాన్ని మానవుని ప్రవర్తనను. సమగ్రంగా అర్థం చేసుకోవడానికి పరిశీలన, పోలిక లాంటి శాస్త్రీయ పద్ధతులద్వారా ఫలితాలను రాబట్టవచ్చని భావించాడు. సైంటిష్టు ఒక దిగ్విషయాన్ని గూర్చి ఎలా విశ్లేషిస్తాడని భావిస్తారో, అలాగే సమాజ శాస్త్రం కూడా దిగ్విషయాన్ని గూర్చిన వాస్తవాలను బహిరంగపరచి, విశ్లేషించాలని కాంమ్టే భావించాడు. కామ్టే వ్యక్తి స్వేచ్ఛ సంకల్పానికి తక్కువ ప్రాముఖ్యం ఇచ్చాడు.

## 3.6 ముఖ్య పదం :

Entity over element ఇన్ ఆర్గానిక్ సైన్స్‌లలో భాగాలు, మొత్తం కన్నా వివరంగా ఉంటాయి. సోషయాలజీలో, బయోలజీలో భాగాలకన్నా మొత్తం బాగా తెలుస్తుంది.

## 3.7 ప్రశ్నలు :

1) మానవాభివృద్ధి యొక్క మూడు దశలను పోల్చి వివరింపుము?

2) కాంమ్టే భావన ప్రకారం సైన్సుల యొక్క వరసక్రమాన్ని పరిశీలింపుము?

## 3.8 చదవదగిన గ్రంథాలు :


1. Masters of Socialogical Thought by Lewiscoger

2. Socilogical theory by Timashef

3. Main currents in sociological thought by Aaron. R

పాఠం - 4

# సోషల్ స్టాటిక్స్, డైనమిక్స్

విషయ క్రమం

4.0. ఆశయాలు

4.1 పరిచయం

4.2 స్టాటిక్స్ : సామాజిక వ్యవస్థ

4.3 డైనమిక్స్ : పరిణామం, అభివృద్ధి

4.4 డైనమిక్స్ : ప్రగతి యొక్క కారకాలు

4.5 డైనమిక్స్ : ప్రగతిలో దశలు

4.6 ముఖ్య పదాలు

4.7 కామ్టే యధార్థవాదాన్ని వివరించే ఆశయం

4.8 పరిచయం

4.9 పుట్టుక

4.10 భాగాలు - మొత్తం

4.11 విమర్శ

4.12 ముఖ్య పదాలు (కామ్టే పాజిటివిజమ్)

4.13 ప్రశ్నలు

4.14 చదవదగిన గ్రంథాలు

## 4.0 ఆశయాలు :

సామాజిక స్థిరత, గతి శీలత కామ్టే యొక్క జమిలి ఆలోచనలు. సామాజిక స్థిరత గతి శీలతను అవగాహన చేసుకోవడం చదవబోయే పాఠం ఉద్దేశం.

## 4.1 పరిచయం :

బయాలజీలో అనాటమి, ఫిజియాలజీ అనే విభాగాల లాగానే కాంమ్టే సోషియాలజీని రెండుగా విభజించాడు. అవి

(1) సామాజిక స్థిరత

(2) సామాజిక గతి శీలత

ఇలాంటి విభజన రెండు తరహాల యదాస్థితి గూర్చి కాకుండా సిద్ధాంతంలో రెండు కోణాలను గూర్చి చేయబడింది. ఈ విభజన కూడా స్థిరత్వం పురోభివృద్ధి భావన లాంటిదే. రెండు భావనలు కలిసి పోయే లాంటివే. ఆర్డర్ పదం సమతుల్యాన్ని ప్రోగ్రెస్ పదం అభ్యుదయాన్ని తెలియజేస్తుంది.

| సామాజిక స్టాటిక్స్ లక్షణాలు | సామాజిక డైనమిక్స్ లక్షణాలు |
|---|---|
| 1. సమాజంలో మున్న స్థితిగతులను అధ్యయనం చేయడం | 1. వివిధ దశల సూత్రాలను క్రమానుగతంగా వాటిల్లే కదలిక యొక్క అధ్యయనం |
| 2. స్థిరత్వం ముఖ్యమైనది | 2. అభివృద్దే ముఖ్యం |
| 3. సమాజంలో వ్యక్తి పరిస్థితుల మధ్య స్థిరత్వాన్ని గూర్చిన సిద్ధాంతం | 3. సమాజ అభివృద్ధి సిద్ధాంతం క్రమ పరిణామాన్ని సూచిస్తుంది. |
| 4. విభజన, ప్రకార్యం అనేవి స్టాటిక్స్‌లో ఇన్‌వాల్వ్ అయ్యాయి. స్పెషలైజేషన్ రూపంలో పని విభజన సమాజ భాగల మధ్య బాలన్స్ ప్రభుత్వం ద్వారా ఏర్పడతాయి. మొత్తం వ్యవస్థ భాగాల మధ్య సమన్వయం (ఉంటుంది) సూచిస్తుంది. ఆ సమగ్రత, సమన్వయం చెడిపోతే, సమాజిక అవ్యవస్థ ఏర్పడుతుంది. | 4. మేధోపర పురోభివృద్ధి గూర్చిన మూడు దశల సూత్రాలలో ముఖ్యసిద్ధాంతం ఉంది. ఈ మూడు దశలలోనూ వ్యక్తి విద్య , జ్ఞానం, క్రమాను గతంగా సమాజ పరిణామం ఉంటుంది. ఏ సంస్థలైన పూర్తి పర్‌ఫెక్షన్ స్థాయిని సాధించడం అసాధ్యం |

## 4.2 స్టాటిక్స్ : సామాజిక వ్యవస్థ

కామ్టే ప్రకారం కుటుంబం పాత్ర అద్వితీయం. వ్యక్తికి ఏ స్థానం లేదని భావిస్తాడు. కుటుంబాలే తెగలయి,జాతులవుతాయని, కుటుంబం ఐక్యతను, నైతికత్వాన్ని పెంచి, చెడుపోకడలను తగ్గించి, చరిత్రలో స్టేట్ రూపొందడానికి వీలైన ప్రకార్యాన్ని నిర్వహిస్తుంది. స్టేట్, సామాజిక వ్యవస్థ సహకార కృషి వల్లనే ఏర్పడతాయి. ప్రతి మానవ సంఘాలకు కుటుంబమే మూలం, ఆధారం కూడా.

సంస్కృతి కాపాడటానికి భాష ఎంతో దోహదం చేస్తుంది. భాష ఐక్యతను పెంపొందిస్తుంది. కామన్ భాషలేకుండా వ్యక్తులలో సమాజంలో సమన్వయం, ఐక్యత, భావాల సమైక్యత రూపం ఏర్పడదు. భాష మార్గదర్శి కాదు, అదొక మాధ్యమం. మతం ఐక్యతను వ్యక్తులమధ్య ప్రేమను పెంచుతుంది. ప్రభుత్వ కమాండ్స్‌ను ఆమోదింపబడటానికి మతం తప్పనిసరయిన సంస్థ. మతం, భాషతో బాటు, మూడో అంశమైన పని విభజన వ్యక్తుల మధ్య అవినాభావ సంబంధాన్ని, ఆధారపడే అవసరాన్ని పెంచి, వ్యక్తుల శక్తి యుక్తుల అభివృద్ధికి తోడ్పడుతుంది. అయితే, కామ్టే పని విభజనను మెచ్చుకొంటూనే ఆధునిక పరిశ్రమలలో వాటిల్లే చెడుని గూర్చి కలత చెందాడని లూయిస్ ఏకోసర్ భావించాడు.

ఐహిక విషయాల ఆసక్తి, స్పిరుచ్యుయల్ పవర్ భవిష్యత్‌లో పరస్పర సంబంధాన్ని ఐక్యతను కలగజేస్తాయి. భాష, మతం, పని విభజన లాంటి సామాజిక సంస్థలు సమాజంలో ఆర్డర్‌ను పెంచడానికి దోహదం చేసే అంశాన్ని కాంమ్టే గుర్తించాడు. అందుచేత, కాంమ్టేను తొలి ఫంక్షనల్ ఎనలిస్ట్‌గా పరిగణించవచ్చు. కామ్టే తన పాజిటివ్ ఫిలాసఫీలో పేర్కొన్నట్లు, ఎల్లప్పుడూ వివిధ భాగాల, మొత్తం మధ్య సమన్వయం ఉండాలి. రాజకీయ సంస్థలు, సోషల్ మానర్స్, భావాలు మధ్య కనక్షన్ ఉండి, ఆ సమగ్రత మానవ జాతి పురోభివృద్ధికి, వికాసానికి దోహదం చేస్తుంది.

## 4.3 డైనమిక్స్ : పరిణామం, అభివృద్ధి :

సోషల్ స్టాటిక్స్, డైనమిక్స్ అధ్యయనం మానవ పరిణామం, పురోభివృద్ధి అధ్యయనంతో సమానమని, సమతుల్యమని కామ్టే భావించాడు. ఇంకా చెప్పాలంటే డైనమిక్స్ వ్యక్తుల పేర్లు లేని చరిత్ర అంటాడు కామ్టే. మానవ నాగరికత తాలూకు విశేష మార్పులు క్రమానుగతంగా ఒకటి తర్వాత ఒకటి వాటిల్లాయి. సమాజ పురోభివృద్ధి ఏక ధృవలైనుగా ఉండదు. ఊగిసలాటలు, ముందుకెళ్లడాలు, వెనక్కు లాగడాలు ఉంటాయి. పురోభివృద్ధిని పురుష (మానవ) జోక్యంతో సరిచేయవచ్చని కామ్టే భావించాడు. సామాజిక పరిణామంలో మానవస్వభావం మార్పు చెందడం, అభివృద్ధి చెందడం మాత్రమే గాక, నూత్న శక్తి యుక్తులు, సహజంగా ఉన్నవాటితో బాటు ఆవిష్కరించాయి. నూత్న పరిశోధనల (కన్సర్ వేషన్) భద్రపరుచుటల మధ్య పరస్పర విరుద్ధ పరిస్థితులు ఏర్పడతాయి. అన్ని సమాజాలు ఒకే సూత్రాలను బట్టి గైడ్ చేయబడతాయి గనుక మానవజాతిలో ముందస్తుగా తొలుతగా పురోభివృద్ధిగాంచిన దానిని సాధారణ సిద్ధాంతాలతో అధ్యయనం చేయవచ్చు. కామ్టేకి ఫ్రెంచి సమాజమే వాన్ గార్డ్‌లాంటిది.

## 4.4 డైనమిక్స్ - ప్రగతి యొక్క కారకాలు

ప్రకృతి మీద మానవుని ఆధిపత్యమే ప్రగతి. ప్రగతిని మూడు భాగాలుగా విభజింపవచ్చు. (ఇంటలెక్చుయల్, మెటీరియల్, మరియు మోరల్) అవి : మేధోపరమైన, వస్తుపర, నీతిపరమైనవి. మేధోపర ప్రగతి మూడు దశల అభివృద్ధి సూత్రాలలో, వస్తుగత ప్రగతి మానవ చర్యలలో అనగా తొలుత యుద్ధాలలో జయించడంలో, తర్వాత అంతర్గత శాంతిలో చివర్లో పరిశ్రమలలో నీతిపరమైన ప్రగతి కుటుంబంలో రాజ్య వ్యవస్థలో, జాతిలో నెలకొంటుంది. ప్రగతికి చోదకశక్తులు కోరికలు, ఎమోషన్స్ కాగా, మేధస్సు గైడ్‌గా, కంట్రోల్ చేసేదిగా ఉంటుంది. మేధోపర అభివృద్ధి అన్నిటికీ ప్రధానం, అదే వస్తుపర అభివృద్ధికి మూలకారణం కూడా.

ప్రగతి కారకాలు చెప్పేటపుడు, కాంమ్టే జనాభా తీవ్రత గూర్చి, స్పెషలైజేషన్ గూర్చి, పని విభజన గూర్చి ప్రస్తావిస్తాడు. అలాంటి స్థితిలో సమాజంలో నున్న వ్యక్తుల శక్తి యుక్తులు సద్వినియోగపరచుకోనేటట్లు సమాజపరకృషి జరుగుతుంది. జాతిలో తరతమ బేధాలు తెల్లజాతి ఆధిక్యత, వాతావరణ ప్రభావం, తేడాలు రాజకీయ కార్యకలాపాలు మొదలగునవి ప్రగతిని ఆటంకపరచవచ్చు లేదా త్వరితగతిన వాటిల్లడానికి దోహదం చేయవచ్చు. కాంమ్టే ప్రకారం జాతి, వాతావరణం, ప్రభుత్వ చర్యలు సామాజిక తేడాలు ఏర్పడటానికి కారకాలుగా ఉంటాయి.

## 4.5 డైనమిక్స్ : ప్రగతిలో దశలు :

కామ్టే మేధోపర దశల మధ్య వస్తుపర అభివృద్ధి, వ్యవస్థలో ఉండే ఆర్డర్, సెంటిమెంట్లు మొదలగు వాటి మధ్య అవినాభావ సంబంధాన్ని గూర్చి వ్రాసాడు. ఆ భావాలు ఈక్రింది విధంగా పేర్కొనవచ్చు.

| | మేధోపర దశ, | వస్తుపరదశ, | సోషల్ యూనిట్, | ఆర్డర్ తరహా | సెంటిమెంట్ |
|---|---|---|---|---|---|
| (1) | థియలాజికల్ | మిలిటరీ | కుటుంబం | డొమస్టిక్ | ఆత్మీయత |
| (2) | మెటాఫిజికల్ | లీగల్ తరహా | రాజ్యం | సమిష్టి | విశ్వాసం, భక్తి |
| (3) | పాజిటివ్ | పారిశ్రామికత | జాతి | అంతర్జాతీయత | పరోపకారం |

కామ్టే ప్రకారం భవిష్యత్తులో సమాజం పూజారుల యొక్క స్పిర్చుయల్ శక్తియుక్తులతో గైడ్ చేయబడుతోంది. ఆదశనే కాంమ్టే పాజిటివ్ రిలిజియన్‌గా మానవత్వ మతంగా భావిస్తాడు. ఈ సమాజ శాస్త్రవేత్తలు, పూజారులు వారి మేధో పరిజ్ఞానంతో సమాజ సభ్యుల విద్యా విషయాల అర్హతల అంశాలలో మార్గదర్శకులుగా గైడ్‌గా ఉంటారు. భవిష్యత్‌లో పాజిటివ్ సోషియాక్రసీలో మంచి, చెడు విచక్షణ

కల్గిన మానవత్వమత పూజారులు వ్యక్తులు వారి బాధ్యతలు నిర్వర్తించేటట్లు విద్రోహ చర్యలకు పాల్పడకుండా గైడ్ చేసి, బాధ్యతలకే కట్టుబడేటట్లు చేస్తారు. కామ్టే ప్రీతి పాత్రమైన ఫార్ములాను ఈక్రింది విధంగా చెప్పవచ్చు.

ప్రేమే ప్రిన్సిపల్‌గా

ఆర్డర్ బేసిస్‌గా

ప్రగతి ఆశయంగా

వ్యక్తులలో ఆధిక్యతా భావన పోయి (ఆల్ట్రూయిజమ్) పరోపకార తత్వం వస్తుంది. స్వలాభాపేక్ష పాపం అని, సేవే విముక్తికి మార్గం అని కామ్టే భావన.

కామ్టే తన జీవిత చివరి దశలో సోషల్ సైంటిస్ట్‌గానే కాక, ప్రధానంగా ప్రాఫెట్‌గా, మానవుల కష్టనష్టాలనుంచి విముక్తి ప్రసాదించే నూత్న మత ప్రవక్తగా భావించుకొన్నాడు.

పూజారి, ప్రీస్ట్ అనే పదం మామూలు అర్థంతో గాక విశేష అర్థంతో వాడాడు కామ్టే.

## 4.6 ముఖ్య పదాలు :

సోషల్ స్టాటిక్స్ : "సమాజ వ్యవస్థభాగాలను అధ్యయనం చేసేది

సోషల్ డైనమిక్ : పురోభివృద్ధి దశలను అధ్యయనం చేసేది

# కామ్టే పాజిటివిజమ్ : యదార్ధవాదం

## 4.7 ఆశయాలు

కామ్టే యదార్థవాదాన్ని వివరించుట.

## 4.8 పరిచయం :

ఆగస్ట్ కామ్టే (ఆలోచనల వల్ల), ప్రాతల వల్లగాని సోషియాలజీ చరిత్రలో (19వ శతాబ్దంలో) యదార్ధ వాదానికి, పాజిటివిజమ్‌కు ప్రత్యేక స్థానముంది. హెర్బర్ట్ మార్క్యూస్ పేర్కొన్నట్లు సోషియాలజీ పుట్టుక ఎంపిరికల్ సైన్సుగా రూపొందడం పాజిటివిజమ్‌లోనే జరిగింది.

## 4.9 పుట్టుక :

నాడు పాతవిలువలు, ఆచారాలు ప్రజలను ప్రభావం చేయలేక పోయినప్పుడు, సహజంగా సమాజ అవ్యవస్థ పెరిగింది. ఆ దశలో నైతిక, మేధోపర వాతావరణం అవసరం కల్గింది. కామ్టే ఆదశలో విశ్వవాపిత సూత్రాలుంటాయని, ఆ సూత్రాలను నూత్న సైంటిఫిక్ విధానం ద్వారా కనుక్కోవచ్చని భావించాడు.

యదార్ధవాద జ్ఞానం అనుభవాన్నించి నిజదృష్టిషయాలమీద ఆధారపడుతుంది. సోషియాలజీ శాస్త్రం యొక్క ఆరాధ్యుడు, ఆద్యుడైన కామ్టే పాజిటివిజమ్ అనే పదాన్ని రూపొందించి, ఆ తత్వ ఆధారంగా సమాజ శాస్త్రాన్ని పెంపొందించాడు. పాజిటివిజమ్ వాదన తొలి

ఛాయలు ఫ్రాన్సిస్ బెకన్, గెలీలియో, డిస్కార్ట్స్ రచనల్లో ఉన్నాయి. వీరంతా పాత ఆచారాలను కొట్టి పారవేసి, వాళ్ల రంగాలలో సత్యాలను కనిపెట్టడానికి కృషి చేసారు. కామ్టే వాచాలతను అసంభద్ధ, అనవసర ఆలోచనలను విమర్శించి, పాజిటివ్ ఆలోచనా ప్రవంతిని కావాలన్నాడు. అంతేగాక, దిగ్విషయ పరిశీలనకు, వర్గీకరణకు ప్రాముఖ్యతనిచ్చాడు.

నిజమైన సైన్సు మేధో పరమైన వ్యవస్థ వంటిదని, మిగతా వ్యవస్థలన్నిటికి మేధోపరమైన వ్యవస్థే ఆధారం అని కామ్టే భావించాడు. కామ్టే వాదన రెండు తర్కనీయ విషయాల మీద ఆధారపడింది. అవి (1) చారిత్రక క్రమానుగత-దశలైన మతపరదశ, ఆది భౌతిక దశ, వాస్తవికదశ, అనేవి మరియు తత్ సంభంధమైన ఆ తరహాల కోణాలతో నున్న సామాజిక వ్యవస్థ (2) కామ్టే తన క్రమానుగత శాస్త్రాల వర్గీకరణలో మాధమాటిక్స్‌కు అతి దిగువ స్థానాన్ని సామాజిక శాస్త్రాన్ని అత్యుత్తమ స్థానాన్ని కల్పించాడు. పాజిటివ్ సైన్సును గమనించే, పరిశీలంచే దిగ్విషయాలతోనే సంబంధం ఉంటుంది. సత్య పూరితమైన జ్ఞానం వర్గీకరణ, పరిశీలన, పోలిక, ఊహకల్పితం, ఎక్స్‌పరిమెంట్ మొదలగు వాటివల్ల ఏర్పడుతుంది. కామ్టే పాజిటివిజమ్ పెంపొందించాడు. అయితే అది కేవలం మేధోపర దృష్టితో ప్రపంచాన్ని చూస్తుంది. కామ్టే సైంటిఫిక్, నాన్ - సైంటిఫిక్‌ల మధ్య తేడాను గుర్తిస్తాడు. పరిక్షకు నిలబడే సత్యా, ముందుగా చెప్పబడ్డ సూచించబడ్డ వాటికి ఉన్నపుడే అవి సైంటిఫిక్ అవుతాయి. సైన్సు కేవలం విడివిడిగా ఉన్న (ఫ్రాక్ట్) సత్యాలేగాదు. సైన్సు పద్దతి గల సాధారణ సూత్రాలు కూడా కల్గి ఉంటుంది. కామ్టే ఊహించి ముందుగా చెప్పబడ్డ సంగతులు మరియు వివరాల మధ్య సమతుల్యాన్ని సూచిస్తాడు.

కామ్టే ప్రకారం పరికల్పన రూపొందించి పరిశీలనతో పరిక్షిస్తాం. సైంటిఫిక్ సిద్దాంతాలు పరిశీలించబడ్డ దిగ్విషయాల పత్యాలను మధ్య సంబంధాన్ని సూచిస్తాయి.

కామ్టే ప్రకారం పాజిటివిస్ట్‌లో జ్ఞానానికి బేస్ ప్రాక్టికల్‌గా అప్లై చేయబడే లక్షణమే. సైన్సును కామ్టే భౌతిక, సామాజిక స్థితి గతులును అజమాయిషీ చేసే ఆయుధంగా గుర్తించాడు. ఆ వాస్తవ జ్ఞానం ప్రజల దైనందిన జీవితాలలో ఉపయోగపడ్తుంది.

## 4.10 భాగాలు - మొత్తం :

కామ్టే ప్రకారం ఇన్ - ఆర్గానిక్ సైన్సులలో భాగాలకు ప్రాముఖ్యత ఉంటుంది. బయాలజీ, సోషియాలజీలో మొత్తానికి ప్రాముఖ్యత ఉంటుంది. ఈ స్థితి రెండు విధాలైన అధ్యయనాలను సూచిస్తుంది. (1) వివిధ భాగాలు కలిసియున్నసూత్రాలు (సోషల్ స్టాటిక్స్) (2) క్రమానుగతంగా వరసక్రమంలో వస్తున్న సూత్రాలు, తద్వారా, పెంపొందే దశ అంతకు ముందున్న దశ నుంచి వచ్చిన స్థితియే (సోషల్ డైనమిక్స్)

కామ్టే ప్రకారం పాజిటివిజమ్ సైన్సు మాత్రమే గాదు అదొక మతం కూడా కామ్టే ప్రకారం పాజిటివిస్ట్ సిద్ధాంతాల ద్వారా సమాజాన్ని నిర్వహించవచ్చు పరోపకారతత్వంతో కూడిన పాజిటివిస్టిక్ సమాజాన్ని ఊహించాడు కామ్టే. ఆ సమాజంలో అహం అనేది పరోపకార తత్వానికి లోబడిన స్థితి కల్గి ఉంటుంది. సమాజపురోభివృద్ధి క్రమ పద్ధతిలో ప్రేమనుగైడ్‌గా చేసుకొని నెలకొంటుంది. సోషియాలజీ పరిశీలన,పోలిక, ఎక్స్‌పరిమెంట్ పద్ధతి, చారిత్రక పద్దతి అనే పరిశోధనా పద్ధతులను వాడుతోంది. పాజిటివిజమ్‌కు మూడు డివిజన్లున్నాయి. అంతేగాక, అదిసైంటిఫిక్ సిద్ధాంతం. అది వస్తుగత, మేధోపర నైతిక సుఖశాంతులను మొదలగువాటిని మానవ సమాజాలలో పెంపొందిస్తుంది. పాజిటివిజమ్ యొక్క మూడు విభాగాలను ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు.

(1) ఫిలాసఫీ ఆఫ్ సైన్సె

(2) సైంటిఫిక్ మతం మరియు నైతికత్వం

(3) పాజిటివ్ పాలిటిక్స్

1. ఫిలాసఫీ ఆఫ్ సైన్సెస్ ప్రకారం మానవులు తమ సుఖశాంతులకు, వాళ్ళ శ్రమ మీద ఆధారపడవలె. ఈ ఫిలాసఫీకి తోడ్పడే ఇతర సైన్సులు మాథమాటిక్స్, అస్ట్రానమీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, సోషియాలజీ.

2. సైంటిఫిక్ రిలిజియన్, ఎథిక్స్ ప్రకారము పాజిటివ్ మతానికి అతీత శక్తులకు ఏ సంభంధం లేదు. అదొక మానవుల రాజ్యం. 1848 లో కామ్టే పాజిటివిజమ్‌ను మానవమతంగా పెంపొందించాడు.

3. పాజిటివ్ పాలిటిక్స్ యుద్ధాన్ని అణిచి యూరోపియన్ రాష్ట్రాల కామన్ వెల్త్ తయారు జేస్తుంది. అది హింసాత్మకతను తగ్గిస్తుంది. దీనికి ప్రేమ ప్రథమ ప్రిన్సిపల్‌గా, ఆర్డర్ బేసిస్‌గా ప్రగతి అంతిమ ఆశయంగా ఉంటుంది. కామ్టే పాజిటివిజమ్‌ను సమాజ అధ్యయనం కోసం మొదలు పెట్టి దాన్ని మతంగా రూపొందించాడు. జీవిత చివరి దశలో, చరమాంకంలో మతం మత్తులో కూరుకు పోయాడు కామ్టే.

పూజారిత్వం :

పాజివిస్టిక్ సమాజంలో ముఖ్య వర్గం మత పూజారి వర్గం. సోషియాజిస్టులు సమాజసైంటిఫిక్ డైరక్టర్లగా ఉంటారు. వివేకవంతమైన రాజకీయ వ్యవస్థ పెంపొందుతుంది.

## ప్రజాభిప్రాయం :

సామాజిక నియంత్రణ కోసం ప్రజాభిప్రాయం మంచి ఏజెన్సీగా పనిచేస్తుంది. మేధోపర, వివేక వంతమైన ప్రజా అభిప్రాయం లేనిదే సమాజ సంస్థల పునర్నిర్మాణం సంస్కరణల అమలు సాధ్యం కావు.

స్త్రీల పాత్ర : ప్రేమ, నైతికత్వం, జాతి ఆప్యాయత లక్షణాలు బాగా పొంది ఉంటారు గనుక వారు పురుషులను పిల్లలను గైడ్ చేయాలి. భావానికి (ఎమోషన్‌కు) ఫీలింగ్ తెలుసుకొనుటకు ప్రాముఖ్యతిచ్చాడు కామ్టే.

కామ్టే తన జీవిత చివరి దశలో మిస్టిసిజమ్, మరియు పాజిటివిజమ్, మతాన్ని గొప్ప చేయడం విమర్శకు గురయింది.

## 4.11 విమర్శ :

గమనించడం, చూడటం అనే అంశాన్ని సంపూర్తిగా వివరించలేకపోయాడు. 2. కామ్టే సమాజమే స్థిరమైన, నిలకడైన సీక్వెన్సులు పెంపొందిస్తాయని వాదించినపుడు, సమాజాన్ని యదార్థ భాగాలను తెలియజేసే భావంగా, ఇతరేతర దిగ్విషయాలకు కారణంగా వివరిస్తాడు. ఈ విధమైన వివరణ మెటాఫిజికల్‌గా తిరస్కరించబడాలి. (కామ్టే పాజిటివ్ ఫిలాసఫీలో వివరణ సరికాదు)

## 4.12 ముఖ్య పదాలు (కామ్టే పాజిటివిజమ్)

పాజిటివిజమ్ : సైంటిఫిక్ దృష్టిలో గమనించడం మరియు ఆ దిగ్విషయాన్ని వివరించడం.

## 4.13 ప్రశ్నలు :

1) స్టాటిక్స్, డైనమిక్స్ భావాలను పోల్చి చర్చించుము?

2) కామ్టే పాజిటివిజమ్‌ను విమర్శనాత్మకంగా విశ్లేషించుము?

## 4.14 చదవ వలసిన పుస్తకాలు :


1. Social Theory as Science By Keat Russel, John Urry
2. Idelogy and Development of Social Theory By Zeetlin Irving
3. History of social Thoughts By Czacki, Jerzy
4. A short History of social thoughts By Swing Wood, Alaw
5. Theoretical Thinking in Sociology Hkidmore William
6. Development of social thoughts By Bogardus, Emory
7. Main currents in sociological Thought By Aarow, Raymond
8. Foundations of sociological Theory By Abel Theodore
9. Social Theory, its origin and growth By Timashef Nicholos
10. Masters of Sociological Thought By Coger, Lewis

## యూనిట్ - 2

## తొలి ఆలోచనా పరులు - మార్గ దర్శకులు

## పాఠం - 5

# హెర్బెర్ట్ స్పెన్సర్ పరిణామ సిద్ధాంతం

విషయ క్రమం


5.0. ఆశయాలు

5.1 పరిణామ భావన

5.2 పరిణామ సూత్రం

5.3 విశ్వవ్యాపిత సత్యాలు

5.4 పరిణామం

5.5 రెండు ఆలోచనా ధోరణులు

5.6 మిలిటెంట్ సమాజం

5.7 సామాజిక వ్యవస్థ

5.8 ముగింపు

5.9 ముఖ్య పదాలు

జీవి - సమాజ పోలిక

5.10 పరిచయం

5.11 పోలికలు

5.12 తేడాలు

5.13 ముగింపు (జీవి - సమాజ పోలిక)

5.14 ముఖ్య పదాలు

5.15 ప్రశ్నలు

5.16 చదవదగిన గ్రంథాలు


## 5.0 ఆశయాలు

ఈ పాఠం ఉద్దేశం, ఆశయం పరిణామ సూత్రాలు తెలుసుకోవడం మరియు ఆర్గానిక్ లేక అంగిక నమూనా భావనను తెలుసుకోనడం.

## 5.1 పరిణామ భావన :

హెర్బర్ట్ స్పెన్సర్ అన్ని దిగ్విషయాలను మూడు కేటగిరీలుగా విభజించాడు. అవి : ఇన్ - ఆర్గానిక్ లేక ప్రాణ రహిత వస్తు సముదాయం

(2) ఆర్గానిక్ లేక ప్రాణంలో ఉన్నవి

(3) సూపర్ - ఆర్గానిక్ : సమాజాలుగా ప్రాణ జీవులుగా రూపొందడం

స్పెన్సర్ ప్రకారం ఈ మూడింటి మధ్య కామన్‌గా కొన్ని విషయాలున్నాయి అవన్నీ పరిణామ సిద్ధాంతం వల్ల గైడ్ చేయబడతాయి. స్పెన్సర్ ప్రకారం మూడు కూడా పరిణామ సిద్ధాంతం వల్ల నిర్వహించబడుతున్నాయి. పరిణామ సిద్ధాంతం అన్నిటికీ ప్రధానమైంది. దాని ప్రభావానికి లోనుకాకుండా, బద్దుడు కాకుండా ఏదిఉండదు. అంటే సంభవించే ప్రతిస్థితి పరిణామం నిర్ణయిస్తుంది.

స్పెన్సర్ ప్రకారం పరిణామం ప్రాణ జీవులలోనూ, సమాజాలలో గమనం గనుక, ఉంటుందిగనుక అవగాహనకు అనుకూలంగా ఉంటుంది. పరిణామ ప్రాసెస్‌ను అర్థం చేసుకొని దాని స్వభావాన్ని గూర్చి తెలుసుకోవచ్చు. (అయితే దురదృష్టవ శాత్తు, స్పెన్సర్ వ్యక్తులు, సమాజాల పరిణామం, సమాజ స్వభావాన్ని ఏ విధంగా తెలియజేస్తుందో వివరించలేదు.)

పరిణామ భావన స్పెన్సర్ మనస్సులో ప్రభలంగా ఉంది. సమాజగతి శీలత పరిణామ ప్రాసెస్ నుంచి ఊపందుకొంటుంది. పరిణామ ప్రాసెస్ సమాజ హేతువుగా కారణంగా ఉంటుంది. ఈ స్థితి సమాజగతిశీలతను వివరిస్తుందని స్పెన్సర్ భావిస్తాడు. కాబట్టి అతని ప్రకారం సమాజ శాస్త్రం, సమాజాన్ని పరిణామ ప్రాసెస్ దృష్టితో అధ్యయనం చేయాలి. సోషియాలజీ సైన్సుగా రూపొందాలంటే, తప్పకుండా పరిణామ సిద్ధాంతాన్ని ఆధారంగా చేసుకోవాలని భావిస్తాడు.

## 5.2 పరిణామ సూత్రం :

అభివృద్ధితో స్వాతంత్రత ఉండి, ఒక దశకు మరి ఒక దశకు భిన్నత ఉండి, తర్వాత దశ అంతకు పూర్వపు దశ మీద అభివృద్ధిని సూచించే ప్రక్రియ పరిణామం. ఇది విశ్వవ్యాపితలక్షణం. ప్రతి దానిలోనూ పరిణామము జరుగుతుంది. క్లుప్తంగా చెప్పాలంటే విశ్వంలో నున్న సమస్తం రూపాంతరం చెందుతంది. ఈ విధమైన విశ్వవాపిత పరిణామ భావన, నేపధ్యంలో స్పెన్సర్ పరిణామ సిద్ధాంతాన్ని రూపొందిస్తాడు, ఫిజిక్స్ సూత్రాలననుసరించి సిద్ధాంతాన్ని అభివృద్ధి చేస్తాడు. జనరల్ పరిణామ సూత్రం అనే పేరుతో ఆ సూత్రం వస్తు సముదాయానికి, ప్రాణంతో ఉన్నవాటికి వ్యక్తులకు, సమాజాలకు అన్వయించబడుతుంది. ఈ సూత్రం మూడు విశ్వవ్యాపిత సత్యాలను, నాల్గు ప్రతిపాదనలు కల్గి, ఒకదానిమీద ఒకటి ఆధారపడి, అన్నీ పరిణామ సిద్ధాంతం మీద ఆధారపడిఉంటాయి.

## 5.3 విశ్వవ్యాపిత సత్యాలు :

1. శక్తి యొక్క నిరంతరత్వం పరిణామం వాతావరణంలో ఉండే శక్తి ప్రేరణతో వాటిల్లుతూ, జ్ఞానాన్ని ఉన్నత దశకు పెంపొందిస్తుంది. అవి ఎల్లప్పుడూ ఉంటాయి. ఆ నిరంతరత్వం వల్లనే పరిణామం ఎల్లప్పుడు సంభవిస్తుంది.

2. ద్రవ్య పదార్థం : ద్రవ్య పదార్థం యొక్క నాశనం లేని తనం : పరిణామ ప్రాసెస్‌లో పదార్థ వినాశనం ఉంటుంది. ఆ వినాశనం పూర్తి పతనాన్ని కల్గజేయుదు పైగా, మరొక దశలో ద్రవ్య పదార్థం సమన్వయం చెంది నాశనం లేని తనాన్ని బుజువు చేసుకొంటుంది. ఏ విధమైన మార్పులలోనైనా, ద్రవ్య పదార్థం ఉండటమేగాక లేకుండాపోదు.

3. పదార్థం నిరంతరత్వం : పదార్థం ఒక రూపం నుంచి మరొక రూపానికి మారుతున్నపుడు, పదార్థంలో ఇమిడి ఉన్న శక్తి మొదటి రూపం నుంచి తర్వాత రూపానికి చేరుతుంది. పదార్థం రూపాంతరం చెందుతూ శక్తిని నిరంతరం కొనసాగిస్తూంటుంది.

ద్వితీయ ప్రతిపాదనలు : ఇవి నాల్గు ఈ నాల్గు ప్రతిపాదనలను ఈక్రింది విధంగా పేర్కొనవచ్చును.

1) పరిణామాన్ని ప్రోద్బలం చేసే శక్తులు పరస్పర సంబంధితాలయి ఉంటాయి. వాటి మధ్య సంబంధం తాత్కాలికం కాదు పర్మనెంట్‌గా నిరంతరం కొనసాగుతుంది.

2) పదార్థ శక్తులు పోవు పైగా సమానత్వాన్ని పొందుతాయి.

3) పరిణామక్రమంలో, పదార్థం ఏ విధమైన ఆటంకం ఏ శక్తి నుంచి ఉండని విధంగా పదార్థం మార్పు జరుగుతుంది.

4) ఈ విధమైన మార్పులో రిథమ్ ఉంటుంది. అన్వయించబడే భావాలు ఈ మూడు విశ్వవాపిత సూత్రాలు నాల్గు ద్వితీయ ప్రతిపాదనలు కలిపి పరిణామ సిద్ధాంతం అవుతుందని స్పెన్సర్ భావించాడు. ఆ సిద్ధాంతం పరిపూర్ణం కావడానికి అతడు నాల్గు భావాలు కూడా కలుపుతాడు.

1) సజాతీయమైన వాటిల్లో నిలకడలేని తనం : సజాతీయమైన పదార్థంలో నిలకడలేని తనం ఉంటుంది. వాతావరణంలో మార్పు కలగజేసే ఈ శక్తుల ప్రభావం వల్ల అది సజాతీయత కోల్పోయి అనేక రూపాలయి తేడాలతో ఉంటుంది.

2) ప్రభావాలు రెట్టింపు : అనేక రూపాలయి, తేడాలుచ్చాక అది జాయమెట్రిక్ రేషియోలో (అంటే 1,2,3, లాగా గాక, 2,4,8 లాగా) రెట్టింపవుతుంది. స్వయం పోషకత్వంతో, క్లిష్టతరంగా తయారవుతుంది. చాలా భాగాలు పెరిగి అనేక తేడాలు కల్గి ఉంటాయి.

3) వేరు చేయుట : విభేదీకరణ ఒక సారి తటస్థించాక, యూనిట్లలో స్పెషలైజేషన్ పెరుగుతుంది. ఈయూనిట్లు వేటికవే, ప్రత్యేకంగా పనిచేస్తున్నా, ఒక దశలో అవిమొత్తంగా తయారవుతాయి. ఒకేరకమైన యూనిట్లు కలసి మొత్తంగా రూపొందుతాయి.

4) సమతుల్యం : మొత్తంగా తయారయినది మరల విడిపోయే ప్రాసెస్‌కు లోనవుతుంది. అయితే ఈ ప్రాసెస్‌లో కంట్రోల్ హద్దు ఉంటుంది. పదార్థం, వాతావరణం మధ్యసమన్వయం ఏర్పడ్డాక, వాతావరణంలోని వివిధ శక్తులకు పదార్థం చక్కగా సర్దుబాటుచేసుకొన్నాక విభేదీకరణ ప్రాసెస్‌కు లిమిట్, హద్దు ఏర్పడుతుంది.

## 5.4 పరిణామం :

ఈ పై నాల్గు అన్వయించబడే భావాలతో స్పెన్సర్ యొక్క పరిణామ సిద్ధాంతం పూర్తవుతుంది మరియు పరిణామ ప్రాసెస్ యొక్క పూర్తి చిత్రం రూపొందుతుంది. పరిణామసిద్ధాంతం ప్రకారం ఏ పదార్థం అయినా తొలుత మిశ్రమము కాకుండా ఐక్యతగానే ఉంటుంది. సజాతీయమైన, అచ్చమైన పదార్థం అనివార్యంగా నిలకడలేని విధంగా ఉంటుంది. పదార్థం వాతావరణంలోని మార్పుకు అనుకూల శక్తుల ప్రభావానికి లోనవుతుంది. గనుక పాత స్థితిలో పదార్థం ఉండలేదు. మిశ్రమంకాని, అచ్చమైన పదార్థంలో విభేదీకరణ సంభవిస్తుంది. ఆ స్థితిలో వివిధ ప్రత్యేకతరహా యూనిట్లు పదార్థంలో నెలకొంటున్నాయి. ఈ ప్రాసెస్‌లో పదార్థం నానావిధాలైన రూపాలుగా తయారువుతంది. ఒకే తరహా యూనిట్లన్నీ గుత్తగా, సమూహంగా తయారవుతాయి. ఆ సమూహం చక్రీయమైన విభేదీకరణతో మరియు మొత్తంగానూ కొనసాగుతుంది. ఈ నిరంతర ప్రాసెస్ (దీనినే పరిణామం అంటాడు స్పెన్సర్) సమతుల్యం దశ ఏర్పడేదాకా కొనసాగుతుంది.

సూపర్ ఆర్గానిక్ పదార్థం అయిన సమాజ వ్యక్తులు కూడా పరిణమం ప్రాసెస్‌కు లోనవుతారు. మొదట్లో సమాజం చిన్నదిగా ఒకే విధంగా, మొత్తంగా ఉండేది. కొద్ది భాగాలతో అటే వాటిల్లో తేడాలు లేకుండా, దాదాపు అవే ప్రకార్యాలు నిర్వర్తిస్తూ ఆ భాగాలుండేవి. ఏభాగం ఏ విధమైన ప్రకార్యల నిర్వర్తించేది చెప్పగలిగే స్థాయి కూడా లేదు. ఆభాగాలకు కలసి ఉండటంలో పొందిక ఈ సూపర్ ఆర్గానిక్ భాగాలలో ఉండదు. సమాజం ఏ బంధంతో కలసి ఉండదు. పైగా, సమాజవ్యవస్థ ఖచ్చితంగా ఇదమిద్ధంగా రూపొందలేదు. మొత్తాన్ని విడిపోకుండా ఏ రూలుగాని, పద్ధతిగాని లేదు.

స్వాభావికమైన పరిణామ సిద్ధాంతం ప్రభావంతో సమాజం పొందికలేని మొత్తం నుంచి ఇచ్చితమైన పొందికగల వేర్వేరు లక్షణాలు గల దశకు చేరుతుంది. మార్పును ఆపాదించే, తెచ్చే శక్తుల ప్రభావం వల్ల మార్పుకు లోనయి పరిణామం వైపు మొగ్గుచూపుతుంది. స్పెన్సర్ తన ప్రిన్సిపుల్స్ ఆఫ్ సోషియాలజీలో ఈ క్రింది పరిణామ కారకాలను గుర్తిస్తాడు.

1) ఒరిజినల్ బహిర్ కారకాలు :

వాతావరణం, పుష్ప వృక్ష, ఫల, సముదాయం, పర్వతాలు, సముద్రాలు మొదలయినవి.

2) ఒరిజినల్ అంతర్గతకారకాలు :

భౌతిక, మేధోపర, ఎమోషనల్, ఉద్రేకపరమైన మానవుల లక్షణాలు

3 ద్వితీయ కారకాలు :

1. సమాజంచే వాతావరణాన్ని ప్రగతి శీలపరంగా సర్దుబాటు

2. జనసాంద్రత - సమాజసైజు

3. వ్యక్తి - సమాజం పరస్పర ప్రభావం

4. వ్యక్తులు - సమాజంలో పోగైన సంపద

(a) భౌతిక పర అప్లైయన్స్ (b) భాష (c) జ్ఞాన పెంపుదల (d) ఆచార వ్యవహారాలు, నీతి నియమాలు, సంస్థలు

(e) సమాజం మరియు ఇరుగుపొరుగు సమాజాల మధ్య సంఘర్షణ

ఈ పై చెప్పబడిన నిరంతరంగా మర్పు తెచ్చే వివిధ శక్తుల ప్రభావ ఫలితంగా సమాజం మార్పుకులోనవుతుంది. మొత్తంగా కలిసి మెలసి ఉండే క్షణం పోయి, వేర్వేరు అనేక రూపాలు లక్షణాలు గలదిగా సమాజం రూపొందుతుంది. సమాజ భాగాల వ్యవస్థాపరమైనవే గాక, కారకపరమైనవి. అవి పొందిక లేని కార్యక్రమాలు జరుపతాయి. ఈ కార్యక్రమాలన్నీ వేరే వేరేగా స్పెషలైజ్‌డ్‌గా కూడా ఉంటాయి. ఒక కార్యక్రమం ఒకే భాగం నిర్వర్తిస్తుందేగాని మిగతా భాగాలు ఏవిధంగానూ భాగస్వాములుకావు. ఆ స్థితిలో మొత్తం అనేది ముక్కలుగా అయ్యే ప్రమాదం ఉంది. అంటే మొత్తంలో ఉన్న భాగాలు ఎప్పుడైతే వేటికవే పనిచేస్తు ఉన్నపుడు, సహజంగా ఆ మొత్తం అని వార్యంగా ముక్కలుగా అవుతొంది. అయితే, ఈ ప్రమాదం వివిధ భాగాలమధ్య నున్నకలివిడినుంచి తప్పిపోయింది. భాగాలువాటికవే పనిచేస్తున్నా, ఈ భాగాలు కలిసి యూనియన్‌గా పనిచేస్తాయి. ఈ పరస్పర సంభందమే సమగ్ర సమతుల్య మొత్తాన్ని రూపొందిస్తుంది.

సమగ్రమైన మొత్తం చక్రీయమైన తేడాలుగా, వేరువేరు భాగాలుగా ఉంటుంది. ఈ ప్రక్రియ సమాజం, వ్యక్తులు మరియు వాతావరణంలోని మార్పుతెచ్చే శక్తుల మధ్యసమన్వయం, సమగ్రత ఏర్పడిన దాకా ఉంటుంది.

## 5.5 రెండు ఆలోచనా ధోరణులు :

స్పెన్సర్ సిద్ధాంతంలో రెండు ఆలోచనా ధోరణులున్నాయి. అందులో ఒకటి మరొకదానికన్న కూడా స్పెన్సర్ పరిణామ సిద్ధాంతానికి అతి దగ్గరగా ఉంటుంది.

సింపిల్ కాంపొండు డబ్లీ కాంపౌండ్ ట్రిబ్లీ కాంపౌండ్

మొదటి ఆలోచనా ధోరణి ప్రకారం పరిణామం సిద్ధాంతంలో సింపిల్‌గా ఉన్న సమాజం కాంపౌండ్‌గా రూపొందుతుంది. అంటే సమాజం చిన్న దశనుండి పెద్దదశకు చేరుతుంది. ఈ పరిణామ ప్రక్రియలో నాల్గు తరహా సమాజాన్ని గుర్తించడం జరిగింది. అవి సింపిల్, కాంపౌండ్, డబ్లీ కాంపౌండ్ మరియు ట్రిబ్లీ కాంపౌండ్ మొత్తంగా అయే ప్రక్రియలో ఈ తరహా సమాజం తయారవుతుంది. చిన్నతరహా సమాజాలనుంచి కాంపౌండ్ సమాజాలు, మళ్లా డబ్లీ కాంపౌండ్ సమాజాలుగా ట్రిబ్లీ కాంపౌండ్ సమాజాలు పెంపొందుతాయి. ఏ తరహాకు అదే అంటే వ్యవస్థ సంక్లిష్టతననుసరించి ఒక సమాజం నుంచి మరొక సమాజాన్ని గుర్తించవచ్చు. వాటిల్లో నుండే క్లిష్టతనుబట్టి వాటి ప్రత్యేకతను గమనించవచ్చు. సింపల్ సమాజం కుటుంబాలను, కాంపౌండ్ సమాజం (క్లాన్‌కు) గోత్రం గుంపును, డబ్లీ కాంపౌండ్ సమాజం తెగలను ట్రిబ్లీ కాంపౌండ్ సమాజం జాతులను రాష్ట్రాలను కల్గి ఉంటాయి.

సైజు, వ్యవస్థ పెరిగేకొద్దీ అధికార వ్యవస్థలో జీవన విధానంలో తేడాలొస్తాయి. చిన్న తరహా సమాజాలలో జీవితం దేశ దిమ్మరిగా ఉంటుంది. నియంత్రణ కేంద్రం, ప్రజల మంచి కోసం, ఉండదు. సమాజం కాంపౌండ్ అయాక దేశ దిమ్మరితనం తగ్గుతుంది. పైగా సమాజ నియంత్రణ కేంద్రం ఏర్పడుతుంది. ఇంకా సమాజం కాంపౌండ్ అయాక, దేశ దిమ్మరతనం ఇంకా తగ్గాక, జీవితంలో స్థిరత్వం వస్తుంది. సమాజం ట్రిబ్లీ కాంపౌండ్ అయాక జీవితంలో బాగా స్థిరత్వం ఏర్పడి; సమాజ వ్యవస్థ నిలకడగా, పక్కాగా ఉండి మంచి బలమైన గట్టి ప్రభుత్వం ఏర్పడుతుంది.

ఈ క్రింది చార్ట్ ద్వారా వివరాలు గ్రహించవచ్చు.

| సమాజరకం | హెడ్ షిప్ లేక నాయకత్వం | జీవిత విధానం |
|---|---|---|
| చిన్న సమాజం | నాయకత్వం లేని (దశ) | దేశ దిమ్మరిత్వం |
| కాంపౌండ్ సమాజం | కధాజిత్తుగా అప్పుడప్పుడూ నాయకత్వం (ఏర్పడేదశ) | పూర్తిగా స్థిరపడని దశ |
| డబ్లీ కాంపౌండ్ | నిలకడలేని నాయకత్వం | స్థిరపడని లేదా స్థిరపడిన దశ |
| ట్రిబ్లీ కాంపౌండ్ | నిలకడ గల నాయకత్వం | స్థిరపడిన దశ |

మిలిటెంట్ పారిశ్రామికమైన : -

ఇంతముందు, స్పెన్సర్ యొక్క రెండు ఆలోచనల ధోరణుల గూర్చి చెప్పుకొన్నాం. రెండో ఆలోచన ప్రకారం మరో రకమైన వేరే విధమైన పరిణామం ఏర్పడి మిలిటెంట్ సమాజం నుంచి పారిశ్రామిక సమాజం దశకు చేరుతుంది. ఆ విధంగా రెండు తరహాలైన సమాజాలను గుర్తించడం జరిగింది. ఈ రెండు తరహా సమాజాలు మిలిటెంట్, ఇండస్ట్రియల్ దేనికదే పోలిక లేకుండా ఉంటాయి.

## 5.6 మిలిటెంట్ సమాజం :

మిలిటెంట్ సమాజం ఆ పదమే సూచిస్తున్నట్లు మిలిటరీ కార్యక్రమాల లక్షణాలతో ఉంటుంది. ఆ తరహా సమాజ వ్యవస్థకు మిలిటరీ నాయకత్వం ఉంటుంది. ఆ నాయకత్వం అధ్వర్యంలో కార్యక్రమాలు సమాజంలో నిర్వహించబడుతూ ఉంటాయి. అన్ని అంశాలలో - మత పరమైనవి కూడా - మిలటరీ నాయకత్వం నిరంకుశంగా ఉంటారు. ప్రజలు క్రమశిక్షణగా ఒక విధంగా చెప్పాలంటే ప్రజలు బానిసలుగా ఉంటారు. ప్రజల ప్రభుత్వం మధ్య బలవంతపు బ్రాహ్మణార్థంలాగా సహకారం ఉంటుంది. ప్రైవేట్ జీవితం, పబ్లిక్ జీవితం మధ్య స్పష్టమగు ప్రత్యేక గుర్తింపు అతి దగ్గరగా ఉంటుంది. రాజ్యం ప్రైవేట్ జీవితంలోని అన్ని అంశాలలోనూ జోక్యం చేసుకొంటుంది. ఎప్పుడూ అవసరం అనుకొంటే అపుడు, వేళా, పాళా లేకుండా సమయ సందర్భం కూడా లేకుండా ప్రైవేట్ జీవితాల్లో జోక్యం చేసుకొంటుంది. మానవ,

వ్యక్తిగత హక్కులుండవు. పైగా సమాజ సభ్యులు మొత్తం కోసం అంటే సమాజం కోసమేగాని, మొత్తం భాగాలుకోసం కాదు అనే వాదన మిలిటెంట్ సమాజంలో వ్యక్తి స్వేచ్ఛ ఆటంకాలను, అవరోధాలను సమర్థిస్తుంది.

## 5.7 సామాజిక వ్యవస్థ

సామాజిక వ్యవస్థ పనితీరు మిలిటరీ - పొలిటికల్ స్థితి ననుసరించి క్రమపద్ధతిలో ఉంటుంది. ఏ విధమైన చలనశీలత లేకుండా వ్యక్తులు గ్రేడులలోకి, నిర్ణీత స్థానాల్లో ఉంచబడతారు.

పారిశ్రామిక తరహా సమాజం ఉన్నత దశకు చెందినదై ఉంటుంది. మిలిటెంట్ సమాజం లాగా ఉండదు. పారిశ్రామిక సమాజానికి మిలిటెంట్ సమాజానికి తేడా పరిశ్రమల సంఖ్యలో లేదు ఎందుకంటే మిలిటెంట్ సమాజంలో కూడా పరిశ్రమలుంటాయి. అయితే తేడా రెండిటి మధ్య పారిశ్రామికాభివృద్ధి మీద కేంద్రీకరించడంలో ఉంది. పారిశ్రామిక సమాజంలో ముఖ్యమైనవి పరిశ్రమలు. పారిశ్రామిక విధానాలు మిలటరీ అంశాలకన్నా ప్రాముఖ్యతతో ఉంటాయి. మిలిటరీ కార్యకలాపాలు, రెగ్యులేటరీ సిస్టమ్, పారిశ్రామిక అంశాలకన్నా ప్రాముఖ్యత లేకుండా నేపథ్యంలోకి నెట్టి వేయబడుతాయి. అంటే పారిశ్రామిక అంశాలకే ప్రాముఖ్యత ఉంటుంది. వ్యక్తి స్వేచ్ఛ, సృజనాత్మకత పారిశ్రామికాభివృద్ధికి మౌలికమైన అత్యవసరమైనవి గనుక రాజ్యం వ్యక్తి హక్కులను, సృజనాత్మకతను ప్రోద్బలిస్తుంది, ఊతమిస్తుంది. వ్యక్తి స్వేచ్ఛకు సృజనాత్మకతకు ప్రాముఖ్యత, తగిన గుర్తింపు ఉంటుంది. వ్యక్తుల పారిశ్రామిక కార్యకలాపాల్లో రాజ్యం జోక్యం చేసుకోకుండా ఉంటుంది. అతి తక్కువ, నామమాత్రమైన కంట్రోలు మాత్రమే ఉంటుంది. ఒక విధంగా సపోర్టు రాజ్యం నుంచి ఉంటుంది కూడా.

కంట్రోలు, వత్తిడి, ఆధిపత్యం, నియంత్రత్వపోకడలు లేనపుడు వ్యక్తుల సహకారం రాజ్యానికి సహజంగా ఉంటుంది. పెత్తం దారీపోకడలు రాజ్య వ్యవస్థలో లేనపుడు స్తిరీకరణలో కూడా సంక్లిష్టత, రెజిడిటీ కఠినత్వం ఉండదు. పైగా వ్యక్తులు ఒక స్థానం నుంచి మరొక స్థానానికి స్వేచ్ఛగా గతిశీలత చెందుతూంటారు.

స్పెన్సర్ ప్రకారం భవిష్యత్‌లో పారిశ్రామికత్వం పరిపక్వత చెందే కొద్దీ, పరిణామ ప్రక్రియ బాగా వాటిల్లి నీతి వంతమైన, నైతిక విలువలతో ఉండిన రాజ్యం అవతరిస్తుంది. ఆ రెజీమ్‌లో ఆ ప్రభుత్వ అధ్వర్య దశలో మానవుని నైతిక తనం, స్వభావం సమాజ ప్రధాన ఆశయంగా ఉంటుంది.

## 5.8 ముగింపు :

రెండు విధాలైన పరిణామ స్కీమ్‌లు, స్పెన్సర్ ఉద్ఘాటించినా కూడా, చిన్న సమాజ దశనుంచి పెద్ద సమాజ దశ వరకు, పరిణామం చెందే విధానమే అతని సిద్ధాంతంలో ప్రాముఖ్యత వహించింది. పరిణామం క్రమంగా, ప్రగతి పరంగా యూనిఫార్మ్‌గా, ఒకే విధంగా వాటిల్లుతుందనేది మౌలికమైన భావన, ప్రధానమైన భావన స్పెన్సర్‌ది.

అయితే కొంత మంది విమర్శకుల ప్రకారం పరిణామం ఎల్లప్పుడూ ప్రగతి పరంగా ఉండదు. అపుడపుడు, కొన్ని సమయాల్లో పరిణామానికి వ్యతిరేకంగా, యూనిఫారం కాకుండా మల్టీ ఫారంకు అనుకూలంగా ఉంటుందని విమర్శకులు వాదిస్తారు. నిజానికి స్పెన్సర్ కూడా పరిణామం ఎల్లప్పుడూ ప్రగతి పూర్వకంగానే ఉండకపోవచ్చని అంటాడు. అనుకూల పరిస్థితులు, స్థితిగతులున్నపుడు మాత్రమే ప్రగతిపరంగా పరిణామం ఉంటుంది. సమాజభిన్నత్వానికి అనుకూలంగా, మరియు సమాజ ప్రగతి పూర్వకంగా చర్యలున్నంత వరకు పరిణామం ప్రగతి పరంగా ఉంటుంది. లేనట్లయితే సమాజంలో వ్యతిరేక ప్రక్రియ నెలకొంటుంది.

## 5.8 ముఖ్యమైన పదాలు

Compound Society : క్లిష్టతరమైన, విభేదీకరణ పరంగా ఉండే సమాజం. గోత్రాల ఏక వంశీయుల ప్రాతిపదికపై ఏర్పడ్డ బంధు సమూహం తరహా కుటుంబాలు కల్గి ఉంటుందా సమాజం.

| | |
|---|---|
| Doubly compound Society : | కాంపౌండ్ సమాజం కన్న ఎక్కువ క్లిష్టతరమైన, విభేదీకరణతో ఉన్న తరహా సమాజం. |
| Industrial Society : | తెగలతో కూడిన సమాజం అది. మిగతా అన్నిటికన్నా మిన్నగా పారిశ్రామిక కార్యకలాపాలే ఎక్కువగల సమాజం. |
| In - organic : | జీవంలేని |
| Militant Society : | మిలటరీ కార్యకలాపాలు గల సమాజం |
| Organic : | జీవం కలది |
| Simple Society : | యూనిఫార్మ్‌గా ఉండి, విభేదీకరణ లేని సమాజం దీనిలో కొన్ని కుటుంబాలుంటాయి. |
| Super Organic : | స్పెన్సర్ ప్రకారం జీవంగల వ్యక్తులతో కూడిన సమాజం సూపర్ ఆర్గానిక్ సమాజం. విడి వ్యక్తులకంటె అది ఎక్కువైనది. |
| Tribly Compound Society : | కాంపౌండ్ సమాజం కన్న అధిక క్లిష్టతరమైన, విభేధీకరణ పొందిన సమాజం తెగల కలయిక వల్ల ఏర్పడిన జాతులను కల్గి ఉన్న సమాజం. |

# జీవి - సమాజ పోలిక (Organic Analogy)

## 5.10 పరిచయం :

వ్యవస్థ, ప్రకార్యం, నిర్వహణ సందర్భంలో, సమాజాన్ని ఎనలైజ్ చేయడానికి హెర్బర్ట్‌స్పెన్సర్ అనుకూలమైన, తన వివరణలకు పనికివచ్చి, ఉపయోగపడే పనిముట్టులాంటిది పెంపొందించాడు. అదే, ఆ పనిముట్టు ఆర్గానిక్ ఎనాలజీ, సమాజాన్ని - జీవిని పోల్చడం, 1830 లో ప్రకటించిన తన సోషల్ స్టాటిక్స్ పుస్తకంలో సామాజిక జీవి సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ఆ పుస్తకముల ముద్రణలో సమాజం-జీవి పోలికల్ని వివరించాడు.

స్పెన్సర్ సమాజాన్ని మానవ జీవితో, లేక జంతువుతో కూడా పోల్చదగినదిగా భావిస్తాడు. సమాజం, కూడా వ్యక్తికున్న వ్యవస్థలాగానే నిర్వర్తించబడింది. అతనిప్రకారం రెండిటికి ఒకే నిర్వచనం వాడవచ్చు, ఉపయోగించవచ్చు. జీవిలాగానే, సమాజం కుడా రూపం మారేటపుడు, పెరగడం, వికసించడం, పతనమవడం దశలిపుడు, జీవిలాగానే మార్పుకు లోనవుతుంది.

## 5.11 పోలికలు

విశేషమేమంటే, ప్రత్యేకంగా స్పెన్సర్ సమాజం-జీవి మధ్య పోలికలు వ్రాసాడు.

1) జీవి - సమాజం ప్రాణరహిత వస్తువులలాగా కాకుండా సైజులో పెరుగుతూ ఉంటాయి.

2) జీవి - సమాజం సైజులో పెరిగి, ఆ రెండిటి వ్యవస్థలు క్లిష్టతరమవుతాయి. తొలిగా జీవి కేవలం ఒకే సెల్యులర్ ఎనీటిటీగా, సైజు పెరిగాక సెల్స్‌సంఖ్య పెరుగుతుంది. పైగా, వివిధ అంగాల మధ్య తేడా ఏర్పడుతాయి. సమాజంలోనూ అదే జరుగుతుంది మొదట్లో, సమాజవ్యవస్థ చిన్నదిగా, సింపుల్‌గా ఉండేది. ఆ చిన్నసమాజంలో ఒకటో, రెండో బాగాలుండేవి. ఆయా కొద్దిభాగాలు తేడా లేకుండా ఒకేరకంగా ఉండేవి. సమాజం పెరిగేకొద్ది అందులోని భాగాలు తేడాలలో, పోలిక లేకుండా ఉంటాయి. ఫలితంగా సమాజం క్లిష్టతరమవుతుంది.

3) సమాజం - జీవిలలో అభివృద్ధితో గూడిన తేడాలున్న వ్యవస్థతోబాటు వాటి ప్రకార్యాలలో కూడా తేడాలుంటాయి. మొదట్లో అట్టి తేడాలతో లేని భాగాలు అన్ని ఒకే విధమైన ప్రకార్యాలు నిర్వర్తిస్తుంటాయి. ఫలితంగా, ఏభాగం ఏప్రకార్యాన్ని నిర్వర్తిస్తుందో కనుక్కోడానికి వీలుగాదు. కాని, భాగాలలో తేడాలొచ్చేసరికి, వాటి ప్రకార్యాలలోని తేడాలను గమనించవచ్చు. ప్రతియొక్క భాగం ఏదో ఒక ప్రకార్యాన్ని విడిగా, అంటే మిగతాభాగాలకన్నా వేరుగా, నిర్వర్తిస్తుంది.

4) జీవి, సమాజంలో కూడా సైజులో, వ్యవస్థలో, ప్రకార్యాలలో వచ్చే తేడాలు కథాజిత్తుగా, ఎడాపెడా రావు, ఏర్పడవు. పైగా, ఆ రెండిటి స్వభావాలు పరిసరాల కారకాలకు సర్దుబాటు చేసుకొన్నాక, సర్దుబాటు అయాక తేడాలు ఏర్పడతాయి. జీవి, సమాజం కూడా పరిసరాల సమస్యలను, పరిసరాల సవాళ్ళను ఎదుర్కొంటాయి. జీవి, సమాజం యొక్క స్వభావాలకు పరిసరాల సవాళ్ళకు, సమస్యలకు పొందిక కుదిరినపుడు, ఆ పొందిక ఫలితంగా సైజులో, వ్యవస్థలో, ప్రకార్యాలలో తేడాలు సంభవిస్తాయి.

5) జీవి, సమాజం రెండూ కూడా విడిభాగాలజాతిగా ఉంటుంది దేనికదే. ఆ భాగాలు మొత్తంగా ఉన్నా, అవి వేటికవే పనిచేస్తాయి. అవి కొంత మేరకు స్వాతంత్ర్యం, కంటి న్యూటీ పొంది ఉంటాయి. మొత్తాన్ని వినాశనం చేసినప్పటికి, జీవి, సమాజంలో కొన్ని భాగాలు పనిచేస్తూనే ఉంటాయి. ఉదాహరణకు జీవి చనిపోయాక, కొన్నిభాగాలు ప్రాణంతో కొంతసేపు ఉండవచ్చుకాని, అవి వాటి ప్రకార్యలు నిర్వహించలేవు. అదేవిధంగా సమాజంభూకంపం యుద్ధం లేక ఏదైనా విపత్తువల్ల నాశనం అయినా, సమాజం మొత్తం అవ్యవస్థకు లోనయినా కొన్నిభాగాలు పనిచేస్తూ ఉంటూ ఉంటాయి. ఉదాహరణకు కుటుంబాలు, మతపర ఆచారాలు, స్థానిక సమూహాలు.

6) జీవి, సమాజం మధ్య మరొక పోలిక ఉంది. జీవి తన ప్రకార్యాలు నిర్వర్తించడానికి కొన్ని వ్యవస్థలు బాధ్యత వహిస్తాయి. అంటే జీవి తన ప్రకార్యాలు చేయడానికి కారణం వ్యవస్థలే. జీవిలో జీర్ణవ్యవస్థ, నరాలవ్యవస్థ, రక్తప్రసార వ్యవస్థ ప్రధానమైనవి. అదేమాదిరిగా సమాజంలో కూడా రెగ్యులేట్ వ్యవస్థ (అంటే ప్రభుత్వం,) దృఢముగా నిర్వహించు వ్యవస్థ (అంటే పరిశ్రమ మరియు వ్యవసాయం) మరియు పంపిణీ వ్యవస్థ (అంటే యాత్రా, ప్రసార సౌకర్యాలు) ఉంటాయి. ఈ పైమూడు వ్యవస్థలు జీర్ణవ్యవస్థ, రక్తప్రసారణ వ్యవస్థ, నరాల వ్యవస్థలు జీవిలో పని చేసినట్లే, సమాజం పనిచేయడానికి సహాయం చేస్తవి, దోహదం చేస్తవి.

ఈ పైవిధంగా స్పెన్సర్ జీవికి సమాజానికి ఉన్నపోలికలను వివరించాడు. అయితే ఆ పోలికవలన సమాజస్వభావ వివరణమీద పెద్దగా వెలుతురు ప్రసరింపబడలేదు. అంటే సమాజ స్వభావాన్ని స్పెన్సర్ తన జీవి సమాజం పోలికలలో వివరణ సంపూర్ణంగా ఇవ్వలేదు. స్పెన్సర్ పోలికలు నిజానికి శృతిమించాయి. పోలికలు ఎంతవరకు లాగేడంటే, పొడింగించాడంటే ఇంగ్లాండులోని రాజాకౌన్సిల్‌ని మనస్సులోని ప్రధానమైన భాగమైన మెడుల్లా అబ్‌లాంగటాతో హౌస్ ఆఫ్ లార్డ్స్‌ని సెరిబిల్లమ్ మరియు హౌస్ ఆఫ్ కామన్స్‌ని సెరిబ్రమ్‌తో పోలుస్తాడు. జీవి సమాజం మధ్య పోలికను అతిగా చేసి చెప్పాడు స్పెన్సర్.

## 5.12 తేడాలు :

పోలికలతోబాటు స్పెన్సర్ జీవి - సమాజం మధ్య ముఖ్యమైన తేడాలను గుర్తించాడు.

1) మొదటి తేడా ఏమంటే, జీవిలోని వివిధ భాగాలు సమగ్రంగా, మొత్తంగా, కలసిమెలసి ఉన్న భౌతిక అంశంలాగా, ఉంటాయి. జీవిలో భాగాలు అతి సామీప్యంగా ఉంటాయి సమాజంలో భాగాలు విడివిడిగా విసిరేసినట్లు ఉంటాయి.

ఉదాహరణకు కుటుంబాలు దేశంలో వివిధప్రాంతాల్లో, విస్తరించి, ఉంటాయి. అదేవిధంగా స్కూళ్ళు, వ్యాపారసంస్థలు, సమూహాలు, సంస్థలు కనక్షన్ లేకుండా, విడిగా, సపరేట్‌గా ఉంటాయి. సమాజంలో రెండోతేడా ఏమనగా జీవిలో చేతన చిన్న మొత్తంలో కేంద్రీకరించి ఉంటుంది. దానినే బ్రెయిన్ అంటారు. సమాజంలో చేతన మొత్తంలోకి విస్తరించబడి ఉంటుంది. సమాజంలో అన్ని విభాగాలలో వాటి చేతన స్థానాలుంటాయి.

మూడో తేడా ఏమంటే జీవిలో ఏ భాగానికి ఉండే ప్రకార్యం, ఆ భాగానికి ఉంటుంది. ఒక భాగం బాధ్యత, పని, ప్రకార్యం మరొక భాగం నిర్వర్తించదు. ఉదాహరణకు బ్రెయిన్ ఆలోచనా కేంద్రం ఆలోచించడం అనేది బ్రెయిన్‌మినహా మరోభాగం చేయలేదు. అలాగే జీర్ణకోశం అరుగుదల బాధ్యతను నిర్వర్తిస్తుంది. ఈ ప్రత్యేక కార్యక్రమాలను జీవిలో ఉన్న ఇతర భాగాలు ఏవీ చేయలేవు, చేయవు, పైగా ఇన్ సెన్సిటివ్‌గా ఉంటాయి. సమాజంలో పరిస్థితి వేర్వేరుగా ఉంటుంది. సమాజంలో ఏ భాగం స్పెషలైజ్‌డ్‌గా, ప్రత్యేకంగా అందుకోసమే, ఆ పని కోసమేనని కేటాయించబడి ఉండదు. ఉదాహరణకు ప్రభుత్వం ఒక్కటే అధారిటీ కేంద్రంగా ఉండదు. అలాగే మతం ఒక్కటే నమ్మకానికి కేంద్రంగా ఉండదు. కొంతమేరకు, ప్రభుత్వం మతం భాధ్యతలను, పనులను, సమాజంలోనున్న మరికొన్ని ఏజన్సీలు కూడా నిర్వర్తిస్తాయి.

నాల్గో తేడా ఏమంటే, జీవిలోనున్న వివిధ భాగాలు మొత్తంయొక్క యోగక్షేమం కోసం పనిచేస్తాయి. జీవిలో మొత్తం అనేది భాగాలకన్నా ప్రాముఖ్యంతో ఉంటుంది. భాగాలు, మొత్తం కోసం పని చేస్తాయి. మొత్తం అనేది పరమావధికాని, మార్గం, మీన్స్‌గాదు పైగా దానికదే అంతం. జ్ఞానేంద్రియం, బుద్ధి ప్రతి భాగంలో విడిగా లేకుండా, కామన్‌గా ఉండటంవల్ల ఈ స్థితి నెలకొంటుంది. సమాజంలో మొత్తం భాగాలకోసం అంటే వ్యక్తుల కోసం ఉంటుంది. కామన్‌గా జ్ఞానేంద్రియంలేకుండా, వ్యక్తిగత జ్ఞానేంద్రియం వల్ల మొత్తం ముఖ్యంగాదు, అంచేత, సహజంగా ఆ స్థితిలో మొత్తం యొక్క యోగక్షేమం మాత్రమే పరమావధిగాదు ముఖ్యం ఏమిటంటే భాగాలయోగక్షేమం.

స్పెన్సర్ చెప్పిన ఈ తేడాలతోబాటు, ఆధునిక విమర్శకులు ఇంకా విశేషమైన తేడాలు జీవికి, సమాజానికి మధ్య ఉన్నాయని పేర్కొంటారు. ఒకవేళ సమాజం, జీవిలాగా ఉంటే, సహజంగా అది పుట్టుక, పెరుగుదల, వృద్ధాప్యం, మరణం లాంటి దశలు ఎదుర్కొనాలి. కాని, లెస్టర్‌వార్డ్ తదితర ఆధునిక తర్వాత రచయితలు పేర్కొన్నట్లు సమాజం మరణించడం జరగదు. సమాజంలో వ్యక్తులున్నంతవరకు, వారిమధ్య సంబంధాలు, చర్యలున్నంతవరకు, ప్రణాళికలున్నంతవరకు సమాజం మరణించడం అనే సమస్య ఉద్భవించదు.

స్పెన్సర్ జీవి-సమాజం మధ్య తేడాలు గుర్తించినా, పోలికలను కాదనలేదు. అతను వ్రాసిన పుస్తకంలో ప్రిన్సిపల్స్ ఆఫ్ సోషియాలజీలో రెండో భాగంలోని సెంట్రల్ థిమ్ జీవి-సమాజం పోలికే అయితే ఆ సిద్ధాంతానికే కట్టుబడి ఉన్నట్లు కాదంటాడు అతను. అతను తన భావనను ఈ క్రింది విధంగా పేర్కొన్నాడు "నేను జీవి సమాజ పోలిక సిద్ధాంతాన్ని మంచెలాగా, పరంజా, సారువలాగా వాడాను. మంచె, పరంజా తీసివేస్తే, వివరణకు మిగులుతుంది తన కాళ్ళమీద" కాని దురదృష్టవశాత్తు అతను ప్రయత్న పూర్వకంగా, నిరంతరంగా సోషల్ ఆర్గానిజమ్ అనే పదాన్ని సమాజం పదం స్థానంలో వాడతాడు. జీవి - సమాజంపోలికనేది స్పెన్సర్‌కు ఆబ్‌సెషన్ లాంటిది. అతని మనస్సులో అదే ఆలోచన నిరంతరంగా ఉండిపోయింది. పైగా అతని ప్రిన్సిపల్స్ ఆఫ్ సోషియాలజీలో ఒక చాప్టర్ పేరు "సొసైటి ఈజ్ యాన్ ఆర్గానిజమ్" .

## 5.13 ముగింపు (జీవి - సమాజపోలిక) :

స్పెన్సర్ సమాజాన్ని జీవిగా వివరించినా. నిజానికి అతనికి సమాజం జీవి కాదని రెండిటి మధ్య తేడలున్నాయని ఆతనికి అవగాహన ఉంది.

స్పెన్సర్ థియరీ మీద విమర్శ కేంద్రీకరణ దేనిమీద జరిగిందంటే, జీవిసమాజ పోలిక అనేది మంచెగాదని, ఆ పోలికే ఆధారం అని స్పెన్సర్ భావించడం అనే భావనమీద.

## 5.14 ముఖ్యపదాలు:

| | | |
|---|---|---|
| House of commons | = | బ్రిటీష్ పార్లమెంట్‌లో లోయర్‌హౌస్ |
| House of Lords | = | అప్పర్ హౌస్ |

King's Council = బ్రిటిష్ మంత్రి వర్గం

Organic Analogy = జీవితో సమాజాన్ని పోల్చడం

Telic Concept = అంతిమ ఉద్దేశం, గురి ప్రాముఖ్యతను చెప్పేబావన.

## 5.15 ప్రశ్నలు

1) స్పెన్సర్ యొక్క సమాజం-జీవి పోలికకు చెప్పిన ఆధారాలేవి?

2) స్పెన్సర్ సిద్ధాంతమైన సమాజం-జీవి పోలికను గూర్చి వ్యాఖ్యానించుము.

3) పరిణామ సిద్ధాంత పరంగా స్పెన్సర్ యొక్క జనరల్ లా వివరింపుము?

4) సామాజిక పరిణామ సిద్ధాంతం స్పెన్సర్ పేర్కొన్న రెండు స్కీమ్‌లు పరిశీలించుము?

## 5.16 చదవదగ్గ పుస్తకాలు :


1) Sociological thought from to Sorokin by Abraham Francis and norgan, John Henry

2) An Introduction to the history of sociology by Barnes, Harry Elmer

3) Masters of Social Thought coser

4) The making of Sociology Fletcher Ronald

5) Sociological Theory its Nature, growth Timasheff, Nicholas.

## పాఠం - 6

# ఎమైల్ దుర్‌ఖైమ్ - సామాజిక వాస్తవాలు

## (Emaile Durkheim : Social Facts)

విషయ క్రమం


6.0. ఆశయాలు

6.1 లక్షణాల వివరణ

6.2 భౌతిక - అభౌతిక వాస్తవికాంశాలు

6.3 సాధారణ మరియు అవ్యవస్థా వాస్తవికాంశాలు

6.4 ముఖ్యమైన పదాలు


మతపర జీవితం యొక్క ప్రాథమిక రూపాలు


6.5 పరిచయం

6.6 పవిత్రమైనవి

6.7 సేక్రెడ్‌కు సంబంధించినవి

6.8 మతపుట్టుక

6.9 ఆదిమ మత ఎన్నిక

6.10 టోటమిజమ్

6.11 ముగింపు

6.12 ముఖ్య పదాలు

6.13 ప్రశ్నలు


### 6.0 ఆశయాలు :

ప్రస్తుత పాఠ్యాంశం యొక్క ఆశయాలు

1) సామాజిక వాస్తవాలను వివరించడం

2) వివిధ భాగాల లేక మూలాల గూర్చి తెలుసుకోవడం.

దుర్‌ఖైమ్ ప్రకారం సమాజశాస్త్రం విశేషమైన, నిష్పక్షపాత సైన్సే అయినప్పటికీ, సమాజశాస్త్రం రియల్, నిక్కచ్చితమైన సైన్సుగా రూపొందాలంటే అది ఇతర సైన్సులయొక్క మాదిరిగానే ఉండాలి. ఈ ఆశయ సాధనకు అది రెండు అంశాలు నిర్వర్తించాల్సిన అవసరం ఉంది. ఒకటేమిటంటే, సమాజశాస్త్రం అంశాలు స్పెసిఫిక్‌గా ఉండాలి. సమాజశాస్త్రం సైన్స్ అయినప్పటికీ, మొత్తం సామాజిక జీవనం మీద

అధ్యయన పరిధిని కల్గి ఉండరాదు. మిగతా సైన్సులలాగా దాని అధ్యయన అంశాలుగా సామాజిక జీవనంలో ప్రత్యేకమైనవి లేక ప్రత్యేక సామాజిక చర్యలు లేక ముఖ్యఘటనలు ఉండాలి. సమాజశాస్త్రానికి ఒక నిర్దిష్ట అధ్యయనాంశం ఉండటమే గాక అది పరిశీలించడానికి అనువుగా ఉండాలి. అంతేగాదు, అది వివరించడానికి అనుకూలంగా ఉండాలికూడా. మిగతా సైన్సుల యొక్క అధ్యయనాంశాలు పరిశీలనకు, వివరణకు అనువుగా ఉన్నట్లే సోషియాలజీలో కూడా ఉండాలి.

సమాజశాస్త్ర అధ్యయనానికి సామాజిక వాస్తవాంశాలను దుర్‌ఖైమ్ సూచిస్తాడు. సామాజిక వాస్తవాంశాన్ని వస్తువుగా (వస్తువుమ) పరిగణిస్తాడు. నమ్మకాల వ్యవస్థలను, ఆచారాలను సంస్థలను కూడా అన్ని వస్తువులు ఘటనలాగానే పరిగణించాలి. అంచేత, సామాజిక వాస్తవాంశాలను నేరుగా పరిశీలించవచ్చు. సామాజిక వాస్తవికాంశాలు వ్యక్తుల చేతనలోకి చొరబడ్డా, వ్యక్తులకు సామాజిక వాస్తవాంశాలు బహిర్గతంగానే ఉంటాయి. ఉదాహరణకు భాష, నమ్మకాల వ్యవస్థలు, వ్యక్తుల దృష్టి ప్రభావాన్ని చేసినా సామాజికాంశాలు వ్యక్తులకు బహిర్గతమైనవే, స్వతంత్రమైనవే. అవి వ్యక్తులకు ఆవల ఉంటాయి. గనుక పక్షపాతరహితంగా, బయట అన్ని వస్తువులను అధ్యయనం చేసినట్లు సామాజిక వాస్తవిక అంశాలను అధ్యయనం చేయవచ్చు. సమాజాన్ని దుర్‌ఖైమ్ వాస్తవంగా భావించాడు. సమాజ స్వభావం సభ్యుల స్వభావానికి భిన్నంగా ఉంటుంది. ఇలాంటి సమాజాన్ని అధ్యయనం చేసే శాస్త్రమే సమాజశాస్త్రం అని దుర్‌ఖైమ్ భావించాడు.

దుర్‌ఖైమ్ సామాజిక వాస్తవాంశాలను ఈ క్రింది విధంగా నిర్వచించాడు. "ఆలోచన, నడక, ఉద్వేగం అనేవి వ్యక్తిని బహిరంగంగా ప్రభావితంచేసే శక్తులు. ఇవి సహజంగా సమాజమంతా వ్యాపించి ఉంటాయి. పైగా వ్యక్తులను అవి ప్రభావితం చేసినా, సామాజిక వాస్తవ అంశాలు స్వతంత్రమైనవి."

ఇంతకు ముందే, ప్రస్తావించినట్లు సామాజిక వాస్తవాంశాన్ని దుర్‌ఖైమ్ వస్తువుగా (thing object) పరిగణిస్తాడు. అది బహిర్గతంగా దానంతట అది ఉంటుంది. అంటే వ్యక్తిగత చేతనకు సంబంధం లేకుండా, స్వతంత్రంగా ఉంటుంది. ఈ భావనను ఆధారం చేసుకొని సామాజిక వాస్తవాంశాలను ఆలోచనా విధానాలను భావనలను థింగ్స్‌గా (things objects) వస్తువులుగా ఉంటాయని చెప్పాడు దుర్‌ఖైమ్.

లక్షణాలు : దుర్‌ఖైమ్ యొక్క సామాజిక వాస్తవాంశాల యొక్క మూడు లక్షణాలను ఈక్రింది విధంగా చెప్పవచ్చు. అవి (1) బహిర్గత (2) సాధారణత (3) నియంత్రణ లేక పరిమితి.

## 6.1 లక్షణాల వివరణ :

(1) వ్యక్తికి సామాజిక వాస్తవాంశాలు బహిర్గతంగా ఉంటాయి. ఒకవేళ అవి చేతనలో వ్యక్తి లెవల్లో ఇంటర్నల్, అంతర్గతం అయినా కూడా సామాజిక వాస్తవాంశాలు వ్యక్తి చేతనకు స్వతంత్రంగానే ఉంటాయి. అవి అతనికి బహిర్గతాలైనటువంటివి. ఉదాహరణకు విలువలు, మతపర నమ్మకాలు, ఆచారాలు ఇంటర్నలైజ్ అయినా కూడా సామాజిక వాస్తవాంశాలు బహిర్గతాలే. శాసనాల్లో ఆచారాల్లో మతంలో స్పష్టంగ వివరించి, నిర్వచించబడిన వాస్తవాంశాలున్నాయి. వ్యక్తి ఆయా వాస్తవాంశాలన్నీ తనకు తెలిసి, తన భావాలకు అనుగుణంగా ఉన్నా కూడా, వాటిని వ్యక్తి సృష్టించనంత వరకు అలాంటి వాస్తవికాంశాలన్నీ బహిర్గతాలే. ఆ వ్యక్తి పుట్టుకకు ముందే అవి ఉన్నాయి. రెడీమేడ్‌గా అవి ఉన్నాయని గమనించి, వాటిని గూర్చి సామాజీకీకరణ ప్రక్రియ ద్వారా తెలుసుకొని, నేర్చుకొంటాడు. ఈ సామాజిక దిగ్విషయాలు వ్యక్తి కన్నా ముందు ఉండటమేగాక, బహిర్గతమైనవి. బయట నుండి అతనికి అవి వస్తాయి. అంటే, క్లుప్తంగా సామాజిక వాస్తవాంశాలు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటాయి.

(2) పరిమిత లేక నియంత్రణ : మరో కోణం ప్రకారం సామాజిక వాస్తవాంశాలకు నియంత్రణ అధికారం ఉంటుంది. ఎందుకంటే వ్యక్తి ఆలోచనలతో నిమిత్తం లేకుండా అవి ఉంటాయి. సామాజిక వాస్తవాంశాలు బహిర్గతాలు, వాస్తవాలు అవి కూడా భౌతిక బయాలజికల్ పరిసరాల లాగానే వ్యక్తిని నియంత్రణ లేక పరిమితి చేస్తాయి. ఈ విధమైన నియంత్రణ ప్రక్రియ లక్షణం వల్లనే సామాజిక వాస్తవాంశాలకు కట్టుబడి చర్యలు ఉంటాయి. ఎడమవైపు వాహనాలను నడపడం, కుడిచేత్తో ఆహారం తీసుకోవడం, బట్టలు ధరించడం లాంటివి చిన్నతనం

నుంచి వ్యక్తులు చేస్తారు కాని, వాటిని వ్యక్తులు నిర్ణయించలేదు. అయితే అలా ఆ పనులు చేయడానికి బద్ధులై, అలవాటయి ఉంటారు. సామాజిక వాస్తవాంశాలకు కట్టుబడి ఉన్నంతకాలం వ్యక్తులు వాటి నుంచి నియంత్రణ ఫీల్‌కారు. వాటిని అమలు చేయనపుడే వాటి తాలూకూ నియంత్రణ ఫీల్ అవుతారు వ్యక్తులు. ఆచార వ్యవహారాలను, శాసనాలను వ్యక్తులు అధికమించి, అశ్రద్ధ చేసి, అమలు చేయనపుడు, ప్రజాభిప్రాయం చెక్ చేస్తుంది. ఎగతాళి చేయడం, వెలి వేయడం శిక్ష లాంటివి చెక్స్‌లాగా పనిచేసి, వ్యక్తులు సామాజిక వాస్తవాంశాలను అతిక్రమించకుండా ఆటంకపరుస్తాయి.

దుర్‌ఖైమ్ ప్రకారం సామాజిక సత్యాలన్నీ సమాజపరమైనవే, ఎందుకంటే, సమాజం వాటికి ఆధారం గనుక సామాజిక సత్యం నిలదొక్కుకున్నాక, సంస్థాపరమైనాక, వ్యక్తులతో ఇన్‌వాల్వ్ కాకుండా ప్రత్యేకంగా ఉంటుంది. ఈ భావనకు అనుకూలంగా దుర్‌ఖైమ్ నాల్గురకాల ఉదాహరణలు ఇస్తాడు. మొదటిది : ఆపాదించబడ్డ వ్యక్తుల విభేదీకరణ మరియు సామూహిక మనస్సు. వ్యక్తులు ఎవరికి వారే అయినా, వారికి సామూహిక మనస్సుంటుంది. జాతీయ విపత్తుల సమయాలలో సామూహికంగా దేశభక్తి భావన ఉంటుంది. ఈ దేశ భక్తి భావన వ్యక్తిగత అభిప్రాయాలకన్నా గొప్పది.

రెండవ తరహా ఉదాహరణగా వ్యక్తి ఆలోచనలు, ప్రవర్తనల మధ్య తేడాలు. ఈ తేడాలు గ్రూపు స్థితి ననుసరించి వస్తుంది. గుంపులో వ్యక్తి వేరేవిధంగా ఆలోచిస్తాడు, చేస్తాడు. ఈ స్థితి ఒక విషయాన్ని తెలియజేస్తుంది. అదేమంటే వ్యక్తి అంటే ఇతర వ్యక్తులతో కలసినపుడు అతని పరిస్థితి మరొకరకంగా ఉంటుంది. ఈ నూత్న స్థితి వ్యక్తుల ఆలోచనల, చర్యలమీద ప్రభావం చూపుతూ మార్పుకు లోను చేస్తుంది.

మూడవ తరహా ఉదాహరణ సోషల్ స్టాటిక్స్ ఒకే విధంగా ఉండే విధానాన్ని అనుసరించి వస్తుంది. చాలావరకు, నేరాలు, పెళ్ళిళ్ళు, ఆత్మహత్యలు లాంటి సామాజిక వాస్తవాంశాలు ప్రతి సంవత్సరం దాదాపు అవే సంఖ్యలో ఉంటాయి. సామాజిక వాస్తవాంశకాలు వ్యక్తులతో సంభందించిందే, కాని అవి ఒకే విధంగా వ్యక్తుల లక్షణాలను, కోరికలననుసరించి ఉండవు.

నాల్గో తరహా ఉదాహరణ కెమికల్ ఎలిమెంట్స్ మరియు వాటిని కలిపితే వచ్చిన మొత్తాన్ని గూర్చిన సంబంధం నుంచి తీసుకోబడింది. కెమికల్ ఎలిమంట్స్ కలిసినపుడు, క్రొత్తది తయారవుతుంది. ఈ క్రొత్తది ఒరిజినల్ ఎలిమెంట్స్‌లో లేదు, పైగా మొత్తం కలవడం వల్ల వచ్చింది. అదేవిధంగా సమాజం వ్యక్తుల మనస్సుల పరస్పర చర్యలవల్ల పెంపొందుతుంది. అయినా అది వ్యక్తులకన్నా గొప్పదిగా ఉంటుంది. భాగాల కన్నా మొత్తం గొప్పదిగా ఉన్నట్లు ఉంటుంది. సమాజం వ్యక్తుల కన్నా కూడా గొప్పది.

**జనరాలటీ :** సామాజిక వాస్తవాంశాలు జనరల్‌గా ఉంటాయి. సమాజంలో విడి విడిగా ఉంటాయి. సామాజిక వాస్తవాంశాలు జనరల్‌గా ఉన్నాకూడా, జనరల్‌గా ఉన్నవన్నీ సామాజిక వాస్తవాంశాలు కావు. గాబ్రియేల్ టార్డ్ అనుకరణను సామాజిక వాస్తవాంశంగా పరిగణిస్తాడు. కాని దుర్‌ఖైమ్ అనుకరణ సామాజిక వాస్తవికాంశం కాదంటాడు.

బహిర్గతంగానున్న సామాజిక వాస్తవాంశం ఉమ్మడిదై ఉంటుంది. అంతేగాక, సమాజంలోని వ్యక్తులు మీద అది ఆధిపత్యం కల్గి ఉంటుంది. సామాజిక వాస్తవాంశాలు ఆధిపత్యం కల్గిఉన్నా, అవి అన్నీ సంస్థాగతంగా ఉండవు. అవి రెండు రకాలు, సంస్థాపరంగా, సంస్థాపరంగా లేనివి.

సంస్థాగతంగా ఉన్న సామాజిక వాస్తవాంశాలు జనరల్‌గా ఉండి, సమాజం అంతా విస్తరించి ఉంటాయి. అవి క్రిస్టలైజ్‌డ్ రూపంలో ఉంటాయి. సమాజం మొత్తం సామూహిక చేతనకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ కాటగిరీ క్రింద సమాజంలో లీగల్, నీతి పర నిబంధనలు, మత పర సిద్ధాంతాలు, నమ్మకాలు, ఆచార వ్యవహారాలు వస్తాయి. సంస్థాపరంగాని సామాజిక వాస్తవాంశాలు కూడా దాదాపుగా జనరల్ ఉండి సమాజం మొత్తానికి వ్యాపించి ఉంటాయి. అవి క్రిస్టలైజ్‌డ్ రూపం పొందవు. తాత్కాలికంగా అవి నెలకొన్నా, వ్యక్తులను తమ గుప్పిటలో పెట్టుకొంటాయి. ఏదైనా ప్రత్యేక పరిస్థితి నుంచి వచ్చే అధికోత్సాహం యుద్ధంలో విజయం ముఖ్య సమస్య మీద ఆందోళన,

ఏదైనా ప్రత్యేక సంఘటన ఎడల జాలి, దయ కల్గడం లాంటివి. సామాజిక వాస్తవాంశాలు అఖండంగా, నిరంతరంగా ఉంటాయి. అవి కొన్ని నిర్మితీయమైనవి, స్వరూప సంబంధమైనవి. సామూహిక జీవితంలో అవి అంతర్భాగంగా ఉంటాయి. ఉదా : జనాభా పంపిణీ, కమ్యూనికేషన్ వ్యవస్థ.

## 6.2 భౌతిక అభౌతిక వాస్తవికాంశాలు :

దుర్ఖైమ్ సామాజిక వాస్తవాంశాలలో మరో రెండు విధాల సామాజిక వాస్తవాంశాలు గూర్చి వ్రాసాడు. అవి 1) భౌతిక, 2) అభౌతిక వాస్తవికాంశాలు ఆర్కిటెక్చర్, లా అనేవి భౌతిక వాస్తవికాంశాలు అంతర్గతం కాకుండా, బలవర్థకాలుగా, క్లియర్‌గా లేకుండా ఉంటాయి. కార్యనిర్వాహకుల మనస్సులో అవి ఉంటాయి. అభౌతిక సామాజిక వాస్తవికాంశాల ఉదహరణలుగా దుర్ఖైమ్ విలువలను పద్ధతులను పేర్కొంటాడు. అవి మానసిక దిగ్విషయాలకు సంబంధించి ఉన్నా, సైకాలజీకి సంబంధం లేనివి దుర్ఖైమ్ రెండు రకాల సామాజిక వాస్తవికాంశాలలో భౌతిక పరమైనవాటికే ప్రాముఖ్యతిస్తాడు. భౌతిక పరమైన వాటిల్లో మార్పులు, భౌతికేతర సామాజిక వాస్తవికాంశాలలో ప్రతిబింబిస్తాయి. అంచేత సమాజ శాస్త్రవేత్త, భౌతికపరమైన వాటిని అభౌతికేతర వాటిని అవగాహన కోసం అధ్యయనం చేయాలి.

## 6.3 సాధారణ మరియు అవ్యవస్థా సామాజిక వాస్తవికాంశాలు :

దుర్ఖైమ్ చేసిన మరో ముఖ్యమైన విభజన ఏమిటంటే, సాధారణ, అవ్యవస్థా సామాజిక వాస్తవాంశాల మధ్య తేడా. సామాజిక వాస్తవాంశం సాధారణంగా ఎప్పుడు ఉంటుందటే అది సమాజ అవసరాలకు ప్రయోజనం చేకూర్చినపుడు నేరం అనేదాన్ని మనం అవ్యవస్థా స్థితిగా భావిస్తాం కాని, సైంటిఫిక్‌గా నేరం అసాధరణమైంది కాదని దుర్ఖైమ్ వాదిస్తాడు. అన్నీ సమాజాలలో నేరం ఉంటుంది. మామూలుగా ఉండే పాత పద్ధతుల్లో మార్పు లేకపోతే వ్యక్తుల ప్రవర్తనలో మార్పు ఉండదు. నేరం నైతికత్వంను పెంచడానికి దోహదం చేస్తుందని చూపించడానికి దుర్ఖైమ్ సోక్రటీస్ ఉదాహరణ పేర్కొంటాడు. సోక్రటీస్ ఆనాటి శాసనాల ప్రకారం నేరస్థుడు. సోక్రటీస్ నేరం కేవలం ఆలోచనా విధానంలో స్వతంత్ర విధానం ఉండాలనడం. సోక్రటీస్ నేరం ఏధెన్సుకు ప్రయోజనం చేకూర్చింది. ఈనాడు మానవ జాతి స్వేచ్ఛా వాయువులు పీలవడానికి సోక్రటీస్ లాంటి వారి పుణ్యమే.

సామాజిక వాస్తవాంశం ఎందుకు సాధారణం లేక అసాధారణం అవుతోంది? నేర ప్రవృత్తి చర్యలు విపరీతమైనపుడు, స్థిరంగా ఉన్న స్థితి అసాధారణంగా తయారవుతుంది. అలాగే ఆత్మహత్య అనేది సాధారణ వాస్తవికాంశమే. ఆత్మహత్యలు బాగా ఎక్కువైనపుడు, ఆ స్థితి అసాధారణ సామాజిక వాస్తవికాంశం. ఆ స్థితి బాధాకరమైనది కూడా, దుర్ఖైమ్ సాధారణ అసాధారణ సామాజిక వాస్తవాంశాల అధ్యయనంలో ఆసక్తి కనపరిచాడు. అతని ప్రకారం రెండు రకాల వాస్తవికాంశాల అధ్యయనం వల్ల వాటి స్వభావం తెలుస్తుంది. వైద్యులు మానవ శరీరాన్ని రోగాల క్షణాలను పరిశీలించే పద్ధతిని దుర్ఖైమ్ సామాజిక వాస్తవికాంశాల అధ్యయనానికి అప్లై చేస్తాడు.

## 6.4 ముఖ్య పదాలు :

Institutionalised Socialafct = స్ఫటికంలాగా గడ్డకట్టుకొని, సమాజంలో నిలదొక్కుకొని ఉన్న సామాజిక సామాజికాంశము.

Material Social fact = భౌతిక సామాజిక వాస్తవాంశం వివరంగా చూడటానికి తగినట్లు ఉండే సామాజిక వాస్తవికాంశములు.

Non - Institutiornal Social fact = సాధారణంగా ఉండి, విశాలంగా విస్తరించి, ఘనీభవించకుండా ఉన్న సామాజిక వాస్తవాంశాలు.

Non - Mateirial Social fact = వివరంగా లేకుండా, కేవలం చర్యల ద్వారా వెల్లడయే, అవగాహనయే భౌతికేతర సామాజిక వాస్తవికాంశం

Paterogical Social fact = అసాధారణ ఫలితాల కలుగజేసే, అస్పష్టతా సామాజిక వాస్తవికాంశం.

Social fact = ఒక సామాజిక దిగ్విషయం లేక ఖచ్చితమైన సామాజిక చర్య. దుర్ఖైమ్ భావన ప్రకారం అది బహిర్గతమైనది.

# మతపర జీవితం యొక్క ప్రాథమిక రూపాలు

## (Elementary forms of Religions Life)

### 6.5 పరిచయం :

వ్యక్తులు తమ, తమ జీవితాల్లో అనేక అనుభవాలకు, అనుభూతులకు, వివిధ రకాల ఘటనలకు లోనవుతారు. సమస్యలను, వస్తువులను కూడా వారు ఎదుర్కొంటారు. అవన్ని విభిన్నమైనవైనా కూడా అవన్నీ దుర్‌ఖైమ్ ప్రకారం, రెండు కాటగిరీలకు చెందుతాయి. వాటిని (1) ప్రొఫేన్ పవిత్రంకాని (2) సేక్రెడ్ పవిత్రమైన అని దుర్‌ఖైమ్ పిలుస్తాడు. జీవితంలో సాధారణమైన, మామూలుగా ఉండే వాటిని ప్రొఫేన్, అని భయభక్తులు, గౌరవం కలుగజేసే వాటిని సేక్రెడ్ అని అంటాడు దుర్‌ఖైమ్. సేక్రెడ్ లేక పవిత్రంగా భావించబడే వస్తువులు వేరేగా ఉంచబడి వాటిని తాకకుండా మామూలు భావనతో చూడకుండా ఉంచబడతాయి. సేక్రెడ్ వస్తువులు ఘనమైనవి, గొప్పవి. వాటిని పవిత్రం కానివి ముట్టరాదు. కొంటెతనంగా తాకరాదు అని దుర్‌ఖైమ్ భావించాడు.

### 6.6 పవిత్రమైనవి :

దుర్‌ఖైమ్ ప్రకారం సాధారణంగా మతం, జ్ఞానానికి అవగాహనకు మించిన వస్తువులు పొంది ఉంటుంది. సేక్రెడ్ లేక పవిత్ర వస్తువులు అవగాహనకు, జ్ఞానానికి అందకుండా ఉంటాయి గనుక అవన్నీ మతంకు చెందుతాయి. ప్రొఫే వస్తువులు అర్థం చేసుకోవడానికి వీలుగా, మామూలుగా ఉంటాయి. పవిత్ర వస్తువులు అసాధరణమైనవి గనుక అవి మామూలుగా అర్థం చేసుకోవడానికి వీలుకానివి, జ్ఞానానికి అతీతంగా ఉంటాయి. అంచేత అవి మతానికి చెందుతాయి, మరియు మతానికి కేంద్ర బిందువుగా రూపొందుతాయి.

పవిత్రత కేవలం వస్తువు తనలో కల్గి ఉండదు. సమాజం వస్తువుకు పవిత్రత ఆపాదిస్తుంది. సమాజం కొన్ని వస్తువులను పవిత్రంగా నిర్వచిస్తుంది, కేటాయిస్తుంది. ఒక సారి అలా కేటాయించబడ్డాక నిర్వచించబడ్డాక, ఆ వస్తువులను వేరేగా ఉంచబడి, కొన్ని నిషేధాలు అప్లై చేయబడుతూ ఉంటాయి.

దైనందిన జీవితం నుంచి, పవిత్రంగా చెప్పబడ్డ వస్తువులు విడిగా, ప్రత్యేకంగా ఉంచబడతాయి. అలాగ ఉంచబడ్డవి గౌరవం, భయభక్తులు పొందుతాయి. ఈ యొక్క శక్తే (గౌరవం పొందడం భయభక్తులు పొందడం) పవిత్ర వస్తువులను, పవిత్రత లేని మామూలు వస్తువులకు వేరేగా, విడిగా ఉంచుతోంది. సర్కిల్ అంతా ఒకేసారి (పవిత్ర వస్తువులది) నిర్ణయించబడదు. పవిత్రం కాని మామూలు వస్తువులు కూడా కొన్ని ప్రత్యేక పరిస్థితులలో పవిత్రంగా భావించబడి, చేయబడి, ఇదివరకే ఉన్న పవిత్ర వస్తువుల గణంలో, లిస్టులో చేర్చబడతాయి.

దుర్‌ఖైమ్ ప్రకరాం ప్రొఫేన్, సేక్రెడ్ మధ్య తేడా ఉండటం, కొన్ని వస్తువులను సెక్రెడ్ స్థాయికి లెవల్‌కి చేర్చబడటమే మతం యొక్క సారాంశం. మతం సేక్రెడ్‌గా భావించబడే వాటి చుట్టూ, వాటిమీద ఆధారపడి ఉంటుంది. దుర్‌ఖైమ్ అతీత శక్తిని గాని భగవంతుని గాని మతం యొక్క సారాంశంగా, కేంద్రబిందువుగా అంగీకరించడు. మతాన్ని అతీత శక్తిగా భగవంతునిగా చెప్పబడే భావాన్ని దుర్‌ఖైమ్ తిరస్కరిస్తాడు. ఎందుకంటే అలాంటి అభిప్రాయాలు మతానికి ద్వితీయంగా ఉంటాయి. కొన్ని మతాలలో అలాంటి భావనలు కూడా లేవు. బుద్ధిజమ్, జైనిజమ్ కన్‌ఫూసియనిజమ్ లాంటి మతాలు భగవంతుని భావన లేకుండా ఉన్నాయి. ఉదాహరణకు బుద్ధిజమ్ భగవంతుడున్నాడనే భావనను తిరస్కరిస్తుంది.

## 6.7 సేక్రెడ్‌కు సంబంధించినవి :

సేక్రెడ్‌కు సంబంధించినటువంటివి రెండు దృశ్యాలుగా రూపొందుతాయి. అవి 1) నమ్మకాలు 2) ఆచారాలు, కర్మలు, నమ్మకాలనేవి సేక్రెడ్ అనే వాటి విశేషాలను, స్వభావాలను, శక్తుల గూర్చిన భావనలు. అంతే గాక, ఆ భావాలు నమ్మకాల, ఆచారాల మధ్య సంబంధాన్ని మరియు ప్రొఫేన్ వస్తువులతో ఉన్న సంబంధాన్ని గూర్చి వివరిస్తాయి. సేక్రెడ్ వస్తువుల ఎడల వ్యక్తులు ఎలా ప్రవర్తించాలనే నియమావళిని విధివిధానాలను ఆచారాలను నియమిస్తాయి, లిఖిస్తాయి. నమ్మకాలు, ప్రజలు సేక్రెడ్ వస్తువుల గూర్చి అనుకొనే భావాలను గూర్చి తెల్పుతాయి. ఆచారాలు, కర్మలు వ్యక్తులు సెక్రెడ్ వస్తువుల ఎడల ఉండవలసిన, ప్రవర్తించాల్సిన తీరుతెన్నుల గూర్చి వివరిస్తాయి.

సేక్రెడ్ వస్తువులకు సంబంధించిన ఈ రెండూ (అంటే నమ్మకాలు, ఆచారాలు) మతంగా ఆవిర్భవిస్తుంది ; రూపొందుతుంది. సెక్రెడ్ వస్తువుల ఎడల ఉండే నమ్మకాల, ఆచారాలు కూడలి వ్యవస్థే మతం అని దుర్‌ఖైమ్ మతాన్ని నిర్వచిస్తాడు. దుర్‌ఖైమ్ ప్రకారం సపరేట్‌గా ఉంచబడి నిషేదించబడ్డవి అనేవి సేక్రెడ్ వస్తువులు. నమ్మకాలు, ఆచారాలు పరస్పరం సంబంధం కల్గి ఉంటాయి. అవి ఒక అంశాన్ని సూచిస్తాయి. అదేమంటే నమ్మకాలనుంచి ఆచారాలు అభివృద్ధి చెందుతాయి. ఆ ఆచారాలు సేక్రెడ్ వస్తువుల ఎడల ప్రజల భాధ్యతలను, డ్యూటీలను తెలియజేస్తవి, ఎప్పటికపుడు గర్తు చేస్తవి. నమ్మకాలు, ఆచారాలు సేక్రెడ్ వస్తువులకు కట్టుబడి ఉంటాయి.

సేక్రెడ్ వస్తువులు సమాజాన్ని సామూహికంగా ప్రాతినిధ్యం వహిస్తాయి. కాబట్టి, సేక్రెడ్ వస్తువులకు సంబంధించిన నమ్మకాలు, ఆచారాలు సహజంగా ప్రజలందరూ చేయవలసినవిగా ఉంటాయి. సమాజమే సేక్రెడ్ వస్తువులను సృష్టించింది గనుక, సుప్రీమ్ శక్తిగా నైతిక ఆధారంగా సమాజం నమ్మకాలను, ఆచారాలను ప్రజలమీద ఉంచుతుంది. రుద్దుతుంది. తత్ ఫలితంగా ప్రజలు బాధ్యత వహించి నమ్మకాలకు ఆచారాలకు కట్టుబడి ఉంటారు. ఈ ప్రక్రియలో ప్రజలు నైతిక కమ్యూనిటీగా చర్చిగా రూపొందుతారు. నిజానికి మతమే వాళ్ళందర్నీ ఒకే నైతిక కమ్యూనిటీగా కలిపింది, తయారుచేసింది కూడా !

## 6.8 మత పుట్టుక

దుర్‌ఖైమ్ మతం యొక్క జన్మస్థానం ఏది అనేది ముఖ్యమైన అంతిమ ప్రశ్నగా మిగిలింది. మతం పుట్టుకను గూర్చి అంతకు పూర్వం ఉన్న సిద్ధాంతాలను తిరస్కరించి, నేతి, నీతి అనే లాజిక్కును అనుసరించి దుర్‌ఖైమ్ తన సిద్ధాంతాన్ని ప్రవచిస్తాడు. ఎడ్వర్డ్ టైలర్ తన యానిమిజమ్ సిద్ధాంతంలో ఆత్మను పూజించే విధానంనుంచి మతం వచ్చిందని భావించాడు. మాక్స్ ముల్లర్ మహనీయుని భావన ప్రకారం మతం ప్రకృతి శక్తుల ఆరాధన నుంచి వాటి భయాన్నించి పుట్టింది. ఈ పై రెండు సిద్ధాంతాలను ఖండించి దుర్‌ఖైమ్ తిరస్కరిస్తాడు. ఎందుకంటే ఈ రెండు సిద్ధాంతాలు కూడా మతానికి ముఖ్యమైన ప్రొఫేన్, సేక్రెడ్ అంశాల తేడాను గూర్చి వివరించవు, పైగా, ఈ రెండూ కూడా మతాన్ని భ్రమలాగా అభివర్ణిస్తాయి. గనుక ఆత్మలను, భయంవల్ల ప్రకృతిని ఆరాధించడం అనే మతానుభవాన్ని సామూహిక భ్రమలాగా ఉంటుందని దుర్‌ఖైమ్ భావిస్తాడు.

మతం, దుర్‌ఖైమ్ ప్రకారం భ్రమ కాదు. అదొక సత్యం. అదొక సామాజిక వాస్తవిక అంశం. అది ప్రాక్టికల్ యాస్పెక్ట్ పొంది ఉంది. ప్రతి సామాజిక వాస్తవికాంశం వ్యక్తికి బహిర్గతంగా ఉండి సమాజంలో దాని పునాదులు పొంది ఉన్నట్లే, మతం కూడా వ్యక్తికి బహిర్గతంగా ఉండి, సమాజంలో దాని పునాదులు కల్గి ఉంటుంది. మత పుట్టుకను అవగాహన చేసుకోవడానికి, మనస్సు ఆవల డేటా కావల్సి ఉంటుంది. కాబట్టి మత పుట్టుక స్థానాన్ని మత పునాదులు తెలుసుకోవడానికి సమాజంలోనే వెతకాలి, కాని, వ్యక్తిలో కాదు అని దుర్‌ఖైమ్ భావిస్తాడు.

## 6.9 ఆదిమ మత ఎన్నిక :

మత పుట్టుక అధ్యయనం చేయడానికి, దుర్‌ఖైమ్ ఆదిమ సమాజాన్ని పరిశోధనకు ఈ క్రింది కారణాల వల్ల ఎన్నుకొంటాడు. మొదటగా అతను మతం యొక్క అసలు స్వభావాన్ని, విశేష జ్ఞానాన్ని నిజరూపాన్ని తెలుసుకోవాలంటే ఆధునిక సమాజ అధ్యయనం నుంచి

గాక, ఆదిమ లక్షణాలతో నున్న సమాజ స్టడీవల్ల వీలవుతుందని భావిస్తాడు ఆదిమ సమాజంలో మతం ఒరిజినల్‌గా, బయట వాటి ప్రభావానికి లోను కాకుండా ఉంటుంది. దాని నిజస్వభావం, నూడ్ రూపం గమనించవచ్చు. రెండోది ఆదిమ మతం, సిద్ధాంత వ్యవస్థలు ఆధునిక మత సిద్ధాంతాలలాగా విశేషంగా అభివృద్ధి చెంది ఉండవు. అందుకే (obbuscation) భ్రమ పరచడం, కన్‌ఫ్యూజ్ చేయడం తక్కువ ఉంటుంది. ఆదిమ మతంలో దుర్‌ఖైమ్ భావించినట్లు, రెండోది, ప్రధాన అంశాలను దాచే పరిస్థితి ఆదిమ మతంలోకి రాలేదు ఇంకా మూడోది, ఆధునిక మతం వివిధ రూపాలలో ఉంటే, ఆదిమ మతం ఒకే రూపంలో ఉంటుంది. అందుచేత ఏ విధంగాను చెడనటువంటి రూపంలోనున్న మతాన్ని, ఆదిమ మత అధ్యయనం వల్ల తెలుసుకోవచ్చని దుర్‌ఖైమ్ భావిస్తాడు. చివరగా ఆదిమ మతాన్ని దుర్‌ఖైమ్ ఆ మతం రూపంలో ఆసక్తి ఉండిగాక, మతపర మానవ స్వభావాన్ని తెలుసుకోవడానికి అధ్యయనం గావిస్తాడు. మతాన్ననుసరించే మానవ స్వభావాన్ని గ్రహించాలంటే, ఆధునిక మత స్టడీ ఏమీ సహాయపడదు కేవలం, ఆదిమ మత అధ్యయనం వల్లనే సాధ్యపడుతుంది.

## 6.10 టోటమిజమ్ :

దుర్‌ఖైమ్ ఆదిమ మత సెలక్షన్ ఎట్టకేలకు ఆస్ట్రేలియన్ తెగ అయిన అరున్‌టా యొక్క మత అధ్యయానికి కుదించబడుతుంది. ఎందుకంటే ఈ భూగోళం మీద అరుంటాలు మాత్రమే అతి పురాతన కమ్యూనిటీ అని దుర్‌ఖైమ్ భావిస్తాడు. గనుక ఆ తెగను గూర్చి ప్రకటించబడ్డ డేటాను ఉపయోగించి, స్టడీ చేసి, ఆ తెగ యొక్క మత జీవితాన్ని గూర్చి అవగాహనకు వస్తాడు. ఆ తెగవారు టోటమిజమ్ అనే మతాన్ని అనుసరిస్తున్నారు. టోటమిజమ్ అనేది ఒక మత వ్యవస్థ. ఆ మత వ్యవస్థ ప్రకారాం కొన్ని ప్రత్యేకంగా జంతువులు, మొక్కలు, పక్షులు సేక్రెడ్ వస్తువులుగా పరిగణించబడతాయి. టోటమిజమ్ ఆదిమ సామాజిక ఆర్గనైజేషన్ అయిన గోత్ర వ్యవస్థతో కలసి ఉంటుంది. అన్ని తెగలలో లాగా, అరుంటా కమ్యూనిటీ అనేక గోత్రాలగా విభజింపబడింది. ప్రతి గోత్రం జంతువు, పక్షి యొక్క లాంటి ఏదో ఒక సింబల్‌తో గుర్తింప బడటం జరుగుతుంది. ఉదాహరణకు ఒక గోత్రం 'ఇచిడ్నా' అని మరొకటి 'పారట్' అని లేక 'యాన్‌ట్రిప్లెక్స్' అనే పేర్లతో పిలవబడుతూ ఉంటాయి. టోటమ్ సింబల్ నుంచి గోత్రం సభ్యులు ఐక్యతా భావాన్ని పెంచుకొంటారు. అంతేగాక, గోత్ర సభ్యులను గుర్తించటానికి సింబల్, తోడ్పడుతుంది. జాతికి జాతీయ జెండా ప్రతీకగా టోటమ్ ఆ గోత్రానికి ప్రతీకగా ఉంటుంది. ఇతర గోత్రాలతో నున్న ఒక గోత్రం గుర్తింపు టోటమ్ సింబల్ ద్వారా జరుగుతుంది. టోటమ్ గోత్రానికి ప్రతీకగా ఉంటుంది. మరొక విధంగా చెప్పాలంటే గోత్రం భావన నివశిస్తున్న జీవిగా రూపొంది, పర్సానిఫై అయి, టోటమ్ సింబల్‌గా పొంది ఉంటుంది. క్లుప్తంగా టోటమ్ సింబల్ అనేదే గోత్ర భావన జీవిగా రూపొందుతుంది. భక్తి భావంతో గోత్ర సభ్యులు టోటమ్ సింబల్ ఎడల ఉంటారు. టోటమ్ సింబల్ అయిన చెట్టుకి జంతువుకి, పక్షికి హానిచేయరు. ఒక వేళ ఆ టోటమ్ సింబల్‌ను చంపాల్సిన నాశనం చేయవలసిని పరిస్థితి నెలకొంటే, చంపబోయే ముందు, నిర్మూలించబోయే ముందు సామూహిక క్షమాపణ ఆఫర్ చేస్తారు. టోటమ్ సింబల్ దానంతట అదే చనిపోతే నాశనమైతే గోత్ర సభ్యులంతా శోకిస్తారు. వాళ్ళకు, వాళ్ల యొక్క టోటమ్ జాతిని ఎల్లెడల రక్షించుకోవడానికి ఆచారాల వ్యవస్థ ఉంటుంది. ఫలితంగా గోత్రం యొక్క టోటమ్ డివైన్ వస్తువుగా, దైవత్వం ఉన్న వస్తువుగా కనపడుతుంది, అనిపిస్తుంది.

గోత్రానికి దైవత్వం దాని యొక్క ప్రతీక ద్వారా వచ్చింది. అంటే పవిత్ర వస్తువుగా సేక్రెడ్ వస్తువుగా దేవుడుగా సామూహిక ప్రాతినిధ్యం కల్గిన సభ్యలందరీ భక్తి భావంతో ఏర్పడింది. టోటమ్‌ను దైవత్వం కల్గిన దానిగా దేవుడుగా ఆరాధించడం ద్వారా టోటమ్ ప్రతేకత్వంతోనున్న సమాజాన్ని పూజిస్తారు. ఆ విధంగా, టోటమిజానికి గోత్రం సోర్సుగా వివరించి, దుర్‌ఖైమ్ తన వాదనను సమర్ధించి బలపరచుకొంటాడు. దుర్‌ఖైమ్ వాదన ఏమిటంటే మతం పునాది సమాజంలో ఉంది. దుర్‌ఖైమ్ ప్రకారం నమ్మకాల పుట్టుకలను కనిపెట్టగల్గితే మానవులకున్న మత సెంటిమెంట్ పుట్టుకకు, పెరుగుదలకు కారణం కనిపెట్టవచ్చు.

## 6.11 ముగింపు :

ముగింపుగా, దుర్‌ఖైమ్ మతాన్ని సమాజ ప్రతిబింబంగా పరిగణిస్తాడు. ఇంకా ఖచ్చితంగా చెప్పాలంటే సామూహిక ప్రాతినిధ్యంగా మతాన్ని పరిగణిస్తాడు. మతానికి గౌరవం అంటే పరోక్షంగా సమాజానికి గౌరవమే.

## 6.12 ముఖ్యపదాలు :

| | | |
|---|---|---|
| Animism | = | జీవాత్మ వాదం, ఆత్మలను కొలిచే ఆరాధనా మత వ్యవస్థ |
| Religions Belief | = | మతపర నమ్మకం అంటే దేన్నైనా పవిత్రంగా భావించడం |
| Clan | = | గోత్రం, ఏకవంశీయుల ప్రాతిపదికపై ఏర్పడ్డ బంధు సమూహం |
| Collective Representation | = | సామూహికత్వానికి ప్రాతినిధ్యం వహించేది. |
| Naturism | = | భయంచేత పకృతి శక్తులను పూజించే విధానం |
| Religions Ritual | = | మత సంబంధమైన ప్రతీకాత్మక సంస్కారాలు |
| The Profane | = | పవిత్రమైనవి కాని వస్తువులు |
| The Sacred | = | పవిత్రమైన వస్తువులు, భక్తిభావంతో పూజనీయమైనవి |
| Totemism | = | గిరిజన సముదాయాలలో తమ వంశం ఒక చెట్టునుండి లేదా జంతువు నుండి ఉద్భవించిందనే నమ్మకం కల్గి, వాటికి సంబంధించిన చిహ్నలను వ్యక్తులు ధరించడం, పూజించడం ఆరాధించడం జరిగే పద్ధతి. |

## 6.13 ప్రశ్నలు :

1) డుర్ఖేమ్ యొక్క మత సిద్ధాంత ప్రత్యేక లక్షణాలను వివరించండి?

2) మత పుట్టుకను గూర్చి డుర్ఖేమ్ యొక్క వివరణను కూలంకషంగా చర్చించండి?

3) సామాజిక వాస్తవాలను నిర్వచించి, దాని లక్షణాలను పేర్కొనుము?

4) సామాజిక వాస్తవాలలోని వివిధ కారకాలను పేర్కొనుము?

### పాఠం - 7

# ఎమైల్ దుర్‌ఖైమ్ - శ్రమ విభజన

విషయ క్రమం


7.0. ఆశయాలు
7.1 పరిచయం
7.2 శ్రమ విభజన కారణం
7.3 ముగింపు
7.4 ఆత్మ హత్యకు సమాజ శాస్త్ర పరంగా వివరణిచ్చే ఆశయం
7.5 పరిచయం
7.6 సామాజికేతర వివరణలు
7.7 ఆత్మ హత్యలలో రకాలు
7.8 ముఖ్య పదాలు
7.9 ప్రశ్నలు
7.10 చదవదగిన గ్రంథాలు


## 7.0 ఆశయాలు :

ఈ పాఠ్యాంశం ఆశయం శ్రమ విభజన గూర్చి దుర్‌ఖైమ్ అభిప్రాయాలు వివరించడం.

## 7.1 పరిచయం :

ప్రతి సమాజంలో సామాజిక జీవనంలో ప్రజలలో సంఘీభావం ఉంటుంది. సంఘీభావం సామూహిక వివేకం లేక మనస్సాక్షి ద్వారా వెల్లడించబడుతూ ఉంటుంది. అంటే, సామాన్య జనుల నమ్మకాలు సెంటిమెంట్ల ద్వారా సమాజంలో వెల్లడించబడుతూ ఉంటుంది. సమిష్టి వివేకం వ్యక్తుల ద్వారా అమలు అవుతున్నా కూడా, అవివేకతనం వ్యక్తులకు విడిగా, స్వతంత్రంగా ఉంటుంది. క్లుప్తంగా అదొక సామాజిక వాస్తవికాంశం. అంతే గాక, దానంతట అదే ఉంటుంది.

సమిష్టి వివేకం వ్యక్తులందరికీ చెందిందయినా, వ్యక్తుల మీద ప్రభావం చూపుతూ సమిష్టి వివేకాన్ని అమలు చేసేటట్లు వత్తిడి చేస్తుంది. ఇంకా వివరంగా చెప్పాలంటే, సమిష్టి వివేకం వ్యక్తులను పెడదోవపడకుండా నిర్భందించి, వారిలో సమైక్యత పెంచుతుంది. సమైక్యత సమాజంలో సామూహిక వివేకం నమ్మకాల ద్వారా, సెంటిమెంట్‌ల ద్వారా సాధిస్తుంది. నమ్మకాలు, సెంటిమెంట్స్ పోలికననుసరించి, సమానత ననుసరించి సంఘీభావం ఉంటుంది. పోలిక, సమానత ఎక్కువగా బాగా ఉన్నపుడు సంఘీభావం బాగా ఉంటుంది. అలా లేనట్లయితే సంఘీభావం బలంగా ఉండదు.

దుర్‌ఖైమ్ ప్రకారం ప్రాచీన సమాజాలలో, ఆదిమ సమాజాలలో నమ్మకాలు, సెంటిమెంట్లలలో పోలికలు, సమానత ఎక్కువగా, ఒకే విధంగా ఉంటుంది. ప్రజలు నైతికంగా, మానసికంగా ఒకే విధంగా తేడాలు లేకుండా అందరూ అవే విలువలను పాటిస్తూ ఒకే రకమైన

వస్తువులను పవిత్రంగా ఆరాధిస్తూ, ఒకే రకమైన ఉద్వేగాలతో ఉంటారు. ఇలాంటి సమాజాలలో అన్ని పనులను అందరు వ్యక్తులు ఏ విధమైన ప్రత్యేకీకరణ లేకుండానే నిర్వహించగలుగుతారు. వ్యక్తులందరూ అన్ని పనులను సమానంగా చేస్తుండడం వల్ల వారి మధ్యసాన్నిహిత్యం, ఏకతాభావం నెలకొని ఉంటాయి. ఈ విధమైన ఏకతాభావం వల్ల ఇలాంటి సమాజాలలో సంఘీభావం సాధ్యమవుతుంది. ఈ రకమైన సంఘీభావాన్నే దుర్‌ఖైమ్ యాంత్రిక సంఘీభావమన్నాడు. సదృశ్యమైన భాగాలు కలసి మెలసి ఉండటం వల్లనే ఈ రకమైన సంఘీభావం సాధ్యమవుతుంది. ఇలాంటి సమయాలలో శ్రమ విభజన స్వల్పాతి స్వల్పంగా ఉంటుంది. ఈ రకమైన సమాజాలను గూర్చి మాత్రమే గాకుండా దుర్‌ఖైమ్ మరొక రకమైన సమాజాలలో శ్రమ విభజన గూర్చి చెప్పాడు. అవే భారీ పారిశ్రామిక సమాజాలు.

ఈ రకమైన భారీ పారిశ్రామిక సమాజాలలో వ్యక్తులు నిర్వహించే బాధ్యతలు భిన్న రీతులలో ఉంటాయి. ఫలితంగా సమాజంలో అన్ని భాగాలు భిన్నంగా కన్పిస్తాయి.

ఇలాంటి సమాజాలలోని సంఘీభావాన్ని దుర్‌ఖైమ్ జైవిక సంఘీభావం అన్నాడు. అసదృశ్య భాగాల మధ్య పరస్పర జైవిక ఆధారత ఉండడం వల్లనే ఈ విధమైన సంఘీభావం జైవిక సంఘీభావం అని దుర్‌ఖైమ్ అన్నాడు. ఇలాంటి సమాజాలలో పారిశ్రామిక సమాజాలలోని శ్రమ విభజన అత్యున్నత స్థాయిలో ఉంటుంది.

## 7.2 శ్రమ విభజన కారణం :

యాంత్రిక సంఘీభావం సమాజాలలో వివిధ అంశాల మధ్య పరస్పర ఆధారిత కనిపించదు. ఇలాంటి సమాజాలలో అల్ప జనాభా ఉండటం, భౌతిక సాంద్రత అల్పస్థాయిలో ఉండటం కనిపిస్తుంది. ఇటువంటి సమాజాలలో సమిష్టి వివేకం సర్వవ్యాప్తమై ఉంటూ అందరు సభ్యుల వ్యక్తిగత వివేకాన్ని కూడా మరుగుపరిచేంత శక్తివంతంగా ఉంటుంది. అంతే కాక ఏది వైయుక్తికమో, ఏది సమిష్టి వివేకమో స్పష్టంగా తెలుసుకోలేనంతగా రెండు మిళితమై ఉంటాయి. సమిష్టి వివేకంలోని ప్రధానాంశం మత పరమైంది. దానికి కారణం మతం అనేది సామాజిక జీవితమంతటా వ్యాపించి ఉండే ఒక శక్తివంతమైన ప్రభావం. సమిష్టి వివేకం నిర్దిష్ట రూపంలో ఉంటూ స్థానిక పరిస్థితులు సరవర్గం, వాతావరణ ప్రత్యేక లక్షణాలతో ముడిపడి ఉంటుంది. ఉదాహరణకు ఒక మృగం, ఒక వృక్షం, లేదా ఒక ప్రకృతి శక్తి మొదలైన వాటిలో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉండేదే సమిష్టి వివేకం.

యాంత్రిక సంఘీభావం గల వ్యవస్థలో న్యాయసూత్రాలు, చట్టాలు అణచివేత, శిక్షాప్రధాన లక్షణాలు కలిగి ఉంటాయి. నేరస్తులను బాధించడం, నేరం మరోమారు జరగకుండా అణచివేయడమే ప్రధాన లక్ష్యంగా ఉంటుంది. సమిష్టి వివేకానికి విఘాతం కలిగించే ప్రవర్తనను నేరంగా దుర్‌ఖైమ్ భావించాడు. అంటే సమిష్టి వివేకాన్ని ఎదిరించే ఏచర్య అయినా నేరమే అందువల్ల దానిని అణిచివేయడానికి ప్రయత్నించడం జరుగుతుంది ఒక చర్య సమిష్టి వివేకానికి విఘాతం కలిగించడం వల్ల నేరంగా పరిగణించబడుతుందే కానీ, నేరం జరిగినందువల్ల సమిష్టి వివేకానికి విఘాతం కలుగదు. ఒక చర్య నేరమైనందువల్ల నిందార్హంకాదు. ఆ చర్య నిందార్హం కావడం వల్ల దానిని నేరంగా పరిగణించడం జరుగుతుందని దుర్‌ఖైమ్ వివరించాడు.

జనాభా పరిమాణం పెరిగిన కొద్దీ భౌతిక, నైతిక సాంద్రతలు పెరుగుతాయి. అయితే జనాభా పరిమాణం సాంద్రత పెరిగినందువల్ల ఉత్పన్నమయ్యే అవసరాలను శ్రమ విభజన ద్వారా శాంతియుత మార్గంలో తీర్చుకోవచ్చునని దుర్‌ఖైమ్ భావించాడు. ఇట్లా అధికమైన శ్రమ విభజన జైవిక సంఘీభావానికి దారితీస్తుంది. అయితే జైవిక సంఘీభావం పెరుగుదలలో సమిష్టి వివేకం అనేది తగ్గుముఖం పడుతుంది. సమాజంలో శ్రమవిభజన ప్రత్యేకీకరణగా మారిన కొద్దీ సమిష్టి వివేకం పాత్ర తగ్గుతూ వస్తుంది. ఇంతకుముందే పేర్కొన్నట్లు, దుర్‌ఖైమ్ కొంతమంది శాస్త్రజ్ఞుల పని విభజనను గూర్చిన అభిప్రాయాలను తిరస్కరించాడు. జాన్ స్టువర్టు మిల్ ఉత్పత్తి పెంచుకోవడానికి పని విభజన అనే రేషనల్ పద్ధతిని ప్రజలభివృద్ధి చేసుకొన్నారనే భావన వెలిబుచ్చాడు. మిల్ వివరణను దుర్‌ఖైమ్ తిరస్కరించాడు. హెర్బర్ట్ స్పెన్సర్ మరియు ఇతర ఆర్థికవేత్తల అభిప్రాయాలను కూడా ఖండించాడు. దుర్ ఖైమ్ కాంట్రాక్టు స్థిర బావాలను తిరస్కరించాడు. ఆధునిక సమాజం కాంట్రాక్టు మీద ఆధారపడిలేదు. ఒక వేళ అలా ఉంటే, వ్యక్తుల ప్రవర్తన దృష్ట్యా వివరించబడాలి. వ్యక్తి గత ప్రవర్తనను సమాజం కండిషన్ చేస్తుంది. అంచేత ఆధునిక సమాజానికి కాంట్రాక్టు గాని, వ్యక్తిగత ప్రవర్తన బేసిస్ కాదని దుర్‌ఖైమ్ భావన అయితే

ఆధునిక సమాజాలలోని కాంట్రాక్టులను దుర్‌ఖైమ్ తిరస్కరించడు. వ్యక్తుల మధ్య అవి ఉంటాయి. ఎగ్రిమెంట్లు వ్రాసుకోవడానికి వ్యక్తులకు సమాజం అనుమతిస్తుంది. పని విభజనే కావల్సిన భూమిక కాంట్రాక్టుకు ఏర్పాటుచేస్తుంది. అంతే కాని, కాంట్రాక్టు పని విభజనకు అవకాశం ఇవ్వడం లేదు. పని విభజన కాంట్రాక్ట్ నుంచి వచ్చిందనే భావనను దుర్ ఖైమ్ ఏవగింపు తో చూస్తాడు. కాంట్రాక్టు సభ్యుల ఇష్టా అయిష్టాలతో రూల్స్ ప్రకారం టర్మినేట్ చేసుకోవచ్చు. పనివిభజన ఒక సామాజిక వాస్తవాంశం. వ్యక్తి ఇష్టా, అయిష్టాలతో సంబంధం లేకుండా స్వతంత్ర ప్రతిపత్తిగలది. అలాగే కాంట్రాక్ట్ తరహా సంబంధాలకు పని విభజన సంబంధం లేకుండా స్వతంత్రంగా ఉంటుంది.

దుర్‌ఖైమ్ హెడోనిస్ట్ వాదనను కూడా ఖండిస్తాడు. సుఖజీవనానికి, శ్రమ విభజనకు ఏ విధమైన కనెక్షన్ లేదని భావిస్తాడు. ఆదిమ సమాజాలలో ప్రజలు ఆధునిక సమాజాలకన్నా తక్కువ సుఖంగా ఉన్నారనడానికి తగిన ఆధారాలు ఏమీ లేవని అతని భావన.

దుర్‌ఖైమ్ ప్రకారం పని విభజన అనేది సామాజిక దృగ్విషయం. అతని మౌలిక అభిప్రాయం ఏమిటంటే ఒక సామాజిక దృగ్విషయం మరొక సామాజిక దృగ్విషయంతో వివరించవచ్చు. అతని ప్రకారం మరొక దృగ్విషయం ఏమంటే, వ్యక్తుల సంఖ్య నైతికత్వం యొక్క కలయిక మొత్తం ఘనపరిణామం. ఈ ఘన పరిణామం వ్యక్తులు, నైతికత్వం పని విభజన అవదు విశాలమైన పెద్ద సమాజంలో అనేక వనరులు కల్గి ఉన్నాకూడా, (వాల్యూమ్) ఘన పరిణామం పెరిగినా విభేదీకరణ పని విభజన అభివృద్ధి చెందవలెనని లేదు. సమాజంలో ప్రజలెక్కువగా ఉన్నపుడు వారి మధ్య పోటీ ఎక్కువగా నెలకొని ఉంటుంది. ఘన పరిమాణం వాల్యూమ్ తక్కువైనపుడు వ్యక్తులు తక్కువగా ఉంటారు. వనరులు ఆర్థిక కార్యకలాపాలు వ్యక్తులకు సరిపడా ఉంటాయి. వనరులు ఎక్కువగా ఉన్నపుడు పోటీ తక్కువగా ఉంటుంది. వనరులు తక్కువై జనం ఎక్కువైతే వారి మధ్య వనరుల కోసం పోటీ ఎక్కువై, విరుద్ధ భావనలు, తగాదాలు ఏర్పడుతాయి. ఈ పరిస్థితి అధిగమించడానికి ఏదో ఒక మెకానిజమ్ కావాలి. ఆ మెకానిజమ్ ద్వారా వ్యక్తులలో అనైక్యత, విరోధాలు పోగొట్టి, ఐక్యత పెంచి, కలిసి ఉండేలా చేయవచ్చు. ఈ సందర్భంలో 'పని విభజన' దోహదం చేస్తుంది. ఉన్న ప్రకార్యాలాను, అనేక పనులుగా, బాధ్యతలుగా విభజించి, వ్యక్తులకు పంచి ఇచ్చినపుడు, వాళ్ళందరకు, అందరివ్యక్తులకు ఏదో బాధ్యత, పని వాళ్ళ జీవన భృతికి ఉంటుంది. ఆ విధంగా బాధ్యతలు వ్యక్తులందరకు పంచినపుడే, పని విభజన వాటిల్లి, ఒక వ్యక్తితో మరొక వ్యక్తి పోటీ పడనక్కరలేదు. పైగా ఒకరినొకరు నిర్మూలించు కోనవసరంలేదు.

పరిమాణము, జనసంఖ్య, వస్తువులు, నీతితత్వం ఫెరిగే కొద్దీ, పని విభజనలకు లోనవుతుంది. తత్ఫలితంగా పని విభజన సంక్లిష్టంగా అవడమేగాక, వ్యక్తుల మధ్య విభేధీకరణ వాటిల్లుతుంది. ఈ ప్రక్రియలలో వ్యక్తుల మధ్య సహకారంతో బాటు, స్వతంత్రత ఏర్పడుతుంది.

## 7.3 ముగింపు :

చివరగా, ముగింపుగా దుర్‌ఖైమ్ భావన ఈ క్రింది విధంగా వెల్లడిస్తాడు. ఒక వేళ పని విభజన లేనట్లయితే, వ్యక్తులు, వస్తువులు, పెరిగే సందర్భంలో వ్యక్తుల మధ్య బ్రతుకు తెరువుకోసం ఘర్షణ ఏర్పడి ఉండేది. వనరుల కోసం వ్యక్తులు పోటీపడి, ఒకరితో మరొకరు తగాదా, ఘర్షణ పడతారు. పని విభజన ద్వారా సమాజం ఒక శాంతియుత పరిష్కారం కనిపెట్టినట్లయి, వ్యక్తుల మధ్య బ్రతుకుతెరువు కోసం ఏర్పడే ఘర్షణను లేకుండా చేయగల్గింది.

# ఆత్మహత్య

## 7.4 ఆశయాలు :

ఈ పాఠ్యాంశం యొక్క ఆశయం ఏమంటే, ఆత్మహత్యకు సామాజిక శాస్త్ర పరంగా వివరణ ఇవ్వడం.

1. దుర్‌ఖైమ్ ప్రకారం ఆత్మహత్య కారణాలు సరిగా వివరించేటట్లయితే సమాజశాస్త్రానికి అధిక పాచుర్యం లభిస్తుంది.

## 7.5 పరిచయం :

1897 లో దుర్‌ఖైమ్ ప్రచురించిన మూడవ గ్రంధం "Suicide" సమిష్టి వివేకం తాలూకు సామాజిక పరిమితులకు సంబంధించిన సైద్ధాంతిక గ్రంధం. ఈ గ్రంధం భావనాపరమైన అంశాలను, అనుభవైక పరిశోధనా పద్ధతులను మేళవించి రూపొందించిన గ్రంధంగా పేరొందింది. ఇది ఈ దిశలోని ఒకానొక ప్రముఖ మైలురాయి. దుర్‌ఖైమ్ ఆత్మహత్యను విశ్లేషించడంలో గణాంక వివరాలను విస్తృతంగా ఉపయోగించాడు. గణాంక విశ్లేషణను ప్రధానంగా రెండు కారణాలవల్ల ఉపయోగించడం జరిగింది. అవి : 1. మనో విజ్ఞానం, జీవశాస్త్రం, జన్యుశాస్త్రం వాతావరణ భౌగోళిక శాస్త్రాంశాలపై ఆధారపడిన సిద్ధాంతాలను తిరస్కరించడం. 2. ఆత్మహత్యకు సామాజిక వివరణ ఇచ్చే క్రమంలో అనుభవైక సాక్ష్యాధారాలకు మద్దతు ఇవ్వడం.

## 7.6. సామాజికేతర వివరణలు :

ఆత్మహత్యలను సమాజేతర అంశాల ఆధారంగా వివరించే సిద్ధాంతాలను తిరస్కరించడానికి కూడా గణాంక విశ్లేషణను విస్తృతంగా ఉపయోగించాడు. సేకరించిన గణాంక వివరాల విశ్లేషణల ఆధారంగా సమాజేతర అంశాలకు, ఆత్మహత్యలకు ఏదైనా సహసంబంధం ఉందేమోతెలుసుకోవడానికి దుర్‌ఖైమ్ గణాంక విశ్లేషణను వాడుకొన్నాడు. ఉదహరణకు ఉన్మాదం, ఆత్మహత్యల రేటుకు, వాతావరణంలోని మార్పులకు, ఆత్మహత్యల రేటుకు, అనుకరణకు, ఆత్మహత్యల రేటుకు ఉన్న సంబంధాన్ని పరీక్షించడానికి దత్తాంశ విశ్లేషణ చేశాడు. దుర్‌ఖైమ్ పరిశీలించిన పై అంశాల మధ్య ఏ విధమైన సానుకూల సంబంధం (Possitive Corelation) లేదని, రుజువైనందువల్ల సమాజేతర కారణాల ఆధారంగా ఏర్పడిన సిద్ధాంతాలను తిరస్కరించాడు.

ఆత్మహత్యలకు మానసిక అంశాలను కారణంగా దుర్‌ఖైమ్ తిరస్కరించకపోయిన మానసిక పూర్వాభిమానులు సామాజిక నిర్ధారణ వంటి మధ్య విభేదాన్ని స్పష్టంగా వివరించాడు. జాతి, జాతీయలతో నిమిత్తం లేకుండా కాథలిక్ మతం వారిలో, ప్రొటెస్టెంట్ మతం వారికంటే ఆత్మహత్యల నిష్పత్తి బేధం చాలా స్వల్పమని దుర్‌ఖైమ్ వివరించాడు. ఈ రెండు మతాలు ఆత్మహత్యలను గర్హించినా కాథలిక్ మతం తన సభ్యులను మరింత సమైక్య పరచింది. కాబట్టే ఆ మత అనుయాయులలో ఆత్మహత్యల రేటు చాలా తక్కువ. ఇందుకు భిన్నంగా ప్రొటెస్టెంట్ శాఖ స్వేచ్ఛా పరిశీలనను వ్యక్తి స్వేచ్ఛను ప్రోత్సహిస్తుంది. ఆ వ్యవస్థలో క్రమానుగత శ్రేణి ఉండకపోవడం, అందరికీ సమానమైన నమ్మకాలు, ఆచారాలు లోపించడం వల్లనే ఆత్మహత్యల రేటు అధికంగా ఉంటుందని దుర్‌ఖైమ్ ప్రతిపాదించాడు. కాథలిజమ్ దీనికి భిన్నమైన మత వ్యవస్థ, ఇది ఒక ఆదర్శప్రాయమైన మతం అని, నిరభ్యంతరంగా అందరి ఆమోదం పొందటమే కాక ఈ వ్యవస్థలో క్రమానుగత శ్రేణి ఉంటుంది. ఆచార వ్యవహారాలలో ఏ విధమైన భిన్నత్వానికి తావుండదు. అంటే సంఘటితమైన వ్యవస్థకాదు కాబట్టి ప్రొటెస్టెంట్లలో ఆత్మహత్యల రేటు కాథలిక్కులలో కంటే అధికంగా ఉంటుందన్న మాట. మతం మాదిరిగానే కుటుంబ వ్యవస్థ కూడా ఆత్మహత్యలను వ్యతిరేకించే ఒక శక్తివంతమైన సాధనం. అవివాహ స్థితి ఆత్మహత్యల రేటు పెరగడానికి దోహదం చేస్తే వివాహ వ్యవస్థ వల్ల ఆత్మహత్యల రేటు సగానికి సగం పడిపోతుందని దుర్‌ఖైమ్ భావించాడు. ఇలా ఆత్మహత్యల రేటును తగ్గించే మరో అంశం కుటుంబ పరిమాణం, కుటుంబ సభ్యుల సంఖ్య పెరిగిన కొద్దీ ఆత్మహత్యల రేటు తగ్గుతుంది.

దుర్‌ఖైమ్ అనువంశికత, శీతోష్ణస్థితి, జాతి లక్షణాలు అనుకరణ వంటి సమాజానికి అతీతమైన ఆత్మహత్య కారకాలుగా తిరస్కరించాడు. నిజానికి వైయక్తిక ద్విగ్విజయం మాదిరి కనిపించే ఆత్మహత్యకు సమాజపరమైన వివరణ ఇచ్చే వీలుందంటాడు. సమాజ నిర్మితి, అది నిర్వహించే వివిధ ప్రకార్యాల కారణంగా ఆత్మహత్యలు సంభవించడమే కాక వాటికి అనువైన పరిస్థితులను కల్పించడం, ఆత్మహత్యల రేటు పెచ్చు పెరగడానికి కూడా కారణమవుతుందని దుర్‌ఖైమ్ చర్చంతా ఆధారపడి ఉంటుంది. అతని అభిప్రాయంలో ప్రతీ సమాజంలోను దాని అస్థిత్వానికి అనువైన మౌలిక పరిస్థితులున్నంత వరకు ఆత్మహత్యల పట్ల ఉమ్మడి అభిప్రాయం ఒకటి ఉంటుంది. ఆ సమాజంలో ఆత్మహత్యల రేటుకూడా స్థిరంగా ఉంటుంది.

## 7.7 ఆత్మహత్యలలో రకాలు

అనేక సమాజాలు, సంస్కృతులనుంచి సేకరించిన దత్తాంశ విశ్లేషణల ఆధారంగా దుర్‌ఖైమ్ ఆత్మహత్యలను మూడు రకాలుగా గుర్తించాడు. అవి : 1 అహంభావంతో కూడిన ఆత్మహత్యలు (egoistic suicide) 2. పరుల క్షేమేచ్ఛతో కూడిన ఆత్మహత్యలు (altru-istic suicide) 3. అనియతి కారణంగా ఆత్మహత్యలు (anomic suicide) ఈ మూడు రకాల ఆత్మహత్యలను గురించి క్లుప్తంగా చర్చించడం జరిగింది.

1. అహంభావంతో కూడిన ఆత్మహత్యలు :

ఒక వ్యక్తి తన సామాజిక సమూహంతో సమైక్యం కానప్పుడు ఇటువంటి ఆత్మహత్య సంభవిస్తుంది. వ్యక్తులు సమాజంలో సమైక్యం కావడంలో ముఖ్యంగా మతం, కుటుంబం, రాజకీయ, జాతీయత సముదాయాలలో తరతమ భేదాలుంటాయని, వ్యక్తులకు బతుకు భారం తగ్గించుకోవడానికి ఆత్మహత్యే మార్గాంతరమని అభిప్రాయం కలగడానికి సమైక్యతా స్థాయే కారణమని దుర్‌ఖైమ్ అభిప్రాయం. పైన పేర్కొన్న వాటితో సమైక్యత అధికమైన కొద్దీ ఆత్మహత్యల రేటు తగ్గుతుందని ఇతని వాదం. కుటుంబం పరిమాణం పెద్దదైన కొద్దీ సమైక్యత అధికంగా ఉంటుంది. అదే ఆత్మహత్యల విషయంలో రక్షణ కవచంలా పనిచేస్తుంది. రాజకీయ ఉత్పాతాలు అనేక ఆత్మహత్యలకు దారితీస్తాయనే సామాన్య అభిప్రాయాన్ని దుర్‌ఖైమ్ అంగీకరించక పోగా సామాజిక అలజడులు, యుద్ధాల వంటివి సమిష్టి భావనను ప్రేరేపించడమే కాక దేశభక్తిని, జాతీయతాభావాన్ని కలిగిస్తాయి, ప్రజలు తమ మధ్య ఉన్న తరతమ్య భేదాలను విస్మరించి ప్రమాదాలు అడ్డుకొనేట్లు చేస్తాయి. ఇలా చేయడమే కాక పైన పేర్కొన్న విపరీత పరిస్థితులు వ్యక్తులు సమాజాల మధ్య సమైక్యత నెలకొల్పడానికి, ఆత్మహత్యల రేటును గుణనీయంగా తగ్గించడానికి తోడ్పడతాయి.

2. పరుల క్షేమేచ్ఛతో కూడిన ఆత్మహత్య :

ఒక వ్యక్తి తన సామాజిక సమూహంతో సమైక్యత చెందడంలో మోతాదుమించినప్పుడు ఇటువంటి ఆత్మహత్యలు సంభవిస్తాయి. వ్యక్తి జీవితం పూర్తిగా ఆచార వ్యవహారాలు, అలవాట్ల అధీనంలో ఉన్నప్పుడు, ఉన్నత ఆదేశాల కోసం తన ప్రాణాన్నే తీసుకుంటాడు. ఇందుకు ఉదాహరణలుగా భారతదేశంలో కనిపించే 'సతి' ఆచారం వృద్ధాప్యంలో డేనిష్ యోధులు తమ ప్రాణాలను త్యజించడం. సమాజ మరణాన్ని తప్పించుకోవడానికి ఎత్తైన ప్రదేశాల నుంచి దూకి ప్రాణాలుకోల్పోయే గోత్‌ల (goths) ను చెప్పవచ్చు. ఇలాంటివే కాక కొన్ని ఐచ్ఛికమైన ఆత్మహత్యల రకాలు కూడా ఉన్నాయి. అలాంటి వాటిలో ఆత్మార్పణ (Self Sacrifice) లేదా ఆత్మ పరిత్యాగం (Self remensiation) వంటివి, ఉదాత్తమైన, హర్షించ దగ్గ చర్యలుగా దుర్‌ఖైమ్ పేర్కొంటాడు. ఇలాంటి వాటికి ఉదాహరణలుగా జపాన్ దేశస్థులలో కనిపించే హరాకిరి భౌద్ధ భిక్షువులలో కనిపించే ఆత్మాహుతి దళాలు, ఇవన్నింటిని చెప్పవచ్చు.

దుర్‌ఖైమ్ తన నిర్ధారణను సైనికులలో కనిపించే ఆత్మహత్యల విశ్లేషణ బలపడిందని భావించాడు. సైన్యం ఎదుర్కొనే కఠినమైన జీవితం, క్రమశిక్షణ, స్వేచ్ఛారాహిత్యం వంటివి వారిలో ఆత్మహత్యలకు దారితీస్తాయన్న సాధారణ అభిప్రాయాన్ని తిరస్కరించాడు. ఒక మామూలు సిపాయితో పోలిస్తే అధికార వర్గాల వారికి సైన్యంలో జీవితం అంత కఠినంగా ఉండదు. అయితే అధికారులలోనే సిపాయిలలో కంటే ఆత్మహత్యలు అధికంగా కనిపిస్తాయి. అలాగే బలవంతంగా సైన్యంలో చేరినవారి కంటె స్వచ్ఛందంగా సైన్యంలో చేరిన వారు, సైన్యంలోకి పునఃప్రవేశించిన వారిలోనే ఆత్మహత్యల రేటు అధికంగా ఉంటుందంటాడు దుర్‌ఖైమ్. అంటే పరుల క్షేమేచ్ఛతో కూడి ఆత్మహత్యలకు ఆమోదం ఉన్న సమూహంలో వ్యక్తి ఒక గొప్ప ఆశయం కోసం ఆదర్శం కోసం విలువకోసం తన ప్రాణాన్నైనా తీసుకుంటాడన్న మాట.

అనియతి కారణంగా ఆత్మహత్య :

సమాజంలో ప్రమాణాలు కట్టుబాట్లు లేని పక్షంలో ఇటువంటి ఆత్మహత్యలు కనిపిస్తాయి. పారిశ్రామిక, ఆర్థిక సంక్షోభాలు నెలకొన్న సమయంలో అనియతి కారణంగా ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఇవి దారిద్ర్యానికి కారణాలు అయినందువల్ల ఇలా జరుగదు. ఎందుకంటే

దారిద్ర్యం ఎన్ని సమస్యలు సృష్టించగలదో సౌభాగ్యం కూడా అన్నింటినే సృష్టించగలదు. హటాత్ సౌభాగ్యం వల్ల కానీ, దౌర్భాగ్యం వల్ల కానీ ఏర్పడిన సామాజిక అలజడి నియమరాహిత్యానికి దారితీయడమే కాక స్వచ్ఛంద మరణానికి వ్యక్తులను ప్రేరేపిస్తాయి.

ఇలాంటి అనియతి కారణంగా సంభవించే ఆత్మహత్యలు పరిమితమై ఆంక్షలు, నియంత్రణ శక్తులు విఫలం కావడం వల్ల ఏర్పడతాయి. చరిత్ర ఆదినుంచీ మానవుడి ఆకాంక్ష పెరుగుతూనే వస్తున్నాయి. మానవుడి జైవిక నిర్మితిలో కాని, మానసిక వ్యవస్థలోగానీ పెరుగుతున్న ఆకాంక్షలు పగ్గం వేసే ఏ యంత్రమూ లేదు. సామాజిక కోరికలను నైతిక శక్తి ద్వారానే అదుపుచేయవచ్చు. అందుకే సంఘటిత శక్తి ఒక్కటే సామాజికుల సామాజిక, నైతిక అవసరాలను సమర్థవంతంగా అదుపుచేయగలదు. అయితే కొన్ని సమయాలలో ఈ నియంత్రణా యంత్రాంగం పనిచేయనప్పుడు ప్రమాణాలు నశించి అనియతి నెలకొంటుంది.

## 7.8 ముఖ్యపదాలు :

| | | |
|---|---|---|
| Altruistic Suicide | = | వ్యక్తి బాగా సమాజంలో సమైక్యతయి, సమాజసేవ కోసం చేసుకొనే ఆత్మహత్య. |
| Anomic Suicide | = | సమాజ అవ్యవస్థ ఏర్పడ్డపుడు, సమాజ నియతి దెబ్బతిన్నపుడు, వ్యక్తులు తమ పునాదులు కదిలినట్లు అనుకొని చేసుకొనే ఆత్మహత్య. |
| Egoistic Suicide | = | సమాజ పరిస్థితులతో సమన్వయం పొందలేనపుడు, వ్యక్తులు తమ ఇగోకి, చేతనకు ప్రాముఖ్యత తెచ్చినపుడు చేసుకొనే ఆత్మహత్య. |
| Fatalistic Suicide | = | అధికంగా బయట వత్తిడి లేక కష్టమైన రూల్స్, నిబంధనలు వల్ల వ్యక్తులు చేసుకొనే ఆత్మహత్య |
| Harakeri | = | అవమానాలు జరిగిన, జరిగే సందర్భంలో జపానీయులు చేసుకొనే ఆత్మహత్య. |
| Suicidogenic tendency | = | చేతనలో ఆత్మహత్యకు ఉండే అనుకూల భావన. |

## 7.9 ప్రశ్నలు :

1) ఆత్మ హత్యను డుర్క్‌హైమ్ సామాజికాంశంగా ఎలా పరిగణించాడో వివరించుము?

2) డుర్కొహైమ్ పేర్కొన్న వివిధ రకాల ఆత్మ హత్యలను వివరించుము?

## 7.10 చదవదగిన గ్రంథాలు :

Books = Aron Raymond = Main currents in Sociological Thought

Coser Lewis.A = Masters of Sociological Thought.

Nisbet Robert. A = The Sociology of Emile Durkheim

Timasheff Nicholass. = Sociological Theory Abraham, Francisand Morgan, John Henry = Sociological Thought from comte to sorokin.

## పాఠం - 8

# ఫర్డినాండ్ టాన్నిస్, గెమైన్‌షాఫ్ట్ మరియు గెజెల్ షాఫ్ట్

# FERDINAND TONNIES, GEMEINSCHAFT AND GESELLSCHAFT

విషయ క్రమం


8.0. ఆశయాలు

8.1 పరిచయం

8.2 గెమైన్ షాఫ్ట్

8.3 గెసెల్ షాఫ్ట్

8.4 ముగింపు

8.5 ముఖ్యపదాలు

8.6 ప్రశ్నలు


## 8.0 ఆశయాలు :

ఈ పాఠ్యాంశం ఆశయం ఏమిటంటే గెమైన్ షాఫ్ట్, గెజెల్ షాఫ్ట్ భావనలను అర్థం చేసుకోవడం.

## 8.1 పరిచయం

ఫర్డినాన్డ్ టానీస్ ముఖ్యమైన, తొలి రచన గెమైన్ షాఫ్ట్, గెజెల్ షాఫ్ట్ ఈ పుస్తకం 1887 లో ప్రచురించబడింది. తన గ్రంధంలో సామాజిక సంబంధాలను నూతన దృక్పథంతో అధ్యయనం చేసి వివరించాడు. టానీస్ రెండు భావనలను ప్రవేశపెట్టాడు. అవి : గెమైన్ షాఫ్ట్, గెజెల్ షాఫ్ట్.

## 8.2 గెమైన్ షాఫ్ట్ :

టానీస్ ప్రకారం అన్ని సామాజిక సంబంధాలు మానవ మనస్సు, ఇచ్ఛాబుద్ధిచే సృష్టించబడ్డాయి. వ్యక్తులు అభిలషించనిచో, ఏ సామాజిక సంబంధం ఏర్పడదు. ఇచ్ఛ రెండు రకాలు. మొదటిది తప్పనిసరియైన ఇచ్ఛ. (ఆర్గానిక్ విల్) సహజంగా, మౌలికంగా, జీవికి ఉండే లక్షణం. ఆ లక్షణమే మానవ కార్యకలపాలను నిర్వహించడానికి తగిన ఊపునిస్తుంది. రెండవది ఇష్టానుసారంగా చేసేది (రేషనల్ విల్) భవిష్యత్‌ను నిర్ణయించే, కావాలని చేసే మానవ చర్య.

ఈ రెండు పద్ధతులైన ఇచ్ఛలు రెండు రకాలైన సమూహాలను పెంపొందిస్తాయి. సామాజిక గ్రూపు సహజంగా, దానంతట అదే, వ్యక్తులు కలసి మెలసి ఉన్నపుడు, పెంపొందుతుంది. ఆ స్థితిలో సామాజిక సంబంధం సామీప్యంగా, ఆప్యాయతంగా ఉంటుంది. అలాంటి సంబంధాలను గెమిన్ షాఫ్ట్ అని టానీస్ పిలుస్తాడు. ఆ సంబంధాలతో రూపొందిన గ్రూపును కూడా గెమిన్ షాఫ్ట్ గ్రూపు అని పిలుస్తాడు. ముఖ్యంగా జెమిన్ షాఫ్ట్ సంబంధంలో ఆత్మీయత, అనుబంధం ఉంటుంది. ఇలాంటి సంబంధాలను అనేకమైన వాటిని టానీస్ గుర్తించి, వాటిల్లో జెమైన్ షాఫ్ట్‌ల లక్ష్యం, కోణం కల్గి ఉన్నట్లు పేర్కొంటాడు. కుటుంబ సభ్యులు, ఆ కుటుంబ సంబంధకులు, గ్రామాల్లో ఇరుగుపొరుగువారు, ఒకే ఆశయ సాధన కోసం కలసి కృషి చేసే వారు జెమిన్ షాఫ్ట్ సంబంధాలు కల్గి ఉంటారు.

ప్రాథమిక సమూహాల్లో ఉండే దగ్గర సంబంధం లాంటిదే గెమైన్ షాఫ్ట్ సంబంధం. సమూహంలో సభ్యులందరూ ఒకరి యోగక్షేమం కోసం మరొకరు కృషి చేస్తారు. ప్రతిఫలం ఆశించకుండా, సభ్యులు ఒకరికొకరు తోడునీడగా, అనేక పనులు సహాయ సహకారాలు అందించుకొంటూ ఉంటారు. జెమైన్ షాఫ్ట్ సంబంధాలు పరస్పర నమ్మకం మీద ఆధారపడి పనిచేస్తూ అంతిమ గోల్ సాధించడానికి సభ్యులు సహకారం అందించుకొంటూ, తన, మన అనే తేడా లేకుండా ఆ సమూహ సభ్యులుంటారు. క్లుప్తంగా గెమిన్ షాఫ్ట్ సంబంధాలు సభ్యుల మధ్య ఐకమత్యాన్ని పెంపొందిస్తాయి.

## 8.3 గెస్సెల్ షాఫ్ట్ :

టానీస్ ప్రకారం వ్యక్తులు ఏదో ఒక అంతిమ ఆశయం కోసం కలసిమెలసి ఉన్నపుడు గెజెసల్ షాఫ్ట్ తరహా గ్రూపు పెంపొందుతుంది. కేవలం ఆ పని, కార్యసాధన కోసమే ఆ గ్రూపు కనుక, అందులో సభ్యులకేవిధమైన కట్టుబడి ఆ గ్రూపుతో ఉండదు.

సభ్యులు ఆశించిన ఫలితం సాధించినదాకా మాత్రమే ఆ గ్రూపు ఉంటుంది. ఈ విధమైన సభ్యులమధ్య ఆత్మీయత లేని కేవలం పని కోసమే ఉండే సంబంధాన్ని గెజెల్ షాఫ్ట్ సంబంధాలని, అలాంటి సంబంధాలతో ఏర్పడే గ్రూపును గెజెల్ షాఫ్ట్ అని టానీస్ పిలుస్తాడు.

టానీస్ ప్రకారం రెండు తరహా సంబంధాల మధ్య, సంబంధం తీరు, గుణాత్మకత, లక్షణంలో తేడా గమనించదగింది. గెమైన్ షాఫ్ట్ తరహా సంబంధాలలో వ్యక్తుల మధ్య పరస్పర ప్రేమ, అభిమానం, ఆత్మీయత, అనురాగం ఉంటుంది. గెసెల్ షాఫ్ట్ సంబంధాలలో వ్యక్తుల మధ్య కేవలం స్వలాభంతో కూడిన సంబంధం ఉంటుంది. గెమిన్ షాఫ్ట్ సంబంధాలలో వ్యక్తులు గ్రూపు సంక్షేమం కోసం కృషి చేస్తారు. గెజెల్ షాఫ్ట్ సంబంధాలలో వ్యక్తులు వారి వ్యక్తిగత పనుల కోసం ఆసక్తి చూపుతారు. ఏ సంబంధ బాంధవ్యంలోనైనా, అది గెమైన్ షాఫ్ట్ గాని, గెజెల్షాఫ్టుగాని ఏదో ఒక లాంటి రెగ్యులేషన్ కావాల్సి ఉంటుంది. గెమైన్ షాఫ్ట్ సంబంధాలలో నీతి పరమైన రూల్స్ సహజంగా, స్వాభావికంగా పెంపొందుతాయి. అవి ఆదర్శమైన న్యాయవేత్తచే అమలు చేయబడతాయి. వ్యక్తిగత సంబంధాలలో, ప్రవర్తనలో కూడా అవే నీతిపర రూల్స్ రెగ్యులేట్ చేస్తూ ఉంటాయి.

గెజెల్ షాఫ్ట్ సంబంధాలను శాసనాలు రెగ్యులేట్ చేస్తాయి. శాసనాలను లెజిస్లేచర్ బాడీలు ఆమోదిస్తే, కోర్టులు అమలు చేస్తాయి. శాసనాలే గాక, ఆచారాలు, ఆనవాయితీలు కూడా గెజెల్ షాఫ్ట్ సంబంధాలను రెగ్యులేట్ చేస్తాయి.

టానీస్ దృష్టిలో గెమిన్ షాఫ్ట్, గెజెల్ షాఫ్ట్ భావనలు కేవలం మానవ సంబంధాలు, గ్రూపులకే గాక, అభివృద్ధి దశలను కూడా సూచిస్తాయి. ఒకానొక దశలో అంటే వ్యక్తులలో ఎటాచ్మెంట్ తగ్గినపుడు, వ్యాపార దృష్టి పెరిగినపుడు, స్వేచ్ఛా మార్కెట్ దశలో గెమెన్ షాఫ్ట్ దశ నుండి గెజెల్ షాఫ్ట్ దశ పెంపొందుతుంది. హోఫ్ డిన్గో, వీస్ మొదలగు రచయితలు టానీస్ గెమిన్ షాఫ్ట్ గ్రూపుకు పక్షపాతం చూపుతున్నాడని విమర్శించారు. టానీస్ వారి విమర్శను తిరస్కరించాడు. టానీస్ తన అంతిమ దశలో గెమిన్ షాఫ్ట్ సంబంధాలు క్రమంగా గెజెల్షాఫ్టు సంబంధాలుగా రూపొందవచ్చనే భావనను కూడా వెలిబుచ్చాడు.

## 8.4 ముగింపు :

టానిస్ తన భావనతో సమాజ శాస్త్రాభివృద్ధికి తోడ్పడ్డాడు. టానీస్ భావన ప్రాచుర్యం బాగా పొందింది హెన్రీ మెయిన్ భావనైన స్టేటస్, కాంట్రాక్ట్కు, దుర్ఖైమ్ యాంత్రిక, జైవిక సామాజిక సాలిడారిటీ భావనకు టానిస్ గెమిన్ షాఫ్ట్, గెజెల్ షాఫ్ట్ భావనను పోల్చవచ్చు. ఏది ఏమైనా టానీస్ విభజన కొంచెం అతిగా అనిపించినా కూడా; ఆ విభజనలో సత్యం ఉంది. ఈ నాటి ఆర్థిక వ్యవస్థలో వ్యక్తుల సంబంధాలు టానీస్ ఎనాలిసిస్కు దగ్గరగా ఉన్నాయి.

## .5 ముఖ్యపదాలు :

| | | |
|---|---|---|
| Concord | = | నీతిపర కోడ్‌లో ఉండే రెగ్యులేషన్లు |
| Conventions | = | సాంప్రదాయాలు, ఆచారాలు |
| Essential Will | = | సహజాతం వ్యక్తి చర్యకు ఊపు మోటివేషన్ కల్పించేది. |
| గెమిన్ షాఫ్ట్ | = | మనం అనే భావనతో ఆత్మీయత, అనురాగంతో గూడి ఫలితం ఆశించని వ్యక్తుల సంబంధాలు ఈ సంబంధాలతో ఉండే గ్రూపు |
| గెజెల్ షాఫ్ట్ | = | యాంత్రిక, వ్యాపార దృష్టి, మెకానికల్ సంబంధాలు అలాంటి సంబంధాల గ్రూపు. |
| Law | = | శాసనం |
| Moral Rules | = | స్వభావం సిద్ధంగా పెంపొందే నీతి పర రూల్స్ |

## 8.6 ప్రశ్నలు :

1) గెమిన్ షాఫ్ట్ మరియు గెజెల్ షాఫ్ట్ మధ్యగల తేడాను వివరింపుము?

2) మానవ మనస్సు ఇచ్ఛానుసారంగా వివిధ తరహా సంబంధాల మధ్య తేడాలు ఎలా పెంపొందుతాయో వివరింపుము?

**యూనిట్ - 3**

# మార్గదర్శక ఆలోచనా పరులు

**పాఠం -9**

# కార్ల్‌మార్క్స్ (1818 - 1883)

విషయ క్రమం

9.0. ఆశయాలు

9.1 వర్గం గతి తార్కిక భౌతిక వాద సిద్ధాంతం

9.2 మార్క్స్

9.3 క్లుప్తంగా మార్క్స్ భావనలు - అంచనా

9.4 గతి తార్కిక భౌతికవాదం - మార్క్స్ సిద్ధాంతం

9.5 చారిత్రిక భౌతికవాదం

9.6 ముఖ్యపదాలు

9.7 చదవదగిన గ్రంథాలు

9.8 ప్రశ్నలు

## 9.0 ఆశయాలు :

సామాజిక సిద్ధాంతాలు ప్రవచించి వారిలో అగ్రగణ్యుడయిన కార్ల్‌మార్క్స్ రచనలు విద్యార్థికి పరిచయం చేయడమే ఈ పాఠ్యాంశం ఉద్దేశ్యం. (కార్ల్‌మార్క్స్) వర్గం, గతి తార్కిక భౌతిక వాదం గూర్చి కార్ల్‌మార్క్స్ భావనలు విద్యార్థికి తెలియజేయడం ఈ పాఠ్యాంశం మరో ఆశయం.

## 9.1 వర్గం, గతితార్కిక భౌతిక వాదం సిద్ధాంతం :

తత్వవేత్తలు ప్రపంచాన్ని ఎన్నో విధాలుగా వివరించారు, వ్యాఖ్యానించారు అయితే అసలు ముఖ్యమైన పాయింట్ ఏమంటే ఈ ప్రపంచాన్ని మార్చడం.

**మార్క్స్ :** ఈ శతాబ్దంమీద మార్క్స్ ప్రభావం అమోఘం, అద్వితీయం. ఏ వ్యక్తి అంత ప్రభావం కల్గించలేదు. అందుకే, మార్క్స్‌ను ఇరవయ్యోశతాబ్దం వ్యక్తిగా చెప్పవచ్చు. ఆయన సోషలిష్టు, ఆర్థిక సిద్ధాంత వేత్త, ఆర్గనైజర్, ప్రపంచ స్థాయి విప్లవోద్యమానికి ఆద్యుడు, ఆరాధ్యుడు. అతను గొప్ప రచయిత, బహుముఖప్రజ్ఞావంతుడు. ఆర్థిక, చరిత్ర, తత్వశాస్త్రాలలో గొప్ప స్కాలర్. అంతే కాక అతను సోషల్ ప్రాఫెట్ మరియు యుటోపియన్. ప్రపంచాన్ని ఊపేసి, మేధావులందర్నీ ఆలోచింపచేసి, బహుళ ప్రచారం పొందిన రచనలు కమ్యూనిష్టు మానిఫెస్టో (ఇది ఏంజల్స్‌తో 1848 లో కలసి వ్రాసారు) దాస్ కాపిటల్ (1867-1894) మరియు పశ్చిమ సమాజాల గూర్చి, సామాజిక భావనలు.

మార్క్స్ పెట్టుబడీదారీ సమాజం యొక్క ఫాక్టరీ వ్యవస్థలోని ఆర్థిక మనిషిని ప్రొలిటేరియట్‌గా రూపొందించాడు. ఆర్గనైజ్ చేసుకునే హక్కుగల వానిగా దోపిడీకి, సామాజిక అన్యాయానికి, వత్తిడికి వ్యతిరేకంగా ఉద్యమించే వానిగా తయారు చేసాడు. పెట్టుబడిదారీ వ్యవస్థ బీదవారికి కనీస డిగ్నిటీ లేకుండాగనూ దాని సాధనే మాత్ర సామాజిక, ఆర్థిక నెలకొనాలని ఊహిస్తాడు. అతని భావాలన్నా, పేరు అన్నా అనుయాయులకు, అభిమానుకు ఉద్వేగం కల్గితే, శత్రువులకు కలవరం పుడుతుంది. సోవియట్ యూనియన్ పడిపోక ముందు ఆ దేశ పార్టీ చేసిన వాఖ్యలు, అఫిషియల్, మార్క్సిస్టు సిద్ధాంతాలు ఉండేవి. నేడు చైనా, వియత్నాం తమ దేశ సామాజిక వ్యవస్థ కనుగుణంగా మార్క్స్ భోధనలను అమలు చేస్తున్నాయి. నేడు అభివృద్ధి చెందిన దేశాల మీద కూడ మార్క్స్ బోధనల ప్రభావం ఎంతో ఉంది. ప్రత్యేకంగా, సమాజశాస్త్రం మీద మార్క్స్ రచనల ప్రభావం ఎనలేనటువంటిది; గణనీయమైనది. ఇక ముందు పేజీలలో ఈ క్రింది అంశాల అవగాహన చేసుకొందాం.

1. మార్క్స్ జీవిత చరిత్ర ; అతని కంట్రిబ్యూషన్స్

2. మార్క్స్ మీద ఇతరుల ప్రభావం

3. వర్గం, వర్గఘర్షణ

4. గతితార్కిక భౌతిక వాదం

తర్వాతి 3.2 పాఠంలో మార్క్స్ దృష్టిలో సామాజిక మార్పులగూర్చి 3.3 పాఠంలో మార్క్స్ యొక్క భావనలైన అదనపు విలువ, పరాయీ కరణను గూర్చి తెలుసుకొందాం. ఆయన సిద్ధాంతాల మీద విమర్శ కూడా తెలుసుకొందాం.

## 9.3 క్లుప్తంగా మార్క్స్ భావనలు - అంచనా

కట్టె, కొట్టె, తెచ్చె అనే పద్ధతిలో చెప్పుకోవాలంటే ఈ క్రింది విధంగా ముఖ్యమైన పాయింట్స్ పేర్కొనవచ్చు.

1. ఇంతవరకు వచ్చిన సమాజాల చరిత్ర అంతా వర్గ సంఘర్షణ చరిత్రే
2. వ్యక్తుల చైతన్యం మానవ అస్థిత్వాన్ని నిర్ధేశించదు. సామాజిక అస్థిత్వం అతని చైతన్యాన్ని నిర్ధేశిస్తుంది.
3. ఏ యుగంలోని ప్రాబల్య భావనలు ఐనా, పాలకవర్గ భావనలై ఉంటాయి.
4. సామాజిక అభివృద్ధి దశలు గుండా జరుగుతుంది.
5. సమాజంలో ఆస్థివ్యవస్థా స్వరూపం చాలా ముఖ్యమైంది.
6. ఆర్థిక నిర్ధారణ వాదం.
7. ద్విధావర్గ విభజన వర్గ సంఘర్షణ
8. అదనపు విలువ సిద్ధాంతం దరిద్రీకరణ
9. విప్లవం
10. కమ్యూనిస్ట్ సమాజ అవతరణ, వర్గరహిత సమాజం, రాజ్యం లేకుండాపోవడం.

మార్క్స్‌మీద ఇతరేతర రచయితల, తాత్త్వికుల ప్రభావం బాగా ఉందని చెప్పవచ్చు. హెగెల్, ఆడమ్ ఫెర్గూసన్, ఆడమ్‌స్మిత్, డెవిడ్ రియార్డో, జాన్ స్టూవర్ట్ మిల్, సైయింట్ సైమన్, ఫొరియల్, ప్రౌథక్‌లూవిస్ బ్లాంక్, చార్లెస్ డార్విన్ మొదలగువారి రచనల ప్రభావం మార్క్స్ రచనలమీద ఉంది.

ఆనాటి సామాజిక అవ్యవస్థా స్థితిగతులు కూడా మార్క్స్ రచనలను ప్రభావితం చేసాయి. మార్క్స్ కాలంలోని మేధో పరవాతావరణం కూడా మార్క్స్ భావాలను ప్రభావం చేసాయి. 'జ్యూయిష్' పరిసరాల ప్రభావం మార్క్స్ భావనల మీద మార్క్స్ తొలిదశలలో లేకపోలేదు. సత్య జీవితం మీద ఎడతెగని అభిమానం, మార్క్స్‌కుండేది. జీవితం కాంతి, చీకటి మధ్య ఘర్షణ అనే భావనతో బాటు, వెలుతురు చీకటి అనే వాటి మధ్య రాజీ ఉండదనే భావన కూడా మార్క్స్ కుండేది. పనికిరాని, ఉపయోగంలేని ప్రభుత్వాలను, మతాలను, సామాజిక నీతులను మార్క్స్ ద్వేషించాడు.

నాలుగు దశాబ్దాలపాటు నిత్యం కార్మికవర్గ కార్యాచరణతో సంబంధంలో వుంటూనే మరోవైపు ఆనాటి యూరోపియన్ సైద్ధాంతిక, భావజాల రంగంలో అవిశ్రాంతమైన కృషి సలిపి, వేలాది పేజీల ఆలోచనలు, వాదనలు, విశ్లేషణలు, వివరణలు, నూతన సైద్ధాంతిక ఆవిష్కరణలు వెలువరించిన మార్క్స్ మానవ మేధో చరిత్రలో అసాధారణమైన ప్రభావం చూపారు. చూపుతున్నారు.

కార్ల్‌మార్క్స్ సహచరుడు ఫ్రెడరిక్ ఎంగెల్స్ మాటల్లో చెప్పాలంటే సేంద్రీయ ప్రకృతి అభివృద్ధి సూత్రాన్ని డార్విన్ కనిపెట్టినట్టుగానే, మానవ చరిత్ర అభివృద్ధి సూత్రాన్ని మార్క్స్ కనిపెట్టాడు. మానవ సమాజ పురోగతి ఏ చలన సూత్రాల మీద అధారపడి సాగుతున్నదో మార్క్స్ విశ్లేషించినాడు. గత సమాజ గతి సూత్రాలను విశ్లేషించిన తర్వాత అవే గతి సూత్రాల అధారంతో భవిష్యత్ మానవ సమాజం ఏ దిశగా పయనిస్తున్నదో మార్క్స్ పరికల్పన చేశారు. ఆ సామాజిక చలన సూత్రాలు ప్రకృతి చలన సూత్రాల వలెనే అనివార్యమైనవని ఆయన ఊహించారు.

మార్క్స్ సామాజిక, తాత్త్విక, ఆర్థిక, రాజకీయ, ఇతరేతర రంగాలలో చేసిన ఆలోచనలను మొత్తంగా ఆయన ప్రతిపాదించిన సామాజిక సిద్ధాంతాన్ని మార్క్సిజం అని పిలుస్తున్నాం. అన్యోన్యమైన సాహచర్యం వల్ల భావాలలో ఆచరణలో అపూర్వమైత్రి వల్ల ఎంగెల్స్ స్వతంత్రంగా చేసిన రచనలను కూడా మార్క్సిజంలో భాగంగానే పరిగణించడం జరుగుతోంది.

ఇప్పటి యురోపియన్, ప్రధానంగా బ్రిటిష్, జర్మన్ పెట్టుబడిదారీ సమాజాల నేపథ్యంలో 1840 ల నుంచి 1890 ల దాకా (మార్క్స్ మరణం 1883, ఎంగెల్స్ మరణం 1895) వెలువడిన మార్క్స్, ఎంగెల్స్‌ల రచనలు ఆ తర్వాత ఒకటిన్నర శతాబ్దాలు గడిచిన తర్వాత కూడా ఆలోచనల మీద ప్రభావం చూపుతున్నాయి. ఆచరణకు ప్రేరేపిస్తున్నాయి. భావాలు భౌతిక శక్తిగా మారుతాయి. అని వారు చేసిన సూత్రీకరణ ఆ తర్వాత గడిచిన శతాబ్దానికి పై బడిన కాలంలో ఎన్నోసార్లు రుజువైంది. మనిషిని మనిషి దోపిడీ చేయడానికి వీలులేని సమాజాన్ని మనుషులే రూపొందించుకోగలరని వాళ్లు కన్న స్వప్నం ఇవాల్టికీ ఎందరినో ఉత్తేజితులను చేస్తోంది. దోపిడి, పీడన, దౌర్జన్యం, అసమానత కొనసాగినంతకాలం వాటి రద్దును కలగన్న మార్క్సిజానికి సంబద్ధత వుంటుంది.

ఈ సంబద్ధత సాధించడానికి మార్క్సిజంలోని మూలాధారమైన అంశాలేమిటి ? మార్క్సిజం ఎంత విస్తృతమైన ప్రభావం కలిగి ఉన్నదో అంత విస్తృతమైన అపార్థానికి లోనయింది.

## జీవిత విశేషాలు :

సమకాలీన సమాజాన్ని ప్రభావితం చేసిన సమాజశాస్త్రవేత్తల్లో కార్ల్‌మార్క్స్ (1818 - 1883) అగ్రగణ్యులు. ఆయన ప్రతిపాదించిన సిద్ధాంత, దృక్పధాలు సామాజిక సంబంధాలకు కొత్త నిర్వచనం ఇచ్చాయి. కార్ల్‌మార్క్స్ 1818 వ సంవత్సరం మే 5 వ తేదీన జర్మనీలోని ప్రష్యాలో జన్మించాడు. ఆయన తండ్రి హెర్బెర్ మార్క్స్ లెవీ ఒక నిరుపేద న్యాయవాది. మార్క్స్ బాల్యం చాలా కాలం పేదరికంలోనే గడిచింది. స్థానిక పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం అనంతరం మార్క్స్ తన పదిహేడవ ఏట న్యాయశాస్త్ర అధ్యయనం కోసం బాన్

విశ్వవిద్యాలయానికి వెళ్లారు. ఐతే అక్కడ మార్క్స్ చదువుపట్ల శ్రద్ధచూపకపోవడంతో అతన్ని అక్కడినుంచి అతని తల్లిదండ్రులు బెర్లిన్ తరలించారు. బెర్లిన్ విశ్వవిద్యాలయంలో తత్వశాస్త్రం చదివిన కార్ల్‌మార్క్స్ అనంతరం అదే విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి. కూడా పూర్తి చేశారు. గ్రీకు తత్వశాస్త్రంలో పిహెచ్.డి. చేసిన మార్క్స్ బెర్లిన్ విశ్వవిద్యాలయంలో లెక్చరర్ కావాలని కలలుగన్నాడు. ఐతే అతనిలోని విప్లవభావాలు, రాడికల్ ధోరణులను గమనించిన విద్యాశాఖ అతనికి ఉద్యోగం రాకుండా చేయడంతో మార్క్స్ జర్నలిజంలోకి ప్రవేశించాడు. కార్ల్‌మార్క్స్ 1842 నాటికి రెనిష్ గెజిట్ పత్రికకు సంపాదకుడిగా బాధ్యతలు చేపట్టాడు. జర్మన్ రైతుల కష్టాలను, ప్రష్యన్ పాలకుల దోపిడీని వివరిస్తూనే అనేక వ్యాసాలు ప్రచురించిన ఈ పత్రిక ఎంతో కాలం నిలబడలేదు. మార్క్స్ సంపాదకీయాలు పాలకులకు కంటగింపుగా మారాయి. దీంతో ఏడాది తిరక్కుండానే ఆ పత్రిక మూతపడింది. ఐతే ఈ పత్రికారచన పుణ్యమా అని మార్క్స్‌కు 1842 లో ఎంగెల్స్‌తో పరిచయం ఏర్పడింది. ఫ్రెడ్రిచ్ ఎంగెల్స్ ఒక సంపన్న కుటుంబానికి చెందినవాడు. అనేక ఫ్యాక్టరీలకు యజమాని. మార్క్స్ ఆర్థికంగా నిలదొక్కుకొనేందుకు, ఆయన ఆలోచనలను ముందుకు తీసుకెళ్లేందుకు ఎంతగానో తోడ్పడ్డవ్యక్తి. 1844 నాటికి పారిస్‌కు మారిన మార్క్స్ అక్కడ మరో పత్రిక ప్రారంభించాడు. మార్క్స్ రాతల్లోని రాడికల్ ధోరణులు నాటి ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాయి. పారిస్ మాన్యుస్క్రిప్ట్స్‌గా ప్రాచుర్యం పొందిన ఈ రచనలపై సెన్సార్‌షిప్ విధించడమే కాక ప్రభుత్వం మార్క్స్‌ను అరెస్టుకు ఆదేశించింది. అనంతరం మార్క్స్‌ను పారిస్ నుంచి బహిష్కరించింది.

మార్క్స్ మూడేళ్ళపాటు బ్రెస్సెల్‌లో ప్రవాసంలో వుండాల్సివచ్చింది. అక్కడినుంచి 1847 ప్రాంతంలో యూరప్‌లో వస్తోన్న కమ్యూనిస్టు ఉద్యమానికి ఆకర్షితుడైన మార్క్స్, ఎంగెల్స్ లండన్ వెళ్లి కమ్యూనిస్టు లీగ్ రెండో మహాసభకు హాజరయ్యారు. ఆ మహాసభల్లోనే కమ్యూనిస్టు మేనిఫెస్టో రచన బాధ్యత మార్క్స్ - ఎంగెల్స్‌లకు అప్పగించారు. 1848 లో వారు కమ్యూనిస్టు మేనిఫెస్టోను ప్రచురించారు. జర్మన్ విప్లవంలో పాల్గొనేందుకు మార్క్స్ 1948 లో ఎంగెల్స్‌తో కలిసి జర్మనీలోని కొరోన్ వెళ్ళి కొంతకాలం అక్కడే న్యూరెనిష్‌గెజిట్ అనే పత్రిక సంపాదకత్వం వహించారు. పూర్తిగా కమ్యునిస్టు సిద్ధాంతాలకు కట్టుబడినడిచన ఈ పత్రికను కొనసాగనివ్వకుండా అధికారులు అడ్డుకున్నారు. ఏడాది తిరిగేలోగా ఆ పత్రిక మూత పడింది. ఇలా ఇటు జర్మనిలో అటు ఫ్రాన్స్‌లో బ్రెస్సెల్స్‌లో ఒకవైపు పత్రికలు నడిపిస్తూనే మరోవైపు మార్క్స్ ప్రజా ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచారు. స్థానిక తిరుగుబాట్లకు మద్దతు తెలుపడం ఉద్యమకారులకు ఆయుధాలు కొనివ్వడం వంటి వాటికి ఆయన తన తండ్రి ఆస్థిలో తన వాటాను అమ్మేసుకోవలసి వచ్చింది. అంతేకాక అప్పుల్లో మునిగిపోవలసి వచ్చింది.

మార్క్స్‌పై కత్తిగట్టిన కోరోన్ పాలకులు ఆయన తన పత్రికల్లో రాసిన రాతలు రాజ్యవ్యవస్థను, పాలకులను కించపరిచే విధంగా వున్నాయని ఆయనపై కేసు నమోదు చేశారు. అప్పటికే ఫ్రాన్స్, బెల్జియం (బ్రెస్సెల్స్) ల ఆగ్రహానికి గురయిన మార్క్స్ జర్మనీలో కూడా తనకు చోటు లేదని గ్రహించి శరణార్థిగా లండన్ చేరుకున్నాడు.

లండన్‌లో కార్ల్‌మార్క్స్, ఆయన సతీమణి జెన్నీ అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. పూర్తిగా వలస కార్మికులతో, శరణార్థులతో నిండివుంటే సాహో (సెంట్రల్ లండన్) లో ఒక చిన్న ఇంట్లో అద్దెకున్న మార్క్స్ దంపతులకు ఆ అద్దె చెల్లించడం కూడా కష్టమై పోయింది. ఇంటి యజమాని మార్క్స్ కుటుంబాన్ని బయటకు గెంటివేశాడు. రోడ్డున పడ్డ మార్క్స్ కుటుంబం తిండిలేక అల్లాడిపోయింది. కటిక పేదరికం, రోగాల బారినపడి మార్క్స్ ముగ్గురు పిల్లలు బాల్యంలోనే మరణించారు. పరిస్థితి తట్టుకోలేక జెన్నీ తన మిగతా పిల్లల్ని తీసుకొని కొంతకాలం జర్మనీ వెళ్ళిపోయింది. అయినా మార్క్స్ ఇవేవి పట్టించుకోలేదు. తన రచనావ్యాసంగం ఆపలేదు. రోజుల తరబడి అలా రాస్తూనే వుండిపోయేవాడు. చదవడం, రాయడం తప్ప మార్క్స్‌కు వేరే వ్యాపకం వుండేదికాదు. ఈ కాలంలో మార్క్స్ రాజకీయ అర్థశాస్త్రంపై దృష్టి సారించాడు.

లండన్ జీవితం మార్క్స్‌ను మరోవైపు విప్లవ రాజకీయాలలో మమేకం చేసింది. 1864 నుంచి 1872 వరకు మార్క్స్ పూర్తిగా కార్మికోద్యమాలలో పనిచేశాడు. ఇంటర్నేషనల్ వర్కింగ్‌మెన్ అసోసియేషన్‌కు పూర్తికాలం వెచ్చించారు. కార్మికుల హక్కులకోసం పనిచేసిన ఈ సంస్థ ప్రపంచ కార్మికులను కూడగట్టే ప్రయత్నం చేసింది ఇలా ఉద్యమాల రూపకల్పనతో పాటు మార్క్స్ తన రచనలను

ప్రచురించే పనిని కూడా వేగిరం చేశాడు. సమాజగతిన పూర్తిగా మార్చివేసిన పెట్టుబడి మొదటి సంపుటాన్ని 1867 లో తొలిసారిగా ప్రచురించారు. ఇది జర్మనీలో ప్రచురితమైంది. తరువాత 1872 లో రష్యన్ భాషలోకి అనువదించారు. పెట్టుబడి ఇంగ్లీషులో అనువాదం కావడానికి ఇరవయ్యేళ్ళు పట్టింది. ఈ పుస్తకం కోసం మార్క్స్ రెండు దశాబ్దాలు కష్టపడ్డా అది పూర్తికాలేదు. తరువాత ఏంగెల్స్ 'పెట్టుబడి' రెండు, మూడు సంపుటాలను వరుసగా 1885, 1894 లో ప్రచురించాడు. ఈ రెండు సంపుటాలు మార్క్స్ మరణానంతమే వెలుగులోకి వచ్చాయి.

1883 మార్చి 14 వ తేదిన తన చదువుకొనే గదిలో మార్క్స్ కన్ను మూశాడు. అప్పటికే భార్య జెన్నీ కూతురు చనిపోవడంతో బాధతో ఒకంటరితనం కుంగిపోయిన మార్క్స్ పుస్తకం చదువుకుంటూనే చనిపోయారు. మార్క్స్ జీవితంలో రచనల్లో కష్టసుఖాల్లో ఎంగెల్స్ ఒక విడదీయరాని భాగంగా వున్నారు. మార్క్స్ కృషిని విశ్లేషిస్తూ ఆయన 'మానవజాతి వికాస క్రమాన్ని అర్థం చేసుకునే మౌలిక సూత్రాన్ని ఆవిష్కరించిన మహామేధావి' అని ఏంగెల్స్ కొనియాడారు. ఇది సత్యం కూడా. మార్క్స్ చనిపోయి శతాబ్దాలు గడుసున్నా ఇప్పటికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ విశ్లేషణ అంతా ఆయన సిద్ధాంత చట్రంలోనే తిరుగుతుండడమే అందుకు తిరుగులేని సాక్ష్యం.

## 9.4 గతి తార్కిక భౌతిక వాదం : మార్క్స్ సిద్ధాంతం

యూరోపియన్ తాత్విక ధారలో భిన్నంగా ఉంటూ వచ్చిన భౌతిక వాద దృక్పథాన్ని గతి తార్కిక సంవిధానాన్ని ఏకం చేసి గతితార్కిక భౌతికవాద ఆలోచనా ధోరణిని సుసంపన్నం చేసిన ఘనత కార్ల్‌మార్క్స్‌కు దక్కుతుంది. క్రీస్తుపూర్వం నుంచి కూడా యూరోపియన్ తాత్విక చర్చలలో గతితార్కిక పద్ధతి అమలులో ఉన్నది. భౌతికవాద దృక్పథపు బీజాలు కూడా క్రీస్తు/పూర్వపు యూరోపియన్ తాత్విక దృక్పథంలో మాత్రమేకాక భారతీయ తాత్వికచింతనతో సహా అనేక ప్రాచీన సంప్రదాయాలలో ఉంటూ వచ్చింది.

గతితర్కం అనేది ఒక తార్కిక పద్ధతి. ఒక విషయాన్ని చర్చించడానికి, వాద ప్రతివాదాలతో ప్రశ్న జవాబులతో నిర్థారణలకు రావడానికి ఉపయోగించే తార్కిక పద్ధతిని సోక్రటీస్, ప్లేటో అరిస్టాటిల్‌లతో సహా గ్రీకు తత్వవేత్తలు గతితర్కంగా అభివర్ణించారు. కాల క్రమంలో ప్రకృతితో సమాజంలో, దృగ్గొచరాంశాల అభివృద్ధిని, విధ్వంసాన్ని విశేషించడానికి - అంటే ఒక క్రమాన్ని విశ్లేషించడానికి కూడా గతితార్కిక పద్ధతి ఉపయోగ పడుతుందని యూరోపియన్ తత్వవేత్తలు భావించారు. ఈ పద్ధతిని అత్యున్నత స్థాయిలో ఉపయోగించి చైతన్యం నుంచి గతితార్కిక సూత్రాలను కనిపెట్టిన ఘనత పందొమ్మిదో శతాబ్దపు జర్మన్ తత్వవేత్త హెగెల్‌కు దక్కుతుంది.

అయితే హెగెల్ ప్రధానంగా భావవాది. తత్వశాస్త్ర దృక్పధాలన్నింటినీ స్థూలంగా రెండు శిబిరాలుగా విభజిస్తే భావవాద, భౌతికవాద దృక్పధాలుగా విడగొట్టవచ్చు. భావవాదం ప్రకృతి, ప్రపంచం, మానవ సమాజం ఒక సంకల్పంనుచి, భావం నుంచి, పరమాత్మనుంచి, ఉద్భవించాయని భావిస్తుంది. భౌతికవాదం ప్రకృతి, సమాజం ప్రాథమికమైనవని, భౌతిక జగత్తునుంచే భావాలు, చైతన్యం ఉద్భవిస్తాయని భావిస్తుంది. పదార్థం, చైతన్యం ఈ రెండింటిలో పదార్థం ప్రాథమికమని భౌతికవాదం ప్రతిపాధించగా, చైతన్యం ప్రాథమికమని భావవాదం ప్రతిపాదిస్తుంది.

గతితర్కం ప్రదానంగా ప్రకృతికీ, పదార్థానికి చలన నియమమని, దాన్ని భావవాదంతో జోడించడం అసమంజసమని మార్క్స్, ఎంగెల్స్ వాడిన గతితార్కిక పద్ధతిని పూర్తిగా తలక్రిందులు చేయడం ద్వారా, అంటే భావవాద దృక్పథాన్ని వదిలి, భౌతికవాద దృక్పథానికి అనుసంధానం చేయడం ద్వారా మాత్రమే ప్రకృతికీ, సమాజానికీ, మానవమేధకూ గల చలన సూత్రాలను వాస్తవికంగా అర్థం చేసుకోవచ్చునని మార్క్స్, ఎంగెల్స్‌లు భావించారు. హెగెల్‌ను, యువ హెగెలియన్ల నాయకుడైన ఫ్యూయర్‌బాను విమర్శించి, వారి సిద్ధాంతానికి ప్రత్యామ్నాయంగా మార్క్స్, ఎంగెల్స్‌లు ప్రతిస్పంధించిన సిద్ధాంతాన్నే గతితార్కిక భౌతికవాదం అని పిలుస్తారు.

గతితార్కిక భౌతికవాదం ప్రాకృతిక, సామాజిక పరిణామానికి గల సూత్రాలను సాధారణ ఆమూర్తస్థాయిలో ప్రకృతిలో సమాజంలో ప్రతివస్తువూ, ప్రతి దృగ్గోచరాంశమూ ఒక దానితో ఒకటి కలిసి ఉన్నాయని, ఒక దానిపై మరొకటి ఆధారపడి ఉన్నాయని, ఒక దాన్ని

మరొకటి నిర్ణయిస్తున్నాయనీ గతి తార్కిక భౌతికవాదం విశ్లేషిస్తుంది. నిరంతరాయంగా మార్పు చెందుతూ ఉండడమే వాస్తవిక సూత్రమని గతి తార్కికభౌతిక వాదం అంటుంది. ప్రకృతిలోనూ, మానవ ప్రపంచంలోనూ కూడా ఏ ఒక్కటీ జడాత్మకంగా ఉండజాలదని, పరివర్తన కూడా క్రమానుగతంగా మాత్రమే గాక, హింసాత్మకంగా, విప్లవాత్మకంగా, గంతుల రూపంలో ఉంటుందని గతితార్కిక భౌతికవాదం అంటుంది.

ప్రకృతినీ, సమాజాన్ని మానవ మేధస్సూ విశ్లేషించడానికి సమర్థవంతమైన పరికరంగా గతితార్కిక భౌతికవాదాన్ని మార్క్స్, ఎంగెల్స్‌లు తమ రచనలన్నింటిలోనూ వాడుకున్నారు. ఎంగెల్స్ గతితార్కిక భౌతికవాదానికి మూడు మూల సూత్రాలున్నాయని వివరించాడు.

వస్తువులో మార్పుకు మూలం అంతర్గతంగా ఉంటుందని, ప్రతీ వస్తువులోనూ రెండు విరుద్ధాంశాలు ఉంటాయని, ఆ రెండూ విరుద్ధాంశాల మధ్య ఐక్యత, ఘర్షణ కొనసాగుతుండడమే గతితార్కిక భౌతికవాదపు మొదటి సూత్రమని ఎంగెల్స్ వివరించాడు. రెండు పరస్పర విరుద్ధాంశాలుగా విభజించడానికి వీలులేని వస్తువేదీ ప్రకృతిలో లేదు. పదార్థం ఒక విసిష్ట వస్తువుగా ఉనికిలో ఉండడానికి అవిరుద్ధాంశాల ఐక్యత వీలు కల్పిస్తుండగా, ఆ వస్తువు అభివృద్ధి చెందడానికి ఘర్షణ వీలు కల్పిస్తుంది. రెండు విరుద్ధాంశాలలో ఒకటి యధాతధ స్థితిని నిలిపి ఉండడానికి ప్రయత్నిస్తుండగా, మరొకటి పూర్తిగా భిన్నమైన స్థితిని సాధించడానికి ప్రయత్నిస్తుంది. అందువల్ల ఏర్పడే ఘర్షణ ఫలితంగా వస్తువు గుణాత్మకంగా కొత్త స్థితిని పొందుతుంది. మళ్ళీ కొత్త వైరుధ్యాలు ఆ స్థితిని కూడా మార్చడానికి ఘర్షణ పడుతాయి.

గతితార్కిక భౌతికవాదపు రెండో సూత్రంగా ఎంగెల్స్ 'వ్యతిరేకించినది వ్యతిరిక్తమవుతుంది' అనే సూత్రాన్ని నిర్వచించారు. మొదటి సూత్రం ప్రకారం ఒక స్థితిని రద్దుచేసి మరొక స్థితి ఉనికిలోకి రావడం ప్రకృతి చలన సూత్రం కాగా, కొత్త స్థితిని కూడా రద్దుచేసి మరొక వైరుధ్యం దాని గర్భంలోనే పుట్టి పెరగడం అనివార్యమైన నియమం. వ్యతిరేకించడమనేది వాస్తవిక అభివృద్ధిలో అనివార్యమైన అంతర్భాగమని మార్క్స్ అన్నాడు. 'ఏరంగంలోనైనా సరే, ఇతఃపూర్వ మనుగడ స్థితిని వ్యతిరేకించకుండా, రద్దుచేయకుండా, అభివృద్ధి, సాధ్యంకాదు' అని మార్క్స్ అన్నాడు.

వ్యతిరేకించినది వ్యతిరిక్తం కావడం రద్దు చేసినది తాను కూడా రద్దయిపోవడం అనే గతితార్కిక భౌతికవాద సూత్రానికి ప్రకృతిలోనూ, సమాజాలలోనూ మానవ మేధలోనూ ఎన్నో ఉదాహరణలున్నాయి. ఈ రద్దు చేయడమనేది కూడా ఒక వస్తువు మీద బయటి నుంచి పడే ప్రభావ ఫలితం కాదు. అంతర్గత కారణాల వల్లనే ఈ మార్పు జరుగుతుంది. అంతేకాక, రద్దయిన తర్వాత ఏర్పడే వస్తువులో పాత వస్తువు నుంచి ఎంతో కొంత కొనసాగింపు కూడా ఉంటుంది.

మార్పు క్రమం అనేది సాధారాణంగా ఉండదని, సంక్లిష్టంగా ఉంటుందని, ప్రతీమార్పులోనూ మొదటి పరిమాణాత్మక మార్పును, ఆ పరిమాణం ఒక దశకు చేరినప్పుడు విప్లవాత్మకంగా గుణం మారిపోయి, కొత్త వస్తువు ఏర్పడే మార్పును గుర్తించవచ్చునని గతితార్కిక భౌతికవాదం అంటోంది.

## 9.5 చారిత్రక భౌతికవాదం

చరిత్ర పట్ల భౌతికవాదం దృక్పథం అనుసరించి చేసే విశ్లేషణను చారిత్రక భౌతికవాదం అంటారు. చరిత్రను రాజవంశాల చరిత్రగానో, తారీఖులు, దస్తావేజులుగానో, ఆయాకాలాల పాలకుల, ప్రజల మంచి చెడ్డల ఫలితంగానో చూడకూడదని, చరిత్రకు భౌతిక పునాది వున్నదని మార్క్స్ నిరూపించాడు. భౌతిక జీవితావసరాల ఉత్పత్తి క్రమంలోనే మానవ సమాజం పురోగమిస్తున్నదని, ఉత్పత్తి సాధనాలను ఉపయోగిస్తూ, మారుస్తూ అభివృద్ధి చేస్తూ ప్రజలు తమ సామాజికాచరణలద్వారా కొన్ని సంబంధాలలోకి వస్తారని, ఈ ఉత్పత్తి శక్తుల, ఉత్పత్తి సంబంధాల సమూహాన్నే సమాజం అంటున్నామని మార్క్స్ అన్నారు. సామాజిక పరిణామక్రమంలో ఉత్పత్తి శక్తులలో ప్రధాన భాగమైన ప్రజల చైతన్యం పెరుగుతుండగా, ఉత్పత్తి సాధనాలలో శాస్త్ర ప్రయోగాల వల్ల మార్పులు వస్తుండగా, ఉత్పత్తి సంబంధాలలో మాత్రం మార్పులను అడ్డుకునే శక్తులు ఉంటాయని మార్క్స్ అన్నారు. కొనసాగే ఉత్పత్తి సంబంధాల వల్ల లాభపడుతున్న వర్గం యధాస్థితిని నిలిపి ఉంచడానికి ప్రయత్నిస్తుందని

తత్ఫలితంగా ఉత్పత్తి శక్తులకూ ఉత్పత్తి సంబంధాలకూ మధ్య ఘర్షణ ఏర్పడుతుందని మార్క్స్ అన్నాడు. ఆ క్రమంలో ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి ఉత్పత్తి సంబంధాలే ఆటంకంగా నిలిచినప్పుడు ఒక గుణాత్మకమైన గంతు ద్వారా విప్లవాత్మకమైన మార్పు ద్వారా ఉత్పత్తి శక్తులు పాత ఉత్పత్తి సంబంధాలను రద్దుచేసి కొత్త ఉత్పత్తి సంబంధాలను నెలకొల్పుతాయి.

మార్క్స్ 1859 లో ప్రచురించిన ఏ కాంట్రిబ్యూషన్ టు ద క్రిటిక్ ఆఫ్ పొలిటికల్ ఎకానమీ, గ్రంథం ఉపోద్ఘాతంలో ఈ చారిత్రక భౌతికవాద అవగాహనను స్పష్టంగా వివరించాడు.

చారిత్రక భౌతికవాదం ప్రకారం సామాజిక చరిత్ర ఇప్పటికి నాలుగు దశలు గడించి ఐదో దశకు ప్రవేశించడానికి సిద్ధంగా ఉంది. మొట్టమొదటి దశ ఆదిమ కమ్యూనిస్టు సమాజం అప్పుడు ఉత్పత్తి సాధనాలు అతి ప్రాథమికమైనవి. ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందలేదు. అందువల్ల ఏర్పడిన ఉత్పత్తి సంబంధాలలో కూడా సహకారం, పరస్పర సహకారం, సమానత్వం ఉంటూ ఉండేవి. ఉత్పత్తి సాధనాల మీద వ్యక్తి గత యాజమాన్యం ఉండేదికాదు. ఆదిమ తెగల మానవులు అటు ఆహార సేకరణ దశలోగానీ, పశు పోషణ దశలోగానీ, ఆదిమ వ్యవసాయ దశలోగానీ ఉత్పత్తి సాధనాలను ఉమ్మడిగా, సమిష్టిగా వాడుకునేవారు. ఉత్పత్తిర సాధనాలలో రాతి, కర్ర సాధనాల నుంచి లోహసాధనాలు రావడం ఈ సమాజంలో ఒక ముఖ్యమైన ముందడుగు. కొత్త ఉత్పత్తి సాధానాల వల్ల ఉత్పాదకత పెరిగింది. కుటుంబం, సొంత ఆస్థి అనే భావనలు తలెత్తి మిగులును అనుభవించడం, శ్రమలో పాల్గొనకుండా ఇతరుల శ్రమను అనుభవించడం అనే పద్ధతులు ఉనికిలోకి వచ్చాయి. సమాజంలో ఉమ్మడి తత్వం, సహకారం రద్దు కావడం మొదలయింది. ఉమ్మడి, సామూహిక ఉత్పత్తి సంబంధాలకు ఉత్పత్తి సాధనాల మీద, మిగులు మీద వ్యక్తిగత అధిపత్యానికి మధ్య ఘర్షణ పెరిగింది. ఈ ఘర్షణ తీవ్రతరమై ఆదిమ కమ్యూనిస్టు సమాజం రద్దయిపోయింది.

ఆదిమ కమూనిస్టు సమాజంలోని సమాన సంబంధాల స్థానంలో అసమ సంబంధాలతో మొదటి వర్గ సమాజమైన బానిస సమాజం ఏర్పడింది. ఉత్పత్తి సాధనాల మీద, అధిపత్యం ఉన్న బానిస యజమానులు, ఉత్పత్తి సంబంధాల మీద అధిపత్యం లేని బానిసలను కూడా తమ సొంత ఆస్తిగా భావించారు. మనుషులు, శ్రమజీవులు కూడా ఆస్తిగా, సంపదగా భావించబడిన ఈ సమాజంలో ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందుతున్న కొద్ది కొనసాగుతున్న అమానుషీయ సంబధాలతో ఘర్షణ పెరిగింది. ఎన్నో బానిస తిరుగుబాట్లు జరిగాయి. ఉత్పత్తి శక్తులలో ప్రధానభాగమయిన బానిసలు తమ జీవితాలకు, భద్రతకు, అభివృద్ధికి ఆటంకంగా మారిపోయిన బానిసత్వ సంబందాలను బద్దలు కొట్టడానికి ఎన్నో పోరాటాలు చేశారు.

ఆ పోరాటల ఫలితంగా, ఉత్పత్తి శక్తుల వికాస ఆకాంక్షలు పెల్లుబికి కాలం చెల్లిన ఉత్పత్తి సంబంధాలను రద్దుచేసిన ఫలితంగా, మూడో సామాజిక దశ అయిన భూస్వామ్యదశలోకి మానవ సమాజం అడుగుపెట్టింది. భూస్వామ్యా దశలో ఉత్పత్తి శక్తులు గణనీయంగా అ వృద్ధి చెందాయి. వ్యవసాయంలో నీటిపారుదల, వాయుశక్తి వంటి కొత్త ఉత్పత్తి సాధనాలను వాడడం ద్వారా ఉత్పాధకత పెరిగింది. మి ులు పెరిగింది. భూక్షేత్రాలే ప్రధాన ఉత్పత్తి సాధనాలు కాగా వాటిమీద సంపూర్ణ ఆధిపత్యం ఉండిన భూస్వాములు వ్యవసాయ భూములలో త న ఫలితం లేకుండా కట్టుబడి శ్రమ చేయవలసిన రైతుకూలీలు భూస్వామ్య సమాజంలో ప్రధాన వర్గాలు.

కానీ, భూస్వామ్య సమాజంలో ఉత్పాదకత, మిగులు పెరిగిన కొద్దీ పట్టణాలు, అదనపు వృత్తులు, వర్తక వాణిజ్యాలు పెరిగిపోయాయి. ఆ విధంగా భూస్వామ్య సమాజ గర్భంనుంచే పాత ఉత్పత్తి సంబంధాలను రద్దుచేయదలచిన కొత్త వర్గాలు పుట్టుకురావడం మొదలైంది. భూస్వాముల దగ్గర అర్ధబానిసలుగా బతుకుతున్న రైతుకూలీలు కొన్ని చోట్ల పట్టణాలకు పారిపోవడం, కొన్ని చోట్ల భూస్వాముల మీద తిరుగుబాటు చేయడం మొదలయింది.

ఈ ఘర్షణ పరిమాణాత్మకంగా పెరిగి పెరిగి ఒక దశకు చేరేసరికి గుణాత్మక మార్పుగా మారి భూస్వామ్య సమాజాన్ని కూలదోసి పెట్టుబడిదారి సమాజం ఉనికిలోకి వచ్చింది.

కార్ల్‌మార్క్స్‌కు ప్రధానమైన విశ్లేషణావస్తువు పెట్టుబడిదారీ సమాజమే. పెట్టుబడిదారీ సమాజంలో ఉత్పత్తి శక్తుల అభివృద్ధి కనీవిని ఎరుగనంత విస్తారంగా, వేగంగా జరిగింది. కానీ ఉత్పత్తి సంబంధాలలో పెట్టుబడిదారుకూ, వేతన శ్రామికుడికి మధ్య అసమసంబంధాలు

ఇంకా తీవ్రతరమయ్యాయి. పెట్టుబడిదారీ సమాజంలో ఉత్పత్తి ప్రక్రియ అంతకు ముందెన్నటికంటె ఎక్కువగా సామాజికమవుతుంది. లక్షలాది మంది, కోట్లాది మంది వేతన కార్మికులు భారీ కార్మాగారాలలో సంఘటితంగా పనిచేస్తుంటారు. కానీ అదే సమయంలో శ్రమ ఫలితాన్ని అనుభవించడం, ఉత్పత్తి సాధనాల మీద యాజమాన్యం అనేది అంతకంతకూ ఎక్కువగా వ్యక్తిగతమవుతూ గుత్తాధిపత్యంగా మారుతుంటుంది.

పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలో ప్రధానమైన వైరుధ్యం సామాజిక ఉత్పత్తి ప్రక్రియకు, వ్యక్తిగత యాజమాన్యానికి మధ్య ఉండేదే. ఈ వైరుధ్యం ఘర్షణకు, ఆర్థిక సంక్షోభాలకూ, నిరుద్యోగానికి దారి తీస్తుంది. కార్మికవర్గం సంఘటితమయ్యే అవకాశం పెరగడంతో వారిలో వర్గ చైతన్యం పెరిగి, క్రమ శిక్షణాయుతమైన సమీకృత పోరాటాలు పెరుగుతాయి. అంటే కార్మికవర్గం అనే ఒక వర్గాన్ని సృష్టించడం ద్వారా పెట్టుబడిదారీ వర్గం తన సమాధి తవ్వే వాళ్లను తన గర్భంలోంచే సృష్టించుకొంటుందని మార్క్స్ అన్నారు. ఈ ఘర్షణలు, పోరాటాలు మార్పులకు దారితీస్తూ చివరికి ఒక గుణాత్మక గంతుగా కార్మికవర్గం పెట్టుబడిదారీ వర్గాన్ని కూలదోసి పెట్టుబడిదారీ సమాజానికి చరమగీతం పాడుతుంది.

పెట్టుబడిదారీ సమాజం తర్వాత కొత్త సమానత్వ సమాజం - ఆర్థిక సామాజిక వ్యవస్థ - ఏర్పడుతుందని, అందులో మొదటి దశలో పాతవర్గ సమాజ అవశేషాలు కొనసాగుతాయని మార్క్స్ అన్నారు. ఈ మొదటిదశను సామ్యవాద సమాజం అని పిలుస్తారు. పాత యాజమాన్య శక్తులు తిరిగి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తారు. కనుక ఆ ప్రయత్నాలను అడ్డుకోవడానికి ఈ దశలో శ్రామిక వర్గ నియంత్రత్వ పాలన అవసరమవుతుంది. ఈ పాలన అన్ని ఉత్పత్తి సాధనాలను ప్రజలవరం చేసి, వ్యక్తిగత యాజమాన్యాన్ని రద్దుచేసి, ఉత్పత్తి ఫలితాన్ని ప్రజల అవసరాల మేరకు పంపిణీ చేస్తుంది. ఉత్పత్తి శక్తుల అభివృద్ధిపై ఆటంకాల్ని తొలగించడం, ఉత్పత్తి సంబంధాల్ని సమానత్వంతో నింపడం ఈ దశలో సాగుతాయి. ఆ తర్వాత వర్గాలే లేని వ్యవస్థ రూపొందుతుంది. అంటే రాజ్యాంగ యంత్రంగానీ, శ్రామికవర్గ నియంత్రత్వంగానీ అవసరంలేని స్థితి వస్తుంది. ఈ దశను కమ్యూనిస్టు సమాజం అంటారు.

## 9.6 ముఖ్యపదాలు :

వర్గం : ఉత్పత్తి సాధనాలకు సంబంధించిన స్థాయి కలిగినది. ఇది ఒక ముఖ్యమైన సమూహం

ప్రొలెటేరియన్ : సముదాయము యొక్క నిమ్న సామాజిక, ఆర్థిక వర్గ ప్రతినిధి.

## 9.7. చదవదగిన గ్రంథాలు :


Althusser L. (1971) 'Lenin and Philosophy and other Essays' London, New leff books.

Bell D. (1976) 'The cultural contradictions of capitalism', London Heinemann.

Bottomore, T. and Rubel, M (1963) 'Karl Marx : Selected Writings Harmondsworth, Pen

Habermas, J. (1976), 'Legitimation Crisis, London, Heinemann.


## 9.8. ప్రశ్నలు :

1. మార్క్స్ గతి తార్కిక భౌతికవాద భావనను చర్చింపుము. మార్క్స్ చారిత్రాత్మక భౌతికవాద సిద్ధాంతం ద్వారా చరిత్రను ఏ విధంగా విశ్లేషించాడో తెలియజేయుము?

2. మార్క్స్ ప్రకారం వర్గం అనగానేమి? వర్గాలు ఏ విధంగా రూపొందుతాయో చర్చించుము?

3. వర్గ పోరాటం ఏవిధంగా ఏర్పడుతుంది, వర్గపోరాట పరిణామాలను వివరింపుము?

పాఠం - 10

# వర్గపోరాటం - విప్లవం - సామాజిక పరివర్తన

విషయ క్రమం


10.0. ఆశయం

10.1 వర్గం ప్రమాణాలు

10.2 సిద్ధాంతం - ఆచరణ ఐక్యత

10.3 సమ సమాజం

10.4 సారాంశం, విమర్శ

10.5 ముఖ్యపదాలు

10.6 చదవదగిన గ్రంథాలు

10.7 ప్రశ్నలు


## 10.0 ఆశయం :

వర్గపోరాటం - పరివర్తన గూర్చి తెలుసుకోవడం

పెట్టుబడిదారి విధానం ఉత్పత్తిని సామాజికం చేసినందువల్ల, సంఘటితం చేసినందువల్ల కార్మిక వర్గానికి చైతన్యం పంచుకునే, అవకాశం కలుగుతుంది. తాము ఒక వర్గం అన్న స్పృహ, తమ ప్రయోజనాల పరిరక్షణకు పోరాడాలన్న స్పృహ పెరుగుతాయి.

బానిస సమాజం నాటినుంచి సమాజంలో వర్గాలు ఉన్నప్పటికీ, ఏదో ఒక స్థాయిలో వర్గాల మధ్యఘర్షణ ఉన్నప్పటికీ పెట్టుబడిదారి సమాజంలో వర్గపోరాటానికి స్పష్టత, అనివార్యత వస్తాయి. పెట్టుబడిదారి సమాజంలో వర్గవిభజన నిశితంగా జరుగుతుంది.

కేవలం ఉత్పత్తిని సంఘటితం చేసినంత మాత్రానే సామాజిక వర్గాల అభివృద్ధి పూర్తికాదని, ప్రజా బహుళ్యం భౌతికంగా విభజన జరగవలసి ఉంటుందని, ఆర్థిక ఫలితాలు పంపిణీ విషయంలో పదే పదే ఘర్షణలు జరగవలసి ఉంటుందని తద్వారా వర్గచైతన్యం పెంపొందవలసి ఉంటుందని మార్క్స్ అన్నాడు. పెట్టుబడిదారి సమాజంలో ఈ అన్ని పరిస్థితులూ సాధ్యం అవుతాయి.

## 10.1 వర్గం - ప్రమాణాలు

ఆ విధంగా వర్గ విభజన జరిగేటప్పుడు అది కేవలం ఉత్పత్తి సాధనాలతో సంబంధం మీద మాత్రమే నిర్ణయమవుతుంది. మరి ఇతర లక్షణాలలో వర్గాన్ని గుర్తించడం సాధ్యం కాదు. మార్క్స్ వర్గ భావనను బెండిక్స్, లిప్‌సెట్‌లు వివరిస్తూ, వర్గాన్ని నిర్ధారించడానికి ఐదు ప్రమాణాలను వివరించారు. అవి :

1. ఆర్థిక ఫలితాల పంపిణీ గురించి వర్గాల మధ్య ఘర్షణ ఉంటోంది.

2. ఒక వర్గం ప్రజల మధ్య సమాచార వినిమయం సులభంగా సాధ్యమవుతుంది. అందువల్ల భావాలను, ఆచరణ ప్రణాళికలను సులభంగా ప్రచారం చేయడం వీలవుతుంది.

3. ఒక వర్గానికి చెందిన ప్రజలు తమమధ్య సంఘీభావాన్ని, తమ చారిత్రక బాధ్యతలను గుర్తించగలుగుతాయి. అంటే వారిలో వర్గచైతన్యం పెంపొందుతుంది.

4. ఆర్థిక వ్యవస్థను తాము అదుపు చేయలేకపోతున్నామని, అందువల్ల దోపిడీకి గురవుతున్నామని ఒక వర్గం ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి పెరిగిపోతుంది.

5. ఆర్థిక వ్యవస్థను బట్టి ఒక రాజకీయ నిర్మాణాన్ని ఏర్పరచుకోవడం, అది చారిత్రక స్థితికి, వర్గ చైతన్య పరిణతికి తగినట్టుగా ఉండడం జరుగుతుంది.

ఈ విధంగా వర్గవిభజన స్పష్టంగానూ, లోతుగానూ జరిగిన తర్వాత. ఆ మేరకు వర్గపోరాటం కూడా నిశితమవుతుంది. సమాజంలో వర్గపోరాటాన్ని మార్క్స్ ప్రవేశపెట్టలేదు. మార్క్స్ కోరుకోలేదు. చరిత్రలో, సమాజంలో అది నిరంతరాయంగా వేరు, వేరు రూపాల్లో జరుగుతున్నదని మార్క్స్ నిర్ధారించి చూపాడు. పెట్టుబడిదారి సమాజంలో ఆ వర్గపోరాటం మరింత తీవ్రతరమయ్యే అవకాశం ఉందని ఆయన వివరించారు. అధికారంలో ఉన్న వర్గాలు తమ అధికారంను అంత సులువుగా వదులుకోవని, అందువల్ల ఆ వర్గాలు హింసకు, అణచివేతకు పాల్పడతాయని, అధికారంలోకి రాదలచుకున్న వర్గం దాన్ని ఎదిరిస్తుందని ఆయన అన్నాడు. అందువల్ల హింస విప్లవానికి మంత్రసానిగా పనిచేస్తుందని ఆయన అన్నాడు. అందువల్ల ఆయన చారిత్రక సూత్రాన్ని వెల్లడించాడు.

ఈ ఘర్షణ వర్గపోరాటం ఫలితంగా సమాజం మరొక మెట్టు పైకి ఎదిగి సామాజిక పరివర్తన సాగుతుంది. చరిత్ర క్రమం మొత్తం సామాజిక పరివర్తనలన్నీ ఇట్లా వర్గపోరాట ఫలితంగానే జరిగాయి.

## 10.2 సిద్ధాంతం - ఆచరణల ఐక్యత :

మార్క్స్ సామాజక సిద్ధాంతంలో అతి ముఖ్యమైన అంశం సిద్ధాంతానికి ఆచరణకు అవినాభావమైన ఐక్యత. తత్వవేత్తలు సమాజాన్ని వ్యాఖ్యానించారనీ, కానీ, సమాజాన్ని మార్చడం ముఖ్యం అని అన్నప్పటినుంచీ కూడా మార్క్స్ ఆచరణకు ఎంతో ప్రాధాన్యతనిచ్చారు. ఆచరణనుంచే సిద్ధాంతం రూపొందుతుందనేది మార్క్స్ చెప్పిన భౌతికవాద అవగాహనకు అనుగుణమైనదే. అయితే యాంత్రిక భౌతికవాదం ఈ ఏకముఖ చర్యను ప్రతిపాదించగా మార్క్స్ గతితార్కిక భౌతికవాదం సిద్ధాంతానికి, ఆచరణకు మధ్య పరస్పర ప్రతిచర్యలను ప్రతిపాదించారు. అందుకే మార్క్స్ భావాలు భౌతిక శక్తిగా మారతాయి అని అన్నారు. ఆచరణ సిద్ధాంతం ఆచరణ అనే నిరంతర చక్రంలో ఆచరణ సిద్ధాంతాన్ని సృష్టిస్తుందని, సిద్ధాంతం ఆచరణకు దారిచూపుతుందని ఆయన వర్తులాకార అభివృద్ధిని ఊహించారు.

ఈతాత్విక అవగాహనను సామాజిక చరిత్రకు అన్వయించినప్పుడు వర్గ విభజనే, వర్గ పోరాటమే ఒక సైద్ధాంతిక అవగాహనను కల్పిస్తుందనీ, ఆ సైద్ధాంతిక అవగాహన మళ్లీ వర్గ పోరాటాన్ని ఉన్నత స్థాయికి తీసుకుపోవడానికి ప్రణాళిక సిద్ధం చేస్తుందనీ అర్థం చేసుకోవలసి ఉంటుంది.

పెట్టుబడిదారీ సమాజంలో కార్మిక వర్గం నిరంతర పోరాటాల క్రమంలో తనదైన సిద్ధాంతాన్ని ఆవిష్కరించుకుంటుంది. ఆ సిద్ధాంతం వెలుగులో మరింత నిశితమైన కార్యాచరణకు పూనుకుంటుంది. ఈ సిద్ధాంతం - ఆచరణ ఐక్యత పరస్పర ప్రభావం నిరంతరం సాగుతూ సామాజిక అవగాహనకు, పురోగతికి తోడ్పడతాయి.

## 10.3 సమ సమాజం - శాస్త్రీయ సామ్యవాదం :

పెట్టుబడిదారీ సమాజంలో నిశితమయ్యే వర్గపోరాట ఆచరణను దానినుంచి అభివృద్ధి అయ్యే వర్గపోరాట సిద్ధాంతాన్ని ఆ రెండింటి మధ్య గతితార్కిక ఐక్యతతో పరిశీలించినప్పుడు అవి మరింత ఉన్నతీకరించబడిన ఆచరణగా, సిద్ధాంతంగా-అంటే సమసమాజంగా, శాస్త్రీయ సామ్యవాద భావనగా - పరిణమిస్తాయి.

పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానాన్ని కూలదోసిన తర్వాత వచ్చే సమాజం సోషలిస్టు సమాజం. దీన్ని తెలుగులో సమసమాజం అని పిలుస్తున్నాం. కానీ ఇది నిజానికి పూర్తిస్థాయిలో సమానత్వం కొనసాగే సమాజం కాదు. ఎందువల్లనంటే సోషలిస్టు ఉత్పత్తి విధానంలో కూడా వర్గాలు కొనసాగుతూనే ఉంటాయి. సోషలిస్టు ఉత్పత్తి విధానంలో సామాజికంగా ఉత్పత్తి అయ్యే సంపదను ఏ కొందరి సొంత ఆస్తిగానో ఉంచక సామాజికంగా పంపిణీ చేసే వ్యవస్థ అమలవుతుంది. ఉత్పత్తి సాధనాల మీద యాజమాన్యం సమిష్టిగా ఉంటుంది తప్ప వ్యక్తిగతంగా ఉండదు. ఉత్పత్తి అనేది సామాజిక అవసరాల కోసం జరుగుతుంది తప్ప వ్యక్తిగత లాభాపేక్షతో జరుగదు. కొంతవరకు కార్మికులు అదనపు శ్రమ చేయవలసిన అవసరం ఉంటుందిగానీ ఆ అదనపు శ్రమ ఫలితాన్ని సామాజిక శ్రేయస్సుకోసం వినియోగిస్తారనీ వ్యక్తిగత భోగానికి, సంపద కూడబెట్టుకోవడానికి వినియోగించరు. అందువల్ల సోషలిస్టు ఉత్పత్తి విధానంలో అనవసరమైన సరుకులను ఉత్పత్తి చేయడం రద్దయిపోయి, అంతకు ముందు వ్యర్థమైపోయిన వనరులెన్నో ప్రజా ఉపయోగానికి సమకూరుతాయి. అట్లాగే మానవ శ్రమను మానవ అవసరాలను సంతృప్తి పరచడానికి ఇంకా ఎక్కువగా వినియోగించే వీలు కలుగుతుంది. సోషలిస్టు సమాజం ఆరోగ్యం, విద్య, ఆహారం, ఆశ్రయం వంటి నిత్య జీవితావసరాలను తీర్చడం మాత్రమే గాక సిద్ధాంత స్థాయిలోనే ఈ అవసరాలను సరుకులుగా గుర్తించడానికి నిరాకరిస్తుంది. ఇవన్నీ మానవ అవసరాలని భావిస్తుంది.

ఈ సమసమాజ ఆచరణ భావాలను సైద్ధాంతీకరించిన ఫలితంగా శాస్త్రీయ సోషలిజం అవగాహన రూపొంది, సమానత్వాన్ని సమసమాజాన్ని ఆదర్శంగా ఊహగా, స్వప్నంగా భావించిన ఎంతోమంది ఊహాజనిత సోషలిస్టు ఆలోచనా పరులను ఎదుర్కొంటూ మార్క్స్, ఎంగెల్స్‌లు ఈ శాస్త్రీయ సోషలిజం భావనను నిర్మించారు. సమానత్వమనేది, సమసమాజమనేది ధార్మిక, నైతిక భావన కాజాలదనీ, దానికి సామాజిక, రాజకీయార్థిక మూలాలున్నాయని, అది చారిత్రక అనివార్యత అని రుజువు చేసిన సిద్ధాంతమే శాస్త్రీయ సోషలిజం.

మార్క్స్, ఎంగెల్స్‌ల తర్వాత శాస్త్రీయ సోషలిజం భావనను ఆచరణలోను, సైద్ధాంతికంగానూ పరిపుష్టం చేసిన వాళ్లు అభివృద్ధి చేసినవాళ్లు వి.ఐ.లెనిన్, జె.వి.స్టాలిన్, మావోసేటుంగ్ తదితరులు.

### కమ్యూనిజం :

పెట్టుబడిదారి విధానం నుంచి సోషలిజానికి పరివర్తన గురించి ఎంత స్పష్టంగా, ఎంత నిర్ధారణగా విశ్లేషించారో, అంత స్పష్టంగా సోషలిజం నుంచి కమ్యూనిజానికి పరివర్తన గురించి మార్క్స్, ఎంగెల్స్‌లు విశ్లేషించలేకపోయారు. సోషలిస్టు సమాజంలో పరిమాణాత్మక మార్పులు జరిగిన తర్వాత, ఉత్పత్తి విధానంలో ఆచరణతోపాటే, ప్రజల భావజాలంలో మార్పులు, తెచ్చే సైద్ధాంతిక కృషికూడా జరిగిన తర్వాత 'ప్రజలందరూ ఒకేసారి, మూకుమ్మడిగా కార్యాచరణలోకి దిగినప్పుడు మాత్రమే కమ్యూనిజం సాధ్యమవుతుంది' అని మార్క్స్ రాశారు.

పెట్టుబడిదారీ విధానం క్రింద ఉత్పత్తి శక్తుల విప్లవాత్మక పరివర్తన అనివార్యంగా సోషలిజానికి ఎట్లా దారితీస్తుందో కాపిటల్‌లో రుజువు చేసినంత కచ్చితంగా, సోషలిజంలోని ఉత్పత్తి శక్తులు కమ్యూనిజంలోకి ప్రయాణాన్ని ఎందుకు కోరుకుంటాయని ఆయన వివరించలేకపోయారు. ప్రజలు సహజంగానే మరింత ఉన్నతమైన సమానత్వాన్ని కోరుకుంటారని, దోపిడి, పీడనలను రద్దు చేసినట్లుగానే అసమానత్వాన్ని కూడా రద్దు చేయదలచుకుంటారనే నమ్మకంతో, సోషలిజం క్రమంగా కమ్యూనిజంగా మారిపోతుందని ఆయన ఊహించారు.

కమ్యూనిస్టు సమాజం, మార్క్స్ దృష్టిలో నిజంగా ఒక ఊహాస్వర్గం. వర్గ సమాజంలో మానవ చరిత్రకు చేసన అన్యాయాలన్నిటినీ అది కడిగేస్తుంది. మనిషిని మనిషి దోపిడీ చేయడానికి, పీడించడానికి, అణచివేయడానికి ఉన్న మూలధారాలన్నిటినీ అది రద్దు చేస్తుంది. ఉత్పత్తి సాధనాలమీద యాజమాన్యాన్ని సమాజపరం చేయడంతో వర్గాల అస్తిత్వమే రద్దయిపోయి కమ్యూనిస్టు సమాజం వర్గరహిత సమాజంగా ఆవిర్భవిస్తుంది. మార్క్స్ సమాజ పురోగతి వర్తులాకార ఊర్ధ్వ చలనంగా ఉంటుందని ఊహించారు. గనుక ఆదిమ కమ్యూనిస్టు సమాజంలోని సమానత్వమే విపరీతంగా అభివృద్ధి చెందిన ఉత్పత్తి శక్తులతో తిరిగి ఉనికిలోకి రావడం సాధ్యమేనని, అనివార్యమని ఆయన భావించారు.

కమ్యూనిస్టు సమాజంలో వర్గాలు రద్దుకావడం మాత్రమేకాక ఉత్పత్తి విధానంలో నియమిత శ్రమ విభజన పద్ధతికూడా రద్దయిపోతుంది. కమ్యూనిస్టు సమాజంలో ఏ ఒక్క మనిషికీ నిర్ణీతమైన కార్యాచరణ రంగం ఉండదని, కానీ సమాజం మొత్తంగా సామాజిక ఉత్పత్తిని నియంత్రిస్తుందని మార్క్స్ అన్నారు. కమ్యూనిస్టు సమాజంలో శ్రామికులు ఒక రంగంనుంచి మరో రంగానికి పర్యవేక్షణ కోసం వెళ్తారని, ఏపనీ ప్రత్యేకమైన నైపుణ్యం అవసరమై ఉండదని, ఏ వృత్తీ ఏ ఒక్కరి గుత్తాధిపత్యంలో ఉండదని మార్క్స్ అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అత్యున్నతంగా అభివృద్ధి చెందినందువల్ల శ్రమ విభజన అవసరం లేని స్థితి వస్తుందని ఆయన అన్నారు.

అటువంటి స్థితిలో రాజ్యాంగ యంత్రాంగం అవసరమే ఉండదు. కాబట్టి రాజ్యాంగ యంత్రాంగం కృశించి, తనంతట తానే అదృశ్యమైపోతుందని మార్క్స్ ఊహించారు.

## రాజ్యాంగ యంత్రం :

మార్క్స్ ఆలోచనలలో రాజ్యాంగ యంత్రానికి చాలా ప్రాధాన్యత ఉంది. సమాజంలో దోపిడీ పీడనలు కొనసాగడానికి వర్గ విభజన, శ్రమ విభజన, పరాయీకరణ, సొంత ఆస్తి వంటి కారణాలు మాత్రమేకాక అవన్నీ బలపడడానికి రాజ్యాంగ యంత్రం మద్దతు కారణమవుతుంది.

రాజ్యాంగ యంత్రం గురించి మార్క్స్, ఎంగెల్స్‌ల అవగాహన నిర్దిష్టంగా, క్లుప్తంగా కమ్యూనిస్టు పార్టీ ప్రణాళికలో వ్యక్తమయింది. "ఆధునిక రాజ్యపు కార్య నిర్వాహక వర్గం మొత్తంగా బూర్జువా వర్గపు ఉమ్మడి వ్యవహారాలను నిర్వహించే సమితి మాత్రమే" 1848 లో చేసిన ఈ విశ్లేషణ తర్వాత ఎన్నో రచనలలో మార్క్స్, ఎంగెల్స్‌లు రాజ్యం పట్ల, తమ భావనను విస్తరించి ప్రకటించారు. ఎంగెల్స్ 'కుటుంబం, వ్యక్తిగత ఆస్తి, రాజ్యం పుట్టుక' లోనూ, లెనిన్ 'రాజ్యం - విప్లవం' లోనూ రాజ్యం పట్ల మార్క్సిస్టు అవగాహనను సమగ్రంగా వివరించారు.

రాజ్యం అనేది పాలకవర్గాల చేతిలోని ఒక సాధనం అని, ఉత్పత్తి సాధనాల మీద యాజమాన్యం అదుపు ఉండే వర్గం రాజ్యాంగ యంత్రాన్ని తన చేతిలో ఉంచుకుంటుందని మార్క్స్, ఎంగెల్స్‌ను భావించారు. ఆర్థికంగా బలసంపన్నమైన వర్గాల ప్రయోజనాన్ని కాపాడే రాజ్యం వర్గ ఘర్షణను నియంత్రించి, అణచివైసి సాంఘిక వ్యవస్థ భద్రతను కాపాడుతుంది. అంటే యథాస్థితికి రక్షణగా నిలుస్తుంది. రాజ్యం అనుమతితో, రక్షణలో సాగే వర్గపాలన ఎన్నెన్నో రూపాలలో వ్యక్తమవుతుంది. (ప్రజాస్వామిక గణతంత్ర) పాలన నుంచి నియంతృత్వం దాకా ఏ రూపంలోని పాలనలోనయినా రాజ్యం పాత్ర, దాని వెనుకనున్న యాజమాన్య వర్గాల పాత్ర ఒకే రకంగా ఉంటాయి. రాజ్యాంగ యంత్రానికి అణచివేత సాధనంగా ఉండే పాత్రే ప్రధానమైనది.

కమ్యూనిస్టు సమాజం వర్గరహిత సమాజంగా ఉంటోంది గనుక రాజ్యం అవసరం ఉండదని మార్క్స్ ఎంగెల్స్‌లు భావించారు. కానీ పెట్టుబడిదారీ విధానం తర్వాత వెనువెంటనే వచ్చే సోషలిస్టు సమాజంలో రాజ్యం పాత్ర ఏ విధంగా ఉంటుందని మార్క్సిస్టు ఆలోచనావిధానంలో చాలా చర్చ జరిగింది. 1871 లో పారిస్‌లో శ్రామిక వర్గం తిరుగుబాటు చేసి పారిస్ కమ్యూన్ ఏర్పరచుకున్నప్పుడు చుట్టూ 14 పెట్టుబడిదారీ రాజ్యాలు దానిమీద దాడిచేసి 70 రోజుల తర్వాత దాన్ని కూలదోశాయి. ఈ అనుభవం తర్వాత సోషలిస్టు రాజ్యం ఇంటా బయట శత్రువుల్ని అంటే పెట్టుబడిదారీ సమాజాన్ని పునరుద్ధరించదలచుకున్న వారిని అడ్డుకోవాలంటే దృఢమైన రాజ్యంగా ఉండాలని, తొలి దశలో శ్రామిక వర్గ నియంతృత్వ రాజ్యంగా వుండాలని మార్క్స్, ఎంగెల్స్ భావించారు.

## 10.4 సారాంశం - విమర్శ

మార్క్స్, ఎంగెల్స్‌ల రచనలు యాభై సంపుటాలలో నలభై వేల పేజీలలో విస్తరించినవి. రాజకీయార్థిక శాస్త్రం, చరిత్ర, కళలు, సాహిత్యం, శాస్త్రీయ సోషలిజం, కార్మికవర్గ పోరాట నిర్మాణ పద్ధతులు, సామాజిక శాస్త్రం, భౌతికశాస్త్రాలు, సామాజిక సమస్యలు, సమకాలీన సంఘటనలు, సంస్కృతి, మతంవంటి అనేక విషయాలలో మార్క్స్, ఎంగెల్స్‌లు, లోతయిన, సునిశితమైన, విలువైన విశ్లేషణలెన్నో చేశారు. పై వివరించిన అంశాలు మార్క్స్,ఎంగెల్స్‌ల సామాజిక అవగాహనలలో ప్రధానమైనవి మాత్రమే.

మార్క్సిజంలో నాలుగు ప్రధాన అంశాలున్నాయి. అవి 1. రాజకీయార్థిక విశ్లేషణ, 2. భవిష్యత్ సామాజిక దృష్టి, 3. సంవిధానం,4. ఆచరణకు మార్గదర్శి.

మార్క్సిజంలో విడివిడిగా కొన్ని అంశాలు సంపూర్ణం కావనిపించినా, సామజిక మార్పుల వల్ల కొన్ని అంశాలు ఇంకా అభివృద్ధి చేయవలసి ఉన్నట్టు కనబడినా, మార్క్సిస్టు ఆచరణలో కొన్ని వైఫల్యాలు ఉన్నా ఈ నాలుగు ప్రధానాంశాలు మార్క్సిజాన్ని ఒక శాస్త్రంగా సజీవంగా ఉంచుతున్నాయి. శాస్త్రం అన్నప్పుడే ఒక రోజుతో దాన్ని సైద్ధాంతిక ప్రవచనాలు పూర్తయిపోవని, కాలక్రమంలో దానిలో ఎన్నో మార్పులు, చేర్పులు జరుగుతుంటాయని అర్థం. ఆ విధంగా మార్క్స్, ఎంగెల్స్‌లతో ప్రారంభమైన మార్క్సిజం అనే శాస్త్రానికి లెనిన్, స్టాలిన్, మావో వంటి ఎందరో మార్క్సిస్టులు ఎన్నో కొత్త అంశాల్ని చేర్చారు. పాత అంశాల్ని అభివృద్ధి చేశారు. పరిపుష్టం చేశారు.

ముఖ్యంగా మావో సేటుంగ్ చైనా సమాజం వంటి ఒక వెనుకబడిన వ్యవసాయ సమాజం పరివర్తన, సోషలిస్టు నిర్మాణం ఎట్లా జరుగుతుందో సైద్ధాంతిక స్థాయిలోనూ ఎన్నో ప్రయోగాలు చేశారు. అవగాహనలను ప్రకటించారు. సామాజిక అనుభవాన్ని పెంపొందించారు.

మార్క్స్ అభిప్రాయంలో ఆధునిక పెట్టుబడిదారీ సమాజం దానంతట అదే క్షీణించి తన గర్భంనుంచి ఒక సరికొత్త సమాజ శిశువుకు ఆవిష్కరిస్తుంది. కాని అనేక సమాజాల్లో అట్లా జరుగలేదు. అంటే అనివార్యమైన చారిత్రక సత్యాలంటూ ఏవీ లేవన్నమాట. వర్గ సంఘర్షణకు దారి తీయకుండా, వర్గ చైతన్యం మధ్యలోనే కుంటుబడింది. పెట్టుబడిదారీ సమాజంలోని పర్యవేక్షణ, నిర్వాహక, సాంకేతిక స్తరాలలోని ఉద్యోగులు చాలా సంతృప్తి సమూహాలుగా బతుకుతున్నారు.

ఆధునికి కార్పొరేషన్లలో యాజమాన్యం చేసేవాళ్లు వేరు, నియంత్రించేవాళ్లు వేరు. నియంత్రణ చేసే నిర్వాహకులు కొత్త సమూహం ఒకటి బయలుదేరింది. ఉత్పత్తి సాధనాల యజమానులు (బూర్జువాలు) పరోక్షంగా ఉంటారు: రంగంమీద అన్ని విషయాలు నిర్ణయించే వారు మేనేజింగ్ డైరెక్టర్, బోర్డు సభ్యులు, జనరల్ మేనేజరు మొదలయినవారు మాత్రమే. ఈనాడు మార్క్స్ భావించినట్టు మార్పులు విప్లవమార్గం ద్వారా రావడం లేదు: అది లేకుండానే శ్రామికులు సామాజిక నిర్మితితో, సంబంధాలలో తమ సంఘటిత శక్తి ద్వారా న్యాయబద్ధమైన సామాజిక మార్పులనూ, రాజకీయ పరివర్తనలనూ తెస్తున్నారు.

పెట్టుబడిదారి వ్యవస్థ పరిణతదశలో శ్రామికవర్గం దరిద్రీకరణకు బాధలకు గురి అవుతుందనే వాదం కూడా తప్పని తేలింది.ఎందుకంటే శ్రామికవర్గం అలాంటి నికృష్టస్థితిలో ఉన్నట్లు మనకు ఎక్కడా కనిపించడం లేదు. అందుకు భిన్నంగా శ్రామికవర్గం బాగా అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ సమాజాలలో సుఖశాంతులతో ఉండటం కనిపిస్తున్నది.

శ్రామిక ఉత్పాదన అనేది అదనపు విలువల సృష్టికి ముఖ్యాతి ముఖ్యకారణంగా భావించవచ్చు. వెనుకబడి ఉన్న దేశాలలో శ్రామిక ఉత్పాదన, దోపిడి పెట్టుబడిదారీ సమాజాల కంటే తక్కువ స్థాయిలో ఏమీ జరగడం లేదు. అలాగే ఈ నాటి సోషలిస్ట్ సమాజంలో విలువల సంచయం అధికంగానే ఉంది కదా !

మామూలుగా కార్మికుల్లో వ్యాపించే వైమనస్యాన్ని గురించి మార్క్స్ తప్పుడు అంచనాలు వేశాడు. తమ సమకాలీన ధనస్వామ్య సమాజంలో మార్క్స్ చూసిన నైరాశ్యం, ప్రగాఢ వైమనస్యం ప్రతి ధనస్వామ్య సమాజానికీ తప్పదనీ, అనివార్యమనీ మార్క్స్ భావించాడు.

కాని అలాంటి దృగ్విషయం మనకు ఈనాటి పరిణత ధనస్వామ్యం సమాజంలో కనిపించటం లేదు. అంతే కాకుండా కార్మికులు, ఒక ఆర్థిక జగత్తులోనే సభ్యులు కారు. వారు అనేక సామాజిక జగత్తులలో ఏకకాలంలో సభ్యులుగా ఉంటారు. వాళ్లలో వర్గ విశ్వాసాలతోపాటు మత, జాతి, వృత్తి, నివేశ విశ్వాసాలు ప్రగాఢంగా ఉంటాయి. దీని అర్థం అసలు వైమనస్యం లేదని కాదు- వైమనస్యానికి కారణాలు వేరేవి కావచ్చు: అవి పరిపాలన వ్యవస్థనుంచి, ముఖాముఖి సంబంధాలులేని జన సంచయ సమాజంనుంచి జనించవచ్చు.

పెట్టుబడిదారీ సమాజ విశ్లేషణలో మార్క్స్ ఆర్థిక నిర్మితికి చాలా ప్రాముఖ్యాన్ని ఇచ్చాడు. రాజకీయ సత్తా, అధికారమూ ఆర్థిక శక్తుల నుంచే జనిస్తాయని భావిస్తూ దీని వెనకాల ఉండే ఇతర కారకాలను అప్రధానం చేశాడు. ఇది కాకుండా పెట్టుబడిదారీ సమాజ పతనాన్ని గురించి మార్క్స్ చెప్పిన జోస్యాలు నిజం కాలేదు: తప్పయ్యాయి. ఆయన విశ్వాసం ప్రకారం పరిణత ధనస్వామ్యం సమాజంలో కాకుండా, పెట్టుబడిదారీ సంబంధాలు ఎక్కువగా అభివృద్ధి చెందని వ్యవసాయ దేశాల్లో సామాజిక విప్లవాలు విజయవంతమయ్యాయి. ఇంతే కాకుండా కమ్యూనిస్ట్ సమాజాన్ని గురించి మార్క్స్ అల్లుకున్న ఊహలూ, స్వప్నాలూ యథార్థానికి భిన్నంగా, విరుద్ధంగా కనిపిస్తున్నాయి.

సమాజంలోని పాలకవర్గం ఈ సమాజాలను వర్గరహిత సామాజిక, రాజకీయ వ్యవస్థవైపు నడిపించడానికి తీసుకునే చర్యలూ పథకాలూ కనుచూపు మేరలో ఎక్కడా కానరావడం లేదు. దీనికి భిన్నంగా మిలోవన్ జీలాస్ చెప్పినట్టు నామమాత్రంగా మిగిలిన సోషలిస్ట్ సమాజాలలో కమ్యూనిస్ట్ పార్టీ పాలనా యంత్రాంగంలోని సభ్యులూ కుమ్మక్కై ఒక కొత్త శాసన వర్గంగా రూపొందారు. అసలు అధికార వ్యవస్థలేకుండా ఏ ప్రజలైనా బతకగలరా? ఏ సమాజమైన మనగలదా? ఇది చాలా జటిలమైన ప్రశ్న. మనకు తెలిసినంతవరకు సామాజిక సంబంధాల నిర్మాణమూ, నియంత్రణా, అధికార నిర్మితి ద్వారా సామాన్యంగా అన్ని సమాజాలలోనూ జరుగుతున్నది. అసలు పాలకవర్గమూ, పాలిత జనసందోహమూ లేకుండా కమ్యూనిస్ట్ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని బావించడం మార్క్స్ ఊహాశక్తినీ, కాల్పనీకతనూ ప్రదర్శిస్తుందే కానీ అతని రాజకీయ విజ్ఞతను సూచించదేమోనని విమర్శకుల అభిప్రాయం.

మార్క్స్ వర్గ సిదాంతం స్తరీకరణాన్ని వివరించే సిద్ధాంతం కాదు: అది బృహత్తర స్థాయిలో సామాజిక పరివర్తనను విశదీకరిస్తుంది. మార్క్స్ రచనలలోని వైశిష్ట్యాన్ని బాటోమోర్ ఇలా ఉల్లేఖించాడు. "మారుతున్న సామాజిక విధానాలలో అంతర్గతంగా వైరుధ్యాలూ, సంఘర్షణలూ ఉంటాయి. వీటినుంచే మార్పులు జనిస్తుంటాయి. ఈ మార్పులు అనేక సందర్భాలలో పురావృతమవుతున్నట్లు గమనిస్తే అప్పుడు ఈ మార్పుల గురించి మార్పుల కార్యకారణ సంబంధాలను గురించి సాధారణీకరణాలు చేయవచ్చుననే దృక్పథమే." మార్క్స్ సమాజ శాస్త్రీయ దృక్పథమని చెప్పాడు బాటమోర్.

సమాజశాస్త్ర అభివృద్ధి ఎందుకంటే అది సామాజిక వ్యవస్థ, మార్పుల గూర్చి సిస్టమాటిక్ సిద్ధాంతాన్ని రూపొందించడానికి ప్రయత్నించింది. మార్క్సిస్టు సిద్ధాంతం సామాజిక మార్పు ఒకే కారకానికి ప్రాముఖ్యత ఇచ్చింది.

ఈ సిద్ధాంతం ప్రకారం సామాజిక మార్పు వర్గ భావన మరియు వర్గ సంఘర్షణ భావనలతో అంతర్ సంబంధం కల్గివుంది. చరిత్రలో మోటార్ ఫోర్స్ మానవతీత ఏజెన్సీలలో కాకుండా, మానవునిలోనే ఉంటుంధని మార్క్స్ భావించాడు. చరిత్ర నిర్మాతలు ప్రజలే. మానవులు ప్రకృతిని మారుస్తారు. మంచికోసం ప్రకృతిని మార్చే ప్రక్రియ సందర్భంలో మానవులు కూడా మారతారు. ప్రకృతిని జయించే ప్రక్రియలో మానవులు ఉత్పత్తి విధానాలను పెంపొందించి, సామాజిక వ్యవస్థను నిర్మించుకుంటారని మార్క్స్ భావించాడు. సామాజిక క్రమాభివృద్ధిలో మార్క్స్ ప్రకారం సామాజిక మార్పుకు, ప్రగతికి ఆర్థిక కారకం నిర్ణయాత్మక పాత్ర వహిస్తుంది.

మానవ స్వభావం, మార్క్స్ ప్రకారం, ప్రధానంగా మంచిది. కాని, పరిస్థితుల ప్రభావం నుంచి వ్యక్తులు చెడు పనులు చేస్తారు. సామాజిక వ్యవస్థ దారిద్ర్యాన్ని, అన్యాయాన్ని పెంపొందిస్తుంది. ఈ సమస్యలకు పరిష్కారం వ్యక్తుల లోటుపాట్లలో కాకుండా, సామాజిక వ్యవస్థలో, పరిస్థితులలో కనుగొనవచ్చని మార్క్స్ భావించాడు.

## మార్క్సు యొక్క సామాజిక మార్పు సిద్ధాంతం ముగింపు :

1) మార్క్సు ప్రకారం చరిత్ర గతితార్కిక పద్ధతి ననుసరించింది.

2) మార్పుకు ప్రధాన ఫోర్స్ ఆర్థిక కారకం

3) మరొక సమాజ ముఖ్య లక్షణం సామాజిక వర్గాలు

4) ఉత్పత్తి విధానంతో ఉన్న సంబంధాన్ని అనుసరించి సామాజిక వర్గాలలో వ్యక్తుల స్థానం ఉంటుంది.

సమాజశాస్త్ర విభాగాలలో సోషియాలజీ ఆఫ్ నాలెడ్జ్ అనేది ఒకానొక విభాగం. సమాజానికి ఆలోచనా స్రవంతికి, జ్ఞానానికి ఉన్న సంబంధాన్ని వివరిస్తుంది. పరాయి కరుణ ఉన్న సమాజంలో వ్యక్తుల చేతన, మానసిక స్థితిలను ఉత్పత్తి విధానాలు నిర్ణయిస్తాయి. ఈ అంశం సోషియాలజీ ఆఫ్ నాలెడ్జ్‌కి చెందినది.

మార్క్సు, ఎంజెల్స్ తమ జీవిత చివరి దశలలో వ్రాసిన వాటిల్లో కొంత మేరకు లీగల్, రాజకీయ, మత, సాహిత్య, కళ మొదలగు వాటి పాత్ర ఉంటుందని గుర్తించారు.

## 10.5 ముఖ్యమైన పదాలు :

Ancient mode of production : బానిసలు శ్రమను దోచే వ్యవస్థ

Ansiatic mode of production : భూమిపై హక్కు సమాజపరంగా ఉన్న సమూహం యొక్క ఉత్పత్తి విధానం

Bourgeoisie : ఉత్పత్తి విధానం మీద ఆధిపత్యంగల పెట్టుబడిదారీ వర్గం

Feudal Model of Production : లార్డ్లు, సెర్ఫ్‌ల వద్ద నుండి అధిక శ్రమనుపొందే ఉత్పత్తి విధానం

Serbs : ఆనాటి ఏజెంట్స్

## 10.6 చదవవలసిన పుస్తకాలు :

Main currents in Sociological thought - Raymond
Marxist Sociology - Bottomore
Masters of Socioligical Thought - Livis
Collected works vol. 6 - Engels

## 10.7 ప్రశ్నలు :

1) మార్క్సు ప్రకారం సమాజాభివృద్ధిలో ఆర్థిక కారకమే ప్రధానాంశం - వ్యాఖ్యానించుము?

2) మార్క్సు యొక్క సామాజిక మార్పు సిద్ధాంతాన్ని ఉదహరణలతో చర్చించుము.

3) సామాజిక వాతావరణము, పరిస్థితులు సామాజిక సమస్యలకు ఎలా కారణమవుతాయో చర్చించుము?

## పాఠం - 11

# దోపిడీ భావన - మిగులు విలువ

విషయ క్రమం


11.0. ఆశయాలు

11.1 పరిచయం

11.2 లాభాలరేటు - తరుగుదల సూత్రం

11.3 పరాయికరణ భావన

11.4 ముఖ్యమైనపదాలు

11.5 చదవదగిన గ్రంథాలు

11.6 ప్రశ్నలు


### 11.0 ఆశయాలు :

శ్రమ క్రమంలో పరాయీకరణ అనే తాత్విక, సామాజిక భావనను రాజకీయార్థిక పదజాలంతో విశ్లేషిస్తే దోపిడీ భావన, దోపిడీ పారిభాషిక రూపమైన అదనపు విలువ భావన వస్తాయి. ఈభావనను గూర్చి తెలుసుకొందాం.

### 11.1 ఆశయాలు :

మార్క్సుకన్నా ముందు రాజకీయార్థిక శాస్త్రం వినిమయంలో, వ్యాపారంలో మాత్రమే మిగులు వస్తుందని భావించేది. అందువల్ల ఉత్పత్తి సాధనాల మీద యాజమాన్యం ఎవరిదనే సమస్య ముఖ్యం కాలేదు. వర్గాలను గుర్తించినప్పటికి వర్గపోరాటం ఎందుకు అనివార్యమవుతుందనే అవగాహన రాలేదు. మార్క్సు తన విశ్లేషణను శ్రమ క్రమం దగ్గర, ఉత్పత్తి దగ్గర, కార్మికుడి దగ్గర ప్రారంభించాడు. కనుక మిగులు, ఆదనపు విలువ ఉత్పత్తి క్రమంలోనే వెలువడతాయన్ని, అక్కడే దోపిడీ భావన, ఆదనపు విలువ గురించి అవగాహన కీలకమైనవి.

పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోపిడి చేయడం ద్వారా లాభాలు సంపాదిస్తారు. ఏ సరుకు విలువైనా ఆ సరుకును ఉత్పత్తి చేయడానికి అవసరమైన శ్రమ పరిమాణంతో నిర్ణయమవుతుంది. 'కార్మికుడు ఒక సరుకును ఉత్పత్తి చేయడానికి ఎంత శ్రమ కాలాన్ని వెచ్చిస్తాడో, అందుకు అతను వేతనంగా పొందే ప్రతిఫలం ఆశ్రమ కాలం కన్నా తక్కువకు మాత్రమే సరిపోతుంది. ఉదాహరణకు ఒక శ్రామికుడు తన వేతనానికి సరిపోయిన ఉత్పత్తిని ఐదు గంటల శ్రమకాలంలోనే తయారు చేస్తాడనుకుందాం. కానీ ఆ శ్రామికుడు రోజుకు పదిగంటలు పనిచేస్తాడు. అంటే ఆ కార్మికుడు రోజుకు ఐదుగంటలు మాత్రమే తన కోసం పనిచేస్తూ, మిగిలిన ఐదుగంటలు యజమాన్యానికి లాభాలు సమకూర్చి పెట్టడానికి పనిచేస్తున్నాడన్నమాట. అవసరమైన శ్రమ కాలం కన్నా ఎక్కువగా కార్మికుడు పనిచేసి సృష్టిస్తున్న విలువను నిర్వచించడానికి "అదనపు విలువ" అనే మాట వాడుదాం. అవసరమైన శ్రమ కాలం అనేది కార్మికుడు పొందిన వేతనానికి తగిన విలువను సృష్టించడానికి అవసరమైన శ్రమకాలం అన్నమాట అని మార్క్సు ఈ భావనను విశ్లేషించాడు.

ఉత్పత్తి సాధనాల మీద యజమానులకే గుత్తాధిపత్యం ఉంటుంది. గనుక వాళ్లు కార్మికులను ఎక్కువ గంటలు పనిచేసేలా, ఎక్కువ అదనపు విలువ సృష్టించేలా ఒత్తిడి చేస్తారు. కార్మికులను ఎంత ఎక్కువ దోపిడీ చేస్తే, యజమానుల లాభాలు అంతగా పెరుగుతాయి.

## 11.2 లాభాల రేటు తరుగుదల సూత్రం :

మార్క్స్ రాజకీయార్థిక శాస్త్రంలో కనిపెట్టిన ముఖ్యమైన అదనపు విలువ సూత్రంతో పాటే దానికి కొనసాగింపుగా చెప్పవలసినది లాభాలరేటు తరుగుదల సూత్రం. ప్రధానంగా ఈ రెండు సూత్రాలకు సామాజిక పరిణామంలో ఫలితాలు ఉండడం వల్ల సామాజిక శాస్త్ర అధ్యయనంలో వీటికి ప్రాధాన్యత ఉంది. పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం అంతర్గత కారణాల వల్లనే విచ్ఛిన్నమైపోతుందని మార్క్స్ ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగంలో కూడా నిర్థారించాడు. పెట్టుబడిదారీ విధానం రద్దయిపోతుందని మార్క్స్ చెప్పింది జ్యోతిష్యమో ఆయన కోరికో కాదు. పూర్తిగా ఆర్థిక కారణాల మీద ఆధారపడి, పెట్టుబడిదారీ విధాన చరిత్ర సమాచారాన్ని విశ్లేషించి ఆయన ఈ నిర్థారణకు వచ్చారు.

పెట్టుబడిదారు తన కర్మాగారంలో ఉత్పత్తి కొనసాగించడానికి పెట్టే పెట్టుబడిలో రెండు భాగాలు ఉంటాయి. అవి : స్థిర పెట్టుబడి, చర పెట్టుబడి. స్థిర పెట్టుబడి అంటే యంత్ర సామాగ్రికి దాన్ని మార్చడానికి పెట్టే ఖర్చు. ముడిసరుకులు, ఇంధనాలు కొనడానికి పెట్టే ఖర్చు. స్థిరపెట్టుబడిని 'సి' అని సూచిస్తారు. చరపెట్టుబడి అంటే కార్మికులకు ఇచ్చే వేతనం. దాన్ని 'వి' అని సూచిస్తారు. ఒక పెట్టుబడిదారు మొత్తంగా ఈ రెండు ఖర్చులు సూత్రమే పెట్టి ఉత్పత్తి సాగించినప్పటికి అతని ఆదాయంలో మాత్రం 'ఎస్' అనే ఆదనపు విలువ నిరంతరాయంగా చేరుతూనే ఉంటుంది.

పెట్టుబడిదారుడు ఎప్పుడైనా మొత్తంగా లాభం ఎంత వస్తుందనే కన్నా ఎక్కువగా లాభం రేటు ఎంత అన్నదానిమీద కేంద్రీకరిస్తాడు. అంటే తాను ఉత్పాదకాల మీద ఖర్చుపెట్టిన ప్రతీపైసా ఎంత అదనపు విలువలను సంపాదిస్తుందని ఆలోచిస్తాడు. లాభాల రేటును లెక్కగట్టడానికి ఈ క్రింది సూత్రాన్ని వాడతారు.

లాభాల రేటు

ఈ సూత్రంలో సికి నానాటికీ పెరిగిపోయే లక్షణం ఉంటుంది. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ స్థిర పెట్టుబడి ఎక్కువ వెచ్చించవలసి వస్తుంది. యంత్ర సామాగ్రిక, ముడిసరుకులకూ ధరలు పెరిగిపోతాయి. ఎక్కువ ఖరీదయిన యంత్ర సామాగ్రిని, సాంకేతిక పరిజ్ఞానాన్ని కొనకుండా ఒక పరిశ్రమ పోటీని తట్టుకోవడం కష్టమవుతుంది.

ఆ స్థాయిలో చరపెట్టుబడి పెరగడం సాధ్యం కాదు. ఆదనపు విలువ కేవలం చరపెట్టుబడిలో భాగంగా మాత్రమే వచ్చేది గనుక ఈ సూత్రంలో అంతకంతకూ లాభం తగ్గిపోతూ భారం పెరుగుతూ ఉంటుంది. అంటే ఒక సంవత్సరపు లాభాలరేటు కన్నా మరుసటి సంవత్సరం లాభాలరేటు మరింత తగ్గుతుంది.

లాభాల రేటు తగ్గడమనేది పెట్టుబడిదారీ విధానం సంక్షోభంలో పడడానికి దారితీస్తుంది. అందువల్ల అధికోత్పత్తి - మాద్యం - నిరుద్యోగం అనే వ్యాపార వలయాలు క్రమం తప్పకుండా వస్తుంటాయి. ఈ పరిమాణాత్మక మార్పులు కార్మికవర్గ చైతన్యంలో కలిసినప్పుడు ఉత్పత్తి విధానాన్నే రద్దుచేసే గుణాత్మక మార్పుగా పర్యవసిస్తాయి.

## 11.3 పరాయీకరణ భావం :

మార్క్స్ ఆలోచనలలో సామాజిక పరిణామానికి, సామాజిక ఘర్షణకు కీలకమైన పరాయీకరణ భావన ముఖ్యమైనది. మార్క్స్ తొలి రచనలలో ఒకటయిన ఎకనామిక్ అండ్ మానుస్క్రిప్ట్ 1844 లో ప్రధానంగా హెగెల్ ప్రభావంతో వ్యక్తమయిన ఈ భావన ఆ తర్వాతి రచనలలో ఇంకా విస్తరించబడింది. పెట్టుబడిదారీ సమాజంలో కార్మికుడు పరాయీకరణకు గురవుతాడని, నిత్యజీవితాచరణలో ఈ పరాయీకరణను గుర్తించినందువల్లే ఆ పరాయీకరణ నుంచి బయటపడడానికి పోరాడతాడని మార్క్స్ తాత్విక స్థాయిలో వివరించాడు. ఈ తాత్విక విశ్లేషణ ఆ తర్వాతి రచనలలో రాజకీయార్థిక ఉదాహరణతో సమన్వయంతో సాగింది.

పెట్టుబడీదారీ సమాజంలో నాలుగురకాల పరాయికరణాలను కార్మికులు, అనుభవిస్తారని మార్క్స్ విశ్లేషిచాడు. ఉత్పత్తి విధానంలోనే ఈ పరాయీకరణ మూలాలు ఉండడం వల్ల అది సమాజమంతా వ్యాపిస్తుంది. ఈ నాలుగు పరాయీకరణలు క్రింది విధంగా చెప్పుకోవచ్చు.

1. కార్మికుడు ఉత్పత్తి ప్రక్రియనుంచి పరాయి కావడం.

2. కార్మికుడు తన శ్రమ ఫలితం నుంచి పరాయికావడం.

3. కార్మికుడు తన తోటి కార్మికులనుంచి పరాయీకావడం.

4. కార్మికుడు తన నుంచి తానే మానవసారం నుంచి తానే పరాయీకావడం.

పెట్టుబడీదారీ పూర్వ సమాజాలలో ఉత్పత్తిలో పాల్గొనే ఏ మనిషికయినా తాను చేయబోయే ఉత్పత్తి ఏమిటో, ఆ ప్రక్రియ ఎక్కడ అంతమవుతుందో తెలుసు. అప్పుడు మనిషి ఆ ఉత్పత్తితోనూ, ఉత్పత్తి ప్రక్రియతోనూ తనను తాను అనుసంధానించుకోగలిగేవాడు. ఇది నా ఉత్పత్తి అని గర్వపడగలిగేవాడు. ఆ శ్రమ ఫలితం తనకు దక్కకపోయినా, తన శ్రమ ఏమి సాధించిందో ఆ ఉత్పత్తిదారుకు స్పష్టంగా తెలిసి ఉండేది. పెట్టుబడిదారీ సమాజం ఈ స్థితిని మార్చివేసింది. పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలో ప్రధానమైన శ్రమ విభజన ప్రక్రియలు ఉత్పత్తి క్రియను అనేక ముక్కలుగా విడగొట్టి ఒక్కొక్క ముక్కను ఒక్కొక్క విభాగానికి అప్పచెప్పటం వల్ల ఉత్పత్తి ప్రక్రియకు అర్థ్యంతాలు తెలియకుండా పోయాయి. తాను తయారు చేస్తున్న విడిభాగం ఎందుకు ఉపయోగపడుతుందో కూడా తెలియకుండా అంటే ఉత్పత్తి క్రియలో ఎలాంటి సృజనాత్మకత లేకుండా, ఆలోచన లేకుండా కేవలం యాంత్రికంగా తనకు ఇచ్చిన పని చేయడం కార్మికుడి కర్తవ్యం అయిపోయింది. అంటే ఉత్పత్తి ప్రక్రియ కార్మికుడికి అపరిచితమైనదిగా, తెలుసుకోవడానికి వీలులేనిదిగా, పరాయీదిగా మారిపోయింది. ఇది మొదటి పరాయీకరణ.

పెట్టుబడిదారీ సమాజానికన్నా ముందు కూడా కార్మికుడికి శ్రమ ఫలితం దక్కేదికాదు. గానీ తన శ్రమ సాధించిన ఉత్పత్తి కార్మికుడికి తెలిసినదిగా, అందుబాటులో ఉండేది. పెట్టుబడిదారీ సమాజంలో ఒక ప్రక్క ఉత్పత్తి ప్రక్రియ దూరమైపోవడం వల్ల, మరోప్రక్క ఉత్పత్తి సరుకు స్వభావాన్ని సంతరించుకొని మారకపు విలువ ప్రధానమైపోవడం వల్ల కార్మికుడికి తన సొంత ఉత్పత్తి కూడా తనకు తెలియనిదిగా మారిపోయింది. తన శ్రమతోనే తయారైన వస్తువు సరుకుగా మారి దుకాణంలో గాజు బీరువాలో కూర్చొని కొంత అస్తిత్వం పొంది తనను కొనగల శక్తి ఉంటే తప్ప తనను ముట్టకోగూడదని శాసించడం మొదలుపెట్టింది. ఆ మేరకు కార్మికుడికి శ్రమ ఫలితమైన ఉత్పత్తి కూడా పరాయిదయిపోయింది. ఇది రెండో పరాయీకరణ.

ఉత్పత్తి ప్రక్రియ శ్రమ విభజనకు గురయి ముక్కలయిపోవడం వల్ల ఉత్పత్తి మారకపు విలువగా, సరుకుగా మారి గాజు బీరువాలోకి ఎక్కి కూచోవడం వల్ల ఒక కార్మికుడికి, ఆ ప్రక్రియలోను, ఆ సరుకులోనూ ఉన్న మౌలిక మానవ శ్రమ మానవసారం లాగా కనబడకుండా పోతుంది. అది కేవలం సరుకులాగా కనబడుతుంది. అంటే మనుష్యుల మధ్య మనుష్యులుగా ఉండవలసిన సంబంధాలు సరుకుల మధ్య సంబంధాలుగా మారిపోతాయి. మనిషి తోటి మనుష్యులతో సంబంధాన్ని గుర్తించలేకపోతాడు. సరుకులతో సంబంధాన్ని మాత్రమే గుర్తించగలుగుతాడు. అంటే మనిషి తోటి మనుషుల నుంచి పరాయి అయిపోతాడు ఇది మూడో పరాయీకరణ.

మనిషి తోటి మనుష్యుల నుంచి పరాయి అయిపోవడం అంటే, తోటి మనుష్యులలోని మానవసారం నుంచి దూరమైపోవడమే. మానవ సారమంటే మానవ సంబంధాల సమూహారమే. ఇతర మనుషులలోని మానవసారం నుంచి దూరం కావడమంటే మానవ సంబంధాల నుంచి దూరం కావడమే. అంటే తనలోని మానవసారం నుంచి కూడా దూరం కావడమే. అట్లా పెట్టుబడీదారీ సమాజంలో విశ్వవ్యాప్తమయిన పరాయీకరణ వల్ల మనిషి తననుంచి తానే పరాయి అయిపోతాడు. ఇది నాలుగో పరాయీకరణ.

## 11.4 ముఖ్యమైన పదాలు

Surplus Labour Time : కార్మికుడు పెట్టుబడిదారుడుకు పని చేయడానికి వినియోగించే పని గంటలు

Necessary Labour Time : వ్యక్తిగతంగా కార్మికుడు తన పనికి ఉపయోగించే పనిగంటలు

Surplus Value : అదనపు విలువ

Alienation : పరాయికరణ భావన

## 11.5 చదవవలసిన పుస్తకాలు :


1. Lemin and Philosophy - Althusser L..
2. The cultural contradictions of Capitalism - Bell. D.
3. KarlMarx - Bottomore and Rubel
4. From Alienationto Surplus value - Gamble and Walton
5. Ideology and Social Welfare - George and Wilding
6. Capitalism and Modern Social Theory - Giddens
7. Classes, Power and Conflict - Giddens and Held
8. The political Economy of the Welfare State by - Gough
9. Legimation crisis - Habermas
10. Industry and in equality, the achievement principle in work and Social Status off.C.
11. Communication and Erolutiong Society Heinmann
12. Marx-Moderu Social Theory Swinghood.
13. Social Theory and social welfare Tayler-Goody and Dale
14. Class crisis and the state wrignt, E.O.


## 11.6 ప్రశ్నలు :

1) అదనపు విలువ టరమ్ దేనిని రిఫర్ చేస్తుంది.

2) అదనపు విలువ సిద్ధాంతాన్ని వివరింపుము

3) పరాయికరణ భావనను వివరించి, కారణాలు, ఫలితాలను పేర్కొనుము.

## పాఠం - 12

# విల్ఫ్రెడో పెరిటో 1848 - 1923
# VILFREDO PARETO

**విషయ క్రమం**


12.0. ఆశయాలు

12.1 పెరిటో జీవిత చరిత్ర

12.2 సామాజిక వ్యవస్థ మార్పు

12.3 పరిటో - ముఖ్యమైన అంశాలు

12.4 శేషాంశాలు, వ్యుత్పత్తులు

12.5 శిష్టుల సిద్ధాంతం

12.6 పునర్విమర్శ

12.7 ముఖ్యపదాలు

12.8 చదవదగిన గ్రంథాలు

12.9 ప్రశ్నలు


## 12.0 ఆశయాలు :

ఈ పాఠ్యాంశం ఆశయాలు రెండు అవి. 1. పరోటో భావనలు విద్యార్థికి పరిచయం చేయడం

- లాజికల్, నాన్ లాజికల్ చర్య

- డిరైవేషన్, రెసిడ్యూస్

2. ఫరోటో యొక్క మరో ప్రధానభావన ఐన ఎలైట్ సిద్ధాంతాన్ని సమాజంలో ఆ ఎలైట్ యొక్క సర్క్యులేషన్ పద్ధతిని విద్యార్థికి అవగాహన కోసం వివరించడం.

## 12.1 పెరిటో జీవిత చరిత్ర :

1848 జూలై 15 న పరోటో పారిస్‌లో జన్మించాడు. పారిస్‌లోనే అతని తండ్రి మార్కిస్ రాఫెల్ పరోటో సివిల్ ఇంజనీర్‌గా పని చేసాడు. 1855లో పరోటో తండ్రి ఇటలీకి వచ్చాడు. సహజంగా పరోటో ఇటలీలో సెకండరీ స్థాయి విద్య నభ్యసించి, ఆ తర్వాత సివిల్ ఇంజనీర్ కావడానికి ట్విన్ పాలిటెక్నికల్ స్కూల్‌లో చదివాడు. ఆ తర్వాత కొన్నాళ్ళు, రోమ్ రైల్వే కంపెనీకి డైరెక్టర్‌గా పనిచేసి, తర్వాత ఐరన్ ప్రాడక్ట్స్ కంపెనీకి మేనేజింగ్ డైరక్టర్‌గా అయ్యాడు. అతని తండ్రిలాగానే పరోటో కూడా డెమోక్రటిక్, రిపబ్లికన్, పాసిఫిస్ట్ సెంటిమెంట్లను వెలిబుచ్చాడు. 1876లో స్వేచ్ఛా వ్యాపార పద్ధతులను సమర్థించే ప్రభుత్వం పడిపోయింది ఇటలీలో. తర్వాత పరోటో పవర్‌లోనున్న ప్రభుత్వానికి పరోటో వ్యతిరేకి అయ్యాడు. ప్రభుత్వ పరజోక్యానికి వ్యతిరేకంగా, స్వేచ్ఛా వ్యాపారానికి అనుకూలంగా ఉన్నాడు. 1882 లో ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యాడు.

పరోటో తల్లిదండ్రుల మరణానంతరం తన జీవిత విధానాన్ని మార్చుకోవడానికి నిర్ణయం తీసుకున్నాడు. 1889లో డైరక్టర్ పదవిని వదిలేసి, వెనెస్‌కి చెందిన రష్యన్ జాతి అమ్మాయిని వివాహమాడాడు. 1889-1893 మధ్య దాదాపు 167 వ్యాసాలు వ్రాసాడు. ఈ వ్యాసాలు ఎక్కువగా ప్రభుత్వ వ్యతిరేకమైనవి. సెమీ రిటైర్‌మెంట్ అనుభవిస్తున్న పరోటో ఇటలీలో నున్న స్వేచ్ఛావ్యాపార అనుకూల ఆర్థిక వేత్తల, ప్రచురణ కర్తలతో సంబంధాలు బాగా పెంచుకొన్నాడు. ఫ్లోరిన్స్‌లోని ఆడమ్‌స్మిత్ సంఘంలో సభ్యుడయ్యాడు. ఆర్థికశాస్త్రంలో మాథమాటికల్ ఈక్విలిబ్రియమ్ వివరాల పరిజ్ఞానాన్ని పెంచుకొన్నాడు. ఈ పరిజ్ఞానంతో పరోటో కొన్ని విశేషమైన వ్యాసాలు ఇటలీ, ఫ్రాన్స్‌లోని జర్నల్స్‌లో ప్రచురించాడు.

1893 లో పరోటో లాసాన్ యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా చేరాడు. పరోటో భార్య వంటవానితో ఎలోప్ అయాక, (కొన్ని విలువైన వస్తువులు కాజేసి), మానవ జాతిమీద అపనమ్మకం మరీ పెంచుకొన్నాడు. బంధువుల ఆస్థి కొంత కలిసాక, యూనివర్శిటీ దగ్గర ఇల్లు కట్టుకొన్నాడు. 1902 లో సోషలిస్టు సిద్ధాంతం వివరిస్తూ, ప్రభుత్వజోక్యం నిరసిస్తూ వ్యాసం వ్రాశాడు. రేషనల్ భావాలు సామాన్య ప్రజలను మార్చలేవు, ఎందుకంటే, వారు ఎక్కువగా నాన్ - రేషనల్ నమ్మకాలు కల్గి ఉంటారు గనుక. ఈ క్రొత్త భావాన్ని కల్గిన అతని వ్యాసానికి అధిక ప్రాముఖ్యత వచ్చింది. యూనివర్శిటీనుంచి 1907 లో రిటైరయ్యాడు. ముస్సోలినీ పవర్‌లోకి రావడమేగాక, పరోటో శిష్యుడనని చెప్పుకొని; పరోటోని బాగా గౌరవించాడు. అయితే, యూనివర్శిటీ విషయాలలో ముస్సోలినీ జోక్యాన్ని నిరసించాడు. ముస్సోలినీ పరోటో ఎలైట్ సిద్ధాంతాన్ని బాగా మెచ్చుకొన్నాడు. పరోటో ముస్సోలినీ యొక్క పరిపాలన మొదటి దశ చూసి, 19 ఆగస్టు 1923 వ డెబ్బయి ఐదేళ్ళ వయస్సులో తుదిశ్వాస విడిచాడు.

పరెటోకి మాథమాటిక్స్, నాచురల్ సైన్సెస్ మేజర్ కోర్సులుగా అతను చదివిన ట్విన్ పాలీ టెక్నికల్ స్కూలులో ఉండేవి. అతను చెప్పిన చారిత్రక ఉదాహరణలన్నీ గ్రీసు, రోము చరిత్రల నుంచి వచ్చినవే. పరెటో రెండు భావనలు-సిస్టమ్, ఈక్విలిబ్రియమ్, నాచురల్ సైన్సెస్ నుంచి తీసుకోబడ్డవి. పరెటో ఆలోచనల మీద మరొక ప్రభావం మాథమాటికల్ ఎకానామిక్స్‌ది. ఆనాటి ఇటాలియన్ దేశ మేధోపర మేధోపర సామాజిక వాతావరణం ప్రభావం పరెటో మీద ఎంతో ఉంది. ఇటాలియన్ సామాజిక ఆలోచనలు, భావాలు ఎక్కువగా రాజ్యాంను గూర్చి ఉండేవి కాని సమాజాన్ని గూర్చి కాదు. పరెటో మెకవల్లి నిజమైన వారసుడనిపిస్తుంది. మెకవల్లి లాగానే పరెటో కూడా మానవ మౌలిక స్వభావాన్ని గూర్చిన సైన్సు ను పెంపొందించాలనుకొన్నాడు. ఆ సైన్సు కొద్ది మంది ఎక్కువ మందిని పరిపాలించడం ఎలా మేనేజ్ చేస్తారో వివరిస్తుంది. కూలీ, మీడ్ లాగానే పరెటో కూడా డార్విన్, స్పెన్సర్ భావాలనుండి (సమాజం, వ్యక్తి భాగాల అంశాలనుండి) కొన్ని గ్రహించాడు. పరెటో స్పెన్సర్ కామ్టేల ప్రస్తావనలు తన రచనల్లో చేస్తాడు కాని, సెయిన్ట్ సైమన్‌ను గూర్చి ఎక్కడా ప్రస్తావించడు. నిజానికి పరెటో సిద్ధాంతాల, సెయిన్ట్-సైమన్ సిద్ధాంతాల మధ్య ఎన్నో పోలికలున్నాయి.

సామాజిక చలన శీలతకు అవకాశం బాగా ఉండాలనే పరెటో భావన సెయిన్ట్-సైమన్ ఆలోచనలకు పోలిక ఉంది. తన రచనల్లో ఏ ఇతర ప్రసిద్ధ రచయితల భావాల వల్ల తను ప్రభావం అయ్యాడో పరెటో ప్రస్తావించడు అని పేర్కొనడానికి ఉదాహరణ పరెటో సమకాలికుడైన మాస్కా పేరుచాలు. పరెటో వ్రాయకముందే ఎలైట్ థియరీని మాస్కా వ్రాసాడు. రూలింగ్ క్లాస్ మైనారిటీగా మెజారిటీ రూల్డ్‌క్లాస్ పరిపాలిస్తుందని 1894 లోనే మాస్కా వ్రాసాడు. వర్గ ఆసక్తుల మధ్య అసమానతలుంటాయని భావనకు మొదట ప్రాముఖ్యతిచ్చినది కార్ల్ మార్క్స్, అని పరెటో పేర్కొంటాడు. మార్క్స్, పరెటో ప్రకారం, మరొక భ్రమ సర్వేయర్.

మొత్తం మీద పరెటో సోషియాలజిని, కామ్టే, స్పెన్సర్ వారిలా, పాజిటివ్ సైన్సుగా రూపొందించాలనుకొన్నాడు. ప్రగతి, ఎవల్యూషన్ గూర్చిన వారి అభిప్రాయాలను పరెటో తిరస్కరిస్తాడు.

## 12.2. సామాజిక వ్యవస్థ, మార్పు:

సమాజశాస్త్రానికి పరెటో యొక్క విశేషమైన బహుమానం అతని యొక్క సమతౌల్య భావన. మరొక విధంగా చెప్పాలంటే పరెటో సమాజాన్ని ఒక సమతౌల్య వ్యవస్థగా పేర్కొన్నాడు.

సమాజం వ్యవస్థ అయినపుడు, ఆ మొత్తం కొన్ని భాగాల కలయిక అవుతుంది. కొన్ని భాగాల్లో మార్పులు ఇతర భాగాలను, మొత్తాన్ని ప్రభావితం చేస్తుంది. ఆ భాగాలు పరెటో ప్రకారం సమాజంలోని వ్యక్తులే. సామాజిక వ్యవస్థ స్థితి ఈ క్రింది కండిషన్ల వల్ల నిర్ణయించబడుతుంది. (1) మానవాతీత పరిసరాలు (2) సమాజానికి బహిర్గతమైనవి అంటే ఇతర సమాజాలు లేక సమాజగత స్థితి (3) వ్యవస్థలోని భాగాలైన ఆసక్తులు, జ్ఞానం, అవశేషాలు (Residues) వ్యుత్పత్తులు (Derivations) (రెసిడ్యూస్ అనే పదానికి తెలుగు అనువాదం అవశేషాలు. అయితే ఇక్కడ అర్థం సెంటిమెంట్లని తయారు చేసేవి లేక వాటికి సంబంధించినవి. (derivations) అనే పదానికి అనువాదం వ్యుత్పత్తులు అయితే ఇక్కడ అర్థం నాన్ సైంటిఫిక్ సిద్ధాంతాల పెంపుదలకు దోహదం చేసే మారుతున్న భాగాలు లేక మానవ ప్రవర్తనను రేషన్‌లైజ్ చేసేవి. సామాజిక వ్యవస్థ స్థితిని నిర్ణయించే కండిషన్లలో పరెటో రెసిడ్యూస్‌ను, డిరైవేషన్స్ మాత్రమే బాగా అధ్యయనం చేస్తాడు. అతని జనరల్ ఫార్ములా అయిన సమతుల్య వ్యవస్థ భావనలో సాంస్కృతిక దిగ్విషయాలకు లా, రాజకీయాలు, మతం, కళ మొదలగు వాటికి స్థానం లేదు. కాని వాటి ప్రాముఖ్యతను పరోటో గుర్తించాడు. సామాజిక వ్యవస్థను నిర్వహించే ప్రాసెస్‌లో వాటి అన్నిటి పాత్ర ఉంటుంది. వాటి పాత్ర ఎంతవరకు ఉంటుందంటే, సెంటిమెంట్లని విశదపరిచినవరకే.

సామాజిక సమతౌల్యాన్ని నిర్వహించే ప్రాసెస్‌లో సెటిమెంట్ల పాత్ర ముఖ్యమైనది. పరెటోకి సమాజం అంటే సమతుల్య వ్యవస్థ అంటే ప్రతి సమాజంలో రెండు శక్తులుంటాయి. ఒకటి సమాజ ఫార్మ్ (లేక ఆకారం) ని నిర్వహిస్తుంది. రెండోది నిరంతర మార్పుని పెంపొందించేది సామాజిక వ్యవస్థ మీద బయట శక్తుల ప్రభావం ఉన్నపుడు కల్గినపడు, అంతర్గత శక్తులు సమాజాన్ని సమతౌల్యావస్థ స్థాయికి తీసుకు రావడానికి వత్తిడి చేస్తాయి. అలాంటపుడు సమాజం డిస్టర్బ్ కాకుండా ఉంటుంది.

ఈ అంతర్గత శక్తులు సమతౌల్యాన్ని డిస్టర్బ్ చేసే వాటికి వ్యతిరేకంగా తిరస్కార సెంటిమెంట్ లేనట్లయితే, సామాజిక వ్యవస్థలోని మార్పు కూడా వ్యతిరేకతకు లోను కాదు. వ్యక్తుల సంఖ్య ననుసరించి కాకుండా వ్యతిరేక భావాలనుంచి వస్తున్న మార్పుల ప్రభావం కొంత మేరకు తగ్గుతుంది. సమతౌల్య స్థితి మళ్ళీ తిరిగి సమాజంలో ఏర్పడటం అనేది నేరానికి సమాజం ప్రతిస్పందన, యుద్ధం విప్లవాలకు ప్రతిస్పందనవల్ల నిరూపించబడ్డది. అంతర్గత శక్తుల ఎనాలిసిస్, లాజికల్, నాన్ లాజికల్ మధ్య తేడా మీద ఆధారపడి ఉంది. లాజికల్‌గా ఒక చర్య ఎప్పుడు అవుతుందంటే, ఆ చర్య అంతిమ ఫలితం మంచి ఉద్దేశంతో సాధించబడుతున్నప్పుడు. అంతిమ ఆశయాన్ని పొందడానికి ఉపయోగించిన మార్గాలు, కూడా అంతిమ ఫలితం యొక్క ఉద్దేశంతో మిళితమైనపుడు లాజికల్ చర్య అవుతుంది. మిగతా చర్యలన్నీ నాన్ లాజికల్‌వే కాని ఇల్లాజికల్ తరహావి కాదు. లాజికల్ చర్యలు అరుదైనవి పరెటో తన సిద్ధాంతీకరణకు కొద్ది ఉదాహరణలే ఇచ్చాడు. ఆర్థిక చర్య, ట్రయల్ లాయర్ల ప్రవర్తన అనేవి ఉదాహరణలుగా ఇచ్చాడు. జైలు చర్యలు కూడా నాన్-లాజికల్ తరాహావే; ఎందుకంటే, న్యాయమూర్తుల పాత్ర లీగల్ సూత్రాలు అప్లై చేయడం వరకే పరిమితమయి ఉండదుగనుక. పరెటో ప్రకారం కోర్టు నిర్ణయాలు ఆ సమయంలో, సమాజంలో ఉండే ఆసక్తులు, సెంటిమెంట్లను ఆధారపడి ఉంటాయి (కొన్ని సమయాలలో) ఈ ఉదాహరణ పరెటో మౌలిక సిద్ధాంతాన్ని తేట తెల్లం చేస్తుంది. అతని ప్రధాన సిద్ధాంతం ఏమింటే, సామాజిక జీవనంలో నాన్-లాజికల్ చర్యల ఆధిపత్యం ఉంటుందని.

## 12.3. పెరిటో - ముఖ్యమైన అంశాలు :

సామాజిక విషయ అవగాహనకు, వాటి వివరణకు తోడ్పడే ఒకే కారణం చెబుతుండేది. సిద్ధాంతాలను తీసివేసి, సామాజికాంశాల సిద్ధాంతం పరెటో రూపొందించడం వల్ల అనతి కాలంలో ప్రాచుర్యం పొందింది. పరెటో వివరణ ప్రకారం సామాజిక వాస్తవికత చాలా సంక్లిష్టమైనది. దీని వివరణ ఏ ఒక్క సామాజికాంశంతో సంపూర్ణంగా చేయలేం. ఎన్నో అంశాల పరస్పర చర్య, ప్రతి చర్యల సమ్మేళనంగా గుర్తించాల్సి ఉంటుంది. పరెటో నిరాధారిత్వాన్ని నమ్మలేదు. ప్రతి ఒక్క సామాజిక విషయానికి, వైపరీత్యానికి ఒక్క ప్రత్యేక నిర్దిష్ట కారణం ఉంటూ ఉంటుంది. పరెటో ప్రమేయ వాదిగా సామాజిక అంశాల గుణాత్మక వివరణను ప్రతిపాదించాడు. ఈ వరుసను సూక్ష్మంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నాడు.

## 12.4. పెరిటో పేర్కొన్న ముఖ్యమైన అంశాలు

(1) శేషాంశాలు (Residues) (2) వ్యుత్పత్తులు (Derivations)

(3) ఆర్థికాంశాలు (4) సామాజిక వైధర్మం

శేషాంశం అప్పటికపుడు జనించింది కాదు. నమ్మకం అంతకన్నా కాదు. మానవ ప్రవృత్తిలో స్థిరపడిన ఒకానొక ప్రోద్బలకారిగా శేషాంశాన్ని వివరించవచ్చు. సహజాతాల, నమ్మకాల ప్రతి రూపాలే శేషాంశాలు. ధర్మామీటర్‌లో కన్పించే పాదరసం లాంటివని వివరించవచ్చు. ఈ ప్రతి రూపాలు స్థిరంగా ఉండక మార్పులు చెందుతూ ఉంటాయి. శేషాంశాలు (1) మానవ ప్రవృత్తికి రమారమి శాశ్వతంగా ప్రోద్బల కారులుగా పనిచేస్తుంటాయి.

(2) సహజాతానికి నమ్మకాలకు దగ్గరిగా ఉండేవిగా ఉన్నా అవిగావు.

(3) పకారణం హేతువు మీద ఉండదు.

శేషాంశాలలోరకాలు (1) సంయోగ శేషాంశాలు (2) సరాసరిని స్థిరీకరించే శేషాంశాలు (3) బయట చర్యల వల్ల ఏర్పడే సెంటిమెంట్ల శేషాంశాలు (4) సమగ్ర వ్యక్తిత్వ శేషాంశాలు (5) లైంగిక శేషాంశాలు.

ఈ ఆరు తరహా శేషాంశాలు అన్ని కాలాల్లో మానవ ప్రవర్తన ఉన్న విభిన్నతను నిర్ణయించేవి. సామాజిక జీవనంలో అనేక విధాల కలవవచ్చు. శేషాంశాల కలయిక సామాజిక ఫోర్స్ పెంపుదలకు తోడ్పడవచ్చు. రెసిడ్యూస్ సందర్భంలో అన్ని నాన్-లాజికల్ చర్యలను వివరించలేం. శేషాంశాలు మౌలికంగా మారవు. శేషాంశాల నిలకడతత్వం మానవుని మారని స్వభావాన్ని ప్రభావం చేస్తుంది. పెరెటో నిరాశవాదం శేషాంశాల భావన వల్లే కల్గిందని తోస్తున్నది. మానవస్వభావం అన్ని యుగాల్లో, కాలాల్లో ఒకే విధంగా మారకుండా ఉంది.

### వ్యుత్పత్తులు:

ఇవి సామాజిక భావనంలో తరచూ మారే భాగాలు. అవి వ్యక్తుల, సమూహాల యొక్క లాజిక్‌లతో కూడిన స్టేట్‌మెంట్లు, సంభాషణలు లాగా ఉండేవి. నిజానికి, ఆయా మౌలిక సంభాషణల్లో ఏ విధమైన లాజిక్ లేదు. కనీసం ప్రాసెస్‌లో పాల్గొన్న వ్యక్తులు బయట వార్ని లాజిక్ ఉంది అని నమ్మమని భావించినంత కూడా లేదు. పరెటో, కర్త సంబంధమైన లేక మానసిక సంబంధమైన వ్యుత్పత్తుల యొక్క బలవంతం చేసే ఫోర్స్‌ను గూర్చి వివరిస్తాడు. ఉదాహరణకు ఒక ఉపన్యాసకుడు బహిరంగసభలోతన ఉపన్యాసం చివర్లో, అంతర్జాతీయ న్యాయం ఆ విధమైన శిక్షను అమలు చేయడాన్ని నిషేదిస్తుంది అన్నాడనుకోండి. ఈ ఉపన్యాసాన్ని లాజిక్ దృష్ట్యా అధ్యయనంలో చేసినట్లయితే ఎన్ని నిరంతర ప్రతిపాదనలు వస్తయో గమనించవచ్చు. అంతర్జాతీయన్యాయ సూత్రాల పోలిక చేసే అంశం లేక ఉపన్యాసకుని మాటల యొక్క బలవంతం చేసే ఫోర్స్ అంశం అనే ప్రతిపాదనను ఆ ఉపన్యాసం అధ్యయనం గమనించవచ్చు. ప్రేక్షకులను సమ్మోహినితులు గావించే సందర్భంలోఎలా ఉపన్యాసకులు లాజికల్, సుడోలాజికల్ అంశాలను ఉపయోగిస్తారో పరెటో పరిశీలిస్తాడు.

మొదటితరహా వ్యుత్పత్తులు దృఢవచనాలతో కూడుకొన్నవి. కొన్ని సమయాలలో ఇవి చాలా ప్రభావం కల్గి ఉంటాయి. ఉదాహరణకు తల్లి బిడ్డకు చేసే తగు సూచన.

రెండో తరహా వ్యుత్పత్తులు ఆచారాన్ని లేక వ్యక్తుల యొక్క ఆధారిటీకి ప్రాతి నిధ్యం వహిస్తుంది. కొన్ని సందర్భాలలో వ్యక్తులు ఆ పద్ధతి ఆచారం గనుక అలానే చేస్తారు. అనాథ ఆశ్రమం హుండీలో డబ్బు వేయడం లాంటిది ఉదాహరణగా మూడో తరహా వ్యుత్పత్తులు సహాయం అందించే అంశాలు లేక అతీత శక్తుల అభీష్టాలు లాంటివి. పరెటో ఈ మూడో తరహా వ్యుత్పత్తుల ఉదాహరణాలుగా సెంటిమెంట్లు, ఉమ్మడి ఆసక్తులు, లా, న్యాయం, ప్రగతి, మానవత్వం, ప్రజాసామ్యం లాంటివి నాల్గో తరహా వ్యుత్పత్తులు వాచిక సంబంధమైన అక్షర సంబంధమైన రుజావుకావల్సినవి. దాదాపు అన్ని రాజకీయ ఉపన్యాసాలు ఇలాంటివే. ప్రేక్షకులకు అదే అంశాన్ని పదే, పదే తిరిగి చెప్పడి వినేవారు కన్విన్స్ అయేవీలుంది. జాతీయ భావాలు కల్గి ఉండటం, లాజికల్‌గా ఉండటం, మాట్లాడటం కాదు ముఖ్యం. కావల్సిందేమంటే, అలా ఉన్నామనీ ఇమ్‌ప్రెషన్ కల్గించాలి.

ఏతా, వాతా తేలేదేమంటే పరెటో వ్యుత్పత్తుల సిద్ధాంతం రాజకీయ రంగంలో పరస్పర వ్యక్తుల, సమూహాల సంబంధ బాంధవ్యాల గూర్చిన మానసిక అంశాలకు విశేషమైన జ్ఞాన బహుమానం.

## 12.5. శిష్టుల సిద్ధాంతం

ప్రజలు శారీరకంగా సమానంగా ఉన్నప్పటికి వారు తెలివి తేటలలోను నైతికంగాను తేడాలతో ఉంటారని పెరెటో వివరించాడు. ఆధిక్యత వహించే వ్యక్తులు సాధారణ సమూహానికి చెందని వర్గము యొక్క వ్యక్తులను శిష్టులుగా గుర్తించవచ్చు. వీరు, వీరి కార్యకలాపాలలో అతి ఎక్కువ స్థాయిని చేరుకొన్నవారు. విజయం సాధించిన వ్యాపారి, కళాకారుడు, రచయత, ఆచార్యుడు, మొదలైన వారు శిష్టుల కింద వస్తారు. వీరిలో పాలక, పాలకేతర వర్గాలు ఉంటాయి. పాలక శిష్ట జనాలలోని సభ్యులు ప్రత్యేకంగా లేదా పరోక్షంగా కాని పాలక యంత్రాంగములో ఉంటారు. మిగిలినవారు పాలకేతర వర్గంలోకి వస్తారని పెరోటో భావించాడు. శక్తి గొప్పతనం ప్రజలలో సమానంగా లేనప్పుడు కొద్దిమాత్రమే మిగిలిన వారిని అదుపుచేస్తారు. ఇలాంటి సిద్ధాంతాన్ని మాకియా విల్లా సిద్ధాంతం అంటారు ఈ సిద్ధాంతం ప్రకారం ప్రజా బాహుల్యాన్ని కొద్దిమంది వ్యక్తులే బలవంతంగాను, లేదా మోసగించో పరిపాలిస్తారు. ఈ తరహా వ్యతిరిక్తత సింహాలకు, నక్కలకు మధ్యగల వ్యతిరిక్తతగా పెరోటో వ్యవహరించాడు.

శిష్టులంటే సగటు ప్రజానీకం కంటే అధికంగా ఉంటే కొందరు వ్యక్తులు, వర్గాలు, పెరోటో వివరణలో సంపూర్ణ వ్యవస్థ యాంత్రిక, కేంద్రక, సహజ స్థితుల మిద ఆధారపడి, తార్కికేతర స్థితులలో లక్ష్యాలకు సరిపోతున్నట్టుగా తోస్తుంది. శిష్టుల సిద్ధాంతంలో ఆధిక్య, న్యూనత, మానసిక లక్షణాలు కనిపిస్తుంటాయి. సామాజిక సమూహాలకుగాని, వర్గాలకుగాని, ప్రత్యేకంగా చెందినట్లు అనిపించదు. పెరోటో సిద్ధాంతంలో కానవచ్చే మరో అంశం వైరుధ్యం కన్న అభివృద్ధికి ఆరాటం. అందువల్లే మార్క్సిజంలో కనిపించే సామాజిక భావనలు మరింత విశాల దృక్పథాన్ని పొంది ఉంటాయి. ఉదాహరణకు ఆదర్శం అన్న భావన మార్క్సిజంలోను, శిష్టుల భావనలోను వేరుగా వుంటుంది. వర్గపాలన భావము మార్క్సిజంలో కనిపిస్తే శిష్టుల పాలన పెరోటో భావనలో తెలియజేస్తుంది. అలాగే వర్గాల దోపిడి సింహాలను పాలించే నక్కలగా మారుతుంది. పెరోటో ప్రకారం శిష్టులు రెండు తరహాలు. అవి (1) సంరక్షక శిష్టులు (2) సంరక్షకేతర శిష్టులు. పరిపాలనలో నిమిత్తమున్న వర్గాన్ని సంరక్షక శిష్టులు. వీరికి పరిపాలనతో ప్రత్యక్షంగాను పరోక్షంగాను సంబంధం వుంటుంది. సమాజంలో వీరికి ప్రత్యేక స్థానం ఆధిక్యత లభిస్తుంది.

మరో తరహాకు చెందిన సంరక్షకేతర శిష్టులకు పరిపాలనకు ఏ సంబంధం ఉండదు, కానివారు ఏదో ఒక రకంగా పరిపాలనను ప్రభావితం చేస్తూవుంటారు. అంతేకాక సంఘంలో వారు ప్రముఖులుగా కూడా చెలామణి అవుతుంటారు. వీరిరువురికి ఉండే లక్షణాలు అన్ని దాదాపు సమానంగానే కనిపిస్తుంటాయి. రాజకీయ బలాన్ని, బాహ్య, అంతరంగ ప్రయత్నాల ద్వారా సాధిస్తూనేవుంటారు. తెలివి తేటలు లలిత కళల పట్ల ఆసక్తి నైతిక విలువల స్థాయి అధికంగా వీరికి ఉండి, ఆ లక్షణాలు ప్రజాబాహుల్యాన్నించి వీరిని విడదీస్తుంటాయి. సామాన్యంగా వీరు ధనిక వర్గానికి చెందిన వారుగా వుంటారు. పెరోటో శిష్టులను విశ్వజనీన వర్గంగా, ఏ సమాజంలోనైనా, ఏ యుగంలోనైనా, వీరి ఉనికి తప్పదని భావించాడు. ఆధునిక సమాజం నిర్మితిలో ఎదురయ్యే సమస్యలను ప్రస్తావిస్తున్న పెరోటో పారిశ్రామిక పెట్టుబడి దారి విధానంలో ఎదురయ్యే ముఖ్యమైన సమస్యను ఏ ఇతర సిద్ధాంత వేత్త అప్పటికి ప్రస్తావించని విషయాన్ని పెరోటో నొక్కి చెప్పాడు. శిష్టులు సమాజంలో అధికారం కోసం వెంపర్లాడి ఏదో ఒక రూపంలో పెట్టుబడిదారి విధానాన్ని కొనసాగించడమో లేదా, సోషలిజం, ఫాసిజం, లేదా కమ్యూనిజం వైపుకు సాగిపోవటమో చేస్తారు. సంఘర్షణ వర్గాల మధ్య ఏదో ఒక విధఃగా ఉంటూనే వుంటుంది. అది సమసిపోదు. ఈ పరిస్థితి రెండు విధాలుగా పరిణమించవచ్చు ప్రయివేటు, లేదా ప్రజా మూల వనరుల నుంచి లేదా మిశ్రమంగా ఒకచోట సంపద కూడుకొని పోయి నిధులన్ని కొందరి చేతుల్లో వుండి వివరీతమైన అధికారం ఒకచోట వుంటే ప్లూటోక్రసి ఏర్పడవచ్చు. అదే సమయంలో దీనికి వ్యతిరేకంగా ప్రతిస్థాయిలో ప్రతి సామాజిక కార్యకలాపాలలో స్వేచ్ఛావాదం విస్తరిల్లవచ్చు. ప్రజలు వారి జీవిత లక్ష్యాలకు తోడ్పాటును శిష్టులతో నిలిచి నిర్ణయాధికారాలను కోరుతూ ఉంటారు. పెరోటో వివరించిన వ్యవస్థ విశ్లేషణలో ఎన్నో ఆసక్తికరమైన అంశాలు వున్నాయి. సమాజాన్ని అర్థం చేసుకోవడంలో వీటి ప్రాముఖ్యత ఎంతోఉంది. పెరోటో వెలువరించిన దృష్టి అతని మరణానంతరం ఆర్థిక, రాజకీయ, సమస్యలను అర్థం చేసుకోవడానికి సహాయపడింది.

## 12.6. పెరిటో - పునర్విమర్శ లేక గతావలోకనం

సమాజాన్ని, పరెటో, సమతౌల్య వ్యవస్థగా, ఆ వ్యవస్థ వ్యకులతో గూడి ఉంటుందని భావిస్తాడు. ఆయా వ్యక్తులు అనేక శక్తులకు ఎక్స్పోజ్ అవుతుంటారు. ఈ శక్తులు, ముఖ్యంగా సెంటిమెంట్లు, రెసిడ్యూలు సామాజిక వ్యవస్థ స్థితిని, నిర్ణయిస్తాయి. వ్యక్తి, సమాజం సంబంధం జనరల్ సమస్యకు చెందినది. అదేమంటే సమాజంలో భాగాలలో మార్పులు మొత్తాన్ని మరియు మొత్తం భాగాలను ప్రభావితం చేస్తాయి.

పరెటో సమాజస్థితి, మార్పును ప్రభావితం చేసే అనేకమైన వాటిని సృజించాడు. ఎలైట్ - శిష్టులు-లోమార్పులు తప్పని సరిగా, విధిగా వస్తుంటాయి. అతని రచనలు అనేక ప్రతిపాదనలు కల్గి ఉన్నాయి. ఆ ప్రతిపాదనలన్నీ సామాజిక వ్యవస్థ, మార్పును గూర్చిన చేసిన పరికల్పనే.

క్లుప్తంగా, పరెటో ప్రధానమైన కంట్రిబ్యూషన్ ఏమిటంటే, సమాజ శాస్త్రం సైంటిఫిక్ సూత్రాలననుసరించి పెంపొందాలనే భావన, మరియు సమాజం సమతౌల్య వ్యవస్థ అనే భావన. ఆ తర్వాత ఈ సమతౌల్య భావనే' ప్రసిద్ధ సామాజిక శాస్త్రవేత్తయిన టాల్కట్ పార్సిన్స్‌కు థియారిటికల్ బేస్‌గా ఉన్నది.

పరెటో ప్రకారం సైన్సు సత్యాలను కనుగొంటుంది. సైన్సు అభివృద్ధి చెందినంత మాత్రాన మానవుల, వ్యక్తుల సుఖశాంతులు పెరగవు. సైన్సుకు కొన్ని హద్దులున్నాయి. సైన్సు, అంతిమ విలువలను, సమాజ గోల్స్‌ను నిర్ణయించలేదని పర్టోటో భావించాడు.

ఏది ఏమైనా ; నిరాశ, నిస్పృహలతో పరెటో తన రచనలు గావించాడు. ఆనాటి సమాజం తనను గుర్తించలేదనే అపరాధ భావన అతని రచనల మీద ప్రభావం చూపి ఉండవచ్చు. అయినా పరెటో భావనలు కొన్ని ఆచరణ సాధ్యమే. పరెటో రచనలకు ప్రాముఖ్యత, మిల్ యొక్క ఎలైట్ పవర్, కెల్లర్ యొక్క రూలింగ్ క్లాసు, మోర్ యొక్క ఎలైట్, సమాజం లాంటి రచనలు వచ్చాక గుర్తించబడ్డది.

## 12.7 ముఖ్య పదాలు :

Derivation : శేషాంశాలు

Residues : వ్యుత్పత్తులు

Elite : శిష్టులు

## 12.8 చదవదగ్గ పుస్తకాలు :

1. The Sociological Writings of Vilfredo Pareto - By S.E.Finer
2. Pareto's Sociology - By L.J. Henderson
3. Contemporary Sociological Theories - By Sorokin
4. An Introduction to Pareto - By Homans and Curtis
5. Sociological Thought from to Sorokin - By Francis Abraham, J.H. Mogran

## 12.9 ప్రశ్నలు :

1. పరెటో తర్క మరియు తర్కరహిత చర్యల సిద్ధాంతాన్ని వివరింపుము.
2. శేషాంశాలు, వ్యుత్పత్తులను పరెటో చూపిన భేదాలు తెల్పండి.
3. సమాజంలోని సాంఘిక మార్పును వివరించుటకు పరెటో సిద్ధాంతంలోని శ్రేష్టుల పరిభ్రమణ (circulation of elites) సంబంధమును తెలపండి.

పాఠం - 13

# మార్గదర్శక ఆలోచనాపరులు

## మాక్స్ వెబర్ : ఆదర్శ నమూనాలు, సామాజిక శాస్త్రాల మెథడాలజి

### 13.0 లక్ష్యం :

ఈ పాఠం చదివిన తరువాత మీరు ఈ విషయాలు గురించి తెలుసుకుంటారు.

* మాక్స్ వెబర్ యొక్క ఆదర్శ భావన, మెథడాలజీ గూర్చి విద్యార్థికి పరిచయం చేయడం
* వెబర్ రచనలోని సామాజిక చర్య నమూనా వివరణ, ప్రాముఖ్యతను తెలియజేయడం.

**విషయసూచిక :**


13.1 పరిచయం

13.2 మానవీయ శాస్త్రాల మెథడాలజీ

13.3 సామాజిక చర్య యొక్క ఆదర్శ భావన నమూనా

13.4 కఠిన పదాలు

13.5 నమూనా ప్రశ్నలు

13.6 చదువదగిన గ్రంథాలు


### 13.1 పరిచయం :

ఈ యూనిట్లో సామాజిక శాస్త్రానికి ఆద్యులైన, మూలపురుషులలో ఒకరైన మాక్స్ వెబర్ (1864- 1920) రచనలను విద్యార్థికి పరిచయం చేయడం జరుగుతుంది. మొదటి పాఠం తొలిభాగంలో ఆదర్శనమూనాలను గూర్చి మరియు మానవీయ శాస్త్రాలలో ఆదర్శనమూన భావనల ప్రయోజనాల వాడకాన్ని గూర్చి వివరించడం జరుగుతుంది. మొదటిపాఠం మలిభాగంలో సామాజిక శాస్త్రాలలో మెథడాలజి గూర్చి వెబర్ భావనలను తెలియజేయడం జరుగుతుంది. మాక్స్‌వెబర్ సంపద కల్గిన కుటుంబంలో జన్మించాడు. లా, ఆర్థిక శాస్త్రాలలో మాక్స్‌వెబర్ విశేషమైన ట్రెయింగ్‌ను తర్ఫీదును పొందాడు. అతని తండ్రి జర్మనీ దేశరాజకీయాలలో నేషనల్ లిబరల్ పార్టీలో చురుకుగా పాల్గొనే వాడు. 1893 లో వెబర్ ఫ్రైయిర్ బర్గ్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్‌గా నియమింపబడి, ఆ తర్వాత హెడిల్ బర్గ్ విశ్వవిద్యాలయాలలో చేరాడు. 1900 లో వెబర్ మానసికంగా దెబ్బతిని విద్యావ్యాసంగాలను మాని వేశాడు. ఈ దశలో వెబర్ యునైటెడ్ స్టేట్స్ దర్శించాడు. ఆ టూర్ అతనికి ఎన్నో వ్యాసాలు, పుస్తకాలు వ్రాయడానికి ఊపును, ఉత్సాహాన్ని ఇచ్చింది. మానవీయ శాస్త్రాలలో మెథడాలజీ ప్రొటెస్టెంట్ ఎథిక్స్ మరియు కాపిటలిజమ్ స్పిరిట్ మీద వ్యాసాలు ఈ సందర్భంలో వ్రాశాడు. ఇంకా ఫాక్టర్ రాజకీయ అంశాలను అధ్యయనం చేసాడు. టానీస్, సిమ్మేల్‌తో కలిసి జర్మన్ సోషియాలజికల్ సొసైటీని స్థాపించాడు. వెబర్ జాతీయవాది అయినప్పటికీ , జర్మనీ నాయకుల పాలసీలను, యుద్ధాన్ని వ్యతిరేకించాడు. స్వేచ్ఛారాజకీయ వ్యవస్థని అభిలాషించాడు. 1918-29 లలో వెబర్ జర్మనీ రాజకీయాలలో చురుకుగా పాల్గొన్నాడు. 1919 లో

వర్సైల్స్‌శాంతి సమావేశానికి వెళ్ళి ఆ ప్రతినిధి బృందానికి సలహాదారుగా ఉన్నాడు. 1915-20 లలో వెబర్ తన రచనలు పూర్తి చేసాడు.

* రెలిజియన్ ఆఫ్ చైనా,

* కన్ఫ్యూసియానిజమ్ అండ్ టావోజిమ్ 1915 లో

* ది రిలిజియన్ ఆఫ్ ఇండియా

* ది సోషియాలజి ఆఫ్ హిందూఇజమ్ బుద్ధిజమ్ 1916- 1917లో ఏన్షియంట్ జూడాయిజమ్ 1917లో ప్రకటించబడ్డాయి.

* 1920 జూన్ 14న వెబర్ కాలధర్మం చెందాడు.

మొదటి నుంచి వెబర్ కు మానవుల చర్యలను, మానవుల మధ్య సంబంధాలను శాస్త్రీయబద్ధంగా విశ్లేషించే అవసరం గూర్చి, ఎంతో ఆసక్తి ఉండేది. వెబర్ ప్రకారం మానవ ప్రవర్తనకు సంబంధించిన శాస్త్రీయ అధ్యయనాలు, వివరణలు సైంటిఫిక్ ఎనాలసిస్ కొరకు ఒక అంశంగా చేర్చవలెను. వెబర్ దృష్టిలో సమాజశాస్త్రంలో వ్యక్తి జ్ఞానం, ఆలోచనాస్రవంతి వ్యక్తి చర్య అవగాహనను అనుసరించి ఉంటుంది. సమాజ శాస్త్ర సైంటిఫిక్ ఎనాలసిస్ యొక్క కేంద్రబిందువు లేక ప్రధానవాస్తవం, వెబర్ ప్రకారం చర్య, కొలత అనేవాటి మిశ్రమమైన లక్షణాలే. సమాజశాస్త్రం ఒక సైన్సు. ఆ సైన్సు సామాజిక చర్యను గూర్చిన వివరణాత్మకమైన అవగాహనద్వారా చర్య యొక్క కోర్సు ఫలితాలను వివరించేదిగా వెబర్ సామాజిక శాస్త్రాన్ని నిర్వచించాడు. వెబర్ పెట్టుబడిదారీ విధానాన్ని పుట్టుకను గూర్చి తెలుసుకోవడానికి ఎంతో ఆసక్తి చూపి, కృషి చేసాడు. వెబర్ ఆధునిక ప్రపంచ ప్రత్యేక లక్షణం గూర్చి మరియు ఆ ప్రత్యేక లక్షణంతోనున్న ఆధునిక ప్రపంచం పెంపొందడానికి పెట్టుబడిదారీ విధానం యొక్క మహత్తర పాత్రలను గూర్చి కన్విన్స్ అయ్యాడు.

క్రొత్త ప్లేటోనిజమ్ , డిల్తీయొక్క హిస్టోరిసిస్మ్ - సామాజిక తదితర అంశాల ఎనాలసిస్ లో చరిత్ర సోర్స్‌ను పరిగణలోకి తీసుకునే విధానం- మరియు కెనిటియన్ మిటాఫిజిక్స్ అనే సిద్ధాంతాల మిశ్రమ ప్రభావం, వెబర్ యొక్క మహత్తర విశేష సామాజిక సిద్ధాంతాభివృద్ధికి ఐడియల్ టైప్ సిద్ధాంతానికి- దోహదం చేసింది. 1904 లోని వ్యాసంలో ఈ క్రింది విధంగా వెబర్ పేర్కొంటాడు. "ఎకనమిక్ థియరీలో స్వేచ్ఛా పోటీ , రేషనల్ ప్రవర్తన ఉన్న మార్కెట్ లో వస్తు సముదాయ మార్కెటింగ్ యొక్క ఐడియల్ పిక్చర్ నిస్తుంది. ఈ భావనాధోరణి కొన్ని సంబంధాలను, ఘటనలను అంతర్గత పొందికున్న వ్యవస్థగా తలంచబడుతుంది. మార్కెట్ వాస్తవ పరిస్థితిని ఐడియల్ టైప్ రిఫరిన్స్‌తో అర్థంచేసుకోవచ్చు. "

వెబర్ చరిత్రకారుడు వెబర్‌కు సాంస్కృతిక సందర్భాలలో సాంస్కృతిక విభాగాల మీద బాగా ఆసక్తి ఉంది. వెబర్‌కు సామాజిక దిగ్విషయాలమీద, దాని జనరల్ వివరణలమీద ఆసక్తి వెబర్ అనుసరించాడు. ఆదర్శనమూనా ద్వారా వాస్తవ పరిస్థితిని అధ్యయనం చేయడానికి వినియోగించాడు.

వెబర్ ప్రకారం ఏ శాస్త్రీయ విధానమైనా మొత్తం వాస్తవాన్ని యధాతదంగా, దృగ్విషయాలలో నున్న సర్వకోణాలను సంపూర్తిగా అవగాహన చేసుకోలేదు. అన్ని శాస్త్రాలు సెలక్టు చేసుకొంటాయి. భావన మోడల్ ను నిర్ణయించుకొనేటపుడు సోషల్ సైంటిస్టు తోచని స్థితిలో ఉంటాడు. సోషల్ సైంటిస్టు యొక్క భావనలు జనరల్‌గా ఉన్నపుడు వాటిల్లో అసమానమైనవి, ప్రత్యేకమైన వాటిని వదిలేసే అవకాశముంది. ఒకవేళ అతను సాంప్రదాయకమైన భావన ఉపయోగిస్తే దృగ్విషయాన్ని స్పెషల్, ప్రత్యేకంగా చేస్తే,

అప్పుడు సంబంధిత దృగ్విషయంతో పోలిక చేయడం కుదరదు. ఈ క్లిష్టపరిస్థితి నుంచి తప్పుకొనే మార్గాన్ని ఆదర్శ భావన నమూనా కల్పిస్తుంది.

సామాజిక చర్య అధ్యయనంకు వెబర్ భావననుసరించి ఆదర్శ నమూనా భావన కావాలి. వెబర్ దీన్ని కవినూత్న పరిశోధనగా భావించలేదు, పైగా సైంటిఫిక్ స్టడీలో నిత్యం, మామూలుగా వాడే ప్రొసీజర్‌గా పరిగణించాడు.ఈ ప్రొసీజర్‌ను తన ముందువారి నుండి ప్రత్యేకంగా కార్ల్‌మార్క్స్ రచనలనుండి తీసుకొన్నాడు. ఈ విషయం వెబర్ కృతజ్ఞతతో ఒప్పుకొంటాడు. పరిశోధకుని దృష్టిలో ఆ సంస్కృతిలో విలువల ఆదర్శనమూనా భావన తయారీలో ప్రవేశించవచ్చు.

షిల్స్ మరియు ఫిన్‌చ్ ప్రకారం ఆదర్శనమూనా భావన అంటే ఒకే ఆలోచనాధోరణీ లేక అనేక ఆలోచనావిధానాలను మరియు వివిధ గొప్ప దృగ్విషయాలను సమన్వయం చేసే ప్రత్యేక దృష్టితో ఎరేంజ్ చేయబడ్డది.

ఆదర్శభావన యధాతదంగా ఉన్నా వాస్తవానికి అచ్చుగుద్దినట్లు ప్రతిగా దీటుగా ఉండదు. కాని కొద్దిగా ఆవలకుంటుంది. రియాలటీ తో కూడిన విభాగాలతో నిర్మితమై సంక్షిప్తంగా రూపొందుతుంది. నిజానికి, ఈ స్థితి రియాలటీలో ప్రొటెస్టెంట్ ఎథిక్ యొక్క ఎంపరిక్ రూప్సగాని ఆదర్శవంతమైన ప్రాఫెట్‌గాని, సమ్మోహన కెరిస్మాటెక్ నాయకుడు గాని ఎప్పుడూలేర్లు.

ఆదర్శభావన నమూనా పరిశోధకునికి పరికల్పన ఏర్పరచుకోవడానికి దోహదం చేస్తుంది. ఆదర్శభావన నమూనా జరిగిన ఈవెంట్‌తోటి పరిస్థితులతో ఫలితాలతో సంబంధం ఏర్పడేటట్లు చేస్తుంది. ఆధునిక పెట్టుబడీదారీ విధానం మతపునాదులు అధ్యయనం చేయాలని భావించినపుడు రిఫర్మిషన్ కాలంలో పెంపొందిన కాల్వినిజమ్ ప్రిస్ బైటీరియనిజమ్ లక్షణాలలో నున్న ప్రొటెస్టెంట్ మతంను ఆదర్శ భావన నమూనాగా రూపొందించుకోవాలి. అపుడు 17 వ శతాబ్దంలో ఇంగ్లండులోని ప్రొటెస్టెంట్స్ నమూనా పోలి ఉన్నాడా లేక తేడాగా ఉంది అనే అంశం నిర్ణయించవచ్చు . ఈ విధమైన నమూనా ద్వారా ప్రొటెస్టెంట్ కాథలిసిజమ్‌లను అనుసరించిన వారిని కూడా విభజింపవచ్చును.

జూలియన్ ఫ్రూయన్డ్ ప్రకారం ఆదర్శ నమూనా భావన మన మనోగత భావన కొక పద్ధతి చూపిస్తుంది. ఈ పద్ధతితో నిజమైన అభివృద్ధిని మరియు వాస్తవ పరిస్థితిలో ముఖ్యమైన భాగాలను వివరించవచ్చు.

ఆదర్శ భావన నమూనా సామాజిక ఎనాలసిస్‌కు అవసరం అయిన స్టాటిస్టికల్ యావరేజ్ తో విభేదిస్తుంది. ఆదర్శనమూనా భావన ప్రత్యేకమైన నియమావళి ప్రవర్తనా పద్ధతికి ప్రాముఖ్యతనివ్వడానికి అడ్డం పడుతుంది.

ఆదర్శ నమూనా భావన పరికల్పినగాదు, అదొక పనిముట్టు. ఆ పనిముట్టు చారిత్రిక ఘటనలను, పరిస్థితి వివరించడానికి ఉపకరిస్తుంది. దానికి సంక్షిప్త భావనలు, నిర్వహింపబడిన స్టాండర్డ్స్ కావాలి. ఆదర్శ నమూనా భావన వాస్తవాన్ని వివరించేదిగాదు. కాని అది ఆ వివరణకు స్పష్టతతో గూడిన ఎక్స్‌ప్రెషన్‌కు మార్గం సుగుమం చేస్తుంది. క్లుప్తంగా ఆదర్శ నమూనా భావన పరికల్పనగాదు, యావరేజ్ గాదు, వాస్తవ వివరణగాదు, పైగా మోడల్ కూడా గాదు. వేటినైతే పరిశోధకుడు దృగ్విషయం యొక్క లక్షణాలని భావిస్తాడో వాటిని మరియు వాస్తవ పరిస్థితిలో గమనించలేని వాటిని తెలియజేస్తుంది ఆదర్శ నమూనా భావన.

వెబర్ యొక్క మూడు విధాలయిన ఆదర్శ నమూనా భావనలను వాటి సారాన్ని బట్టి విభజింపవచ్చు. అబ్యు వాస్తవాన్ని వెబర్ ఆదర్శ నమూనా భావనా పోలి ఉండదు. కాని, ఒక అడుగు ఆవల ఉంటుంది. ఆ ఆదర్శ నమూనా భావన వాస్తవాంశాల నుంచి, లాజికల్, క్లుప్తంగా నిర్మించబడిందే కాని, అతీత శక్తుల మీద నమ్మకాల ఆధారంతో గాదు.

వెబర్ ప్రకారం రేషనలైజేషన్ అంటే ఊహకందని, మర్మమైన శక్తుల పాత్ర కాకుండా, ఒకే ప్రిన్సిపల్ ద్వారా అన్నిటినీ లెక్క ప్రకారం సాధన పొందడం. అతీతశక్తుల మీద నమ్మకమున్న ఆది మానవుడిలాగ మంత్ర, తంత్రాలతో తోడ్పాటు తీసుకోనక్కర్లేదు.

వెబర్ ప్రకారం రేషనలైజేషన్ అంటే పశ్చిమదేశాల సమాజాల సంస్కృతిలో పెంపొందిన సైంటిఫిక్ స్పెషలైజేషన్ మరియు టెక్నాలజీ రేషనలైజేషన్ వెబర్ పరిపూర్ణతకు ప్రయత్నించడం, జీవిత విధానం నాగరితపరచడం, మెరుగు పరచడం, మరియు బాహ్యప్రపంచం పై ఆధిపత్యం వహించడంగా వివరిస్తాడు. నమ్మకాలలో మార్మికత్వం లేకుండా, సెక్యులర్ ఆలోచనలు, నమ్మకాలు రేషనలైజేషన్ కు ప్రధానమైనవి. రేషనలైజేషన్ లో చట్టాలు, వ్యవస్థలు క్రమపద్ధతిలో ఉంటాయి.

ఆధునిక పశ్చిమదేశాల సమాజాలలో రేషనలైజేషన్ లక్షణాలు జ్యుక్రియేషన్ చర్యలలో- ఈ అంతిమ ఆశయాల సాధన చర్యలలో- నిక్షిడీకృతమై ఉంటాయి. అందుకు రేషనలైజేషన్ పరిధి ఆర్థిక, రాజకీయ, మతపర వ్యవస్థలకు కూడ విస్తరించబడింది. వెబర్ రేషనలైజేషన్ భావనను అతని సామాజిక చర్యలు, వివిధ ప్రక్రియలు, వ్యవస్థలు, సంస్థల అధ్యయనాల్లో వినియోగించాడు. రేషనాలిటీని వెబర్ సైంటిఫిక్ పరిశోధనలో రీతిగా, మోడ్‌గా విధానంగా వాడారు. వెబర్ రేషనాలిటీని తన రచనల్లో రెండు ప్రధాన మార్గాలలో, విధానాలలో వాడాడు, చర్చించాడు.. వాటిని ఈ క్రింది విధంగా చెప్పవచ్చు. (a) రేషనాలిటీ ప్రక్రియగా సమాజం (b) అనుపూర్వక పరికరంగా రేషనాలిటీ.

**(a) రేషనాలిటీ ప్రక్రియ:** కొద్దిస్థాయిలో, పాతవిధానాలతోనున్న వివేకత్వం, నూత్న, అధికమైన వివేకత్వస్థాయికి, రేషనల్‌స్థాయికి పరివర్తన చెందుతుంది. ఈ ప్రక్రియను రేషనలైజేషన్ గా వెబర్ అంటే రీజన్ చరిత్రలో ప్రముఖపాత్ర వహిస్తుంది. ప్రొటెస్టెంటానిజమ్, కాపిటలిజమ్ మరియు బ్యూరోక్రసీ అనేవి రేషనలైజన్ యొక్క క్రమమైన పద్ధతులు.

**(b) అనుపూర్వక రేషనాలిటీ:** రేషనాలిటీని వెబర్ పరిశోధనా పరికరంగా, సిద్ధాంతంగా, ఎంక్వైరీ ఎత్తుగడగా కూడా భావిస్తాడు. అతని ఆశయం ఏమిటంటే వివిధ వ్యవస్థల పద్ధతుల, ప్రక్రియల లాజిక్‌ను అవివేకత్వంతో లేక ఇర్రేషనల్‌గా ఉన్నప్పటికీ నాన్ రేషనల్‌గా ఉన్నప్పటికీ సంపూర్తిగా వివరించడం. ఈ విధంగా ఉన్న రేషనాలిటీ అనేది ఒక ఎంక్వైరీ విధానం. ఆ విధానం రీజన్‌ను, కారణాన్ని సామాజిక అభివృద్ధిలో కనిపెడుతుంది.

వెబర్ మూడు విధాలైన ఆదర్శభావన నమూనాలను అభివృద్ధి చేస్తాడు. వాటిని సారాంశం దృష్టిలో ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు .

(1) చారిత్రక వివరాలతో గూడి ఆదర్శ భావన నమూనా. ఈ ఆదర్శ భావన నమూనా ఆధునిక పశ్చిమనగరం ప్రొటెస్టెంట్ ఎథిక్స్, ఆధునిక పెట్టుబడీదారీ విధానం లాంటి ప్రత్యేకతతో కూడిన చారిత్రక సత్యాలను పరిశోధిస్తుంది, తెలియజేస్తుంది.

(2) బ్యూరోక్రసీ, ఫ్యూడలిజమ్ లాంటి సంస్కృతీ చారిత్రక సందర్భాలతో నున్న చారిత్రక వాస్తవాలను పరిశోధిస్తుంది, తెలియ బరుస్తుంది.

(3) ప్రత్యేక ప్రవర్తనను పునర్నిర్మించే విధానాన్ని రేషనలైజ్ చేసేది మూడో ఆదర్శభావన నమూనా. ఆర్థిక సిద్ధాంతాల ప్రతిపాదనల వివరాలు ఈ ఆదర్శ భావన నమూనాతో ఉంటాయి.

ఆదర్శ భావన నమూనా వాడకంలో ఈ క్రింది లోటుపాట్లు జరగవచ్చు .

(I) వాస్తవసత్యాల దృష్టిలో ఆదర్శ భావన నమూనా నిర్మించేటపుడు కన్ఫ్యూజ్ కావచ్చు.

(II) సేకరించిన డేటాననుసరించి ఆదర్శ భావన నమూనాను ఫిట్ చేద్దామనుకోవడం

(III) పరికల్పన వాస్తవ శక్తుల రూపం దాల్చవచ్చు.

పైన చెప్పిన ప్రమాదాలను తప్పించుకొంటే ఆదర్శ భావన నమూనా చాలా ప్రయోజనకరమైన పనిముట్టు. ఆదర్శ భావన నమూనా గతాన్ని అభివృద్ధి చెందుతున్న దశలను వివరించే నమూనాగా నిర్మించవచ్చు. ఆదర్శ భావన నమూనాను పరికల్పనగా రూపొందించవచ్చు.

సృజనాత్మకతతో గూడి ఉన్న వెబర్ యొక్క రెండు ప్రధాన భావనా ధోరణులు కలవడం వల్ల వర్స్‌టెహెన్ మరియు కాజుయల్ వివరణ ఆదర్శ భావన నమూనా రూపొందింది.

## 13.2 మానవీయ శాస్త్రాల మెథడాలజీ :-

వెబర్, భౌతిక మానవీయ శాస్త్రాల ఆశయాలు ఒకే విధంగా ఉంటాయనే పాజిటివిస్ట్ వాదనను, తిరస్కరించాడు. వ్యక్తిని బయట ప్రవర్తనను బట్టీ గాక, వ్యక్తి ప్రవర్తన వెనుకనున్న హేతువును, ఆలోచనను, మోటివ్‌ను బట్టి కూడా అతని ప్రవర్తనను అవగాహన చేసుకోవచ్చని వెబర్ తలంచాడు. వెబర్ జర్మనీ హిస్టారిసిస్ట్ సిద్ధాంతమైన మానవుల చర్యల గూర్చిన విశ్లేషణను తిరస్కరిస్తాడు.

వెబర్ ప్రకారం సైన్సుమెథడ్ దాని అంశాలు వ్యక్తులుగాని, వస్తువులు గాని, సారాన్నిబట్టిగాని, జనరలైజేషన్ బట్టిగాని రూపొందుతుంది. భౌతిక శాస్త్రాల, మానవీయ శాస్త్రాల మధ్య తేడాలు పరిశోధకుని ఆకాంక్షలు, ఆసక్తులను బట్టి ఉంటాయి గాని, మానవచర్యల సైంటిఫిక్ అధ్యయనం నుంచి పెంపొందిన సూత్రాలు అప్లై చేయలేకపోయి ఉన్నందువల్ల గాదు. భౌతిక, మానవీయ శాస్త్రాల మధ్య తేడా పరిశోధనా పద్ధతులలో నున్న తేడా వల్ల ఏర్పడ్డ తేడాగాదు. ఆ తేడా కేవలం పరిశోధకుని అభిలాషలవల్ల పెంపొందింది.

రెండు విధాలైన సైన్సులు వాస్తవాంశాలనుండి సారాన్ని, పొందుతాయి. పైగా, భౌతిక, మానవీయ శాస్త్రాలలో ఎన్నిక, సెలక్షను ఉంటుంది. ప్రకృతిలో, చరిత్రలో వాస్తవాలు కోకొల్లలు. సంపూర్తి వివరణ ఏ శాస్త్రాలలోనైనా ఫెయిలవుతోంది. ఫిజిక్స్‌లో కూడా, భవిష్యత్‌ను అన్ని వివరాలతో నిర్ధారణ చేయడం అసాధ్యం.

ఏ సైంటిఫిక్ మెథడ్ అయినా వాస్తవాంశాల నుంచే సెలక్టు చేసుకోవాలి. సామాజిక శాస్త్రవేత్త యొక్క జనరలైజేషన్స్ వాస్తవాంశాల అధ్యయనం నుంచి పెంపొందుతాయి. నిర్ధారించబడు వ్యక్తుల చర్యను కేస్‌ల పరిగణించబడుతాయి. అవి జనరల్ సూత్రీకరణలలో మిళితం అవుతాయి. వ్యక్తిగత పూర్వకమైన పద్ధతిలో జనరల్ అంశాలను అశ్రద్ధచేసి, చారిత్రాత్మకమైన పాత్రధారుల ప్రత్యేకమైన లక్షణాలకు ప్రాధాన్యతివ్వడం వాటిల్లుతుంది.

సెర్చిటాపిక్ సెలక్షన్ దానిని గూర్చి వివరణ పరిశోధకుని విలువలు, ఆసక్తులననుసరించి ఉంటాయని వెబర్ భావన.

సమస్య ఎన్నుకోవడం అనేది ఎల్లప్పుడూ విలువకు సంబంధించే ఉంటుంది. అంచేత, భౌతిక, మానవీయ శాస్త్రాల ప్రొసీజర్స్‌లో ఎడతెగని బహుదూరపు అగాధంలేదు. కాని, వారు విషయగ్రహణంలో, గమనించడంలో, ఆసక్తులలో, వివరణలో విభేదిస్తారు.

వెబర్ ప్రకారం ప్రకృతిని గూర్చిన జ్ఞానం వివరాలు బయటనుంచి రావలెను. బయట వాటిల్లే ఘటనలు గమనించి ఘటనల పోలికలను నమోదు చేయగల్గుతాం. మానవచర్యలను కేవలం సీక్వెన్సీస్‌ను రికార్డు చేయడమే గాక, మానవ చర్యలు, మాటలు వెనుకనున్న మోటీవ్‌లను అర్థం చేసుకోవడం జరుగుతోంది. సమాజవాస్తవాలు అవగాహన చేసుకోదగ్గ వాస్తవాలు.

పాత్రధారులు తమ చర్యలను, ఇతర పాత్రధారుల చర్యలను వారి ప్రవర్తనకు పాత్రధారులు అపాదించే అర్థాన్ని లోతుగా పరిశీలించి అవగాహన చేసుకోవచ్చును. మానవ సమూహాల సమాజశాస్త్రానికి ఇతర శాస్త్రాలకన్నా ఒక సదుపాయం లాభం, ప్రయోజనం ఉంది. అదేమంటే వ్యక్తుల ప్రవర్తనను లోతుగా దాని అంతర్గత అర్థాన్ని, మోటివ్‌ను తెలుసుకోగల్గడం, గమనించగల్గడం. అంచేత వెబర్ సమాజశాస్త్రాన్ని, సమాజ ప్రవర్తనను అవగాహన చేసుకొని, ఆ ప్రవర్తనకు కారణాలు, ఫలితాలు, కోర్సులు వివరించగలిగే శాస్త్రంగా అభివర్ణిస్తాడు.

తొలుత చరిత్రకారులైన డ్రోసన్, డిల్తీ అనేవారితో అవగాహనతో వివరణ అనే భావన మొదలైంది. వారు ఆత్మజ్ఞానానికి రేషనల్ కర్యాకారణ వివరణ కన్నా ప్రాముఖ్యతనిచ్చారు. కాని, ఏ సిద్ధాంత వివరణ అయినా కాజువల్ వివరణగా అయితేనే ఆ వివరణ సైంటిఫిక్ ప్రతిపాదన అవుతుంది. ఆత్మజ్ఞాన అర్థాలు, వివరణలు అన్నీ ఆమోదించబడే, చెల్లుబడి అయ్యే జ్ఞానంగా సిద్ధాంతీకరణ అయిన వ్యవస్థలుగా రూపొందినపుడే వీలవుతుంది. పరిశోధకుని విలువలు, పరిశోధన యొక్క వివరణ మీద ప్రభావం చూపుతాయి అనే విమర్శకు వెబర్, పరిశోధనా వివరణల నిరూపణకు, ఋజువుకు, సబ్‌మిట్ చేయవచ్చని భావించాడు. ఇక పరిశోధనాంశం సెలక్షన్‌లో భౌతిక శాస్త్రాల పరిశోధకుడు కూడా తన విలువల ప్రభావం నుంచి తప్పుకోలేడు.

వెబర్ విలువలు పరిశోధన అనే అంశం మీద బాగా ఆసక్తి చూపాడు. పరిశోధకుని విలువ తప్పకుండా సెర్చిటాపిక్ సెలక్షన్‌ను ప్రభావితం చేస్తుందని వెబర్ నమ్మకం. పరిశోధకుడు తన నైతికత్వాన్ని అనుసరించాలి, కాని, ఈ స్థితి సామాజిక శాస్త్రాల నిష్పక్షపాతాన్ని ఋజువు చేయవు. విలువ టాపిక్ సెలక్షన్ సందర్భంలో ప్రభావం చూపుతుంది. కాని, పరికల్పన వివరణ సందర్భంలో విలువ ప్రభావం ఉండదు.

విలువ యొక్క అన్వయము, సంబంధం మొదలగు వాటిని విలువ వీటి యొక్క నిష్పక్షమైన, మధ్యస్థముగా నున్న స్థితినుండి విడిగా పరిగణించాలి. ఎందుకంటే ఆ రెండు వేర్వేరు భావనా స్రవంతులను రిఫర్ చేస్తాయి గనుక నైతికత్వ నిష్పక్షపాత స్థితిననుసరించి, సామాజిక శాస్త్రవేత్త స్వంత విలువలు పెండింగ్‌లో ఉంచి, సేకరించిన డేటాను బట్టి ప్రోసీడ్ కావాలి. స్వంత విలువలను అతడు డేటా మీదగాని, ఫలితాల మీద, తీర్మానాల మీద రుద్దకూడదు. ఒక వేళ తన విలువలకు వ్యతిరేకంగా ఫలితాలు వచ్చినా, ఏ డేటాను తప్పుగా వివరించకూడదు.

పక్షపాతరహిత విలువ మరొక అంశాన్ని కూడా రిఫర్ చేస్తుంది. అదేమంటే వాస్తవాల, విలువల మధ్య నిమిత్త మాత్రమైన లక్షణం కల్గి ఉండటం. అనుభవైక ప్రామాణ్యమున్న సైన్సు, వెబర్ ప్రకారం, ఎన్నడూ కూడా పలానిది చేయమని సలహా ఇవ్వలేదు. కాని, ఆ సైన్సు ఏమి చేయవలె, లేక ఏమిచేయగల్గి ఉందో అనే విషయం క్లారిఫై చేస్తూ సహాయకారిగా ఉండగలదు.

వెబర్ ప్రకారం శాస్త్రవేత్తలు బహుశా జరుగబోయే ఫలితాలను అంచనా వేయవచ్చు కాని, విలువతో కూడిన తీర్పులను ఇవ్వలేరు. సైన్సు, వెబర్ ప్రకారం ఈనాడు వృత్తి, వ్యాపారం అయింది. స్పెషల్ డిసిప్లైగా వ్యవస్థీకరించబడి అనేక వాస్తవాల

జ్ఞానాన్ని పొంది ఉంది. నీతిపర విలువలు భగవంతుని సంబంధించినవి అయినాయి. ఏమిచేద్దాం? అనే ప్రశ్నకు సమాధానం చెప్పగలస్థితిలో నేడు సైంటిస్టులు లేరు. మేధోపర భవిష్యత్ జోస్యం వివేకవంతమైన సముదాయాన్ని తయారు చేయలేదు. సైంటిస్టులు నాయకత్వానికి ప్రయత్నించరాదు. సైంటిస్టు సత్యాన్వేషణలో డిగ్నిటీ కనుగొంటాడు.

## 13.3 సామాజిక చర్య - ఆదర్శ భావన నమూనా:

మాక్స్‌వెబర్ యొక్క సమాజ శాస్త్ర భావనలు, సామాజిక చర్య గూర్చిన వివరమైన, విస్తారమైన సైన్సు తనకన్నా ముందున్న శాస్త్రవేత్తలు సామాజిక వ్యవస్థలమీద ఫోకస్ చేస్తే, వెబర్ చర్యలు నిర్వర్తించే వారి మీద ఫోకస్ చేసాడు. స్పెన్సర్, డుర్కేహైమ్, మార్క్స్ సిద్ధాంతాలకు భిన్నంగా, వెబర్ తనకన్నా ముందు చెప్పబడినదానికన్నా విశేషంగా మానవులు తమ చర్యలకు సామాజిక చారిత్రక స్థితిలో ఇచ్చే అర్థాన్ని గొప్పగా వివరించాడు. తమ, తమ చర్యలకు, ప్రవర్తనకు సామాజిక చారిత్రక స్థితిలో ఇచ్చే అర్థంలేకపోతే, ఆ ప్రవర్తన సమాజశాస్త్రపరిధికి ఆవలకు చెందుతుంది.

వెబరీయన్ ఆదర్శ భావన నమూనాలు నాల్గు రకాలుగా పేర్కొనబడ్డాయి. అవి (1) వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా లేక ఒక ఆశయంతో చేసే వివేకవంతమైన చర్య (2) వివేకంతో విలువలు కల్గిన చర్య (3) మానవులు ఉద్వేగభావనతో చేసే ఎమోషనల్ చర్యలు (4) వ్యక్తులు నిమగ్నమయ్యే సాంప్రదాయక చర్యలు. ఒక ఆశయంతో చేసే రేషనల్ చర్యలలో అంతిమ అశయం, మార్గం వివేకంతో ఎన్నుకోబడటం జరుగుతుంది. ఉదాహరణగా మంచి టెక్నిక్‌తో అంతిమ ఆశయంతో మంచి మార్గంలో ఇంజనీర్ వంతెనని నిర్మించడం పేర్కొనవచ్చు. విలువలతో కూడిన రేషనాలిటీలో మార్గం వివేకవంతముగా ఉంటుంది. అంతేగాని కేవలం అంతిమ ఆశయం వివేకవంతముగా ఉండదు. ఉదాహరణగా సతి సహగమనంలో భర్త చితిపైనే భార్య సహగమనం చేయడం మానవులు ఉద్వేగంతో చేసే చర్యలో కార్యనిర్వాహకులలో ఎమోషనే ప్రధానంగా ఉంటుంది గాని చర్యను గూర్చిన వివేకత్వాన్ని గూర్చిన ఆలోచనుండదు. ఉదాహరణగా మతపర కార్యకలాపాలలో పాల్గొనడం, తల్లి బిడ్డను ముద్దాడడం పేర్కొనవచ్చు. సాంప్రదాయక చర్యలు గతంనుంచి వస్తున్న ఆచారాలననుసరించి గైడ్ చేయబడతాయి. ఉదాహరణగా యూదులు, ఆర్థడాక్స్, బ్రాహ్మణులు నిర్వర్తించే చర్యలు.

సామాజిక చర్యను క్లాసిఫై చేయడం వల్ల వెబర్ ఆదర్శభావన నమూనాను కనిపెట్టడానికి వీలు కల్గింది. అంతే గాక, పశ్చిమసమాజాల చారిత్రక అభివృద్ధి ప్రక్రియను, కోర్సును అధ్యయనం చేయడానికి సామాజిక చర్యను క్లాసిఫై చేయడం వల్ల ఆధారం దొరికింది. వెబర్ పశ్చిమసమాజాల అధ్యయనానికి తన దృష్టిని (ఆశయ సాధనకు) రేషనాలిటీ మీద నిలిపాడు. వివేకత్వాన్ని రీజన్‌ను జీవితంలో వివిధ చర్యలకు, వివిధ విభాగాలకు అప్లైచేయడం అనే ప్రక్రియను రేషనాలిటీ అంటారు.

వెబర్ ప్రకారం ఆధునిక ప్రపంచం వివేకత్వం రేషనాలిటీ అనే లక్షణాన్ని ప్రధానంగా కల్గి ఉంది. వివేకత్వ లక్షణం, వివేకత్వంతో కూడిన శక్తుల అవగాహనతో, తోడ్పాటుతోనే ఆధునిక సమాజాన్ని అర్థంచేసుకోగల్గుతామని వెబర్ భావించాడు. ఆధునిక ప్రపంచం వెబర్ ప్రకారం రేషనాలిటీల లక్షణంతో కూడి ఉంది. అంతేగాక, ఆధునిక కాలంలో వ్యక్తుల చర్యలు పద్ధతైన క్యాలుక్యులేషన్ వల్ల నిర్వర్తించబడతాయి. గతంలో వ్యక్తుల చర్యలు సాంప్రదాయం అనే హేతువు మీద ఆధారపడి జరుపబడుతూ ఉండేవి. వెబర్ యొక్క పశ్చిమదేశాలేతర సమాజాల అధ్యయనాలు పశ్చిమదేశాలలో పెంపొందిన రేషనాలిటీని హైలైట్ చేయడానికి ఉద్దేశింపబడ్డాయి. కార్ల్‌మాన్ హైమ్ పేర్కొన్నట్లు మాక్స్ వెబర్ చేసిన విశేష కృషి అంతా పశ్చిమ సమాజాల నాగరికతలో రేషనలైజేషన్ రావడానికి ఏయే సామాజిక శక్తులు కారకాలు దోహదం చేశాయి అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి డైరెక్ట్ చేయబడది.

ఆధునిక సమాజంలో రాజకీయాలలో గాని, ఆర్థిక అంశాలలోగాని, లా లోగాని వ్యక్తిగత సంబంధాలలో గాని, అంతిమ ఆశయమే ప్రధానమైంది. పరిమాణమును గణించుట, రాబోవు దానిని ముందుగా తెలియజేయు, రెగ్యులారిటీ అనేవి ముఖ్యముగా రూపొందాయి.

వ్యక్తులు ఎక్కువగా లాజిక్, రీజన్, క్యాలుక్యులేషన్ మీద ఆధారపడతారు కాని సాంప్రదాయం మీద, నమ్మకాల మీద గాదు.

## 13.4 కఠిన పదాలు:

| | | |
|---|---|---|
| Idial Type | = | ఆదర్శ భావన నమూనా వెబర్ దానినే తన అధ్యయనాలకు మెధడాలజికల్ టూల్‌గా వాడాడు. సామాజిక శాస్త్రవేత్త ఉన్న వాస్తవాన్ని పోల్చడానికి వాడతాడు. |
| Value | = | విలువ |
| Vaerstenhen | = | అవగాహన జర్మన్ పదం |
| Wertrational | = | విలువలతో కూడిన రేషనల్ చర్య |
| Zweerational | = | అంతిమ ఆశయం కోసం చేసిన రేషనల్ చర్య |
| Affective action | = | భావోద్వేగంతో చేసిన చర్య |
| Traditional Act | = | సాంప్రదాయకంగా చేసిన చర్య |
| Rationality | = | వివేకత్వం |

## 13.5 నమూనా ప్రశ్నలు:

**(1)** వెబర్ యొక్క ఆదర్శ భావన నమూనాను వివరింపుము.

**(2)** వివరణాత్మక అవగాహన సోషల్ సైంటిస్టుకు ఎలా ప్రయోజనకారి అవుతుంది.

**(3)** వెబర్ సామాజిక చర్య యొక్క ఆదర్శభావన నమూనా ప్రాముఖ్యతను వివరింపుము.

## 13.5 చదువదగిన గ్రంథాలు:

(1) A Short History of Sociological Thought : Alano Swing Wood

(2) Max Weber- Frank Parkinson

(3) Ideology and Development of Sociological theory

(4) Master's of Sociological Thought - Low'es Coser

(5) Sociological Theory, Its Origin and Growth- Nicholas Timosheff

(6) Main Currently in Sociological Thought- Raymond Arrow.

పాఠం - 14

# మాక్స్ వెబర్ భావనలో వర్గం, పవర్, హోదా

## 14.0 లక్ష్యం :

వర్గం, హోదా, పవర్ గూర్చిన వెబర్ భావనలు విద్యార్థి గ్రహించేలాగా వివరించడం మరియు కార్ల్‌మార్క్స్, మాక్స్ వెబర్ భావనల మధ్య తేడాను వివరించడం ఈ పాఠం యొక్క లక్ష్యం.

## విషయసూచిక :


14.1 పరిచయం

14.2 వర్గ ఆసక్తుల నుండి సముదాయ చర్య

14.3 స్టేటస్ గ్రూపులు

14.4 పార్టీలు

14.5 ముఖ్యపదాలు

14.6 నమూనా ప్రశ్నలు

14.7 చదువదగిన గ్రంథాలు


## 14.1. పరిచయం :

ఈ పాఠంలో విద్యార్థికి వర్గం, పవర్, హోదా గూర్చి వెబర్ యొక్క ఆలోచన, తలంపును పరిచయం చేయడం జరుగుతుంది. కార్ల్‌మార్క్స్ వలెగాక, మాక్స్ వెబర్ సామాజిక స్తరీకరణకు మరో రెండు ప్రమాణాలను, కోణాలను కలుపుతాడు. వెబర్ యొక్క స్తరీకరణకు మొత్తంమీద మూడు ప్రమాణాలు ఉన్నాయి. అవి 1. ఆర్థిక 2. సామాజిక 3. రాజకీయ ప్రమాణాలు. వెబర్ ప్రకారం వర్గాలు, సమూహాలు, పార్టీలు ఈ మూడు ప్రమాణాల ననుసరించి స్తరీకరణ చెందుతాయి. వెబర్ స్తరీకరణ పునాదిని, ఆధారాన్ని విస్తృతపరిచాడు.

నిజానికి వెబర్‌కు చిన్నతనం నుంచి కూడా వర్గతత్వం వర్గ చేతనత్వం స్థాయి, పవర్ మొదలగునవి విశదమైన అంశాలేగాని, నూత్నమైనవికాదు. స్తరీకరణ, రాజకీయాలు, ఆర్గనైజేషన్ లాంటి విషయాల ఎడల వెబర్‌కు ఆసక్తి మెండు. ఎవరైతే ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక అంశాలలో ఆసక్తులు ఒకేవిధంగా కల్గి ఉంటారో వారంతా సామాజిక సంబంధాలు కల్గి ఉంటారని వెబర్ తలంచాడు. ఆ తరహా, సంబంధాలున్న సమూహాలు, గ్రూపులు వేరే ఆసక్తులుగల సమూహాలతో విభేదిస్తాయి.

కాలిన్స్, మాకోవిస్కీ స్తరీకరణను గూర్చి వెబర్ భావనను ఈ క్రింది విధంగా వర్ణించారు. ఆదొక గ్రూపు తయారీకి వివరించే సిద్ధాంతమేగాక, వివిధ వ్యక్తులు ఐక్యతా సమూహాలుగా తయారయ్యే పరిస్థితులను గూర్చి వివరించే హైపోథీసిస్ కూడా.

వెబర్ కేవలం కార్ల్‌మార్క్స్ వర్గ సిద్ధాంతానికి తిరస్కరించడమేగాక, వర్గసిద్ధాంతాన్ని పూర్తి వివరణ ఇచ్చి, వెబర్ ఆ సిద్ధాంతానికి సామాజిక రాజకీయ ప్రమాణాలు, కోణాలు కలిపి, స్టేటస్ గ్రూపులు, పార్టీలు అనే నూత్న భావనను ప్రవేశపెట్టాడు.

వెబర్ సామాజిక ఆర్థిక, రాజకీయ వ్యవస్థలకు సరిపడు వర్గం, స్థాయి, పవర్ అనే మూడు కోణాలను, ప్రమాణాలను స్తరీకరణ అంశంలో విశదపరుస్తాడు.

వెబర్ వర్గాన్ని కొంతమంది వ్యక్తులు వర్గస్థాయిని, క్లాస్ స్టేటస్‌ను పొంది ఉండటంగా నిర్వచించాడు. వర్గస్థాయి అనగా (ఎ) వస్తుసముదాయాన్ని పొంది ఉండే స్థితి (బి) జీవిత బాహ్య పరిస్థితులు (సి) వ్యక్తుల లేక సమూహాల వ్యక్తిగత, సామూహిక తృప్తి లేక నిరాశ, నిస్పృహలు పొంది ఉండే స్థితి. వస్తు సముదాయాలు, వాటి సేవలు అనే వాటి మీద వ్యక్తులు ఆధిపత్యం కల్గి ఉండటం లేక ఆధిపత్యం లేకుండా ఉండటం మీద వర్గ స్థాయి ఆధారపడి ఉంటుంది.

ఈ క్రింది విధంగా వర్గాలను విభజించవచ్చు.

1. ఆస్థి, దానిమీద హక్కులు సభ్యులు పొంది ఉండడాన్ని బట్టి ఆ వర్గం సంపద వర్గమై ఉంటుంది.

2. సేవలు వినియోగించుకొనే అవకాశం ననుసరించి ఒక వర్గం ఎక్విజిషన్‌క్లాస్ అవుతుంది.

3. సామాజిక వర్గ వ్యవస్థ వ్యక్తుల మార్పు లేదా తరాల మార్పు వర్గ స్థాయిలను పొంది ఉంటుంది.

ఈ మూడు విధాలైన క్లాస్ స్టేటస్ సంబంధాల ప్రక్రియలో, ఒకే వర్గ ఆసక్తులు గల వారి మధ్య కార్పోరేట్ క్లాస్ వ్యవస్థ పెంపొందవచ్చు కూడా.

వర్గ భావన, వర్గస్థాయి, ఒక వాస్తవాన్ని తెలియజేస్తుంది. అదేమంటే, వ్యక్తులు, సమూహం వారి ఆసక్తుల పోలికను లేక ఒకే విధమైన లక్షణాన్ని వర్గ భావన, స్థాయిలో ఉండటం అనే స్థితి. కొద్దిపాటి తేడాతో మరియు కాంబినేషన్‌తో వర్గస్థాయి వస్తు సముదాయాలు, ఉత్పత్తి విధానాలు, పెట్టుబడి, కొన్ని తరహా శక్తియుక్తులు మొదలగు వాటి మీద ఆధిపత్యం పొందినప్పుడు కల్గుతుంది. నేర్పరితనం లేని, ఆస్థిపాస్థులు లేని, నిలకడ ఆదాయంలేని ఉద్యోగస్థులు ఖరాఖండిగా ఒకే వర్గస్థాయిలో ఉంటారు. వర్గస్థాయి మార్పు వాటిల్లినప్పుడు, వ్యక్తి వేరే వర్గానికి చెందుతాడు. అంచేత, సామాజిక వర్గాలు సాపేక్షమైనవి.

ఎక్కడైతే కొందమంది స్టాఫ్ శారీరక లేక మానసిక వత్తిడి పద్ధతులు వినియోగించి ఆర్డరు అమలు చేస్తారో అక్కడ 'లా' నెలకొంటుంది. లీగల్ వ్యవస్థ పవర్‌ను ఆర్థిక తదితర అంశాలను నిర్ణయిస్తుంది. పవర్ అంటే ఒక వ్యక్తి లేక వ్యక్తులు, ఇతరుల ఇష్టా ఇష్టాలతో నిమిత్తం లేకుండా, తమ అభీష్టాన్ని అమలు చేసే చర్యలో ఇష్టం లేని వారిని కూడా పాల్గొనేటట్లు చేయగలగడం. ఆర్థికంగా ఏర్పడే పవర్, పై చెప్పబడిన పవర్ లాంటిదిగాదు. ఆర్థిక పవర్ ఇతరేతర పవర్ పరిస్థితి ఫలితంగా రావచ్చు. అన్ని రకాల పవర్‌లు సామాజిక గౌరవాన్ని, మర్యాదను ఇవ్వవు. కేవలం ఆర్థిక పవర్, డబ్బుపవర్ సమాజంలో గౌరవ మర్యాదలకు బేసిస్‌గాదు. అలాగే, పవర్ మాత్రమే సమాజ గౌరవ మర్యాదలకు బేసిస్‌గాదు. ఒక్కొక్కప్పుడు సామాజిక గౌరవ మర్యాదలు, రాజకీయ, ఆర్థిక పవర్‌కు బేసిస్ కావచ్చు. పవర్, గౌరవం లీగల్ ఆర్డర్ వల్ల రూఢీగా ఏర్పడుతుంది గాని; పవర్, గౌరవానికి అదొక్కటే ప్రథమ సోర్సుగాదు. లీగల్ ఆర్డర్ ఒక కారకం మాత్రమే. అది పవర్‌ను మర్యాదను పెంపొందేటట్లు దోహదం చేస్తుంది, కాని వాటిని పొందేలాగా చేయలేదు.

ఒక సముదాయంలో లేక నివాస ప్రాంతంలో సామాజిక గౌరవం పంపకాన్ననుసరించిన పద్ధతిని సామాజిక ఆర్డర్ అంటారు. సామాజిక ఆర్డర్ ఆర్థిక ఆర్డర్ రెండూ లీగల్ ఆర్డర్‌కు సంబంధం కల్గి ఉంటాయి. కాని సామాజిక మరియు ఆర్థిక ఆర్డర్ అలాంటి సంబంధం కల్గి ఉండవు. ఆ వస్తు సముదాయాలు, సేవలు పంపకం చేసిన విధానాన్ని వాడే విధానాన్ని ఆర్థిక

ఆర్డర్‌గా, సామాజిక ఆర్డర్ ఆర్థిక ఆర్డర్‌ననుసరించి కండీషన్ కాబడుతుంది. పైగా దానిమీద ప్రభావం కల్గి ఉంటుంది. వర్గాలు, అంతస్థు, సమూహాలు, పార్టీలు కమ్యూనిటీలోని పవర్ పంపక లక్షణాలుగల దృగ్విషయం. వర్గాలు సముదాయాలు కావు. కాని, అవి సముదాయ చర్యలకు కావల్సిన ఆధారాలకు ప్రాతినిధ్యం వహించవచ్చు. ఈ క్రింది లక్షణాలున్నప్పుడు వర్గాలున్నట్లు చెప్పవచ్చు.

1. అనేక మంది వారి జీవిత అవకాశాలలో ఒకే విధమైన కంపోనెంట్ కల్గి ఉండటం

2. ఈ కంపోనెంట్ వస్తు సముదాయాలు పొందడంలోనూ మరియు ఆదాయ వనరులు పొందే అవకాశంలోనూ, ఆర్థిక ఆసక్తులకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

3. లేబర్ మార్కెట్లు, వస్తువుల మార్కెట్లు ఉన్న స్థితిగతులలో ప్రాతినిధ్యం వహించడం

ఈ అంశాలు వర్గ స్థితిని రిఫర్ చేస్తాయి. ఉన్న ఆర్థిక వ్యవస్థలో వస్తు సముదాయ సప్లైకి ఒక విధమైన అవకాశం, పవర్ కల్గి ఉండటం లేదా ఆదాయంకోసం నేర్పరితనంతో ఉండడం లేదా వస్తు సముదాయాలు అమ్మడానికి పవర్ లేకపోవడం అనే అంశం వర్గ స్థితిపొంది ఉంటుంది. ఒకే వర్గస్థితిలోనున్న వ్యక్తుల సముదాయాన్ని వర్గం అంటారు.

వ్యక్తులు ఆస్థికల్గి ఉండటం, దానిని మార్పిడి చేసుకొనే అవకాశం, హక్కు పొంది ఉండటం అనే స్థితినుంచి లైఫ్‌చాన్సస్, జీవిత అవకాశాలు ఏర్పడుతాయి. ఈ విధమైన జీవిత అవకాశాల పంపకం కొంతమందికే గుత్తాధిపత్యం కల్పిస్తుంది. ఈ విధమైన పంపకం కొంతమందికి ధరలు విషయంలో ఆస్థిలేని వారి ఎడల అధికశక్తిని ఇస్తుంది. ఈ విధమైన పంపకం ఆస్థికలవారికి తమ ఆస్థిని కాపిటల్‌గూడ్స్ రంగంలోకి మార్చుకొనే అవకాశం కల్పిస్తుంది. ఆ స్థితి ఎంటర్‌ప్రెన్యూర్ తత్వాన్ని పెంచి పెట్టుబడి నుంచి వచ్చే సమస్త అవకాశాలను ఉపయోగించుకొనే అవకాశం కల్పిస్తుంది. ప్యూర్ మార్కెట్ లక్షణాలు ఉన్నప్పుడు పైన చెప్పబడిన అంశం బుజావవుతుంది. అంచేత, ఆస్థికల్గి ఉండటం, లేకుండా ఉండటం అనేవి వర్గ స్థితులకు మౌళిక లక్షణాలు మరియు కేటగిరీలు.

వర్గ స్థితిగతులను ఈ క్రింది విధంగా విభజింపవచ్చును.

1. ప్రతిఫలాన్నిచ్చే ఆస్థి తరహానుబట్టి,

2. మార్కెట్టులో లభించే సేవలను బట్టి,

ఈ క్రింది విధంగా

(ఎ) భవనాలు, ఉత్పత్తి కేంద్రాలు, గిడ్డంగులు, వ్యవసాయభూములు

(బి) గనులమీద, పశుసంపద మీద, బానిసల మీద యాజమాన్యపు హక్కులు, ఉత్పత్తి పరికరాలు, పెట్టుబడి.

(సి) ప్రత్యేకంగా డబ్బు లేదా డబ్బుకు మారకం చేసుకొనే వీలున్న వస్తువుల మీద సర్వ హక్కులు.

ఆ విధంగానే

(ఎ) శ్రమశక్తితో చేసిన వస్తు సముదాయం అమ్ముకోగల్గి ఉండటం

(బి) ఆధిపత్యం, హక్కు కల్గిన ఇతరేతరమైన వాటి అమ్మగల్గడం

పైన పేర్కొన్న ప్రత్యేక లక్షణాలన్నీ, ఆస్థి కలవారి వర్గ స్థితిని విభజిస్తాయి. ఆస్థి కలవారు రెన్‌టియర్ వర్గానికి లేక ఎంటర్‌ప్రన్యూర్‌ల వర్గానికి చెంది ఉంటారు.

అస్థిలేనివారు వారందించే, చేసే సేవలననుసరించి విభజించబడి ఉంటారు. వర్గస్థితి చివరకు, మార్కెట్ స్థితి అవుతుంది.

పశువులను పెంచేవారు, పశుసంపద ఆసామి బానిస లేక సెర్ఫ్ మీద కూడా ఆధిపత్యాన్ని పొందడం అనేది వర్గానికి ఉదాహరణ. పశు సంపద పొంది ఉన్న సముదాయాల్లో, పశువుల మీద అప్పులుగాని, ఆయా అప్పులిచ్చే పద్ధతులు, శాసనాలు, పశువులను, బానిసలను కల్గిఉండటం., పొందడం అనేదాన్ని అనుసరించి ఉంటుంది. నగరాలలో అప్పిచ్చే మార్కెట్ వ్యవస్థలో అధిక వడ్డీ పద్ధతుల్లో అప్పిచ్చేవారి తీసుకొనే వారి మధ్య సంబంధమే వర్గ స్థితులకు బేసిస్‌గా ఉంటుంది. అక్కడ వర్గపోరాటం మొదలవుతుంది.

వస్తు సముదాయాలను స్వతగా వాడే అవకాశంలేని బానిసలు టెక్నికల్‌గా వర్గంకాదు; కాని, వారొక స్టేటస్‌గ్రూప్.

## 14.2 వర్గ ఆసక్తుల నుండి సముదాయక చర్య :

ఆర్థిక ఆసక్తి, అభిలాష వర్గాన్ని సృష్టిస్తుంది. ఆ ఆసక్తులన్నీ మార్కెట్టులో ఉంటాయి. నిజానికి, వర్గ ఆసక్తి స్పష్టతలేని భావన. వర్గస్థితి మరియు మిగతా పరిస్థితులు అలాగే ఉన్నప్పుడు, కార్మికుని ఆసక్తుల సాధన డైరక్షన్, అతని అర్హతలననుసరించి ఉంటుంది. అలాగే, ఆసక్తుల డైరక్షన్ సముదాయక చర్యననుసరించి లేక ట్రేడ్ యూనియన్ ననుసరించి ఉంటుంది. ట్రేడ్ యూనియన్ వర్గ స్థితి నుంచి పెంపొందింది. అయితే, ట్రేడ్ యూనియన్ నుంచి వ్యక్తి మంచి ఫలితాలు ఆశించవచ్చు, లేకపోవచ్చును కూడా.

సముదాయక చర్యలో వ్యక్తులకు, మనమంతా ఒకటే అనే భావన ఇమిడి ఉంది. సమాజ పరమైన చర్యలో వివేకత్వం గూడిన సర్దుబాటుతత్వం ఇమిడి ఉంటుంది. వర్గస్థితినుంచి సముదాయక లేక సామాజిక చర్య విశ్వవ్యాపితమైనదిగాదు.

సముదాయక చర్య లేక సామాజిక చర్య ఏ మేరకు, ఉద్భవిస్తుందనేది, వర్గ సభ్యుల సంస్కృతి ననుసరించి, మేధోపరిస్థితిననుసరించి ఉంటుంది. సముదాయక లేక సామాజక చర్య ఒప్పందాల పెంపుదలననుసరించి ఉంటుంది. వివిధ జీవితావకాశాలు వర్గస్థితిని లేక సముదాయక చర్య పెంపొందిస్తుంది. వర్గస్థితి ఫలితాలను గుర్తించినప్పుడు జీవితావకాశాల మధ్య తేడా లేక పోలికలు ఈ క్రింది వాటి వల్ల ఏర్పడి ఉండవచ్చని భావించవచ్చు. 1. ఆస్థిపాస్థులు పంపక స్థితి లేక 2. ఆర్థిక ఆర్డర్ వ్యవస్థ.

ప్రజలు వర్గ వ్యవస్థ మీద వివేకత్వంగాని ప్రొటెస్టుల ద్వారా రియాక్టు కావచ్చు. ఇలాంటి ప్రొటెస్టుల కూడా రేషనల్ అసోసియేషన్ ఫారంలోనే ఉండవచ్చు. మొదట తరహా వర్గ స్థితి, మధ్య యుగాలలో నగర కేంద్రాలలో వ్యాపారం, పారిశ్రామిక ఉత్పత్తుల లాభాలు పెరిగినప్పుడు పెంపొందింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం లాభాపేక్ష దృష్టితో చేయబడుతుంది. ఆధునిక ప్రొలిటేరియట్ రెండో తరహా వర్గస్థితికి ఉదాహరణ.

వర్గం దానంతట అదే సముదాయంగా రూపొందదు. వర్గాన్ని సముదాయానికి సమానంగా పరిగణించడం వాస్తవాన్ని వక్రీకరించడమే. వర్గాలు సముదాయాలు కాకున్నా, వర్గస్థితి సముదాయక స్థితి ఆధారంగా ఉద్భవిస్తుంది. సముదాయక స్థితి, వర్గస్థితిని పెంపొందించడం అనేది నిజానికి వివిధ వర్గాల సభ్యుల మధ్య చర్య కానేకాదు.

వర్కర్, ఎంటర్‌ప్రెన్యూర్‌ల వర్గస్థితిని లేబర్ మార్కెట్, వస్తువుల మార్కెట్, పెట్టుబడిదారీ ఎంటర్‌ప్రైజ్‌లలో డైరక్ట్‌గా సముదాయక స్థితి నిర్ణయం చేస్తుంది.

నెలకొనే పెట్టుబడిదారీ ఎంటర్‌ప్రైజ్ విధానంలో ప్రతి సముదాయక చర్య, వస్తు సముదాయాలను రక్షించే వీలుగా ఏర్పాట్లు కల్పిస్తుంది. అంతేగాక ఉత్పత్తి విధానాలను వ్యక్తి అమ్ముకొనే పవర్ కూడా కల్పిస్తుంది. ప్రత్యేకమైన లీగల్ ఆర్డర్ ఉండుట వల్లనే పెట్టుబడిదారీ ఎంటర్‌ప్రైజ్ నెలకొంటుంది.

ప్రతి వర్గస్థితి ఆస్థిపాస్తుల పవర్ మీద ఆధారపడి ఉన్నప్పుడు., తత్తిమా తరహా ఇచ్చి పుచ్చుకొనే సంబంధాల మూలకారకాలు నిర్మూలింపబడతాయి. ఆ విధంగా ప్రాపర్టీ పవర్ వినియోగం మార్కెట్లో ప్రముఖ పాత్ర వహిస్తుంది.

వర్గాల మధ్య వివిధ చారిత్రక దశలలో వైరం, అనేక తరహాలుగా రూపాంతరంచెందింది. ఋణ బాధ విముక్తి పోరాటం నుండి మార్కెట్‌లో పోటీతత్వానికి మరియు లేబర్ మార్కెట్‌లో ధరవరల యుద్ధానికి వర్గస్థితి పోరాటాలు మళ్ళాయి.

ప్రాచీన కాలంలోని వర్గ పోరాటాలు నిష్కళంక, స్వచ్ఛమైనవి. తొలుత అవి ఋణబాధతో నున్న రైతులచే చేతి వృత్తుల వారిచే నిర్వహించబడ్డవి. సముద్రతీర నగరాలు ఉన్న భాగ్యవంతమైన స్థితికి మిగతావి ఉన్న ఆర్థిక స్థితికి ఉన్న తేడా వల్ల ఋణం ఏర్పడ్డది, పెరిగింది. పశు పెంపకందార్ల మధ్య కూడా ఇదే స్థితి నెలకొంది. అప్పు సంబంధం వర్గ చర్యను పెంపొందేటట్లు చేసింది.

ఈ పరిస్థితితోబాటు, వాహన రాకపోకల సదుపాయం పెరిగి, నగరానికి ఆహార పదార్థాల సప్లై ఎక్కువయినప్పుడు, జీవన పోరాటం మరీ ఎక్కువైంది. ఈ విధమైన జీవన పోరాటం బ్రెడ్ లభ్యం కావడం, మరియు ఆ బ్రెడ్ ధరవరల చుట్టూ కేంద్రీకృతమైనది. ఇదే స్థితి మధ్య యుగాల వరకు నెలకొన్నది. సహజంగా, ఆస్థితిలేనివారు కృత్రిమ కొరతను సృష్టించేవారితో ఘర్షణకు సమాయత్తమయ్యారు. పూర్వం మరియు మధ్య యుగాలలో కూడా జీతభత్యాలు తగవుల గూర్చి చర్చలు జరిగాయి. చర్చలు చేసే ధోరణి ఆధునిక కాలంలో పెరిగింది. అయితే, గతంలో అవి బానిసల తిరుగుబాటుకు మార్కెట్టులో వస్తు సముదాయాలకోసం ఘర్షణలకు ద్వితీయ పాత్ర మాత్రమే వహించాయి.

పురాతన కాలంలో మధ్య యుగాలలో బీదవారు, ఆస్థిలేనివారు, మొనాపలీ ఆధిపత్యాన్ని, వస్తు సముదాయాన్ని కొని మార్కెట్‌లోకి చేరకుండా దాచిపెట్టడం, సరుకు రేటు పెంచడంకోసం, దాచిపెట్టి కృత్రిమ కొరతను సృష్టించడం మొదలైన పద్ధతులకు వ్యతిరేకంగా ప్రొటెస్ట్ చేసారు. ఈనాడు ప్రధాన సమస్య ఏమిటంటే లేబర్ ధరను, కార్మికుల వేతన నిర్ణయమే. అయితే, నేడు ఆ పరిస్థితిలో మార్పు వచ్చింది. మార్కెట్‌లోకి ప్రవేశం కొరకు పోరాటం, ఉత్పత్తికి సరయిన రేటుకోసం పోరాటం లాంటివి జరుగుతూవున్నాయి.

మార్కెట్‌లోని పరిస్థితి వల్ల ప్రభావితం అయి కండిషన్ కాబడ్డ వర్గ వైరుధ్యాలు ఉధృతమైన ధరవరల యుద్ధాలలో శత్రువులులాగా వర్గాల వారు పాల్గొంటారు. వర్గ శత్రుత్వం మార్కెట్ స్థితిననుసరించి ఉంటుంది. ఆ వర్గ శత్రుత్వం ధరవరల

యుద్ధాలలో వ్యతిరేకులుగా నేరుగా పాల్గొనే వారి మధ్య ఉంటుంది. వర్కర్ల అసమ్మతిని, శాపనార్థాలను కోపతాపాలను తట్టుకోవలసినది బాంకర్లు, షేర్ హోల్డర్స్‌గాదు, తయారీదారుడు, వ్యాపార ఎగ్జిక్యూటివ్ వాటిని భరించాల్సి వుంటుంది. నిజానికిలాభాలు షేర్ హోల్డర్లు, బ్యాంకర్లు పొందుతూ ఉన్నా వర్కర్ల అసమ్మతి నుంచి దూరంగా ఉంటారు. ఈ స్థితే చాలా సందర్భాలలో వర్గస్థితికి, రాజకీయ పార్టీల ఏర్పాటులో కీలకపాత్ర వహిస్తుంది. అనేక సందర్భాలలో స్టేటస్ గ్రూపులు ప్రొలిటేరియర్‌తో, వర్కర్లతో బూర్జువా వర్గాలకు వ్యతిరేకంగా ఎలయన్స్‌కు ఈ స్థితే తోడ్పడింది. ఎన్నో విధాలైన పాట్రియర్కల్ సోషియాలజీ ఉద్భవించడానికి ఈస్థితి వీలు కల్పించింది.

## 14.3 స్టేటస్ గ్రూపులు :

ఇవి - స్టేటస్ గ్రూపులు, సామన్యంగా సముదాయాలుగా ఉంటాయి. నిర్మాణం గాకుండా ఇవి ఉంటాయి. వ్యక్తి జీవిత భవిష్యత్ సమాజపర పాజిటివ్, నెగటివ్ గౌరవపర అంచనాను అనుసరించి ఉంటుంది. ఈ గౌరవం ఇతరేతర గుణాత్మకతతో భాగం పొంది, సంబంధం పొంది ఉండవచ్చు, మరియు వర్గస్థితి కూడా పెంపొంది ఉండవచ్చు.

వర్గ విభజనలు వివిధ విధాలుగా గౌరవ మర్యాదలతో సంబంధం కల్గి ఉంటాయి. ఆస్థి దానంతట అది హోదా, గౌరవంలాంటి అర్హతలను ఇచ్చేదానిగా గుర్తింపబడలేదు. కాని కాలవ్యవధిలో ఆస్థి అర్హతలను ఇవ్వవచ్చు. హోదా గౌరవ మర్యాదలు ఉండటం వేరు, కేవలం ఆస్థి పొంది ఉండటంవేరు.

ఆస్థి కలవారు, లేనివారు ఒకేస్టేటస్ సముదాయానికి చెంది ఉండవచ్చు. ఇరువురి సమాన హోదా అంశంలో కాలంగడిచే కొద్ది మార్పులు సంభవించి అస్థిర పరిస్థితి ఏర్పడవచ్చు.

స్టేటస్, గౌరవ ప్రతిపత్తులు, జీవిత విధానాన్ని బట్టి వెల్లడవుతూ ఉంటాయి. ఒక సర్కిల్‌కి చెందిన వారంతా, ఒక విధమైన జీవిత విధానాన్ని మెయిన్‌టెయిన్ చేస్తుంటారు. జీవిత విధానంతోబాటు, సామాజిక కలివిడిలో కొన్ని నియమాలు, కట్టుబాట్లు ఉంటాయి. ఈ కట్టుబాట్లు, నియమాలు పెళ్ళిళ్ళలో అమలయి, ఎండాగమస్ వివాహాలు పెంపొందవచ్చు. ఒక ీధిలో, పేటలో వారే సంబంధ బాంధవ్యాల నిర్వహణకు, నెరపడానికి అర్హతకల్గి ఉన్నారని అనుకోవడం, భావించడం వల్ల, ఆ ధిలో వారితోనే పరస్పర చర్యలు గడపటం, వారినే కలవడం, ఆహ్వానించడం జరుగుతూంది. ఈ తేడా ఆచరణలో ఉండుటవల్ల, మాజంలో ఫాషన్‌లాంటి పద్ధతి వర్ధిల్లుతుంది. ఇండియా బ్రాహ్మణులు, వర్జినియా తొలి కుటుంబాలు లాంటి సమూహాలు ్టటస్ గౌరవ ప్రతిపత్తులు ఆపాదించుకొంటాయి. స్టేటస్ పెంపుదల అనేది స్తరీకరణ అంశానికి చెందినదై ఉన్నది.

సోషల్ ఆర్డర్‌లోని స్తరీకరణ ఆర్థిక పవర్ పంపకాన్ననుసరించి నిలకడ స్థాయి పొందుతుంది. ఫలితాలు సంపూర్తిగా గుర్తించబడినటువంటి స్టేటస్ సముదాయం 'కాస్ట్' సంవృతకులంగా రూపొందుతొంది. స్టేటస్ తేడాలు, విభజనలు ఆనవాయితీలు, శాసనాలవల్లనే గాక మత సంబంధమైన ప్రతీకారాత్మ కార్యాల వల్ల కూడా గుర్తింపు, గారంలో పొందడం జరుగుతుంది. అంతస్తుల ఆధారంగా స్తరీకరణ చెందిన సంవృత సమాజాలలో తక్కువ స్థాయి కులసభ్యులతో ఎక్కువ అంతస్తుగల సభ్యులు తాకడంగాని, శారీరక కాంటాక్టుగాని జరిగితే అపవిత్రంగా భావించబడి దానికి ప్రాయశ్చిత్తం చేసుకోవడం జరుగుతుంది. కులానికి చెందినవారు, కులదేవతలను లేక దేవుళ్ళని అవతారాలను ఆరాధిస్తారు.

నరవర్గ తేడాలు, వివిధ సాంప్రదాయాలకు, విలువలకు సంబంధించిన తేడాలు అంతర్గతంగా ఉన్నప్పుడు, స్టేటస్ వ్యవస్థ పరాకాష్ట దశకు, చివరి దశకు చేరుతుంది. వివిధ సాంప్రదాయాలుగల సముదాయాలు ప్రక్క ప్రక్కనే నివశిస్తున్నప్పుడు కులం సాధారణంగా, మామూలుగానే ఉంటుంది.

ఈ వివిధ నరవర్గ సమూహాలు రక్త సంబంధాన్ని నమ్ముకొని, బహిర్ వివాహాలను సామాజిక సంబంధ బాంధవ్యాలను మానుకొంటారు. ఇది 'పేరయ్య' విషయంలో నిజమైంది. ఊరికి దూరంగా ఉండే కులం వారు ప్రపంచం అంతటా ఉన్నారు. వీరు సముదాయాలుగా రూపొంది ప్రత్యేక ఆచార బద్ధమైన వృత్తులు చేపట్టి, వారి సాంప్రదాయాలు, విలువల మీద నమ్మకం ఉంచుతారు. వీరు సామాన్యంగా విడిగా, సపరేట్‌గా ఉంటారు. ఈ సమూహాలు ఆర్థికంగా మిగతా సమాజానికి తప్పక కావాలి గనుక భరిస్తున్నారు. ఓర్పు వహిస్తున్నారు. (యూదులు, జపాన్‌లో ఈటా, ఇండియాలో హరిజనులు).

స్టేటస్ స్థితి సమానస్థాయిలోనున్న సమూహాలను ఎక్కువైనవిగా తక్కువైనవిగా ఉన్న సామాజిక వ్యవస్థగా మారుస్తుంది. కుల వ్యవస్థ కొన్ని కులాలకు పై స్థానాన్ని ఆపాదించి కొన్ని కులాలకు తక్కువ స్థానాన్నిస్తుంది. ప్రతి సమూహం వాటి నమ్మకాలను ఆచరిస్తూ, గౌరవ ప్రతిపత్తులు పొందుతూ ఉంటుంది.

పరువు, మర్యాదల భావనలలో స్టేటస్ సమూహాలు నెలకొని ఉంటూ ఉంటాయి. ఇలాంటి పరువు ప్రతిష్టల భావనలు భవిష్యత్ జీవితాన్ని కూడా రిఫర్ చేస్తుంది. గతవైభవాన్ని తలచుకొంటూ చెప్పుకొంటూ, సమూహాలు నేటికాలంలో నివశిస్తూ ఉంటాయి.

తక్కువస్థాయి గల సముదాయపు డిగ్నిటీ భావన భవిష్యత్‌ను ప్రస్తావిస్తూ, రిఫర్‌చేస్తూ, ప్రస్తుతాన్ని అశ్రద్ధచేస్తూ, మరొకజన్మను గూర్చి ఆశాజనకంగా ఉండే ఆలోచన చేస్తూంటుంది. భగవంతుని వద్ద ప్రత్యేక గౌరవం పొందుతూంది అనే నమ్మకంతో ఆ సమూహం ఉంటుంది.

ప్రతి స్తరీకరణకు, స్టేటస్ సరిసమానంగా ఉంటూ, అవకాశాలు, వస్తు సముదాయాలపై ఆధిపత్యం పొంది ఉండటం జరుగుతుంది. వస్తు సముదాయం మీద ఆధిపత్యాన్ననుసరించి స్టేటస్, గౌరవ ప్రతిపత్తులుంటాయి. ప్రత్యేక దుస్తులు ధరించడం, ఆయుధాలు పట్టుకొని తిరిగే అవకాశం, సంగీత సాధన చేయడం మొదలగు ప్రత్యేక హక్కులుంటాయి ఆ స్టేటస్ సముదాయానికి.

స్టేటస్ సర్కిల్‌లోనే వివాహ సమస్య ఉండనే ఉంది. స్టేటస్ సమూహంలోని ప్రధాన పదవులు పొందే అవకాశాలు కొద్దిమందికే ఉంటుంది. అలాగే వస్తు సముదాయం మీద ఆధిపత్యం స్టేటస్ సమూహానికి ఉంటుంది.

జీవిత విధానంలో స్టేటస్ గౌరవ ప్రతిపత్తుల పాత్ర అంటే స్టేటస్ సముదాయాలు ఆచార వ్యవహారాలను క్రమ పద్ధతిలో ఆచరిస్తారు. కంటిన్యూటి పోకుండా ఆచరిస్తూ ఉంటారు. స్టైలేజేషన్ స్టేటస్ సముదాయాలలో పెంపొంది ఎడతెగకుండా కాపాడబడుతూ ఉంటుంది. ఎట్టి పరిస్థితులలో కూడా, స్టేటస్ సముదాయం ప్రత్యేక లక్షణాలు వెల్లడిస్తూ ఉంటుంది. స్టేటస్ సముదాయంలోనివారు శారీరక శ్రమతో గూడిన పనులకు దూరంగా ఉంటారు.

క్లుప్తంగా చెప్పాలంటే స్టేటస్ ఆర్డర్ అనగా స్తరీకరణే. స్తరీకరణ పొందిన స్టేటస్ సముదాయానికి గౌరవ ప్రతిపత్తులు, జీవిత విధానంలో ఒక స్టైల్ ఉంటుంది. స్టేటస్ ఆర్డర్‌లో ఆసక్తిగల అన్ని సముదాయాలు డబ్బు సంపాదన గూర్చిన నటనలు రియాక్టు అవుతాయి. చాలా సందర్భాలలో రియాక్టు కావడం తీవ్రంగా ఉంటే, భయపడటం కూడా అంత తీవ్రంగా ఉంటుంది.

స్టేటస్ ఆర్డర్ నుంచి సాధారణ ప్రభావం ఏమిటంటే, స్టేటస్ సముదాయాలు మొనోపలీ పొందిన వస్తువులు స్వేచ్ఛా మార్కెట్టు పొందడం జరగదు. ప్రతిచోటా, స్టేటస్ సముదాయాలు వస్తు సంపదమీద ఆధిపత్యం పొందడం జరుగుతుంది. వర్గాలు తత్ఫలితంగా, ఉత్పత్తితో మరియు వస్తు సముదాయం పొందడంతో, స్తరీకరణ చెందితే స్టేటస్ సముదాయాలు జీవిత విధానంలో స్టైల్ మరియు లగ్జరీ వస్తువులు వాడే విధానాన్ని బట్టి స్తరీకరణ చెందుతాయి.

ప్రతి వృత్తి సముదాయం స్టేటస్ సముదాయమే. ఎందుకంటే జీవిత విధానంలో స్టైల్‌ననుసరించి సామాజిక గౌరవ ప్రతిపత్తులపై హక్కును ఆపాదించుకొంటాయి. ఆయా సముదాయాలు, వర్గాల, స్టేటస్ సముదాయాల మధ్య తేడాలు ఇదమిద్ధంగా ఉండవు. వాటిమధ్య తేడాలు ఓవర్‌లాప్ అవుతూ ఉంటాయి.

వస్తు సముదాయం పొందడం విషయంలో నిలకడ ఉంటే ఆస్థితి స్టేటస్ పరమైన స్తరీకరణకు దోహదం చేస్తుంది. ప్రతి టెక్నలాజికల్ ఫలితం, ఆర్థిక మార్పు స్టేటస్ స్తరీకరణను థ్రెటన్ చేసి బలహీనపరచిన వర్గాలను బలపరుస్తాయి. మారుతున్న ఆర్థిక స్తరీకరణ బలహీనపడినప్పుడు, స్టేటస్ వ్యవస్థలు పెరిగి, సామాజిక గౌరవ ప్రతిపత్తుల పాత్ర మళ్ళా రివైవ్ అవుతుంది.

## 14.4 పార్టీలు :

వర్గాల స్థానం ఆర్థిక ఆర్డర్‌లో స్టేటస్ సముదాయాల స్థానం సోషల్ ఆర్డర్‌లో నెలకొంటుంది. ఈ వర్గాలు స్టేటస్ సముదాయాలు పరస్పరం ప్రభావితం చేసుకొంటూ మరల ఆ రెండూ లీగల్ ఆర్డర్‌ను ప్రభావితం చేస్తాయి. లీగల్ ఆర్డర్ మరల వర్గాల స్టేటస్ సముదాయాలను ప్రభావితం చేస్తుంది.

పార్టీలు ఎల్లప్పుడూ పవర్ అనే భవనంలో ఉంటాయి. పార్టీలు చర్యలన్నీ పవర్ పొందే దిశగా, ధ్యేయంగా ఉంటాయి. పవర్ కోసం పార్టీలు సామాజిక చర్యలను ప్రభావితం చేస్తుంటాయి. పార్టీలు రాజ్యంలోనూ, సామాజిక క్లబ్బులోనూ ఉంటాయి. వర్గాలు, స్టేటస్ సముదాయాలులాగా కాకుండా, పార్టీలు చేసే సామాజిక చర్యలు ప్లాన్ ప్రకారం ఉంటాయి. పార్టీలు చేసే ఆయా చర్యలు ఒక నిర్దిష్ట అంతిమ ఆశయంకోసం జరుపబడతాయి. ఆ ఆశయం పవర్‌కోసంగాని, అనుచరుల నాయకుని గౌరవంకోసం గాని, ఏదైనా కారణం కోసం గాని ఉండవచ్చు. పార్టీ చర్యలు పైన చెప్పబడిన వాటి అన్నిటి సాధన కోసం ఒకేసారి కృషి చేయవచ్చు.

పార్టీలు సామాజీకీకరణ అయినటుపంటి వివేకత్వంగల సమూహాలలో కూడా ఉండవచ్చు. పార్టీ అనుచరుల నుంచి స్టాఫ్‌ను ఎన్నుకుంటుంది. పార్టీలు అనుచరులను ప్రభావితం చేస్తాయి. పార్టీలు వర్గస్థితి, స్టేటస్ స్థితి ఆసక్తులను ప్రాతినిధ్యం వహిస్తాయి. పార్టీలు తమ అనుచరులను వర్గం నుంచి మరియు స్టేటస్ సముదాయాలనుంచి కూడా తీసుకొంటాయి. వారు కేవలం వర్గంనుంచేగాదు, స్టేటస్ సముదాయాల నుంచేగాదు. అనుచరులు స్టేటస్‌కు వర్గానికి చెంది ఉండవచ్చు. కొన్ని సమయాలలో దేనికీ చెందని వారై ఉండవచ్చు.

పార్టీలు తాత్కాలికమైనవి కావచ్చు లేక ఎల్లప్పుడూ ఉండగలిగే వ్యవస్థ పొంది ఉండవచ్చు. పార్టీలు పవర్ కోసం ఎన్నో విధాలైన మార్గాలను అనుసరిస్తారు. హింసలతో కూడినవి లేక ప్రచారంతో కూడినవి లేక డబ్బు ప్రభావంతో కూడినవి. ఉపన్యాసాలతో కూడినవి, సూచనలతో కూడినవి. పార్లమెంటరీ బాడీలలోకి సభ్యులుగా చేరనీయకుండా చేయడం, క్రూడ్ పద్ధతులు అనుసరించడం మొదలగు అనేక రకాల వర్గాలను పార్టీలు ఆ ుసరిస్తాయి.

పార్టీలు వ్యవస్థలు సామాజిక, సామూహిక చర్యల ననుసరించి మారుతూ ఉంటుంది. సముదాయం స్టేటస్ లేక వర్గం ననుసరించి స్తరీకరణ పొందినా, పార్టీలు భిన్నంగా ఉంటాయి. మారుతూ ఉంటాయి. సముదాయంలోని ఆధిపత్య వ్యవస్థ మార్పుననుసరించి పార్టీలు మారుతూ ఉంటాయి. ఎందుకంటే, పార్టీ నాయకులు సముదాయాన్ని జయించాలనే ప్రయత్నంలో ఉంటారు గనుక. ఆధునిక కాలం ఆధిపత్య పద్ధతుల ప్రాడక్టులువారు.

పార్టీలు అధికారం ఆధిపత్యం కోసం కృషి చేస్తుంటాయి. గనుక వాటి వ్యవస్థలు ఆథారిటేటివ్ ఫ్యాషన్‌గా ఉండి, ప్రజాస్వామ్యబద్ధంగా ఉండనేరవు.

వర్గాలు, స్టేటస్ సముదాయాలు, పార్టీలు సామాజికీకరణను ప్రత్యేకంగా రాజకీయ అంశాలలో పొంది ఉంటాయి. పార్టీల ఆశయం ఏమిటంటే నూత్న అంతర్జాతీయ, రాజకీయ, టెర్రిటోరియల్ ఆధిపత్యం ఏర్పరచడం, మరీ ప్రధానంగా, ముఖ్యంగా వాటి ప్రధాన ఆశయం ఏమంటే వాటి అధికారం క్రింద ఉన్న ఏరియాని ప్రభావితం చేయడం.

## 14.5 ముఖ్యమైన పదాలు :

| | | |
|---|---|---|
| Authority | - | పవర్ న్యాయమైన, ధర్మమైన ఆమోదం పొందాక రూపొందే ఆథారిటీ |
| Class | - | వర్గం |
| Party | - | అధికార వాంఛతో పనిచేసే గ్రూపు |
| Power | - | ఇతరుల ఇష్టాఇష్టాలతో సంబంధం లేకుండా వారిమీద అధికారం చూపించే అథారిటీ |
| Status group | - | జీవిత విధానంలో స్టైయిల్ మెయిన్‌టేన్ చేస్తూ ఉండే అంతస్థు సమూహాలు |

## 14.6 నమూనా ప్రశ్నలు:

మాక్స్ వెబర్ భావనలో వర్గం, పవర్ హోదాని వివరించండి?

## 14.7 చదువదగిన గ్రంథాలు :


1. Sociological Thought - Abraham and Morgan
2. From Max Weber Essays in Sociology - Gester and Wright mills
3. The Theory of Social and Economic Organisation - Max Weber

పాఠం - 15

# పెట్టుబడిదారీ వ్యవస్థ స్పిరిట్ మరియు ప్రొటెస్టెంట్ నీతి

## 15.0 లక్ష్యం :

మాక్స్‌వెబర్ యొక్క శ్రేష్టమైన, విశేషమైన థీసిస్‌ను విద్యార్థికి అవగాహన అయ్యేలా వివరించడం. ప్రొటెస్టెంట్ నీతి పెట్టుబడిదారీ వ్యవస్థకు తోడ్పడిన తీరును విద్యార్థికి తెలియజేయడమే ఈ పాఠం యొక్క లక్ష్యం.

విషయసూచిక :


15.1 పరిచయం

15.2 వెబర్ - మార్క్స్

15.2.1 పని యెడల దృక్పథం

15.2.2 కాలింగ్ భావన

15.2.3 వడ్డీ వసూలుకు శాంక్షన్

15.2.4 ఆల్కహాలు వాడకంపై విషేధం

15.3 సెలవుల మీద పరిమితులు

15.4 సోషియాలజీలో మతాన్ని గూర్చిన పరస్పర పోలికల అధ్యయనాలు

15.5 ముఖ్యపదాలు

15.6 నమూనా ప్రశ్నలు

15.7 చదువవదగిన గ్రంథాలు


## 15.1 పరిచయం :

క్లాసికల్ పీరియడ్‌లో జర్మనీలో సమాజ శాస్త్రాభివృద్ధి పాత్రలో, మాక్స్‌వెబర్ ప్రబలమైన, ఉన్నతమైన స్థానాన్ని పొందాడు. వెబర్ ఆమోఘమైన, చెరిగిపోని ప్రభావాన్ని సమకాలీనులపై మరియు ముందుతరం సమాజ శాస్త్రజ్ఞుల మీద చూపాడు. ముఖ్యంగా, వెబర్ యొక్క మేధోపర ఆలోచనలు, నమ్మకాలు రెండు. అవి:

మొదటిది: ప్రత్యేకమైన విశేషమైన నేటి ఆధునిక ప్రపంచ స్వభావం.

రెండవది : ఆధునిక ప్రపంచాభివృద్దిలో పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రధాన, ముఖ్యమైన పాత్ర. కాపిటలిజమ్ పుట్టుకే, వెబర్ ప్రకారం, ఆధునిక ప్రపంచాభివృద్ధికి నాందీ ప్రస్తావన కల్పించింది.

## 15.2. వెబర్ - మార్క్స్ :

మార్క్స్‌కు వ్యతిరేకంగా భిన్నంగా వెబర్ చరిత్రలో భావాల పాత్రకు ప్రాముఖ్యమిస్తాడు. మానవుల చేతనావస్థ ఆర్థిక అంశాలమీద, వ్యవస్థ మీద ఆధారపడి ఉందని మార్క్స్ భావించాడు. వెబర్ మార్క్స్ యొక్క ఏకపక్షవాదమైన ఆర్థిక వాదాన్ని

తిరస్కరించి, ఆర్థిక ప్రక్రియలు కూడా మానవుల విలువలు, నమ్మకాలు మొదలైన వాటిమీద ఆధారపడి ఉంటాయని భావించాడు. వెబర్ భావన ప్రకారం, మేథోపర మానసిక, రాజకీయ, సైంటిఫిక్ మతరంగాల పెంపుదల, అభివృద్ధి స్వతంత్రత, స్వచ్ఛందత కల్గి ఉంటాయి. అయినా కూడా అవన్నీ ఒకదానికొకటి, ఒక రంగం మీద మరొక రంగం ప్రభావం చూపడం జరుగుతూంది.

వెబర్ ప్రొటెస్టెంట్ మతం యొక్క నీతికి, ఒక విధమైన పెట్టుబడీదారీ స్పిరిట్ లేక మనస్తత్వానికి సంబంధాన్ని పేర్కొంటాడు. రేషనల్ కాపిటలిజమ్ రెగ్యులర్ మార్కెట్‌ను నియంత్రించి, లీగల్ పద్ధతుల ద్వారా లాభాలు పొందడానికి దోహదకారిగా బుక్ - కీపింగ్ సిస్టమాటిక్‌గా వాడుతుంది, వినియోగిస్తుంది. రేషనల్ కాపిటలిజమ్ ఫ్రీ లేబర్‌కు ఉద్యోగ అవకాశాలు కల్పించి, ప్రొలిటేరియట్ క్లాస్‌ను సృష్టిస్తుంది. ఈ లక్షణం, వెబర్ ప్రకారం, పశ్చిమ కాపిటలిజమ్‌ది. అది నెలకొంటానికి ప్రత్యేక పరిస్థితులు కావాలి. ప్రొటెస్టెంట్ రిఫర్మేషన్ పెట్టుబడీదారీ ఆర్థిక వ్యవస్థ పెంపుదలకొక ఊపునిచ్చింది.

ఆదర్శభావన నమూనా పద్ధతిని వెబర్ ప్రొటెస్టెంటానిజమ్ మరియు పెట్టుబడిదారీ వ్యవస్థ మధ్యన సంబంధాన్ని అధ్యయనం చేయడానికి అభివృద్ధి చేసాడు. పెట్టుబడిదారీ వ్యవస్థ మార్కెట్ దశలో రేషనల్ బ్యూరోక్రటిక్ ఆర్గనైజేషన్ కల్గి, లాభాలు పొందడానికి, కృషి చేసింది.

వెబర్‌కు ప్రొటెస్టాంటిజమ్ యొక్క వేదాంత శాస్త్ర అంశాలమీద ఆసక్తిలేదు, కాని ప్రొటెస్టాంటిజమ్ ఆర్థిక నీతి అంశాలమీద వెబర్‌కు ఆసక్తి ఉంది. ప్రొటెస్టెంట్ నీతి సుఖం కొరతకు పసితనానికి ప్రపంచంలోనే చక్కటి ఉదాహరణ. సుఖాన్వేషణకోసం కాకుండా, డ్యూటీ నిర్వహణకోసం ప్రొటెస్టెంట్ నీతి అమలు చేయబడుతుంది.

ప్రొటెస్టాంటిజమ్ స్పిరిట్‌తో నిర్వహించే ఆర్థిక చర్యల దృష్టి కాపిటలిజమ్ స్పిరిట్‌కి అనుగుణ్యాంగా ఉంటుంది. సర్ బెంజిమెన్ ఫ్రాంక్లిన్ ఆటోబయోగ్రఫీలో పేర్కొన్న నీతి సూత్రాలలో ఆర్థిక నీతి వివరణలు ఉన్నట్లు వెబర్ గమనిస్తాడు, భావిస్తాడు. అమెరికన్ విద్యార్థులకు అతని నీతి సూత్రాలు బాగా తెలిసి ఉంటాయి. ప్రతి ఇంట్లో, ప్రతి స్కూలుగదిలో ఆయానీతి సూత్రాలు ఉంటాయి. ఒక పెన్ని పొదుపు చేస్తే, అది పెన్నీ ఆదాయం చేసిన దానితో సమానం, కాలము డబ్బు అంత విలువైనది. పెందళాడే నిద్రపోయి, వేకువనే మేల్కోనుట వ్యక్తిని తెలివిగలవానిగా, భాగ్యవంతునిగా, ఆరోగ్యవంతునిగా చేస్తుంది. మొదలైన సూక్తులు పనిచేయడం మేలైన పద్ధతని మరియు సంపాదించి పొదుపు చేయడం ఉత్తమమైన పనిగా ఉద్బోధిస్తున్నది.

పశ్చిమ దేశాల సంస్కృతి, నాగరికత కల్గి చరిత్రలో కష్టపడి పనిచేయడం అనే భావన నూత్నమైంది. ఈ నూత్నభావన ప్రొటెస్టెంట్ ఆలోచనేగాని కాథలిక్ ఆలోచన గాదు. కాథలిక్ ఆలోచనలో లీజర్‌కు ప్రథమస్థానం ఇవ్వబడింది. పని, క్యాథలిక్ ఆలోచన ప్రకారం, ఆడమ్ ఆదిలో చేసిన పాప ఫలితమే. ప్రొటెస్టెంట్ నీతి ప్రకారం కష్టపడి పనిచేయడం దేవుని స్తుతించి, గొప్పతనాన్ని కీర్తించడానికి దోహదం చేస్తుంది. ఈ విధమైన ఆలోచనా స్రవంతి రిఫర్మేషన్ అనంతరం ప్రొటెస్టెంట్ సమాజంలో నెలకొంది.

### 15.2.1. పని యెడల దృక్పథం :

మొదటగా పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రొటెస్టాంటిజమ్ అంశదానం ఇచ్చినదే పనిఎడల మారిన మంచి దృక్పథం. ప్రొటెస్టెంట్ నీతి లాభాలు తెచ్చిపెట్టే ఎంటర్‌ప్రైజ్‌ను, వైఖరిని సమర్థిస్తుంది. ఈ వైఖరీ దృక్పథం ప్రొటెస్టెంట్ నమ్మకాలు, అలవాట్లు ఆచారాలలో అంతర్గత భాగంగా రూపొందింది.

**15.2.2 కాలింగ్ భావన లేక ముందుగా విధి నిర్ణయించబడే సిద్ధాంతం:** ఈ భావన జాన్ కాల్విన్ స్థాపించిన కాల్వినిజమ్‌తో పెంపొందింది. కాల్వినిజమ్‌నే నేడు ప్రిస్ బైటేరియనిజమ్‌గా యు.యస్‌లో భావిస్తారు. కాల్వినిజమ్ ప్రకారం ఈ క్రింది అంశాలుంటాయి.

ప్రపంచాన్ని సృష్టించిన భగవంతుడు సర్వోత్కృష్టుడు, సర్వాధికారియై ఉన్నాడు. అయితే మానవుల మనస్సులకు ఆయన గ్రాహ్యం కాడు, పైగా అందుబాటులో ఉండడు.

2. భగవంతుడు ఈ ప్రపంచాన్ని తన శోభ కొరకు సృష్టించాడు.

3. అతిశక్తిమంతుడైన భగవంతుడు మనందరి విధిని ముందుగానే నిర్ణయించాడు. పుట్టుకముందే నిర్ణయించబడ్డ భగవంతుని డిక్రీని మనం మన కార్యకలాపాలచే మార్చలేం.

4. భగవంతుని శోభకొరకు, ప్రకాశం కొరకు మానవుడు పని చేయాలి. భూమ్మీద భగవంతుని రాజ్యం ఏర్పాటు చేయడానికి కృషి చేయాలి.

5. మానవ స్వభావం, ఐహికమైన విషయాలు పాపానికి, మరణానికి సంబంధించినవికాని, సాల్వేషన్ మానవునికి భగవంతుని దయవల్లే సాధ్యమవుతుంది.

6. వ్యక్తిపనిలో జయప్రదం అవడమంటే స్వర్గానికి చేరే అర్హత నిర్ణయించబడినట్లు సూచన భగవంతుడు చేస్తాడు. ప్రతివ్యక్తి కష్టించి పనిచేయాలి. మతాన్ని చర్చిలోగాని, మార్కెట్టులోగాని ప్రాక్టీసు చేయవచ్చు. కష్టపడి పని చేయడం ముఖ్యంగాని, సన్యాసం పుచ్చుకోవడం, యాత్రలు చేయడం, పేదరికంలో నివశించడం మొదలైనవి ప్రధానంగాదు.

**15.2.3 వడ్డీ వసూలుకు శాంక్షన్ :** రిఫర్మేషన్‌కు ముందు కాలంలో వడ్డీ వసూలు చేయడం అన్యాయంగా, అక్రమంగా భావించబడింది. కాథలిక్ మతాధిపతులు, నీతిశాస్త్రకోవిదులు అధికంగా వడ్డీ వసూలును పాపకార్యంగా అభివర్ణించారు. ఫలితంగా క్రిస్టియన్ వడ్డీ వ్యాపారస్తులు వాళ్ళ వడ్డీకి డబ్బు ఇవ్వడం అనే కార్యక్రమాన్ని బహిరంగంగా నిర్వర్తించలేకపోయారు. 1545లో జాన్ కాల్విన్ వడ్డీ వసూలుకు మతపర ఆమోదాన్ని తెలిపాడు. అదిగో అప్పటినుంచి పెట్టుబడిదారులు భగవంతునికి ఆగ్రహం కల్గించకుండా పెట్టుబడిని పెంచుకోగలిగారు.

**15.2.4 ఆల్కహాలు వాడకంపై నిషేధం :** యు.యస్‌లో మద్యపాన నిషేధం ఉద్యమాలు ఒక విధంగా ప్రొటెస్టెంట్ ఉద్యమమే. బాప్టిస్టులు, మెథోడిస్టులు ఆ ఉద్యమానికి నాయకత్వం వహించారు. లిక్కర్ వాడకంలో క్యాథలిక్కులు లిబరల్‌గా ఉంటారు. మైకం కమ్ముకోకుండా, కొద్దిగా మద్యం పుచ్చుకోవడం ప్రొటెస్టెంట్‌ల మంచి లక్షణం.

5. బైబిల్‌ను ప్రతివ్యక్తి స్వయంగా చదువుకోవాలి గాని ప్రస్టలీ బోధనలమీద ఆధారపడరాదు అనే భావన వయోజన విద్యా వ్యాప్తికి ఉపకరించింది. మార్టిన్ లూథర్ బైబిల్ అనువాదాలు పెట్టుబడిదారీ వివేకత్వాన్ని పెంచాయి.

## 15.3. సెలవుల మీద పరిమితులు :

సెయింట్స్‌ని గూర్చి స్మారకదినోత్సవాల కోసం కాథలిక్ కాలండర్ సెలవులతో నిండి ఉంటుంది. భగవంతుని ప్రార్థించడానికి, గౌరవించడానికి లీజర్ కావాలనే నమ్మకం కాథలిక్కులది. కాని, భగవంతుని కీర్తించడానికి, స్తుతించడానికి కష్టపడి పనిచేయడమే

సరయిన పద్ధతని ప్రొటెస్టెంట్ భావనయై ఉంది. అధిక సెలవులుంటే ఫ్యాక్టరీలు బాగా పనిచేయలేవు. సెలవులు ఎక్కువగా ఉన్నప్పుడు, పెట్టుబడిని కూడా సంపూర్తిగా వినియోగించడానికి వీలుగాదు. ప్రొటెస్టెంట్ క్యాలెండర్ మరియు పని ఎడల ప్రొటెస్టెంట్ దృక్పథం పెట్టుబడీదారీ ఎంటర్‌ప్రైజ్ యొక్క శక్తియుక్తిని పెంచింది. వెబర్ థీసిస్ ప్రాక్టికల్ ప్రొటెస్టెంట్ దేశాలలో నిజమని ఋజువయింది. ఇంగ్లాండు, యు.యస్.ఏ దేశాలలో పెట్టుబడిదారీ వ్యవస్థ పరాకాష్టస్థాయికి చేరుకుంది. క్యాథలిక్, ప్రొటెస్టెంట్ మతాలుగల జర్మనీలాంటి దేశాలు కూడా పారిశ్రామిక విప్లవ ఛాలెంజ్‌కి బాగానే స్పందించాయి. ఆయా దేశాలలోని ప్రొటెస్టెంట్లు వ్యాపారంలో నేర్పరితనాన్ని చూపి రాణించారు. స్పెయిన్ కాలనీల కన్నా ఇంగ్లాండు కాలనీలు పెట్టుబడిదారు లక్షణాలు బాగా పెంపొందించుకొన్నాయి, కనపరచాయి.

## 15.4 సోషియాలజీలో మతాన్ని గూర్చిన పరస్పర పోలికల అధ్యయనాలు - హిందూమతం - జైనమతం:

అంతిమంగా, వెబర్ చైనాలో, ఇండియాలో, ఆదిమ జూదాయిజమ్‌లో, ఇస్లామిక్ దేశాలలో సామాజిక పరిస్థితులు పశ్చిమదేశాల తరహా పెట్టుబడిదారీ వ్యవస్థ పెంపొందడానికి ఏమేరకు అనుకూలంగా ఉన్నాయనే అంశాన్ని తన అధ్యయనంలో పరిశీలించాడు. పెట్టుబడిదారీ లక్షణాలు పశ్చిమేతర దేశాలలో ఉన్నా లాభాలకోసం తీరని దాహం, తపన మరియు పనిలో రేషనల్ డిసిప్లిన్ కలబోసిన, కలసి పోయిన మంచితరుణం చరిత్రలో ఒకసారే వచ్చింది. పశ్చిమ దేశాల మతంతో గూడిన జీవిత విధానం దాని ఫలితంగా పెంపొందిన ఆర్థిక ప్రవర్తనవల్ల పెట్టుబడీదారీ ఆర్థిక వ్యవస్థలు పశ్చిమ దేశాలలో పెంపొంది, వర్థిల్లాయి. పశ్చిమేతర దేశాలలో ఈ కారకం లేని స్థితి ఆయా దేశాలలో పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలను పెంపొందించలేదు. పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మాణానికి, పెంపుదలకు పశ్చిమదేశాలలో అనుకూల పరిస్థితులను మత ఉద్యమాలు, భావాలు కల్పించాయని వెబర్ భావించాడు. ఆచారాలను ప్రభావితం చేసే రేషనలైజెన్ ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థకు పారిశ్రామికాభివృద్ధికి దోహదం చేసిందని వెబర్ భావించాడు. ఫలితంగా సామాజిక వ్యవస్థలు మరొక నూత్న ఆకారాన్ని పొందాయని వెబర్ తలంచాడు. వెబర్ తన రచనలలో చూపిన ప్రతిభ అమోఘం, అద్వితీయం, వెబర్ ఇంకా కొన్ని తన రచనలు పూర్తి కావడానికి ముందు చనిపోవడం బాధాకర విషయం.

## 15.5 ముఖ్య పదాలు :

| | | |
|---|---|---|
| Cavinism | - | ప్రొటెస్టెంటిజమ్‌లోని ఒకానొక ముఖ్యశాఖ |
| Capitalism | - | లాభాలదృష్టిలో ప్రైవేట్ యాజమాన్యంలో నడుపబడే ఆర్థిక వ్యవస్థ పెట్టుబడిదారీ వ్యవస్థ |
| Catholic Church | - | రోమ్ చర్చిగా పిలువబడేది. ప్రధాన కార్యాలయం. వాటికన్ సిటీలో ఉంది. |
| Capital accumalation | - | వనరుల కేంద్రీకరణ |
| Reformation | - | 16వ శతాబ్దంలోని మతపర విప్లవం. |

## 15.6 నమూనా ప్రశ్నలు :

1. మాక్స్‌వెబర్ మతం, ఆర్థిక వ్యవస్థకు సంబంధాన్ని ఎలా అన్వయించాడు.

## 15.7 చదువదగిన గ్రంథాలు :


1. Main Currents in Sociological Thought - Aaron, Raymond
2. Masters of Sociological Thought - Coser Lewis
3. Ideology and the Development of Sociological Theory - Zeitlin Irvin
4. Social Order - Biersdt
5. Foundations of Sociological Theory - Abel. T

పాఠం - 16

# సి.హెచ్. కూలే, జి.హెచ్. మీడ్ మరియు యస్. ఫ్రాయిడ్ విశేష రచనలు

## 16.0 లక్ష్యం :

ఈ పాఠం ప్రధాన లక్ష్యం ఏమంటే, విద్యార్థికి కూలే, మీడ్, ఫ్రాయిడ్‌ల ఆత్మ ఆవిర్భావ ప్రక్రియలను గూర్చి పరిచయం చేయడం.

**విషయసూచిక :**


16.1 పరిచయం
16.2 చార్లెస్ హార్టన్ కూలే (1864-1929)
16.3 ప్రతిబింబిత ఆత్మభావన లేక అహందర్పణ - ఆత్మభావన
16.4 జైవిక పోలిక
16.5 ప్రాథమిక సమూహాలు, గౌణ సమూహాలు
16.6 జార్జ్‌హెర్బర్ట్‌మీడ్
16.7 సిగ్మండ్ ఫ్రాయిడ్
16.8 ముఖ్యపదాలు
16.9 నమూనా ప్రశ్నలు
16.10 చదువదగిన గ్రంథాలు


## 16.1 పరిచయం :

ఈ పాఠం కూలే, మీడ్, ఫ్రాయిడ్ యొక్క వ్యక్తి ఆత్మావిర్భావ సిద్ధాంతాలను తెలియజేస్తుంది. ఆత్మ, సెల్ఫ్ అనేది ఆంగ్లో - శాక్సన్ పదం. ఈ పదం యొక్క అర్థం ఒకే విధం అని లేక అలాగే అని వస్తుంది. ప్రతి సంస్కృతి తన సభ్యులకు ఆత్మనిస్తుంది. సమాజానికి, సమాజానికి సంస్కృతి విభాగాలు మారవచ్చు కాని, సంస్కృతి నిర్మాణం అంతర్జాతీయ లక్షణం. ఈ ముగ్గురి సిద్ధాంతవేత్తల యొక్క సిద్ధాంతాలు ఆత్మ ఆవిర్భావాన్ని గూర్చి విశేషంగా వివరించాయి. ఇక్కడ ఆత్మ అంటే వేదాంతాలు చెప్పే ఆత్మగాదు. నేను, నన్ను, నేనే అర్థంలో గ్రహించాలి.

## 16.2. చార్లెస్ హార్టన్ కూలే (1864-1929)

ఇరవయ్యో శతాబ్దం తొలిదశలో పరిణామవాదం క్షీణదశలో నున్నప్పుడు, పాజిటివిజమ్ ప్రాచుర్యం పొందేటప్పుడు మానసికశాస్త్రం అమెరికాలో పెంపొందింది. సామాజిక - మానసిక అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ సిద్ధాంతాలు చెప్పిన వారిలో ప్రముఖులు కూలే, మీడ్, డబ్ల్యు. ఐ. థామస్.

చార్లెస్ హార్టన్ కూలే 1864 లో మిచిగన్‌లో జన్మించాడు. అక్కడే చదువుకొని, మిచిగన్ యూనివర్శిటీలో టీచర్‌గా చేరాడు. కాలేజీ చదువుకన్నా, స్వతంత్ర గ్రంథ పఠనం వల్లనే కూలే అపారమైన జ్ఞానాన్ని పొందగలిగాడు. మిచ్‌గన్ యూనివర్శిటీ నుండి పిహెచ్. డి. పొందాడు. 1918 లో అమెరికన్ సోషియలాజికల్ సొసైటీ అధ్యక్షుడైనాడు. ఏవిధమైన ఈతిబాధలు కాని, ధనాభావంకాని లేనందువల్ల ప్రతి విషయాన్ని బాగా ఆలోచించడానికి, లోతుగా పరిశీలించడానికి కావలసినంత సమయం కూలేకి దొరికింది. ఫలితంగా మంచి రచనలు కూలే రచించాడు. సోషల్ ఆర్డర్ మరియు మానవ స్వభావం సోషల్ ఆర్గనైజేషన్, సోషల్ ప్రాసెస్, సోషియలాజికల్ థియరీ మరియు సోషల్ రీసెర్చి అనేవి కూలే ప్రధాన రచనలు. 1929 మే 7 న కూలే కాన్సర్ వల్ల మరణించాడు.

ఎమర్సెన్, థోరోగోథే ఆలోచనల, భావాల సమ్మిశ్రమం ప్రభావం కూలే ఆలోచనల మీద ఉంది. వ్యక్తి సామాజిక జీవిగా క్రమంగా రూపొందడాన్ని కూలే పరిశీలించాడు.

చరిత్ర, కూలే భావన ప్రకారం రెండు ఛానల్స్ అనుసరిస్తుంది. జలప్రవాహం, ఒడ్డునరోడ్డు అనేవి రెండు ఛానల్స్. జలప్రవాహం వారసత్వం అయితే రోడ్డు సామాజిక భావ ప్రసారాల వారసత్వం అనే ఛానల్స్‌యై ఉంటాయి. వారసత్వం సూక్ష్మబీజం ద్వారా, రెండోది భాష, విద్య సామాజిక సంబంధాల ద్వారా వాటిల్లుతాయి.

కూలే ఆత్మభావన లేక అహం దర్పణం సిద్ధాంతీకరణలో జేమ్స్‌మార్క్ బాల్విన్, విలియమ్‌జేమ్స్ భావాలను కొన్నింటిని తీసుకోవడం జరిగింది. అంతమేరకు వారికి కూలే ఋణపడి ఉన్నాడు. థోరో, డాంటే, బేజ్‌హాట్ మొదలగు వారి రచనల ప్రభావం కూడా కూలే సిద్ధాంతాల మీద ఉంది. నిజానికి వార్డ్, గిడ్డింగ్స్ కూలే యొక్క కేరీర్ తొలి దశల్లో సహాయం చేశారు.

కూలే రచనల్లో నాటి అమెరికాలోని అభ్యుదయకర భావాలను వెలిబుచ్చడం జరిగింది. పైగా ప్రగతి కాంక్షించే మేధావులు, అనుకూలంగా ఉండే ఆనాటి మేధావులు అమెరికాలోని స్కాలర్‌షిప్‌ను సామాన్య మానవులకు అనుగుణంగా పెంపొందించడానికి కృషి చేసారు.

## 16.3 ప్రతిబింబిత ఆత్మ భావన లేక అహందర్పణ - ఆత్మ భావన :

ఆత్మ - సమాజం కూలే ప్రకారం కవల పిల్లలు. కూలే రచనల యొక్క ప్రధాన అంశం ఆత్మ - సమాజం మధ్య నున్న అవినాభావ సంబంధమే. ఆధునిక సమాజ శాస్త్ర, సామాజిక మానసిక శాస్త్రాల అభివృద్ధికి కూలే రచనలు విశేషంగా తోడ్పడ్డాయి. విలియమ్ జేమ్స్ ప్రభావం కూలే మీద ఎంతో ఉంది. కూలే ప్రకారం, సామాజిక అంశాలు, సామాజిక ప్రపంచం, వ్యక్తి మనస్సు, ఆత్మలోని వివిధ భాగాలే. కూలే ప్రకారం, సమాజం మరియు వ్యక్తులు వేరే వేరే దిగ్విషయాలుగాదు. కాని, ఒకే అంశం యొక్క మొత్తం మరియు విభాగాల లక్షణాలు. సమాజాన్ని గూర్చి మనం మాట్లాడేటప్పుడు మన మనస్సులు జనరల్ దృష్టితో చూస్తాయి. వ్యక్తుల గూర్చి మాట్లాడేటప్పుడు జనరల్ దృష్టితో గాకుండా విడివిడిగా ఉన్నట్లు ఆలోచిస్తారు. కూలే ప్రకారం వ్యక్తి ఆత్మ, ఆ వ్యక్తి ఇతరులతో నిర్వర్తించే పరస్పర చర్యలనుండి పొందుతుంది. ఇతరులతో కలసిమెలసి ఉంటున్నప్పుడే వ్యక్తి జీవనం యొక్క సామాజికత్వం మొదలవుతుంది. కూలే దృష్టిలో సమాజం అనేది ఒక మానసిక దృగ్విషయం. వ్యక్తి ఊహల ఫలితంగా జనించినదే సమాజం.

కూలే ప్రకారం పిల్లవానిలో ఆత్మావిర్భావం ఇతరులతో కలసి చేసే ప్రతిచర్యల వల్లనే ఏర్పడుతుంది. అంటే ఆత్మావిర్భావం ఇతరుల సహాయం లేనిదే జరగదు. ఇతరులు తనను గూర్చి ఏమనుకొంటున్నారో ఊహించుకోకుండా తనను గురించి ఒక

అభిప్రాయానికిరాడు. ఇతరులకు తనపై ఉన్న అభిప్రాయాల ఆధారంగా తనను గూర్చి ప్రతిమను రూపొందించుకొంటాడు. అంటే ఇతరులు తనను గురించి పొట్టివాడనో, మందబుద్ధి అనో, తెలివైనవాడనో అభిప్రాయాలు వెలిబుచ్చినప్పుడు, వాటి ఆధారంగా తన రూపాన్ని చిత్రించుకొంటాడు. ఈ విధంగా ఇతరుల అభిప్రాయాలకు స్పందించి తాను ఎలాంటి వాడినని ఊహించుకొని, తనకు సంబంధించిన అలాంటి బింబాన్ని రూపొందించుకొనే ప్రక్రియనే దర్పణ - ఆత్మభావన అని కూలే భావిస్తాడు. ఇక్కడ ఇతరుల అభిప్రాయాలు అద్దంలాగా పనిచేస్తున్నాయన్నమాట. అద్దంలో చూసుకొన్న తర్వాతనే మనం ఎలా ఉంటామో తెలుసుకోగల్గుతాం. అలాగే, ఆత్మ భావన రూపొందటానికి ఇతరుల అభిప్రాయాలు అద్దంలా పనిచేస్తాయి. కాబట్టి సమాజమనే అద్దం ద్వారా వ్యక్తి ఆత్మావిర్భావం జరుగుతుంది.

ఇతరుల వాస్తవాభిప్రాయాలను యథాతథంగా గ్రహించి, కేవలం వాటి మీదే ఆధారపడి తన ఆత్మ భావనను ఏర్పరుచుకొంటున్నాడని భావించరాదు. వారి అభిప్రాయాలను తాను దర్శించిన రీతి మీద ఆధారపడి తన ప్రతిమను రూపొందించుకొంటాడు. ఈ సిద్ధాంతాన్ని ఇలా చెప్పవచ్చు.

"I am not what I think I am not what you think'. I am But What I think you think I am"

"నన్ను గురించి నేను అనుకొంటున్న 'నేను' నేనుగాదు. నన్నుగురించి నీవనుకొంటున్న నేనుగాదు. నన్ను గురించి నీవేమనుకొంటున్నావని, నేను అనుకొంటున్నానో ఆ నేనే నేను". ఈ భావనలో మొత్తం మూడు అంశాలున్నాయి. అవి 1. ఇతరులకు నేను ఎలా కనిపిస్తున్నానని నేను అనుకొంటున్నాను 2. ఇతరులు నన్ను ఎలా చూస్తున్నారని నేననుకొంటున్నాను 3. ఈ భావనలపై నా నిర్ణయాలు ఏమిటి ? ఈ నా నిర్ణయాలే నా ఆత్మ భావన రూపొందటానికి ప్రాతిపదిక అవుతాయి.

ఆత్మభావన ఇతరులతో ఉన్న పరస్పర సంబంధాలననుసరించి రూపొందుతుంది. అదొక సామాజిక పరంగా మరియు వ్యక్తిగతంగా రూపొందిన వాస్తవిక అంశం.

కూలే ఎలైస్ మరియు ఎంజిలా అనే ఉదాహరణలను పేర్కొంటాడు. కూలే ప్రకారం సమాజం మానసిక ఆత్మ భావనల కలయికతో కూడి పనిచేస్తుంది. సమాజం వ్యక్తి మానసిక స్థితిలో అంతర్గతం చేయబడుతుంది. వ్యక్తుల అంచనాలు (ఇతరుల గూర్చినవి) సమాజంలో వాస్తవాలు. సమాజ శాస్త్రంలో కూలే ప్రతిపాదించిన ప్రతిబింబిత ఆత్మ లేక అహం అనే భావన బహుళ ప్రచారం పొందింది. సమాజంలో అనేక మందితో పరస్పర చర్యను బట్టి వ్యక్తిలో అనేకమైన సామాజిక ఊహలు జనిస్తాయి. వ్యక్తిని బట్టి, అవసరాన్ని బట్టి, పరిస్థితులను బట్టి మనిషి బహురూపిగా అగుపిస్తాడు. ఇలా కనిపించడంలో అతని సామాజిక సర్దుబాటు, అనుసరణ సులువు అవుతుంది. దీనితో వ్యక్తి, సమాజాల మధ్య చక్కటి సమన్వయం సాధ్యమవుతుంది.

## 16.4 జైవిక పోలిక :

కూలే సంపూర్ణ వాదాన్ని ప్రతిపాదించాడు. కూలే సమాజాన్ని జీవిగా పోల్చిన భావనను లేక అంగిక నమూనా భావనను నమ్మాడు.

## 16.5 ప్రాథమిక సమూహాలు, గౌణసమూహాలు :

సమాజ శాస్త్రంలో కూలే ప్రతిపాదించిన ప్రతిబింబిత ఆత్మ లేక అహం అనే విశేష భావనను ప్రతిపాదించడంతోబాటు, దాని ఆధారంగా సమాజానికి సంబంధించిన మరొక సిద్ధాంతాన్ని కూడా కూలే రూపొందించాడు. ఈ సిద్ధాంతంలోని భాగాలుగా

సామాజిక సమూహాలను ప్రాథమిక, గౌణ సమూహాలుగా వర్గీకరించాడు. ప్రాథమిక సమూహాలకు, కూలే యొక్క ప్రతిబింబిత ఆత్మ లేక అహం సిద్ధాంతానికి సంబంధం ఉంది. ప్రాథమిక సమూహాల భావన ప్రశస్తమైనది. ఈ భావన ప్రతిపాదించిన కూలే, సమాజ శాస్త్రంలో ప్రముఖ స్థానానికి అర్హుడయ్యాడు.

ప్రాథమిక సమూహాల్లో ముఖాముఖి, ఆత్మీయతతో కూడిన, సహకారతత్వంతో కూడిన సంబంధాలుంటాయి. ప్రాథమిక సమూహాలలో ఐక్యత వర్థిల్లడం, అనేది అన్యోన్యత, ప్రేమ మీద ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు కుటుంబం ఇరుగుపొరుగు, ఆటల జట్టు, మిగతా సమూహాలలో, గౌణ సమూహాలలో వ్యక్తుల మధ్య సంబంధాలు ప్రయోజనం, లాభం భావన మీద ఆధారపడి ఉంటాయి. ప్రాథమిక సమూహాలలోనే మానవత్వం పెంపొందుతుంది. స్వలాభంతో ఉన్న వ్యక్తి, పరిపక్వతలేనివాడు. ప్రాథమిక సమూహాలలో ఇచ్చి పుచ్చుకొనే ధోరణి గల వ్యక్తిగా పరిపక్వతగల వాడుగా మార్పు చెందుతాడు. సామాజిక జీవితంలో అవసరం అయినవి నేర్చుకొని, అహంకారితనం, ఏకాకితనం మొదలగు వాటికి దూరమవుతారు. ప్రాథమిక సమూహాల్లో మానవత్వం, మానవ స్వభావం పరిఢవిల్లుతుంది. పుట్టుకతో మానవ స్వభావం ఉండదు. దానిని మానవుడు సహచర్యం ద్వారా గాని పొందలేడు. ఏకాకిగా ఉంటే మానవ స్వభావం నశిస్తుంది. ఇతరుల అభిప్రాయలను మన్నించడం, గుర్తించడం తదనుగుణంగా తన ప్రవర్తనను మలచుకోవడం, ప్రాథమిక సమూహాల్లో ప్రత్యేకంగా, కుటుంబంలో సాధ్యమవుతుంది. ఇలాంటి వ్యవస్థలోనే మానవ వికాసం సాధ్యమవుతుందని కూలే భావిస్తాడు. తోటివారిపట్ల సానుభూతి బీజం ప్రాథమిక సమూహాల్లోనే పుడుతుంది. ఈ సానుభూతి విశ్వమంతటికీ క్రమంగా వ్యాపిస్తుందని కూలే విశ్వాసం.

## 16.6 జార్జి హెర్బర్ట్ మీడ్ (1863-1931) :

అమెరికన్ వ్యవహార వాదులలో మీడ్ ప్రముఖుడుగా పరిగణింపబడతాడు. మీడ్ 1863 లో సౌత్ హాడ్లీ, మాసాచూసెట్‌లో జన్మించాడు. మీడ్ చదివిన పాఠశాలలో బోధన మతపరంగా ఉండేది. గ్రాడ్యుయేషన్ ఓబర్లిన్ కాలేజీనుంచి చేసి, హార్వర్డ్‌లో రాయ్‌సియన్ జేమ్స్ గైడెన్స్‌లో పనిచేశాడు. 1889 లో మీడ్ సైకాలజీ, ఫిలాసఫీ పై చదువుకోసం బెర్లిన్ వెళ్ళాడు. 1891 లో హెలెన్ కెసిల్‌తో వివాహం అయ్యాక, అమెరికాలోని మిచిగన్ యూనివర్శిటిలో బోధకుడుగా జీవితం ప్రారంభించాడు. ఆ యూనివర్శిటీలో, అదే శాఖలో కూలే, జాన్ డ్యూయీ, జె.హెచ్ 'టఫ్ట్స్' మొదలైన ప్రముఖులు పనిచేస్తున్నారు. 1893లో చికాగోలో క్రొత్తగా స్థాపించిన యూనివర్శిటీలో చేరి 1931 లో చనిపోయే దాకా అక్కడే పనిచేసాడు. అతని మరణానంతరం ప్రకటించబడ్డ రచనలు మైండ్, సెల్ఫ్, సొసైటీ మరియు కొన్ని సోషల్ సైకాలజీ పేపర్లు, ఫిలాసఫీ ఆఫ్ ది ప్రెజెంట్, ది ఫిలాసఫీ ఆఫ్ యాక్ట్, హిస్టరీ ఆఫ్ మూవ్‌మెంట్ ఆఫ్ థాట్ అనేవి అతని ఇతర ప్రఖ్యాత రచనలు. అతని ఆలోచనా ధోరణి నుంచి వెలువడిన మైండ్ అండ్ సొసైటీ అనే గ్రంథం ఎందరో సమాజ శాస్త్రవేత్తలను, సామాజిక మనోవిజ్ఞాన వేత్తలను ఆలోచింపజేసింది. అనేక మంది రచనలకు స్ఫూర్తిదాయకమైంది కూడా.

సామాజిక మానవశాస్త్రం వ్యక్తి ప్రవర్తనను సమాజ ప్రక్రియలో ఉన్న రీతిలో అధ్యయనం చేస్తుంది. వ్యక్తి ప్రవర్తన అతడు చెందిన సమూహంను అనుసరించి లేక సమాజ ప్రక్రియలో ఉన్న రీతిలో అధ్యయనం చేస్తుంది. గతంలో సామాజిక అనుభవాన్ని వ్యక్తి మానసిక దృష్టిలో అధ్యయనం చేసేవారు. కాని, మీడ్ ప్రకారం వ్యక్తి అనుభవాన్ని, సమాజ దృష్టిలో చేయాలి. మీడ్ ప్రకారం, సమాజంలేనిదే, ఆత్మ లేక అహం వ్యక్తి అనుభవం, భావ ప్రసారం ఉండవు. సామాజిక చర్యలో ఒక వ్యక్తిగాక పలువురు వ్యక్తులు చేరి ఉంటారు. మీడ్ సామాజిక ప్రవర్తనకు కూడా వ్యక్తికి సంబంధించిన చర్యను విస్తరించి వివరించాడు. సామాజిక చర్యల సాధనంగా లేక యంత్రంగా సంజ్ఞలు ఉపకరిస్తాయని మీడ్ అంటాడు. ఇద్దరూ అంతకంటే ఎక్కువమంది వ్యక్తులు పాల్గొనే సామాజిక చర్యలలో సంజ్ఞలు భావప్రసార యంత్రాంగంగా ఉపయోగపడతాయి. వ్యక్తిచేసే సంజ్ఞలు ఇతరుల చర్యలకు ఉద్దీపనలుగా

పనిచేసి, వారిలో తగిన స్పందనను కలిగిస్తాయి. సంజ్ఞలు భావ ప్రకటన మాధ్యమాలుగా, మానవులలోనూ జంతువులలో కనిపిస్తాయి. దీనికి ఉదాహరణగా కుక్కలు పొట్లాడుకోవడాన్ని పేర్కొన్నాడు. ఒకటి కల్పించిన ఉద్దీపనకు రెండోది స్వయం చాలకంగా ప్రతిస్పందిస్తుంది. ఇందులో ఏ విధమైన ఆలోచనా ప్రక్రియ ఉండదు. మానవులలో కూడా ఇటువంటి ఆలోచనా రహిత సంజ్ఞల సంభాషణ జరుగవచ్చు. ఉదాహరణకు బాక్సింగ్. ఈ సహజాతా ప్రవర్తన అంతముఖ్యం గాదు. సంజ్ఞల విషయంలో జంతువులకు, మానవులకు ఉన్న తేడా మానవులు అర్థవంతమైన సంజ్ఞలను ఉపయోగించడమే. అయితే మనుషులు చేసే కొన్ని శబ్దాలు కూడా అర్థరహితంగానే ఉంటాయి. మనిషి గుర్రుపెట్టడం అనేది అర్థరహితమైన సంజ్ఞకు ఉదాహరణ. భాషా రూపంలో ఉన్న సంజ్ఞలను అర్థవంతమైనవిగా పరిగణించడం జరుగుతూంది. మనిషి అంగ విక్షేపాలతో ఇతరులలో స్పందన కల్పించగలడు. కాని, వాటిని స్వయంగా చూడలేడు. వాచ్యమైన సంజ్ఞలపై అతనికి పూర్తి అదుపు ఉంటుంది. భాషా రూపంలోని సంజ్ఞలు మానవసమాజంలో సామాజిక వ్యవస్థ మాధ్యమాన్ని కల్పించాయి. మానవులు మాత్రమే చేయగల సంజ్ఞలను ప్రముఖ ప్రతీకలని మీడ్ పేర్కొంటాడు. సామాజిక చర్యలో పాల్గొంటున్న వ్యక్తుల మధ్య సర్దుబాటు కల్పించడానికి ప్రముఖ ప్రతీకలు ఉపయోగపడతాయి. ఇదే ప్రముఖ ప్రతీకల ప్రకార్యం. మానవునికి ఆలోచనా శక్తి ఉన్నందువల్ల ఒక ఉద్దీపన వెంటనే ప్రతిస్పందించి చర్యకు పూనుకోకుండా, కొంత ఆలోచించి పర్యవసానాలను బేరీజు వేసుకొని మరో చర్యను చేపడతాడు. ఇలాంటి శక్తి జంతుజాలంలో కన్పించదు. మీడ్ దానినే విలంచిత ప్రతిస్పందన అంటాడు.

## ఆత్మ లేక అహం పుట్టుక :

ఆత్మ లేక అహంని మీడ్ ఆత్మజ్ఞానం లేక వస్తుపర జ్ఞానం తాలూకూ శక్తిగా భావించాడు. ఆత్మ లేక అహం అనేది సామాజిక కార్యకలాపాలు, సామాజిక సంబంధాలు పెరగడంతో ఏర్పడేది. ఒకసారి అహం లేక ఆత్మ ఏర్పడితే సామాజిక సంబంధాలున్నా లేకున్నా, అది మనిషితో నిలిచిపోతుంది. ఆత్మ లేక అహం సామాజిక ప్రక్రియలో భాగమే. కాని, మానవ చైతన్యంలో భాగం కాదని మీడ్ భావించాడు. సంజ్ఞల, సంభాషణ నేపథ్యంలో నిత్య జీవితంలో ఆత్మభావన లేక అహం ఏర్పడుతుందని మీడ్ భావన. ఆత్మ లేక అహం నిర్మాణానికి, మీడ్ ప్రకారం, మూడు దశలుంటాయి. అవి 1. ఆటల దశ 2. క్రీడాదశ 3. పోటీ ఆటల దశ.

### 1. ఆటల దశ :

బాల్యంలో పిల్లలు రకరకాల ఆటలు ఆడుతుంటారు. పెళ్ళి కూతురు పాత్ర, దేశ భక్తుడి పాత్ర మొదలగు అనేక పాత్రలను అనుకరిస్తారు. తమ సామాజిక పాత్ర - తల్లిగా, పెళ్ళికూతురుగా, తమనుతాము ఊహించుకొని పాత్రోచితంగా ప్రవర్తిస్తూ ఉంటారు. దానివల్ల పిల్లలలో స్వయం చైతన్యం పెరిగి అహం నిర్మాణం జరుగుతుంది.

### 2. క్రీడా దశ :

ఈ దశలో పాత్ర స్వీకారం జరిగి వాటితో తధాత్మ్యం చెందుతాడు. తనచుట్టూ ఉన్న వస్తువులను ఇతరులు ఎలా చూస్తుంటారో, వారి పట్ల, ఎటువంటి దృక్పథాలను ఏర్పరచుకొంటారో ఆటువంటి దృక్పథాలనే ఆ వస్తువుల పట్ల, విషయాల పట్ల తనకు తానే ఏర్పరచుకోవడం కూడా, పాత్ర స్వీకారంలో తధాత్మ్యం పొందడమే అవుతుంది. ఇక్కడ వస్తువుల పట్ల, విషయాలను నిర్వచించడంలో తధాత్మ్యం పొందుతాడు. ఇవి, ముఖ్యంగా దాగుడు మూతలాటలలో తెలుస్తుంది. తాను ఎక్కడదాక్కోవాలో ముందుగానే నిర్ణయించుకొని ఆ పనిచేస్తాడు. తనను దొంగ కనుగొనలేని స్థానాన్ని వెదుకుతాడు. అంటే, ఇతడు ఇతరుల

ప్రవర్తనను ఊహించి తన ఊహ ప్రకారమే ఇతరులు ప్రవర్తిస్తారని విశ్వసించి అక్కడకు పోయి దాక్కొంటాడు. అంటే వారి మనస్సులను తెలిసికొంటున్నాడు. దీనిని పాత్ర స్వీకారం అంటారు. అలాగే బాలిక బొమ్మలాటలాడేటప్పుడు తను తల్లిగానో, బాలుడు తండ్రిగానో నటిస్తారు. ఇక్కడ కూడా పాత్ర స్వీకారమే జరుగుతున్నది. అంటే తనకు తానే ఒక పాత్రగా మారి ఇతరులు తనను ఎట్లా భావిస్తారో ఆ దృక్పథాన్ని ఊహించి నేర్చుకొంటాడు. బాలుడు తండ్రిగా నటించేటప్పుడు తనకు తనే తండ్రి పాత్రను స్వీకరించి, తండ్రి తనను ఎట్లా చూస్తాడో అట్లాగే తన్నుతాను భావించుకొంటాడు. ఇది కూడా పాత్ర స్వీకారమే.

ఈ పాత్ర స్వీకరాంలోనే ఆత్మభావన, ఆత్మచైతన్యం ఆవిర్భవిస్తాయి. ఎదుటివారి దృక్పథాలను తాను ఊహించుకోగలిగినప్పుడే బాలునిలో నేను అనే భావన ఏర్పడుతుంది. కాబట్టి, అతనికి ఆత్మ ప్రతిమ Self image అనుభవమవుతుంది. నేను అనే స్వీయజ్ఞానం ఇతరుల నుండి వచ్చింది.

### 3. పోటీ ఆటల దశ :

వయసు పెరుగుతున్న కొద్దీ, బాలుని అనుభవాలు, పరస్పర చర్యల పరిధి విస్తృతమౌతుంది. సమాజంలోని అనేకమంది వ్యక్తులతో పరిచయాలు పెంచుకొంటాడు. దీనితో అతని పాత్ర స్వీకారం, అనుకరణ కూడా ఎక్కువ అవుతాయి. కాబట్టి, అనేక రకాలైన ఆత్మ భావనలు అతనిలో కలుగుతాయి. ఈ విధమైన రకరకాల ఆత్మభావనలను బాలుడు ఒకదానితో మరొకదానిని సమన్వయం చేసుకోవలసి ఉంటుంది. వివిధ రకాలైన ఆత్మ భావనల నుంచి సమన్వయమైన ఒక సాధారణ ఆత్మభావన అతనిలో ఏర్పడవలసి ఉంటుంది. అప్పుడే, అతను అన్నిరంగాలలోనూ, అన్ని రకాలైన వ్యక్తులతోనూ, సామాజిక జీవనంలో ఎలా నడుచుకోవాలో సులువుగా నేర్చుకొంటాడు.

ఈ రకమైన స్థితి పోటీ ఆటల దశలో జరుగుతుందని మీడ్ భావించాడు. సంశ్లిష్ట సమూహాలలో అందరి పాత్రలను స్వీకరించడం ద్వారా అందరితోనూ ఎలా వ్యవహరించాలో అందరూ తననుంచి ఏమి ఆశిస్తారో తెలిసికొంటాడు.

### 4. నేను, నాది :

ఆత్మలేక అహంలో రెండు అంశాలు లేక దశలున్నట్లు మీడ్ గర్తించాడు. అవి నేను, నాది I am and me అనేవి. ఈ నాది ద్వారానే వ్యక్తిపై సమాజం యొక్క నియంత్రణ సాగిస్తుంది. నేను అనేది సామాజిక మార్పులకు తోడ్పడేదని మీడ్ వివరించాడు. నేను, నాదిలు మొత్తం సామాజిక ప్రక్రియలో భాగాలుగా ఉంటూ వ్యక్తులు, సమాజం రెండు కూడా సమర్థవంతంగా పనిచేయడానికి సహాయపడతాయి.

## 16.7 సిగ్మండ్ ఫ్రాయిడ్ (1856-1939)

1856 మే 6 న ఫ్రాయిడ్ జన్మించాడు. 1939 సెప్టెంబర్ 23 న పరమపదించాడు. కోపర్నికస్, డార్విన్‌లతో సమానస్థాయిలో ఫ్రాయిడ్‌ను కూడా పరిగణిస్తారు. ఫ్రాయిడ్ చెప్పిన సిద్ధాంతాలు కోపర్నికస్, డార్విన్ సిద్ధాంతాలంత గొప్పగా ప్రభావం చూపాయని వీరి నమ్మకం.

ఆధునిక మానసిక శాస్త్రం ఆద్యులలో ప్రముఖుడు ఫ్రాయిడ్. ఫ్రాయిడ్ గత శతాబ్దంలో అసలు సిసలైన మూలమైన మేధావి. ఆలోచనాపరుడు. వ్యక్తి అచేతనం యొక్క పాత్రను, ఉద్దేశాలను ఫ్రాయిడ్ ప్రధానంగా వివరించాడు. చాలా సందర్భాలలో

మన చర్యలకు సరయిన కారణాలను గ్రహించలేం. ఫ్రాయిడ్ ప్రకారం బాల్యంలోని అనుభవాలకు, వ్యక్తి మూర్తిమత్వానికి అవినాభావ సంబంధముంది. వ్యక్తి ప్రవర్తనలోని అచేతన యొక్క అసలు ఉద్దేశాలను కలలు, పొరపాటు మాటల విశ్లేషణవల్ల సైకో-ఎనాలసిస్ విధానం ద్వారా కనిపెట్టవచ్చని ఫ్రాయిడ్ భావించాడు. ఫ్రాయిడ్ ప్రకారం వ్యక్తి సమాజ సంబంధం ఘర్షణతో కూడినదై ఉంటుంది. ఫ్రాయిడ్ ఆత్మ భావనను మూడు భాగాలుగా విభజించాడు. అవి 1. ఇడ్ 2. అహమ్ 3. అధ్యహమ్. లిబిడో అంటే మూలశక్తి. ఇది ప్రతి మానవునిలోనూ కొంత పరిమాణంలో ఉంటుంది. ఈ శక్తి ఏదో ఒక రూపంలో బహిర్గతం కావాలి. దానిని అణిచిపెట్టినట్లయితే, అది మరొక రూపంలో వెలువడుతుంది. అహమ్ అనేది ఇడ్‌కు, అధ్యహమ్‌కూ మధ్య రాజీ కుదురుస్తుంది. ఇది వాస్తవికతా సూత్రం మీద పని చేస్తుంది. వ్యక్తి ఎంతవరకు ఇడ్ ఆజ్ఞలు పాటించాలి, ఎంతవరకు అతని పాశవిక కోర్కెలు తీరవలెను అనేది నిర్ణయిస్తుంది. ఇడ్‌ను పూర్తిగా అణిచివేయకూడదు. యదేచ్ఛగా వ్యక్తం చేయగూడదు కూడా. వాస్తవాలు దృష్టిలో ఉంచుకొని మధ్య మార్గంలో ఇది నడిపిస్తుంది. ఈ అధ్యహమ్ ఇడ్‌ను ఎల్లప్పుడూ అదుపులో పెట్టాలని ప్రయత్నిస్తుంది. ఈ విభాగాల మధ్య సక్రమమైన సమన్వయం వ్యక్తికి ఉంటే, ఆ వ్యక్తి సమాజంలో బాగా సర్దుబాటు చేసుకోగల్గుతాడు. ఫ్రాయిడ్ భౌతికంగా బ్రెయిన్ మూడు భాగాలుగా విభజింపబడిందని చెప్పలేదు. ఆత్మ లేక అహం, మూర్తిమత్వంతో పెరిగే సిద్ధాంతాన్ని ఫ్రాయిడ్ ప్రతిపాదించాడు. అహం అనుమతించని ఇడ్ ప్రాక్తన శక్తిని కొన్ని ప్రయోజనకరమైన మార్గాల వైపు మళ్ళించవచ్చు. దీనినే ఉదాత్తీకరణం అంటారు. ఈ ఉదాత్తీకరణం ద్వారానే మనం నాగరికతా చిహ్నాలైన మహాకట్టడాలను సృష్టిస్తున్నాం. గొప్ప పరిశోధకులు, నేరస్తులు, ఉన్మాదులలో ఈ మహాశక్తి మిక్కుటంగా ఉంటుంది. ఈ మహా శక్తిని మచ్చిక చేసుకొని, మలచి, ఉదాత్తీకరణం చెందినవారు గొప్పవారవుతారు. ఈ ప్రాక్తన శక్తిని మచ్చిక చేసుకోలేని వాడు ఫెయిల్ అవుతాడు. ఫ్రాయిడ్ తన సిద్ధాంతాలే పరిపూర్ణమైనవని ఏనాడు అనలేదు.

## 16.8 ముఖ్యపదాలు :

| | | |
|---|---|---|
| Self | - | ఆత్మ లేక అహం |
| Looking glass self | - | దర్పణంలో ఆత్మభావన, ఇతరుల ప్రతిస్పందన అనుసరించి ఆత్మ లేక అహం ఏర్పరుచుకోవడం. |
| Id | - | మూలశక్తి, ఇడ్ |
| Ego | - | అహం |
| Super Ego | - | అధ్యహమ్, అంతరాత్మతో సమానం |

## 16.9 నమూనా ప్రశ్నలు :

1. సిగ్మండ్ ఫ్రాయిడ్ యొక్క ముఖ్యమైన భావాలను వివరించండి.
2. మీడ్ భావాలను వివరించండి
3. ప్రతిబింబిత అహం దర్పణంను విమర్శనాత్మకంగా చర్చించండి.

## 16.10 చదువదగిన గ్రంథాలు :


1. Main Currents in Sociological Thought - Aaron, Raymond
2. Masters of Sociological Thought - Coser Lewis
3. Ideology and the Development of Sociological Thoery - Zeitlin Irvin
4. Social Order - Biersdt
5. Foundations of Sociological Theory - Abel. T

పాఠం - 17

# పిట్రిమ్ సోరోకిన్

# సామాజిక - సాంస్కృతిక గతిశీలత సామాజిక చలనశీలత

## 17.0 లక్ష్యం :

ఈ పాఠం ప్రధాన ఆశయం ఏమంటే, సోరోకిన్ యొక్క సామాజిక సాంస్కృతిక దృక్పథయాన్ని మరియు అతని యొక్క మూల సూత్రమైన సామాజిక సాంస్కృతిక గతిశీలతను విద్యార్థికి పరిచయం చేయడం.

## విషయసూచిక :


17.1. పరిచయం
17.2. సోషియో - కల్చరల్ డైనమిక్స్
 17.2.1 ఐడియేషనల్ సంస్కృతి
 17.2.2 సెన్సేట్ సంస్కృతి
 17.2.3 ఐడియలిస్టిక్ కల్చర్
17.3. సామాజిక చలన శీలత సిద్ధాంతం
17.4 సారాంశము
17.5. ముఖ్యపదాలు
17.6. నమూనా ప్రశ్నలు
17.7. చదువదగిన గ్రంథాలు


## 17.1 పరిచయం :

ఉత్తర రష్యాలోని వొల్గోడా రాష్ట్రంలోని కోమ అనే గ్రామీణ ప్రాంతంలో సోరోకిన్ జన్మించాడు. తల్లి అతని చిన్నతనంలోనే చనిపోయింది. సోరోకిన్, అతని సోదరుడు ఇంట్లోనుంచి పారిపోయి చర్చిలో పెయింట్ చేస్తూ జీవనభృతి సంపాదించుకొన్నారు. సోరోకిన్ గ్రామీణ ప్రాంతంనుంచి వచ్చినా కూడా, త్వరగా స్నేహితుల, గురువుల మర్యాద, మన్ననలు పొందసాగాడు. పైగా టీచర్ కోర్సు చదవడానికి స్కాలర్ షిప్‌ను పొందాడు. మతపర నమ్మకానికి చరమగీతం పాడి, సోరోకిన్ నాస్తికుడయ్యాడు. పరిణామ సిద్ధాంతానికి, సైంటిఫిక్ సిద్ధాంతాలకు అనుకూలంగా వాదించడం మొదలెట్టాడు. కరుడుగట్టిన తీవ్రవాదిగా రూపొందాడు. మంచి ఉపన్యాసకుడుగా పేరు ప్రతిష్టలు పొందాడు. రెచ్చగొట్టే ఉపన్యాసాలు ఇచ్చాడని జార్ ప్రభుత్వం సోరోకిన్‌ని మూడుసార్లు అరెస్టు చేసింది.

పటరస్‌బర్గ్‌లోని సైకోనూరో లాజికల్ సంస్థలో చేరి లెక్చరర్ అయ్యాడు. సోరోకిన్ తన ఉద్యోగ కాలంలో విస్తృతంగా వ్రాసి ప్రచురించాడు. రష్యాలోని రాజకీయ పరిణామాలు సోరోకిన్‌ని ప్రభావితం చేసాయి. బోల్షివిక్ ప్రభుత్వాన్ని విమర్శించినందులకు బోల్షివిక్ ప్రభుత్వం మూడు సార్లు సోరోకిన్‌ని అరెస్ట్ చేసింది. లెనిన్ జోక్యంతో సోరోకిన్‌కు ఉరిశిక్ష తప్పి, దేశ బహిష్కరణ

జరిగింది. జెకోస్లోవికియాలో కొద్ది కాలం ఉన్నాక, అమెరికాలోని మెన్నె సోటా యూనివర్శిటీలో చేరాడు. ఆ తర్వాత, సోరోకిన్ హార్వర్డ్ యూనివర్శిటీలో చేరి, రిటైరయిన దాకా అదే యూనివర్శిటీలో ఉన్నాడు.

సోషియాలజీ ఆఫ్ రివల్యూషన్, సోషల్ మొబిలిటీ, కాంటెంపెరరీ సోషియాలజికల్ థియరీ, ప్రిన్సిపల్స్ ఆఫ్ రూరల్ అండ్ అర్బన్ సోషియాలజీ, ఎ సిస్టమాటిక్ సోర్సు బుక్ ఇన్ రూరల్ సోషియాలజీ మొదలైనవి సోరోకిన్ రచనలు. సోరోకిన్ యొక్క సామాజిక శాస్త్ర సిద్ధాంతం స్టాటిస్టిక్స్, డైనమిక్స్ మధ్య తేడా మీద ఆధారపడి ఉంది. సోషల్ మరియు కల్చరల్ డైనమిక్స్ గూర్చి సోరోకిన్ రచనలు అసలైనవి, ప్రయోజనకరమైనవి, మార్గదర్శకమైనవి.

సోరోకిన్ ప్రకారం సరస్పర చర్య ప్రక్రియలో మూడు విభాగాలుంటాయి.

(1) పరస్పర చర్యలు నెరపే మానవ కర్తలు

(2) మానవుల ప్రవర్తనను గైడ్ చేసే విలువలు, కట్టుబాట్లు, అర్థాలు

(3) చర్యల వరుసక్రమంలో విలువలు కలసి ఉండే భౌతిక దృగ్విషయం.

విలువలు, కట్టుబాట్లు, అర్థాలు మొదలగు వాటి ప్రస్తావన లేకుండా, మానవుల అంశాలను, కార్యకలాపాలను అధ్యయనం చేసే ప్రయత్నాన్ని సోరోకిన్ తిరస్కరిస్తాడు. మానవుల చర్యల ప్రతిచర్యల దృగ్విషయాన్ని అర్థరహితంగా చేసినపుడు, అర్థవంతమైన అంశాలను లేకుండా అయినపుడు, కేవలం బయోఫిజికల్ దృగ్విషయంగా అవుతుంది. పైగా, బయో-ఫిజికల్ సైన్సు విషయంగా రూపొందుతుందని సోరోకిని భావిస్తాడు. సాంస్కృతిక కారకాలను, సోరోకిన్, సామాజిక ప్రవర్తనకు నిర్ణయాత్మక అంశాలుగా పరిగణిస్తాడు.

సోరోకిన్ ప్రకారం ఈ క్రింది వాటి అవగాహన ప్రధానం.

(1) పరస్పర చర్యలలో మూర్తిమత్వం

(2) పరస్పర చర్యలు నిర్వహించే మూర్తిమత్వాలు గల సమాజం మొత్తం.

(3) మూర్తిమత్వం, సమాజం కూడా సంస్కృతి అనే పునాది మీద ఆధారపడ్డాయి.

పరస్పర చర్యల ద్వారా వ్యక్తులు, వేడుకలు, పండుగలు, కళలు లాంటి భౌతిక పరవాహికల ద్వారా సంస్కృతి అర్థాలను తెలియబరచగం జరుగుతుంది. సామాజిక వ్యవస్థ, అవ్యవస్థ, పునర్నిర్మాణం అనే ప్రక్రియ చుట్టూ అతని ఆసక్తి కేంద్రీకృతమై ఉంది. ఈ ప్రక్రియ కూడా సామాజిక మార్పు ప్రధానాంశంగా తరచూ హెచ్చు, తగ్గులకుగురయ్యే చరిత్రను దృష్టిలో గమనంలోకి ఉంచుకొంటుంది. అతని ప్రధాన భూమిక సామాజిక వాస్తవం. ఆ వాస్తవాంశంలో సుప్రా-ఆర్గానిక, సుప్రా-ఇండివుడ్యుయల్, సామాజిక సాంస్కృతిక వాస్తవంలాంటివి నిశ్చయింపబడి ఉంటాయి.

సామాజిక ప్రతిచర్యల విభాగాల ఎనాలిసిస్‌లో సోరోకిన్ ఆర్గనైజ్ కాని, ఆర్గనైజ్ అయిన, అవ్యవస్థా స్థితి గల వ్యవస్థల మధ్య గల తేడాను విభజిస్తాడు. అతను అనేక విధాలైన నీతిపరమైన, లీగల్ కంట్రోళ్లను గూర్చి చర్చిస్తాడు. సోరోకిన్ కుటుంబ తరహా, కంపల్సరీ, కాంట్రాక్టు తరహా సంబంధాల ఫలితంగా నెలకొనే ఐకమత్యం, విరుద్ధం, ఇష్టాయిష్టాలతో గూడిన ప్రతిచర్యల

గూర్చి పేర్కొంటాడు. సమూహంలోని సభ్యుల మధ్య అవినాభావ సంబంధం లేక ఆత్మీయత లేని సంబంధం గల స్థితిననుసరించి సమూహాలను విభజిస్తాడు.

సోరోకిన్ ప్రకారం సమూహాలు ఏకైక బాండడ్‌నెస్‌తో లేక అనేక రకాల బంధాలతో ఉండవచ్చు.

## 17.2 సోషియో - కల్చరల్ డైనమిక్స్ :

సోరోకిన్‌కు మూర్తిమత్వాన్ని చర్య - ప్రతిచర్యలలో సబ్జెక్టుగా అవగాహన చేసుకోవటంలోనే ఆసక్తిగాక, సమాజంలో పరస్పర చర్యలు నెరపే మూర్తిమత్వాల మొత్తాన్ని అర్థం చేసుకోవడంలో కూడా ఆసక్తి ఉంది. పరస్పర చర్యల డైనమిక్స్‌లో మూర్తిమత్వం మరియు సమాజం కూడా సంస్కృతి అనే పునాది మీద ఆధారపడి ఉన్నాయి. సోరోకిన్ ప్రకారం సంస్కృతి అనగా విలువలు, కట్టుబాట్లు, అర్థాలు కలసిన మొత్తం మరియు ప్రతిచర్యలు నెరపే వ్యక్తులు చేసే పండుగలు, కళలు మొదలైన వాటి ద్వారా విలువలు, కట్టుబాట్లు, అర్థాలు బహిర్గతం చేయబడుతుంది.

సోరోకిన్ యొక్క విశేషరచనైన 'సోషల్, కల్చరల్ డైనమిక్స్'లో సామాజిక, సాంస్కృతిక మార్పుకు పూర్తి వివరణ ఇవ్వడానికి ప్రయత్నించి ., తన వాదనలకు అనుకూలంగా బలమైన స్టాటిస్టికల్ సాక్ష్యాలను, పరిశోధనలను ఉదహరించాడు. మానవ సమాజాల, సంస్కృతాల విశాల దృశ్యాన్ని, మొత్తాన్ని సర్వే చేస్తూ మరియు సామాజిక - సాంస్కృతిక అంశాలలో చారిత్రక బేధాలు, తేడాలుంటాయని అనేకనేక ప్రతిపాదనలు సర్వేలో చేసాడు సోరోకిన్. మానవ పరిణామ క్రమం ఏకపక్షంగా, యూనిలేటరల్‌గా వాటిల్లినదనే వివరణను వ్యతిరేకించాడు సోరోకిన్. అంతేగాక పరిణామం చక్రీయపరంగా, వాటిల్లుతుందనే వాదనను కూడా ఉదహరణలు ఇస్తూ వ్యతిరేకిస్తాడు.

సోరోకిన్ నమ్మకం ప్రకారం సామాజిక - సాంస్కృతిక దిగ్విషయాలు కల్చరల్ దృక్పధాల మీద ఆధారపడ్డాయి. వీటినే మెన్‌టాలటీస్ అతను పిలుస్తాడు. ప్రతి సంస్కృతి, అది ఉన్నంత వరకు, దాని ప్రధాన భావాలను, అర్థాలను వెల్లడిస్తూంటూంది. ఆ సంస్కృతి వెల్లడించబడే పనితీరుననుసరించి సంస్కృతి యొక్క కార్టర్ లేక మూడ్ గుర్తింపబడుతుంది.

సోరోకిన్ ప్రకారం సంస్కృతి అంటే ఇద్దరూ లేక అంతకన్నా ఎక్కువ మంది చేతనా, అచేతనా చర్యల, ప్రతిచర్యల ద్వారా సృష్టించబడి లేక సరిచేయబడినదై, వ్యక్తుల ప్రవర్తనను కండిషన్ చేస్తుంటుంది. సంస్కృతికి మూడు విభాగాలుంటాయి. ఈ మూడింటికి ఒకదానికొకటి సంబంధం కల్గి ఉంటుంది, అయినా ప్రతి విభాగం గుర్తించబడుతుంది. అవి (ఎ) పనిభార్యయిన సంస్కృతీ వ్యవస్థలు. ఈ వ్యవస్థలు భావనలను, అర్థాలను కల్గిలేక పొంది ఉంటుంది. (బి) సంస్కృతి వ్యవస్థలు సామాజీకరణ అయి పరస్పర చర్యలు కల్గి ఉంటాయి. (సి) సామాజిక - సాంస్కృతిక వ్యవస్థలో ప్రతిచర్యలు ముఖ్యమైన విభాగంగా ఉంటుంది.

సోరోకిన్ ప్రకారం మూడు ప్రధానమైన ప్రాతిపదికల ద్వారా రియాలిటీ స్వభావాన్ని ఊహించడానికి ఉన్నాయి. వాస్తవాన్ని నేరుగా సెన్సెస్ ద్వారా గ్రహించటం లేక అతీత శక్తుల వల్ల సత్యాన్ని గ్రహించటం లేక మధ్యస్థ పద్ధతిలో వాస్తవాన్ని గ్రహించడం.

ఈ పైన చెప్పబడిన వాటితో సరిపడు మూడు మార్చరాని వాస్తవం యొక్క పద్ధతులున్నాయి. అవి సెన్సరీ, స్పిర్చువల్, రేషనల్, చరిత్రలో వివిధ దశలలో ఈ మూడు మనస్తత్వాలలో ఏదో ఒకటి ప్రాముఖ్యత వహిస్తూ, దాని తత్వాన్ని ప్రభావాన్ని, లక్షణాన్ని, ఆలోచనలు మీద, అనుభవాల మీద చూపి, ఆ యుగం ప్రత్యేకతను చూపుతుంది. సమాజం యొక్క ముఖ్య సంస్థలైన కళ, సైతత్వం, సైన్సు, టెక్నాలజీ, నుతరం మొదలగునవి. వాటిల్లో మూడింటిలో ప్రధాన మనస్తత్వం ప్రతిబింబిస్తాయి. సోరికిన్

ప్రకారం మూడు ప్రధాన సాంస్కృతిక మనస్తత్వాలు ఒకదాని తర్వాత మరొకటి అనుసరించి వెల్లడించబడతాయి. సెన్సేట్ ఫారమ్ తర్వాత ఐడియేషనల్ ఫారమ్, ఆ తర్వాత ఐడియలిస్టిక్ ఫారమ్ వెల్లడించబడుతుంది. ఇవన్నీ చక్రంలాగా పూర్తిగా తిరిగాక మళ్ళీ సెన్సేట్ సంస్కృతితో మొదలయి చక్రంలాగా మూడు వెల్లడించబడతాయి. ఈ విధానాలు అన్నీ వాటి ఉద్ధాన పతనాలు ఒక ప్రత్యేక ఆర్డర్ ప్రకారం వాటిల్లుతాయి. లక్షణాలు ఈ క్రిందివిధంగా ఉంటాయి.

17.2.1. ఐడియేషనల్ సంస్కృతి:

ఐడియేషనల్ లేక చింతనాత్మక సంస్కృతిలో నిజమైన విలువ, నిజమైన వాస్తవం జీవజ్ఞానంలోనూ, అధిజీవజ్ఞానంలోనూ, హేత్వర్థక దైవంలోనూ ఉంటుంది. ఈ సంస్కృతిలోనున్న ప్రజలు సత్యంలో విశ్వాసాన్ని దానివెనుక అధిభావనలను, అంతస్సత్వాన్ని నమ్ముతూ ఉంటారు. ఈ సంస్కృతిలో భౌతికేతర, దేవతా సంబంధమైన విలువలుంటాయి. అంతిమ సత్యం స్పిర్చుయల్ అనే భావన ఈ సంస్కృతిలో ఉంటుంది. చింతనాత్మక లేక ఐడియేషనల్ సంస్కృతి ఉన్న ప్రపంచంలో సర్దుబాటుకు ప్రాముఖ్యతను ఇస్తుంది.

లక్షణాలు:

1) రియాల్టీని భౌతికేతరంగాను, నిత్యసత్యంగాను, ఎల్లప్పుడూ ఉండేదిగానూ, నాన్-సెన్సేట్‌గాను భావించబడుతుంది.

2) అవసరాలు, అంతిమ ఆశయాలు స్పిర్చువల్‌గా ఉంటాయి.

3) వీటిని సాధించడమనేది గొప్ప విషయం, మరియు అత్యంత అధికమైన అంశం.

4) ఈ ఆశయాల సాధనలో కొన్ని భౌతిక అవసరాలను ప్రయత్నాపూర్వకంగా తగ్గించుకోవడం ఉంటుంది.

సోరోకిన్ ఐడియేషనల్ సంస్కృతిని రెండు రకాలుగా విభజిస్తాడు. అవి (1) ఎసటిక్ ఐడియేషనల్, (2) యాక్టివ్ ఐడియేషనల్ సంస్కృతి. ఎసటిక్ ఐడియేషనల్ సంస్కృతి సెన్సేట్ ప్రపంచాన్ని తిరస్కరిస్తుంది. యాక్టివ్ ఐడియేషనల్ సంస్కృతిలో సెన్సేట్ ప్రపంచాన్ని స్పిర్చువల్ విలువల దృష్టిలో మార్చటానికి ప్రయత్నం ఉంటుంది.

**17.2.2. సెన్సేట్ సంస్కృతి:**

సెన్సేట్ సంస్కృతిలో ఉన్న ప్రజలు వాస్తవాలను, జ్ఞానేంద్రియ మూల్యాలతో పరికిస్తారు. జ్ఞానేంద్రియాలు గమనించే సత్యం, విలువ కాకుండా మరే విలువ సత్యం లేదు. చింతానాత్మక సంస్కృతికి సెన్సేట్ సంస్కృతి పూర్తి వ్యతిరేకం.

**లక్షణాలు:**

1) సెన్సె అవయవాలు గ్రహించినదే సత్యంగా సెన్సెట్ మనస్తత్వం భావిస్తుంది.

2) సెన్సేట్ రియాల్టీ మారుతోండేదిగా, పరిణామం చెందేదిగా భావించబడుతుంది.

3) భౌతిక అవసరాలను తీర్చడమే సెన్సేట్ అవసరం, ఆశయంయై ఉంటుంది.

4) బాహ్యా ప్రపంచాన్ని మార్చటం ద్వారా ప్రకృతిని జయంచడం ద్వారా భౌతిక అవసరాలు తీర్చుకోవడం జరుగుతుంది. క్లుప్తంగా సెన్సేట్ సంస్కృతి ఐడియేషనల్ సంస్కృతికి వ్యతిరేకం.

### 17.2.3. ఐడియలిస్టిక్ కల్చర్:

ఐడియలిస్టిక్ లేక ఆదర్శ సంస్కృతిలో వాస్తవ విలువలు, వాస్తవ సత్యాలు కొంత భాగం అధి దైవికం కొంత భాగం అధిఘ్రూణం, సెన్సరీ అయి ఉంటుంది. ఆదర్శ సంస్కృతి చింతన, విషయం సంస్కృతుల సమ్మేళనం.

1) గుణాత్మకంగా, ఈ సంస్కృతి సూపర్‌సెన్సరీ, కొంత భాగం సెన్సరీ మిళితం అయి, ఐడియలిస్టిక్ సంస్కృతి అధిక లక్షణాలను అధిక భాగం పొంది ఉంటుంది.

2) రియల్టీ అనేక విధాలు. స్పిర్చువల్ విలువలు పైస్థాయిలో ఉంటాయి.

3) ఈ సంస్కృతిలో విలువలు సాధించడం సెల్ఫ్‌ను మార్చుకొని, సెన్సేట్ ప్రపంచాన్ని మార్చుకోవడం మీద ఆధారపడి ఉంటుంది.

సోరోకిన్ మిళితం అయిన సంస్కృతులను గూర్చి వ్రాస్తాడు. సోరోకిన్ అతని పరిశోధన బృందం సోరోకిన్ థియరీకి మద్దత్తుగా ఎంతో డేటాను సేకరించారు. సేకరించిన వివరాలు ఈ క్రింది పట్టికలో చూడవచ్చు.

| Name of the Culture | Period | Type of Culture |
|---|---|---|
| Greek | 12C BC - 5C BC | Ideational |
| Greek | 5C BC - 4C BC | Idealistic |
| Roman | 4C BC - 4C AD | Sensate |
| Roman | 4C BC - 6C AD | Idealistic |
| Roman | 6C BC - 12C AD | Idealistic |
| Roman | 12C AD - 14C AD | Idealistic |
| Roman | 14C AD - 20C AD | Sensate |

సోరోకిన్ యొక్క సామాజిక - సాంస్కృతిక దృగ్విషయంలో మూడు సూత్రాలున్నాయి. అతని సామాజిక - సాంస్కృతిక పరివర్తన సిద్ధాంతానికి ఆ మూడు సూత్రాలే మూలాధారం. ఆ సూత్రాలు (1) వర్తుల పరివర్తన సూత్రం (2) నిత్య పరివర్తన సూత్రం (3) నియమిత సూత్రం.

### (1) వర్తుల పరివర్తవ సూత్రం:

సామాజిక - సాంస్కృతిక దృగ్విషయాలు మళ్ళీ, మళ్ళీ వస్తూంటాయన్న విషయాన్ని తిరస్కరించి ఏ రెండు సాంస్కృతిక విషయాలు చరిత్రలో పునరావృతం కావని చెప్పేవాదాన్ని సోరోకిన్ తిరస్కరించి, సామాజిక పరివర్తన ప్రక్రియలో దృగ్విషయాలు మళ్ళీ, మళ్ళీ కనిపిస్తూ ఉంటాయని వివరించాడు. ఏ సామాజిక వ్యవస్థయినా కొంతకాలం ఒకే ప్రక్రియ ద్వారా మార్పు చెందుతూ లక్ష్యాన్ని చేరుకొంటుంది. లక్ష్యాన్ని చేరుకొన్న తర్వాత, ఆ సంస్కృతి తిరిగి మరో ప్రక్రియ ద్వారా మార్పు చెందుతూ లక్ష్యాన్ని చేరుకొంటుంది. లక్ష్యాన్ని చేరుకొన్న తర్వాత, ఆ సంస్కృతి తిరిగి మరో ప్రక్రియ ద్వారా మార్పు చెంద ప్రారంభిస్తుంది. ఈ విధంగా ఒక కాలంలో ఒక ప్రదేశంలో ఏర్పడ్డ నిర్దిష్ట సంస్కృతి ఉచ్ఛ స్థితికి వస్తుంది. భావనా వ్యవస్థల విశ్లేషనా పద్ధతులు

సమకూర్చుకొని, సామాజిక పరివర్తన ఏకముఖంగా కేంద్ర బిందువు ఆధారంగా సాగుతుందని, సంస్కృతి ఒక చోట ఉన్నత స్థాయికి చేరుకొని నిలిచి పోతుందని, సోరోకిన్ వాదించాడు. సంస్కృతి వ్యతిరేకం కావడం ప్రారంభించగానే, సంస్కృతి మరో కేంద్రం వైపు పయనిస్తూ ఉంటుంది. సాంస్కృతిక పరివర్తన ఒక వైపు విషయ ఆలోచనలకు, మరో వైపు చింతనాత్మక ఆలోచన వైపు మొగ్గుచూపుతూ ఉంటుంది. ఈ ఊగిసలా మిశ్రమ సంస్కృతికి దారి తీయవచ్చు.

**2) నిత్య పరివర్తన సూత్రం:**

సంస్కృతి అవతరణోద్యమం నుండి మొదలై గమ్యానికి చేరే కారకాలను తానే సృష్టించుకోవడాన్ని నిత్య పరివర్తన సూత్రమనవచ్చు. ఏ సామాజిక సంస్కృతిక వ్యవస్థలో కారణాలు లేదా ఫలితాలు అయినా ఆ వ్యవస్థలోనే ఉత్పన్నమవుతూ ఉంటాయి. ఇవి బహిర్గతంగా వచ్చిన కారణాలు కావు. జీవప్రాణికి చలనం ఎలాంటి సామాన్య లక్షణమో, సమాజ సంస్కృతికి చలనం కూడా అలాంటి ముఖ్యమైనదే. సమూహ జీవిత గమనంతోపాటు ఇది తిరుగుతూ ఉంటుంది. కొంత దూరం సాగి గమ్యాన్ని చేరిన తర్వాత అక్కడి సంస్కృతి నశించి మళ్ళీ కొత్త రూపాన్ని ధరిస్తుంది. తిరిగి మరో ప్రయాణాన్ని సాగిస్తుంది. ప్రస్తుతం ఉన్న సామాజిక సంస్కృతి వ్యవస్థ చరిత్రలో చాలా ప్రయాణాల అనంతరం స్థిరపడిన సంస్కృతిగా పేర్కొనవచ్చు. నిరంతరం జరిగే ఈ పరివర్తనను ఎవరూ అడ్డుకోలేరని భావించాడు సోరోకిన్.

**3) నియమిత సూత్రం:**

సామాజిక సంస్కృతిలో తేడాలకు కూడా నిర్మాణపరమైన హద్దు ఉంటుంది. ఈ విషయంలో దృగ్విషయ ప్రక్రియ కొంతకాలం ఎలాంటి పరివర్తన లేకుండా కొనసాగుతూనే ఉంటుంది. ఎపుడో ఒకప్పుడు తొందరగా అయినా, ఆలస్యంగానైనా ఈ దృగ్విషయం తన హద్దుకు చేరుకొంటుంది. అక్కడి నుండి క్రొత్త పుంతలు తొక్కుతుంది. చింతన, ఆదర్శ సంస్కృతులు ఆధిక్యతను చూపించి తమ హద్దు దాటిపోతాయో అపుడు, వాటిల్లో వ్యతిరేకత కనిపిస్తుందని సోరోకిన వివరించాడు. సామాజిక సంస్కృతీ పరివర్తనను వాస్తవిక సమాచారంపై ఆధారపడి విశ్లేషించాడు సోరోకిన్. సోరోకిన్ ప్రకారం సామాజిక - సాంస్కృతిక విలువలకు, అర్థాలు, సమైక్య సమాజంలోని ప్రధాన సామాజిక సంస్థలలో గమనించవచ్చు. సాంస్కృతిక చరిత్రలో మౌలిక భావనలు దశలవారిగా అంతర్గతంగా పెంపొందుతాయి. అయితే ఏ దశలోనైనా కళ, తత్వం, సైన్సు, మతం, అనే ఐదు సాంస్కృతిక విభాగాలు ఏకరీతిగా స్థిరంగా ఉండేలా, ఆయా విభాగాలు వాస్తవికతను బహిర్గతం చేయడానికి ప్రయత్నిస్తాయి.

## 17.3 సామాజిక చలనశీలత సిద్ధాంతం:

సామాజిక చలనశీలత సామాజిక స్తరీకరణ అధ్యయనంలో అసాధారణ స్థాయిని, గొప్ప స్థానాన్ని పొందుతాడు సోరోకిన్ ఆయా పరిభాష పదాలకు సోరోకిన్ చెప్పిన నిర్వచనాలు స్టాండర్డ్ నిర్వచనాలయ్యాయి. అతని సామాజిక మరియు సాంస్కృతిక చలనశీలత అధ్యయనం ప్రామాణికమైనదిగాక శ్రేష్టమయినది. సామాజిక సమూహాలలో కదలికను గూర్చి తెలుసుకోవాలంటే, ముందుగా వ్యవస్థాపరంగా సామాజిక స్తరీకరణ లక్షణాన్ని గూర్చి తెలుసుకోవాలి. నియత జనాభాను ఉపరిత వర్గాలలో అధిక్రమంగా ఉంచి చూడటమే స్తరీకరణగా రూపొందుతుందని సోరోకిన్ భావన. స్పష్టంగా స్తరీకరణ ఉనికి ఉపరితలాల్లో, క్రింది వర్గాల్లో తేటతెల్లమవుతూ ఉంటుంది. అసమానంగా పంపిణీ అవుతున్న హక్కులు, ప్రయోజనాలు, బాధ్యతలు, సమాజాధికారాలు, ప్రభావాలు సభ్యుల మధ్య కన్పించడం అనే ప్రాతిపదిక తయారయి ఉంటుంది. ఈ రకమైన స్తర నిర్మాణం ప్రతి సమాజంలోనూ ప్రతిపక్షంగా కన్పిస్తూనే ఉంటుంది. స్తరీకరణ వ్యవస్థ ఆర్థిక స్తరం, రాజకీయ స్తరం, వృత్తి స్తరం అనే వాటిని కల్గి ఉంటుంది. ఈ మూడు స్తర

నిర్మాణాలే కాకుండా సమాజంలో మరో రెండు దృక్పథాలను గుర్తిస్తాడు సోరోకిన్. అవి (1) వాస్తవ దృక్పథం, (2) వాస్తవ సమీప దృక్పథం వ్యవస్థీకరించి వాస్తవ సమీపస్తరంలో సభ్యులు వ్యక్తులు అదే అధిక్రమ స్తరంలో ఉండి అటువంటి హక్కులు, విధులు నడవడిక నియమితులు కల్గి ఉంటారు. కాని, వాస్తవ స్తరానికి చెందరు. సోరోకిన్ ప్రకారం సామాజిక అసమానత అనేది విశ్వజనీయంగా ఉంటుంది. ఏ వ్యవస్థ కృత వర్గం, స్తరీకరణ పొందకుండా సమాన హక్కులు, విధులు సమూహంలో అందరి సభ్యులకు సమానంగా విభజిస్తూ ఉండదని నొక్కి చెప్పాడు. వేర్వేరు సమాజాలలో స్తరీకరణ పరిమాణంలోనూ, విలువలోనూ తేడా పొందుతూ ఉండవచ్చు. మౌలిక స్తర సంబంధం గుణగణాలలో లీనం చెందుతూ, ఆర్థిక బంధాలతో వృత్తి సంబంధం కలిసి పోయిన వివరాలను, రెండు సమాజ వర్గాలకు పోలుస్తూ, ఒక్కో వర్గాన్ని విడదీయవచ్చు. ఈ విధంగా సమాజ వర్గం, సమూహం నుంచి వేరు పొందుతూ ఉంటుంది. ఈ చట్రం పరిధిలో సమాజంలో ఒక స్థితి నుండి మరొక స్థితిక సాగిపోవడం గతిశీలతగా భావించాడు సోరోకిన్.

సామాజిక వర్గానికి సోరోకిన్ ఈ క్రింది లక్షణాలను ప్రతిపాదించాడు. అవి (1) లీగల్‌గా స్వేచ్ఛ ఉన్న వర్గమైనా నిజానికి సెమీ సంవృత వర్గంగానే ఉండటం (2) సాధారణ స్థితి కల్గి ఉండటం (3) ఏకత్వ లక్షణం గలది (4) అలాంటి స్వభావమే గల ఇతర వర్గాలకు వ్యతిరేకతత్వం (5) పాక్షికంగా ఆర్గనైజ్ కాబడినది (6) వర్గ ఐక్యతను గూర్చి పాక్షికంగా అవగాహన గలది (7) 18, 19, 20 శతాబ్దాలలో పశ్చిమ సమాజాల లక్షణాలు గలది. (8) వివిధ బంధాలు గల సమూహం మరియు రెండు బంధాలతో పెనవేసుకొని ఉండటం జరుగుతుంది. ఆ రెండు బంధాలు (1) వృత్తిపరమైన, ఆర్థికపరమైనవి (2) హక్కులు, బాధ్యతలతో గూడిన సామాజిక స్తరీకరణ.

సోరోకిన్ సామాజిక గతిశీలతను విశాల దృక్పథంతో నిర్వచించాడు. మానవ చర్యల ద్వారా ఒక సామాజిక స్థాయి నుంచి మరొక సామాజిక స్థాయికి వ్యక్తి గాని, సామాజిక విలువగాని, వస్తువుగాని మార్చబడినపుడు సృష్టించబడినపుడు, ఆ స్థితిని సామాజిక గతిశీలతగా భావిస్తాడు సోరోకిన్.

సోరోకిన్ సలహా ప్రకారం యధార్థంగా కావలసినదేమిటంటే, సమూహాల జనాభా మధ్య సంబంధం యొక్క ప్రాతినిధ్య ఎనాలిసిస్ మరియు వివిధ జనాభాలతో ఈ సమూహాల సంబంధం యొక్క ప్రాతినిధ్య ఎనాలిసిస్.

సోరోకిన్ ప్రకారం సామాజిక గతిశీలత రెండు రకాలుగా సమాజస్తరీకరణ వ్యవస్థల ద్వారా సంభవిస్తుంది.

అవి (1) సమస్తరీయ గతిశీలత

(2) విషయ స్తరీయ గతిశీలత

సమస్తరీయ గతిశీలత అంటే ఒక స్థానంలో నుంచి అదే లెవల్ స్థానం, స్థాయికి మారడం. వ్యక్తికి ఉద్యోగ స్థాయిలో మార్పు వచ్చినా, స్టేటస్‌లో మార్పుండదు. విషయస్తరీయ గతిశీలతలో సామాజిక హోదాలో మార్పు - హోదాలో పెంపుదల, తగ్గుదల సంభవిస్తుంది. ఈ గతిశీలత గుణాత్మకతతో కూడినది.

గతిశీలతలో సమాజంలో పైకెదగడం, దిగజారడం అనే రెండు తరహాలు నిత్యం ఉంటాయి. తొలుతగా ఒక ప్రక్క క్రింది స్థాయి వాళ్ళు సామాజిక వ్యవస్థలో, పైకెదుకుతుండగా; మరో ప్రక్క పై స్థాయి వ్యక్తులు క్రింది స్థాయికి దిగుతారు. ఈ రెండు ప్రక్రియలు విషయస్తరీయ అవగాహనకు ఉపయోగిస్తాయి. విషయస్తరీయలో ఉన్న రెండు తరహాలైన గతిశీలత - క్రింది స్థాయికి దిగజారడం, పై స్థాయి కెదగడం - కారణాలు, లక్షణాలు వేర్వేరుగా ఉంటాయి. కొన్ని సందర్భాలలో గతిశీలతకు కారణాలు తేలికగా అవగాహనగావు కూడా! సోరోకిన్ దృష్టి సమూహం మీదే కేంద్రీకరించాడు. కాని వ్యక్తులు మీదగాదు. వ్యక్తులు సమాజంలో

హోదా విషయంలో పైకెదగటం, క్రిందికి దిగజారడమనేది సర్వసాధారణ విషయం. సమూహాలు పై స్థాయికి ఎదగడం, క్రింది స్థాయికి దిగజారడం అనే అంశం వ్యక్తుల గతిశీలత అనే అంశం కన్నా - జాగరూకతతో పరిశీలించదగ్గ ముఖ్యమైన విషయం.

గతిశీలతలో సోరోకిన్ పరిశోధన అంతా విషయస్తరీయ గతిశీలత, సామాజిక వరణం మెకానిజం గూర్చి మరియు వివిధ స్తరాలలో వ్యక్తుల పంపకాన్ని గూర్చి తెలుసుకొనే ప్రయత్నం చుట్టూ కేంద్రీకృతమై ఉంది. సోరోకిన్ సామాజిక వ్యవస్థలో వ్యక్తులను ఒక స్థాయి నుంచిపై స్థాయికి ఎదిగే ప్రక్రియలో వడపోసే, జల్లెడ వేసే వాటిని గుర్తిస్తాడు. మిలిటరీ, చర్చి, స్కూలు, రాజకీయ ఆర్థిక ఆర్గనైజేషన్స్ వ్యక్తుల స్థాయిని విషయస్తరీయ గతిశీలతలో ప్రభావితం చేస్తాయి. యుద్ధసమయాలలో సైన్యం సామాజిక నిచ్చెన లాగా ఉండి క్రింది స్థాయి వ్యక్తులు పై స్థాయికి ఎదిగే అవకాశం కల్పించి, సమాజంలో మంచి స్థానాన్ని పొందేటట్లు చేస్తుంది. మధ్య యుగంలో యూరప్‌లో కాథలిక్ చర్చి విషయస్తరీయ గతిశీలతలో వ్యక్తులు పై స్థాయికెదిగే ప్రాసెస్‌లో మంచి పాత్ర వహించింది. రాజకీయ ఆర్గనైజేషన్స్ ప్రజాస్వామ్యంలో, పారిశ్రామిక సమాజంలో స్కూలు నిచ్చెనలాగా, ఎలవైటర్స్‌లాగా వ్యక్తులు సామాజిక స్థాయిలో పైకెదగడానికి అవకాశం కల్పిస్తాయి. ఈ సంస్థలన్నీ సామాజిక వరణంలో సమాజంలో వ్యక్తులకు స్థాయి పంపకంలో తగిన, సముచిత పాత్ర వహిస్తాయి. అవి ఏఏ వ్యక్తులు పై స్థాయికి ఎదుగుతారు క్రింద స్థాయికి దిగుతారు నిర్ణయించి, వ్యక్తులకు వివిధ స్తరాలను కేటాయించి, వ్యక్తులకు కదలికలకు గేట్లు తెరవడం లేక ఆటంకాలు కల్పించడం చేస్తాయి.

సోరోకిన్ స్తరాలు కదలికలను, మార్పులను, వాటివల్ల సమాజంలో వచ్చే పాజిటివ్, నెగిటివ్ ఫలితాలను అవగాహన చేసుకోవడానికి కృషి చేస్తాడు. అధిక గతివీలత వ్యక్తుల ఇరుకు మనస్తత్వాన్ని, వృత్తి తదితర ప్రత్యేక అవలక్షణ ధోరణులను తగ్గించి మేధోపర అవగాహనకు, జీవనానికి మంచి సమాజ స్థాయికి వ్యక్తుల పంపకానికి దోహదం చేస్తుంది. గతిశీలత అవ్యవస్థా స్థితి వ్యక్తుల మీద, సామాజిక వ్యవస్థల మీద చెడు ఫలితాలు కలుగజేస్తుంది. మానసిక వత్తిడి, స్ట్రెస్ పెరిగి మానసిక వైపరిత్య ధోరణులు, ఏకాంతంగా ఉండే తత్వం, ఎడబాడు వ్యక్తులలో పెరిగి సమూహాలకు దూరమవుతారు. గతిశీలత నైతిక విలువలను దిగజార్చవచ్చు. ఆత్మీయతను, అనుబంధాన్ని తగ్గిస్తుంది. అంతేగాక, సామాజిక-మానసిక ఎడబాటు, వంటరితనాన్ని వ్యక్తులలో పెంచుతుంది అధిక గతిశీలత.

## 17.4. సారాంశం:

సోరోకిన్ రచన ఎల్లప్పుడూ విశేష భావనల స్టోర్‌హౌస్ లాగా ఉంటుంది. సోరోకిన్ సామాజిక గతిశీలతను కేవలం వ్యక్తులు వివిధ స్థానాలు ఆక్రమించుకోవడం గూర్చే గాకుండా, వివిధ సమూహాల మధ్య ఎక్ఛేంజ్‌గా అర్థం చేసుకోవలెనని భావిస్తాడు సోరోకిన్ సమాజ శాస్త్రానికి ఎనలేని సేవ చేసాడు.

మర్టన్ పేర్కొన్నట్లు సోరోకిన్ సమాజశాస్త్రం ఉన్నంతవరకు గుర్తుంటాడు. నిజానికి సోరోకిన్ యొక్క గతిశీలతను గూర్చిన భావాలు పరిశోధనకు ఎన్నో మార్గాలను సుగమం చేస్తాయి.

## 17.5. ముఖ్యపదాలు:

| | | |
|---|---|---|
| Ideational | : | ఈ సంస్కృతిలో అతీత శక్తుల వల్ల సత్యం, వాస్తవం ఏర్పడుతుందనే భావన ఉంటుంది. |
| Sensate Culture | : | మనం చూసి గ్రహించేవే సత్యాలు అనే భావన కల్గిన సంస్కృతి. |
| Idealistic Culture | : | పై రెండు తరహా భావనలు కలసి ఉండే మిళిత సంస్కృతి. |

| | | |
|---|---|---|
| Social Mobility | : | సామాజిక చలనశీలత |
| Horizontal Mobility | : | సమస్తరీయ గతిశీలత |
| Vertical Mobility | : | విషయ స్తరీయగతిశీలత |
| Social Serve | : | సామాజికపర వడపోత విధానాల వ్యవస్థ |

## 17.6. నమూనా ప్రశ్నలు:

1. సోషియో - కల్చరల్ డైనమిక్స్ గూర్చి వ్రాయుము.

2. సామాజిక చలనశీలత సిద్ధాంతం గూర్చి వ్రాయుము.

## 17.7. చదువవలసిన గ్రంథాలు:


(1) Masters of Sociological Thought - Lewis Coser

(2) Sociological Thought - Abraham and Morgan

(3) Sociological Theory - Timashebb

# టాల్‌కాట్‌పార్‌సన్స్ : చర్య, వ్యక్తి సమూహాల వ్యవస్థ, విశ్లేషణ సిద్ధాంతం నమూనా చర్యాంశాలు

## 18.0 లక్ష్యం :-

ఈ పాఠం చదివిన తరువాత విద్యార్థులు ఈ క్రింది విషయాలు తెలుసుకుంటారు.

- పార్సన్ థియరీ ఆఫ్ యాక్షన్ పరిశీలించడం, మరియు ఆ సిద్ధాంత అభివృద్ధిని గూర్చి అతని రచనలైన 'ది స్ట్రక్చర్ ఆఫ్ సోషల్ యాక్షన్' నుండి 'ది సోషల్ సిస్టమ్' వరకు చర్చించడం

- పార్సన్స్ సమాజ శాస్త్రానికి అందించిన అతని అమూల్య రచనైన నమూనా చర్యాంశాల గూర్చి నిశిత పరిశీలన జరుపుట

**విషయసూచిక :**


18.1 పరిచయం

18.2 యాక్షన్ ఫ్రేమ్ ఆఫ్ రిఫరెన్స్

18.3 చర్య సిద్ధాంతాభివృద్ధిలో మలి అభివృద్ధి దశలు

18.4 సామాజిక వ్యవస్థ

18.5 నమూనా చర్యాంశాలు

18.6 సామాజిక వ్యవస్థలో అంతర్గత మార్పులు

18.7 పరిణామ సార్వత్రికాల ద్వారా సామాజిక వ్యవస్థ మార్పు

18.8 ఆదిమ సమాజాలు

18.9 మాధ్యమిక సమాజాలు

18.10 ఆధునిక సమాజాలు

18.11 సారాంశము

18.12 ముఖ్యపదాలు

18.13 నమూనా ప్రశ్నలు

18.14 చదువవదగిన గ్రంథాలు


## 18.1 పరిచయం :-

ఇరవయ్యో శతాబ్దంలోని సమాజ శాస్త్ర సిద్ధాంత వేత్తలలో పార్సన్స్ అగ్రస్థానం వహిస్తాడని, మేటి అని, తలమానికం లాంటి వాడని చెప్పవచ్చు. ఈ అభిప్రాయంతో ఎవరూ విభేదించరు. పార్సన్స్ మేధోపర గొప్పతనాన్ని తెలుసుకోవాలంటే అతని

తొలిరచన ' ది స్ట్రక్చర్ ఆఫ్ సోషల్ యాక్షన్ ' అనే పుస్తకంతో అవగాహన మొదలెట్టడం మంచిది. ఈ పుస్తకం 1937లో ప్రచురించబడింది. ఈ గ్రంధాన్ని పరిశీలించడంతోబాటు పార్శన్స్ నమూనా చర్యాంశాల భావన ఎలా నాల్గు దశాబ్దాలు రూపొందిందీ అనే అంశాన్ని చర్చించడం. సామాజిక చర్య వ్యవస్థలో సంక్లిష్టమైన సోషల్ యాక్షన్ థియరీని పొందుపరచబడ్డది. ఈ సిద్ధాంతంలోనే వెబర్, డుర్కిహైమ్, పెరోటో, ఆల్‌ఫ్రెడ్ మార్షల్ సిద్ధాంతాల వివరాలను ఎనలైజ్ చేయబడి, మిళితం చేయబడ్డవి.

## 18.2. యాక్షన్ ఫ్రేమ్ ఆఫ్ రిఫరెన్స్ :-

సమాజంలో సంక్లిష్ట విషయాలను పొందుపరచకపోతే పార్సన్స్ ప్రకారం ఆయా సమాజ విషయాలను నిర్వచించుట కుదరదు. అంతేగాక, మానవ సమాజాలు ఆదిమ దశనుంచి, సంక్లిష్ట దశదాకా కామన్‌గా ఆర్గనైజింగ్ సిద్ధాంతాలను కల్గి ఉంటాయి. అయితే కొన్ని సమాజాలలో మాత్రమే కామన్ సిద్ధాంతాన్ని బాగా అమలు చేయడం జరుగుతుంది. పార్సన్స్ సామాజిక ఆర్డరును, వ్యవస్థను, బేసిస్‌ను తెలిసికోవడం మీద ఆసక్తి చూపాడు. ఆ బేసిక్ ప్రిన్సిపల్స్ ఏమిటి ? అవి ఎలా పని చేస్తాయి ? అనే ప్రశ్నలతో పార్సన్స్ సామాజిక ఆర్డర్ విషయమై సంబంధించిన అంశాలను పరిశీలిస్తాడు. పార్సన్స్ తన పరిశీలనను 17వ శతాబ్దానికి చెందిన థామస్‌హాబ్స్‌తో మొదలిడతాడు. పార్సన్స్ హబ్స్ సిద్ధాంతంతో విభేదిస్తాడు. పైగా సాధారణ విలువలు సమాజ వ్యవస్థకు బేసిస్‌గా ఉపయోగపడతాయని భావించాడు. ప్రవృత్తి వాదానికి సామీప్యంగా, దగ్గరగా ఉండే ఆలోచనలను రూపొందించాడు పార్సన్స్.

జంతువు అయినా, మానవుడు అయినా అతని మౌలిక ప్రవర్తన అంతా ఉద్దీపన, ప్రతిస్పందనల నియతి మీదే ఆధారపడి ఉంటుందని ప్రవృత్తి వాదం పేర్కొంటుంది. అయితే పార్సన్స్ ఈ విధమైన వాదనతో ఏకీభవించడు. ఒకవేళ జంతు ప్రవర్తనను ఉద్దీపన, ప్రతిస్పందనలతో వివరించగలిగినా కూడా మానవ ప్రవృత్తిని పూర్తిగా వివరించలేమని పార్శన్స్ అభిప్రాయం. మానవుల చర్యల్లో ఉద్దీపన, ప్రతిస్పందనలే గాక, మరికొన్ని అంశాలు చేరి ఉంటాయని, ఆ అంశాలు కూడా ప్రాముఖ్యత వహిస్తూ ఉంటాయని వివరించాడు పార్సన్స్. వేర్వేరు మానసిక స్థితిలో మానవ ప్రవర్తన వేర్వేరు రకాలుగా ఉండవచ్చని, ఒకే విధమైన ఉద్దీపన ఇద్దరు వ్యక్తులలో రెండు వేర్వేరు ప్రతిస్పందనలను పుట్టించవచ్చని భావించాడు. ప్రవృత్తి వాదంలో, సామాజిక చర్య సిద్ధాంతంలోనూ తేడాలున్నాయి. ఆ తేడాను గమనించాల్సిన అవసరం ఉంది. సామాజిక చర్యను నిర్వచించి, వివరించడమే ముఖ్యమైన కర్తవ్యంగా పార్సన్స్ భావించాడు.

యాక్షన్ థియరీ మరియు వాలంటరిజమ్ యొక్క మొదటి దశలో రేషనల్-సైంటిఫిక్ అంశాలకు తగినచోటు, స్థానం అనుమతించాలి. వాలింటరిస్టిక్ చర్య సిద్ధాంతం పార్సన్స్ ప్రకారం ప్రవృత్తి వాదం, పాజిటివిజమ్, ఐడియలిజమ్ భావనల సమన్వయం. పార్సన్స్ ప్రవృత్తి వాదంలో పాజివిస్టిక్ వాదనలో మెరిట్‌ను, లోపాలను ఎత్తి చూపాడు. ప్రవృత్తి వాదం, పాజిటివిజమ్ ఐడియలిజమ్ భావనలను పార్సన్స్ తన వాలంటరిస్టిక్ చర్య సిద్ధాంతంలో జతపరుస్తాడు. పార్సన్స్ ప్రకారం వాలంటరిజమ్ వ్యక్తిగత నిర్ణయచర్య అయినప్పటికి అలాంటి నిర్ణయాలు కొన్ని విధాల కట్టుబాట్లు, నిబంధనల యొక్క పాక్షిక ఫలితాలే.

స్వచ్ఛందచర్యకు ఈ క్రింది అంశాలు ఉండాలి. 1. పాత్రధారులు వ్యక్తులై ఉండాలి 2. పాత్రధారులు లక్షసాధకులై ఉండాలి. 3. లక్ష్యాలు సాధించడానికి ప్రత్యామ్నాయ సాధనాలను కూడా పాత్రధారులు కలిగి ఉండాలి. 4. లక్ష్యాలు, వాటిని చేరుకోవడానికి ఉపకరించే సాధనాల ఎంపికను ప్రభావితం చేసే వివిన్న పరిస్థితులు ఉండవచ్చు. వాటితోబాటు వివిధ బాహ్య సర్యావరణపరమైన ప్రతిబంధకాలు ఉంటాయి. 5. పాత్రధారులు విలువలు, నియమాలు, ఇతర భావనలతో నడుస్తారు. లక్ష్యాన్ని చేరుకొనేందుకు ఎంచుకొనే సాధనాలను అవి ప్రభావితం చేస్తాయి. 6. లక్ష్యాల సాధనకు అవసరమైన మార్గాలను గుర్తించి

పాత్రధారులు చేసే నిర్ణయాలు చర్యతో కూడా ఉంటాయి. ఆ నిర్ణయాలు భావాలకు, పరిస్థితులకు లోబడి ఉంటాయి. ఆ విధంగా చర్య యొక్క రిఫరెన్సు ఫ్రేమ్ కార్య నిర్వాహకుడను పొంది ఉంటుంది మరియు ఒక పరిస్థితి, ఆ పరిస్థితి పాత్రధారుడు తెలుసుకొనే ప్రాతిపదికతో ఉండటం జరుగుతుంది. పాత్రధారుని పరిస్థితి ప్రాతిపదిక రెండు తరహాలు అవి 1. మోటివేషనల్ 2. విలువపరమైనది ' ది స్ట్రక్చర్ ఆఫ్ సోషల్ యాక్షన్ ' అనే గ్రంథంలో పార్‌సన్స్ పేర్కొన్న చర్య, ఆ చర్య నిర్వాహకుని దృష్టి అనే సిద్ధాంతం యొక్క మొదటి భాగాన్ని గూర్చి చర్చించాం.

పార్‌సన్స్ రెండోదశలో తన సిద్ధాంతాన్ని పరస్పర చర్య మరియు సామాజిక వ్యవస్థల గూర్చి వివరించడం మీదకు దృష్టి మరల్చాడు. మొదటి దశ వివరణ నుండి రెండోదశలో దృష్టి మరల్చడం అనే అంశం " ది సోషల్ సిస్టం " అనే విశేష గ్రంథాన్ని పరిశీలించినపుడు తేటతెల్లం అవుతుంది.

## 18.3 చర్య సిద్ధాంతాభివృద్ధిలో మలి అభివృద్ధి దశలు :-

మాక్స్‌వెబర్ నుండి పొందిన ఉత్సాహంతో పార్‌సన్స్ పాత్రధారులు మోటివ్‌లు, విలువలననుసరించి పరిస్థితికి సంబంధించి ఉంటారని భావించాడు. చర్య నిర్వర్తించేటపుడు శక్తిని మూడు విధాల వినియోగించడమవుతుంది. అవి:- (1) తెలిసికొనుట (ఇన్‌ఫర్‌మేషన్ కోసం అవసరం) 2. ఎమోషనల్ సంబంధం యొక్క అవసరం 3. అంచనావేసే అవసరం. ఇవేగాక వీటితోబాటు మూడు విధాలైన విలువలున్నాయి. అవి 1. పక్షపాత రహిత ఎవాల్యూయేషన్, అంచనా 2. నాగరికమైన ఎవాల్యూయేషన్ 3. మంచి, చెడు మొదలగు నీతిపరమైన ఎవాల్యూయేషన్. ప్రతి సామాజిక చర్యలోనూ, చర్య అనేది విలువ ప్రాతిపదికతో విభేదించవచ్చు. చర్య ఒక ఫలితాన్ని పొందడానికి చేసేది. అందువల్ల ఎమోషనల్ తృప్తి కోసం చర్యనెరపడం ఉంటుంది. ప్రేరణ విలువ ప్రాతిపదికల ననుసరించి చర్యను పాత్రధారుడు గరవుతాడు.

## 18.4 సామాజిక వ్యవస్థ :-

పాత్రధారులు ప్రేరణ, విలువలననుసరించి పరస్పర చర్యలు నిర్వర్తిస్తారు. ఒప్పందాలు, పరస్పర చర్యలు చేసే పద్ధతులు విధానాలు పెంపొందించుకొంటారు. ఆ తర్వాత అవి వ్యవస్థీకరించబడతాయి. అలాంటి సంస్థాపర వ్యవస్థను పార్‌సన్స్ సామాజిక వ్యవస్థగా భావిస్తాడు. అంటే, వ్యవస్థీకృత నమూనాలనే సామాజిక వ్యవస్థగా భావించవచ్చని పార్‌సన్స్ భావించాడు. నిజానికి పార్‌సన్స్ మొత్తం సమాజాల గూర్చి వివరించదలచినా, సామాజిక వ్యవస్థ సమాజం కానేరాదు. క్రమ పద్ధతితో గూడిన ఏ ప్రతి చర్య అయినా సామాజిక వ్యవస్థే. ఆ సామాజిక వ్యవస్థలో అనేక పరస్పర సంబంధం గల సంస్థలున్న ఎడల, ఆ సంస్థలను సబ్-సిస్టమ్‌గా భావించవచ్చని పార్‌సన్స్ పేర్కొన్నాడు. సంపూర్ణ సమాజం అంటే విశాల సామాజిక వ్యవస్థతో, అనేక సంబంధాలు గల సంస్థలతో గూడినదై ఉంటుంది.

## వ్యవస్థ గూర్చిన భావన :-

పార్‌సన్స్ ప్రకారం వ్యవస్థ అంటే పరస్పర సంబంధాలున్న యూనిట్లు మరియు ఆ యూనిట్లు ఏదో విధమైన చర్యలో ఇన్‌వాల్వ్ అయి ఉండటం. సిస్టమ్‌ను కొన్ని పరిమితుల్లో, హద్దుల్లో నిర్వచించవచ్చు. మిగతా వ్యవస్థలకు నిర్వచించబడిన వ్యవస్థకు తేడా ఉండేలాగా డిఫైన్ చేయబడాలి. ఒక వ్యవస్థ పరిసరాలు మొదలైన వాటితో ప్రత్యేకమైన ప్రతి చర్యలు నెరుపుతూ, సమతూకమైన ప్రక్రియను పొంది ఉంటుంది. (పార్‌సన్స్ కానన్ యొక్క హోమియోస్టేసిస్ సిద్ధాంతం వల్ల ప్రభావితం అవుతాడు) వ్యవస్థలో

అంతర్గత వ్యవస్థ మరియు ఒక విధమైన ప్రక్రియ కల్గి ఉంటుంది. ఈ ప్రక్రియ వల్ల ఒత్తిడిని తట్టుకొని, సభ్యులు, పరిసరాలు ఆశించిన పనులు నిర్వర్తించబడుతూ ఉంటాయి. పార్‌సన్స్ వ్యవస్థలను వాటి సమస్యలను నాల్గు ఖాళీ బాక్స్‌ల ద్వారా వివరిస్తాడు.

## చర్య యొక్క సాధారణ సిద్ధాంతం మరియు సామాజిక వ్యవస్థ స్థానం :-

పార్‌సన్స్ చర్యను నాల్గు అంతర్గతంగా పెనవేసుకొన్న యాక్షన్ సిస్టమ్స్‌గా భావించాడు. ఆ యాక్షన్ సిస్టమ్స్ వివిధ భాగాలతో సామాజిక సంబంధాలు కల్గి ఉంటాయి. సామాజిక వ్యవస్థ అనేది నాల్గింటిలో ఒకటి, మిగతావి సాంస్కృతిక వ్యవస్థ, మూర్తి మత్వ వ్యవస్థ, మరియు ప్రవర్తనా వ్యవస్థ. ఈ యాక్షన్ సిస్టమ్‌లు అన్నీ అంతర్గత సంబంధంతో పరస్పర చర్యలు కల్గి ఉంటాయి.

వ్యవస్థ భావన ప్రకారం, ప్రతి సిస్టమ్ సరిహద్దులు కల్గి ఉండి మిగతా వాటికన్నా వేరే ప్రత్యేకత కల్గి ఉంటుంది. ఆయా సరిహద్దులు మూసివేయబడి ఉండకపోగా, ప్రతి సిస్టమ్ మిగతా సిస్టమ్స్‌తో ప్రతి చర్యలు జరుపుతూ ఉంటుంది. ఈ వీటి మధ్య ఆదాన ప్రదానాలుంటాయి.

నాల్గు యాక్షన్ సిస్టమ్‌లు పోలికలు కల్గి, సమత్వంతో బాలన్స్ కాపాడుకుంటూ ఉంటాయి. అంటే సిస్టమ్‌ల సరిహద్దుల మధ్య మార్పిడులు, అంతర్గత మార్పులు సిస్టమ్ యొక్క మామూలు, నార్మల్, జీవితాన్ని చెడగొట్టదు. ప్రతి యాక్షన్ సిస్టమ్ అంతర్గతంగా మిగతా వాటితో పోలిస్తే తేడాగా ఉండి, తప్పక చేయవలసిన నాల్గు ముఖ్యమైన కార్యాలను నెరవేరుస్తాయి. ఆయా ప్రకార్యాలు 1. సర్దుకోవడం 2. ఆశయ సాధన 3. వత్తిడిని తట్టుకోవడం 4. సమగ్రతగా పేర్కొనవచ్చు. ప్రతి సిస్టమ్ నెలకొనడానికి ఈ నాల్గు ప్రాధమిక ప్రకార్యాలను నిర్వర్తించాలి.

| | |
|---|---|
| Nature | Personality |
| Culture | Social |

## సామాజిక వ్యవస్థ :-

పార్సన్స్ దృష్టిలో స్వచ్ఛంద చర్య అనే పునాదిపై సామాజిక వ్యవస్థ నిర్మితమవుతోంది. వివిధ రకాలుగా ప్రేరితులైన పాత్రధారులు పరస్పరం కలుసుకొన్నపుడు నమ్మకాలు ఏర్పరచుకొంటారు. ఆయా తరహాల పరస్పర ప్రతిక్రియను నిలుపు కొంటారు. అవి వ్యవస్థీకృతమై ఉంటాయి. ఈ వ్యవస్థీకృత నమూనాలనే సామాజిక వ్యవస్థగా భావించవచ్చని పార్సన్స్ భావించాడు. సమాజం వ్యక్తుల సమాహారం. ఒక సమాజంలో నివశించే వారికి ఏక సంస్కృతి లేదా భిన్న సంస్కృతులుండవచ్చు. సాంస్కృతిక ప్రతీకలు, లక్షణాలు, సమాజంలోని సభ్యులందరికీ ఒకే అర్థాన్ని సూచిస్తూ ఉంటాయి. సామాజిక వ్యవస్థకున్న సాధారణ సమస్యలను సాధారణంగా వాటిల్లో ఉండే సంస్థలే పరిష్కరిస్తూ ఉంటాయి. సామాజిక అంతశ్చర్యలు సామాజిక వ్యవస్థకు దారి తీస్తాయి. సామాజిక వ్యవస్థలో భావాలకు, విలువలకు, సాంస్కృతిక విలువలకు ప్రాధాన్యత ఉంటుంది.

పార్సన్స్ భావన ప్రకారం ఒక సామాజిక వ్యవస్థ ఈ క్రింది లక్షణాలు కల్గి ఉంటుంది.

1. సామాజిక వ్యవస్థలో ఇద్దరూ లేదా అంతకంటే ఎక్కువమంది పాత్రధారుల మధ్య పరస్పర ప్రతిక్రియ నెలకొంటుంది.
2. ప్రతిక్రియ చోటు చేసుకొందంటే, సదరు పరిస్థితులలో ఇతర పాత్రధారులు లేదా ప్రత్యామ్నాయాలు ఉండవని అర్థం. భావావేశాన్ని, విలువలు, వివేచనలు వీరు కలిగి ఉంటారు. లక్ష్యాలు వీటి ద్వారా సాధిస్తారు.
3. సమాజానికి ఉమ్మడి లక్ష్యం, ఉమ్మడి విలువలు, ఆకాంక్షలపై ఏకీభావం ఉంటుంది.

సామాజిక చర్య అనే నిర్దిష్ట వ్యవస్థలో మూడు వ్యవస్థలుంటాయి. అవి

1. సామాజిక వ్యవస్థ 2. మూర్తిమత్వ వ్యవస్థ 3. సాంస్కృతిక వ్యవస్థ.

## 18.5 నమూనా చర్యాంశాలు :-

సామాజికీకరణ ద్వారా వ్యక్తులు, వ్యవస్థ ఆపాదించిన పాత్రలను స్వీకరిస్తారు. ఈ పాత్ర పోషణలో, స్వీకరణలో ఒత్తిడి వల్ల వ్యక్తులు సందిగ్ధంలో పడతారు. ఈ సందిగ్ధతకు ఉద్రేకాలుండవచ్చు. వ్యక్తులు ఎదుర్కొనే సందిగ్ధావస్థనే నమూనా చర్యాంశాలు అని పార్సన్స్ భావించాడు.

పార్సన్స్ ప్రకారం ఐదు తరహాల చర్యాంశాలు ఉన్నాయి. ప్రతి చర్యాంశానికి దాన్ని తీవ్రంగా విభేదించే వ్యతిరేక ధృవం ఉంటాయి. అవి

1. విశ్వజనీన వాదం - ప్రత్యేక వాదం
2. గుణం - ఆచరణ
3. ప్రభావం - ప్రభావ తటస్థత
4. నిర్దిష్టత - వ్యాపకత
5. స్వీయాత్మ అవగాహన - ఉమ్మడి అవగాహన

వాతావరణ ప్రభావాన్ని అనుసరించి వ్యక్తి శరీరంలో ఎలా మార్పులు సంభవిస్తాయో, అలాగే సామాజిక వ్యవస్థ కొనసాగటానికి బయటి వాతావరణాన్ని బట్టి వ్యవస్థలో కొన్ని సర్దుబాట్లు వాటిల్లుతాయి. బయట నుంచి వచ్చే మార్పులకనుగుణంగా సామాజిక వ్యవస్థ సర్దుబాటు చేసుకొంటుంది. ఈ విధంగా వ్యవస్థ కొనసాగటానికి దోహదపడే వ్యవస్థలలోని ప్రకార్యాలను పార్సన్స్ ప్రకార్య పూర్వపరాలు అన్నాడు. అవి 1. అనువర్తితం 2. లక్ష్యసాధన 3. సమగ్రత 4. సముద్ధరణ.

పార్సన్స్ తన రచనల్లో సామాజిక మార్పులో అతి కీలకమైన పరివర్తనావాద దృక్పధాన్ని పటిష్టపరిచాడు. పార్సన్స్ సామాజిక మార్పులను రెండు రకాలుగా విశ్లేషించాడు. అవి

1. సామాజిక వ్యవస్థలో అంతర్గతంగా జరిగే మార్పులను వర్ణిస్తుంది.
2. వ్యవస్థ సంపూర్ణంగా మారే పరిస్థితులను వివరిస్తుంది.

## 18.6 సామాజిక వ్యవస్థలో అంతర్గత మార్పులు :-

జనాభా ముఖ్యంగా జనసాంద్రత, జన సంఖ్యలో పెరుగుదలను సామాజిక వ్యవస్థలో అంతర్గతంగా జరిగే మార్పులకు ప్రాథమిక ప్రాతిపదికగా తీసుకొని పార్సన్స్ తన సిద్ధాంతాన్ని అభివృద్ధి చేశాడు. చారిత్రకంగా పరిశీలించినట్లయితే ప్రాచీన సమాజాలన్నీ నదీతీరాల్లో అధికోత్పత్తికి అనువైన సారవంతమైన తీరమైదానాల్లో వెలిశాయి. ఇక్కడి నేలల్లో పంటలు విస్తారంగా పండేవి. ఆహారోత్పత్తిలో పెరుగుదల, జనాభా పెరుగుదలకు అలాగే శ్రమ విభజనకు, నగరాల పుట్టుకకు తద్వారా సంక్లిష్ట సామాజిక వ్యవస్థలకు కారణమైంది. ఇది అంతర్గతంగా సామాజిక మార్పుకు దోహదపడిందని పార్సన్స్ పేర్కొన్నాడు. పార్సన్స్ ప్రకారం ఈ మార్పులన్నీ ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా జరిగిపోలేదు. వ్యవస్థలో సమతౌల్యం పునఃస్థాపితం చేసేందుకు అవసరమయ్యాయి. గతం, వర్తమానాల మధ్య సంబంధాల్లో విలువల్లో, ప్రయోజనాల్లో ఏర్పడ్డ ఒడిదుడుకులను సరిదిద్దేందుకు, వ్యవస్థను కొనసాగించేందుకు ఈ సమతుల్యత అవసరమయింది. మార్పు కేవలం ఇప్పటి దాకా ఉన్న నమూనాను సరిదిద్దేది మాత్రమే కాదు. ప్రతిఘటనను అధిగమించేందుకు అవసరమైన ప్రక్రియ అని పార్సన్స్ భావించాడు. ప్రతిఘటనన్ను అధిగమించడం అంటే పార్సన్స్ దృష్టిలో ఒత్తిడిలు, ఒడిదుడుకులు లేదా సమాజంలో తలెత్తే సంఘర్షణలను ఎదుర్కోవడం అన్నమాట.

సమాజాన్ని ఒడిదుడుకుల్లోకి నెట్టే కొత్త సమతాస్థితి స్థాపనకు అవసరమైన పరిస్థితులు కల్పించే అనేక కారకాలను పార్సన్స్ గుర్తించాడు. వాటిల్లో కొన్ని

1. జనాభా లక్షణాల్లో మార్పుల వల్ల అంటే వలసలు పెరుగటం వల్ల జననాలు, మరణాలు రేట్లలో మార్పుల వల్ల వివిధ జాతులు అంతర్గతీకరణ చెందడం వల్ల సమాజం వత్తిడికి లోనవుతుంది.
2. భౌతిక పర్యావరణ పరిస్థితుల్లో వచ్చే మార్పుల వల్ల కూడా అసమతుల్యత ఏర్పడుతుంది. ప్రకృతి వనరులను అడ్డూ అదుపు లేకుండా వాడడం వల్ల అవి అంతరించినపుడు ఈ స్థితి వస్తుంది.
3. సామాజిక వ్యవస్థలో ఆహారం, ఇతర వనరులు సమృద్ధిగా లభ్యమైనపుడు కూడా జనాభా పెరిగే అవకాశం ఉంది.
4. శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి, క్రొత్త ఆవిష్కరణలు
5. క్రొత్త సాంస్కృతిక విలువల ఆవిష్కరణ కూడా ఇందుకు దోహదం చేస్తుంది. కొత్త మత భావనలు ఏర్పడడం, మత విలువలు, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, సమ్మిళితం కావడం వంటివి క్రొత్త సాంస్కృతిక అంశాలవుతాయి.

వీటితోపాటు సామాజిక వ్యవస్థలో నిరంతరాయంగా కొనసాగే హేతుబద్ధీకరణ, సాంప్రదాయీకరణ వంటి వాటి వల్ల విలువల్లో విశ్వాసాల్లో మార్పులు వస్తుంటాయి. ఇది కూడా అంతర్గత సామాజిక మార్పునకు ఒక కారణంగా పార్సన్స్ పేర్కొన్నాడు. ఇక్కడ హేతుబద్ధీకరణ అంటే విచక్షణతో కూడుకొన్న ప్రగతిశీల ఆలోచన.

సాంప్రదాయ ఆచార వ్యవహారాల స్థానంలో వ్యక్తిగతమైన, వినూత్నమైన వైఖరులు, ధోరణులు, శాస్త్రీయ విలువలు, న్యాయ పద్ధతులు, నియత విధానాలు పెంపొందే ప్రక్రియ. ఒకవైపు ఈ హేతుబద్ధీకరణ పెరుగుతూన్నప్పటికీ సమాజంలో ఉన్న విలువలను స్థిరపరచి కొంత కాలం తర్వాత వ్యవస్థీకృతం చేసే ధోరణి కూడా వ్యవస్థలో కనిపిస్తూ ఉంటుంది. ఈ ధోరణి స్వార్థ ప్రయోజనాలకు మూలమవుతుంది. ఈ స్వార్థ ప్రయోజనాలే మారుతున్న పరిస్థితులు ఎలా ఉన్నా పాత విలువలను యధాతథంగా కొనసాగేలా చేస్తాయి. దీంతో హేతుబద్ధమైన విలువలు కూడా సాంప్రదాయాలుగా మారిపోతాయి. సమాజంలో ఇలా పాత క్రొత్త సాంప్రదాయ హేతుబద్ధ విలువలు పునరావృతమవుతూ చక్రీయ ప్రక్రియగా కొనసాగుతూంటాయి.

కుటుంబ వ్యవస్థలో వస్తున్న మార్పులను ఉటంకిస్తూ పార్‌సన్స్ ఈ సామాజిక ప్రక్రియను విశ్లేషించాడు. కుటుంబ వ్యవస్థ అందలి సభ్యుల జీవనగతి ననుసరించి మార్పుచెందుతూ ఉంటుంది. కుటుంబంలో ఒక శిశువు సాంఘికీకరణకు ఉపకరించే యంత్రాంగమే ఇక్కడ ఈ మార్పులకు, కొనసాగింపునకు కీలకమవుతుంది. శిశువులో తొలుత మూర్తిమత్వ రూపకల్పనకు దోహదం చేసిన విలువలు క్రమక్రమంగా కనుమరుగై శిశువు పెరుగుతున్న కొద్దీ, క్రొత్త విలువల స్వీకరణ జరుగుతుంది. పాత విలువల స్థానంలో క్రొత్త విలువలు వ్యక్తి అవసరాలకు అనుగుణంగా సమాజమే అందిస్తుంది. వ్యక్తి కొత్త పాత్రలు, అవసరాలు, అంచనాలు పూర్తిగా పాత వాటిని పోలి అంటే బాల్య దశలోనే ఉన్నట్లు ఉండకపోవచ్చు. కుటుంభ వ్యవస్థలో వ్యక్తి వయస్సు పెరుగుతున్న కొద్దీ పాత్రలు, అవసరాలు, అంచనాలు మారుతుంటాయి. కుటుంబమే మారుతున్న పాత్రలకు అనుగుణంగా వ్యక్తికి అన్నీ సమకూరుస్తుంది.

అలాగే సామాజిక మార్పు సామాజిక ఉద్యమాల ద్వారా కూడా సాధ్యమేనని పార్శన్స్ విశ్వసించాడు. అయితే, సామాజికోద్యమాలు వ్యవస్థపై పట్టు సాధించడానికి పరిస్థితులు అనుకూలించాలని ఆయన అభిప్రాయం. అందుకు పార్‌సన్స్ నాల్గు రకాల పరిస్థితులు అవసరమని భావించాడు. ప్రజల్లో తీవ్ర పరాయికరణ భావం నెలకొని ఉండడం, అప్పటి దాకా నెలకొని ఉన్న సైద్ధాంతిక విలువలకు పూర్తిగా భిన్నమైన రాజకీయ సైద్ధాంతిక పునాది ఉండటం, ఇప్పటి దాకా ఉన్న సామాజిక వ్యవస్థలు, విశ్వాసాలు, ప్రతీకలకు భిన్నంగా, ప్రతిగా వ్యవస్థలను, విలువలను నిర్మించే శక్తి ఆ సిద్ధాంతానికి ఉందని చూపగలిగే సామర్థ్యం, కొత్త ఉద్యమ సిద్ధాంతాన్ని బలపరిచే లేదా న్యాయ బద్ధమైందని భావించి దానికి పనిచేయగలిగే రూపాన్ని ఇచ్చే అధికార వ్యవస్థ కలిగి ఉండటం వంటి లక్షణాలు ఉన్నపుడు ఆ ఉద్యమం వల్ల సామాజిక మార్పు సాధ్యపడుతుందని పార్శన్స్ అభిప్రాయం. అయితే, కాలం గడుస్తున్న కొద్దీ విప్లవ లక్ష్యంతో పుట్టిన ఉద్యమాలు కూడా క్రమక్రమంగా సనాతన సాంప్రదాయం వైపు మొగ్గే అవకాశం ఉందని పార్‌సన్స్ పేర్కొన్నాడు. వ్యవస్థ సుస్థిరత పేరుతో సభ్యులను సాంఘికరిస్తూ సమాజం తనవైపుకు తిప్పుకుంటుంది. ఈ ప్రయత్నంలో సంపూర్ణ విప్లవం కోసం పుట్టిన రాడికల్ ఉద్యమాలు కూడా సామాజక వ్యవస్థ ప్రతిపాదించే మార్పు ప్రక్రియలను అన్వయించుకొని అవి వ్యవస్థకు అనుగుణంగా మారే ప్రమాదం ఉంది.

## 18.7 పరిణామ సార్వత్రికాల ద్వారా సామాజిక వ్యవస్థల మార్పు :-

ప్రతి సామాజిక వ్యవస్థకు ప్రత్యేక చారిత్రక సందర్భాలున్నప్పటికీ ఆయా వ్యవస్థల దీర్ఘకాల పరివర్తనను పరిశీలించినట్లయితే అన్నీ ఒకే రకమైన పద్ధతుల్లో మారుతున్నట్లు అర్థమవుతుంది. అన్నిటా మార్పు దిశ ఒకే రీతిలో కనిపిస్తుంది. ఈ సామాజిక పరివర్తన దిశల స్వభావాన్ని పార్‌సన్స్ 'పరిణామ సార్వత్రికలు' అన్నాడు. మొత్తం సామాజిక మార్పు ఏ సమాజంలోనైనా సార్వత్రికంగానే కొన్ని నిర్ధారితాల్లోనే జరుగుతుందని ఆయన అభిప్రాయం.

## 18.8 ఆదిమ సమాజాలు :-

ఆదిమ సమాజాలు సామాజిక వ్యవస్థల పరంగా అత్యంత ప్రాధకమైనది. అవి ఈ క్రింది లక్షణాలు కల్గి ఉంటాయి.

1. ఆర్థిక వ్యవస్థ ప్రాథమిక దశలో ఉంటుంది. కేవలం బ్రతకడానికి అవసరమైన ఆహారాన్ని సేకరించుకొని మనుషులు జీవిస్తారు.
2. తొలిసారి సాంకేతిక పరిజ్ఞానం కేవలం ఆహార సేకరణకు, నివాసాల ఏర్పాటుకు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల నుంచి కాపాడేందుకు మాత్రమే ఉపయోగపడేంత సరళంగా ఉంటుంది.

3. రాజకీయ వ్యవస్థ పెద్దగా అభివృద్ధి చెంది ఉండదు.

4. జీవాత్మవాదం, సర్వాత్మవాదం, మంత్ర తంత్రాల వంటి సాంస్కృతిక భావనలు, వ్యక్తీకరణలతో ప్రజలు ఉమ్మడి సామాజిక జీవనం కలిగి ఉంటారు. ఈ ప్రాథమిక లక్షణాల్లో మార్పు రావడం వల్ల లేదా ఏ ఒక్క లక్షణంలోనైనా తీవ్ర మార్పులు చోటు చేసుకోవడం వల్ల లేదా వ్యవస్థలు విస్తృతం కావడం వల్ల సామాజిక వ్యవస్థ ముందుకు వెళుతుంది. మార్పునకు దోహద పడుతుంది.

## 18.9 మాధ్యమిక సమాజాలు :-

ప్రాథమిక సమాజాల్లో ఏర్పడే సామాజిక విభేదీకరణ ఒత్తిడి వల్ల మాధ్యమిక సమాజాలు ఏర్పడుతాయి. పార్సన్స్ జనాభా పెరుగుదలను దీనికి ఒక ఉదహరణగా (కారణంగా) పేర్కొంటాడు. జనాభా పెరుగుదల వల్ల సమాజం రూపురేఖలు మారుతాయి. వ్యక్తుల వృత్తులలో మార్పు వస్తుంది. క్రొత్తగా వ్యవసాయేతర వృత్తులు పెరుగుతాయి. వృత్తులను బట్టి సామాజిక విభేదీకరణ వాటిల్లుతుంది. వర్గ, కుల (భారతీయ) వ్యవస్థలు ఏర్పడతాయి. పరిపాలనకు అవసరమైన న్యాయ ప్రమాణాలు సాధారణ లిఖిత రూపకంలో ఏర్పడతాయి. ఈ దశలో రాజకీయ వ్యవస్థ, భూస్వామ్య వ్యవస్థ వలె బలపడుతుంది.

## 18.10 ఆధునిక సమాజాలు :-

మాధ్యమిక సమాజాల్లో వ్యవస్థలు మరింత విస్తృతమై ఆధునిక సమాజాలు ఏర్పడుతాయి. ఈ ప్రక్రియలో శాస్త్ర విజ్ఞానం ప్రముఖ పాత్ర పోషిస్తుంది. యూరపులో వచ్చిన విప్లవాలు ముఖ్యంగా పారిశ్రామిక విప్లవం, ప్రజాస్వామ్య విప్లవం, ఫ్రెంచి విప్లవం, విద్యా విప్లవం, వల్ల పాశ్చాత్య సమాజం తొలుత ఈ దశలలోకి చేరింది. పారిశ్రామిక విప్లవం వల్ల యూరపులో సమూల మార్పులు చోటు చేసుకొన్నాయి. ముఖ్యంగా రవాణా, సముద్ర మార్గాన్వేషణ, వాణిజ్య వ్యాపారాలు విస్తరించాయి. ఉత్పత్తులు, మార్కెట్లు పెరిగాయి.

ఫ్రెంచి విప్లవం, సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ తదితర విలువలకు ప్రాముఖ్యాన్నిచ్చింది. ఇదే రాచరికానికి చరమ గీతం పాడి ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రభుత్వాలను ఎన్నుకొనే పద్ధతిని తెచ్చింది. విద్యా విప్లవం, సమాచార, విభిన్న రంగాల్లో పెను మార్పులకు కారణమైంది. జ్ఞానం సామాన్యుడి సొత్తుగా మారిపోయింది.

చారిత్రాత్మకంగా అక్కడక్కడ అంతరాయాలు, అంతరాలున్నా సామాజిక పరివర్తన ఇదే నమూనాల్లో జరిగిందని పార్సన్స్ గట్టి విశ్వాసం. ఈ క్రమంలోనే కొంచెం వెనుకా ముందు అన్ని సమాజాలు ఆధునిక సామాజిక వ్యవస్థలుగా రూపొందుతాయని వీటి వ్యవస్థీకరణ వల్ల పరిణామ సార్వత్రికత ఏర్పడుతుందని పార్సన్స్ భావించాడు. పార్సన్స్ ప్రకారం సమాజాలు చాలా అభివృద్ధి చెంది కాలక్రమేణా సమాజాల్లో సార్వత్రిక న్యాయ ప్రమాణాలు, డబ్బు, బ్యాంకింగ్, హేతుబద్ధ, ఉద్యోగ సామ్యం, చివరగా ప్రజాస్వామ్యం నెలకొంటుంది.

## 18.11 సారాంశము :-

పార్సన్స్ ప్రకారం సోషల్ ఆర్డర్‌కు బేసిక్ విలువల ఎడల ఉండే నిబద్ధతే పార్సన్స్ యొక్క చర్య వ్యక్తి, సమూహాల వ్యవస్థ విశ్లేషణ సిద్ధాంతం బాహ్య, అంతర్గత కేటగిరీలను కల్గి ఉంటాయి. జీవి స్వభావం, భౌతిక వాతావరణ స్వభావం అనుసరించి, మనిషి సామాజికంగా నివశించాలంటే కొన్ని సమస్యలను పరిష్కారం చేయవలసిన అవసరం ఉంది. పార్సన్స్ ప్రధానంగా ఆసక్తికరంగా

సామాజిక వ్యవస్థ, సామాజిక మార్పు ప్రక్రియను ఎనలైజ్ చేశాడు; పార్‌సన్స్ షిల్ సహకారంతో సమాజ శాస్త్ర సిద్ధాంతానికి విశేషంగా నమూనా చర్చాంశాల రూపంలో కంట్రిబ్యూట్ చేసాడు. పార్‌సన్స్ థియరీ యుటోపియన్ డారన్ డర్ఫ్‌లాంటివారు ప్రొఫెసర్ ఎ.కె.సరన్‌లాంటివారు విమర్శించారు.

**18.12 ముఖ్య పదాలు :-**

| | | |
|---|---|---|
| Voluntarism | - | వ్యక్తి తన అభీష్టం, కోర్కె ప్రకారం తనకు తానే నిర్వర్తించే ప్రవర్తనా పద్ధతి |
| Homeostasis | - | ఈ సిద్ధాంతాన్ని కానన్ వాడాడు. సమస్థితి సాధించడానికి జీవి చేసే ప్రయత్నం అని కానన్ భావించాడు |
| Means - end Scheme | - | మార్గాలు - లక్ష్యాలు స్కీమ్ |
| Functional Requisites | - | సామాజిక వ్యవస్థ నిలదొక్కుకొని పనిచేయడానికి కావల్సిన కండిషన్లు |

**18.13 నమూనా ప్రశ్నలు:**

1) సామాజిక వ్యవస్థని, సామాజిక వ్యవస్థలో అంతర్గత మార్పులు గూర్చి తెలుపుము?

2) ఆదిమ, మాధ్యమిక, ఆధునిక సమాజాల గూర్చి వ్రాయుము?

**18.14 చదువదగిన గ్రంథాలు :**

1. The Structure of Social Action - T. Parson

2. The Social System - T. Parson

3. The Structure of Sociological Theory - Jonathan Turner

పాఠం - 19

# రాబర్ట్ కింగ్ మర్టన్

## 19.0 లక్ష్యం :-

రాబర్ట్ కింగ్ మర్టన్ యొక్క విశేష ప్రకార్య వాద విశ్లేషణ గూర్చి తెలుసుకోవడమే ఈ పాఠం ప్రధాన లక్ష్యం. అంతేగాక మర్టన్ యొక్క ఆదర్శ సమూహ ప్రవర్తన విశ్లేషణను గూర్చి కూడా తెలుసుకొంటాం.

**విషయసూచిక :**


19.1 పరిచయం

19.2 ప్రకార్యం - వికార్యం

19.3 అభివ్యక్త ప్రకార్యాలు - అంతర్లీన ప్రకార్యాలు

19.4 రిఫరెన్స్ లేక పరామర్శ సమూహ ప్రవర్తన

19.5 సారాంశం

19.6 ముఖ్య పదాలు

19.7 నమూనాప్రశ్నలు

19.8 చదువదగిన గ్రంథాలు


## 19.1 పరిచయం :-

1940-1950 ప్రాంతంలో ప్రకార్య వాదం బాగా ప్రాచుర్యంలో ఉండేది. అయితే 1960 నుండి ప్రకార్యవాద ప్రాచుర్యం క్రమంగా తగ్గుతూ వచ్చింది. ఈ స్థితికి మూడు కారణాలు అవి 1. తీవ్ర విమర్శ ఎదుర్కోవడం వల్ల 2. నూత్న మంచి వివరణలు రావడం వల్ల 3. ఫ్యాషన్స్ వల్ల ప్రకార్య వాదం పాపులారిటీ తగ్గుతూ వచ్చింది. ప్రకార్య వాద సారాంశాన్ని; అందులోని ముఖ్యమైన పాయింట్స్‌ను బయాలజీలో చెప్పిన కొన్ని తీర్మానాలతో పోల్చి అవగాహన చేసుకోవచ్చు. ఒక బయాలజిస్టు జీవి పని చేసే తీరును తెలుసుకోవడానికి వివిధ భాగాలను పరీక్షిస్తాడు. బయాలజిస్టు ఈ విభాగాలను విడివిడిగా ఒక దానికి మరొకదానికి సంబంధం లేని పరిస్థితి అనుకొని భావించి విశ్లేషించడం జరిగినపుడు, జీవి యొక్క జీవిత ప్రక్రియను వివరించలేడు. జీవి యొక్క జీవిత ప్రక్రియను వివరించడానికి, జీవిలో ఉన్న భాగాలన్నీ సమైక్యతతో పని చేస్తున్నట్లు గ్రహించి అన్ని భాగాలను పరిశీలించాలి. జీవిలో ఉన్న వివిధ భాగాల మధ్య అవినాభావ సంబంధం ఉంటుంది. ఈ సూత్రాన్ని లేక దృక్పధాన్ని ప్రకార్య వాదం అనుసరిస్తుంది.

ఈ వాదం ప్రకారం సమాజంలో ఉన్న వివిధ భాగాల మధ్య అవినాభావ సంబంధం ఉంటుంది. అన్ని భాగాలు సామాజిక వ్యవస్థలో పనిచేస్తూ ఉంటాయి. సమాజంలో ఉన్న సంస్థలను అర్థం చేసుకోవడానికి తప్పకుండా సమాజాన్ని ఒక మొత్తంగా అర్థం చేసుకోవాలి. బయాలజిస్టు ఎలాగైతే జీవి శరీరంలోని ఒక భాగం ద్వారా జీవి నిర్వహణ పనిచేసే ప్రక్రియను తెలుసుకొంటాడో అలాగే ప్రకార్యవాది కుటుంబం, మతం లాంటి సంస్థలను విశ్లేషించి అవి సామాజిక వ్యవస్థ నిర్వహణకు తోడ్పడే విధానాన్ని

పరిశీలిస్తారు. ఆ విధంగా ప్రకార్యవాద దృక్పధం అనేక భాగాల కార్యకలాపాల యొక్క వ్యవస్థ; సామాజిక వ్యవస్థ కొన్ని అవసరాలను తీర్చవలెను. ఈ అవసరాలను ప్రకార్య వాదంలో ప్రీ రిక్విజిట్స్ అని అంటారు. సమాజంలోని ప్రతి విభాగం యొక్క ప్రకార్యం ఏమిటంటే అది సమాజ నిర్వహణకు దోహదం చేయడమే. సమాజ సంస్థల యొక్క ప్రధాన ప్రకార్యాలు సమాజ అవసరాలను తీర్చడమే. సమాజం ఒక వ్యవస్థ కనుక ఆ సమాజంలో ఉండే భాగాల మధ్య సమైక్యత చాలా అవసరం. సమాజ అవసరాల కోసం కనీస స్థాయిలో భాగాల మధ్య సమైక్యత చాలా అవసరం. అనేకమంది ప్రకార్య వాదులు సామాజిక వ్యవస్థలో ఆర్డరు, నిలకడ, సమాజంలో విలువలను బట్టి వస్తుందని నమ్ముతారు.

## 19.2 ప్రకార్యం - వికార్యం:

మర్టన్ ప్రకార్యం అనే పదానికి వేరు వేరు అర్థాలను చర్చించాడు. మొదటిది వేడుక, పదిమంది కలసి చేసుకొనే ఉత్సవాన్ని ఫంక్షన్, ప్రకార్యం అనే పదంతో వ్యవహరిస్తారు. ఈ సందర్భంలో ఉపయోగించే ఫంక్షన్‌కు సామాజిక శాస్త్రంలో ప్రకార్య విశ్లేషణలో ప్రయోగించే ఫంక్షన్‌కు సంబంధం లేదు.

రెండవ అర్థం. ఒక వ్యక్తి చేసే వృత్తిని కూడా ఈ పదంతో సూచిస్తారు. ఒక బృందంలోని వ్యక్తుల వృత్తుల పంపిణీని విశ్లేషించేటపుడు ఆర్థిక వేత్తలు తరచూ ఇదే అర్థంతో వాడుతుంటారు. మూడవ అర్థం సామాజిక హోదా వున్న వ్యక్తికి ముఖ్యంగా రాజకీయంగా పదవిలో ఉన్న వ్యక్తికి అప్పగించిన బాధ్యతలను కూడా ఫంక్షన్ అని వ్యవహరిస్తారు. నాల్గవ అర్థం ఫంక్షన్‌కు గణిత శాస్త్ర రీత్యా కూడా అర్థం ఉంది. తొలి చలనాంకాన్ని ఫంక్షన్‌తో సూచిస్తారు. ఈ ఫంక్షన్ సొంత విలువ దాన్ని వివరించేందుకు ఎన్నుకొన్న చలనాంకాలపై ఆధారపడి ఉంటుంది. ప్రకార్య విశ్లేషణకు అయిదో అర్థం కీలకమైందని మర్టన్ భావిస్తాడు. ఈ రకమైన ప్రయోగానికి స్ఫూర్తి జీవశాస్త్రం. ఒక ప్రాణి జీవించడానికి దోహదం చేసే జీవక్రియలను ఫంక్షన్ పదం సూచిస్తుంది. మర్టన్ ప్రకారం ప్రకార్య విశ్లేషణ ఆశాజనకమైన, విశ్లేషణ అయినా; మేధోపర అభివృద్ధిగాంచినా కూడా సంపూర్ణమైన, గంభీరమైన విశ్లేషణ పెంపొందలేదు. అందుచేతనే మర్టన్ ప్రకార్య విశ్లేషణకు ఇంకా మంచి వివరణ, (ఆకర్షణీయమైన) వివరణ ఇవ్వడానికి ప్రయత్నిస్తాడు.

మానవశాస్త్రంలో ప్రకార్య థియరీ విశ్లేషకులు సాధారణంగా మూడు రకాల ప్రతిపాదనలు చేసారు. ఈ ప్రతిపాదనలు ఈ క్రింది విధంగా ఉంటాయి.

1. సాంస్కృతిక అంశాలు, సామాజిక చర్యలు మొత్తం సమాజ వ్యవస్థకు, సాంస్కృతిక వ్యవస్థకు చెందినవై ఉంటాయి.
2. సామాజిక, సాంస్కృతిక అంశాలు సామాజిక ప్రకార్యాలను నిర్వర్తిస్తాయి.
3. ఈ అంశాలన్నీ చాలా ప్రాధాన్యమైనవి. మర్టన్ ఈ ప్రతిపాదనలను ప్రశ్నిస్తాడు. అంతేగాక, సమాజశాస్త్రంలో ప్రకార్య విశ్లేషణను కోడిఫై చేసే ప్రయత్నంలో మర్టన్ ప్రకార్య దృక్పధానికి కేంద్రమైన ముఖ్యమైన అంశాలను వివరిస్తాడు.

మర్టన్ విశ్లేషకుల ప్రతిపాదనలను వాటి ప్రయోజనాన్ని, ఉపయోగాన్ని ప్రశ్నిస్తాడు. మొదటి ప్రతిపాదనైన సమాజపర ప్రకార్య ఐక్యతను ఈ క్రింది విధంగా విమర్శిస్తాడు మర్టన్. ఈ ఒకటవ ప్రతిపాదనలో ఏ ఒక్క భాగమైనా, మొత్తం వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. అన్ని భాగాలు సమాజ సమైక్యతకు తోడ్పడతాయి. మర్టన్ ప్రకారం విభేదీకరణనున్న పెద్ద సమాజాలలో ఈ విధమైన సమైక్యత కుదరదు. మత భావనలు, నమ్మకాలు చాలా రకాలు ఉన్నపుడు ఐక్యత సమాజంలో తక్కువ ఉంటుందని మర్టన్ భావన. ప్రకార్య ఐక్యత అనేది పరిశోధన వల్ల తేలాలి. ఒక సమాజ భాగం మార్పు ప్రభావం, మిగతా భాగాల మీద

ఉంటుంది. మర్టన్ ప్రకారం సంస్థలకు స్వతంత్ర ప్రతిపత్తి ఉండుట వల్ల, ఒక సంస్థలో వచ్చిన మార్పు మిగతా సంస్థల మీద కొద్ది మేరకే ప్రభావం చూపవచ్చు లేక అసలు ఏ ప్రభావం లేకపోవచ్చు.

రెండవ ప్రతిపాదన ప్రకారం అన్నీ స్టాండర్ట్ సామాజిక, సాంస్కృతిక పద్ధతులకు పాజిటివ్ ప్రకార్యాలుంటాయి. మర్టన్ ప్రకారం ఈ ప్రతిపాదన పరిపక్వం కానిదే గాక కరక్ట్ అయినది గాదు. మర్టన్ ప్రకారం ప్రకార్య విశ్లేషణ అనే దాని ప్రకారం సమాజం విభాగాలలో ఏదైనా బాగా పనిచేయవచ్చు, చెడుగా పనిచేయవచ్చు లేక పనిచేయక పోవచ్చు. ఉదహరణకు బీదరికం బీద వారికి డిస్ ఫంక్షనల్‌గా ఉండవచ్చు. కాబట్టి, మర్టన్ ప్రకారం యూనివర్సల్ ఫంక్షనలిజమ్ కరక్ట్ అయిన ప్రతిపాదన గాదు.

మూడవ ప్రతిపాదనను గూడా మర్టన్ విమర్శిస్తాడు. మూడవ ప్రతిపాదన ప్రకారం సమాజంలో కొన్ని సంస్థల అవసరం తప్పని సరి. ప్రకార్య వాదులు మతాన్ని ఈ దృష్టితో తప్పని సరి అయిన సంస్థగా పరిగణించారు. ఉదాహరణకు డేవిస్ మరియు మూర్ అనే శాస్త్రజ్ఞులు మతం సమాజంలో విశిష్ట పాత్ర వహించే, తప్పని సరయిన సంస్థగా భావించారు. ఈ భావనను మర్టన్ ప్రశ్నిస్తాడు. మానవ సమాజాలకు సమాజస్తరీకరణ, కుటుంబం, మతం తప్పనిసరి అయిన సంస్థలుగాదు. మర్టన్ ఫంక్షనల్ ఆల్టర్నేటివ్స్‌ను సూచిస్తాడు. కమ్యూనిజం లాంటి రాజకీయ సిద్ధాంతం మతానికి బదులుగా తగిన ఫంక్షనల్ ఆల్టర్నేటివ్‌ను ఇస్తుందని మర్టన్ భావన.

మర్టన్ ప్రకారం సమాజ ప్రకార్య ఐక్యత, అంతర్జాతీయ ప్రకార్యం, సంస్థల తప్పని సరి అవసరం అనే మూడు ప్రతి పాదనలు ఆర్టికల్స్ ఆఫ్ ఫెయిత్ కన్నా ఎక్కువ. అవి పరిశోధన గావించవలసిన అంశాలు. మర్టన్ తన ఫంక్షనలిస్ట్ ఎనాలిసిస్ కేవలం సిద్ధాంతం మీద థియరీ మీద బేస్ అయిలేదు అని భావిస్తాడు. మర్టన్ ప్రకారం సమాజం మీద సమాజ భాగాలను వాటి ఫలితాలను, ప్రభావాలను బట్టి విశ్లేషించాలి. వీటి ఫలితాలు ఫంక్షనల్, డిస్ ఫంక్షనల్ లేక నాన్ ఫంక్షనల్‌గా ఉండవచ్చు.

## 19.3 అభివ్యక్త - అంతర్లీన ప్రకార్యాలు:

మర్టన్ 1) స్పష్టమైన, విశిష్టమైన; 2) గుప్తమైన, అంతర్గతంగా ఉన్న ప్రకార్యాలను విభజిస్తాడు. మొదటి ప్రకార్యం సాంస్కృతిక, సామాజిక ఫలితాలను, రెండవది గుర్తింపబడని ఫలితాలను రిఫర్ చేస్తుంది. ఉదాహరణకు ఖరీదయిన పెన్. మర్టన్ డిస్-ఫంక్షన్ (నకారాత్మక) అనే భావనను ప్రవేశ పెడతాడు. ఒక చర్యకు వ్యవస్థతో సర్దుబాటుతనం తక్కువ అనే భావన డిస్-ఫంక్షన్ కి అర్థం. పాజిటివ్, నెగిటివ్ ప్రకార్యం మధ్య తేడా సాపేక్షకమైనది. ఒక డెలిక్వన్ టీ గాంగ్ సమాజం దృష్టిలో నెగిటివ్ ప్రకార్యం చేస్తుంది, కాని వ్యక్తి దృష్టిలో అలా ఉండదు. వ్యక్తికి గాంగ్ రక్షణ ఇస్తుంది. ప్రకార్యాలు పాజిటివ్‌గా, నెగిటివ్‌గా ప్రత్యక్షంగా పరోక్షంగా ఉంటాయా ? అనేవి ఫలితాలననుసరించి ఉంటుంది. కాని, వ్యక్తుల అభీష్టాలననుసరించి ఉండదు.

స్పష్టమైన - అంతర్లీన భేదాన్ని ఎత్తిచూపడం వల్ల ప్రపంచాన్ని సాధారణ దృష్టికంటే మించి పరిశీలించడానికి ఉపకరిస్తుం దని మర్టన్ భావన. నిజానికి, మర్టన్ స్పష్టమైన అంతర్లీన ప్రకార్యాల వంటి భావనవల్ల ప్రకార్య వాద విశ్లేషణకు ఉన్నత స్థాయిని కల్పించాడు.

### మర్టన్ సూత్రీకరణ :-

1. ప్రామాణిక సామాజిక సాంస్కృతిక అంశాలను ప్రకార్యాలను ప్రకార్య వాద విశ్లేషణలో అధ్యయనం చేస్తాం.
2. ప్రకార్యవాద విశ్లేషణలో వ్యక్తి మానసిక ధోరణులను - ఉద్దేశ్యాలను, ప్రేరణలను, ఆకాంక్షలను అధ్యయనం చేస్తారు.

3. ప్రకార్య శబ్దాన్ని అనేకమంది శాస్త్రజ్ఞులు అనేక విధాలుగా వాడారు.
4. ప్రకార్య వాదులు మొత్తం సమాజానికి చెందిన ప్రకార్యాలను కనుగొని అభివర్ణించారు.
5. ప్రకార్యవాదులు ప్రతిపాదించిన జీవిత పరిస్థితుల జైవిక అవసరాల భావనను పునర్విచరణ చేయాలి.
6. సామాజిక విధానాలను గుర్తించాలి.
7. సాంస్కృతిక అంశాల ప్రకార్య అనివార్యత భావనను మర్టన్ తిరస్కరించాడు.
8. సామాజిక విధానంలోని అంశాల మధ్య ఉండే పరస్పర ఆశ్రయ భావనను ప్రకార్య వాదులు గుర్తించాలి.

## 19.4. రిఫరెన్సు లేక పరామర్శ సమూహ ప్రవర్తన :-

ఇంకా సభ్యత్వం లేకుండానే బయట సమూహ పద్ధతులు వ్యక్తులచే అనుసరించబడుతూ ప్రస్తావించబడుతూ ఉండే సమూహమే ఆదర్శ లేక పరామర్శ లేక రిఫరెన్స్ గ్రూపు. రిఫరెన్సు గ్రూపు యొక్క పద్ధతులు, ఆచార వ్యవహారాలు నాన్ మెంబర్లచే మెచ్చుకోబడుతూ ఉంటాయి. బయట ఉన్న రిఫరెన్స్ గ్రూపుకు అనుకూలత, వ్యక్తి చెందిన ఇన్ గ్రూపు పద్ధతులకు అననుకూలతతో సమానంగా ఉండే స్థితి ఉంటుంది. మర్టన్ ప్రకారం ఆ విధమైన వ్యక్తి చేత వెల్లడింపబడుతున్న స్థితి రెండు ప్రకార్యాలు నిర్వహించబడును. అవి 1) రిఫరెన్స్ గ్రూపులో సదరు వ్యక్తి త్వరలో సర్దుబాటు చేసుకోవడం 2) రిఫరెన్సు గ్రూపు ఆ వ్యక్తి ఎదుగుదలకు దోహదం చేస్తుంది. ముందుగా మెంబర్ గాకుండానే బయట గ్రూపు పద్ధతులు అనుసరించడం వల్ల, సదరు రిఫరెన్సు గ్రూపు రెడీగా ఆ వ్యక్తిని ఆమోదిస్తుంది.

ఇన్ - గ్రూపువి కాకుండా సభ్యులు కాకుండా బయట గ్రూపు ఆచార వ్యవహారాలు, నమ్మకాలు, పద్ధతులను ఆమోదించి ప్రాక్టీసు చేయడం అనేది స్వేచ్ఛా సమాజాలలో మొబిలిటీ ఉన్న సామాజిక వ్యవస్థలోనే సాధ్యం అవుతుంది. అలాంటి సామాజిక వ్యవస్థలోనే ప్రవర్తనా పద్ధతులు, ఆలోచనా ధోరణులు మారి స్టేటస్ మార్పుకు సుగుమం ఏర్పడి; నిజమైన మార్పు స్థాయిలో వస్తుంది. అదే విధంగా, ముందుగా బయట గ్రూపు పద్ధతులు ఆచారాలను ఆమోదించడం అనే స్థితిని, స్వేచ్ఛా సమాజం కాని స వృత తరహా సమాజంలో వ్యక్తి చెందిన గ్రూపు చేత ఆమోదం పొందడం జరగదు, పైగా బయట గ్రూపు కూడా ఆహ్వానించే స్థితి క ్పించదు. ఇలాంటి పరిస్థితిలోనున్న వ్యక్తిని " మార్జినల్ మాన్ " అంటారు. వ్యక్తులు సరిహద్దులలోనే ఉంటారు కాని, ఏ స మూహం చేత పూర్తిగా ఆమోదింపబడరు. ఆదర్శ సమూహాల లేక పరామర్శ సమూహాల ప్రవర్తన వివిధ సామాజిక వ్యవస్థలలో వివిధ ఫలితాలను కలుగజేస్తాయి.

ముందుగా బయట గ్రూపు పద్ధతులను అనుసరించడం స్వేచ్ఛా సమాజాలలో వ్యక్తుల ప్రకార్యాలకు అనుకూలంగానే ఉంటుంది. కాని ఈ స్థితి నకారాత్మక ప్రకార్యాలుగా వ్యక్తి చెందిన సమూహంలో ఉండును. బయట గ్రూపు నీతి నియమాలను, ఆచార వ్యవహారాలను అభిమానించి, ఆచరించడం అనే స్థితి, వ్యక్తి చెందిన గ్రూపు నుంచి వ్యక్తి డిఫెక్ట్ అయినట్లు అర్థం. ఆ ఫలితంగా వ్యక్తి చెందిన గ్రూపు వ్యక్తుల మీద బయట గ్రూపు మీద అభిమానం చూపకుండా కొన్ని నిషేధాలు, నియంత్రణలు అమలుచేయబడతాయి.

సామాజిక వ్యవస్థలోనున్న స్తరీకరణ లెజిటిమేట్‌గా న్యాయబద్ధంగా ఉండి హక్కులు, బాధ్యతలు సమంగా ఉన్నట్లు భావించబడినచో; ఆ వ్యవస్థలోని వ్యక్తులు వేరే స్తరీకరణ ఎడల దృష్టి మరల్చరు. సామాజిక స్తరీకరణ న్యాయబద్ధంగా లేని ఎడల

వ్యక్తులు ఇతరులతో పోల్చుకొని, అంచనా వేసుకొంటారు. ఇలాంటి సందర్భాలలో అణగారిన ప్రజలలో కన్నా; ఆర్థికంగా బాగుపడిన వ్యక్తులలోనే మొబిలిటీకి అవకాశం ఉన్న వ్యవస్థలలో **అసంతృప్తి** ఎక్కువగా ఉంటుంది.

## 19.5 సారాంశం :-

పై విధంగా మర్టన్ ప్రకార్య విశ్లేషణను పెంపొందించాడు, రిఫైన్ గావించాడు. ప్రకార్యం పాత్రకు, మోటివ్‌కు, ఆశయానికి రిఫర్ చేస్తుంది. అంచేత మర్టన్ భావన ననుసరించి సమాజ భాగాలను లేక వ్యవస్థలో విభాగాలను వాటి ఫలితాలననుసరించి ఎనలైజ్ చేయాలి. అవి ప్రకార్యపరంగా అవ్యవస్థా పరంగా నకారాత్మక ప్రకార్యాలుగా ఉంటాయి. రిఫరెన్స్ గ్రూపు లేక పరామర్శ గ్రూపు లేక ఆదర్శ గ్రూపును గూర్చి మర్టన్ వివరణ, ముందుగా బయట గ్రూపు పద్ధతులు ఆచరించడం పాత్ర వివరణ మానవ ప్రవర్తనా విశ్లేషణకు అవగాహనకు బాగా తోడ్పడుతుంది.

## 19.6 ముఖ్య పదాలు :-

Anticipatory Socialization - ముందస్తుగా పరాయి గ్రూపు విలువలు, కట్టుబాట్లను ఆమోదించి అమలు చేయడం

## 19.7 నమూనా ప్రశ్నలు :-

1. ప్రకార్య వాదాన్ని మర్టన్ ఏ విధంగా వివరించాడు ?
2. మర్టన్ ప్రతిపాదించిన ఆదర్శ సమూహంపై ఒక వ్యాసాన్ని వ్రాయండి ?

## 19.8 చదువదగిన గ్రంథాలు :


1. Sociological Theory and Paradigms - D. Cross
2. Understanding Society - Brown. CH.
3. Sociology Theorems and Perspectives - M. Haralambos

పాఠం - 20

# రాధాకమల్ ముఖర్జీ (1889-1968)

## 20.0 లక్ష్యం :-

ఈ పాఠం యొక్క ఆశయం సామాజిక విలువ గూర్చి రాధాకమల్ ముఖర్జీ సిద్ధాంతాన్ని వివరించడం మరియు సమాజాన్ని గూర్చి, సాంఘిక శాస్త్రాల గూర్చి ముఖర్జీ భావాలను విద్యార్థికి వివరించడం.

## విషయసూచిక :


20.1 పరిచయం

20.2 ముఖర్జీ యొక్క విలువల సిద్ధాంతం

20.3 మూర్తిమత్వం - విలువలు

20.4 సమాజాన్ని గూర్చిన సిద్ధాంతం

20.5 ముఖ్య పదాలు

20.6 మాదిరి ప్రశ్నలు

20.7 నమూనా ప్రశ్నలు

20.8 చదువదగిన గ్రంథాలు


## 20.1 పరిచయం :-

ఈ పాఠంలో భారతదేశంలో సమాజశాస్త్రాభివృద్ధికి కృషి చేసిన ఆద్యులలో ఒకరైన రాధాకమల్ ముఖర్జీ రచనల గూర్చి తెలుసుకొందాం. రాధాకమల్ ముఖర్జీ యొక్క సామాజిక ఆవరణ శాస్త్ర సిద్ధాంతాలు, సామాజిక శాస్త్రాల సమన్వయ అధ్యయన దృక్పధం, నేటికి కూడా అధిక ప్రాముఖ్యత కల్గి ఉన్నాయి. రాధాకమల్ ముఖర్జీ యొక్క సామాజిక విలువల సిద్ధాంతం, సమాజాన్ని గూర్చిన సిద్ధాంతం ఉన్నతమైన సామాజిక దృష్టితో గూడి ఉన్నాయి.

భారతదేశంలో రాధాకమల్ ముఖర్జీ, డి.పి. ముఖర్జీ, ఎ.ఆర్. దేశాయి, యమ్.యన్. శ్రీనివాస్ మొదలగువారు సమాజ శాస్త్రాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. తన మేధోపర కృషితో రాధాకమల్ ముఖర్జీ ఎన్నో విలువైన పుస్తకాలు వ్రాయడమేగాక, ఎంతో మంది శిష్యులను, ఈ అనువాదకునితో సహా, సమాజశాస్త్ర ప్రవీణులుగా రూపొందేటట్లు చేశారు.

రాధాకమల్ ముఖర్జీ బెంగాల్‌లోని బర్హాంపూర్ అనే పట్టణంలో జన్మించారు. పదహారో సంవత్సరందాకా సమిష్టి కుటుంబంలో మేధావులైన అన్నల మధ్య ప్రఖ్యాత లాయరయిన తండ్రి గైడెన్స్‌లో ఏ విధమైన ఒడిదుడుకులు లేకుండా గడిపాడు. బర్హంపూర్‌లో చదువయ్యాక కలకత్తాలోని రెసిడెన్సీ కాలేజిలో చేరాడు. అక్కడే ఆనర్స్ డిగ్రీ తీసుకొన్నాడు. ఈ కాలేజీలో చదివే టపుడే స్పెన్సర్, లెస్టర్‌వార్డ్, వాబ్స్, గిడ్డింగ్స్ మొదలగువారి పుస్తకాలను చదివాడు. అతనికి ఆసక్తికరమైన విషయమైన పయోజన

విద్యతో ఇక్కడే సంబంధం ఏర్పడింది. ఆనాటి ప్రముఖులైన వినయ్‌కుమార్ సర్కార్‌తో ముఖర్జీకి పరిచయమైంది ఇక్కడే. బర్హంపూర్‌లో కొన్నాళ్ళు పనిచేశాక, కలకత్తా యూనివర్శిటీలో ఆర్థిక శాస్త్రం, సమాజ శాస్త్రం, పొలిటికల్ ఫిలాసఫీ బోధించాడు. 1921లో లక్నో యూనివర్శిటీలోని ఎకనామిక్స్, సోషియాలజీ డిపార్టుమెంట్ హెడ్‌గా చేరాడు. ఆ తర్వాత అదే యూనివర్శిటీ వైస్ చాన్స్‌లర్ పదవిని అలంకరించాడు. వి.సి.గా ఆయన ఉన్నపుడు ఎంతోమంది విదేశీ నిపుణులను రప్పించి ఉపన్యాసాలను ఇప్పించేవారు. ఆయన వి.సి.గా ఉన్నపుడే ప్రొఫెసర్ సరన్, మదన్, నాగేంద్ర, సుశీల చంద్ర, బల్జిత్ సింగ్ మొదలగు మేధావులు సమాజ శాస్త్ర విభాగంలో పనిచేస్తూండేవారు. జె.కె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ అనే ప్రసిద్ధ సంస్థను లక్నో యూనివర్శిటీలో అభివృద్ధి చేశాడు. ఆ సంస్థకు ఆనాడు అంతర్జాతీయ ఖ్యాతి ఒనగూడింది.

## 20.2. ముఖర్జీ యొక్క విలువల సిద్ధాంతం :-

సమాజం మీద విలువ ప్రభావం అనే అంశాన్ని గూర్చిన అధ్యయనం మీద బాగా ఆసక్తి కనపరిచాడు ముఖర్జీ. ముఖర్జీ ప్రకారం విలువ, భావించడం అనే వాటిని విడగొట్టడం మానవుల పరస్పర చర్యలలో భాగం కాదు. ఆహారం తీసుకోవడం, బట్టలు ధరించడం, ఇతరులను గ్రీట్ చేయడం లాంటి చిన్న, చిన్న పనులు కూడా విలువలననుసరించి ఉంటాయి.

ముఖర్జీ సామాజిక విలువలు, ప్రాంతీయత, సామాజిక ఆవరణ మొదలగు భావనలు దక్షిణ భారతదేశంలో అతడు జరిపిన అధ్యయనాల నుంచి మరియు పెట్రిక్ గైడ్స్ తీర్మానాల ప్రభావం వల్ల ఏర్పరుచుకొన్నాడు. పార్క్ లీవీస్ మమ్‌ఫర్డ్, ఓడమ్ మొదలగువారి ప్రభావం ముఖర్జీ రచనల మీద ఉంది. మానవ సమాజాలు, జంతువులు, మొక్కలు, పర్యావరణం మధ్య పరస్పర సంబంధం ఉందని ముఖర్జీ భావించాడు. ప్రాంతం లక్షణాల ప్రభావం ఆయా ప్రాంత వ్యక్తుల ఆర్థిక సాంస్కృతిక అంశాల మీద ఉంటుందని సామాజిక శాస్త్రంలో ప్రాంతీయత గూర్చి అధ్యయనం జరుపాలని ముఖర్జీ భావించాడు. ముఖర్జీ ప్రకారం సాంఘిక లేక మానవీయ శాస్త్రాల మధ్య అవినాభావ సంబంధముంది గనుక వాటి మధ్య కామన్ స్టడీ, పరిశోధన ఉండాలి. ప్రాంతీయ సమతూకం అవసరాన్ని గుర్తించి ముఖర్జీ సామాజిక ఆవరణ శాస్త్రాన్ని పెంపొందించాడు. సమాజం ఆవరణం మధ్య ఎడతెగని లింక్ ఉంది. ఆ దృష్టితోఆవరణలోని జోన్స్‌ను పరిగణించాలి. ఆయా జోన్స్‌లో నివశించే ప్రజలు తాము ఎదుర్కొనే చాలెంజ్‌లకు స్పందించే తీరుతెన్నులను గూడా సమాజం-ఆవరణం మధ్య ఉన్న లింక్‌ను దృష్టిలో ఉంచుకొని అవగాహన చేసుకోవాలి. సామాజిక ఆవరణ శాస్త్రం మూడు బాధ్యతలను కల్గి ఉంటుంది. అవి

1) మానవులు, వారి సంస్థలు ఆ ప్రాంతానికి సర్దుబాట్లు చేసుకొనే పద్ధతులను కనుక్కోవడం.

2) ఆహార తదితర అవసరాలు తీర్చు విధానాల మీద ప్రాంతీయ ప్రభావం పరిశీలించడం.

3) ప్రాణరహితమైన వాటి మధ్య సమతూకం, పరస్పర వత్తిడులు (ప్రాంతంలో) జరిగే తీరును పరిశీలించడం.

ముఖర్జీ ప్రకారం ప్రకృతిని కంట్రోల్ చేయడానికి ప్రకృతిని అర్థం చేసుకోవాలి. ప్రకృతి తన స్వభావ సిద్ధమైన వివేకాన్ని, విచక్షణా శక్తి కల్గి ఉంది. ప్రకృతిలోని సమతూకాన్ని రిధమ్‌ను చెడగొడ్తే తగిన ప్రతీకార జ్వాలలు ప్రకృతి రేపుతుంది. విలువలనేవి సామాజిక ఆమోదం కల్గిన కోర్కెలు, ఆశయాలే. ఈ విలువలే సామాజీకీకరణ ప్రక్రియ ద్వారా వ్యక్తులలో అంతర్లీనం చెందుతాయి. సమాజం అంటే విలువల వ్యవస్థ మరియు విలువలు కూడాలి. విలువలలో వరుస క్రమం ఉంటుంది. ఇవి వ్యవస్థలో సామరస్యం, ఆర్డరు కోసం పనిచేస్తాయి. వ్యక్తుల కోరికలు, ఆకాంక్షలు విలువల నేపధ్యంలో తీర్చుకొంటారు. వ్యక్తులు తమ కాలాన్ని,

ఆదాయాన్ని శక్తిని వినియోగించే విధానాన్ననుసరించి విలువలను గ్రహించవచ్చు. స్వభావరీత్యా అన్ని మానవ సంబంధాలు, ప్రవర్తనా పద్ధతులు విలువలే. ఆహార పద్ధతులు, వేషధారణ లాంటి చిన్న, చిన్న అంశాలు కూడా విలువలననుసరించే ఉంటాయి. ప్రతి మానవ సమాజం తనదైన సంస్కృతిని కల్గి ఉంటుంది. విలువలు, సాంప్రదాయాలు సంస్కృతిలో ప్రవర్తనను ప్రభావితం చేస్తాయి. అవి వ్యక్తుల స్వలాభంతో గూడిన కోరికల్ని నియంత్రించి సమిష్టి జీవనానికి తోడ్పడతాయి.

వ్యక్తుల భావనల, ప్రతిస్పందనల సామాజిక చర్యల వలన విలువలు ఉద్భవించే పెంపొందే లక్షణం కల్గి ఉన్నాయి. విలువలు సమాజంలోని సామాజిక సంబంధాల మధ్య సమన్వయాన్ని సాధిస్తాయి. విలువలు కొన్ని గుర్తులు, సింబల్స్ రూపంలో ఉంటాయి. మానవ సంబంధాలలో సింబల్స్ బహుముఖ పాత్ర వహిస్తాయి. సంజ్ఞల ప్రయోజనాన్ని వ్యక్తులు ఏదో ఒక రూపంలో పొందుతూ ఉంటారు. సింబల్ అంటే మానవ జీవితంలో క్లుప్తీకరించబడిన విలువ సారాంశం. ప్రతి జాతికి చెందిన జాతీయజెండా, ఆ జాతి వ్యక్తులకు సింబల్ రూపంలో ఉంటుంది. సింబల్ అనుభవాలను, అందులోని విలువలనర్థం చేసుకోవడానికి తోడ్పడతాయి.

నాల్గు తరహాల సమగ్రత విలువలలో ఉంటుంది. అవి

1) గుంపులో కేకలు, అరుపులు ఉంటాయి. జరిగిన తప్పును ఎత్తి చూపే ఉద్దేశం ఈ చర్యలలో ఉంటుంది.

2) ఆర్థిక విషయాలలో ఇచ్చి పుచ్చుకోవడం, నమ్మకం, మొదలగునవి ఉంటాయి.

3) సమాజంలో, సమూహంలో న్యాయం, సమానత్వం ఉంటాయి.

4) సామాజిక బాధ్యత, సహకారం అనేవి ముఖ్యమైన విలువలు. విలువలు ద్వారానే ప్రపంచాన్ని పునర్నిర్మించవచ్చు. మానవుడు స్వలాభంలేని విశాల దృక్పథం కల నూత్న మానవుడుగా విలువలు ద్వారా రూపొందుతాడు. చెడ్డ విలువలు కూడా మానవ ప్రవర్తనలో ఉంటాయి. అబద్ధాలు, మాట నిలబెట్టుకోక పోవడం లాంటివి చెడ్డ విలువలు, ముఖర్జీ ప్రకారం 1) విలువలు వ్యక్తుల అవసరాలను తీర్చడానికి, టెన్షన్ తగ్గించడానికి 2) గుణాత్మకత కోసం, పోటీతత్వం నిలబెట్టడానికి 3) సాంప్రదాయాలు విలువలుగా రూపొందుతాయి.

చెడ్డ, వ్యతిరేకమైన విలువలు (డిస్‌వాల్యూస్) ప్రతి సామాజిక సందర్భంలో, సామాజిక ప్రవర్తనలో ఉండవచ్చు. నోరు జారటం, మాట ఇచ్చి అలా అనలేదనడం లాంటివి చెడ్డ విలువలు. చెడ్డ వ్యతిరేక విలువలు శారీరక సామాజిక అంశాలలో అసంతృప్తి, సమతుల్యం లోటువల్ల పెంపొందుతాయి. ముఖర్జీ అంతిమ ఆశయాలు, ఆశయాలు, విలువల మధ్య తేడాను గుర్తిస్తాడు. మానవుని అవసరాలు, టెన్షన్ల నుంచి అంతిమ ఆశయాలు ఉద్భవిస్తాయి. అవి అవసరాలను తీర్చడానికి, టెన్షన్ తగ్గించడానికి ఉపయోగిస్తాయి. అంతిమ ఆశయాలలో మంచివాటిని ఎన్నుకోవడం మంచిది. ఆచార వ్యవహారాలు క్రమంగా విలువలుగా రూపొందుతాయి. తూర్పు దేశాలలోని విలువలలో మతనమ్మకాలు, భౌతికేతర అంశాలు, గొప్ప అంశాలు కల్గి ఉంటాయి.

## 20.3. మూర్తిమత్వం - విలువలు:

మూడు స్థాయిలలో విలువలు మూర్తిమత్వాన్ని ప్రభావితం చేస్తాయి. అవి 1) భౌతికం 2) మానసికం, స్పిర్చువల్. భౌతిక స్థాయిలో సమాజంలో నివశించడానికి తగినట్లు నియమ, నిబంధనలు తెలుసుకొంటాడు వ్యక్తి. మానసిక స్థాయిలో అంతరంగంగా

అభివృద్ధిగాంచి, తోటి వారితో సహజీవనం చేయడం తెలుసుకొంటాడు. స్పిర్చువల్ స్థాయిలో వ్యక్తి తనకు తాను కంట్రోల్ చేసుకోవడం నేర్చుకొని, అపరలౌకిక అంశాల గూర్చి అవగాహన పెంచుకొంటాడు. మూడు స్థాయిలలో వ్యక్తి తెలివితేటలు, మంచితనాన్ని, వివేకాన్ని పెంచుకొంటాడు. భౌతిక, మానసిక, స్పిర్చువల్ స్థాయిలుగా వాటిని పేర్కొనవచ్చు. నైతికత్వం వివిధ సామాజిక సంబంధాలు, జీవితాశయాలను సమన్వయాన్ని, సమతుల్యాన్ని సాధిస్తాయి. సమాజం నిలదొక్కు కోవడానికి, నిరంతరం కొనసాగటానికి మూర్తిమత్వ విలువలు నిత్యం నెలకొనాలి, కొనస్గాగాలి. నాగరికతలు పతనం, పైకెళ్లడం అనేది మూర్తిమత్వానికి ఇచ్చే ప్రాముఖ్యాన్ననుసరించి పెంపొందించే విధానాన్ని బట్టి ఉంటుంది.

ప్రేమ, మంచితనం, సుందరం అనే విశ్వ విఖ్యాతమైన విలువలు ద్వారానే మానవజాతి సమైక్యతను సాధించవచ్చు. విలువలను నేటి కాలమాన స్థితిగతులకు అన్వయించినపుడే ఆ సమాజం పురోభివృద్ధి చెందుతున్న సమాజంగా రూపొందుతుంది.

## 20.4. సమాజాన్ని గూర్చిన సిద్ధాంతం :-

ముఖర్జీ ప్రతిపాదించిన సమాజ సిద్ధాంతం విలువైనది. సమాజాన్ని విభజన చేసి అధ్యయనం చేయడం సాధ్యం గాదు. అలవాట్లు, విలువలు, గుర్తులు అనే వాటిని మొత్తంగా అధ్యయనం చేసినపుడే, సమాజాన్ని గూర్చి సంపూర్తిగా తెలుసుకో గల్గుతాం. ముఖర్జీ ప్రకారం సమాజంలో వ్యక్తులు మూడు స్థాయిలలో ప్రభావితం అవడం జరుగుతుంది. ఆ మూడు లెవల్స్ ఆవరణను మానసిక, సామాజిక, నైతిక అనేవిగా ముఖర్జీ పేర్కొంటాడు.

వ్యక్తులు అలా మూడు స్థాయిలలో ప్రభావితం అయి వారి అవసరాలను తీర్చుకొంటారు. ఆవరణలో ఒక విధమైన సమతూకం ఏర్పడుతుంది. మానసిక - సామాజిక స్థాయిలో సంస్థల మధ్య, సంస్కృతి మధ్య సమతూకం ఏర్పడుతుంది. నైతిక స్థాయిలో విలువల మధ్య సమతూకం ఏర్పడుతుంది. ముఖర్జీ స్వేచ్ఛా సమాజాన్ని గూర్చి తన సిద్ధాంతంలో పేర్కొన్నాడు. సమాజంలో సామాజిక నియంత్రణ అవసరం ఎంతైనా ఉందని భావిస్తాడు ముఖర్జీ.

విలువలు అంతర్లీనం కావడానికి కూడా సామాజిక నియంత్రణ అవసరం ఎంతైనా ఉంది. ముఖర్జీ సంవృత తరహా సమాజాన్ని తిరస్కరిస్తాడు. ముఖర్జీ ప్రకారం సమాజాన్ని గూర్చిన మాస్టర్ సైన్సు ఆవశ్యకత చాలా ఉంది. ఈ మాస్టర్ సైన్సు మానవ ఆవరణ శాస్త్ర సిద్ధాంతాన్ని, సమాజ శాస్త్ర సిద్ధాంతాన్ని విలువల సిద్ధాంతాన్ని, సింబల్స్‌ను గూర్చిన సిద్ధాంతాన్ని పొంది ఉంటుంది. మాస్టర్ సైన్సు విశాల దృక్పథంతో సమూహం సమస్యలను పరిష్కరిస్తుంది. మాస్టర్ సైన్సు అంతర్జాతీయ, స్వేచ్ఛతను, విలువల ప్రాముఖ్యతను గుర్తిస్తుంది. మాస్టర్ సైన్సు సోషియాలజీ ఆఫ్ నాలెడ్జ్, సోషియాలజీ ఆఫ్ వాల్యూస్, సింబల్స్, కళ, మతం అనే విభాగాలను కల్గి ఉంటుంది. ముఖర్జీ ప్రకారం సైన్సు ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## 20.5 ముఖ్య పదాలు :-

| | | |
|---|---|---|
| Values | = | విలువలు |
| Dis - Values | = | చెడ్డ విలువలు |
| Symbol | = | గుర్తు |
| Telic Moral | = | దైవ నమ్మకంతో గూడిన నైతికత |

## 20.6. నమూనా ప్రశ్నలు :-

1. రాధాకమల్ ముఖర్జీ ప్రతిపాదించిన ప్రధాన భావనలు ఏమిటి ?

2. రాధాకమల్ ముఖర్జీ యొక్క విలువల సిద్ధాంతాన్ని వివరించండి ?

## 20.7 చదువదగిన గ్రంథాలు :


| | | | |
|---|---|---|---|
| 1. | Development of Social Thought | - | Bogardus |
| 2. | The Structure of Social Values | - | R K Mukarjee |
| 3. | A General Theory of Society,<br>The Frontiers of Society | - | R.K. Mukarjee |

పాఠం - 21

# మహాత్మాగాంధీ (1869-1948)

## 21.0 లక్ష్యం :-

* సర్వోదయం గూర్చి, అహింస గూర్చి మహాత్మాగాంధీ గారి భావాలను విద్యార్థికి విశదపరచడం ఈ పాఠం యొక్క లక్ష్యం.

**విషయసూచిక :**


21.1 పరిచయం

21.2 గాంధీజీ - సర్వోదయం

21.3 అహింసా సిద్ధాంతం

21.4 ముఖ్య పదాలు

21.5 నమూనా ప్రశ్నలు

21.6 చదువదగిన గ్రంథాలు


## 21.1 పరిచయం :-

ఈ పాఠంలో మన జాతిపిత మహాత్మాగాంధీగారి విలువైన భావనలను వివరించడం జరుగుతుంది. గాంధీగారు సమాజ శాస్త్రవేత్తగాదు. అయినా, భారతీయ సమాజాన్ని గూర్చి మరియు అహింసావాదాన్ని గూర్చిన గాంధీగారి అభిప్రాయాలు సామాజిక ఉద్యమాల్లో శక్తివంతమైన ఆయుధాల్లాగా పనిచేసాయి. గాంధీగారి సర్వోదయ సిద్ధాంతం ఒక విధంగా సోషలిజమ్ సిద్ధాంతం లాంటిదే. భారత సామాజిక సిద్ధాంతాలకు గాంధీగారి భావాలు విశేషత్వాన్ని కలుగజేసాయి.

మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీజీ గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో అక్టోబర్ 2, 1869లో జన్మించారు. గాంధీగారి మీద తల్లిదండ్రుల ప్రభావం ఎంతో ఉంది. లండన్‌లో బార్ ఎట్ లా చదివారు. కొన్నాళ్ళు లా ప్రాక్టీస్ చేశాక, దక్షిణాఫ్రికాలో కొన్ని కేసులు వాదించడానికి అక్కడికి వెళ్ళారు. దక్షిణాఫ్రికాలోని జాతి విచక్షణ గమనించి, సత్యాగ్రహ ఉద్యమాన్ని మొదలెట్టారు. ఆ తర్వాత భారతదేశానికొచ్చి దేశమంతా ప్రజలను గూర్చి తెలుసుకోవడానికి దేశాటనం చేశారు. దేశంలో ప్రజల బీదపరిస్థితి గ్రహించి తదనుగుణంగా గాంధీగారు జనం బాగుకోసం, స్వాతంత్రం కోసం కృషి చేయాలనే కృత నిశ్చయానికి వచ్చారు. తన లాయర్ వృత్తిని వదిలేసి, సింపుల్‌గా జీవించడం మొదలెట్టారు. ఖరీదైన బట్టలు మానివేసి, కొద్దిపాటి ఖాదీ బట్టలు ధరించడం, ఆశ్రమంలో జీవించడం, మేకపాలు త్రాగడం లాంటి ఎన్నో ఖర్చులేని జీవిత విధానాలు అమలు చేయడం లాంటివి గాంధీగారు మొదలెట్టారు. గాంధీగారు సోషలిస్టుగాదు, సిద్ధాంతకర్తగాదు కాని గాంధీగారు చెప్పినదే ఆచరించాడు. గాంధీగారి సత్యాగ్రహ పోరాట విధానం ప్రపంచ నాయకులను ఎంతోమందిని - మార్టిన్ లూథర్‌కింగ్, మండేలాతో సహా ప్రభావితం చేసింది. గాంధీగారు సర్వోదయ గాంధీయన్ సోషలిజమ్ భావన ఈనాడు కూడా అన్వయింపదగినదే. భారతీయ సమాజాన్ని గూర్చి గాంధీగారు వెలిబుచ్చిన భావాలన్నీ కూడా భారతదేశ సమాజ శాస్త్రంలో విశేష స్థానాన్ని పొందుతున్నాయి.

## 21.2. గాంధీజీ - సర్వోదయం :-

'సర్వోదయం' అంటే అందరి అభివృద్ధి మరియు అందరి సంక్షేమం. ఆధునిక ప్రపంచంలోనున్న నేటి సామాజిక, ఆర్థిక లోటుపాట్లకు, బాధలకు, తగిన పరిష్కారం చూపించేది సర్వోదయ సిద్ధాంతం. సర్వోదయ చేతనకు, లాభాపేక్షలేని సేవాతత్వానికి సమన్వయాన్ని ఏర్పరుస్తుంది. అది అద్వైత, వేదాంతతత్వం మీద ఆధారపడింది. అంతర్గత మార్పు కోసం సర్వోదయం ప్రయత్నిస్తుంది. నైతికత్వానికి ఎక్కువ ప్రాధాన్యత సర్వోదయ ఇస్తుంది. గాంధీగారి సిద్ధాంతాలైన సత్య, అహింసల ద్వారా సరయిన మార్గాల ద్వారా నైతికత్వాన్ని సాధించవచ్చుని సర్వోదయ బోధిస్తుంది. సర్వోదయ వ్యక్తి పరత్యాగానికి ప్రాముఖ్యతిస్తుంది. ప్రతివ్యక్తి ఇవ్వడం లోనే సంతృప్తి పొందాలి కాని తీసుకోవడం గాదు. వ్యక్తి స్వలాభాపేక్ష వదిలి ఇతరులకు సేవచేయాలని సర్వోదయ బోధిస్తుంది. ఇండియా గ్రామాలలో నివశిస్తున్నది గాన సర్వోదయ గ్రామాణాభివృద్ధికి ప్రాముఖ్యతనిస్తుంది. గ్రామాలు నాటి నుంచి నేటి వరకు అన్ని రకాల దోపిడీకి గురవుతూ ఉన్నాయి. అంచేత, వాటిని అభివృద్ధి చేయాలని సర్వోదయ భావిస్తుంది. ఎలక్షన్లు పరోక్షంగా జరగాలి. గ్రామ పంచాయితీకి పార్టీ రహిత ఎలక్షన్లు లాగా, మిగతా ఎలక్షన్లు కూడా పార్టీ రహితంగా ఉండాలి. పార్టీ ప్రజలకు వ్యతిరేకంగా కుట్ర చేస్తుంటాయి. రాజకీయ పార్టీలు, రాజకీయ వేత్తలు, ఎన్నికలు, మెజారిటీ పరిపాలన, కేంద్ర గుత్తాధిపత్యం అనే అంశాలను సర్వోదయ విమర్శించింది.

ఇవన్నీ కూడా ప్రజల్లో పవర్ యెడల ఆసక్తి పెంచుతుంది. లెజిస్లేచర్ సభ్యత్వం వచ్చాక స్వలాభానికి సభ్యులు ఆ పదవిని వాడుకొంటారు. ఎలక్షన్లు టి.బి. జబ్బులాంటివి. ఇండియాలో ఎలక్షన్ల సీన్ మరీ దారుణంగా ఉంటుంది. మన దేశంలోనున్న కులం, ప్రాంతీయత, అవిద్య మొదలగునవి ఎలక్షన్ల ప్రజాస్వామ్యత లేకుండా చేస్తున్నవి. మానవునిలో నిజాయితీ, అహింస, ఇతరుల ఎడల అనుకూల సద్భావన, మోటివేషన్ కల్గిన దాకా ప్రగతి సాధ్యం కాదు. సత్యం అహింసలు అనేవి సర్వోదయ రాజ్యానికి పునాదులు. పౌరులకు మంచి మూర్తిమత్వం ఉంటుంది. ఒకరిని మరొకరు దోపిడీ చేయడం ఉండదు. వర్గ ద్వేషాలు అవినీతిలాంటివి సర్వోదయలో ఉండవు. అందరికీ విద్య ఉంటుంది. అందరూ సమాన స్థాయిలో ఉంటారు. గవర్నరు లాంటివారు ఇతరులకు ఆదర్శంగా ఉండే జీవితం గడపాలి. వ్యక్తి స్వేచ్ఛ ఉంటుంది. మెజారిటీ ప్రజలు మైనారిటీ వారిని దోపిడీ చేయడం ఉండదు. సర్వోదయ రాజ్యంలో వయోజన ఓటింగ్ ఉంటుంది. సర్వోదయం రాజకీయ సిద్ధాంతంగాదు. అది కోర్కెలను లిమిట్ చేసుకోవడానికి ప్రాముఖ్యతనిస్తుంది. వికేంద్రీకరణను ప్రోత్సహిస్తుంది. ఇండియాలోనున్న భూసమస్య ననుసరించి భూదాన్ ఉద్యమం సర్వోదయంలో ప్రధాన అంశంగా వినోభాభావే రూపొందించారు. ప్రతి వ్యక్తి, సమాజాభ్యున్నతికి తోడ్పడాలని సర్వోదయ భావిస్తుంది. ఒకవేళ రాజకీయ పార్టీలు తప్పనిసరిగా ఉంటే, వాటి పునర్ నిర్మాణానికి కృషి చేయాలి. సర్వోదయ సిద్ధాంతం కొంత విమర్శకు లోనయింది కూడా. సర్వోదయ సిద్ధాంతం ఆచరణాత్మకం కాదని కొంతమంది భావిస్తారు. రాజకీయ సన్యాసం కాదు కావలసినది. మెరుగైన ప్రవర్తన కావాలి. వర్గ తేడాలు, సంఘర్షణను సర్వోదయ గుర్తించక పోవడం వాస్తవమైన విషయం గాదు. మానవునిలో ఉన్న సహజ బలహీనతలు సర్వోదయం గుర్తించకపోవడం, మానవుని నుంచి ఎక్కువ ఆశించడమే. ఏది ఏమైనా సర్వోదయ సిద్ధాంతంలో చాలా అంశాలు చాలా మంచివే. అవి ఆచరించదగ్గవే. మానవజాతి సమస్యల పరిష్కారానికి సర్వోదయం చక్కటి చుక్కానిగా భావించవచ్చు.

## 21.3. అహింసా సిద్ధాంతం :-

గాంధీజీ ఓ సిస్టమాటిక్, సామాజిక తత్వవేత్తగాదు. గాంధీయిజమ్ అనేది జీవిత విధానం. నిత్య సత్యాలను గాంధీజీ తన జీవితంలో నిజాయితీగా ప్రాక్టీసు చేశారు. ప్రధానంగా గాంధీజీ సామాజిక రిఫార్మర్. పైగా పూర్తిగా ప్రాక్టికల్ మనిషి గాంధీజీ. విశ్వ వ్యాపితంగా గాంధీజీ స్వాతంత్రం సాధించిన నాయకుడుగా, త్యాగశీలిగా, అమరజీవిగా తెలుసు, కాని విశేషమైన థింకర్‌గా గాదు. గాంధీజీ సత్యాన్వేషి. గాంధీజీ అహింసా, సహాయ నిరాకరణ అనే వాటిని ఆచరించి, ప్రాచుర్యం కల్పించారు.

సౌత్ ఆఫ్రికాలో వేలమంది నిస్సహాయక స్థితిలో ఉన్న వారికి, అణగారిన వారికి సహాయంగా గాంధీజీ తొలిసారిగా తన నమ్మకాలను అమలుచేసారు. సౌత్ ఆఫ్రికాలోని అనుభవాలు, ప్రత్యేకంగా సహాయ నిరాకరణ, సత్యాగ్రహ శాంతియుత పోరాటం ఎడల గాంధీజీకి నమ్మకం కుదిరింది. ఇరవై సంవత్సరాలు సౌత్ ఆఫ్రికాలో ఉండి, ఇండియాకు వచ్చి స్వాతంత్ర ఉద్యమానికి నాయకత్వం వహించారు. గాంధీజీ పవిత్ర జీవిత విధానం, సత్యం ఎడల ఎడతెగని వారి విశ్వాసం, భారత మరియు దేశ ఋషుల సాంప్రదాయాలు గాంధీజీ పాటించే పద్ధతి మిలియన్ల ప్రజల గౌరవ అభిమానం చూరగొన్నారు.

స్వాతంత్ర పోరాటం గాంధీజీ గారి ఆసక్తులలో ఒకానొకటి మాత్రమే. ఆయన హిందూ, ముస్లిం ఐక్యతకు, కుల నిర్మూలనకు, విద్యారంగంలో మార్పుల కోసం, గ్రామీణాభివృద్ధి కోసం మాత్రమే గాక ఇంకా అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేసారు. ఆశ్రమాలలో నివశిస్తూ, తను నమ్మి బోధించిన విధానాన్ని మనసా, వాచా, కర్మణా ఆచరించారు.

గాంధీజీ జీవితం, కెరియర్, స్వాతంత్ర పోరాట చరిత్ర సమానాంతరంగా సాగాయి. స్వాతంత్ర సమరానికి సత్యాగ్రహం, అహింస, సహాయ నిరాకరణ, సివిల్ డిస్ ఒబీడియన్స్ అనే ఆయుధాలతో గాంధీజీ నాయకత్వం వహించారు. మొక్కవోని ధైర్యంతో గాంధీజీ సోషల్ వర్క్ చేయడం మాత్రమే గాక మత మౌఢ్యాన్ని అహింసాయుతంగా ఎదుర్కొన్నారు. గాంధీజీ తత్వం, ఆలోచనా ప్రవంతి మీద భారతీయుల పశ్చిమదేశాల వారి తత్వం యొక్క ప్రభావం ఉంది. గీత, జైనిజమ్ కుటుంబ నేపథ్యం గాంధీజీని ఇండియన్ సెయింట్‌గా రూపొందిస్తే టాలస్టాయ్, రస్కిన్, థెరో రచనలు గాంధీజీ నమ్మకాలను ధృడపరిచాయి. గాంధీజీకి భగవంతుని యెడల, మతం ఎడల పూర్తి విశ్వాసం పొందిన వ్యక్తి. ఆయనకు సత్యమే భగవంతుడు. గాంధీజీ ప్రకారం మతం రాజకీయాలలో మరియు ఏ సంస్థలో ఐనా భాగంగా ఉంటుంది. మతం మీద సంపూర్తి నమ్మకం ఉంది గాంధీజీకి. మతం నైతిక స్థాయిని పెంచుతుంది. గాంధీజీ ప్రకారం స్వరాజ్యం అంటే రామరాజ్య స్థాపనలాంటిది. ప్రజలకు నిస్వార్థ సేవ చేయడంలోనే భగవంతుడ్ని చూడవచ్చని గాంధీజీ భావన. మన హృదయంలోనే భగవంతుడు ఉంటాడు. గాంధీజీ ప్రత్యేకంగా ఏ మతాన్ని బోధించలేదుగాని, మతం అందరికీ చెందినదనే భావనతో ఉండేవారు. మతం వల్ల రాజకీయాలలో నైతికత్వం పెరుగుతుంది. రాజకీయాలు నిబద్ధతగా ఉండటమేగాక, గాంధీజీ ప్రకారం అంతిమ లక్ష్య సాధనకు మార్గాలు కూడా మంచిగా ఉండాలి.

నేటి రాష్ట్ర పాలన కేంద్రీకరించబడింది. గాంధీజీ ఊహించిన రాజ్యంలో ప్రతి వ్యక్తి బాధ్యతగా, ఇరుగుపొరుగు వారికి ఇబ్బంది లేకుండా ప్రవర్తిస్తారు. గాంధీజీ ఐడియల్ సొసైటిలో సంపూర్తి ప్రజాస్వామ్యం ఉంటుంది. రాజ్యం అంతిమ స్టేజీగాదు, అదొక సాధనమే. ప్రజల బాగోగుల పెంపుదల కోసం.

గాంధీజీ అహింసకు ఎంతో ప్రాముఖ్యతిచ్చారు. అహింసాతత్వం యోగులకు, ఋషిలకే గాదు, సామాన్య మానవులకు కూడా ఎంతో ప్రయోజనమైంది, అవసరమైనది, ఉపయుక్తమైంది. అహింసాతత్వం వల్ల చెడుకు లొంగడం జరగదు; పైగా నియంతృత్వాన్ని పూర్తిగా, సంపూర్తిగా ఎదుర్కొనడం జరుగుతుంది. అహింసా పద్ధతి యాక్షన్‌ను డిమాండ్ చేస్తుంది. అహింసాయుత విధానాలు సమైక్యతను పెంపొందిస్తాయి. అహింసాతత్వం ప్రేమ మీద ఆధారపడి ఉంది. మానవ స్వభావంలో మంచి లక్షణాలను పెంపొందిస్తుంది అహింసాతత్వం. అహింసాతత్వాన్ని రాజకీయ, సామాజిక రంగాలకు విస్తరించారు గాంధీజీ. అహింసాయుత పోరాటం బాధాతప్త జీవులను ప్యూరిఫై చేస్తుంది. ప్రజాభిప్రాయాన్ని తీవ్రతరం చేస్తుంది. సత్యాగ్రాహి తన వ్యతిరేకిని, ఉత్తమోత్తమ ప్రవర్తననుసరించి బాధను అనుభవించడం ద్వారా మారుస్తాడు. సత్యాగ్రాహి సత్యాన్ని నమ్మి తన పొజిషన్‌ను వదలడు. సత్యాగ్రహం పద్ధతిలో ద్వేషానికి తావులేదు. సత్యాగ్రాహి ఈ క్రింది వాటిని అనుసరిస్తాడు. 1) సహాయ నిరాకరణ 2) సివిల్ డిస్ ఒబీడియన్స్ 3) స్వచ్ఛందంగా స్థాన చలనం చేయడం 4) ఉపవాసం 5) సమ్మె.

రాజ్యంతో సహకరించకపోవడం, నీతి బాహ్యమైన శాసనాలను ఉల్లంఘించడం; స్వచ్ఛందంగా ఉండేచోటు వదలడం, ఆహారం తీసుకోకపోవడం, సమ్మెచేయడం అనేవి గాంధీజీ సూచించిన సత్యాగ్రాహి టెక్నిక్‌లు లేదా సాధనాలు. సత్యాగ్రాహి పోరాడే అంశం సరయినదై ఉండాలి. సత్యాగ్రాహి అన్ని రకాల అవమానాలకు, బాధలకు సిద్ధపడాలి. అవసరమైతే, జీవితాన్నే త్యాగం చేయడానికి సిద్ధపడాలి కూడా !

గాంధీజీ పంచాయితీలకు ప్రాముఖ్యతిచ్చాడు. పంచాయితీలకు పవర్స్ ఉండాలని భావించాడు. అవి బాగా పనిచేయాలంటే, ప్రజల విద్యా స్థాయి బాగుండాలని తలంచాడు. గాంధీజీ స్వరాజ్య భావన ఎంతో ఉత్తమమైనది. గాంధీజీ పశ్చిమ దేశాల నాగరికతను విమర్శించారు. గాంధీజీ స్వరాజ్య భావన స్వచ్ఛత, సత్యం, సుందరంతో కూడుకొని ఉంది. గాంధీజీ వికృత పారిశ్రామీకరణను వ్యతిరేకించారు. అంతేగాక, అవసరాలను తగ్గించుకోవాలనే భావన వెలిబుచ్చారు. స్వరాజ్ ఐడియల్, నాగరికత స్వరాజ్‌కి అడ్డం. సర్వోదయ సమాజంతో బాటు స్వరాజిస్ట్ సంస్కృతిని గాంధీజీ కోరుకొన్నాడు.

వ్యక్తి మేనేజ్‌మెంట్, ఓనర్‌షిప్ కొన్ని హద్దులలో ఆర్థిక అంశాలలో ఉండాలని గాంధీజీ భావించారు. వికృత పారిశ్రామికీకరణను, ఉత్పత్తిని వ్యతిరేకించారు గాంధీజీ. ఖాదీని తయారుచేయడం, ధరించడం ఉద్యమంలాగా నిర్వహించారు గాంధీజీ. ఖాదీని దేశ ఐక్యతకు, ఆర్థిక స్వాతంత్రానికి చిహ్నంగా భావించారు గాంధీజీ. సామాన్య మానవుల కనీస అవసరాలు తీరడానికి ఉత్పత్తి విధానాలు తోడ్పడాలి. పారిశ్రామిక వేత్తలు, కార్మికుల మధ్య తగాదాలు సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని, ఈ ప్రయత్నం ఫలించనపుడు సహాయ నిరాకరణ, అహింసా పద్ధతులు అనుసరించాలన్నారు గాంధీజీ.

గాంధీజీ పరిశ్రమల జాతీయకరణను ప్రోత్సహించలేదు. పైగా ట్రస్టీ షిప్‌ను బోధించారు. గాంధీజీ ఆర్థిక కేంద్రీకరణను వ్యతిరేకించారు. పెట్టబడీదారీ విధానం మరియు సోషలిజమ్ కూడా మంచివి గాదని, పెట్టుబడిదారీ వ్యవస్థలో స్వేచ్ఛ ఉన్నా; ఆర్థిక వ్యత్యాసాలుంటాయి. సోషలిజమ్‌లో నియంతృత్వం ఉంటుంది. సంపద హక్కుగా గాక, గార్డియన్ షిప్ విధానం పరిష్కారంగా గాంధీజీ భావించారు. ఆస్థి హక్కుదారుకు బాధ్యతలు, బీదవానికి హక్కులుంటాయని, ప్రతిదీ భగవంతునికే చెందిందని గాంధీజీ ఉవాచ. గాంధీజీ అంటరానితనాన్ని వ్యతిరేకించారు. హిందూ దేవాలయాల్లోకి అంటరాని వారి ప్రవేశాన్ని ప్రోత్సహించారు గాంధీజీ.

ఏ వ్యక్తి ఎక్కువ గాదు, తక్కువ గాదు, ఎందుకంటే అందరూ సృష్టికర్త సృష్టించినవారే గనుక. హరిజనులు భగవంతుని మనుషులని భావించి వారి అభ్యుదయానికి కొన్ని స్కీమ్‌లు ప్రవేశపెట్టారు గాంధీజీ. గాంధీజీ స్త్రీల మీద అత్యాచారాన్ని, స్త్రీల ఎడల వివక్ష చూపడం అనే పద్ధతులను వ్యతిరేకించారు. గాంధీజీ స్త్రీ సంక్షేమానికి స్త్రీకి సమాన హక్కుల సాధనకు కృషి చేసారు. పర్దాని, బాల్య వివాహాలను వ్యతిరేకించారు. విధవా వివాహాన్ని ప్రోత్సహించారు గాంధీజీ. గాంధీజీ విద్యకు అధిక ప్రాముఖ్యతనిచ్చారు. గాంధీజీ జాతీయంగా, అంతర్జాతీయంగా కోట్లాదిమందిని ప్రభావితం చేశారు. గాంధీయిజమ్ ప్రభావం దేశ విదేశాల ప్రముఖుల మీద ఉంది. మార్టిన్ లూథర్ కింగ్, నెల్సన్ మండేలా, సుఖరోవ్ మొదలైనవారు గాంధీయిజమ్ నుంచి ప్రభావితం అయ్యారు. అందుకేనేమో ఐన్‌స్టీన్‌లాంటి గొప్ప మేధావి "ముందు తరాల వారు గాంధీ మహాత్ముడు లాంటి వ్యక్తి ఈ భూమి మీద తిరగాడాడనే వాస్తవాన్ని నమ్మలేరేమో!" అని భావించాడు.

## 21.4. ముఖ్య పదాలు :-

| | | |
|---|---|---|
| Sarvodaya | = | అందరి క్షేమం కోసం |
| Ahimsa | = | అహింస |
| Satyagraha | = | నిజాయితీతో కూడిన శక్తి |
| Hijrat | = | నివాస స్థలం వదలి ఉండటం |

## 21.5. నమూనా ప్రశ్నలు:

1. గాంధీజీ యొక్క అహింసా సిద్ధాంతాన్ని గూర్చి వ్రాయుము?
2. సర్వోదయ సిద్ధాంతాన్ని వ్రాయుము?

## 21.6. చదువవదగిన పుస్తకాలు :


1. My Experiment with Truth - Gandhi. M.K
2. Political Thought - I.S. Johari

పాఠం - 22

# జైవిక - వ్యవస్థావర - ప్రకార్య అవలోకనం/మోడల్/స్కీమ్

## 22.0 లక్ష్యం :-

ఆంగిక - వ్యవస్థా - ప్రకార్యాల మోడల్ లేక స్కీమ్ లేక భావనను గూర్చి మరియు వాటి ప్రాముఖ్యతను గూర్చి విద్యార్థికి తెలియజేయడం ఈ పాఠం యొక్క లక్ష్యం.

విషయసూచిక :


22.1 పరిచయం

22.2 ఆర్గానిక్ థియరీ

22.3 సపోజిషన్‌లు - తలంపులు, భావనలు

22.4 హెర్బర్ట్ స్పెన్సర్

22.5 సపోజిషన్‌లు - తలంపులు, భావనలు

22.6 కామ్టే - స్పెన్సర్ ముఖ్య పోలికలు

22.7 సిస్టమిక్ ఆర్గానిక్ థియరీ

22.8 ఎమైల్ డుర్కొహైమ్ (1858-1917)

22.9 ఫర్డినన్‌డ్ టానీస్ (1855 -1936)

22.10 సారాంశము

22.11 కఠిన పదాలు

22.12 నమూనా ప్రశ్నలు

22.13 చదువదగిన గ్రంథాలు


## 22.1 పరిచయం :-

సమాజ శాస్త్రంలో ప్రధాన మోడల్స్ లేక భావనలు మూడు. అవి

1. జైవిక - వ్యవస్థా - ప్రకార్యాల భావన
2. సంఘటన - రాడికల్ భావన మరియు
3. సామాజిక ప్రవర్తన
4. సామాజిక మానసిక మోడల్

ఈ పాఠంలో ఆంగిక - వ్యవస్థా - ప్రకార్య భావనను చర్చించడం జరుగుతుంది; ఈ భావన తొలిదశలలో చెప్పబడిన సామాజిక సిద్ధాంతం పరాడిజిమ్ అనే పదాన్ని మర్టన్ తొలిగా వాడాడు. మేజర్ కాన్సెప్ట్ యొక్క అవుట్‌లైన్ లేక భావన లేక మోడల్ అని అర్ధంలో పరాడజిమ్‌ని వాడతారు.

నేచరిజిమ్, జాతీయ భావన, సామాజిక క్రమపరిణామ భావన, సామాజిక రిఫార్మ్ మరియు పాజిటవిస్ట్ మెథడ్ మొదలగు భావనా ప్రవంతులు సమాజాన్ని గూర్చిన అవగాహన పెంపొందడానికి దోహదం చేశాయి. సమాజాన్ని పని చేసే ఆర్గానిజమ్‌గా, డివిజన్ ఆఫ్ లేబర్ మీద ఆధారపడ్డ నార్మేటివ్ సిస్టమ్ లాగా తలంచబడింది.

ఈ మెడల్‌లో సమాజం సహజ అవసరాలు ముఖ్యమైనవిగా, సాంప్రదాయ పరమైనవిగా భావించడం జరిగింది. అంతేగాక, ఈ మోడల్‌లో వ్యక్తులు తమ అవసరాలను సర్దుబాటు చేసుకొనే పద్ధతిలో, (వ్యక్తుల ప్రకారం అవసరాలను సర్దుబాటు చేయని పద్ధతిలో) భావించడమైనది. నిజానికి ఆనాటి సామాజిక, రాజకీయ, ఆర్థిక అవ్యవస్థా స్థితిగతులకు విరుగుడుగా నాటి మేధావి వర్గం ఆలోచించినదే ఈ మెడల్.

## 22.2. ఆర్గానిక్ థియరీ :-

1798 లో ఆగస్టు కాంప్టే కాథలిక్ కుటుంబంలో జన్మించాడు. అతడు పాజిటివిస్ట్ సంఘాన్ని స్థాపించడమే గాక; పాజిటివిస్ట్ తత్వాన్ని బోధించాడు. నాటి ఫ్రాన్స్‌లో జరిగిన విప్లవ ఉద్యమాలకు; మతం - సైన్సు మధ్య ఘర్షణలకు, విప్లవానంతర పరిస్థితులకు సాక్షభూతుడుగా ఉన్నాడు. అతని ప్రధాన రచనలు :

(1) పాజిటివిస్ట్ ఫిలాసఫీ

(2) పాజిటివిజమ్.

నైతిక పతనావస్థ నుండి సమాజాన్ని కాపాడడానికి, సమాజంలో నైతికపతనావస్థను నిర్మూలించడానికి సమాజ శాస్త్రం కృషి చేస్తుందని, ఉపయోగపడుతోందని కామ్టే భావించాడు. సామాజిక సూత్రాలను, సామాజిక పునర్నిర్మాణాన్ని పెంపొందించే సోషల్ ఫిజిక్స్‌ని అభివృద్ధి చేయడానికి ప్రయత్నించాడు కామ్టే.

## 22.3. తలంపులు - భావనలు (సపోజిషన్‌లు) :-

1) కామ్టే ప్రకారం విశాల ప్రపంచం కనపడని స్వభావ సిద్ధమైన సూత్రాల మీద ఆధార పడుతుంది. మానసికాభివృద్ధి, సామాజిక విలువలు, పరిణామం నేపథ్యంలో ఆ సూత్రాలుంటాయి.

2) ఈ క్రమాను గత పరిణామం ప్రక్రియలు మూడ దశల గుండా వాటిల్లుతుంది. మెదటి దశ థియలాజికల్, రెండో దశ మెటాఫిజికల్, మూడో దశ పాజిటివిస్ట్ దశ.

3) విజ్ఞానం అంతా సామాజిక పరమైనది.

4) కామ్టే సామాజిక వ్యవస్థను సోషల్‌స్టాటిక్స్, సోషల్‌డైనమిక్స్‌గా విభజించాడు. సోషల్ స్టాటిక్స్‌లో సామాజిక, మానవ స్వభావ సూత్రాలు, సోషల్ డైనమిక్స్‌లో సామాజిక మార్పు సూత్రాలుంటాయి.

5) ఈ వ్యవస్థ మానవులకు సహజంగా ఉండే లక్షణాలుంటాయి. అవి

ఎ) బ్రతుకులో నిలదొక్కుకోవడానికి సహజంగా ఉండే లక్షణం.

బి) అభివృద్ధి గాంచే లక్షణం.

సి) సామాజిక గ్రిగేరియన్ లక్షణం.

6) కామ్టే ఊహాజనితమైన ఆదర్శ భావనను (చివరి దశలో) బోధించాడు. సామాజిక వ్యవస్థ, మనస్సు మధ్య సమైక్యత ఉంటుందని కామ్టే భావించాడు.

**మెథడాలజీ :-**

కామ్టే పాజిటివ్ మెథడ్‌కు ప్రధమ స్థానం కల్పించాడు. దీనిలో ఎంతో పరిశీలన, ఎక్స్‌పరిమెంట్ అవసరం. పాజిటివిజమ్‌ను మంచి మెథడాలజీగా పరిగణించాడు.

**టైపాలజీ :-**

కామ్టే రచనలు సమాజ శాస్త్రానికి మంచి పునాది, బేస్ కల్పించాయి. అతని రచనలలోని కొన్ని అంశాలు ఈనాడు కూడా అన్వయించదగినవే. కామ్టే సామాజిక వ్యవస్థను సోషల్ స్టాటిస్టిక్స్, సోషల్ డైనమిక్స్‌గా విభజించాడు. సోషల్ స్టాటిక్స్‌లో కుటుంబంలో ఆస్థి, కళ, మతం మొదలగునవి; సోషల్ డైనమిక్స్‌లో సామాజిక మార్పు అనే అంశాలు కల్గి ఉంటాయి.

## 22.4. హెర్బర్ట్ స్పెన్సర్ (1820 - 1903):

స్పెన్సర్ చదువు తన ఇంట్లోనే కొనసాగింది. డ్రాఫ్ట్స్‌మెన్‌గా పనిచేసి, ఆ తర్వాత ఎడిటర్ అయ్యాడు. స్పెన్సర్ ప్రధాన రచనలు సోషల్ స్టాటిస్టిక్స్, ఫస్ట్ ప్రిన్సిపల్, ది స్టడీ ఆఫ్ సోషియాలజీ. స్పెన్సర్ సామాజిక పరిణామ ప్రక్రియను గూర్చి అవగాహన చేసుకోవడానికి ప్రయత్నించాడు. డార్వినిజమ్ అతని రచనలను, భావాలను బాగా ప్రభావం చేసాయి.

## 22.5. తలంపులు - భావనలు :- (సానషోషిచనలు)

1. స్పెన్సర్ ప్రకారం యూనివర్స్ నిత్యమూ పరిణామం చెందుతుంది.

2. సమాజానికి జీవికి పోల్చాడు.

3. స్పెన్సర్ ప్రధాన సంస్థలు కుటుంబ, రాజకీయ, పారిశ్రామిక సంస్థలు, ఆదిమ, పాలీగమస్, మిలటరీ, ట్రైబల్, స్లేవరీ దశ నుండి మోనాగమీ, కాంట్రాక్టు లేబర్ దశకు సమాజం ఎదిగింది.

4. సమాజాన్ని అంతర్గత, బహిర్ వ్యవస్థలుగా స్పెన్సర్ విభజించాడు.

5. కామ్టేలాగానే స్పెన్సర్ సమాజాన్ని సోషల్ స్టాటిస్టిక్స్, సోషల్ డైనమిక్స్‌గా విభజించాడు.

6. సోషల్ డైనమిక్స్‌లో అనేక ప్రక్రియలు పొందుపరిచాడు. అవి 1. నిత్యం కదలిక 2. చిన్న దశ నుండి పెద్ద దశకు చేరుట 3. సమస్థితి క్లిష్టంగా ఉన్నపుడు ఆ స్థితి విచ్ఛిన్నం అయి మార్పు వస్తుంది.

**మెథడాలజీ :-**

స్పెన్సర్ కూడా ఎంపిరికల్ పరిశీలనకు చారిత్రక డిడక్షన్‌కు ఇన్‌డక్షన్‌కు పోల్చిచూసే పద్ధతికి ప్రాముఖ్యత నిచ్చాడు. డిడక్షన్ అంటే జనరల్ నుంచి ప్రత్యేక విషయాన్ని తీర్మానించడం, ఇన్‌డక్షన్ అంటే ప్రత్యేక అంశాన్నుంచి జనరల్ విషయాన్ని నిగ్గు తేల్చడం.

**టైపాలజీ :-**

స్పెన్సర్ యొక్క ప్రధాన టైపాలజీ ఏమంటే, సమాజాన్ని సోషల్ స్టాటిస్టిక్స్ డైనమిక్స్‌గా విభజించడం. స్పెన్సర్ కూడా రెండు విధానాలైన సమాజ లక్షణాలను (మిలటరీ, పారిశ్రామిక) పేర్కొన్నాడు. ఈ వివిధ లక్షణాలు గల సమాజాలు పరిణామ క్రమంలో ఆదిమ దశ నుంచి ఆధునిక దశ వరకు ప్రాతినిధ్యం వహిస్తాయి.

## 22.6. కామ్టే, స్పెన్సర్ మధ్య పోలికలు :-

1. ఆనాటి పరిస్థితులకు ఇద్దరూ ప్రతిస్పందించారు.

2. ఇద్దరూ కూడా సమాజం నాచురల్ సూత్రాల వల్ల పనిచేస్తాయని భావించాడు.

3. ఇద్దరూ దశల వారీ సమాజ అభివృద్ధిని గూర్చి పేర్కొన్నాడు.

4. సమాజాన్ని ఇద్దరూ సోషల్ స్టాటిస్టిక్స్, సోషల్ డైనమిక్స్‌గా సమాజాన్ని విభజించారు.

5. ఎంపిరికల్ క్షేత్ర పరిశీలనకు ఇద్దరూ ప్రాముఖ్యతనిచ్చారు.

కామ్టే సామాజిక విలువలకు, మనస్సుకు ప్రాధాన్యతిస్తే; స్పెన్సర్ సమాజాన్ని జీవిగా పోల్చాడు.

## 22.7. సిస్టమిక్ ఆర్గానిక్ థియరీ :-

డుర్కెహైమ్, టానీస్ నార్మేటివ్ లేక సామాజిక మానసిక కోణాలను వాళ్ళ భావనలతో సృజించారు. వారి వివరణలు మెకానికల్‌గా ఉండవు. పైగా సామాజిక తరహా వివరణలుగా ఉంటాయి.

## 22.8. ఎమైల్ డుర్కెహైమ్ (1858 - 1917)

డుర్కెహైమ్ ఫ్రాన్స్‌లో యూదుల కుటుంబంలో జన్మించాడు. లా, పాజిటివ్ ఫిలాసఫీలో ట్రెనింగ్ పొంది; 1896లో సోషియాలజీ ప్రొఫెసర్ అయ్యాడు. నాటి రాజకీయ విప్లవానికి, సామాజిక విచ్ఛిన్నానికి బాగా ప్రతిస్పందించాడు. జనరల్ విల్ మరియు సామాజిక సమైక్యత మీద ఆసక్తి కనపరిచాడు. సమాజాన్ని కట్టుబాట్లతో సమైక్యత కల్గిన దానిగా ఊహించాడు.

**ఆశయాలు :-**

సామాజిక దృగ్విషయాన్ని మరియు దాని ప్రభావం సామాజిక సమస్యల మీద ఉన్న విధానాలను, పద్ధతి, కారణాల వివరణ మీద ఆసక్తి చూపాడు. సోషియాలజీ విశేషమైన సైన్సు. అది సమాజాన్ని నిజమైన, స్వతంత్రమైన దృగ్విషయంగా ఫోకస్ చేస్తుందని డుర్కోహైమ్ భావన.

**భావనలు, తలంపులు :-**

1) డుర్కోహైమ్ ప్రధాన భావన ఏమంటే సమాజం ఉమ్మడి చేతన పొంది, స్వతంత్ర ప్రతిపత్తి కలిగి ఉంటుంది.

2) భాగాలకన్నా, సమాజం మొత్తం ఎక్కువ అని ఉమ్మడి కట్టుబాట్లు సంస్థాపరంగా ఉంటాయి.

3) సామాజిక శక్తి, సామూహిక ఆలోచన మీద ఆధారపడి ఉంటుంది. సామాజిక వ్యవస్థ, సంస్థలు, సమాజ నార్మేటివ్ వ్యవస్థ మీద ఆధారపడి ఉంటాయి.

4) సామాజిక దృగ్విషయం సామాజిక అవసరాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

5) డుర్కోహైమ్ విశేషభావన ఏమంటే సామాజిక సమైక్యత, దృఢత్వం సమాజ పని విభజన మీద ఆధారపడి ఉంటుంది.

6) జనాభా ఎక్కువైనపుడు, పని విభజన ఎక్కువయి, సమాజ సమైక్యత మీద ఆ ప్రభావం ఉంటుంది.

7) డుర్కోహైమ్ ప్రకారం సామాజిక సమైక్యత రెండు తరహాలు అవి 1. మెకానికల్ 2. ఆర్గానిక్

మొదటి తరహా సమైక్యత సాంప్రదాయ సమాజాలలో పని విభజన కొద్దీ స్థాయిలో ఉండి, సామాజిక సమైక్యత ఎక్కువగా ఉంటుంది. రెండో తరహా సమైక్యత అభివృద్ధి చెందిన, పారిశ్రామిక సమాజాలలో ఉంటుంది. జనాభా ఎక్కువ, సంక్లిష్టమైన పని విభజన, గౌణ సంబంధాలుండి, తక్కువ స్థాయిలో సామాజిక సమైక్యత ఉంటుంది.

ఆ తరహా నేపధ్యం కల్గిన సామాజిక వ్యవస్థలో వ్యక్తుల మీద కంట్రోలు తక్కువగా ఉండి, ఆత్మహత్యలెక్కువై, సమాజం వ్యక్తి మధ్య అనుబంధం బలహీనపడుతుంది. జనాభా పెరిగి పని విభజన ఎక్కువైనపుడు సమాజంలో ఆర్గానిక్ సమైక్యత పెరుగుతుంది. విద్య నైతిక స్థాయి పెంపు సమాజం, వ్యక్తి మధ్య అనుబంధం పెంచుతుంది.

**మెథడాలజీ :-**

నిష్పక్షపాతంగా సమాజ వాస్తవాలను అధ్యయనం చేయవలెనని డుర్కోహైమ్ భావించాడు. మారుతున్న స్థితిగతులను సమాజ వాస్తవాలను దృష్టిలో ఉంచుకొని క్షేత్ర పరిశీలను, పోల్చి చూసే పద్ధతి మొదలగు పద్ధతుల ద్వారా సామాజిక దృగ్విషయాన్ని గైడ్ చేసే సైంటిఫిక్ సూత్రాలను గ్రహించవచ్చని డుర్కోహైమ్ భావన.

**టైపాలజీ :-**

డుర్కోహైమ్ టైపాలజీ సామాజిక సమైక్యత మీద ఆధారపడి ఉంది.

## 22.9. ఫర్డినన్డ్ టానీస్ :-

టానీస్ జర్మనీలోని రైతు కుటుంబంలో జన్మించాడు. టుబిన్‌జన్ యూనివర్శిటీలో చదివాడు. ఆనాడు జర్మనీలో వాటిల్లిన రాజకీయ, ఆర్థిక సంచలనాత్మక మార్పులను గమనించాడు. టానీస్ ప్రధాన రచనలు గిమిన్ షాఫ్ట్, గిజిల్ షాఫ్ట్ మరియు సమాజ శాస్త్ర పరిచయం అనేవి.

### భావనలు, తలంపులు :-

1. టానీస్ ప్రకారం సమాజం, అందులోని సంబంధాలు, సంస్థలు మానవ విల్ ఫలితంగా ఏర్పడ్డవే.

2. ఈ సంబంధాలు మానవ ఇచ్ఛ ప్రకారం చేసే చర్యల ఫలితంగా వచ్చినవే

3. మానవ ' విల్ ' రెండు తరహాలు. అవి (ఎ) గామిన్ షాఫ్ట్ ఆధారంగా ఉండే నాచురల్ విల్ (బి) గెజిల్ షాఫ్ట్ ఆధారంగా ఉండే నాచురల్ విల్. నాచురల్ విల్ సాంప్రదాయ సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తుంటే, రేషనల్ విల్ ఆధునిక పారిశ్రామిక సమాజాన్ని తెలియజేస్తుంది.

4. సమాజం ఆర్గానిక్ మొత్తానికి ప్రాతినిధ్యం వహిస్తుంది.

### మెథడాలజీ :-

టానీస్ సోషియాలజీని మూడు విధాలుగా విభజించాడు. అవి

1. ప్యూర్ సోషియాలజీ : మోడల్స్‌ను, భావాలను పెంపుదల మీద కేంద్రీకరిస్తుంది.

2. అనుప్రయుక్త సనూజ శాస్త్రం. సామాజిక దృగ్విషయానికి, సూత్రాలను అప్లై చేయడం అనే పద్ధతి

3. ఎంపిరికల్, సోషియాలజీలో క్షేత్ర పరిశీలన పద్ధతులను ఉపయోగించి, జనరల్ నుంచి విశేషాలను తీర్మానించడం.

### టైపాలజీ :-

టానీస్ గిమిన్‌షాఫ్ట్, గెజిల్ షాఫ్ట్ ప్రసిద్ధి చెందినది. గిమిన్ షాఫ్ట్ సాంప్రదాయ కమ్యూనల్ సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. గెమిన్‌షాఫ్ట్ సంబంధాలలో ఆత్మీయ కుటుంబ సంబంధాలు, ప్రేమ, అనుబంధం, ఒకే భాష ఉంటాయి. గిజిల్ షాఫ్ట్ ఆధునిక పారిశ్రామిక సమాజంలో ఆర్థిక అంశాలమీద ఆధారపడిన గౌణ సంబంధాలు, కృత్రిమ సంబంధాలు ఉంటాయి.

టానీస్ టైపాలజీ, కామ్టే టైపాలజీ, స్పెన్సర్ టైపాలజీ పోలి ఉంది. టానీస్ ప్రకారం సమాజం సోషల్ విల్, నాచురల్ విల్, రేషనల్ విల్‌కు ప్రాతినిధ్యం వహించి వ్యక్తిగతంగా. సామూహికంగానూ పనిచేస్తుంది.

### డుర్కెహైమ్ - టానీస్ భావాలు :

1) సామాజిక దృగ్విషయాన్ని అవగాహన చేసుకొనే ప్రయత్నం చేసారు.

2) ఇద్దరూ సామాజి దృగ్విషయాన్ని, స్వతంత్ర ప్రతిపత్తిని ఊహించాడు.

3) ఇద్దరూ దృగ్విషయాన్ని మెకానికల్ ఆర్గానిక్; గెమినషాఫ్ట్, గెజల్ షాఫ్ట్‌గా విభజించాడు.

4) ఇద్దరూ చారిత్రక, కంపారిటివ్ పద్ధతులను వాడారు.

5) ఇద్దరి టైపాలజీలో పోలికలున్నాయి.

సామాజిక పరిణామ సూత్రాల అవగాహన కోసం, తద్వార సామాజిక సమైక్యత పెంపొందించడం కోసం చేసిన ప్రయత్నంలో ఆర్గానిక్ థియరీ పెంపొందింది.

**భావాలు, తలంపులు :-**

1. సమాజం ఆర్గానిక్ మాత్రమే గాక భాగాల మధ్య అవినాభావ సంబంధాలు గల వ్యవస్థ

2. సమాజ అవసరాలననుసరించి సామాజిక వ్యవస్థ పెంపొందుతుంది.

3. సమాజం సంప్రదాయ దశ నుండి పారిశ్రామిక దశకు ఆధునిక దశకు పెంపొందుతుంది.

4. పని విభజన సామాజిక వ్యవస్థలో ఉంటుంది.

5. సామాజిక వ్యవస్థను సోషల్ స్టాటిస్టిక్స్, సోషల్ డైనమిక్స్‌గా విభజించబడింది.

**మెథడాలజీ :-**

1. క్షేత్ర పరిశీలన

2. పోలిక మరియు ఎక్స్పెరిమెంట్ పద్ధతి

3. జనరల్ నుంచి విశేషాలను తీర్మానం చేయడం

**టైపాలజీలు :-**

కామ్టే మూడు దశలు, స్పెన్సర్ రెండు దశలు, డుర్కైహైమ్ రెండు దశలు, టానీస్ రెండు విధాలైన సోషల్ విల్ కల్గి ఉన్నాయి.

**22.10. సారాంశము :-**

ఆర్గానిక్ భావన సామాజిక సిద్ధాంతానికి పునాది లాంటిది

**22.11. కఠిన పదాలు :-**

| | | |
|---|---|---|
| Social Statistics | = | సోషియాలజీ బ్రాంచ్ ఇది సామాజిక వ్యవస్థకు అధ్యయనం చేస్తుంది. |
| Social Dynamics | = | మార్పును అధ్యయనం చేస్తుంది |
| Military Society | = | స్పెన్సర్ భావన ఇది, ఈ తరహా సమాజంలో వ్యక్తి స్వేచ్ఛ ఉండదు |
| Industrial Society | = | వ్యక్తి స్వేచ్ఛ గలది |
| Social Facts | = | సామాజిక వాస్తవాలు |
| Mechanical Solidarity | = | పని విభజన లేని సమాజంలో సమైక్యత |
| Organic Solidarity | = | పని విభజన గల సమాజం సమైక్యత |
| Aronic Gemeinshft | = | జర్మనీ పదం |
| Gesall Shaft | = | జర్మనీ పదం |

**22.12. నమూనా ప్రశ్నలు :-**

1. కాంప్టే, స్పెన్సర్‌లు ప్రతిపాదించిన జైవిక - వ్యవస్థా భావనను వివరించండి.
2. డుర్క్ హైమ్ భావాలను విమర్శనాత్మకంగా వివరించండి.
3. జైవిక, వ్యవస్థాపర - ప్రకార్య భావ పథకం పై వివిధ సామాజిక శాస్త్రజ్ఞుల అభిప్రాయాలను వాటిలోని భేదాలను చర్చించండి.

**22.13. చదువదగిన గ్రంథాలు :**


1. Master of Sociological Thought - Coser
2. The Nature and Types of Sociological Theory - Martindal dow
3. Structure of Sociological Theory - Turnes. J
4. Ideology and Development of Sociological Theory - Zetin
5. Sociological Theory its development and Major Paradigms - Kniloch.

పాఠం - 23

# సంఘర్షణ - అభ్యుదయ లేక పురోభివృద్ధి లేక సమూల మార్పుల భావన పథకం

## 23.0 లక్ష్యం :

ఈ పాఠం యొక్క లక్ష్యం ఏమనగా.,

* సమాజాన్ని గూర్చి వివరించిన సంఘర్షణ - అభ్యుదయ లేక పురోభివృద్ధి భావ పథకాన్ని గూర్చి విద్యార్థికి తెలియజేయడం
* ఈ భావపథకంలోనున్న వివిధ కోణాల యొక్క వివరాలను గూర్చి వివరించడం

విషయసూచిక :


23.1 పరిచయం

23.2 సంఘర్షణ - అభ్యుదయ భావపథకం

23.3 కార్ల్‌మార్క్స్ (1818-1884)

23.4 రాబర్ట్‌పార్క్ (1864-1944)

23.5 మార్క్స్ - పార్క్ సిద్ధాంతాల మధ్య పోలికలు

23.6 విల్‌ఫ్రెడ్ పరెటో (1848-1923)

23.7 థర్ స్టెయిన్ వెబ్లన్ (1857 - 1927)

23.8 ముఖ్యపదాలు

23.9 నమూనా ప్రశ్నలు

23.10 చదవదగిన పుస్తకాలు


## 23.1 పరిచయం :

సిద్ధాంతీకరించడం అనేది వ్యక్తుల భౌతిక, సామాజిక, పర్యావరణాన్ని గూర్చి వివరించడమే. సామాన్యంగా ఇది ఒక సామాజిక నేపథ్యంలో వాటిల్లుతుంది. ఏ సిద్ధాంతానికైనా సత్యాన్ని గూర్చిన అవగాహనే మోడల్‌గా ఉంటుంది. ఈ మోడల్ లేక భావన రెండు భాగాలను కల్గిఉంటుంది. అవి 1. దృగ్విషయం యొక్క భావనను వివరించడం (సమాజాన్ని స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థలను పొంది ఉన్న దానిగా పరిగణించడం) 2. తాత్కాలిక సంబంధం ఉన్నట్లు భావించడం (సామాజిక వ్యవస్థ, సమాజ మౌలిక ప్రకార్యాలు, అవసరాల నిమిత్తం పెంపొందిందని అని భావించడం)

## 23.2 సంఘర్షణ - అభ్యుదయ భావపథకం :

ఘర్షణ - అభ్యుదయ భావపథకం సమాజాన్ని పోటీలతో ఉన్న సమూహాలుగా భావిస్తుంది. ఈ ఘర్షణ వెనుక సామాజిక వ్యవస్థ సమస్యలు, జనాభా పెరుగుదల, పని విభజన, మానవ స్వభావము ఉంటాయి. ఈ భావపథకం కూడా వివేకవంతమైన తత్వాన్ననుసరించే ఉంటుంది. అయితే ఘర్షణ - అభ్యుదయ భావన పథకాన్ని ప్రతిపాదించిన వారి నేపద్యం, సామాజిక అనుభవం ఆర్గానిక్ థియరీ నుడివినవారి అనుభవాలకన్నా వేరేగా ఉంది. ఘర్షణ అభ్యుదయ భావ పథకం ప్రతిపాదించిన వారికి మార్పు ఎడల మానవ అవసరాలు తీర్చడం అనే అంశాల మీద నిబద్ధత ఉంది. ఈ భావపథకం ప్రతిపాదించిన వారు 1818 - 1944 కాలానికి చెందినవారే. వీరందరి మధ్య కొన్ని పోలికలున్నాయి. చదువు, రాజకీయం ప్రవేశం, ప్రభుత్వాల ఒత్తిడి నాటి సమాజాలలో ఘర్షణ మొదలగునవన్నీ ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవారు అనుభవించారు. దాదాపు వీరంతా అభ్యుదయ ప్రగతి భావాలతో ప్రభావితమయ్యారు. నిజానికి ఘర్షణ సిద్ధాంతాలన్నీ అతిధోరణులు కల్గిలేవు. మార్క్స్, పార్క్ సిద్ధాంతాల, పరోటో సిద్ధాంతాల మధ్య తేడా ఉంది. మార్క్స్, పార్క్ మొదలగువారి సిద్ధాంతాలు సామాజిక సమస్యల వివరణలు, పరోటో మొదలగువారి సిద్ధాంతాలు మానవ స్వభావంలో లక్షణాల ప్రక్రియలను వివరిస్తాయి. ఘర్షణ సిద్ధాంతం పోటీ, ఘర్షణలను ప్రస్తావిస్తుంది. కాని సమైక్యతకు, ప్రజామోదానికి ప్రాముఖ్యతనివ్వదు.

## 23.3. కార్ల్‌మార్క్స్ (1818-1884) :

కార్ల్‌మార్క్స్ జర్మనీలో యూదుల కుటుంబంలో జన్మించాడు. మార్క్స్ ఫిలాసఫీలో డాక్టరేట్ పొందాడు. అంతేగాక చరిత్ర, జర్నలిజాన్ని కూడా అధ్యయనం చేసాడు. అమనిత్యం మార్క్స్ పఠనాశక్తి కల్గి ఉన్నాడు. ఆనాటి జర్మనీ ప్రభుత్వ ఒత్తిడి, రాజకీయ ఆర్థిక పరిస్థితులకు తీవ్రంగా ప్రతిస్పందించాడు మార్క్స్. మార్క్స్ ప్రతిపాదించిన ఘర్షణ - అభ్యుదయ సిద్ధాంతం ఎంతో ప్రభావాన్ని ప్రపంచ వ్యాపితంగా కల్గించింది. ప్రధానంగా, మార్క్స్ జీవన స్థితిగతులు, భావాల (సూపర్‌స్ట్రక్చర్) మధ్య సంబంధాన్ని విశ్లేషణ చేసాడు. పరాయికరణ చెందిన మానవుడు మామూలు సహజస్థితికి రావాలని మార్క్స్ ఆకాంక్షించాడు.

**భావాలు - తలంపులు :**

1. మార్క్స్ ప్రకారం చేతనను పరిస్థితులు నిర్ణయిస్తాయి.
2. భౌతిక పరిస్థితుల ప్రభావం ఎక్కువగా ఉంటుంది.
3. ఉత్పత్తి విధానాలు సంబంధాలను నిర్ణయిస్తాయి.
4. ప్రైవేట్ ఆస్థి, పెట్టుబడిదారీ వ్యవస్థ పెంపుదల ప్రొలిటేరియట్‌లు పరాయికరణ పెరిగి విప్లవం వాటిల్లుతుంది.

**మెథడాలజీ :**

మార్క్స్ గతితార్కిక వాద పద్ధతిని అనుసరించాడు. బానిసదశ క్షీణించి భూస్వామ్య విధానానికి, పెట్టుబడిదారీ విధానం క్షీణించి సమాజవాద విధానానికి దారితీస్తాయనేది మార్క్స్ గతితార్కికవాద పద్ధతి సారాంశం. ప్రతి సమాజంలోనూ దాని వినాశనానికి గల కారణాలు ఆ నిర్మితిలోనే దాగి ఉంటాయి. పాత సమాజగర్భంలో నవసమాజ గర్భంలో నవ సమాజ శిశువు ఇమిడి ఉన్నదని మార్క్స్ భావించాడు.

**టైపాలజీ :**

మార్క్స్ సిద్ధాంతంలో ప్రతి సమాజదశ ఒక ఉత్పత్తి విధానాన్ని పొంది ఉంటుంది. మొత్తం పెట్టుబడిదారీ సమాజం రెండు విరుద్ధ, ప్రత్యర్థి వర్గాలుగా రూపొందుతాయి. ఈ వైరుధ్యాల అవతరణకు కారణం ఉత్పత్తి విధానాలు, సాధనాలు పెట్టుబడిదారీ వర్గం చేతుల్లో ఉండటమే. శ్రమ తప్ప కార్మికవర్గానికి వేరే సాధనాలు లేవు. వర్గ సంఘర్షణ పెరిగి విప్లవం వాటిల్లుతుంది. కార్మికవర్గ సాంఘిక నియంతృత్వం ఏర్పడుతుంది. ప్రయివేట్ నిర్మూలించబడుతుంది. రాజ్యం నశిస్తుందని, వర్గాలు ఉండవని వ్యక్తి తన స్వభావ సిద్ధ శక్తియుక్తులు వినియోగించుకుంటాడని మార్క్స్ భావించాడు.

కార్ల్‌మార్క్స్ ఆలోచనలు, భావాలు సంఘర్షణ సిద్ధాంతానికి పునాదిని కల్పించాయి. నాటి నుంచి నేటిదాకా మార్క్స్ సిద్ధాంతాల ప్రభావం రాడికల్ సోషియాలజీలో, సంఘర్షణ సిద్ధాంతంలో ఉంటూనే ఉంది.

## 23.4. రాబర్ట్‌పార్క్ (1864-1944) :

పెన్సిల్‌వేనియాలో వ్యాపార కుటుంబంలో పార్క్ జన్మించాడు. పార్క్ తత్వశాస్త్రంలో, మానసిక శాస్త్రంలో విద్యనభ్యసించాడు. జాన్ డి వే, విలియమ్ జేమ్స్, సిమ్మల్స్, టానీస్ మొదలగువారి రచనల నుండి అమెరికాలోని అభ్యుదయ భావ వాదాల నుండి ప్రభావితుడయాడు పార్క్. సోషియాలజీ పార్క్ ప్రకారం, సహజన్యాయం, సాధారణీకరణలను కనుక్కొంటుంది. ఆవరణం అనే అంశానికి పార్క్ ప్రాముఖ్యతనిచ్చాడు. అతని భావన సంఘర్షణ సిద్ధాంతానికి దగ్గరగా ఉంటుందని చెప్పబడింది. మానవులు ఆవరణలో నివసించడానికి పోరాటం జరిపే ప్రక్రియలో ఘర్షణ మరియు సర్దుబాటు తాత్కాలికంగా జరుగుతూ ఉంటాయని పార్క్ తలంచాడు.

**భావనలు, తలంపులు :-**

1. సామాజిక నిలకడ, పరిణామ ప్రక్రియ మీద ఆధారపడి ఉంది.
2. మానవులు ఎల్లప్పుడూ నివసించడానికి పోటీ ప్రక్రియలతో ఘర్షణ పడుతుంటారు.
3. ఈ ఘర్షణలో నుంచి ఆర్డరు ఏర్పడుతుంది. వ్యక్తులు వివిధ ప్రాంతాలలో పంపిణీ అవుతారు.
4. ఆవరణలోలాగానే ఘర్షణ నుంచి ఆధిపత్యం ఏర్పడుతుంది.
5. ఈ ఆర్డరులో ఘర్షణ, పోటీ, సర్దుబాటు ప్రక్రియలుంటాయి. అనంతరం సాంస్కృతిక విలీనీకరణ జరుగుతుంది.
6. పార్క్ ప్రకారం సామాజిక మార్పులు వాటిల్లక ముందు అశాంతి, అసంతృప్తి మరియు సామాజిక ఉద్యమాలు నిర్వహించబడ్డాక సంస్థల పునర్వ్యవస్థీకరణ జరుగుతుంది.
7. క్లుప్తంగా పార్క్ ప్రకారం సమాజం ఆవరణ వ్యవస్థ మరియు పోటీ, ఘర్షణ పరిణామం మీద ఆధారపడి ఉంది. మార్క్స్ థియరీలాగా పార్క్ సిద్ధాంతం కూడా ఘర్షణకు ప్రాముఖ్యతనిస్తుంది.

**మెథడాలజీ :**

ఆవరణ శాస్త్ర సాంప్రదాయ పద్ధతిలో పార్క్ సహజమైన చారిత్రక పద్ధతి - జీవిత చరిత్ర విధానాన్ని అనుసరించి సామాజిక వ్యవస్థ వివిధ దశలను తెలుసుకొనే పద్ధతిని ఉపయోగించాడు

**టైపాలజీ :**

పార్క్ టైపాలజీ పిరమిడ్ తరహా వ్యవస్థ; ఆవరణ మోడల్‌లో ఉన్న సామాజిక వ్యవస్థను కల్గి ఉన్నది.

## 23.5 మార్క్స్, పార్క్ సిద్ధాంతాల మధ్య పోలికలు :-

1. రెండు సిద్ధాంతాలు పరిణామానికి ప్రాముఖ్యతనిచ్చాయి.
2. రెండు సిద్ధాంతాలు సమాజంలోనున్న సంబంధాలను, భౌతిక పరిస్థితులను, సామాజిక వ్యవస్థను పరిశీలనకు, అధ్యయనానికి కేంద్రబిందువులుగా అంగీకరించాయి.
3. రెండు సిద్ధాంతాలు సమాజాన్ని పోటీపరిణామం మధ్య బ్యాలన్స్ వ్యవస్థగా పరిగణించాయి.
4. భౌతిక అంశాలు, భౌతికేతర అంశాలను ప్రభావితం చేస్తాయని భావించాయి.
5. పోటీ, విశ్వవ్యాపితమైన కోణం. పోటీనుంచే ఘర్షణ ఏర్పడుతుందని భావించాయి.
6. రెండు సిద్ధాంతాలు పరిణామానికి ప్రాముఖ్యతనిచ్చాయి.
7. పరిణామంలో చివరిదశలోనున్న విచ్ఛిన్నకర స్థితిగతులు విలినీకరణ చెందుతాయిని భావించాయి.
8. వ్యవస్థలో భౌతిక పరిస్థితులు వ్యక్తిచేతనను నిర్ణయిస్తాయని భావించాయి.
9. రెండు సిద్ధాంతాలు చారిత్రక పద్ధతిలో జనరల్ నుంచి విశేషాలను తీర్మానించాయి.
10. రెండు సిద్ధాంతాలు సామాజిక అభివృద్ధి టైపాలజీలను పెంపొందించాయి.

## 23.6 విల్‌ఫ్రెడ్ పరెటో (1848-1923)

1848లో పరెటో ఇటలీలో ఉన్నత కుటుంబంలో జన్మించాడు. లాసేన్ యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా పనిచేశాడు. పరెటోకి విద్యావిషయాలు, రాజకీయాలు మీద ఆసక్తి మెండు. పాజిటివిజమ్, డార్వినిజమ్, మాకియవెల్లీ వాదనల మీద వ్యాఖ్యానించాడు. అతని ప్రధాన రచనలు 'ది సోషల్ సిస్టమ్' (1901), 'పొలిటికల్ ఎకనామిక్స్' (1901). పరెటో ఆశయం ఏమంటే సామాజిక వ్యవస్థలో సమతుల్యాన్ని నిర్వహించే అసలైన కారణాలను తెలుసుకోవడం. అతని సిద్ధాంతం సమాజ సభ్యులు తమ విలువలను సవరించడం గురించి మరియు జనరల్ నుంచి విశేషాలను తీర్మానించడం, మరియు మానవ స్వభావ లక్షణాలను గూర్చి ఉంటుంది.

**భావాలు - తలంపులు :-**

1. సామాజిక చర్య లాజికల్, నాన్ లాజికల్‌గా ఉంటాయి. వాటి ఆశయాలు వేరుగా ఉంటాయి.
2. నాన్ లాజికల్ భావాలు అవశేషాలకు ఆధారంగా ఉంటాయి.
3. సామాజిక సమతుల్యం నిర్వచించబడే విధంగా నాన్ లాజికల్ భావాలను అనేక తరహాల లేక తరగతుల ఆధారంగా ఉంటాయని భావించడం జరుగుతుంది.
4. సమాజ వ్యవస్థ సమతుల్యం ఎలైట్ యొక్క సర్క్యులేషన్ అనుసరించి ఉంటుంది.
5. పరెటో ప్రకారం సమాజంలో ఈ క్రింది అంశాలుంటాయి అవి
    1. భౌతిక స్థితిగతులు
    2. బహిర్ సమాజాల ప్రభావాలు
    3. అంతర్గత అంశాలైన రెసిడ్యూస్, డిరైవేషన్స్ అనేవి ఉంటాయి.

**మెథడాలజీ :**

సైంటిఫిక్ పరిశీలన, ప్రయోగం, ప్రకార్యాల సంబంధాల మధ్య ఫోకస్ మొదలగునవి అనుకరించదగ్గవి. అవి 1. లయన్స్ 2. ఫాక్సస్. వీరిద్దరి లక్షణాలు వేరే విధంగా ఉంటాయి. సమాజం సమతౌల్యం విశిష్ట జనుల కదలిక, పంపకం అనుసరించి ఉంటుంది.

## 23.7 థర్‌స్టెయిన్ వెబ్లన్ (1857-1927)

వెబ్లన్ జన్మస్థలం వాషింగ్‌టన్. వెబ్లన్ యొక్క ప్రధాన రచనలు :-

1. థియరీ ఆఫ్ లీజర్ క్లాస్
2. థియరీ ఆఫ్ బిజినెస్ ఎంటర్‌ప్రైజెస్
3. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వర్క్‌మన్‌షిప్

సోషియాలజీ రీజనింగ్‌తో మానవ పరిణామాన్ని తెలుసుకోవాలన్న ఆశయం వెబ్లన్‌కు ఉండేది. వెబ్లన్ టెక్నలాజికల్ పరిణామ సిద్ధాంతాన్ని పెంపొందించాడు. ఆ థియరీలో వ్యక్తుల ఆర్థిక లక్షణం, ఆసక్తి ప్రభావం, పోటీ ప్రక్రియ మొదలగునవి మార్పు మీద ఉన్న విధానాన్ని, పద్ధతిని వెబ్లన్ సృజించాడు. వెబ్లన్ ఆర్థిక కారకాల మీద ఎక్కువ కేంద్రీకరించాడు.

**భావాలు - తలంపులు :-**

వెబ్లన్ ప్రకారం మానవ స్వభావంలో మూడు ప్రధాన లక్షణాలుంటాయి. అవి

1. తల్లిదండ్రులుగా కావాలనుకోవడం
   ఎ) పనిచేసేతత్వం
   బి) బద్ధకపు లేక సోమరిపోతు జిజ్ఞాస
2. సోమరితనపు జిజ్ఞాస టెక్నలాజికల్ మార్పును పెంపొందిస్తుంది
3. సామాజిక పరిణామం విలువలలో మార్పువల్ల టెక్నాలజీలో మార్పులొస్తాయి.
4. వెబ్లన్ ఆర్థిక అంశంలో ఆసక్తికి ప్రాముఖ్యతనిచ్చాడు.
5. పరిణామం భౌతిక సమస్యలననుసరించి ప్రతిస్పందిస్తుంది.
6. పరిణామం కొన్ని దశల గుండా వాటిల్లుతుంది. సోమరితనపు జిజ్ఞాస టెక్నలాజికల్ మార్పులను పెంపొందించి పోటీ, ఘర్షణ, దోపిడీ, వర్గవ్యవస్థ పెంపుదలకు దోహదం చేస్తుంది.
7. వెబ్లన్ సాంస్కృతిక ఆదాన ప్రదానల వల్ల భావాలు సంపర్కం అవుతాయని భావించాడు. కొన్ని సమాజాలు త్వరగా నూత్నభావాలను అమలుచేస్తాయి. వెబ్లన్ ప్రకారం టెక్నలాజికల్ మార్పును పెంపొందించడం మానవ స్వభావంలోనే ఉంది. ఈ మార్పులే ప్రధానచోదకంగా సామాజిక పరిణామ ప్రక్రియకు దోహదం చేస్తాయి. వెబ్లన్ థియరీకి మార్క్స్ థియరీకి కొన్ని పోలికలున్నాయి.

**టైపాలజీ :-**

వెబ్లన్ పరిణామ దశల గూర్చి పేర్కొన్నాడు. ఆదిమదశలో ప్రకృతితో ఎక్కువ సంబంధం తక్కువ వైవిధ్యం, విభజన, ఎక్కువ సామాజిక సమైక్యత, మతం ఉంటాయి. ఆ తర్వాత క్రింది తరహా బార్బరిక్ దశ పెంపొందింది. ఈ దశలో వ్యక్తిగత ఆస్తి

పెరుగుతుంది. బార్బరిక్ దశ తర్వాత దశలో సంపద, వ్యక్తిగత ఆస్తి బాగా పెరిగి లీజర్ క్లాస్ పెంపొందుతుంది. ఈ దశలో పెట్టుబడిదారీ విధానానికి పునాది ఏర్పడుతుంది. నాల్గవదశలో లీజర్, కన్సూమర్ తత్వం, ప్రధానంగా అభివృద్ధి చెందుతాయి. ఖర్చు పెట్టడం అదొక తృప్తిగా, ఫ్యాషన్‌గా మారుతుంది. సంబంధాలు తీరు తెన్నులు మారి బిజినెస్ ఎలైట్ పెరుగుతుంది. యుద్ధం, వ్యాపార ప్రకటనలు, ఆత్మీయతలేని సంబంధాలు, ప్రధాన స్థానాన్ని ఆక్రమిస్తాయి. పెట్టుబడిదారీ విధానం, బ్యూరోక్రసీ పద్ధతి చివరి దశకు చేరుకొంటాయి. పరోటో వెబ్లన్ సిద్ధాంతాల మధ్య చాలా పోలికలున్నాయి.

ఈ సమాజ పరిణామ దశలో టెక్నలాజికల్ పెంపుదల, సంస్కృతి మార్పిడి, వర్గాలలో మార్పులు వాటిల్లుతాయి. వెబ్లన్ సిద్ధాంతం పారిశ్రామిక విప్లవం వాటిల్లిన కాలానికి పరిస్థితులకు పాజిటివ్ రియాక్షన్ లాంటిది.

## పరెటో, వెబ్లన్ సిద్ధాంతాల మధ్య పోలికలు :

1. రెండు సిద్ధాంతాలు సమాజ పరిణామ దశలో మరియు సైంటిఫిక్ సిద్ధాంతాల నేపథ్యంలో పెంపొందాయి.
2. సామాజిక సమతుల్యం వెనుక పరిణామం ఘర్షణ ప్రాముఖ్యతను వెబ్లన్, పరోటో గుర్తించారు.
3. రెండు వాదనలు సమాజం కొన్ని లక్షణాల మీద ఆధారపడ్డాయని భావించాయి.
4. సామాజిక సమతుల్యాన్ని రెండు వాదనలు గుర్తించాయి.
5. రెండు వాదనలు కూడా భావాలు, కట్టుబాట్లు మానవ లక్షణాల మీద ఆధారపడ్డాయని వాదిస్తాయి.
6. ఈ భావాలే సామాజిక అభివృద్ధి మరియు ఘర్షణ వెనుక ఉంటాయి.
7. సామాజిక పరిణామం దశల వారీగా వాటిల్లుతుంది.
8. సిద్ధాంతాల టైపాలజీలు విశిష్ఠ జనుల మరియు వివిధ దశల పాత్రలను పేర్కొంటాయి.

ఈ పాఠంలో ఘర్షణ సిద్ధాంతాన్ని మేధోపరభావాల కనుగుణంగా అనువర్తించి మానవ స్వభావ అవగాహనను విశ్లేషించ గమనిస్తాం. ఈ దృక్పధం మెటీరియల్, న్యాచురలిస్టిక్ కారకాలను (సామాజిక సమతుల్యం, ఘర్షణ, పరిణామం వెనుకనున్న కారకాలను) అవగాహన చేసుకొనడానికి ప్రయత్నిస్తుంది.

1. సమాజం పోటీ లక్షణాలతో కూడినదై ఉంటుంది.
2. తాత్కాలిక సమతుల్యంకు సమాజం ప్రాతినిధ్యం వహిస్తుంది.
3. భౌతిక అంశాలు, భౌతికేతర అంశాలను ప్రభావితం చేస్తాయి.
4. సామాజిక పరిణామాన్ని, భౌతికేతర అంశాలు ప్రభావితం చేస్తాయి.
5. పరిణామం దశలవారీగా వాటిల్లుతుంది.
6. పరిణామం సమాజాన్ని ఘర్షణ, పెట్టుబడిదారీ విధానానికి, విశిష్ట జనుల దోపిడీ వైపు పయనించేటట్లు చేస్తుంది.

## మెథడాలజీ :-

ఘర్షణ సిద్ధాంతాలు చారిత్రక ఇండక్షన్ పద్ధతిని వాడాయి.

## టైపాలజీ :-

పరిణామ అభివృద్ధి దశల వారీగా పేర్కొనబడింది. ఆర్గానిక్ థియరీ కన్నా ఘర్షణ సిద్ధాంతం అభ్యుదయకరమైనది. మార్పు మీద కేంద్రీకరించింది.

### 23.8 ముఖ్యపదాలు:

| | | |
|---|---|---|
| Social Problems approach | = | మార్క్స్, పార్క్ భావనల ప్రకారం ఘర్షణ పెంపొంది మార్పు వాటిల్లుతుంది అనే వాదన |
| Naturalistic | = | పరెటో, వెబ్లన్ భావనల ప్రకారం మానవ స్వభావంలోని లక్షణాలు ఘర్షణకు, మార్పుకు దోవతీస్తాయనే వాదన |

### 23.9 నమూనా ప్రశ్నలు:

1. కార్లమార్క్స్, రాబర్ట్‌పార్క్ గూర్చి వ్రాయుము?
   మార్క్స్, పార్క్ సిద్ధాంతాల మధ్య పోలికలు తెలుపుము?

2. విల్‌ఫ్రెడ్ పరెటో, థర్‌స్టెయిన్ వెబ్లన్‌ల గూర్చి వ్రాయుము?
   పరెటో, వెబ్లన్ సిద్ధాంతాల మధ్య పోలికలు తెలుపుము?

### 23.10 చదువదగిన గ్రంథాలు :


| | | | |
|---|---|---|---|
| 1. | Masters of Sociological Thought | - | Coser |
| 2. | The Nature and Types of Sociological Theory | - | Dr. Martindale |
| 3. | Structure of Sociological Theory | - | Roy Turn |
| 4. | Ideology and Development of Sociological Theory | - | Zeitin. I.M |
| 5. | Sociological Theory, its Development and Major Paradigmns | - | Kinloch G.C. |

పాఠం - 24

# సామాజిక ప్రవర్తనా భావన మరియు సామాజిక ఎక్స్ఛేంజ్ సిద్ధాంతం

## 24.0 లక్ష్యం :

సామాజిక ప్రవర్తనా భావనను లేక వాదనను, మరియు సామాజిక ఎక్స్ఛేంజ్ థియరీని, వాటి వివిధ లక్షణాలను విద్యార్థికి వివరించడమే ఈ పాఠం యొక్క లక్ష్యం.

**విషయ సూచిక :**


24.1 పరిచయం

24.2 సామాజిక ప్రవర్తనావాదం

24.3 సిస్టమాటిక్ విధానం

24.4 నాచురలిస్టిక్

24.5 సామాజిక వినిమయ సిద్ధాంతము

24.6 ఎక్స్ఛేంజ్ థియరీ స్వభావం

24.7 ఎక్స్ఛేంజ్ థియరీ విభాగాలు

24.8 సారాంశము

24.9 కఠిన పదాలు

24.10 నమూనా ప్రశ్నలు

24.11 చదువవలసిన గ్రంథాలు


## 24.1 పరిచయం :

సమాజంలో పరిస్థితులు ఎల్లప్పుడూ ఒకే రకంగా ఉండవు. మారుతున్న మానవ స్థితగతులు, పరిస్థితులననుసరించి సామాజికశాస్త్ర ఆలోచనలు కూడా మారుతూ ఉంటాయి. పారిశ్రామికీకరణ, నగరీకరణ జరిగాక సమాజశాస్త్ర భావనలు, దృక్పధాలు వ్యక్తిగతమైన అంశాల మీద, విశేషాల నుండి జనరల్ తీర్మానాల కోసం మరియు చిన్న చిన్న సమూహాల స్టడీ మీద కేంద్రీకరించడం మొదలైంది. గతంలో పెద్ద సమూహాలను స్టడీ మీద మరియు జనరల్ నుండి విశేషాలను తీర్మానించడం జరుగుతుండేది. సామాజిక ప్రవర్తనను డిఫైన్ చేసి, క్లుప్తీకరించి, విశ్లేషించే వ్యక్తిగత అంశాలను, కారకాలను అధ్యయనం చేయడాన్ని 'సామాజిక ప్రవర్తనా వాదన లేక భావన' గా పేర్కొంటారు. సామాజిక ప్రవర్తనా వాదం లేక భావన అనేది సామాజిక వాస్తవాన్ని వేరే కోణంలో అధ్యయనం చేస్తుంది. ఈ దృక్పధం సమాజాన్ని కొన్ని విలువలతో కొంతమంది వ్యక్తులు పరస్పర చర్యలు నిర్వహిస్తూ ఉండే

స్థితిగా భావిస్తుంది. సామాజిక వ్యక్తిగత చేతనా స్థితిపై పారిశ్రామికీకరణ ప్రభావం చూపే కొద్దీ సామాజిక ప్రవర్తనా వాదులు సమాజాన్ని వ్యక్తిగత స్థాయిలో అవగాహన చేసుకోవడానికి ప్రయత్నించారు. ఫలితంగా నార్మేటివ్ సాంస్కృతిక దృక్పథం చిన్న స్థాయిలో కేంద్రీకృతమైంది. నగరీకరణ, ఆర్థికాభివృద్ధి జరిగే కొద్ది సామాజ శాస్త్రం వ్యక్తిగత స్థాయిలో మారుతున్న సామాజిక వ్యవస్థను కొన్ని ఆదర్శ విలువల దృష్టిలో మరియు ప్రొటెస్టెంట్ ఎథిక్ యొక్క వ్యక్తిగత విలువల దృష్టిలో అవగాహన చేసుకోవడానికి ప్రయత్నించింది. అయినప్పటికి సామాజ ప్రవర్తనా వాద దృక్పథం కూడా పాత దృక్పథాలతో కొన్ని పోలికలు కల్గి ఉన్నది.

సామాజిక ప్రవర్తనా వాదం కొంత మంది ప్రొటెస్టెంట్ ఆలోచనాపరుల రియాక్షన్‌లాగా పేర్కొనవచ్చు. ఆయా ఆలోచనాపరులు వివేకత్వంతో వివేచనగల ఆదర్శంతో ఆధునిక సామాజిక మార్పును, సమస్యలను పరిశీలించారు. ఆధునిక సామాజిక మార్పుకు ప్రతిస్పందనలాంటిది, ప్రవర్తనా భావన లేక వాదన. ఈ సామాజిక దృక్పథం ప్రాచుర్యానికి తమ రచనల ద్వారా విశేష కృషి చేసిన వారిలో ప్రముఖులు మాక్స్‌వెబర్, జార్జిమీడ్ మరియు జార్జి సిమ్మల్.

1840 నుండి 1934 వరకు అంటే తొంబయి సంవత్సరాలు వీరి రచనలు సాగాయి. ఈ సమాజ శాస్త్రవేత్తలు వివిధ నేపధ్యాల నుంచి రావడమేగాక వివిధ రకాల ప్రభావాల వల్ల ప్రభావితులు కావడమేగాక నగరీకరణ, పారిశ్రామీకరణ వల్ల వాటిల్లిన అభ్యుదయకర పరిణామాల ఫలితాలను కూడా అనుభవించారు. తర్వాత పేజీలలో సామాజిక ప్రవర్తనా వాదం లేక భావన యొక్క ప్రధాన అంశాలు వివరించడం జరుగుతుంది.

## 24.2 సామాజిక ప్రవర్తనా వాదం లేక భావన :-

సామాజిక ప్రవర్తనా వాదం వివేకంగల, జ్ఞానాభివృద్ధితో కూడిన విలువలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. పారిశ్రామిక, నగర సమాజం పెంపొందినపుడు, ప్రొటెస్టెంట్ ఎథిక్ మరియు అమెరికన్ ప్రాక్టికల్ విలువలు దృష్టిలో ఉంచుకొని సైంటిఫిక్ మెథడ్‌తో ఈ వాదన అధ్యయనం చేస్తుంది. వ్యక్తిని సైంటిఫిక్‌గా అవగాహన చేసుకోగల్గితే పాతవిలువల వ్యవస్థ కొనసాగింపు గూర్చి మరియు ఆధునిక సమస్యలకు సమాజశాస్త్ర ప్రతిస్పందన విశదమవుతుంది.

సామాజిక ప్రవర్తనా వాదం గతంలోని ఆర్గానిక్ - స్ట్రక్చరల్ - ఘర్షణ దృక్పథాలతో విభేధిస్తుంది. అంతేగాక, వ్యక్తిగత స్థాయిలో ఆ థియరీ విశ్లేషణ ఉండటమేగాక, విశేషాల నుండి జనరల్‌కు వివరణలు ఇస్తుంది. వివేకవంతమైన ఆదర్శాలతో సైంటిఫిక్ మెథడ్‌ను వినియోగించడంలో ఈ థియరీ గతంలో సిద్ధాంతాల లాగానే చేస్తుంది.

సామాజిక ప్రవర్తనా వాదం అభివృద్ధిగాంచటానికి దోహదం చేసిన కారకాలను రేఖామాత్రంగా ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు.

ఎ) మానవ స్వభావంలోని వివేకత్వం, ఆదర్శవంతమైన తత్వం మీద నమ్మకం. అంటే స్వేచ్ఛా జీవిగా పురోభివృద్ధి గాంచే వానిగా మానవుని పరిగణించడం

బి) ప్రొటెస్టెంట్ ఎథిక్‌కి ప్రాముఖ్యతివ్వడం జరిగింది అంటే వ్యక్తిత్వం మీద సెల్ఫ్ - డిసిప్లైన్ మీద అపార నమ్మకం కల్గి ఉండటమే గాక కాల్వినిజమ్‌ననుసరించి పొదుపు చేయడం కష్టపడేతత్వం మొదలగు లక్షణాలు గల వ్యక్తులు సమాజం మధ్య సంబంధాన్ని సమాజ శాస్త్రంలో ఫోకస్ చేయడం జరిగింది.

సి) అమెరికన్ ప్రాక్టికల్ ప్రభావం సామాజిక ప్రవర్తనా వాదం మీద ఉన్నది. అనగా విధాన నిర్ణయాలకు ఆధారంగా ఎక్స్‌పెరిమెంటల్ మెథడ్‌ను అనుసరించే తత్వాన్ని అమలుచేయడం. ఈ విధంగా ఫిలాసఫికల్ విలువల మధ్య మరియు సైంటిఫిక్ మెథడ్ మధ్య సమన్వయం సాధించడమైనది.

డి) పారిశ్రామిక, నగర సమాజం యొక్క అవసరాలు మానవీయ శాస్త్రాలు వ్యక్తి - సామాజిక వ్యవస్థ సంబంధాన్ని అప్లై చేసే ముఖ్య అవసరాన్ని పెంచాయి.

సామాజిక ప్రవర్తనా వాదం రెండు రకాలుగా ఉంది. అవి 1) సిస్టమాటిక్ వాదం 2) నాచురలిస్టిక్ వాదం. సిస్టమాటిక్ సామాజిక ప్రవర్తనావాదం వ్యక్తిని సోషల్ ప్రొడెక్టుగా పరిగణించి, సామాజిక ప్రక్రియ మీద కేంద్రీకరిస్తుంది. మాక్స్‌వెబర్, జార్జి మీడ్ మొదలగు ప్రముఖులు సిస్టమాటిక్ వాదనను ప్రతిపాదించారు. నాచురలిస్టిక్ సామాజిక ప్రవర్తనా వాదం మానవుని సహజ బుద్ధి, లక్షణాలు, అవసరాలు సామాజిక ప్రక్రియకు పునాదిగా పరిగణిస్తుంది. జార్జి సిమ్మెల్, సమ్నర్ ఈ వాదన ప్రతిపాదించిన వారిలో ప్రముఖులు.

## 24.3 సామాజిక ప్రవర్తనా భావనలోని సిస్టమాటిక్ విధానం :-

ఈ వివరణ ప్రకారం వ్యక్తి వివేకవంతుడే గాక కొన్ని విలువలకు ప్రాతినిధ్యం వహిస్తాడు. సమాజం కొన్ని విలువలకు సంబంధాలు కల్గి ఉంటుందని తలంచడమైంది. అంతేగాక, సమాజంలో సామాజికీకరణ మరియు పరస్పర చర్యల ప్రక్రియలు కూడా ఉంటాయని భావించడమైనది.

సామాజిక ప్రవర్తనా వాదానికి చక్కటి ఉదాహరణ మాక్స్‌వెబర్ రచనయే. మాక్స్ వెబర్, వ్యక్తి దశలో, గ్రూపులెవల్‌లో సామాజిక చర్య అవగాహనను సమాజానికి ఆధారంగా తలంచాడు. నిరంతరంగా ఉండే వివేకత్వం మీద అర్థం ఉంచుతూ, మాక్స్ వెబర్ సాంప్రదాయక విధానాలు పరిశీలిస్తూ వ్యక్తిగత, వివేకత్వ అంశాలను పరిశీలిస్తాడు. చారిత్రక వివరాలతో బ్యూరోక్రసీ బహుముఖ పాత్రను విశదపరుస్తాడు.

మాక్స్ వెబర్ భావాలు, తలంపులు రెండు విధాల టైపాలజీల ద్వారా వివరించాడు. అవి 1. సామాజిక చర్యలలో రకాలు 2. బ్యూరోక్రటిక్ మోడల్. వెబర్ ప్రకారం సమాజ శాస్త్రం యొక్క శాస్త్రీయ విశ్లేషణ యొక్క ముఖ్య అంశాలు చర్య అర్థం. వీటి ఉమ్మడి లక్షణాలు వివరించడానికి (సామాజిక చర్య, దాని నడవడి, ఫలితాలు) వీలయిన శాస్త్రం సమాజ శాస్త్రమని వెబర్ భావన. కొద్ది స్థాయిలోనున్న పురాతన రేషనల్ పద్ధతి నుంచి నూత్న, అధికమైన వివేకవంతమైన రేషనల్ స్థాయికి సమాజం మారుతుంది. వివేకత్వంలో కారణం, రీజన్ ముఖ్యపాత్ర వహిస్తుంది. ప్రొటెస్టాంటిజమ్, కాపిటలిజమ్ బ్యూరోక్రసీ అనేవి రేషనలైజేషన్ యొక్క క్రమమైన ప్రక్రియలు అని వెబర్ భావించాడు.

సామాజిక ప్రవర్తనా వాదిగా జార్జిమీడ్ సమాజాన్ని నిత్యం పురోభివృద్ధి చెందేదిగా భావించాడు. ఆ వ్యవస్థ పెంపొందుతూ, సామాజీకీకరణ పద్ధతి కల్గి ఉండి, వ్యక్తి సృజనాత్మకత, చొరవతో ముందుకెళ్ళే స్వభావానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ వ్యవస్థలో సామాజిక మూర్తిమత్వం - పరస్పర చర్యల ద్వారా ప్రసార సౌకర్యాల ద్వారా పెంపొందుతుంది. ఈ స్థితి నిరంతర సామాజిక మార్పుకు దోహదం చేస్తుంది. ఈ ప్రక్రియలో నూత్న అంశాలు సామాజికీకరణలో ప్రవేశిస్తాయి. మీడ్ దృక్పథం సమాజాన్ని మానవ లక్షణాలుగలదిగా ప్రాతినిధ్యం వహించేదిగా పరిశీలించే ప్రయత్నం చేస్తుంది.

సామాజిక ప్రక్రియలో వ్యక్తి ప్రవర్తనను, చర్యను ఉన్న విధంగా అధ్యయనం చేయడానికి మీడ్ ప్రయత్నించాడు. ఈ ప్రయత్నంలో మీడ్ తలంపులను ఈ క్రింది విధంగా చెప్పవచ్చు. అవి

1. వ్యక్తి వివేకం కలవాడు మరియు సామాజిక సంబంధాల ఫలితంగా రూపొందినతను వ్యక్తి
2. సమాజం పరిణామ పురోభివృద్ధి లక్షణాలు గలది. అంతేగాక, వ్యక్తులకు నిరంతరం మారుతున్న సామాజీకీకరణ కల్గిస్తుంది; లేక ఏర్పరుస్తుంది.
3. వ్యక్తి, సామాజికం వాస్తవం
4. సామాజిక ప్రతిచర్యలు మనస్సు, భాష, చేతననుసరించి ఉంటాయి.
5. సామాజిక ప్రతిచర్యలు వాచకం కాని భావాలను పెంపొందిస్తాయి.
6. భాష వ్యక్తిత్వాలను, మనస్సులను క్రియేట్ చేస్తుంది.
7. వైఖరులను, అభిప్రాయాలను, రాగద్వేషాలు, భావాలు మొదలైనవి భాష ద్వారా నేర్చుకొంటారు.
8. వ్యక్తి ప్రత్యేకమైన విశేషమైన ఇతరులకు స్పందిస్తాడు.
9. సామాజిక వ్యక్తికి, సృజనాత్మకత, ముందుకెళ్ళే ప్రయత్నం గల లక్షణాలుంటాయి.

సిస్టమాటిక్ వివరణ సామాజిక ప్రవర్తనను విశదపరచి, అవగాహన చేసుకొంటుంది. సమాజాని ఆ వివరణ పరిణామం చెందే వ్యవస్థగానూ మరియు నిర్ణీతమైన విలువల మీద లేక సామాజికీకరణ మీద ఆదారపడే వ్యవస్థగా భావిస్తుంది. విలువ, ప్రవర్తన మధ్య సంబంధంతోనూ మరియు మారుతున్న విలువల వ్యవస్థ, సామాజికీకరణ ప్రక్రియతోనూ ఈ వివరణకు సంబంధం ఉంటుంది. ఈ వాదన ఇంట్రిప్రెటివ్ - ఇంట్రాస్పెక్టివ్ అధ్యయన పద్ధతులను ఉద్ఘాటించడమేగాక, వాడింది కూడా. విశ్లేషణకు వాడిన పద్ధతి జనరల్ నుండి విశేషాలకు, వ్యక్తిగత అధ్యయనాల పద్ధతి. ఈ వాదన వ్యక్తి; సామాజిక లెవల్ విశ్లేషణలో, మెథడాలజీలో ఉన్న సమస్యలను, ఇబ్బందులను ఎత్తి చూపింది.

## 24.4 నాచురలిస్టిక్ తరహా సామాజిక ప్రవర్తనా వాదం :-

ఈ తరహా సామాజిక ప్రవర్తనా వాదానికి సంబంధించిన ప్రధాన రచనలు చేసిన వారు జార్జిసిమ్మల్ మరియు విలియమ్ సమ్నర్. (ఈ వాదన మానవుని స్వభావంలోని ఊహించిన, తలంచిన లక్షణాల మీద ఆధారపడి ఉంటుంది.)

సిమ్మల్ ప్రకారం సమాజం వ్యక్తులు, వారి మధ్య పరస్పర చర్యలతో సంబంధాలతో ఉంటుంది. సమాజంలోని వ్యక్తులు వారి సహజ లక్షణాలతో, ఘర్షణతో, గ్రూపు సైజుతో ఉంటారు. పారిశ్రామీకీకరణ వాటిల్లే సందర్భాన వ్యక్తిగత స్వేచ్ఛ ఎక్కువైనది మరియు పరాయికరణ కూడా పెంపొందింది అని సిమ్మల్ భావించాడు. సిమ్మల్ యొక్క భావాలు ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు. అవి

1. ఆర్గానిసిస్ వాదనను తిరస్కరించడం
2. అనేక మంది వ్యక్తులు పరస్పర చర్యలతో నున్నపుడు దానిని సమాజం అనే పేరుతో పిలుస్తారు.

3. సైజు రూపాన్ని నిర్ణయిస్తుంది.

4. వ్యక్తుల లక్షణాలు, చైతన్య అంశాలు ఇతరులకున్న వాటికి వ్యతిరేకంగా ఉంటాయి.

5. సమాజం, వ్యక్తి సంబంధం గతి తార్కికమైనదై ఉంటుంది.

డార్విన్, స్పెన్సర్ సాంప్రదాయంలో నాచురలిస్టిక్ సామాజిక ప్రవర్తనా వాదులు పారిశ్రామికీకరణ, నగరీకరణకు సమస్యలకు ప్రతిస్పందించారు. ప్రవర్తనను సహజమైనదిగా ప్రేరణననుసరించి ఉంటుందని ఈ వాదన భావిస్తుంది. ఈ వాదన గ్రూపు లేక జనాభా సంఖ్య యొక్క ప్రభావాలను ప్రముఖంగా పేర్కొంది.

క్లుప్తంగా, సామాజిక ప్రవర్తనా వాదం యొక్క ఆశయం ఏమంటే, ఆ గ్రూపు యొక్క లక్షణాలు, ఆచార వ్యవహారాలు సూక్ష్మ స్థాయిలో విశ్లేషణ జరపడం. ఈ వాదం మెథడాలజీ చారిత్రకపరంగా జనరల్ నుంచి విశేషాల అవగాహనకు ప్రయత్నిస్తుంది.

సామాజిక ప్రవర్తన విలువల, ఆసక్తుల ప్రకార్యంననుసరించి ఉంటుంది. నార్మేటివ్ దృక్పథయం మారే కొద్దీ సామాజిక మార్పు వస్తుందని, వ్యక్తి - సమాజం లింక్ గతి తార్కికమై సామాజిక పరిణామానికి దోహదం చేస్తుంది. వ్యక్తి చైతన్య అంశాలను విశ్లేషిస్తే సామాజిక స్వరూపం, సమాజం యొక్క రూపబద్ధత విదితమవుతుందని సిమ్మల్ భావించాడు.

## 24.5 సామాజిక ఎక్స్ఛేంజ్ థియరీ :-

సామాజిక ఎక్స్ఛేంజ్ సిద్ధాంతం ఒకానొక మోడల్‌ను స్కీమ్‌ను వివరించే దృక్పథం. సామాజిక జీవితంలో మిళితమై ఉన్న సంజ్ఞల అర్థాల్ని వివరించడానికి ప్రయత్నిస్తుంది ఈ సిద్ధాంతం. సిద్ధాంతంలోనూ, నిర్మాణంలోనూ ఎక్ఛేంజ్ థియరీ కొంతమేరకు ఈ క్రింది వాటిని పొంది ఉంటుంది. అవి 1. బ్రిటిష్ పద్ధతైన వ్యక్తిగత విధానం మరియు 2. ఫ్రెంచి పద్ధతైన ఉమ్మడి విధానం.

సామాజిక జీవనంలో నున్న సింబాలిక్ అర్థాలను ఈ సిద్ధాంతం వివరిస్తుంది. వినిమయ సిద్ధాంతం యుటిలిటేరియన్ ఎకానమిక్స్, ఫంక్షనల్ మానవశాస్త్రం, ప్రవర్త మానసిక శాస్త్రం అనే శాస్త్రాల కలయిక ఇది. ఈ సిద్ధాంతం జేమ్స్ ఫ్రేజర్, మాలినోవిస్క మానస్ రచనల ప్రభావంతో పెంపొందింది. సమాజశాస్త్రంలో ఈ సిద్ధాంతం జార్జి హోమన్స్, పీటర్ బ్లా రచనల నుంచి ప్రాముఖ్యతను స్థాయిని పొందింది.

లెర్నింగ్ థియరీ యొక్క బ్రాంచ్ అయిన ఎక్సిపెర్మంటల్ మానసిక శాస్త్రానికి ఈ వాదన ఋణపడి ఉంది. దాని ప్రకారం వ్యక్తి యొక్క చర్యలు బహుమానాలు, శిక్షలు పద్ధతి ద్వారా కంట్రోల్ చేయవచ్చు మరియు పరిస్థితులను మారుస్తూ వ్యక్తి చర్యలను ఊహించవచ్చు.

హెడోనిజమ్ అనే తత్వం ప్రకారం వ్యక్తులు కష్ట సుఖాల మధ్య తేడాను గుర్తించగల్గుతారని, కష్టాన్ని తొలగించుకొని, సుఖపడాలనుకొంటారు. ఈ సిద్ధాంతమే మానవ కార్యకలాపాలను నడిపే మౌలికమైనది. ఎక్సిపెర్మెంటల్ సైకాలజీ కూడా ఇలాంటి ప్రతిపాదన చేస్తుంది. ఎక్స్‌పెర్మెంటల్ సైకాలజీ ప్రకారం వ్యక్తులకు ప్రేరణ బహుమానాల ననుసరించి ఉంటుంది.

ఎక్స్ఛేంజ్ థియరీ సోషల్ థియరీలో ఇండివిడ్యుయల్ అప్రోచ్‌గా ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ దృక్పథం ప్రకారం వ్యక్తులు విలువ దేనికిస్తారో, దాని కోసమే కృషిచేస్తారు. అంచేత, వ్యక్తి సామాజిక చర్యను బహుమానాల ననుసరించి ప్రభావితం చేయవచ్చు.

## 24.6. ఎక్స్ఛేంజ్ థియరీ స్వభావం :-

సోషియాలాజికల్ థియరీ ఆశయం సామాజిక ఆర్డర్‌ను, వ్యవస్థను వివరించడం. అదే విధంగా (ఎక్స్ఛేంజ్ థియరీ) ఎక్సిపెర్మంటల్ సైకాలజీ, వ్యక్తిత్వ ఆర్థిక శాస్త్రం, హెడోనిస్ట్ తత్వాన్ని అనుసరించి సోషల్ ఆర్డర్ గూర్చి కొన్ని మౌలిక సిద్ధాంతాలను సోషియాలజీలో రూపొందించడం ఎక్స్ఛేంజ్ థియరీ యొక్క ఆశయం.

ఎక్స్ఛేంజ్ థియరీ వ్యక్తుల మధ్య విలువైన వస్తువుల లేక రసమయి భావాల మారకాన్ని ప్రధానంగా భావిస్తుంది. మారకం సామాన్యంగా గౌరవం, సహాయపడటం, ఆమోదం, ఇష్టపడటం మొదలగునవి కల్గి ఉంటుంది. అదే విధంగా మారకం నొప్పి, చికాకు, ఖర్చు మొదలగునవి లేకుండా ఉండే స్థితి కల్గి ఉంటుంది. కొన్ని సందర్భాలలో మారకం అవకాశాలు, లాభాలు మానవ సంబంధాలకు కూడా సంబంధించి ఉంటుంది. మొత్తం మీద మారకం అనే భావన విశాలమైంది. కేవలం కొన్ని వస్తువులు ఇచ్చుకోవడం, పుచ్చుకోవడానికే పరిమితం గాదు. మారకపు సిద్ధాంతం గమనించబడే చర్యల మీద ఆధారపడింది. ఆర్థిక సిద్ధాంతాన్ని మానవుల దైనందిన కార్యకలాపాల వివరణ సందర్భంలో అప్లై చేసి సోషల్ ఆర్డర్‌ను గూర్చి సాధారణ, జనరల్ సిద్ధాంతాన్ని రూపొందిస్తుంది. ఆర్థిక మార్కెట్లలో పహోదకశక్తులు, పరిస్థితులు దోహదపడుతూ ఉంటాయో, అవే శక్తులు, పరిస్థితులు సోషల్ ఆర్డర్‌కు కూడా వర్తిస్తాయనే భావన మారకపు సిద్ధాంతంలో ఇమిడి ఉంది.

## 24.7 ఎక్స్ఛేంజ్ థియరీ విభాగాలు :-

ఈ థియరీ వ్యక్తి మీద కేంద్రీకరిస్తుంది. ఆ విధంగా వ్యక్తిగతమైన ఎక్స్ఛేంజ్ మీద కేంద్రీకరించడం ద్వారా సిద్ధాంత కర్తలు సమూహాల స్వభావాన్ని తెలుసుకోవడానికి వీలవుతుందనే ఆశతో ఉంటారు. ఎక్స్ఛేంజ్ థియరీ, సమూహాలు వాటి సభ్యుల ఆశయాలను నెరవేరుస్తాయనే అవగాహనతో ఉంటుంది. సోషల్ ఆర్డర్‌ను విశ్లేషించి వివరించేటపుడు వ్యక్తిదే. ఒక ముఖ్య యూనిట్‌గా ప్రధాన భూమిక అయి ఉంటుంది. ఎక్స్ఛేంజ్ థియరీ ప్రకారం వ్యక్తులు తమ వ్యక్తిగత ఆశయాల, కోరికలననుసరించి ప్రేరణ పొందుతారు. ప్రేరణ పొందడం వ్యక్తిగత విషయంగా వారు పరిగణిస్తారు. ఎక్స్ఛేంజ్ థియరీ ప్రకారం వ్యక్తులు తృప్తి కోసం, సుఖ సంతోషాల కోసం పనిచేస్తారు. దీనర్థం అందరు వ్యక్తులు ఇవ్వటం, తీసుకోవడం చేస్తుంటారు. ఎందుకంటే పరస్పర తృప్తి లేనట్లయితే, సామాజిక పరస్పర ప్రకార్యాలు ఉండవు గదా ? ఇవ్వడం, పుచ్చుకోవడం వల్లనే వ్యక్తులు తృప్తి పొందుతున్నారు. ఖర్చుకన్నా బహుమతి విలువైనదిగా గొప్పదై ఉన్నపుడు లాభం వస్తుంది. వ్యక్తులు సహజంగా ఖర్చును తక్కువగా ఉండేటట్లు చూసుకొని; బహుమానాలు ఎక్కువగా ఉండేటట్లు చూసుకొంటారని ఈ వాదన ప్రతిపాదించేవారు భావిస్తారు.

ఎక్స్ఛేంజ్ థియరీ ప్రకారం వ్యక్తి రోజువారీ జనరల్ ప్రవర్తన వ్యక్తి కోరిక, కాలుక్యులేషన్‌కు ప్రతిస్పందన. ఎన్నిక చేసుకోవ డానికి వ్యక్తికెంతో స్వేచ్ఛ ఉంటుంది. మరొక విధంగా చెప్పవలెనంటే ఎక్స్ఛేంజ్ సిద్ధాంతవేత్తలు వాలంటరీ చర్యను గూర్చి పేర్కొంటున్నారు.

ఎక్స్ఛేంజ్ థియరీకి బహుమతి ముఖ్యమైనది. వ్యక్తులకు బహుమతులు పొందడం విశేషంగా ఉంటుంది. సామాజిక ఆమోదం బహుమతుల అంశంలో ప్రాముఖ్యతను ఎక్స్ఛేంజ్ సిద్ధాంతకర్తలు గుర్తిస్తారు. ఎక్చేంజ్ థియరీ సమాజ శాస్త్రంలో ఒకానొక ముఖ్యమైన సిద్ధాంత దృక్పథం. ఆధునిక ఎక్చేంజ్ థియరీ పవర్, ఘర్షణ, అసమానతలను అధ్యయనం చేస్తూ, సైకాలజీలోని ప్రవర్తనా వాదంతో యుటిలిటేరియన్ ఎకనమిక్ థియరీతో మిళితం అవుతుంది.

సోషల్ ఎక్స్ఛేంజ్ దృక్పధం యొక్క నమ్మకం ఏమిటంటే, జీవితం బహుమానాల, ఖరీదుల ఎడతెగని మారకాల మొత్తం. ఆర్థిక ఎక్స్ఛేంజ్‌లు, ప్రజలు డబ్బు వస్తు సేవలను లాభాలను ఆశించి ఎక్స్ఛేంజ్ చేసుకొంటారు. ఎక్స్ఛేంజ్ థియరీ ప్రకారం ప్రజలు, కష్టాలను, బాధలను, శిక్షలను, నష్టాలను రాకుండా చూసుకొని బహుమానాలు ఆశిస్తారు. వీలున్న వరకు వ్యక్తులు లాభాలు, బహుమానలు లేనటువంటి వాటిని మానుకొని, తిరస్కరించి బహుమానాలు, లాభాలతో కూడిన ఎక్స్ఛేంజ్‌లలో పాల్గొని తృప్తి పొందుతారు.

సోషల్ ఎక్స్ఛేంజ్ సిద్ధాంతాన్ని జార్జి హోమన్స్ రూపొందించారు. దానిని పీటర్ బ్లా పెంపొందించగా రిచర్డ్ ఎమర్సన్ ఈ సిద్ధాంతానికి మెరుగులు దిద్దారు. జార్జి హోమన్స్ ప్రకారం ప్రవర్తనను బహుమానాలు, శిక్షలననుసరించి వివరించవచ్చు. పీటర్ బ్లా మరొక విధమైన వివరణ ఈ సిద్ధాంతానికిచ్చాడు. బ్లా ప్రకారం ఎక్స్ఛేంజ్‌లు సింబాలిక్ స్థాయిలో ఏర్పడుతాయి. ఈ వాదన ప్రకారం, డబ్బు అనేది కేవలం బహుమానంగా ఉద్యోగం తృప్తి కోసం చేయడం, పొగడ్తలు మొదలగునవి బహుమానాలుగా వ్యక్తి పరిగణించడం జరుగుతుంది. జార్జి హోమన్స్, బ్లా కూడా ఎక్స్ఛేంజ్‌లు అన్నీ పరస్పర ఆశింపులు, వాటికి ప్రతిస్పందనలు కల్గి ఉంటాయని భావించారు. బహుమానాలు, ఖర్చులలో బ్యాలెన్స్ లేనపుడు సంప్రదింపుల ద్వారా ఎక్స్ఛేంజ్‌లలో సమతూకాన్ని పునస్థాపితం, పునర్జీవనం అయ్యేటట్లు ఉండాలని వారు భావించారు.

## 24.8 సారాంశము :-

పారిశ్రామిక సమాజంలోని సామాజిక మార్పు సంబంధమైన ఆధునిక సమస్యలకు ఆలోచనా పరుల ప్రతిస్పందనే సామాజిక ప్రవర్తనావాదం. ఈ దృక్పధంలో ఐడియలిజమ్, ఆచరణ వాదం ఇమిడి ఉంది. ఈ దృక్పధం సామాజిక చర్యను, పరస్పర చర్యను అవగాహన చేసుకొనే ప్రయత్నిస్తుంది. ఈ వాదన ప్రకారం విలువలు, సాంప్రదాయాలు, సామాజిక వివరణలు అనే వాటి మీద సమాజం ఆధారపడి ఉంటుంది. ఈ సిద్ధాంతం ఇంటర్‌ప్రెటివ్ అవగాహనా పద్ధతిని వినియోగించి సామాజిక చర్యను మరియు సామాజిక ఎక్స్ఛేంజ్ మైక్రోస్కోపిక్ ట్రైపాలజీని పెంపొందించారు.

## 24.9 కఠిన పదాలు :-

| | | |
|---|---|---|
| Induction | = | జనరల్ నుంచి విశేషాంశాలను తీర్మానించడం |
| Deduction | = | విశేషాల నుండి జనరల్ తీర్మానాలు చేయడం |
| Social Action | = | సామాజిక చర్య |
| Interaction | = | పరస్పర చర్య |
| Enlightment | = | మేధోపర వివేకత్వం |
| Social Exchange | = | సామాజిక వినిమయం |
| Socialization | = | సామాజికీకరణ |

## 24.10 నమూనా ప్రశ్నలు :

1. Explain the salient features of Social Behaviourism.
2. Discuss briefly the nature of Social Exchange
3. Briefly explain the contribution of Weber and Mead to Social Behaviourism.

## 24.11 చదువదగిన పుస్తకాలు :


1. Structure of Sociological Theory - J. Turners
2. Theoritical Thinking in Sociology - Skidmoro
3. Sociological Theory in its Development and Major Paradigms - Kinloch. G.C.

పాఠం - 25

# ఎత్నో మెథడాలజీ మరియు గోచర విషయ విజ్ఞాన వాదం లేక దృగ్విషయవాదం యొక్క అవలోకనం లేక దర్శనం

## 25.0 లక్ష్యం:

ఆధునిక సమాజ శాస్త్రంలో విశేష ప్రాచుర్యం పొందిన ఎత్నో మెథడాలజీ, ఫినామినాలజీ గూర్చి వివరించడం ఈ పాఠం యొక్క లక్ష్యం. ఎత్నో మెథడాలజీ, ఫినామినాలజీల స్వభావం, భావాలు, ఆలోచనాతీరులు ఈ పాఠంలో సంపూర్తిగా వివరించబడతాయి. గర్‌ఫిన్‌కల్ లాంటి ప్రముఖులు ఎత్నో మెథడాలజీని, హస్సర్ల్ షుట్జ్ లాంటి ప్రముఖులు ఫినామినాలజీని పెంపొందించారు. ఎత్నో మెథడాలజీ పదాన్ని తొలుత అమెరికన్ సోషియాలజిస్టు గర్‌ఫిన్‌కల్ వాడాడు. ఎత్నో పదం కామన్‌సెన్సు అర్థాన్ని, మెథడాలజీ పదం దైనందిన జీవితంలో వాడే పద్ధతులను తెలియజేస్తాయి.

## విషయసూచిక :


25.1 పరిచయం.

25.2 ఎత్నో మెథడాలజీ అంటే ఏమిటి? - పరిచయం.

25.3 ఎత్నో మెథడాలజికల్ అప్రోచ్

25.4 నిత్య జీవిత దృక్పథాలు

25.5 ఎత్నో మెథడాలజీ - సోషియాలజీ

25.6 ఫినామినాలజీ - పరిచయం

25.7 ఎడ్‌మండ్ హస్సర్ల్ భావనలు

25.8 ఆల్ఫ్రెడ్ షూట్జ్ భావనలు

25.9 కఠిన పదాలు

25.10 నమూనా ప్రశ్నలు

25.11 చదువదగిన గ్రంథాలు


## 25.1. పరిచయం:

1960 ల దాకా సమాజశాస్త్రంలో మాక్రో - థియరిటికల్ దృక్పథాల ఆధిపత్యం ఉండేది. వ్యవస్థా - ప్రకార్యవాదం ఘర్షణ సిద్ధాంతం మాక్రో తరహా సిద్ధాంతాలలో ప్రముఖమైనవి. ఈ కాలంలో అంటే మాక్రో సిద్ధాంతాలే ఆధిపత్యం వహిస్తూ ఉన్నపుడు కేవలం సింబాలిక్ ఇంటరాక్షనిజమ్ అనే సిద్ధాంతం ఒక్కటి మాత్రమే మైక్రో సిద్ధాంతంగా చెప్పుకోదగిందిగా ఉండేది. అయితే, 1960 తర్వాత ఎత్నో మెథడాలజీ, ఫినామినాలజీ అనే రెండు మైక్రో సిద్ధాంతాలు ప్రముఖ స్థానాన్ని ఆక్రమించాయి. అలా, ఆ

రెండు మైక్రో సిద్ధాంతాలు ప్రాముఖ్యానికి రావడం అనేది సమాజశాస్త్ర విశ్లేషణ స్థాయికి ప్రాతినిధ్యం వహించడమేగాక, సోషియాలజీలో ఆనాటి దాకా ఉన్న సైంటిఫిక్ సూత్రాలను ఎదుర్కొన్నట్లు అయింది. ఈ రెండు మైక్రోథియరీలు మానవీయ సమాజ శాస్త్రం అనే విభాగంలో లిస్టు అవుతాయి. మానవీయ అధ్యయనాలు నాచురల్ మరియు మానవీయ దృక్పథాల తేడాను గుర్తించి, ప్రతి దృక్పథానికి వేరే ప్రత్యేక అధ్యయనా పద్ధతులు ఉండాలని భావించాయి. మానవీయ సమాజ శాస్త్ర సిద్ధాంతాలైన ఫినామినాలజీ, ఎత్నో మెథడాలజీ, ఇంటర్‌ప్రెటివ్ సోషియాలజీ, సింబాలిక్ ఇంటరాక్షనిజమ్ మొదలగు వాటి సిద్ధాంతాల, అధ్యయన పద్ధతులలో తేడాలున్నా కూడా ; అన్నిటిలోనూ రెండు అంశాలు ఉంటాయి. అవి (1) మానవులు సామాజిక శక్తుల ప్రభావానికి లోనయి వ్యవహరించడమేగాక ; ఇతరులతో కలసి మెలసి ఉంటున్నప్పుడు వారి సామాజిక అంశాలను ప్రభావితం చేస్తారు, కొండొకచో, సృష్టిస్తారు కూడా ! (2) ఈ విధమైన విశేష మానవ ప్రక్రియను అధ్యయనానికి, అవగాహనకు సామాజిక అధ్యయన పద్ధతులు కావాలి.

ఫినామినాలజీ ఇంటరాక్షనిజమ్ ఎత్నో మెథడాలజీ సిద్ధాంతాల మధ్య సామ్యాలు, పోలికలున్నాయి ఎందుకంటే, హస్సర్ల్, షుట్జ్ యొక్క ఫినామినాలజీ భావనలు సింబాలిక్ ఇంటరాక్షనిజమ్‌ను, ఎత్నో మెథడాలజీని ప్రభావితం చేస్తాయి గనుక, హస్సర్ల్ యొక్క ప్రభావం పరోక్షంగా ఉంటే షుట్జ్ ప్రభావం ప్రత్యక్షంగా ఉంటుంది. ఫలితంగా, ఫినామినాలజీ ప్రభావం మిగతా రెండు దృక్పధాల మీద ఉంది. ఆ ప్రభావాల మధ్య పోలికలను, సామ్యాలను ఈ క్రింది విధంగా చెప్పవచ్చు. (1) సాంప్రదాయ సమాజ శాస్త్ర అధ్యయన పద్ధతుల విమర్శ (2) ప్రపంచాన్ని గూర్చిన అవగాహనలో సామ్యత (3) అధ్యయనం చేయబడ్డ ప్రజల దృక్పధంలో ప్రాక్టికల్ అంశాలను వివరించడం (4) వ్యక్తుల పరస్పర చర్యల విశ్లేషణ మీద ఫోకస్ చేయడం (5) భాష ప్రాముఖ్యతను నొక్కి వక్కాణించడం.

## 25.2. ఎత్నో మెథడాలజీ అంటే ఏమిటి ? - పరిచయం:

ఎత్నో మెథడాలజీ పదాన్ని అమెరికన్ సోషియాలజిస్ట్ హరోల్డ్ గర్‌ఫిన్‌కల్ వాడాడు. ఎత్నో మెథడాలజీ థియరీకి ఆద్యుడుగా హరోల్డ్ గర్‌ఫిన్‌కల్‌నే పరిగణిస్తారు. ఇతనిచే విరచితమైన 'స్టడీస్ ఇన్ ఎత్నో మెథడాలజీ' అనే పుస్తకంలో తొలుత ఈ ఎత్నో మెథడాలజీ ఓ దృక్పథాన్ని ప్రపోజ్ చేసాడు. అనువాద పూర్వకంగా చెప్పాలంటే, ఎత్నో మెథడాలజీ అంటే ప్రజలు వాడే పద్ధతుల అధ్యయనం. ఎత్నో అనగా సమాజ సభ్యులకుండే కామన్‌సెన్సు. మెథడాలజీ అంటే వ్యక్తులు వివిధ సందర్భాలలో ఇతరులకు అర్థమయ్యేలాగా వాడే పద్ధతులు. గర్‌ఫిన్‌కల్ ప్రయత్నం అంతా దైనందిన జీవితంలో సమాజ సభ్యులు వాడే పద్ధతులను తెలుసు కోవడం. ప్రతిరోజు ఈ దృక్పథం ప్రకారం, నిత్య జీవితంలో సదా సమస్యలు ఎదుర్కొనడమే జరుగుతుంది. ఇలాంటి నేపధ్యంలో నిత్యం సమస్యలు ఎదుర్కొనే సందర్భంలో ప్రతి పాత్ర మానవ స్వభావాన్ని గూర్చి మరియు ఇతర పాత్రలు ప్రవర్తన గూర్చి కొన్ని సిద్ధాంతాలు పొంది ఉంటుంది. ఎత్నో మెథడాలజీ జానపద మెథడాలజీగా అభివర్ణించవచ్చు, ఎందుకంటే సదరు సామాన్య బడుగు జీవి తను ఉన్న స్థితిని అవగాహన చేసుకోవడానికి ప్రయత్నిస్తాడు గనుక.

ఎత్నో మెథడాలజీ అంటే ఏమిటి ? అనే ప్రశ్నకు గార్‌ఫిన్‌కల్ ఈ క్రింది విధంగా సమాధానం ఇచ్చాడు. ఎత్నో మెథడాలజీ ప్రాక్టికల్ పరిస్థితులను, ప్రాక్టికల్ సోషియాలాజికల్ రీజన్ అధ్యయనం చేస్తుంది. దైనందిన జీవితంలో రోజువారీ కార్యకలాపాలను, అసాధారణ సందర్భాలను, ఈవెంట్స్‌ను మొదలగు వాటిని గూర్చి ఎత్నో మెథడాలజిస్టులు అధ్యయనం చేస్తారు.

## 25.3. ఎత్నో మెథడాలజికల్ అప్రోచ్ :-

ఫినామినాలజిస్టుల అధ్యయనాలు ఎత్నో మెథడాలజీ అధ్యయనాల కన్నా ముందే జరిగాయి. కాని; ఎత్నో మెథడాలజీ ఫినామినాలజీ అధ్యయనాల పద్ధతులను వినియోగించదు. గార్ఫిన్కల్ అనేక భావనలను ఫినామినాలజిస్టు నుండి గ్రైకొన్నాడు. అయితే, ఎత్నో మెథడాలజీ పెంపు వహించే కొద్దీ ఈ భావనలు ఎన్నో మార్పులకు గురయ్యాయి. అందుచేత, ఎత్నో మెథడాలజీ ఫినామినాలజిస్టుల పద్ధతులు వాడారని భావించరాదు లేక ఎత్నో మెథడాలజీ సమస్యలు ఫినామినాలజీ సమస్యలుగా భావించరాదు. రెండు సిద్ధాంతాలు మెథోపరహెరిటేజ్ని, వారసత్వాన్ని పొంది ఉన్నా కూడా వాటిల్లో ఉన్న మేధోపరమైన అంశాలు విడి, విడిగా, ప్రత్యేకంగా ఉంటాయి.

గార్ఫిన్కల్ తన థియరీ మీద ప్రభావం చూపిన రచయితల పేర్లు పేర్కొంటాడు. వెబర్, మాన్హైమ్, హస్సర్ల్, పార్సన్స్ మొదలగువారి రచనల ప్రభావం గార్ఫిన్కల్ భావన మీద ప్రభావం చూపాయి. అయితే, వీరందరికన్నా షుట్జ్ ప్రభావం గార్ ఫిన్కల్ మీద ఎక్కువగా ఉంది.

షుట్జ్ కామన్సెన్స్ని గూర్చి, చేసిన చర్యల గూర్చి చేసిన వాఖ్యలు గార్ ఫిన్కల్ ఎత్నో మెథడాలజీకి బేసిస్గా ఉపకరించాయి. ఎత్నో మెథడాలజీ ఈ మానవ సామాజిక జీవితం విషయ దృక్పథం కల్గి ఉంటుంది. సైద్ధాంతిక విషయాలను క్రొత్త దృక్పథంతో అధ్యయనం చేస్తుంది. ఎత్నో మెథడాలజీ ప్రపంచాన్ని అనుభవం పొందే వాని దృష్టితో విశ్లేషిస్తుంది. సామాన్య ప్రజలు దైనందిన జీవితంలో వారి చుట్టు ఉన్న ప్రపంచాన్ని అవగాహన చేసుకొనే లాగా ఎంక్వైరీ నిర్వహిస్తుంది. ఎత్నో మెథడాలజీ ఎంక్వైరీ నిర్వహించే ప్రాసెస్లో భాషకు ఎత్నో మెథడాలజీ ప్రముఖ స్థానాన్ని ఇస్తుంది. సామాజిక చర్యల్లో సహభాగిత కల్గిన వ్యక్తులు ఏం ఆలోచిస్తున్నారో, ఏం చేస్తున్నారో దానినే అధ్యయనం చేస్తుంది ఎత్నో మెథడాలజీ. ప్రజల భావనలపై చేసే వ్యాఖ్య ఎత్నో మెథడాలజీకి సిద్ధాంత రూపం ఇచ్చింది.

## 25.4. నిత్యజీవిత దృక్పథాలు:

ఎత్నో మెథడాలజీ నిత్య జీవితం వివరాలలో నిక్షిప్తమై ఉంటుంది. వ్యక్తుల పరస్పర ప్రతిచర్యలు సూక్ష్మ స్థాయిలో వివరిస్తుంది. ఎత్నో మెథడాలజీ సిద్ధాంతకారుల ప్రకారం పెద్ద భారీ సామాజిక వ్యవస్థలను, చిన్న సమూహాల మరియు ముఖాముఖి స్థితిగతుల అధ్యయనాలను బట్టి అర్థం చేసుకొంటాం.

చర్యలు ఎందుకు మరల, మరల జరుపబడుతూ ఉంటాయి ? పరస్పర చర్యలలో ఒక పద్ధతి ఆర్డర్ ఎందుకు వెల్లడించ బడుతుంది ? సామాజిక జీవితం ఎలా ఆర్గనైజ్ చేయబడుతుంది ? పైన పేర్కొన్న విశ్వవ్యాప్తి చెందిన సామాజిక ప్రశ్నల గూర్చి గార్ఫిన్కల్ చర్చించి, విశ్లేషించాడు. చర్య అనేది ప్రాక్టికల్ అంశం. ప్రతి సందర్భంలో పాత్రధారుడు తదుపరి చర్య ఏమిటని నిర్ణయించాలి. ఒకవేళ పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా కూడా పాత్రధారులు తగిన విధంగా ఆ స్థితి మానేజ్ చేసి అంతిమ ఆశయాన్ని సాధిస్తారు. ఆ విధంగా చేసే సమయాలలో, సందర్భాలలో సామాజిక వ్యవస్థల కామన్ జ్ఞానాన్ని; సామాన్య పరిజ్ఞానాన్ని వినియోగిస్తారు. అందుచేత వారంతా ఒక విధంగా ప్రాక్టికల్ సోసియాలజిస్టులవుతారు.

గార్ఫిన్కల్ యొక్క ప్రోగ్రాం, స్కీమ్ కర్త సంబంధమైన మానసిక సంబంధమైన సమస్యలకు సమాధానం మరియు మనస్సులోని అంతర్గత అంశాలు గ్రహించలేని స్థితిని గూర్చిన సమాధానం పొందే ప్రయత్నం కల్గి ఉంది. వెబర్ సామాజిక

జీవనంలో కర్త సంబంధమైన మానసిక సమస్యల ప్రాముఖ్యతను గుర్తించాడు. కాని, వాటి గూర్చి లోతుగా పరిశోధించలేదు.

సామాజిక రూపాలను సామాన్యులు ఏ విధంగా నిర్వహిస్తారో, ప్రజలు ఏ విధంగా పరస్పరం సర్దుకొంటారో తమ శక్తి సామర్థ్యాలను ఏ విధంగా వినియోగించుకొని సామాజిక జీవనం సాగిస్తుంటారో దానిని ఎత్నో మెథడాలజీ పరిశీలిస్తుంది.

తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని ప్రతి వ్యక్తి తనకు తెలిసి పరిజ్ఞానంతో విశ్లేషిస్తాడు. ఈ పరిజ్ఞానంలో నమ్మకాలు. ఆశయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు మొదలగునవి ఉంటాయి. వ్యక్తులు అనుభవాల నుండిగాని అందించబడ్డ సామాజిక పరిజ్ఞానం నుంచి గాని వివిధ అంశాలు గ్రహించి వాటిని పరిక్షించి మెరుగుపరచి సందర్భాన్ననుసరించి మార్పు చేస్తారు.

సామాజిక జీవనం సాగించే సందర్భంలో సామాన్య ప్రజలు ఏ విధంగా సర్దుకుంటారో అనే అంశమే గార్ఫిన్‌కల్‌కు ఆసక్తి దాయకమైన పరిశోధనా విశ్లేషణాంశం.

## 25.5. ఎత్నో మెథడాలజీ - సోషియాలజీ :-

సామాజిక క్రమబద్ధతను వివరించడం అనేది సోషియాలజీ అధ్యయన అంశాలలో ఒకానొకటి. సోషియాలజిస్టు భావన ప్రకారం సామాజిక క్రమబద్ధత అనేది భావ్యాపరమైన వాస్తవం కల్గి ఉంటుంది; మరియు అతని పరిశోధన కూడా అది ఉంటుందనే విషయాన్ని సూచిస్తుంది. సోషియాలిజిస్టు దాని పుట్టుకను వివరించి మరియు అది ఉండటానికి భావ్యాపరమైన వాస్తవం ఉండటానికి తగిన విశ్లేషణను ఆపాదిస్తాడు. ప్రకార్య వాద దృక్పధం ప్రకారం, సామాజిక క్రమబద్ధత చివరకు సామాజిక వ్యవస్థల ఆవశ్యకమైన ప్రకారాల నుండి పొందుతుంది. మార్క్సిజమ్ దృక్పధం ప్రకారం సామాజిక క్రమబద్ధతను నిశ్చయము లేనిదిగా భావించినా, అది ఉండిన విషయాన్ని గుర్తించబడింది. ఇంటర్ యాక్షనిస్ట్ దృక్పధం ప్రకారం సామాజిక క్రమబద్ధత వివిధ పాత్రధారులు, వివిధ పరిస్థితులలో నిర్వహించిన పాత్ర పోషణననుసరించి ఉంటుంది. సామాజిక క్రమబద్ధతను గూర్చి ఈ దృక్పధాలు వివిధ వివరణలు ఇచ్చాయి. అయితే, అన్ని వివరణలు ఏదో ఒక విధమైన క్రమబద్ధత ఉందని మరియు అది యదార్థ వాస్తవికత పొంది ఉందని భావిస్తాయి.

ఎత్నో మెథడాలజిస్టులు యధార్థ బహిర్ జగత్తు భావనను తిరస్కరిస్తారు. సమాజ సభ్యులకు సామాజిక జీవనం క్రమబద్ధంగా కనపడుతుందనే భావనతో ఎత్నో మెథడాలజిస్టులు అధ్యయనం సాగిస్తారు. సమాజ సభ్యులకు అందులోని సభ్యులు నిత్యం నెరవేర్చే కార్యక్రమాలు పద్ధతిగా, క్రమబద్ధంగా ఉంటాఇయ. కాని, ఈ క్రమబద్ధత సామాజిక ప్రపంచం యొక్క అంతర్గత లక్షణాల నుంచిగాదు.

సామాజిక క్రమబద్ధత సమస్యను సామాజిక శాస్త్రం పరిష్కారం చేసే పద్ధతిని ఎత్నో మెథడాలజీ విమర్శించింది. సామాజిక క్రమబద్ధత వాస్తవాన్ని మరియు మానవుడు సంస్కృతి యొక్క మత్తులో ఉండి, సమాజంలో సంస్కృతి నిర్దేశించినట్లు ప్రవర్తిసాడనే భావనలను ఎత్నో మెథడాలజిస్టులు తిరస్కరిస్తారు. ఎత్నో మెథడాలిజిస్టులు ప్రకారం వ్యక్తిని నేర్పుగల సభ్యునిగా, సందర్భాన్ని, పరిస్థితిననుసరించి, అర్థానిచ్చి ప్రవర్తించే వానిగా చిత్రీకరిస్తారు. ప్రజలు ఒక పరిస్థితిని ఎదుర్కొన్నపుడు ఆ యొక్క స్థితిననుసరించి అర్థం మరియు క్రమబద్ధతను గ్రహిస్తారు. అందువల్ల క్రమబద్ధత అనేది ఆయా పరిస్థితులలో పాల్గొనే వారిననుసరించి ఉంటుంది.

గార్ఫిన్కల్ ప్రకారం శాస్త్రీయ యధార్థాలు సైన్సుకు ప్రధానం కాని, మామూలు సంభాషణలకు అవి అక్కరలేదు. సోషియాలజీలో స్టాండర్డ్ పరిశోధనా పద్ధతులుపయోగించి శాస్త్రీయ యధార్థాలను నిక్కచ్చిగా పరిశీలిస్తారు. కాని ప్రాక్టికల్ రియాలిటీలో నిమగ్నం అయి ఉన్న ప్రజలను అధ్యయనం చేస్తున్నారని గార్ఫిన్కల్ భావిస్తాడు. గార్ఫిన్కల్ ప్రకారం సోషియాలజిస్టులు చర్యను విశ్లేషించేటపుడు వారు తప్పక ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. అదేమంటే, ప్రతిచర్యా విశాల సందర్భంలో వాటిల్లుతుందని, మరియు ప్రతిచర్యకు చరిత్ర ఉంటుందని, అంతేగాక మళ్ళా ఆ చరిత్ర కూడా ఇతరేతర సంధర్భాలను కల్గి ఉంటుందని ఉదాహరణకు నగరానికి ఎన్నడూ వెళ్ళని వ్యక్తి నగరానికెళ్ళినపుడు, నగరానికి వెళ్ళిన వారి అనుభవాల నుంచి మరియు సాహిత్యాన్నించి తెలుసుకొన్న వాటి నుంచి గైడన్స్ పొందుతాడు.

## విమర్శలు :-

ఎత్నో మెథడాలజీ భావన మీద అనేక విమర్శలొచ్చాయి. ఆయా విమర్శలను ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు.

1. ఎత్నో మెథడాలజీ ప్రస్తుతం సమాజ శాస్త్రంలో నెలకొన్న మెథడాలాజికల్ టెక్నిక్‌లను విమర్శించింది. కాని, ఎత్నో మెథడాలజీ స్వంత మెథడాలజీని వివరంగా, క్లుప్తంగా చెప్పలేకపోయింది.

2. దైనందిన జీవితంలో వ్యక్తుల ఆధార భావనలను గూర్చి పేర్కొన్నా కూడా ఎత్నో మెథడాలజిస్టులు ఆయా ఆధార భావనలు ఎలా ఆపరేట్ అవుతాయో వివరించలేకపోయారు. పైగా సామాజిక వాస్తవాంశాన్ని; దాని స్వభావాన్ని వారి స్వంత థీసీస్ వివరించలేకపోయారు.

3. ఎత్నో మెథడాలజీ సమాజ శాస్త్రానికి ఏ విధమైన వాస్తవమైన థీస్‌స్‌ను దేనిని సమర్పించలేదు. పైగా, నెగెటివ్ భావనలు సమర్పించారు. సోషియాలజీ టెక్నిక్ ఐన సర్వే, ఇంటర్వ్యూ పద్ధతులను విమర్శించారు ఎత్నో మెథడాలజిస్టులు.

4. ఎత్నో మెథడాలజీ సమాజంలో పవర్‌ను గూర్చి వనరుల పంపకాన్ని గూర్చి ఏమీ చర్చించలేదు. అందుకేనేమో ప్రొఫెసర్ లీవీస్‌కోసర్ ఎత్నో మెథడాలజీని సెక్టీరియన్, ట్రైవిల్ భావనగా తలంచారు. సంస్థాగత అంశాలను పరస్పర చర్యలలోని పవర్‌ను గూర్చి అధ్యయనం చేయలేదు ఎత్నో మెథడాలజీ.

## 25.6 ఫినామినాలజీ - పరిచయం :-

ఫినామినాన్ అనే పదం వ్యక్తి అవగాహన విషయంలో దృష్టిలో చేతనత్వాన్ని రిఫర్ చేస్తుంది. ఫినామినాలజీ ప్రకారం సత్యాన్ని లేక నిజమైన స్వభావాన్ని సెన్స్ ద్వారా చేతన ద్వారా తెలుసుకోగల్గుతాం. ఒకే ఒక్క ఫినామినాలజీ, ఒకే ఒక్క సోషియాలజీ లాగా లేదు. అనేక వివరణలు, భూమికలున్నాయి. అవి ఒకదానికొకటి విరుద్ధంగానూ, మరల కొన్ని సమయాలలో సమ్మానమయినవి ఉంటాయి.

జనరల్‌గా చెప్పాలంటే, ఫినామినాలజీ సైన్సు మరియు తత్వాన్ని కల్గి ఉన్న దృక్పధాన్ని అధ్యయనం చేస్తుంది. పరిమిత దృష్టిలో చెప్పాలంటే ఫినామినాలజీ ఇరవయ్యో శతాబ్దంలో వచ్చిన ఉద్యమం గూర్చి రిఫర్ చేస్తుంది. ఈ భావనను ప్రధానంగా ఎడ్మండ్ హస్సర్ల్ పెంపొందించగా, ఆల్‌ఫ్రెడ్, షుట్జ్ ఆయా భావాలను తీసుకొని వివరించాడు. కొన్ని మార్పులు కూడా చేసాడు.

ఫినామినాలజీ పాజివిటజిమ్‌ను తిరస్కరిస్తుంది. వ్యక్తికి చేతన ఆలోచనలు, భావాలు, అర్థాలు, కోరికలు, గుర్తింపు ఉంటుంది. చేతన నుంచి వ్యక్తి చర్య అర్థవంతంగా ఉంటాయి. వ్యక్తి పరిస్థితిని నిర్వచిస్తాడు మరియు తన చర్యలకు ఇతరుల చర్యలకు అర్థాలను ఇస్తాడు. కేవలం బయట నుంచి చర్యను గమనించడం లాజిక్ ఆపాదించడం గాకుండా వ్యక్తి చర్యను నిర్దేశించే అంతర్గత లాజిక్‌ను వివరించాలనేది ఫినామినాలిజిస్టుల భావన.

## 25.7 ఎడ్‌మండ్ హస్సర్ల్ భావనలు :-

హస్సర్ల్‌ని ఫినామినాలజీకి పితామహుడుగా పరిగణిస్తారు. హస్సర్ల్ భావనలు ఆధునిక మానవీయ శాస్త్రాలను ఎంతో ప్రభావం చేసాయి. హస్సర్ల్ డిస్కార్టే, విలియమ్ జేమ్స్ మరియు ఫాన్జ్ బ్రెన్‌టానో నుండి స్ఫూర్తిని పొందాడు. హస్సర్ల్ ప్రధాన ఆశయాలలో ఒకానొకటి ఏమంటే మానవీయ శాస్త్రాలకు సోషల్ ఫిలాసఫికల్ పునాది కల్పించడమే. టిమాషెఫ్ పేర్కొన్నట్లు హస్సర్ల్ పాజిటివిజమ్‌ను తిరస్కరించి, సైంటిస్టు తన ఐదు సెన్సెస్ ద్వారా పరిశోధించి ప్రపంచాన్ని గూర్చిన సదవగాహన జ్ఞాన సంపదను పెంపొందించాలని భావిస్తాడు.

ఫినామినాలజీ ఆశయం ఏమంటే, అనుభవం ముందుగా ఏర్పరచుకొన్న అభిప్రాయాలతోనూ, మరియు సైంటిఫిక్ థియరీలతో ప్రభావం కాకూడదు. చేతన సామాజిక చారిత్రక బాగేజి నుంచి విముక్తి కలుగచేస్తుందని హస్సర్ల్ భావించాడు. ఈ పద్ధతి పశుతరహా పక్షపాతాన్ని నుంచి తప్పించి మేధోపరమైన దృష్టితో అంశాల పరిశీలనకు అవకాశం కల్పిస్తుంది.

హస్సర్ల్ ప్రకారం సత్యం అనేది ప్రపంచ వ్యాపితం మరియు నిత్యమైన విషయం. ఈ సత్యంకు నిజంకు ఆటంకం వాటిల్లి అణచబడే స్థితి చరిత్రను, సంస్కృతిని పక్షపాత వైఖరితో అవగాహన చేసుకోవడం వల్ల ఏర్పడుతుంది. సత్యాన్ని తెలుసు కోవడానికి స్వాభావికమైన దృష్టిని నాచురల్ యాటిట్యూడ్‌ను విడనాడాలి. హస్సర్ల్ తొలుత వాడిన ఈ నాచురల్ యాటిట్యూడ్ పదం బదులు లైఫ్ వరల్డ్ అనే పదంను తరువాత వాడాడు. లైఫ్ వరల్డ్ అనే పదం నుంచి ఇంటర్ సబ్జక్టివ్‌గా అంతర్‌దృష్టిగా గ్రహించాలని హస్సర్ల్ భావిస్తాడు. ఇంటర్ సబ్జక్టివిటీ భావన అంతర్ దృష్టి భావన సారాంశమే ఫినామినాలజీని సోషియాలజీకి చెందినదిగా చేస్తుంది.

## 25.8 ఆల్ఫ్రెడ్ షూట్జ్ భావనలు :-

సామాజిక తత్వవేత్త అయిన ఆల్ఫ్రెడ్ షూట్జ్ 1939లో జర్మనీ నుంచి నాజీల వత్తిడి నుంచి తప్పుకోవడానికి పారి పోయాడు. అమెరికన్ సోషియాలజీలోకి ఫినామినాలజీని ప్రవేశపెట్టింది షూట్జ్. హస్సర్ల్ భావనలను, వెబర్ యొక్క వాఖ్యానాత్మక అవగాహన ప్రభావం షూట్జ్ హేతుతత్వ విమర్శలో కనిపిస్తుంది. కొంతమేరకు, షూట్జ్ ఫినామినాలజీకి సింబాలిక్ ఇంటరాక్షనిజమ్ సంబంధం ఉంది. షూట్జ్ భావన యొక్క విశేషం, గొప్పతనం, షూట్జ్ హెచ్ హస్సర్ల్ ఫినామినాలజీని, అమెరికన్ ఇంటరాక్షనిజమ్‌తో మరియు వెబర్ సోషల్ యాక్షన్ థియరీతో కలపడంలో ఉంది. ఈ కలయికే అనంతర కాలంలో ఫినామిలజీ బాగా పెంపొంద డానికి, ఎత్నో మెథడాలజీ ఉత్పన్నమవడానికి కారణభూతమైంది. షూట్జ్ తన తొలిదశలలో హస్సర్ల్ ఫినామినాలజీ వల్ల ప్రభావం అయాడు. అనంతర షూట్జ్, హస్సర్ల్ భావనలైన స్వచ్ఛమైన మనస్సు చేతన సూత్రాలనుంచి తొలగి వేరే మార్గాన వెళ్లాడు. అయితే షూట్జ్, హస్సర్ల్ యొక్క సహజదృష్టి భావనను, లైఫ్ వర్ల్డ్ భావనను మరియు అంతర్ దృష్టి భావనను ఆమోదిస్తాడు. ఈ భావనల మేరకు ఆమోదించి, షూట్జ్ ప్రజల చేతనత్వంలోకి వెబర్ యొక్క సింపథెటిక్ ఇంటరాస్పెక్షన్‌ను అంతర్గత పరిశోధనను ఉద్ఘాటిస్తాడు. ప్రజలు అనుదినం చేసే చర్యల ప్రతిచర్యలను గమనిస్తూ ఉన్నప్పుడే వ్యక్తులు ఎలా స్పందిస్తున్నారో, నిర్వచిస్తున్నారో

తెలుసుకోగల్గుతామని ఘూట్జ్ భావించాడు. నిత్యం ప్రపంచంలో వ్యక్తులు ఒకరితో మరొకరు చర్యలలో, సంభాషణలలో నిమగ్నం అవుతారు. కొంతమేరకు ఘూట్జ్ భావన మీడ్ సింబాలిక్ ఇంటరాక్షనిజమ్ వల్ల ప్రభావితమైంది. సామాజిక చర్య సామాజిక క్రమ బద్ధత సామాజిక భాగస్వాములైన ప్రజల వల్ల ఏర్పడతాయి. ఘూట్జ్ ప్రకారం వ్యక్తుల ప్రపంచంలో నిత్య అనుభవాలు ప్రాధాన్యత వహిస్తాయి. నిత్య ప్రపంచంలోని కామన్‌సెన్స్ మీద ఘూట్జ్ తన దృష్టిని కేంద్రీకరిస్తాడు. కామన్‌సెన్స్ రియాలటీని సామాజిక ప్రపంచంలో ప్రాక్టికల్ ఇంటరెస్ట్‌గా పేర్కొనవచ్చు. సైంటిఫిక్ థియరీ ప్రపంచాన్ని సిస్టమాటిక్‌గా గమనించడానికి ప్రయత్నిస్తే, ప్రజలు ప్రాక్టికల్‌గా ఆలోచించి, చర్యలను నిర్వహిస్తారు. ప్రజలు తాము చేస్తున్న చర్యలు ఆవశ్యకమనీ, ఔచిత్య భూయిష్టమని ఒకరితో ఒకరు చెప్పుకొంటారు కూడా. సామాజిక ప్రపంచం అంటే కామన్‌సెన్స్ ప్రజలు నివసించేది, నిమగ్నం అయేది, భావించేది మాత్రమే. సైంటిస్టులలాగా గమనించనంత కాలం కామన్‌సెన్సు ప్రజలలో మనమంతా కూడా ఉంటాం.

ఘూట్జ్ ; హుస్సర్ల్ లైఫ్ వర్ల్డ్ చేతన ఎత్నో భావనలను ఎత్నో మెథడాలజీ నుంచి వైదొలిగించాడు. నిత్య ప్రపంచంలో సర్దుబాటుతో దాని అవగాహనతో వ్యక్తులు ప్రాక్టికల్ పాత్రధారులుగా రూపొందుతారు. ఘూట్జ్ ఫినామిలజీ సోషియాలజీ భావనలు కలిపాడు. మానవీయ శాస్త్రాలకు పునాదులు నిత్య సామాజిక ప్రపంచం అనే భావనను ఘూట్జ్, ఎత్నో మెథడాలజీ ద్వారా ప్రవేశ పెట్టాడు. ఘూట్జ్ మరియు ఇతర ఎత్నో మెథడాలజిస్టుల మధ్య కామన్‌గా ఉండే భావన ఏమంటే (సోషల్ సైంటిస్టు) ప్రజలు తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని నిత్య జీవితంలో అవగాహన చేసుకొన్నట్లు మానవీయ శాస్త్రవేత్తలు అధ్యయనం చేయవలెనని ఉద్ఘాటించడం. ఎత్నో మెథడాలజిస్టులు; ప్రజలు తమ భావ ప్రసారణ ద్వారా అనుభవాల ద్వారా ఏర్పడిన పరస్పర భావ సముద్రం సహాయంతో ఏ విధంగా సామాజిక క్రమబద్ధత భావనను నిర్వహిస్తారో, కొనసాగిస్తారో ఆ పద్ధతులను వివరిస్తారు. ఎత్నో మెథడాలజిస్టు మొత్తం మీద నూతన దృక్పధాన్ని సమాజశాస్త్రంలో ప్రతిపాదించారు. ఆశించినంత మాన్యత, ఆదరణ, అభినందన ఈ ప్రతిపాదనకు వచ్చిందా, రాలేదా అనేది చర్చనీయాంశం.

## 25.9 కఠిన పదాలు :-

| | | |
|---|---|---|
| Ethno methodology | = | ప్రజలు వాడే పద్ధతుల అధ్యయనం |
| Phenomenology | = | నిత్య జీవితం చర్యలు ప్రతి చర్యల మామూలు ప్రజల అవగాహన దృష్టిలో చేసే అధ్యయనం |

## 25.10 నమూనా ప్రశ్నలు:

1. ఎడ్‌మండ్ హుస్సర్ల భావనలు గూర్చి వ్రాయుము?
2. ఆల్ఫ్రెడ్ ఘూట్జ భావనలు గూర్చి వ్రాయుము?
3. ఎత్నో మెథడాలజీ గూర్చి వ్రాయుము?

## 25.11 చదువదగిన గ్రంథాలు :


1. Herlambos - Sociology; Themes and Perspectives
2. Abraham Francis - Modern Sociological Theory
3. Turner - The Structure of Sociological Theory

(కత్తిరించి పంపవలెను)

## అధ్యాపకుల, విద్యార్థుల సలహాలు, సూచనలు :

అధ్యాపకులు, విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్‌కు సంబంధించిన సలహాలు, సూచనలు, ముద్రణ దోషాలు తెలియపరచినచో, పునర్ముద్రణలో తగు చర్యలు తీసుకొనగలము. తెలియపరచవలసిన చిరునామా : **డిప్యూటీ డైరెక్టర్, దూరవిద్యా కేంద్రం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ - 522 510.**

| **Course** | **Year** | **Paper No. &Title** |
| --- | --- | --- |
| M.A. Sociology | 1st Year | Paper - II : Social Thought and Sociological Perspective |

(కత్తిరించి పంపవలెను)

(కత్తిరించి పంపవలెను)

(కత్తిరించి పంపవలెను)